36 రకాల సమస్యలకు రెమెడీస్...

కాలభైరవ తంత్రం

[illegible]నాసర్వస్వ

- శ్రీకొండపల్లి వేంకటేశ్వర్లు M.A., L.L.B.



మోహన్ పబ్లికేషన్స్
Devullu.com

- శ్రీ కొండపల్లి వేంకటేశ్వర్లు M.A., LLB
హైదరాబాద్ - 90



ఓం శ్రీ మహాగణాధిపతయేనమః

36 రకాల మానవసమస్యలకు రెమెడీస్ తంత్రాలు

కాలభైరవ తంత్రం

సాధనా సర్వస్వము & కాలభైరవ పూజాకల్పం.

(The Bullet proof Jocket and Heavenly Kalpavruksham to protect from all enemies and negative powers and all diseases and all BLACK MAGIC Thanthras)

రచన - సంకలనం :

కొండపల్లి వెంకటేశ్వర్లు, M.A., LLB.,

విశ్రాంత లెక్చరర్,
ప్లాట్ నెం.104, హరిహరహాబిటాట్,
క్రాంతినగర్, 1వలైను, మల్లంపేటరోడ్,
బాచుపల్లి, హైదరాబాదు : సెల్ : 8985185556.



పబ్లిషర్స్ : ☎ 246 2565

మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదురుగా,
కోటగుమ్మం, రాజమహేంద్రవరము-533 101.

2022

వెల 600-00

కొండపల్లి వారి

రహస్యాతి రహస్యమైన అనుభవ సిద్ధ మంత్ర తంత్రాలు
నిత్యదైనందిన మానవ సమస్యలకు 36 రకాల అద్భుత రెమిడీస్
మంత్ర తంత్రాలు

(18 కాలభైరవ మాలామంత్రాలతో.....)

(నిత్యదైనందిన జీవితంలో 36 రకాల నానావిధ బాధలు, అష్టకష్టాలు అష్టదరిద్రాలు, సర్వారిష్టాలు, సర్వదుష్టగ్రహ దోషాల నివారణకు సర్వాభీష్టసిద్ధికి, ఐశ్వర్యప్రదసిద్ధికి దక్షిణాచార వామాచార పద్ధతులు అవలంబిస్తున్న అనుభవజ్ఞుడైన సాధకునిచే వ్రాయబడిన దుర్లభమైన మహామంత్రాలు మరియు 18 అత్యద్భుత మహామహిమాన్వితమైన మాలామంత్ర రాజముల సమాహార అద్భుత గ్రంథము)

రచన - సంకలనకర్త
కొండపల్లి వెంకటేశ్వర్లు M.A.,L.L.B.,
విశ్రాంతి లెక్చరర్, (హైదరాబాదు)
ప్లాట్ నెం. 104, హరిహర హాబిటెట్, క్రాంతినగర్, 1వ లైను
మల్లంపేటరోడ్, బాచుపల్లి, హైదరాబాద్ - 500090
సెల్: 8985185556

మోహన్ పబ్లికేషన్స్
అజంతా హోటల్ ఎదురుగా, రాజమండ్రి
కోటగుమ్మం, రాజమహేంద్రవరము - 533101

శ్రీరస్తు　　　　శుభమస్తు　　　　అవిఘ్నమస్తు

ఓం హరిః ఓం నమః శివాయ
పరబ్రహ్మణే నమః ఓం

హృదయానంద పూర్వక అంకితం

ఈ దాసాను దాసునకు దివ్యమైన జన్మను ప్రసాదించిన దివ్య దంపతులైన కీ.శే. కొండపల్లి వెంకయ్యగారు, కీ.శే. రుక్మిణమ్మగార్లకు అలాగే 33 సంవత్సరాల క్రితం శనివారము, అశ్వనీ నక్షత్ర పర్వదినాన తెల్లవారు జామున దివ్యస్వప్నమున మంత్రోపదేశము గావించిన (పంచ ముఖి వీరాంజనేయ మహామంత్రము) హరిహర పరబ్రహ్మ దేవతాంశ సంభూతుడైన సద్గురువైన శ్రీపంచముఖి వీరాంజనేయ స్వామివారికి మరియు అడుగడుగునా నా ఉపాసనోన్నతికి పాటుపడిన నా ఆత్మలో ఆత్మలైన సద్గురువులైన కీ.శే. బ్రహ్మశ్రీ వంగరకోటి రామాంజనేయ శర్మ గారు మరియు బ్రహ్మశ్రీ పెళ్లూరి కోటయ్య (శ్రీచక్రోపాసకులు) గార్ల దివ్య చరణార విందములకు శతకోటి వందనములతోను భక్తి ప్రపత్తులతోను ఈ దేవతా ప్రసాదమైన చిరు గ్రంథాన్ని సమర్పించు కొనుచున్నాను.

ఇట్లు
గ్రంథకర్త
కొండపల్లి వెంకటేశ్వర్లు, M.A., LLB.,
రచన, సేకరణ సంచలనాత్మక వివరణకర్త,
రిటైర్డ్ లెక్చరర్, ప్రభుత్వ కళాశాలలు,
గుంటూరు - 522 002
సెల్ : 8985185556
(ప్రస్తుత నివాసము హైదరాబాదు)


ముందుమాట

పరబ్రహ్మ దేవతల పరిపూర్ణమైన అనుగ్రహముతోను, గురువుల ఆశీర్వచనముతోను, పై నుంచి దీవించే పితృదేవతల అనుగ్రహము తోను, ఋషీశ్వరుల ఆశీర్వచన బలంతో నా ఈ గ్రంథ రచన ఒంటరిగా సాగుతున్నదని పవిత్రమైన సహృదయులైన పాఠకదేవుళ్లకు ఆనందంగా వినమ్రంగా తెలియజేస్తున్నాను. ఈ గ్రంథ రచన చేయమని ఒక సంవత్సరమునుండి పబ్లిషర్స్ అయిన మోహన్‌పబ్లికేషన్స్, రాజమండ్రి వారు నన్ను పదే పదే అడగడము అందుకు నేను అంగీకరించడము జరిగి వ్రాయడము జరిగింది ఈ గ్రంథము వ్రాయుట ఒక ఛాలెంజ్ లాంటిది. కాలభైరవ మంత్ర మరియు దైవము గూర్చి అనుష్టానవిషయంలో పాతపుస్తకాలలోని పద్ధతులకు భిన్నంగా, అనగా కలియుగ ఉపాసకులకు అనుకూలంగ అనేక మూలమంత్రమును, మాలామంత్రములను, మహామంత్రాలను,ఉపాసించుటలోను, తాంత్రిక విధానాలతో మంత్ర యంత్ర తంత్ర ఔషధ, వస్తు, సమిధలు, మూలికల సహకారముతో అనుష్టానము ప్రస్తుతకాల ఉపాసకులకు అనుగుణంగా నేను ఈ పుస్తకమందు వ్రాయడమైనది. ఈ పుస్తకంలో 36 రకాల మానవసమస్యలైన అష్టకష్టాలు, అష్టదరిద్రాలు, భూతప్రేత బాధల నివారణకు అనుష్ఠాన విధివిధానాలు, ఆయు: ఆరోగ్య ఐశ్వర్యాభివృద్ధికి, విద్యా ఉద్యోగ అభివృద్ధికి, ధర్మార్థకామమోక్ష సాధనకు అనుకూ లంగా అనుష్ఠాన ప్రక్రియను సూచించడమైనది. అలాగే ఈ పుస్తకంలో 18కాలభైరవ దేవతా మాలామంత్రాలు, మరియు అనేక మహాకవచాలు అష్టకాలు, ఇతర మంత్రాలు, అష్టోత్తర, సహస్రనామాల సంపుటీ కరణలతో వైవిధ్య భరితంగా పూజా, జప, ధ్యాన, పారాయణ విధానములను అందించడం జరిగిందని ఈ గ్రంథ రచయితనైన నేను పాఠకులకు తెలియజేస్తూ, ఈ గ్రంథమును ప్రోత్సహించగలరని ఆశిస్తున్నాను.

ఇట్లు
రచయిత
కొండపల్లి వెంకటేశ్వర్లు
సెల్ : 8985185556

మంత్రోపాసకులు, నిరంతరవైదిక గ్రంథ పాఠకుల పాఠకుల నుండి అభిమాన అభినందనలు వెల్లువ

రచయితనైన నేను నా ఈ దేవతా గ్రంథములు విడుదలైన సమయంలోను ఆ తర్వాత కూడ మహామంత్రవేత్తలు, వైదికవిద్యావేత్తలు వేదవిదులు, నిత్యోపాసకులైనటువంటి బ్రహ్మవేత్తలు, బ్రాహ్మణవర్యులు మరియు సాధారణ భక్తులైన నా గ్రంథపఠనా పాఠకుల నుండి మహదానందకరమైన ప్రశంసాపూర్వకమైన అద్వితీయమైన అనిర్వచనీయమైన ప్రశంసలు అభినందనలు ఆశీర్వచనాలు నాకు లభించుట నా పూర్వజన్మ సుకృతము మరియు అందుకు కారణమైన గురువుల గొప్పతనము దీవెనలు కూడ కారణము. సత్ గురువు లభించని ఘోరాతిఘోరమైన బాధా సమయాన ఇద్దరు మానస సద్గురువులను నాకు లభించేటట్లు చేయడమేగాక ఆ పరమాత్మే నాకు స్వప్నమున శనివారము, అశ్వనీ నక్షత్రం తెల్లవారు జామున పంచముఖాంజనేయ మహామంత్రమును ఉపదేశించడము. ఆ తర్వాత 37 సంవత్సరాల నిరంతమైన అద్వితీయమైన మహామహిమాన్వితమైన సాధనను నా స్వగృహంలోను, ఘటికాచలం (తమిళనాడు) శ్రీశైలంలోను, కాశీలోను, తిరుమలలోను చేస్తూ అష్టముఖ గండబేరుండ నృసింహ భగవానుని, శ్రీశూలినీదుర్గామాతను, శ్రీ పంచముఖ వీరాంజనేయ పరబ్రహ్మ దేవతల అనుష్ఠానము చేయడము, నా రిటైర్‌మెంట్ తర్వాత అందరు దేవతలకు సంబంధించి అన్ని పుస్తకాలను ఇతరుల మాదిరిగాకుండా వైవిధ్యంగా వ్రాయుటకు సంకల్పించి ఇప్పటివరకు 23 పుస్తకాలదాకా వ్రాయడం జరిగింది. అందుకు అందరి ప్రశంసలు పొందగలిగాను. ఇందుకు నా మన:పూర్వక ధన్యవాదాలు. ఈ కాలభైరవ గ్రంథంలో 36 ఘోరాతిఘోరమైన అనేక రకాల భక్తుల సమస్యలకు అనేకానేకమైన మూలమంత్రాలను, కవచాలను, స్తోత్రాలను,అష్టకాలను, ఇదివరకు ఎవ్వరూ ఏ సంకలనకర్త ఇవ్వనటువంటి పైన వ్రాసినటువంటి 18 మాలామంత్రాలను, వాటి అనుష్ఠాన విధానాలను బహు విపులంగా విస్తారంగా వ్రాసి మీ ముందుంచడమైనది.



ఇట్లు
రచయిత
కొండపల్లి వెంకటేశ్వర్లు

రచయిత గురించి ఒక మంచిమాట

ఈ గ్రంథ రచయిత అయినటువంటి శ్రీవెంకటేశ్వరరావుగారిని గూర్చి ఇదివరకు వారి పుస్తకాల గురించి నా అభిప్రాయము చెప్పడము జరిగింది. ఇప్పుడు ముఖ్యంగా కాలభైరవ భగవానుని గూర్చి వ్రాసిన పుస్తకమును చదవడము జరిగింది. ఇది వరకు బుక్‌షాపుల్లో చలామణిలో ఉన్న బుక్స్ చూడడం జరిగింది. వాటికి భిన్నంగా వివరణాత్మకంగా క్రొత్త వారు కూడ ఉపాసన చేయుటకు అనువైన రీతిలో తన సుధీర్ఘ ఉపాసనా పఠిమను ఈ పుస్తక రచనలో కనబరిచారు. ఇంతకుముందు వీరు వ్రాసిన పుస్తకాలన్నీ దక్షిణాచార సంబంధంగ వ్రాశారు., కాని కాలభైరవుని ఉపాసన మొత్తము తాంత్రికతత్తోను అఘోరీతత్వంతోను కూడి ఉన్ననూ, ప్రస్తుతం ఈ పుస్తకాన్ని పూర్తిగ చదివిన తర్వాత నాకన్పించిందేమన, ఈ పుస్తకంలో కాలభైరవ ఉపాసనా విధానాలు ఆశ్చర్యకర వైవిధ్యకర వినూత్నమైన పంధాలో సాగి, ఇటు దక్షిణాఆచార ఉపాసనా విధానమును, అటు వామాచార విధానంతో కలగలిపి వ్రాయుటేగాక ఉపాసనా కాలాన్ని, ఉపాసనా పద్ధతులను ఎక్కువగా దక్షిణాచార పద్ధతిలో ఫలవంతంగా వ్రాయడం గమనించాను.

ఈ పుస్తకమందు అద్భుతమైన మూలమంత్ర, అష్టోత్తర, సమస్రనామాల, అష్టకాల, కవచాలను కలబోసి వైవిధ్యభరితమైన సంపుటీకరణలతో ఉపాసనను నివేదనలు, జపఅర్పణలు,హోమ విధానాలు, స్వయంభూక్షేత్ర దర్శనాలతో ముడిపెట్టి వ్రాశారు. ఈ కాలభైరవ గ్రంథంలో అనేక మహా మరియు మూల మంత్రాలు,అష్టకాలు, కవచాలు, అష్టోత్తరాలు, సహస్రనామాలతో సమానంగా 36 రకాల మానవ సమస్యల పరిష్కారాలకు అద్భుతమైన కాలభైరవ తాంత్రిక, వైదిక మార్గాలను వ్రాయడమేగాక 18 రకాల కాలభైరవ దేవతా మాలామంత్రాలనిస్తూ, వాటిని ఎలా ఉపాసన చెయ్యాలో, ఫలితాలను ఎలా పొందాలో ఈ రచయిత తన ఉపాసన పఠిమతో వ్రాయడం అద్భుతమైన విషయం.

గ్రంథం మొదట్లో వీరు చెప్పిన వారి దేవతానుగ్రహ విషయాలు అద్భుతమైనవి. ఈ గ్రంథం వీరు వ్రాయడానికి వీరికొక్కరికే సాధ్యమని భావిస్తున్నాను.

శ్రీ ఆనందనిలయం
శుభాభికాంక్షలతో
డా॥ వాసిరెడ్డి సత్యన్నారాయణవరప్రసాద్,
రిటైర్డ్ లెక్చరర్, గవర్నమెంట్ కాలేజి ఫర్ ఉమన్, గుంటూరు.
డోర్ నెం: 4-1-61, స్టేషన్‌రోడ్, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా
సెల్: 9885545533

పాఠకులకు ఒక అతి ముఖ్య సూచన

1. ఈ పుస్తకమును ముందు శ్రద్ధగా చదవండి.

2. మీరు ఏ మంత్రాన్ని అయినా ఉపాసించాలనుకున్నప్పుడు సరియైన వ్యక్తిని గురువుగా భావించి వారి సలహాతో ఆ మహామంత్రమును, లేక మాలా మంత్రమును లేక స్తోత్రమును లేక కవచమును ఉపాసన చేయండి.

3. రచయితనైన నేను ప్రియమైన పాఠకులకు భక్తులకు తెలియజేయునదేమన, ఈ గ్రంథమును నా ఉపాసన బలంతోను, దేవతల గురువుల అను గ్రహముతో మాత్రము వ్రాశానని మనవి చేస్తున్నాను. నా తెలివి తేటలతో వ్రాసివుంటే మిగతా రచయితల దేవతా గ్రంథాలలాగే ఉండేది.

4. అనుష్టాన లేక ఉపాసన లేక ధ్యాన జప మరియు నియమాల విషయంలో అవసరమైతే రచయితనైన నన్ను సంప్రదించగలరు. శక్తిమేరకు సలహా ఇవ్వగలవాడును.

5. ఈ గ్రంథములోని మంత్రాలన్నీ ఋషి ప్రోక్తమైనవిగాన శ్రద్ధ భక్తితోబాటు సద్గురువు సహకారముంటేనే మంత్రసిద్ధి, కాయసిద్ధి, దేవతా అను గ్రహంతోబాటు అనవరతము సత్య ధర్మ అహింసలవైపు ప్రయాణించే అదృష్టం కల్గుతుందని తెలియ చేయడమైనది.

6. ఈ గ్రంథముద్రణలోగాని, విషయంలోగాని ఏవన్నా లోపాలు ఉంటే తెలియజేయ గలరు.

ఇట్లు, అభిమాన రచయిత
కొండపల్లి వెంకటేశ్వర్లు

పరబ్రహ్మ దేవతలైన పార్వతీ పరమేశ్వరులు లక్ష్మీనారాయణులు- ఆంజనేయస్వామి రచయితనైన ఈ దాసానుదాసునకు అనుగ్రహించిన అనుగ్రహాల వివరాలు

1. దేవతలు ప్రత్యక్షంగానో పరోక్షంగానో మరియు నిజదర్శనంగానైనా లేక మానుషరూపంలో కన్పిస్తూ నాకున్న సర్వదోషాలను, రుగ్మతలను క్రమేణా 36 సంవత్సరాల కాలంలో తగ్గించి వేశారు.

2. నేను ఉపాసించిన ప్రతిమంత్రము నాకు పరిపూర్ణంగ సిద్ధిపజేశారు. మంత్రసిద్ధిని, కాయసిద్ధిని, బుద్ధి జ్ఞాన సిద్ధిని వికాశాన్ని కలుగజేశారు.

3. నవగ్రహ దేవతలు (రవి-చంద్రులు తప్ప) స్పష్టంగ ధ్యానంలోదర్శన మిచ్చేవారు. స్వప్న దర్శనంతో బాటు అప్పుడప్పుడూ సంభాషించేవారు.

4. స్వప్నంలో నవగ్రహాలు (కేతువు ఒక్కడే) మరియు నృసింహస్వామి నాకు ఖండయోగ విద్యను నాచే ప్రదర్శింపచేసేవారు. అలాగే కేతుగ్రహము ఖండయోగాన్ని నా యెదుట స్వప్నంలో ప్రదర్శించేవారు.

5. దుష్టగ్రహ బాధ సహా అందరకు ఉంటుంది. వీటి శక్తిని దునుమాడి నాతో వాటిని అణచివేసే శక్తిని దేవతలు నాకు ప్రసాదించారు. అలాగే ఈ దుష్టగ్రహాలు సర్పరూపంలో దివ్య స్వప్నంలో, నాతో స్పష్టంగా మాట్లాడేవి. సర్ప రూపంలోనే నన్ను బాధిస్తూ నాకు ప్రస్తుతం ఉన్న చెడు స్థితిని తెలియజేసేవారు. అయితే కుజ,రాహు,కేతు సర్పగ్రహాల తేడాను స్పష్టంగా తెల్సుకునే జ్ఞానాన్ని నాకు నా గురుదేవుళ్ళు, భగవంతుడు ప్రసాదించారు.

నా సాధన తొలి ప్రయత్నంలోనే దత్తభగవానుని దర్శనం:

స్వప్నంలో 1985లో దత్తాత్రేయ స్వామిదర్శనం (నేను ఉపాసించని దైవము) స్వప్నంలో 1985లో శివకేశవ భేదము పెట్టుకోవద్దని పరమాత్మ సూచించుట. ధ్యానంలో మొట్టమొదటిగా భోగిరోజున ధ్యానంలో శ్రీరామ దర్శనము కలిగింది. ధ్యానంలో రెండవసారి బాలాంజనేయుడు ధ్యాన ముద్రలో బంగారు రంగుతో ధ్యాన దర్శనం కలిగింది.

స్వప్నంలోను, ధ్యానంలోను నారసింహస్వామి దర్శనము కలిగింది.

స్వప్నంలో అమ్మవారు నేను సీకేమవుతాను నాయనా అని పరీక్షించారు. స్వప్నంలో 1986లో సుబ్రహ్మణ్య వల్లీదేవసేన దేవతల అద్భుత సమిష్టి దర్శనం కలిగింది.

స్వప్నంలో వినీలాకాశంలో ఆకాశ గంగలో స్నానమాచరించాను.

స్వప్నంలో స్వర్గలోక దర్శనము చేసే భాగ్యం ప్రసాదించారుదేవతలు.

స్వప్నంలో రాబోవు అనేక ఆపదలను, అనారోగ్యాలగూర్చి దేవుళ్ళు హెచ్చరించేవారు.

స్వప్నంలో నాకు నా కూతురుకు తిరుపతిలో దేవతలు ఆపరేషన్ చేశారు. (ఈ స్వప్నమును దేవతలు నాకిచ్చారు.)

స్వప్నంలో పార్వతీ పరమేశ్వరుల ముద్రను పూజచివరిలో వేయమని చెబుతూ నృసింహస్వామి తాను ఆ ముద్రవేసి నాకు చూపించారు.

స్వప్నంలో దగ్గర దగ్గరగా నల్లగా 50 అడుగుల పొడుగుతో 30 అడుగుల ఎత్తుతో (ఈ స్వప్నం జరిగినస్థలం శ్రీశైలం గుడి ముందు జరిగింది.) కుండలినీ దేవతా సాక్షాత్కారము, ఇద్దరిమధ్య సంభాషణ, నా సహస్రార చక్రాన్ని తన నోటితో (నా శిరస్సును) స్పృశించుట మొదలగు క్రియలు జరిగినవి.

స్వప్నంలో నేను ప్రశ్న వేయగ గత జన్మలో (ఈజన్మలోని కష్టాలకు కారణభూతము) నేను తెలియక చేసిన పాప సంఘటనను తెలియజేశారు దేవతలు.

స్వప్నంలో పరమశివుడు తన నిజరూప దర్శనమిచ్చి నన్ను శపిస్తానని అనడమూ, అలాగే శపించమని శిరస్సువంచినేను నిలబడడము, స్వామి నాతో నిన్నా నేను శపించేది, నీవునాకు అత్యంత ప్రీతిపాత్రమైనవాడవని చెబుతూ నా వీపుపై చేయివేసి నన్ను స్వామి హృదయానికి హత్తుకున్నారు.

స్వప్నంలో ఆంజనేయస్వామి పంచముఖాంజనేయ మహామంత్రాన్ని ఉపదేశించారు. ఆయన్నే మంత్రగురువుగా చేసుకున్నాను.

స్వప్నములో 2సార్లు నా ఉపాసనా శక్తి లక్ష్మీ అనే కన్యనుతీసుకొచ్చి దేవతలునాకు ఆమెతో వివాహం జరిపించారు.

స్వప్నంలో ఆంజనేయస్వామి (నిజరూపధారులు) నాకు శ్రీరామునికి లడ్డూలు తినిపించారు.

స్వప్నంలో నాకున్న కుజ, కాలసర్పదోష, నీచ చంద్రదోష, లక్ష్మీ స్థానాల్లో ఉన్న అష్టగ్రహాలు రాహుకేతు నక్షత్రాలతో సంబంధమున్న కారణంగా నాకు ఒక 20 సంవత్సరాలపాటు సర్పదేవతలు బాధించడానికి ప్రయత్నించ నేను సమస్కరించగనే వారు నిష్క్రమించేవారు. స్వప్నంలో సర్పాలు కొన్ని సార్లు నాతో మాట్లాడేవి.

స్వప్నంలో పితృదేవతలు స్పష్టమైన దర్శనమిచ్చేవారు. సూచనలిచ్చే వారు. నేను కాశీకి పొయ్యే 10 రోజులముందు నుండి దాదాపు ఒక 20 మంది పితృదేవతలు స్పష్టంగా దర్శనమిచ్చారు. అందుకే నేను కాశీలో 50 మందికి పైగా పితరులకు తర్పణము ఇచ్చాను.

స్వప్నంలో అమ్మవారు కన్పించి 3 విగ్రహాలను పూజలో ఉంచుకోమని చెప్పినది. అలాగే 1987లో ఇక 25 మండలాల సేవచేయమని ఆదేశించింది. (దక్షిణామూర్తి, దుర్గా, అంజనేయ విగ్రహాలు.)

స్వప్నంలో ఘటికాచలంలో స్వామి కన్పించి హుండీలో కాన్కలు వేయమని, పేదలకు సహాయం చేయమని ఆదేశించారు.

స్వప్నంలో 1985లో లక్ష్మీదేవి తన నిజరూపంతో నా పూజా గృహాన ప్రవేశించింది. 1985లోనే నృసింహస్వామి పూజ్యశ్రీ చందవోలు రాఘవ నారాయణగారి రూపాన నా పూజామందిరంలో ప్రవేశించారు.

స్వప్నంలో 3సార్లు దేవతలు నాకు ఆధ్యాత్మిక ప్రమోషన్‌ను ఇచ్చారు. మొదటిసారి సప్తఋషులు, 2వసారి శుక్రాచార్యులవారు, 3వసారి అంజనేయస్వామి నాకు ప్రమోషను ఇవ్వడం జరిగింది. (నిజరూపాన).

స్వప్నంలో నాపై అకారణంగా అన్యాయంగా పరమ దుర్మార్గంగా చేసిన చేతబడి ప్రయోగాలు 7ఇంటిని సమూలంగా నాశనం చేశారు దేవతలు. మొట్ట మొదటి ప్రయోగమును గూర్చి, చేసిన వ్యక్తిపేరును, ఎక్కడ ఎవ్వరితో చేసిన విషయాన్ని సుస్పష్టంగా దేవతలు తెలియజేశారు.

స్వప్నంలో నేను మొదటిసారి 7 గంటలపాటు ఒక్కడినే హోమము చేసిన రోజున పరమాత్మ 3 అద్భుతవిషయాలను తెలియజేశారు.

స్వప్నంలో గాంధీ మహాత్ముని రూపంలో కన్పించి నా జాతక వివరాలు స్పష్టంగా చెప్పడం జరిగింది.

స్వప్నంలో నా మరణకాల మహర్దశను స్పష్టంగా తెలియజేశారు. స్వప్నంలో అమ్మవారు నిజరూపంతో కన్పించి నేనుపుట్టిన నక్షత్రం, వారం, తిథి గూర్చి చెప్పడం జరిగింది.

స్వప్నంలో 3దపాలు అమ్మవారు కన్పించడము,నాతో మాట్లాడిన తర్వాత అమ్మవారిలో నుంచి తేజో నక్షత్రాలువచ్చి నాలో లీనమైనాయి.

ధ్యానంలో శ్రీశైలంలో మధ్యాహ్నం 2సార్లు శివజ్యోతి ఒక అంగుళం పరిమాణంలో 20 సెకనులపాటు కన్పించింది.

స్వప్నంలో తెల్లనిరూపంలో రాధాకృష్ణులు దర్శనమిచ్చి అద్భుతనటనను ప్రదర్శించిన తర్వాత నాతో "నీకేమి కావాలో కోరుకో సర్వస్వము నీకిప్పుడే ఇచ్చెద" అని అనడము, నాకేమివద్దని చెబుతూ నీ పాద పద్మములుతప్ప అని పాదాలు పట్టుకున్నాను.

వెన్నెల్లో స్వప్నాలు : నాకు వచ్చే దివ్య స్వప్నాలు మాత్రం వెన్నెల్లో వస్తాయి.

నన్ను పేరుపెట్టి పిలిచేదేవతలు : నన్ను నృసింహ, అంజనేయ, దుర్గా మాతా దేవతలు 50శాతము స్వప్నాలలో నన్ను పేరుపెట్టి పిలవడం నాకు ఆశ్చర్యం కల్గించింది.

సర్వరోగాలు మటుమాయం : నా ఉపాసనలో సర్వరోగాలను నా ఉపాసన బలంతో పోగొట్టుకో గలిగాను. ఉదా : 2016లో డిస్క్ ప్రాబ్లెమ్‌ను, 2020లో నడుం నొప్పిని, శిరోపార్శ్వపు నొప్పిని శాశ్వతంగా పోగొట్టారు దేవతలు.

నేనుపాసించే దేవతలు : నిత్యము దుర్గ, నారసింహ, అంజనేయ మహా మంత్రాలను సహస్రమువంతున జపించేవాడను. మధ్యలో నవగ్రహాలు, మహా మృత్యుంజయ, ధన్వంతరీ, సూర్యనారాయణ మంత్రాల తోటి మాలా మంత్రానుష్టానం చేశాను.

నాకు పూర్తిగ తృప్తినిచ్చిన కాలాలు 2 : ఒకటి నేను 2011లో తిరుమలలో ఒక నెలరోజులు, ఘటికాచలంలో ఒక మండలం,కాశీలో 2 నెలలు వరుసగా చేసిన ఉపాసన తృప్తినిచ్చింది.

రెండవది : నేను నిస్వార్థంగా నా తపోబలంతో దైవికబలంతో దైవిక జ్ఞానంతో (సొంత తెలివితేటలతోకాదు) 20కి పైగా పుస్తకాలు ఇదివర కెవ్వరూ వ్రాయని రీతిలో వ్రాసి పాఠకుల సహజమెప్పును పొందడం జరిగింది.

నేను దర్శించిన అత్యద్భుత మహిమగల క్షేత్రాలు 3: 1. ఘటికాచలం (చిత్తూరికి 40కి.మీ. దూరంలో షోలింగర్ ఉన్నది.షోలింగర్ నుండి 1 కి.మీ. దూరంలో ఉందీ ఘటికాచలం. ఇటువంటి క్షేత్రం ఇండియాలో ఎక్కడాలేదు. 2. & 3. శ్రీశైలము, కాశి (వారణాశి)

సవినయంతో మీ గ్రంథ సంకలనకర్త
కొండపల్లి వెంకటేశ్వర్లు
బాచుపల్లి, హైదరాబాదు
సెల్ : 89851 85556




ముందుగా సంకలన కర్తయైనటువంటి నా గురించి పాఠకులతో కొన్ని మంచి మాటలు

మొదటగా ఈ దైవికమైన పవిత్ర గ్రంధరచన, సేకరణ, సంకలనాత్మక కర్తనైన నా గురించి పాఠకదేవుళ్ళకు సవినయంగా మనవి చేసుకోవడం నా విద్యుక్త ధర్మంగా భావిస్తున్నాను. నేను నెల్లూరు జిల్లాలోని రావిపాడు గ్రామంలో పుణ్యదంపతులైన కొండపల్లి వెంకయ్య, రుక్మిణమ్మ గార్లకు 1954వ సంవత్సరంలో జన్మించాను. మా అమ్మ మహాభక్తురాలు, పుణ్యవంతురాలు, సంస్కారవంతురాలు. మా నాన్నగారు కుటుంబ బాధ్యతలతో తలమునకలై ఉండేవారు. 1974లో మా అమ్మ వైకుంఠప్రాప్తి పొందారు. మా నాన్నగారు వీలున్నప్పుడల్లా ధ్యానానికి (ప్రదక్షిణసేవకు) నా తోటి శ్రీశైలము, ఘటికాచలము (తమిళనాడు) వస్తూ, ఒక మండలము లేక అరమండలము లేక పావు మండలం నాతో ఉండేవారు. నా విద్యాభ్యాసం నెల్లూరు, గుంటూరు, తిరుపతి, హైదరాబాద్‌లలో జరిగింది. 1976, 1977వ సంవత్సరాలలో జరిగిన గ్రూప్–4 సర్వీసెస్‌లో రాష్ట్ర మొదటి ర్యాంకులోను, గ్రూప్–2 విభాగంలోను మామూలు ర్యాంక్‌తో ఉద్యోగాలు పొంది,రాష్ట్ర సచివాలయంలో కొంతకాలము ఉద్యోగం చేశాను. తదుపరి వ్యక్తిగత కారణాలపై గుంటూరు విద్యాశాఖకు బదిలీపై రావడం జరిగింది. 1983 కార్తీకమాసంలో భగవంతుని ఆరాధించాలి అనే నిరంతర తపన నన్ను ధ్యానయోగ సాధనకు పురికొల్పింది. 1977లో నా వివాహం జరిగింది. ఇద్దరు సంతానం ఉన్నతోద్యోగాలలో స్థిరపడ్డారు. 2011వ సంవత్సరంలో నేను పదవీ విరమణ చేయడమైంది.

నేను నాగృహంలో నాబ్రాహ్మణ స్నేహితులసలహా సహకారంతో దేవతారాధనను మొదలెట్టి తొలుతుగా పరమశివ, మహావిష్ణు, శాక్తేయ, లక్ష్మీ ఆంజనేయ, సుబ్రహ్మణ్య, కాలభైరవ, నారసింహ స్తోత్రాలను ఒక్కొక్కటి 11 సార్లకు తక్కువ కాకుండ శుచి శ్రద్ధ భక్తి అనే మూడు అంగాలు పునాదులుగా చేసుకొని ప్రార్థించాను. కొన్నాళ్లకు నా మానసిక స్థితిలోను, బుద్ధిబలం, ఆత్మస్థైర్యంలోను వచ్చిన మంచి మార్పులను గమనించాను. అదేకాలంలో సత్ గురువుద్వారా మంత్రోపదేశం పొందాలనే బలమైన కోర్కె నాలోకలిగి సద్గురు లక్షణాలు కల్గిన వారి కొరకు 6 నెలల పాటు అన్వేషించాను. చివరకు ఒక వృద్ధబ్రాహ్మణ వర్యుల ద్వారా బ్రహ్మ చారి, సద్గుణ, సదాచార సంపన్నులైన భూత భవిష్యత్ ద్రష్టఅయినటువంటి శ్రీమాన్ బ్రహ్మశ్రీ వంగర రామాంజనేయ శర్మగారిని కలుసుకోగలిగాను. వారి ద్వారా ఆంజనేయ మరియు నారసింహ మంత్రాలను గ్రహించి మంత్ర శ్లోకాలు నిత్యం ఒక్కొక్క మంత్రం వేయిసార్లు





వంతున ధ్యానించసాగాను (3గం॥కాలము).నా ఉపాసన ఉదయం తె.జా.4గం॥ నుండి ఉదయం 10 గం॥వరకు సాగేది. ఈ సంవత్సర కాలంలోనే అద్భుతమైన యోగానుభూతులు పొందాను. భూత, భవిష్యత్ వర్తమాన స్థితిగతులు స్పష్టంగా తెల్సుకొనే స్థితికెదిగాను. ఆ తర్వాత కొన్నాళ్లకు పరమాత్మే స్వప్నమున పంచముఖి వీరాంజనేయ మంత్రాన్ని ఉపదేశించడం, అలాగేపరమాత్మనే గురువుగా భావించి ఉత్కృష్టమైన అష్టముఖ గండభేరుండ జ్వాలానరసింహ ఉపాసనను, దుర్గా ఉపాసనను ఉపాసించే భాగ్యం కలిగింది. నాలో ఉన్న అరిషడ్వర్గాలు అణగారిపోవుటను, సాత్విక భావనలు వృద్ధిచెందడం గమనించాను. నా సుదీర్ఘ ఉపాసనా కాలంలో వివిధ యోగానుభూతులు కొన్ని మీ ముందు ఉంచటం నా ధర్మంగా భావిస్తున్నాను.

స్వప్నమున త్రిమూర్తుల రూపంలో సద్గురువుల సాక్షాత్కారం :

1984 జనవరి మాసంలో త్రిమూర్తులు సద్గురువుల రూపంలో దర్శనమిచ్చారు. బ్రహ్మ విష్ణువులు భూమిపైన, శివభగవానులు ముసలి ఎద్దుపై కైలాస పర్వతముపై నాట్యము చేస్తూ దర్శనమివ్వగ నేను నమస్కరించడం జరిగింది. ఇది సద్గురు సాక్షాత్కారమని నా మానస గురువులు ఇద్దరు నాతో చెప్పడం జరిగింది. ఇక దేవతానుగ్రహం సులభతరం అని చెప్పారు.

శివ కేశవ అభేదాన్ని పాటించమని పరమాత్మ సూచన :

స్వప్నమున అస్పష్టంగ కన్పిస్తున్న ఒక వ్యక్తి శివకేశవ భేదాన్ని పాటించవద్దంటూ శివకేశవ అభేద శ్లోకమైన శివాయ విష్ణురూపాయ శివ రూపాయ... శ్లోకాన్ని చెప్పడం జరిగింది. ఆ శ్లోక అర్థాన్ని తెల్సుకోవడం జరిగింది.

ధ్యానంలో మొదటిసారి శ్రీరామ చంద్రుని దర్శనం :

1984 సంవత్సరం జనవరి మాసం భోగి రోజున ఉదయం ధ్యానంలో శ్రీరామచంద్ర ప్రభువు అత్యద్భుతమైన అనిర్వచనీయమైన అద్వితీయమైన సుందరాకార మనోహర రూపంతో దర్శనమిచ్చి నన్ను కృతార్థుణ్ణి చేశారు. ఇదేకాలంలో శ్రీరామ మంత్రాన్ని 504 సార్లు చేసేవాడిని.

ధ్యానంలో శ్రీఆంజనేయస్వామి దర్శనం :

1984 మాఘమాసంలో శ్రీ ఆంజనేయస్వామి ధ్యానంలో బంగారు వర్ణంతో వారు ధ్యానముద్రలో కన్పించారు. ఇదే కాలంలో ఆంజనేయ మంత్రాన్ని 1008 సార్లు చేసేవాడిని.

కుండలి దేవత సాక్షాత్కారం–కుండలినీ శక్తి జాగృతి :

1984 మే మాసంలో స్వప్నమున కుండలినీ దేవత సాక్షాత్కరించింది. ఆ దేవత సర్పరూపాన నేలపై నల్లని రూపంలో 50 అడుగుల పొడవుతో, పైన

శూన్యంలో 40అడుగుల పొడవున 9 లేక 10 శిరస్సులు కల్గి కన్పించి నా పేరు నుచ్ఛరిస్తూ "వెంకటేశ్వర్లు నీ చేతిలోని ఆ వస్తువును పారెయ్యి" అనడము, నేను పారవేయడం జరిగింది. నేను అనంత భక్తితో నమస్కరించగ పడగల మధ్యనున్న శిరస్సు నోరు తెరచినా శిరస్సును తన నోటిలోనికి తీసుకొని మూడుసార్లు ఊర్ధ్వస్థితికి పీలుస్తూ ఉన్న స్థితిలో నాకు బ్రహ్మానందం కల్గినది. తదుపరి శిరస్సును వదలి నా శిరస్సు బ్రహ్మరంధ్రం మీద, కుండలినీ సర్పము మధ్య శిరస్సు మొదటి భాగంతో ఏవో వ్రాయడం గమనించాను. తదనంతర కాలంలో నేను సంకల్ప మాత్రమున భగవంతునికి నివేదించడమే తరువాయి, భూత, భవిష్యత్ వర్తమాన స్థితులను తెల్సుకోగలిగే అదృష్టం కల్గింది.

నా గత జన్మనుగూర్చి ఆ జన్మలో నేను చేసిన పొరపాటును గూర్చి స్వప్నమున తెల్సుకొన్న విధము :

1985 వ సంవత్సరంలో ప్రస్తుతం వున్న జన్మకు, అనుభవిస్తున్న బాధలకు కారణాలను తెల్సుకునేందుకు భగవంతునికి భావనారూపంలో ప్రశ్నవేయగ అదే రాత్రి స్వప్నంలో నేను, నా శరీరాన్ని, రూపాన్ని భావనా మాత్రంగ దర్శించాను. నేను గత జన్మలో దర్శించిన (తమిళనాడులోని ఘటికాచలక్షేత్రం) క్షేత్రాన్ని, అక్కడ నాకు తెలియకుండా నాచే జరిగిన పొరపాటును తద్వారా అవతల వ్యక్తికి జరిగిన ఆపదను దర్శించాను. క్షేత్రంలో స్వామిని (నారసింహ, ఆంజనేయులను) దర్శించి బయటకు వచ్చి సూర్యుని కెదురుగ (ఉదయం 9గం॥లకు) నిల్చొని ఎడమచేతిలోని దండమును చంకలో పెట్టుకొని, కుడిచేతిలోని తీర్థచెంబును నేలపై నుంచి ఈ ఆపద నుండి దాసుని రక్షించి పునీతుణ్ణి చేయమని ప్రార్థించాను. ఆ సమయాన నా ముఖమును, నా శరీరాన్ని నేను భావామంత్రమున దర్శించ గలిగాను. క్షేత్రం చుట్టు ప్రక్కల ప్రాంతాన్ని దర్శించాను. నన్ను నేనుచూడ గల్గిన సందర్భం అయిపోయి స్వప్నమున మెలుకువ వచ్చిన తర్వాత నేనెవరో తెల్సుకొన్నప్పుడు ఆనందం,ఆశ్చర్యం కల్గినది. నేనెవరో అనేది బ్రహ్మ రహస్యము గాన ధర్మాన్ని అతిక్రమించరాదు గాన వ్రాయటంలేదు.

స్వప్నమున భగవానుని దివ్యమంత్రోపదేశం :

సద్గురువుచే మంత్రోపదేశానికి 6 నెలలు వెతుకులాడి నిరాశపొందిన సందర్భంలో 1985 సంవత్సరంలో మే మాసంలో శనివారం అశ్వనీ నక్షత్రం శుభదినాన ఆంజనేయస్వామి స్వప్నములో దివ్యప్రక్రియ ద్వారా మంత్రోపదేశము చేసి నన్నుద్ధరించాడా భగవానుడు. అప్పటి నుండి మనుష్య రూపాన వున్న హనుమద్దాస ఆంజనేయశర్మ గారి సలహాతో నిత్యము 1008 సార్లకు తగ్గకుండా, ధ్యానము చేసే అదృష్టం కల్గింది.

మంత్రోపదేశం తర్వాత ఘటికాచలంలో (తమిళనాడు) ఒక మండల దీక్షను చేసే కాలములో ఒకరోజు స్వప్నమున ఆంజనేయస్వామి పెద్దకోతి రూపాన నా ఎడమ చెవిని వ్రాసుకుంటూ క్రిందకు దూకడం ఎదురుగనున్న శ్రీరామచంద్రునితో (నిజరూపధారి) నేను "స్వామీ చూడండి నన్ను తగులుతూ స్వామి దూకాడు" అని చెప్పగా స్వామి నా దగ్గరకు వచ్చి ఆంజనేయస్వామి కుడిచేతిని నా కుడిచేతిలోను, అలాగే స్వామి ఎడమచేతిని నా ఎడమచేతిలో ఉంచి ఇద్దరి చేతులను పట్టుకొని "కలకాలము మీరిద్దరూ స్నేహితులుగా ఉండండి" అని అనడం జరిగింది.

రెండవ గురువు గారి పరిచయం :

ప్రముఖ ఉపాధ్యాయులు అఖండ శ్రీ చక్రోపాసకులు, కావలి పట్టణ వాసియైన బ్రహ్మశ్రీ పెళ్లూరి కోటయ్యగారు నాకు పరిచయం గావడం నా అదృష్టము. వీరు నేను అనేక సంవత్సరాలు శ్రీశైలంలోపావు మండలం వంతున ఉపాసిస్తూ, అనేక దైవ రహస్యాలను, ఉపాసనా రీతులను, మంత్ర విషయాలను చర్చించేవారము. వీరి కుటుంబ సభ్యులలో నేనొకడినైనందుకు సంతోషించాను. నాకెదురయ్యే క్లిష్ట సమస్యలను చాలా సార్లు పరిష్కరించారు బ్రహ్మశ్రీ కోటయ్య గురువుగారు.

గతజన్మలోని సద్గురువును దర్శించుట :

గత జన్మలోని గురువు గారిని స్వప్నములో దర్శించాను. వారిని వారి కుమార్తెను, భార్యను దర్శించాను. వారు నా దగ్గరకు వచ్చి "నేను నీకుపదేశించిన మహామృత్యుంజయ మంత్రాన్ని నీవు నీ శిష్యునకు ఉపదేశించావు గదా ! అతడు ఆ మంత్రాన్ని దుర్వినియోగం చేయలేదు గదా " అని అనిన వెంటనే నా శిష్యుని అడిగివస్తానని గురువుగారితో చెప్పి నా శిష్యుని గృహానికి పోయి పై విషయాన్ని ప్రస్తావించగ మహామృత్యుంజయ మహా మంత్రాన్ని దుర్వినియోగం చేయలేదని నాతో చెప్పగ, అదే విషయాన్ని మా గురువు గారి దగ్గరకు వచ్చి చెప్పగ వారు తలూపినారు. స్వప్నమున గురువుగారి కుమార్తెను, ధర్మపత్నిని దర్శించాను. వారే ఈ జన్మలో నా మొదటి గురువు హనుమద్దాసని తెల్సుకున్నాను. (ఈ జన్మలో వీరు బ్రహ్మచారిగ ఉన్నారు.)

కంచి స్వాముల (చంద్రశేఖర సరస్వతీస్వామి) దర్శనము-యోగాను భూతి :

1985లో కావచ్చు తమిళనాడులోని ఘటికాచలంలో 45 దినాల ఉపసనానంతరం కంచి పెద్ద స్వాముల వారిని దర్శించగ వారు సుమారు 17 నిమిషాలు నన్ను రెండుచేతులు పైకెత్తి అంత సమయం చేతులు దించ కుండా ఆశీర్వదించారు. నన్ను గూర్చి చాలా విషయాలు చెప్పడం జరిగింది.

మొట్టమొదటిసారి ఒక యోగీశ్వరుని కల్సి మాట్లాడే అదృష్టం కలిగింది. (నేను మాట్లాడింది ఒక్కటతామే) వార్కి సాష్టాంగ నమస్కారం వారి అనుమతితో చేసే అవకాశం కల్పించారు స్వామీజీ.

దేవతలచే శాపానుగ్రహం మరియు ఖండయోగ ప్రదర్శన :

నాకుశాపాను గ్రహమున్నదనే విషయాన్ని ఆంజనేయస్వామి, శనైశ్చర స్వాములిద్దరు స్వప్నమున నాకు తెలియజేశారు. ఆంజనేయ, శనైశ్చర స్వామి, నేను మద్రాసులోని సముద్రతీరంలో స్నానం చేశాము. ఆంజనేయ స్వామి స్నానానంతరం ఒడ్డుకు వెళ్లిన సందర్భంలో నేను కూడ స్నానానంతరం నా కుడికాలును నీళ్లలో నుంచి ఇసుకలోకి కాలుపెట్టి ఎడమకాలు కూడ ఇసుకలో పెట్టబోగా నా ఎడమకాలును శనైశ్చరస్వామి గట్టిగపట్టుకొన్నారు. వదిలిపెట్టమని అడుగగా వదలినారు. ఇక్కడ ఇద్దరికి కొంత ధర్మపరమైన సంభాషణ జరిగింది. మూడవసారి నేను పోబోగా మరల స్వామి నా ఎడమకాలును పట్టుకోగా,నేను వెనుకకు మరలి శనైశ్చరస్వామి చేసిన తీరును ఆక్షేపిస్తూ 3 సార్లు ధర్మాతిక్రమణ జరిగినది అని చెబుతూ ఇప్పుడే నిన్ను శపిస్తానని చెబుతూ నేను సముద్రజలాన్ని తీసుకొని (నార సింహ) అష్టముఖ గండభేరుండ జ్వాలా నృసింహ మంత్రాన్ని ఉచ్ఛరించే సమయంలో, శనైశ్చరస్వామి కూడ జలాన్ని చేతిలోకి తీసుకొని మంత్రిస్తుండగా, నేను నాలో ఇలా భావించి చెప్పాను. ఇద్దరం శపించుకొని శక్తి హీనులవడం మంచిదికాదని చెప్పగ స్వామి అంగీకరించి, 4వ సారి నన్ను అడ్డుకోలేదు. నేను దూరాన నడచిపోతున్న ఆంజనేయస్వామిని కల్సు కున్నాను.

నేను, నా ఉపాసనా ప్రయాణంలో నవగ్రహాల ధ్యానంలో సూర్యుడు తప్ప అందరూ దర్శనమిచ్చేవారు. కేతు ధ్యానంలో (ప్రతిసారి) నేను ఒక రహదారిలో శరీరాన్ని ఖండఖండాలుగా ఖండించగా మరలా ఒకటి అయ్యేవి. 1994 మే మాసంలో ఒక గాయత్రీ ఉపాసకుని రూపంలో నాకుకన్పించిన సందర్భంలో నేను నా శిరస్సు,గుండె,పాదాలు,చేతులు లాంటి భాగాలను వేరువేరుగ చిన్న చిన్న ముక్కలుగ ఖండించి కుప్పలుగ పెట్టాను. స్వామి వాటినన్నింటిని స్పృశించి అన్నీ బాగానే వున్నాయి. శిరస్సులోనే కొంత ఇబ్బంది స్థితి ఉందని చెప్పడం జరిగింది.

స్వప్నమున శివజ్యోతి దర్శనం మరియు నా మరణ రహస్యాన్ని వెల్లడించిన వైనము :

1986 జనవరిలో నా రెండవ గురువు గారు నేను శ్రీశైలంలో ధ్యానం చేస్తున్నప్పుడు (12 రోజులు) ఒకరోజు కొద్ది సమయంలో ధ్యానంలో 3 సార్లు శివజ్యోతి దర్శనమిచ్చినది. ఒకానొక సందర్భంలో లౌకిక పాప విషయాలపై విరక్తిపొంది (1996లో) ఇక నేను మీ దగ్గరకొస్తాను స్వామి (సాత్వికమార్గంలో)

ఈ జన్మ ఇంతవరకు చాలు అని ఒకరాత్రి గృహంలో సంకల్పము చెప్పగ అదే రాత్రి స్వప్నంలో సుప్రసిద్ధ జ్యోతిష్కుని రూపంలో కన్పించి "అప్పుడే నా దగ్గరకొస్తానని త్వరపడతావేమి, అప్పుడే కాదు రవి మహర్దశలో నా దగ్గరికొస్తావు. (తులాలగ్నానికి రవి బాధకుడు) అనడం జరిగింది.

పరమశివుడు నన్నుఒకానొక సందర్భాన శపిస్తానని ఆగ్రహించుట :

నేనుసాధారణంగ తెల్లవారుజామున 3 గంటల నుండి ఉ 10 గం॥ల వరకు (కొన్ని సందర్భాల్లో ఇంక కొంచెం ముందుగ కూడ) ధ్యానంలోఉండేవాడను. ఒకానొకక్లిష్ట సమస్యను అధికమించుట కొరకు ప్రత్యేక ఉపాసనను 2004 కార్తీకమాసం, మార్గశిర, పుష్యమాసాలలో చేసే సందర్భంలో నాకు ఒకరోజు 40 సార్లదాకా మోషన్స్,రెండవ రోజు 20 సార్ల దాకా మోషన్స్ అవ్వడము, నేను (ప్రత్యేక ఉపాసన కాలంలోఇటు వంటి ఆటంకాలు రాకూడదనే భావనతో) స్వామిని ఇలా ఉపాసన మధ్య కాలంలో మోషన్స్ అవ్వడం ధర్మం కాదు గదఅనే ప్రశ్నతో భగవంతునిపై తిరుగుబాటు (సాత్విక తిరుగుబాటు) చేశాను. అదే రాత్రి నేను స్వప్నంలో పార్వతీ పరమేశ్వరులను అర్చిస్తున్న సమయంలో, పరమశివుడు దిగ్గున లేవగా స్వామికి నమస్కరించడమూ, స్వామి స్వరూపాన్ని చూసి నేను ఆశ్చర్యంతోను, స్వామి గద్దించినందుకు కొంత భయంతోను నమస్కరించగా (స్వామిని నేనుఅశ్వత్థ వృక్షం క్రింద పూజిస్తుండడం జరిగింది) స్వామి వెంకటేశ్వర్లూ నీవు పూజలో పొరపాటు చేశావు" అనడమూ, నేనుండి నేనుతెల్సుకున్నంతవరకూ, తెల్సిన విధంగా పూజచేస్తున్నాను. తెల్సి తప్పు చేయలేదు అంటూ, నాకు తెలియకుండ తప్పుచేశానేమో అనగా, స్వామి "తప్పుచేశావని రెండవసారి" అలాగే మూడవసారి స్వామి నీవు తప్పు చేశావని నేను చెబుతున్నానుగా అని అనడం జరుగగ, అప్పుడు స్వామి నిన్ను ఇప్పుడే శపిస్తానని అనడమూ, నీ ఇష్టప్రకారం శపించు స్వామి,శపించు నన్ను ఒక కుష్టు వ్యాధిగ్రస్తుడుగ శపించి, నా జన్మజన్మల దుష్కర్మల ననుభవించే భాగ్యం కల్గించమని ప్రార్థిస్తూ నమస్కరించగా, స్వామి ఎడమచేయిని నా వీపుపైన, ఉంచి దగ్గరకు తీసుకొని, కుడిచేతిని శిరస్సు పై నుంచి తన హృదయానికి నన్ను హత్తుకొని "నిన్నా నేను శపించేది నీవు నాకు అత్యంత ప్రీతి పాత్రమైన వాడివి నిన్ను పరీక్షించడానికే ఇదంతా" అని స్వామి అనడము తర్వాత మెలుకువ రావడం జరిగింది.

అమ్మవారు నన్ను చూపిస్తూ ఈయన మహిమ గల వాడవుతాడని చెప్పుట :

స్వప్నమున (1990సం॥లో) ఒకానొక పెద్ద మందిరాన ఒక చివర గణపతి స్వామి ఠీవిగా కూర్చొని ఉంటాడు. 3 లేక 4 చిన్న కోతులుంటివి. ఠవ పెద్దకోతి నిజరూపమున వున్న గణపతి స్వామి దగ్గరకు వెళ్లి " ఆస్థానం

నాది నీవు ఈ స్థానంనుండి దిగమని చెబుతూ గణపతి హస్తాలను పట్టుకొని క్రిందకు లాగు తుండగ, విఘ్నేశ్వరుడు దిగనని మొరాయిస్తూ ఉంటూ, ఇద్దరు తగవుపడుతున్న సమయంలో నేను వారి దగ్గరకెళ్లి ఎవరు ఉన్నత స్థానంలో వుంటే ఏమిఇద్దరూ ఒకటేగదా, ఇలా తగవులాడుట సరికాదని కోతి రూపంలో నున్న అంజనేయ స్వామిని చేయిపట్టుకొని ఇవతలకు తీసుకువచ్చిన సందర్భంలో నాకు ఎడమ ప్రక్కనున్న అమ్మవారు నావైపు చూపిస్తూ "ఈయన భవిష్యత్తులో మహిమ గలవాడవుతాడు" అని గణపతి దగ్గరకు వెళ్లి నిలబడగ స్వప్న సమాప్తి జరిగింది.

జ్యోతిష శాస్త్రము పదిమందికిచెప్పు, అదృష్టము నీకున్నదని అమ్మ వారు సూచాయగా చెప్పుట :

1996వ సంవత్సరంలో ఒకానొక శుభదినాన స్వప్నంలో అమ్మవారు గంగానదిలాందినది మధ్యలో చేయిని చెంపక్రిందుంచి తీవిగాపరుండి ఉంటారు. నేనుచూచిన వెంటనే అమ్మవారు ఇక్కడ ఉన్నారే (నిజరూపాన) అంటూ పోయి భక్తి ప్రపత్తులతో నమస్కారము చేయగా ఆమె నీ నక్షత్రము అనూరాధ, పంచమితిథి, బుధవారము అన్నతర్వాత లేచినిలబడి ఆశీర్వదించి, 10 సంవత్సరాల బాలికగా మారి చిరునవ్వు నవ్వుతూ తూర్పువైపునకు వెళ్లింది.

స్వప్నమున శివుడు నాగప్రతిష్ఠ చేయమని చెప్పుట అలాగే రాధాకృష్ణుల దర్శనంతో వరం కోరుకోమనుట :

2008 సంవత్సరం కార్తీకమాసాన సాక్షాత్తు శివభగవానుడు నాగప్రతిష్ఠ చేస్తూ కన్పించగ నేను కూడ నాగప్రతిష్ఠ చేస్తాను అనగా, స్వామి చెయ్యి అని ఆదేశించారు. 2011వ సం॥లో నాగప్రతిష్ఠ చేయడం జరిగింది. 2009 సంవత్సరములో ఒకానొక శుభదినాన రాధాకృష్ణులు అద్భుతమైన నాట్యప్రదర్శన గావించిన అనంతరం, రాధామాత నాట్యము చేస్తున్న వేదిక చివరన నిలబడి, నా వైపు అనుగ్రహ దృక్కుతో చూస్తుండినది. ఇద్దరు అద్భుతమైన తెల్లని రూపంలో ఉన్నారు. కృష్ణపరమాత్మ నా దగ్గరకు వచ్చి చేతిలోగల పిల్లన గ్రోవి నావైపు చూపిస్తూ "నీకేమి వరం కావాలో కోరుకో" అనగ నేను "నాకేమి వద్దు స్వామి నీ పాదపద్మములు తప్ప" అని పాదములు పట్టుకొనడము, స్వామి నా వైపు అనురాగ దృక్కులతో చూస్తూ "ఇకనుండి తిరుమలలో, కాశీలో ధ్యానం చేసుకో" మని ఆదేశించడం జరిగింది.అంతకు ముందు నేను తమిళనాడు (వేలూరుజిల్లా) లోని షోలింగర్‌కు ఒక కిలోమీటరు దూరంలో ఘటికాచల స్వయంభూక్షేత్ర వైనాలైన యోగ నృసింహ, యోగ ఆంజనేయ (దశముఖాంజనేయ) స్వాముల గార్ని 1984 నుండి అనేక మండలాలు ధ్యానం చేశాను. అలాగే శ్రీశైలంలో ప్రతిసంవత్సరం 12రోజుల వంతున ధ్యానంలోగడిపేవాడిని. ప్రస్తుతం

కాశీలోను, తిరుమలలోను కొన్నిమండలాలు ధ్యానంలో గడుపుతున్నాను. అనేక అద్భుత అనుభవాలుపొందాను. కాశీ మొదటిసారి వెళ్లే ముందు మూడుసార్లు కాశీవిశ్వేశ్వర లింగమును ఒకే రోజు స్వప్నమున దర్శించే భాగ్యం కలిగింది.

నేను దగ్గర దగ్గర 20 కి పైగా దేవతాపుస్తకాలను గురువులు, దైవానుగ్రహం వల్ల విషయాలను సేకరించి వ్రాసే భాగ్యం కల్గిందని భావిస్తు న్నాను.నేను నా జీవిత ప్రయాణంలో 40 సం॥రాలనుండి సత్యము, ధర్మము, అహింసయుతంగా పంచభూతాలతో, పంచ యజ్ఞాలతో సంబంధం కల్గి నిక్కచ్చిగా ప్రయాణించే అదృష్టం నా ఉపాసన కల్గించింది.

ఈ దేవతా పుస్తకాలను వ్యాపార దృక్పధానికి శతకోట్ల మైళ్ళ దూరంలో ఉంచాను. ఉద్యోగ ధర్మంలోను, వ్యక్తిగత ధర్మంలోను ఒక్కరూపాయి అకార ణంగా, అధర్మంగా నా దరిచేరనివ్వలేదు. అదేబాటలో ఈ దేవతా పుస్తకాల విషయంలోనూ కొనసాగించే భాగ్యం నాకు భగవంతుడ్ని ప్రసాదించమని కోరు తున్నాను. ఈ పుస్తకాలను టి.టి.డి తిరుమలలో ఆ పరబ్రహ్మదేవతకు అంకిత మివ్వాలని భావిస్తున్నా. ఆ అదృష్టం ఎలావుంటుందో వేచిచూడాలి. వీలు కానపుడు ఏదైనా హిందూ ధర్మపరిరక్షణ సమితికైన సమర్పించుకునే భాగ్యం ఆ దేవ దేవుడు నాకు కలుగజేస్తాడని భావిస్తున్నాను. వ్యాపార దృక్పధంతో గాకుండ పది మందికి ఉపయోగపడాలని నా తపోయోగ శక్తితో ఆలోచించిఅనేక రకాల రుగ్మతలకు ఎలా ఉపాసించాలో, ఏ మంత్రాలను ఎలా ఉపాసించాలో వ్రాసి మీకందించే భాగ్యం కలిగింది. ఈ పై ప్రయత్నంలో కొందరి అద్భుతమైన వ్యక్తుల ప్రవచనాలునాకు స్ఫూర్తి కల్గించాయి. వారెవరనగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుగారు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మగారు, బ్రహ్మశ్రీ మైలవరపు శ్రీనివాసరావుగారు, జీ టివిలో గోపురంలో ప్రవచించే సంధ్యాలక్ష్మి గారు. వీరికి నా ప్రణామాలు చేస్తున్నాను.

1984 నుండి గత జన్మ పుణ్యఫల జ్ఞానంవల్ల కల్గిన అదృష్టవశమున, తల్లిదండ్రులు నేర్పిన సాత్వికభావనలవల్ల, ఇద్దరి గురువులు బోధించిన బ్రహ్మ జ్ఞానంవల్ల నేను నిత్యము దేవతార్చనలోను, అహింసా వ్రత దీక్ష కొనసాగించడం లోను, బ్రహ్మయజ్ఞమును, దైవ యజ్ఞమును, పితృయజ్ఞమును, మనుష్య మరియు భూతయజ్ఞమును మనసా వాచా ఆచరించే భాగ్యము కల్గింది. మంత్ర శాస్త్ర, ధ్యాన, రోగనివారణ సంబంధంగాను, ఉపాసన చేయు విధంలోను, ఇతర వ్యక్తిగత గృహసంబంధ బాధల నుండి విముక్తి పొందే విషయాల్లోను, జ్యోతిష్‌శాస్త్ర సంబంధంగ ఉచిత సలహా సహకారాలు అందించే అదృష్టం నాకు మాత్రమే కల్గిందని భావిస్తున్నాను. 2012 నుండి 20 రకాల పుస్తకములు వ్రాయుటలో నిమగ్నమైయున్నాను. 2017 చివరికి అవి పూర్తిగా గలవని ఆశిస్తున్నాను.





ఈ పుస్తకాలన్నీ దేవతా సంబంధాలే. అదృష్టం బాగుంటే ఈ దైవ సంబంధ పుస్తకాలన్నీ తిరుమల తిరుపతి శ్రీలక్ష్మీ వేంకటేశ్వరుని పాదపద్మాలకు కైంకర్యంచేసే భాగ్యం భగవంతుడు నాకు ప్రసాదించాలని కోరుకుంటున్న మీ అభిమాన పాత్రుడు.

పాఠకదేవుళ్లందరూ మంత్ర యంత్ర తంత్ర విభాగాలైన పుస్తకములను కొని వాటిని చూసి మరియు గురుముఖత సలహాలు పొంది సాధన చేయాలి. నేనుకూడ అలానే సాధనచేసిన వాడనే. ఇప్పటికీ నేను సదా నేర్చుకొంటూనే ఉన్నాను. వింటు ఉన్నాను. విషయాలను అలాగే చదువుతూ ఉన్నాను. ఇప్పటికీ అనేక దైవిక విషయాలగూర్చి గురువులను సంప్రదిస్తూనే ఉంటాను. ఆశ్చర్య మేమంటే నాకు దేవతలు ఇచ్చిన స్వప్న దృశ్యాలను, పరిపూర్ణ అనుగ్రహాన్ని అలాగే అనేక కష్టాలను దాటుకొని బయటపడిన విషయాలను తెల్సుకొని నా గురుదేవుళ్లు ఆశ్చర్యపోయేవారు. ఒక్కోసారి సీరియస్‌గాను అలాగే సంతోషం గాను నాతో వాళ్ళు మమ్ములను ఉపాసనలో దాటి చాలా ముందుకు పోయావని చెప్పేవారు. ఈ ఉపాసనా క్రమంలో అనగా 36 సం॥రాల కాలంలో అమ్మవారు నన్ను పరీక్షించడం, అందులో నేను పాసుకావడం, త్రిమూర్తులు సద్గురువుల రూపంలో స్పష్టమైన అనుగ్రహం స్వప్నంలో ఇవ్వడం, ఆ తర్వాత 9 శిరస్సులతో చాలా పెద్ద నల్లని స్వరూపంతో స్వప్నంలో కన్పించి నాతో మాట్లాడిన కుండలినీ దేవత అనుగ్రహించిన తీరు, లక్ష్మీదేవి మరియు నృసింహస్వామి విడివిడిగా నా పూజాగృహమున ప్రవేశించిన విధములాంటి అనేకానేక విషయాలున్నవి. ధ్యానము మొదలుపెట్టిన నాటినుండి రాహు(కేతువులు)వు ఒక 4 దఫాలు స్వప్నంలో కన్పించి స్పష్టంగా మాట్లాడడము, దానికి నేను సమాధానము ఇవ్వడం జరిగింది. ఒకానొక సందర్భంలో వీరితో స్వప్నములో నన్నెపుడు కరుణిస్తావు స్వామీ అని అడుగగా రాహువు సమాధానం చెప్పకుండ పుట్టలోకి (1987లో) పోవడం జరిగింది.స్వప్నమున అమ్మవారు ఒక శివాలయంలో దర్శనమిచ్చి ఇక నీవు (1997మే నెలలో) 25 మండలములు సేవచేయాలని చెప్పడము, నేను అమ్మనుమరుసటి రోజు మండలమంటే 41రోజులా, 45 రోజులా అని అడగడము, అమ్మ కలికాలాన మండలానికి 48 రోజులు ఆచరించాలని చెప్పడం జరిగింది.

నాకు 1980 ప్రాంతంనుండి శిరోబాధ నిరంతరం ఉండేది. 1985 ఆ ప్రాంతంలో దేవతలకు ఒక 45 రోజులు తదేక దీక్షతో శిరోబాధ రహితానికవసర మైన ఉపాసనచేయగ, నాకు పూర్తిగ శిరోబాధను దేవతలు లేకుండ చేశారు. అయితే మళ్లా 2002వ సంవత్సరంలో నాకు శిరోబాధ రావడం జరిగింది. అప్పుడు ఆ బాధ ఉపశమనానికి సూర్య, ధన్వంతరి, గోపాలసుదర్శన చక్రరాజ మహామంత్రాల ఉపాసనతో దాని తీవ్రతను





మూడుపాళ్లు తగ్గించకలిగాను. నాల్గోవంతు ఇంకా ఉన్నది. కారణం గత జన్మల కర్మానుభవము అనుభవించాలి గదా! స్వామి 1995లో నేను వైకుంఠం చేరేసమయము రవి మహర్దశలో జరుగుతుందని ఒకానొక క్లిష్టపరిస్థితిలో ప్రశ్నవేయగా స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు రవిమహర్దశ జరుగుచున్నది. ఈ భవబంధాలు ఎప్పుడువీడి నా స్వస్థానానికి ఎప్పుడు (వైకుంఠధామం) వెళతానా అని ఎదురుచూస్తున్నాను. ఈ నా రవిమహర్దశ జాతకరీత్యా ఎంత బాధాకరమైందంటే (తులాలగ్నానికి 11వ అధిపతి రవి అతనే బాధకుడు, పైపెచ్చు రవి 6వ ఇంట ఉచ్ఛస్థితిలోనున్న లగ్నాధిపతితో రోగస్థానం మీనంలో ఉన్నాడు, పైపెచ్చు ఉచ్ఛస్థితి పొందిన శుక్రునితో కల్సి ఉత్తరాభాద్ర నక్షత్రంలో ఉన్నాడు.) గడచిన 30 సంవత్సరాల్లోను, ఇప్పుడు గడచిన ఒక సంవత్సరము శుక్ర రవి మహర్దశలో అనేక అంతర్ బహిర్ బాధలు నాకెదురయ్యాయి. ఒకానొక సందర్భంలో 20 సంవత్సరాల నాడు ఆరోగ్య (ముఖ్యంగ మోకాళ్ల కీళ్లు) విషయంలో ఇబ్బంది పడేటపుడు, ధ్యానరీత్యా కారణము రవిగ్రహమై ఉన్నపుడు,రవి జపము 2రెట్లు అనగా 12 వేలు చేయగా స్వప్నములో బంగారు కిరీటిధారియైన రవి అగ్ని గుండంలోంచి లేచి నేలమీదకి దిగి నాకు వెన్నుచూపుతూ పోయినాడు. వెన్ను చూపరాదు. రవిదోషం తీవ్రత దీన్నిబట్టి తెలుస్తుందన్నమాట. నేను నా పంచముఖి వీరాంజ నేయ, అష్టముఖ గండభేరుండ నారసింహ, దుర్గామంత్రాలను చేస్తూ, ఎక్కువ సమయం తీసుకొని శెలవుల్లో గ్రహాలకు చేస్తున్న సందర్భాలలో 9 గ్రహాలలో రవి,చంద్రులు ధ్యానంలోగాని, స్వప్నంలోగాని ఏమాత్రం కన్పించక పోవడం జరుగుతుండేది. దానికి కారణం రవి బాధకుడై, రోగస్తానమందుండడం, అలాగే చంద్రుడు నీచపడి కుటుంబస్థానంలో ఉండడం కారణమయ్యింది. మిగతా గ్రహాలన్నీ ధ్యానమునందు మరియు స్వప్నములో స్పష్టంగా మంచి చెడుల దర్శన మిచ్చేవి. కేతువుకు ఎన్నిసార్లు జపంచేసినా స్వప్నంలో శరీర ఖండయోగ ప్రదర్శనను ఇచ్చి చూపేవాడు. పైన చెప్పిన 3 మంత్రాలను ఒక్కొక్కటి సహస్రం వంతున చేస్తూ ఉండేవాడిని.

నేను ప్రతి సంవత్సరము శ్రీశైలంలో 12 రోజులు, ఘటికాచలంలో (తమిళనాడు) 48 రోజులు ధ్యానంలో గడిపేవాడిని ఇంటిదగ్గర మాత్రం తెల్లవారు జామున 4గం. నుండి ఉదయం 10గం.వరకు ధ్యానంలో గడిపే వాడిని. క్షేత్రాలలో మాత్రం తెల్లవారుజామున 4గం. నుండి రాత్రి 7గం. వరకు నిరంతరం ధ్యానంలో ఉండేవాడిని. క్షేత్రాలలో దేవతలు ఇచ్చిన దర్శనాలను ఇదివరకే తెలియచేసి ఉన్నాను.జ్యోతిష శాస్త్రంలో 1996లో శ్రీ రాజరాజేశ్వరి మాత స్వప్నంలో నాపుట్టుక వివరాలు, నక్షత్రం, తిథి,చెబుతూ ఆశీర్వదించింది. అప్పటినుండి జ్యోతిషశాస్త్రమును అన్ని కోణాలలో అధ్యయనం

చేసి తదనుగుణ నోట్సును వ్రాయగలిగాను. దోషనిర్ణయంలో నా వాక్కు ఇతరులపట్ల సుసంపన్నము చేసింది దుర్గామాత. జ్యోతిషశాస్త్ర ఫలితాలు చెప్పడంలోను మరియు నేను భక్తులకు చెప్పే మంత్రాల ఉపాసనా విధానాన్ని తదనుకూల రీతిలో చెప్పే వాక్శుద్ధిని అనుగ్రహించింది దుర్గామాత. నేను పరిశీలించిన జాతకాలన్నింటిలోను నా సొంతజాతకము లగ్నము. లగ్నాధిపతి శుక్రుడు ఉచ్ఛస్థితి ఆరింట ఉండడము, లగ్నంలో ఉచ్ఛ శనిగ్రహము ఉండడము లగ్నాధిపతి ఉచ్ఛపడిన రాశిగ్రహము అధిపతి గురువై ఆ గురువు అష్టమస్థానమందుండుట పరిపూర్ణ మోక్షము కల్గు జాతకము. గురువు ఉన్న రాశి వృషభరాశ్యాధిపతి కూడ ఉచ్ఛస్థితి పొందియుండుట గొప్పవిషయమే. నా ఈ ఉపాసనా ప్రయాణంలో దేవతలిచ్చిన అనుగ్రహ మెటువంటిదంటే అడిగిన దాదాపు ప్రతివిషయానికి సమాధానం వచ్చేది. వాటిని పరిష్కరించుకొన్న సందర్భ సంఘటనలన్నీ అద్భుతాలే. 1987లో వేదాద్రి నృసింహక్షేత్రంలో సేవచెయ్యమని ఆదేశించారు నృసింహస్వామి. ముఖ్యంగ దేవతలు ప్రముఖ మఠాధిపతుల రూపంలోను, శ్రీకంచి చంద్రశేఖర సరస్వతీ స్వామిరూపంలోను, ఉపాసకుల రూపంలోను, కొన్నిసార్లు తమ నిజరూపంతోను దర్శనమిచ్చి మాట్లాడే వారు. అనేకసార్లు కుండలినీ దేవతతో సహా అందరు దేవతలు నాపేరును ఉచ్చరిస్తూ విషయాలు చెప్పేవారు. ఇది ఒక ప్రత్యేక విషయంగా దైవజ్ఞులు చెప్పడం జరిగింది. 10 సంవత్సరాల క్రితము నేను మొట్టమొదటి సారి సొంతంగా హోమం చేసినపుడు, ఆ రోజురాత్రి యజ్ఞపురుషుడు స్వప్నంలో కన్పించి 3 అతిముఖ్య విషయాలు స్పష్టంగా చెప్పడం జరిగింది. అలాగే అనేక సందర్భాలలో అనేక విషయాలను దేవతలు సూచనప్రాయంగ తెలియజేసే వారు. 2017 నుండి నేను స్వామి ఆదేశంతో నిర్గుణోపాసన చేస్తున్నాను. నిత్యము ఒక 12 గంటలు ధ్యానంలో ఉండేందుకు ప్రయత్నిస్తూ ఉన్నాను. 90శాతం సఫలీకృత ధ్యానంలో పొందానని ఇందుకు నా గురుదేవుళ్లు, నా తల్లిదండ్రులు మాత్రం కారణము. వారికి శతకోటి వందనములు.

ఈ సందర్భంగా ఈ పుస్తక సంకలనములో సహకరించిన ప్రముఖులైన బ్రహ్మశ్రీ మధుసూదన సరస్వతిగారికి, బ్రహ్మశ్రీ యం. సత్యనారాయణ సిద్ధాంతి గారికి, బ్రహ్మశ్రీ పేరి భాస్కరరాయశర్మ గారికి, బ్రహ్మశ్రీ మేడవరపు సంపత్ కుమార్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

ఇట్లు, రచయిత
కొండపల్లి వెంకటేశ్వర్లు, M.A., L.LB.,
రచన,సేకరణ సంచలనాత్మక వివరణకర్త,
రిటైర్డ్ లెక్చరర్, ప్రభుత్వ కళాశాలలు,
గుంటూరు - 522 002
సెల్ : 8985185556, (ప్రస్తుత నివాసము హైదరాబాదు)

రచయితయైన నేను ఉపాసనా ఫలితంగా నాకు కల్గిన దివ్యానుభవాలు (భగవంతునిచే ఇవ్వబడిన దివ్యస్వప్నాలు-వాటివివరణ)

మొట్టమొదటగా దత్తాత్రేయ స్వామి దర్శనము

నేను ఉపాసన మొట్టమొదటి దినాలలో 1984 సంవత్సరంలో దివ్య స్వప్నములో శ్రీ దత్తాత్రేయస్వామి తన నిజరూపంలో దర్శనమిచ్చి నాతో వెంకటేశ్వర్లూ ఇటురా అని దగ్గరకు పిలిచి నన్ను తనచేతితో దీవించి,తన చేతిలోని బెత్తముతో నా శరీరముచుట్టూ త్రిప్పగ నాకు యోగానుభూతి కల్గింది.

స్వప్నములో స్వర్గలోక దర్శనము

1985 ఆ ప్రాంతంలో స్వప్నములో నేను ఆకాశంవైపు ప్రయాణించి స్వర్గలోకం చేరుకోగా అచ్చట అద్భుతమైన పండువెన్నెల కాంతులను దేవతా వృక్షాలను ఏనుగు అంత ఉన్న ఒక సింహాన్ని గాంచాను.

రాహు కేతువులు వెంబడించుట పరమాత్మ నాకు అమృతానిచ్చుట- నేను ఆకాశగంగలో స్నానమొనరించుట

స్వప్నాలలో నేను దిగంబరంగా ఉన్నపుడు ఆకాశానికి ఎగురగ రాహుకేతువు లిరువురూ అతివగంగా వెంబడించేవారు. అలాగే పరమాత్మ పరమాత్మిక అద్భుతమైన నాట్యప్రదర్శనిచ్చి స్వామి నాకు పింగాణీ కప్పులో అమృతమివ్వగ నేనుత్రాగాను. అలాగే ఆకాశంలో ఆకాశగంగలో అనేక మంది ఋషులతోటి స్నానం నేను చేశాను. ఇవన్నీ తొలి సంవత్సరంలో జరిగినవి.

దుర్గామాత ప్రత్యక్షమై 25 మండలాలు సేవ చేయమని నన్ను ఆదేశించుట

1997 మే ప్రాంత్రంలో గుంటూరులో అశోక్‌నగర్ రామాయణ, మహాభారతాలలోని ప్రముఖ ఘట్టాలన్నింటిని 40 రోజులపాటు చెప్పడము, నేను వెళుతుండడము జరిగేది. ఆ మధ్యకాలంలో ఒకరోజు దివ్య స్వప్న ములో నేను ఒకపురాతన శివాలయంలో అందరితో కలసి నిలబడి భజన చేస్తుంటాము. ఇంతలో పూజారివారు అమ్మవారు వస్తున్నది అని చెప్పగ శివాలయం బయట డప్పు మోతలు వినిపిస్తూ ఉంటవి. అమ్మవారు నల్లని రూపంతో జుట్టు

విరబోసుకొని కిరీటంతో త్రిశూలంతో వస్తూ వుంటుంది. అలా ఆమె నడుచుకొంటూ ఒకవైపున నిలబడి ఉన్న నాదగ్గరికి వచ్చి నావైపు చూస్తూ వెంకటేశ్వర్లూ నీవు నాకు ఇంక 25 మండలములు సేవ చెయ్యాలి అని చెప్పినది. సరేనమ్మా అని నేను. అమ్మా నాకు ప్రస్తుతం ఉన్న చెడు అంతా ఎప్పుడు పోతుందని యడుగ, ఆమె క్రిందకు చూస్తూ నవగ్రహ దశలపేర్లను ఉచ్చరిస్తూ ఉండగ, నాకు మెలుకువ వచ్చినది. ఆ తదుపరి రోజు దుర్గా మాతను పూజలో అమ్మా నీవు 25 మండలాల సేవ చేయమని అన్నావు మండలమంటే 41 రోజులా 45 రోజులా అని అడుగ, అదే రోజురాత్రి స్వప్నములో శ్రీచక్ర ఉపాసకుని రూపంతో నా ఎడమ భుజంపై చేయివేసి నాతో ఆయన ఇలా అన్నాడు. నీవు మండల మంటే ఎన్నిరోజులు అని అమ్మనడిగావు గదా! మండలమంటే 48 రోజులు అని చెప్పారు.

శ్రీరామ, లక్ష్మణస్వాములు దర్శన మిచ్చుట

1997 మే ఆ ప్రాంతంలో కొన్ని రోజులు అంతా శారీరకంగా, మానసికంగా నేను చేసే క్రియల్లో అప్పుడు ఉన్న చెడుకాలము బాగా వేధించ సాగింది. ఆశ్చర్యమేమంటే రెండుపూటలా అనగా ఉదయం 5 గం॥పాటు రాత్రి 2 గం॥పాటు నా శక్తిమేరకుముగ్గురు దేవతలకు అనగా ఆంజనేయ దుర్గా,నారసింహాలకు సహస్రము వంతున ధ్యానం చేస్తుండేవాడను. గ్రహస్థితి నన్ను పట్టి నలిపేస్తూన్నా దేవతలు చూస్తున్నారేగాని నిలువవరించ లేదు. అందుకు నేను బాధపడి అలిగి దేవతలతో ఖచ్చితమైన కఠినమైన పదజాలంతో ఇలా చెప్పాను. స్వామీ ఇవాళ స్నాన సంధ్యాదులు భోజ నాదులు జపాలు నేను చేయను అని చెప్పి చెయ్యలేదు. నా ఉద్యోగ ధర్మం మాత్రం నిర్వర్తించాను. అదేరోజు దివ్య స్వప్నంలో రామచంద్ర ప్రభువు, లక్ష్మణస్వామి (నిజరూపం ధరించి) ప్రత్యక్షమై అచెదును (రాహు, కేతు కుజ సంబంధం) నా చేతులతోనే మారకము చేయించి ఇలా అన్నారు. నీవు ఇవ్వాళ చేసినపని న్యాయమైనదేను. ఎందుకంటే ఎవరైనా తన మాన, ధన, ప్రాణాలు పోయేటప్పుడు ఇలానే చేస్తారు అని అన్నారు.

శ్రీరామలక్ష్మణ, ఆంజనేయ దేవతల దర్శనము

1986 ఆ ప్రాంతంలో నాకు ఒక దివ్య స్వప్నము వచ్చినది. వందె వెన్నెలలో నాకు ఎదురుగా నిజరూపధారులైన రామచంద్రప్రభువు,లక్ష్మణ స్వామి, ఆంజనేయస్వామి ఉంటారు.ఆంజనేయ స్వామి ఒక లడ్డూను తీసుకొని

నా నోట్లోపెడతారు. మరలా ఇంకొక లడ్డూను నా నోట్లో పెట్టగా నేను నములుతుంటాను. మూడవ లడ్డునూ నోట్లో పెట్టబోగా స్వామీ నాకు చాలు, స్వామికి పెట్టండి అని రామచంద్రుస్వామిని చూపగ, ఆంజ నేయస్వామి ఆయన నోట్లో లడ్డూనుపెడతారు.

నృసింహస్వామి వృద్ధ బ్రాహ్మణుని రూపంలో నాకు తులసి మాలనిచ్చుట

జనవరి 1988 సంవత్సరంలో ఒకానొక రోజున దివ్య స్వప్నంలో నాకెదురుగ కొంతమంది వచ్చి నల్లని తులసి మాలలను ఇవ్వబోగ, అవి నల్లగ ఉన్నవని వీరందరూ మోసగాళ్లని భావించి ముందుకు సాగగ నాకు తెల్సిన వృద్ధ బ్రాహ్మణుని రూపంలో నృసింహస్వామి ఎదురుగవచ్చి తులసి మాలను నాచేతికిచ్చి నన్నాశీర్వదించారు.

రామచిలుక రూపమున అమ్మ అనుగ్రహించుట

డిశంబరు 1987న స్వప్నములో ఒక పూజామందిరమున అందమైన రామచిలుక ఉండి క్రింద ఉన్న టేప్‌రికార్డ్‌ను తనముక్కుతో మీటగ, అమ్మ వారి శ్రావ్యమైన పాటవస్తుంది. వెంటనే ఆ రామచిలుక భృకుటీ మండలము నుండి తేజోవంతమైన తేజస్సు (వెలుగు) నక్షత్రరూపంలో వచ్చి నాలో లీనమైపోయింది. అప్పుడునాకు యోగానుభూతి కలిగింది. ఈ రామచిలుకే అమ్మవారు.

అమ్మవారు స్వప్నంలో ప్రత్యక్షమై తేజోవంతమైన నక్షత్రరూపంలో నాలో ప్రవేశించుట

డిశంబరు 1987లో శ్రీశైలంలో 12 రోజులపాటు ధ్యానం చేస్తున్న సమయాన ఒకరోజు స్వప్నంలో నాకు కొంచెం దూరంగా ఒక పెద్ద బండరాయిపై దుర్గామాత కిరీటం త్రిశూలంతో కూర్చొని అక్కడ ఉన్న వారి చేతులు చాచి జాతకము చెప్పడం గమనించిన నేను, నేను కూడ జాతకం చెప్పించుకోవాలనే భావనతో ఆమె దగ్గరకెళ్ళి నిలబడగ, అమ్మవారు తలపైకెత్తి నావైపుచూసి వెంకటేశ్వర్లూ రా అని అనగా, నేను మరీ దగ్గరకు పోయి, అమ్మా నీవు శివానివా లేక వైష్ణవివా అని ప్రశ్నించగ, ఆమె నాతో నేనే రాముడను, కృష్ణుడను,

నారసింహుడను అంటూ ఇంకా దేవతలపేర్లు చెబుతుంది. ఆ సమయంలో ఆమె భృకుటీ మండలము నుండి ఒక మహా తేజస్సు నక్షత్ర రూపంలోవచ్చి నాలో కలిసిపోతుంది. అప్పుడు నేను నాదగ్గ రున్న 5 రూపాయల నోటును ఆమెకివ్వగ, ఆమె 0-25 పైసలు మాత్రం తన దగ్గరుంచుకొని, మిగిలిన 4-75 పైసలు చిల్లర నాకివ్వగ నేను నా జేబులో వేసుకుంటాను. దీని అర్థం 5 రూపాయలనే పాపంలో పావలా అనే పాపం ఆమె తీసుకొని, 4-75 పైసల పాపాన్ని నోటు రూపంలో (పిశాచరూపం) గాకుండా చిల్లర (దైవికరూపం) రూపంలో నాకిచ్చినది. అంటే పాప పంకిలమంతా పుణ్యపంకిలంగా మారి నా దగ్గరకు వచ్చినది. దీనిని నేను సంరక్షణ గావించుకోవలెనన్నమాట. (చిల్లర నాణాలు శుభ సంకేతం. అలాగే నోటు పాపపంకిలానికి సంకేతం. (5 రూపాయలనోటు బుధ సంబంధమైన దోషమన్నమాట.)

అమ్మవారు నా గృహములో ప్రవేశించి ఇంట్లో (దేహంలో) వెలుగును ప్రసాదించుట

స్వప్నంలో నేను నా స్వగృహంలో ఉంటాను. స్వప్నంలో అమ్మవారు లక్ష్మమ్మ అనే నా సోదరి రూపంలో వచ్చి నా గృహంలో 5చోట్ల 5 కరంటు బల్బులను పెట్టి ఇల్లంతా వెలుగుతో వెలిగిన తర్వాత చిరునవ్వుతో వుంటుంది.

క్షుద్ర రూపమైన నాగదోష సర్ప మదమణచుట

శ్రీశైలంలో 12వ రోజున సేవనాటి రాత్రి స్వప్నంలో నేనొక చోట నిలబడి ఉంటాను. ఒక పెద్దసర్పం లీలా మాత్రంగ నా మందు పోయినట్లని పిస్తుంది.తర్వాత నాకు10 అడుగుల దూరంలో ఒక పెద్ద నాగుబాము పైకి లేచి నావైపు చూస్తూ నాతో ఈవిధంగా సంభాషించింది.నీవు నన్ను అదిలించావుగా అన్నది. నేనుండి నేను ఎప్పుడూ నిన్ను అదిలించలేదు. నిన్నదిలించినట్లు నాకు గుర్తులేదని నేనన్నాను. ఒక వేళ అదిలించి ఉంటే అదిలించి ఉంటానేమో అని నేననగ, ఆసర్పం నాతో నన్నదిలిస్తావా అంటూ శూన్యంలోకి ఎగిరి నావైపురాగా, నేను కుడి చేత్తో మెడను పట్టుకొని ఎడమచేతితోనడుమును పట్టుకొనికొన్ని అడుగుల దూరం పోయిపామును నేలపై నుంచి నాకుడిచేతిని శూన్యంలోకి చాచి స్టీలు ఖడ్గంగ మార్చి పాము నోట్లో

పోనిచ్చి కోరలను చెరగివేస్తున్న సమయంలో బాధతో అబ్బా అబ్బా అంటూ అరచినది. అప్పుడు నేను మరలా నా చేతితో మెడను పట్టుకొని నేలపై నుంచగ, దాని శిరస్సు నాకు తెల్సిన ముస్లిం యువకుడి తలగ మారి, మిగతా భాగమంతా పాముగనే ఉన్నది. వెంటనే నేనుండి నేను స్వామి దర్శనము చేసుకొని వచ్చేంతవరకు ఇక్కడే వుండు. లేదని అన్నావంటే నీ శిరస్సును ఖండిస్తాను. అందుకు నాకు హత్యాపాపం వస్తుంది,జాగ్రత్త అని స్వామి దర్శనానికి పోతుండగ మెలుకువ వచ్చింది. (సర్పము రాహుగ్రహ సంకేతము.)

నా ఆజ్ఞాచక్రంలో శివజ్యోతి అపురూప దర్శనము (పరంజ్యోతి)

9-1-87 నుండి 21-1-1987 వరకు శ్రీశైలంలో నేను, నాతండ్రి, నా గురువుగారు ధ్యానం చేస్తున్న కాలంలో 14-1-1987వ తేదీన పగలు అంటే తెల్లవారుజామున 4గం. నుండి రాత్రి 8గం. వరకు ధ్యానంలో వుండేవారము. మధ్యాహ్నము 12గం. సమయంలో ధ్యానం చేస్తున్నపుడు నా భృకుటీ మండలంలో అద్భుతమైన శివజ్యోతి దర్శనమిచ్చినది. 20 సెకనులపాటు ఉన్నది. కనులు తెరచి నా గురువర్యులకు చెప్పగా సంతోషించారు. మరలా ధ్యానంలోకి పోగా మరికొద్ది సేపటికి 20 సెకనులపాటు మళ్ళీ అద్భుతంగ శివజ్యోతి భృకుటీ మండలంలో (ఆజ్ఞాచక్రంలో) దర్శన మిచ్చినది. శివజ్యోతి దర్శనంతో నా జన్మ ధన్యమయింది.

15వ తేదీన నాకు అనారోగ్య బాధ పోతుందని శివుడుస్వప్నములో చెప్పుట

నేను అక్టోబరు మరియు నవంబరు 1986 మాసాలలో 45రోజుల పాటు శివాలయంలో శక్తిసహిత రుద్రసూక్త పారాయణ మాలా మంత్రమును ధ్యానించి మంత్రశుద్ధి చేసుకొనే సందర్భంలో ఒకరోజు స్వప్నములో ఒక చింతచెట్టు క్రింద ఒక కాషాయాంబరధారియైన ఋషి ఉండడము, నేను ఆయన దగ్గరకెళ్ళి నమస్కరించి యోగానందానుభూతితో వుంటాను. అప్పుడు ఆయన నాతో నాయనా వచ్చే 15వ తేదీన నీకు అనారోగ్యానికి సంబంధించిన బాధపోతుంది అని అన్నారు. వారు చెప్పిన 3 రోజులకు 15వ తేదీరాగా ఆ రోజు స్వప్నంలో శివుడు పరశురాముని రూపంలో రాహువు గ్రహాన్ని తరుముతూ కన్పించాడు.






మొట్టమొదటిసారి 3 రోజుల ఘటికాచల క్షేత్రంలో దేవతల దర్శనంతో కాలసర్పదోషాన్ని, శని దోషాన్ని బంధించి వాటి శీఘ్రగతిని నిలువరించుట.


ఘటికాచలంలో మొదటి రోజు రాహు కేతువుల సమిష్టి దుష్టశక్తిని ఆంజనేయుడు, శనిగ్రహ బాహ్యరూప దుష్టశక్తిని శ్రీ నృసింహస్వామి బంధించి నిలువరించారు. ఈ రెండు దృశ్యాలను నేను దర్శించాను. 3వ రోజు నృసింహస్వామి గుడిలో ధ్యానంలో కొంచెంసేపు నిద్రరాగా, స్వప్నంలో నరసింహస్వామి విగ్రహంలోంచి వచ్చి నాకు తేజోరూపంలో (వెచ్చని) వున్న తీర్థాన్ని నా చేతిలో పోయగ నేను ఆ యోగతీర్థాన్ని పుచ్చుకున్నాను. తీర్థము వెచ్చగ ఉన్నది. ఈ క్షేత్రంలో 3 రోజులే సేవచేశాను.

వేర్వేరు సమయాల్లో లక్ష్మీ అమ్మవారు మరియు నృసింహస్వామి నా గృహమున (నా దేహాత్మలోకి) ప్రవేశించిన విధము

ముందరగ నేను ధ్యానము మొదలుపెట్టిన అతికొద్ది కాలానికి ఒకరోజు స్వప్నములో ఘటికాచల క్షేత్ర అమృతఫలవల్లీ తాయారు (లక్ష్మీదేవి) నా స్వప్నములో నేను నా కుటుంబ సభ్యులు అందరము ఉండగ నడుచుకొంటూ ఇంట్లో (నా హృదయంలోకి) పూజామందిరంలోకి ప్రవేశించినది.

అలాగే 3 నెలల తర్వాత శ్రీ తాడేపల్లి నారాయణశాస్త్రిగారి రూపంలో (ఈయన పరమ యోగిపుంగవుడు) మా ఇంట్లోకి ముందు రూములోకి వస్తారు. వారిని చూసి (వీరి మరణమునాడు చితినుండి శిరో భాగము నుండి అమ్మవారు శూన్యములోకి లేచినది. ఈ ఫోటోను ఈ పుస్తకంలో వుంచేందుకు ప్రయత్నిస్తాను.) వెంటనే నేను స్వామీ మీరు వచ్చారా అని ఆనందముతో కూర్చోబెట్టినాను. ప్రక్కనే అమ్మవారి రూపంలో రమణమ్మ అనే మా చిన్నమ్మ వుంటుంది. వెంటనే నృసింహస్వామి (శాస్త్రిగారు) లేచి ఆమె నొసటన కుంకుమ పెడుతూ "నిత్య కుంకుమశోభితురాలిగా" ఇక్కడనే ఉండిపో అని అన్నారు. తర్వాత ప్రక్కనే నిలబడి ఉన్న నా తండ్రిగారిని ప్రక్కనే ఉన్న రూములోకి తీసుకెళ్ళి ఆయన గారికి ఏదో చెబుతారు. వెంటనే స్వామి నా పూజామందిరంలోకి వెళతారు. అనగా లక్ష్మీ మరియు నారాయణులిరువురు నా హృదయంలో ప్రవేశించారు.





దుర్గా మాత నా స్వప్నమున కన్పించి ఈశ్వరుని, ఆంజనేయుని, దుర్గామాత విగ్రహములను పూజలో ఉంచుకోమని ఆదేశించిన దైవము

1986 వినాయకచవితి ముందురోజు అమ్మవారు యోగినీ రూపంలో కన్పించి పూజా మందిరంలో పై మూడు విగ్రహముల ఉంచుకోమని ఆదేశించినది.

స్వప్నములో రాహుగ్రహ దర్శనము-సంభాషణ

నేను ఒక పచ్చని పైరు తోటలో నేను మా అన్న నరసింహులు (స్వామి)తో కలసి నడచి పోతుండగ ఒక పుట్టదగ్గర ఆగడము, ఆ పుట్ట నుండి 5 శిరస్సులు (నాగేంద్ర శిరస్సులు) కలిగి, క్రింద అంతయు మానవ శరీరం కల్గిన రూపాన్ని గాంచి నేను నమస్కరిస్తూ నన్నెపుడు కరుణించి అనుగ్రహిస్తావు అని అడుగగ, రాహువు రూపంలో ఉన్న నాగ సర్పము ఏమీ సమాధాన మీయకుండ ప్రశాంతంగ ఒకనిమిషముపాటు కన్పించి మరలా పుట్టలోకి పోయినది. నాతో ఉన్నవారు స్వామి స్వరూపము.

స్వప్నములో (2-1-1992న) నాకు మరియు నా కుమార్తెకు తిరుపతిలో ఆపరేషను జరిగిన విచిత్ర విషయము

స్వప్నంలో నేను తిరుపతిలో ఒక ఆసుపత్రిలో చేరగ నాకు ఆపరేషను జరగడము, నా కడుపులోనుంచి క్రిందకు ట్యూబ్ వేయడము, ఆ ట్యూబ్ నుండి రసికారడము జరిగినది. వెంటనే నా కూతురును ఆపరేషను చేసేందుకు లోపలకు తీసుకెళతారు. కొంతసేపటికి నేను ఆపరేషన్ చేసి బెడ్ మీదున్న నా కూతురుని చూసి బయటకు రాగా అక్కడున్న బిచ్చగాళ్ళు నన్నుచూసి నాతో అయ్యా నీదయవల్ల ఇన్నాళ్లూ నీ ఉప్పుతిని బ్రతికాము అంటూ దండాలు పెడతారు. ఆ బిచ్చగాళ్లే నా శరీరంలో ఉన్న నవగ్రహ చెడు దోషానికి ప్రతిరూపాలు. దేవతలు ఆపరేషన్ చేసి వారిని బయటకు పంపించారు.మెలుకువ వస్తుంది. నాకు నా కూతురుకు ఆపరేషన్ ఎందుకు జరిగిందో ఇప్పటికి నాకు అర్థంకాలేదు. శారీరకంగా అప్పటి వరకు ఎటువంటి బాధలు లేవుమరి. (బిచ్చగాళ్లందరూ నా శరీరంలో ఉన్న దుష్ట శక్తులుగా భావించాలి.)

1990 ప్రాంతంలో నృసింహస్వామి మనుష్యరూపంలో కన్పించి నాకు **40కి పైగా బెంకాయలిచ్చి వేదాద్రిరా వెంకటేశ్వర్లూ అంటూ చెప్పడం జరిగింది. వేదాద్రిలో మూడు అద్భుత సంఘటనలు జరిగాయి.**

1990 ప్రాంతంలో స్వామి నన్ను వేదాద్రి రమ్మని ఆదేశించడం జరిగింది. వేదాద్రి ఎక్కడుందో తెల్సుకొని (కృష్ణాజిల్లాలో) వెళ్ళి అచ్చట 45 రోజులు ధ్యానంలో గడిపాను. అక్కడకు పోయిన రోజు సాయంత్రమే ధ్వజస్తంభం దగ్గర కూర్చొని ధ్యానం చేసే సమయంలో ఒకపెద్దకోతి నాకు ఎదురుగ నా ముఖముపై తన ముఖమును తగలకుండ ఉంచి అరచింది. కళ్ళు తెరిచాను, అదిలించాను, అలా చాలా సార్లు జరిగింది. ఎందుకో అర్థంకాలేదు. అదేకోతి చాలా సార్లు నా ధ్యానాన్ని భంగపరచింది. నేను ధ్యానం చాలించి గుడిలోకి వెళ్ళి పూజారితో విషయం చెప్పగా, వారు నాతో ఏమన్నారంటే, స్వామికి అక్కడ ధ్యానం చేయరాదు, అందుకే స్వామి అక్కడ వద్దని వారించారు అని అన్నారు. తర్వాత గుడిలోను, కొండపైన జ్వాలా నృసింహస్వామి దగ్గర నిత్యము ధ్యానంలో 16 గంటలు ఉండేవాడిని. ఇది ఒక సంఘటన.

రెండవ సంఘటన ఒకరోజు దివ్య స్వప్నంలో నృసింహస్వామి, లక్ష్మీదేవి మాతా పితరులు రూపంలో ఒక అద్భుతమైన ఒక కన్యను తోడ్కొనివచ్చి నాకు వివాహము చేశారు. ఈమే సాత్విక లక్ష్మియని మా గురుదేవుళ్ళు చెప్పారు. పెళ్ళి మండపమంతా అద్భుతంగా అలంకరింపబడి మేళతాళాలతో అట్టహాసంగా ఆ కన్యతో నా వివాహాన్ని ఆ వేదాద్రిదేవతలు జరిపించారు. ఈ కన్యయే నేనుపాసించే ఉపాసనా శక్తి స్వరూపమని నా గురుదేవుళ్ళు చెప్పడం జరిగింది.

మూడవ సంఘటనేదన నా ఉపాసన చివరి అంకములో ఒకరోజు దివ్య స్వప్నంలో నేను ఆకాశంలో ముగ్గురు సూర్యులను (ఎర్రని పెద్ద బింబము) గాంచడము, అందలి ఒక బింబము నుండి సుదర్శన చక్రము వచ్చి గుడిగోపురముపై నిలచింది. ఆ వెంటనే రెండవ బింబము నుండి ఓంకారరూపం వచ్చి గుడిగోపురముపై సుదర్శన చక్రము ప్రక్క నిలచింది. ఆ తదుపరి మూడవ సూర్యబింబము నుండి శంఖాకారము వచ్చి ఓంకారము ప్రక్క నిల్చింది. తక్షణమే నేను అనంత యోగానందానుభూతితో రెండుచేతులతో వినమ్రంగా నమస్కరిస్తున్న సమయంలో మెలుకువ వచ్చింది.

5-7-1990 నాడు దివ్య స్వప్నంలో స్వామి గాంధీ మహాత్ముని రూపంలో కన్పించి జరిగిపోయిన జాతకమహార్దశను, జరుగుతున్న మహార్దశను చెప్పిన తీరు ఇది.

నాకు పై దినమున దివ్య స్వప్నములో నాకు ప్రస్తుతము బుధమహర్దశ జరుగుతున్నదని, అక్టోబరు నుండి కేతు మహర్దశ జరుగుతుందని శ్రీ మహాత్మాగాంధీగారి రూపంలోవచ్చి ఆ పరాత్పరుడైన పరబ్రహ్మ దేవత తెలియ చేశారు.

17-2-1995న తెల్లవారుజామున విజయలక్ష్మికి (నాభార్య) నృసింహస్వామి దివ్య స్వప్నమున 5 గొప్పవిషయాలు చెప్పిన వైనము.

పైన ఉదహరించిన రోజున నిలువునామాలు పెట్టుకున్న ఒక అపరిచిత వ్యక్తి దివ్య స్వప్నంలో నా భార్యకు కన్పించి ఇంట్లోకి ప్రవేశించి కుర్చీలో కూర్చున్నాడు. ఆయన నా భార్యతో అమ్మా 1. మీరు నా శిరస్సుపై పెద్ద భారాలు పెట్టి ఉన్నారని 2. మీరు ఈ ఇల్లు మార్చి 25లోపు ఖాళీచేయమని 3. మీ ఆయనకు మార్చి 25లోపు ఉద్యోగ ప్రమోషను వస్తుందని 4. మీ అమ్మాయికి ఆరోగ్యవిషయమై ఎం.డి., డి.జి.ఓ. డాక్టరుకు చూపించమని మీ అమ్మాయి ఆత్మ మీ ఆయన ఆత్మ ఒకటేనని 5. నీకు ఆరోగ్యం బాగా లేదుకదా నీవు హోమియో డాక్టరు రమణగారి దగ్గర ట్రీట్‌మెంట్ తీసుకోమని లేకపోతే ఆపరేషను జరగవచ్చునిచెప్పగ, నా భార్యఉండి ఇల్లు ఇది బాగా ఉంది స్వామీ, మా ఆయన ఖాళీ చెయ్యడానికి ఒప్పుకోరు అని అనగా, స్వామి ఉండి మీ ఆయనతో చెప్పు నేను నృసింహస్వామిని చెప్పానని చెప్పు, ఆయన వింటాడని చెప్పి,లేచి రెండుచేతులతో దీవించి బయటకు వెళ్ళిపోయారు.

మూడుదపాలు మొదటిదపా సప్తఋషులు కొంతమంది, రెండవ దపా నా భార్యకు శుక్రాచార్యుల వారు, మూడవదపా శ్రీఆంజనేయస్వామి (తిరుమలలో ఇది) నాకు ప్రమోషన్ ఇస్తున్నట్లు నా ఎదుట ప్రకటించడం జరిగింది (36 సం॥ కాలంలో)

1. పైన చెప్పినట్లు మొదటి దపా స్వప్నములో నా కూతురికి 7 మంది యోగీశ్వరులు ఇంటిముందు నిలబడి మీ తండ్రిగార్కి ప్రమోషన్ ఇస్తున్నాము, ఈకవరు మీ తండ్రిగారికి ఇవ్వమని ఒకకవరు ఇవ్వడము, ఆ కవరునుతీసుకొని నాకిస్తున్నట్లు నా కూతురికి స్వప్నము వచ్చినది (1995లో).

2. స్వప్నంలో నా భార్యకు శుక్రాచార్యులవారు ఆయన తాను శుక్రాచార్యుల వారినని చెపుతూ మీ ఆయనకు ప్రమోషన్ ఇస్తున్నానని చెప్పడము, మెలుకువ రావడము జరిగింది. (1996 మే నెలలో).

3. నేను తిరుమలలో స్వామిదగ్గర 30 రోజులపాటు ధ్యానం చేస్తున్న కాలంలో (2011లో) స్వప్నంలో ఒక రోజు ఒక కార్యాలయంలో పనిచేస్తున్న మా దగ్గరకు మనుష్య రూపంలో ఉన్న ఆంజనేయస్వామి వచ్చి అందరూ వింటూఉండగ రేపువెంకటేశ్వర్లకు సంబంధించి ఆశ్చర్యకరము అయిన విషయం చెబుతానని అనడము, మరుసటిరోజు కోతి రూపంలో వచ్చిన ఆంజనేయస్వామి నా దగ్గరకు వచ్చి నీవు ముదుసలి తాతయ్యవు [illegible]

నివేదన విషయమై ఆంజనేయుడు చెప్పిన విధము. అమ్మవారు పాలను ఇచ్చి పులికి నాచే త్రాగించుట

నేను మామూలుగా దేవతలకు నివేదనలు ఇచ్చుటలో ఎప్పుడూ లోపం చేస్తుండే వాడినని బహిర్ముఖంగా ఒప్పుకుంటాను. 1985 సంవత్సరంలో గుంటూరులోని శివాలయంలోని పూజారి ముగ్గురు దేవతలకు (దుర్గ, నారసింహ, పంచముఖ ఆంజనేయ) చేయు మంత్రములు, నివేదనలు ఇచ్చుట గూర్చి నన్నడిగి తెల్సుకున్న వెంటనే నీవు నివేదన ఇవ్వడంలో 100శాతం పొరపాటు చేస్తున్నావు. నీకుమెంటల్ వస్తుందని హెచ్చరించాడు. నేను ఆ రోజురాత్రే స్వామికీ విషయం ధ్యానంలో నివేదించి పరిష్కారమేమిటి స్వామి అని అడుగగ, అదేరోజు స్వప్నంలో నా భుజము మీద చేయివేసి ఆంజనేయునిగా వచ్చి మనుష్యరూపంలో ఉన్న నా గురువుగారు ఇలా నాతో అన్నారు. నీవు నివేదన నాకు ఇచ్చినది నేనేమన్నా తిన్నానా, అంతా ఇక్కడే ఉన్నది చూపిస్తా రా యని నన్ను తోడ్కొని పోయి నీవిచ్చిన నివేదనంతా ఇదిగో ఇక్కడే ఉంది అదిగో అని చూపించగా మెలుకువ వచ్చింది. ఇక్కడ భక్తి ప్రధానంగాని నివేదన ప్రధానం గాదు అని స్వామి చెప్పడమయినది. ఇది నైవేద్యానికి సంబంధించిన సమస్య. (1985లో)

అయితే ఆగస్టు 2006లో స్వప్నంలో అమ్మవారు స్త్రీ మనుష్య రూపంలో కన్పించి నాకు 10 అడుగుల దూరంలో ఉండి గాండ్రిస్తున్న పెద్దపులిని చూపించి అది నిత్యము రక్తము త్రాగేది. నీవు కనీసం దానికి పాలన్నా ఇవ్వకపోతే ఎలా అని గ్లాసుపాలను ఆమె నాకు అందించగా నేను ఆ పాలను పులికి త్రాగిస్తాను. మరి ముందేమో స్వామి నివేదనను గూర్చి ఒకవిధంగా చెప్పడం జరిగింది. (1985లో).

2006 ఆగస్టులో ఏమో అమ్మవారు పైదానికి భిన్నంగా చెప్పడం జరిగింది. రెండు స్వప్నాల దేవతల మాటల్లోచాల కరెక్ట్ అయిన విషయం తెల్సుకోవాలి. మామూలు కోర్కెల సాదనప్పుడు, మోక్షము కోరే సమయంలో ఏ నివేదన ఇచ్చినా సరిపోద్ది. కాని 2006 లో నామీద (2001 నుండి 2006 దాకా) 7 క్షుద్ర ప్రయో గాలు ప్రయోగించబడి వాటినుండి నేను రక్షణ కోరే సమయంలో అమ్మవారు పైలాగ చెప్పుట సమంజసమే కదా. ప్రయోగ పులికి కనీసం పాలన్నా (మంచి నివేదనలన్నమాట) ఇవ్వాలని చెప్పడం జరిగింది.

మలబద్దకం నన్ను వేధించగ పరిష్కారం స్వప్నంలో చూపించిన ఆంజనేయుడు

అక్టోబరు 2006 మాసంలో మా కాలేజీకి సెలవులు ప్రకటించారు. 10 రోజుల నుండి మలబద్దకం ఎంతా బాధించిందంటే నేను కూర్చొని జపం చేసుకో లేని స్థితిని,నిద్ర లేమి స్థితిని కల్పించింది. మోషన్ మాత్రలు 3సార్లు వేసుకున్నా ఫలితం శూన్యం. చివరకు ఆంజనేయస్వామి స్వప్నంలో తెల్సిన డాక్టర్‌గారి రూపంలో కన్పించి ఆముదం త్రాగు సర్దుకుంటుంది అని అన్నారు. తెల్లవారుజామున అలాగే త్రాగాను. సమస్య సులువుగా పరిష్కారమయింది.

చికిన్ గున్యాకు హోమియోమందు తీసుకోమనుట

అలాగే ఇదే కాలంలో మా కాలేజీలో చికిన్ గునియా సగంమంది లెక్చరర్స్‌ను బాధించింది. ఒకరోజు కాలేజీలో సాయంత్రం 4గం॥ ప్రాంతంలో జ్వరం వచ్చింది. గుంటూరు ఇంటికివస్తున్న ప్రయాణంలో మత్తుగ నిద్రముంచేయుటేగాక జ్వరం బాగావచ్చింది. ట్రైన్‌దిగి నేరుగా ఇంగ్లీషు డాక్టర్ దగ్గరకెళ్ళి టాబ్లెట్స్ తీసుకొని ఇంటికెళ్ళి టాబ్లెట్స్ వేసుకొని నిద్రపోయాను.తెల్లవారు జామున స్వప్నంలో హనుమంత రావు డాక్టర్ గారి రూపంలో కన్పించి నాతో నీకు చికిన్ గునియా వచ్చింది.జ్వరం తగ్గడానికి హోమియో మందు తీసుకో అని చెప్పడం జరిగింది. హోమియో మందు తీసుకున్నాను. మా కాలేజీలో చికిన్‌గునియా వచ్చినవారు వారం రోజులు బాధించింది. నన్ను రెండు రోజులే బాధించింది.

స్పష్టంగా పితృదేవతలు మాట్లాడిన వైనము

అలాగే నేను ఇదే కాలంలో ఎప్పుడైనా శరీరము బలహీనంగ ఉన్నపుడు ఆహారంలో వేరు శనగ, విత్తనాలు ఒక 15దాకా తినేవాడను. రెండు రోజులు మాత్రం తినేవాడిని. ఒకసారి అలాగే 15 వేరుశనగ విత్తనాలు రాత్రిపూట అన్నంలో తిన్నాను. ఆ రోజురాత్రి స్వప్నంలో మా తండ్రి (పితృదేవత) స్వప్నంలో కన్పించి "వెంకటేశ్వర్లు వేరుశనగ, విత్తనాలు ఇప్పుడు తినకు పక్షవాతం వస్తుంది" అని చెప్పడం జరిగింది. పితృదేవతలైన నా మాతా పితరులు ఆపత్ కాలంలో నాకు సలహా లిచ్చేవారు అలాగే నా భార్యకు 2018లో హార్ట్‌ఎటాక్ వచ్చి 4 స్టంట్లు వేయడం జరిగింది. నెలముందే అమ్మవారు తన మాటల ద్వారా నన్ను హెచ్చరించింది.

భూత భవిష్యత్ వర్తమాన స్థితిగతులు తెల్సుకొనే విషయమై నా గురువు గారితో నా చర్చ తదుపరి నేను వటయక్షిణీ దేవతను ఒకరోజు అర్చించిన వైనము. ఫలితము వింటే అందరూ ఆశ్చర్యపోతారు

రెండు దఫాలు నా రెండవ గురువుగారైన బ్రహ్మశ్రీ కోటయ్యగారు (శ్రీచక్రోపాసకులు) నేను భూత భవిష్యత్ వర్తమాన విషయాలు దేవతల ద్వారా తెల్సుకొనే విషయమై చర్చించుకున్నాము. ఏ మాత్రము జప తపాదులు నిత్యము చేయనివారు ఒక క్షుద్ర దేవతనుపాసించి ఆ దేవత చెవిలో చెప్పే విషయాలు ఎదుటి అమాయకులైన వారికిచెప్పి ఎంతోపేరు తెచ్చుకొంటున్నారు. మనము కూడ ఒకసారి ప్రయత్నిద్దామని అన్నారు. తర్వాత 2002 సంవత్సరంలో నేను శ్రీశైలము వెళ్లిన సందర్భంలో పై మాటలు గుర్తు తెచ్చుకొని శ్రీశైలంలోనే ఒకరోజు ప్రయత్నింప సంకల్పించి వటయక్షిణి అను యొక్షిణీ దేవతా మంత్రాన్ని గుడిలో విధివిధానంగా సంబరాలు సమకూర్చు కొని ఒకవెయ్యి జపము చేసి అర్చనచేసి ఇలా నేను యక్షిణీ దేవతతోను మరియు పార్వతీ పరమేశ్వరులతోను ఇలా చెప్పాను. దేవతలారా నేను వేలజపము చెయ్యడానికి సమయం కుదరదు. ఈ దివ్యక్షేత్రంలో 100 జపంచేస్తే ఎన్నో రెట్లు జపం చేసినట్లు లెక్క అని వ్యాసమహర్షి చెప్పారు. కావున నా ఈ ఒక్కరోజు జపాన్ని పూర్ణ జపంగా అంగీకరించి ఆశీర్వదించండని ప్రార్థించాను. ఆ రాత్రి తెల్లవారుజామున ఒక గొప్ప విచిత్రం స్వప్నంలో జరిగింది. నా స్వప్నంలోకి ఒక 15 సంవత్సరాల అందాలరాశి యైన కన్యవచ్చి నాయెదురుగ నిలువగా నేను ఆమెతోనీవెవరివని అడుగ, నేను వట యక్షిణిని అని చెబుతూ ఆమె ఇంకా ఇలా నాతో అన్నది. నేను నీ దగ్గర క్షణమైనా ఉండలేను అని అనగా, నేనుండి ఎందుకు ఉండలేవు అని ప్రశ్నించగా, అప్పుడు ఆమె చేతిలో క్షణకాలంలో వందరూపాయల కట్టలు కొన్ని ప్రత్యక్షము కావడము, వెంటనే ఆమె ఆ నోట్ల కట్టలను కూర్చొని ఉన్న నా ఒడిలో పెట్టబోగా, నేను ఆ కట్టలను పట్టుకొనేందుకు ప్రయత్నించగా వెంటనే స్వీదుగలొన్ని మాయ మౌతుంది. మెలుకువ వస్తుంది. దీని అర్థము క్షుద్రదేవత అయిన ఆ వటయక్షిని దేవతారాధనా పరుడైన నాదగ్గర ఉండలేనని చెప్పడము కర్రెక్టే అనిపించింది. నోట్ల కట్టలు పిశాచ రూపాలు. అదేచిల్లర నాణాలు అయితే దేవతా రూపాలన్నమాట.

స్వప్నములో 2000 సంవత్సర ప్రాంతములో ఆరుగురు లక్ష్మిలు కనపడడం నా దగ్గరే ఉంటానని చెప్పడము-అదే సమయంలో రాహుగ్రహం నాగూర్బి లక్ష్మీ శక్తితో నా గురించి మాట్లాడిన వైనం.

నేను నృసింహస్వామితోను మరియు రాహు గ్రహాన్ని సూచించే (ముస్లిం ఉద్యోగి రూపాన ఉన్నవారు) ఫరీదుగారితో కల్సి నేను వెన్నెల కాంతిలో నడచి పోతుంటాము. నాకు ఎడమన స్వామి,కుడివైపున ఫరీదుగారు అలా సాగిపోతున్న సమయంలో మాకు ఎదురుగా ఆరుగురు స్త్రీలు వస్తూ ఒక్కొక్కరు మమ్ము దాటిపోతుండగ, చివరి స్త్రీ నాదగ్గర నిలబడి నా బుగ్గలు తన కుడిచేత్తో పట్టుకొని తడుముతూ నీవంటే నాకెంతో ఇష్టము నీతో ఉండడానికి నాకు ఇష్టమే అంటూ అన్నది. అప్పుడు నా దగ్గరే ఉన్న రాహుగ్రహ సంకేతంగా ఉన్న ఫరీదుగారు ఆ లక్ష్మీ శక్తితో ఇలా అన్నారు. నావైపు చూపిస్తూ "వెంకటేశ్వర్లు ధర్మపరుడు, సత్యవాది, అహింసాపరుడు,దేవతలకిష్టమైన వాడంటూ" ఆమెతో అనడము, నాకు మెలకువరావడము జరిగింది.

1985 నుండి నేను మెలుకువగా పగలు రాత్రి ఉన్నపుడు, నా ప్రయాణంలో గాని ప్రయాణం చేయకుండ ఉన్నప్పుడు గాని నాలో నాకు తెలియకుండానే నాలోపల మహా మంత్రము ధ్యానము జరుగుతుండేది. అమ్మ నాలో ఉండి చేయుట గమనించాను.

నేను 1984 నుండి నా పూర్వజన్మ సుకృతంవల్ల సద్గురువుల కృపవల్ల, తల్లి దండ్రుల ఆశీర్వచనం వల్ల ధ్యానం మొదలుపెట్టాను. ఒక సంవత్సరం గడచిన తర్వాత రాత్రి పడుకొన్నపుడుగాని, ప్రయాణంలో ఉన్నపుడుగాని, ఖాళీగా ఉన్న సమయంలోగాని వేలసార్లు నాలో నాకు తెలియకుండ ఏదో ఒక మహామంత్రమును అనగా నేను చేయు మహా మహిమాన్వితములైన పంచముఖాంజనేయ, అష్టముఖ గండబేరుండ జ్వాలా నృసింహ మహామంత్రము, శ్రీ దుర్గా మహామంత్రములలో ఒకటి మొదలు పెట్టబడి సాగుతున్న సందర్భంలో నేను ఏ మహా మంత్రమునాలో ధ్యానింపబడుతున్నదో 10 సెకండ్లలో తెల్సుకొనిన వెంటనే నేను నా మనస్సుతో అందుకొని అదే మంత్రాన్ని ధ్యానించడం మొదలుపెట్టి కొనసాగించేవాడిని. ఇప్పటికి అలాగే జరుగుచున్నది. అలాగే రాత్రి నిద్రించే ముందు మహామంత్రం మననము చేసుకొంటూ నిద్రపోగా, తెల్లవారుజామున మెలకువ వచ్చినపుడు అదే మంత్రము ధ్యానిస్తూ ఉండడము జరుగుతూండేది. నాకేఆశ్చర్యం కల్గుతుండేది. ఇప్పటికి అలాగే జరుగుతూ ఉన్నది.

నా ఈ అనేక సంవత్సరాల ఉపాసనా కాలంలో శ్రీ దుర్గాపరమేశ్వరీదేవి నాకు స్వప్నంలో ఎప్పుడూ తల్లిరూపమునను మరియు చిన్న బిడ్డ రూపమున కన్పించేది.

నా ఈ 36 సంవత్సరాల నిరంతర ఉపాసనా కాలములో నా ఉపాసనా దేవతయైనటువంటి శ్రీ దుర్గా పరమేశ్వరీమాత రెండు రూపములతో నాకు ఎక్కువ సార్లు దర్శనమిస్తూ ఉన్నది. అవి 1. తల్లి రూపమునను 2. చిన్న 3 ఏళ్ళ పాపరూప మునకన్పించేది. ఈ చిన్నపాప మూడు లేకనాల్గుసార్లు మా ఇంట్లో మాకు జన్మించి అటూ ఇటూ తిరుగుతూ అల్లరిచేస్తుండగ నేను నా దగ్గరనో లేక నా భార్య దగ్గరనో బలవంతంగా మంచంపై పరుండబెట్టేవాడను. ఒక్కొక్కసారి నాచేతికి చిక్కక తప్పించు కొని పొయ్యేది. 1985లో మొదటిసారి దుర్గామాత స్వప్నంలో కన్పించి " నేను నీకు ఏమవుతాను నాయనా" అని అడిగినపుడు కూడ నా తల్లి రూపమునే దర్శన మిచ్చినది. అప్పుడు నేను "అమ్మా ఆంజనేస్వామికి సీతాదేవి తల్లి అవుతుంది గదా! అలాగే నీవు నాకు తల్లివి అవుతావు" అని సమాధానమివ్వగ చిన్న చిరునవ్వుతో వుండిపోయింది. కన్పించిన ప్రతిసారి నన్ను పేరుపెట్టి పిలిచేది.

నాపై దుర్మార్గులు చేసిన 7 ప్రయోగాలను సమూలంగ నాశన మొనర్చిన నారసింహా, ఆంజనేయ, దుర్గామాత దేవతలు

పైన నాపై చేయబడిన ప్రయోగానికి కారణము నేను చేసిన గొప్ప ధార్మికమైన త్యాగానికి ఫలమని తెలియచేస్తున్నాను. అటువంటి త్యాగము కోటిమందికి ఒకరు చేస్తారు. అదే నాకు శాపమై కూర్చున్నది. ఆ వివరాల జోలికి పోదల్చుకోలేదు. తదుపరి బంధువర్గంలోని వారు ఇద్దరు కలసి నెల్లూరు మాంత్రికునితో 6 లేక 7 సంవత్సరాలు పాటు 7 క్షుద్రప్రయోగాలు చేశారు. ఆ 7 సార్లు ఆ ప్రయోగ తీవ్రతను నాశనమొనర్చుటేగాక, ఆ పాదులను పెకలించి వేయుటను నాకు దేవతలు చూపేవారు. ఈ కాలములో నా నిత్య జపము ఆంజనేయ,దుర్గా, నారసింహుల వారలకు చేసేది 500ల సంఖ్య వంతున చేస్తూ (అంతకు ముందు ఒక్కొక్కరికి సహస్రము చేసేవాడిని) ఇంకను అదనంగాదుర్గామాలా మంత్రాన్ని మరియు ఆంజనేయ హనుమత్ హృదయస్తోత్రాన్ని 54 సార్లవంతున మిరియాలతో చేస్తూ, ఆ చెడు దుష్టక్రియలను పాదులతో సహా నాశనమొనర్చి మమ్ముల రక్షింపమని మాత్రం కోరేవాడిని. ఈ సందర్భంలో దేవతలు నాతో ఈవిషయమై మాటలాడే వారు కూడ. ప్రయోగము నాపై చేసిన ప్రతిసారి నేను ఒక 4 లేక 5నెలలు తీవ్ర అనుష్టానము

చేసి ఘటికాచలంగాని (తిరుత్తణికి 20కిలోమీటర్లు దూరం) లేక శ్రీశైలం గాని వెళ్ళి అక్కడ ధ్యానంలో ఉండేవాడను.

ఎలక్షన్ డ్యూటీలో జరిగిన సంఘటన

గుంటూరుజిల్లా చెరుకుపల్లి దగ్గర ఉన్న మాలపల్లి జిల్లాపరిషత్ హైస్కూలుకు ఎలక్షన్ డ్యూటీకి వెళ్ళి అచ్చట నేలమీద నిద్రించడం జరిగింది.నిద్రపట్టిన అర్ధగంటకు స్వప్నంలో గుట్టల గుట్టలుగా ఎముకలగూళు కన్పించసాగాయి. మెలకువ వచ్చింది. మళ్ళా నిద్రలోకిపోవడం అవి కన్పిస్తూ ఉండగ నాకు అలా ఒక 5సార్లు జరుగగా, ఇక లాభంలేదని నేను కూర్చొని దేవతా మంత్రాలతో అమ్మను నృసింహ స్వామిని ఆంజనేయుని ఆహ్వానించి మూల మంత్రాన్ని ఒక పావుగంట జపించి ఆ దుస్వప్న చెడుశక్తి కన్పించకుండా చేయమని చెప్పి మంచిగా నిద్రపోయాను. తెల్లవారిన తర్వాత విషం తెల్సుకున్నదేమన ఆ హైస్కూలున్న ప్రాంతంలో ఇది వరకు పశువుల వధశాలగ ఉండి ఉన్నదట.

ఒక స్త్రీ శరీరంలోని గ్రహాన్ని బయటకు రప్పించుట

ఇంకొక విచిత్రమైన సంఘటన నాకు అనుభవంలోకి వచ్చింది. నేను ధ్యానం మొదలుపెట్టిన ఒకసంవత్సరమునకు జరిగిందీ సంఘటన. నేనునా దైనందిన కార్యములు తెల్లవారుజామున 4 గం.ల నుండి మొదలై రాత్రి 9గం.లకు ముగుస్తుంది. దేవాలయానికి పోయే టైముండేదికాదు. సంవత్సరానికి 5 లేక 6సార్లు దేవాలయానికి పొయ్యేవాడినేమో. ఇలా ఉండగ నేను అప్పుడురెండు గదుల్లో అద్దెకు ఉండేవాడను. నా భాగము ఆస్తినంతా నా తమ్మునికి మానాన్న కోరిక మేరకు వ్రాసి ఇచ్చాను. నేనున్న ఇల్లు మా పెద్దనాన్న కూతురిది. ఆమె క్రిందభాగంలో ఉండేది. అప్పుడపుడూ వచ్చి పోతున్న అక్కగార్కిగత 10 ఏండ్ల బట్టి గ్రహము బాధిస్తున్నది. ఒక ఆదివారం నేనున్న సందర్భంలో గ్రహం వంట్లోకి వచ్చి గోలగోల చేసింది. అలా అప్పుడపుడు జరుగుతుండేది. క్రిందభాగంలో ఉన్న మా అక్కగారునాతో ఇలా అన్నది. వెంకటేశ్వర్లూ 10 సం॥రాల నుండి వంట్లో గ్రహం ఉంది, అది ఎంతమంది దగ్గర చూపెట్టినా ప్రయోజనం కన్పించలేదు, ఒకరోజు దాని సంగతి చూడుఅన్నది. సరే అని ఒకరోజురాత్రి జపము నాదిపూర్తి అయిన తర్వాత దేవతార్చన గది తెరనుండి నేను బయటకు వచ్చి ఆమెను ఎదురుగ కూర్చోబెట్టి స్వామి మంత్రంతో క్షణంలో బయటకు రప్పించాను.

వంట్లోకి వచ్చిన ఆ గ్రహము నన్ను పరమ నీచంగా మాట్లాడసాగింది. ఎలా అంటే "ఎవడివిరా నువ్వునన్నింతగా బయటకు లాగావు, నువ్వు నన్నేమి

చెయ్యలేవు, నీవాతగాదు నన్ను బయటకు పంపడానికి" అంటూ అవమానంగా మాట్లాడ సాగింది. ఆ సమయంలో ఒక 10 మందిదాకా గుమిగూడి ఉన్నారు. నాకది మొదటి అనుభవము. నేనునాలో ఇలా అనుకున్నాను. "నేను ఎందుకు ఈ గ్రహాన్ని బయటకు తెప్పించాలి, దానిచేత ఈ మాటలు అనిపించుకోవాలి" అని అనుకున్నాను. నాకెదు రుగ గ్రహము ఉన్నది. నాచుట్టూ 10 మంది ఉన్నారు. రాత్రి 9గం. కాలము.సడన్‌గా కరెంటుపోయింది. గోలగోలగా పెద్దగా అరుస్తూ అందరూ భయపడి బిరబిరా వెళ్లి పోయారు. నేను కూడ ఇంకింమక భయపడ్డాను. కాని తప్పదుగా! 5 నిమిషాలకు కరంటు వచ్చినది, అందరూవచ్చారు. అప్పుడు నేను గ్రహంతో నీవు నీ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నావు, నోటిని బంధన చేస్తానని అనగా, ఆ గ్రహం నాతో నీచేత కాదు పోరా అన్నది. ఇంక లాభంలేదనుకొని పరువు దక్కించుకోవాలని అనుకొని, స్వామిని నా యోగ సమాధిలోకి ఆవాహనచేసి నా చేతితో ఆ గ్రహం వాక్కును, చేతులను, కాళ్లను బంధనము గావించాను. అప్పుడు గిలగిలలాడింది గ్రహము. బతిమిలాడింది సైగలతో బంధనం నుండి విముక్తి కల్గించమని అలాగే విముక్తి నాకర స్పర్శల్లో కల్గించాను. అప్పుడంటూ ఉన్నది ఆ గ్రహం నాతో "ఎంత శక్తిమంతుడువురా నన్ను బంధనము చేశావు. ఇదివరకెవ్వరూ నన్ను అలా చెయ్యలేదు" అని అన్నది. తర్వాత వెళ్లిపొమ్మన్నాను. పోయింది. ఇదీ ఒక గ్రహము చరిత్ర. మనము వాటి జోలికి పోకూడదు సుమా.

ఎఱ్ఱ కందిరీగ కాట్ల బాధనుండి ఉపశమనము


నేను 2002లో పిడుగురాళ్లలో లెక్చరర్‌గా పనిచేస్తున్న కాలంలో ఒక సంఘటన జరిగింది. ఒకరోజు నేను క్లాసులోకి వెళ్ళిపాఠము చెప్పుతున్నాను. ఎక్కడనించి వచ్చిందోగాని నన్నని నడుముగల పెద్ద కందిరీగ అటు ఇటుతిరుగుతూ వచ్చి ఒక విద్యార్థి చొక్కాలోకి దూరింది. ఆ విద్యార్థి తనచేత్తో ఆ కందిరీగను కొట్టగ,చొక్కా లోపల ఆ కందిరీగ అనేక కాట్లువేసి బాదపెట్టింది. ప్రక్కనున్న విద్యార్థుల నా సూచనతో చొక్కావిప్పి దానిని బయటకు పంపారు. బాధతో విలవిలాడాడు విద్యార్థి. ఆ సమయంలో వాడిని నా దగ్గరకు రమ్మని గాయత్రీ సంపుటితో సున్న మహామృత్యుం జయమంత్ర సంపుటితో అష్టముఖ గండబేరుండ మహామంత్రాన్ని సంపుటి చేసి ధ్యానిస్తూ 5 నిమిషాలు వాడి శరీరంలోకి దైవశక్తిని ప్రవేశపెడుతూ తమిదాను. అంత తక్కువ వ్యవధిలో నొప్పి బాధ 90 పాళ్లు తగ్గింది. వాడు మిగతా విద్యార్థులు ఆశ్చర్యానికి గురి అయ్యారు.



బ్రహ్మశ్రీ పి.కోటయ్య గారు


బ్రహ్మశ్రీ వంగర రామాంజనేయులు గారు

శ్రీ చక్రోపాసకులు,నారసింహ, ఏకాదశముఖ రుద్రాంజనేయ ఉపాసకులైన మహానుభావులు సదాచార సంపన్నులైన ఇద్దరు గురుదేవుళ్ల పాదపద్మములకు సదా స్మరిస్తూ నమస్కరిస్తున్న మీ పాదదాసాను దాసుడు.




కొండపల్లి వెంకటేశ్వర్లు,M.A., L.L.B.,
రచయిత, సేకరణ, సంకలనకర్త, విశ్రాంత లెక్చరర్,ప్రభుత్వ కళాశాలలు,
గుంటూరు; ప్రస్తుతము స్థిరనివాసము హైదరాబాదు
సెల్ : 8985185556, 9100161807





ఈ పుస్తకము మానవాళి ఎదుర్కొనే వివిధరకాల 36 సమస్యల నివారణకు పరిష్కారములు అందించిన సంజీవనీ నిధి. ఆ 36 సమస్యలు - పరిష్కారమార్గాలు ఇవే.

1) ఆర్థిక ఋణ సమస్యలు వాటి నివృత్తి మార్గాలు.
2) అష్టదరిద్రములు వాటి నివృత్తికి ఉపాసనా మార్గాలు.
3) అష్టకష్టాలు వాటి నివృత్తికి కాలభైరవ మంత్రోపాసనా మార్గాలు.
4) శత్రుబాధలు వాటి నివారణ కు మంత్రోపాసనా మార్గాలు
5) సర్వకార్య సిద్ధికి భైరవ ఉపాసనా విధి విధానాలు.
6) ఉద్యోగ లభ్యతకు కాలభైరవ ఉపాసన మార్గాలు.
7) ధన కుభేరులగుటకు భైరవ మంత్రోపాసనా మార్గాలు.
8) జనాకర్షణకు భైరవ సాధనా మార్గాలు.
9) నవగ్రహదోష నివారణకు కాలభైరవ ఉపాసనా మార్గాలు.
10) చోరభయ నివారణకు కాలభైరవ ఉపాసనా మార్గాలు.
11) ఏలిననాటి శనిబాధల నివారణకు కాలభైరవు పూజా విధానాలు.
12) అసాధ్యసాధన కార్యసాధనకు కాలభైరవ ఉపాసన.
13) సహస్రనామ, అష్టోత్తర, మూలమంత్ర పారాయణ సంపుటితో సాధన.
14) కుజదోష నివారణకు మహాకాలభైరవ మంత్రసాధన
15) కాలసర్పదోష నివారణకు మహాకాలభైరవ మంత్రసాదన
16) సర్వ ఆపదల నివారణకు భైరవ ఆరాధనలు.
17) సర్వరోగ బాధల నివారణకు భైరవ అనుష్ఠాన విధానాలు.
18) కాలసర్పదోష నివారణకు సుదర్శన చక్రమంత్ర ఉపాసన.
19) సర్వ అభిచారిక క్రియల నాశనానికి భైరవమంత్రోపాసన.
20) పరమంత్ర యంత్ర తంత్ర ప్రయోగ బాధల నివారణకు భైరవోపాసన
21) సర్వారిష్ట నివారణకు సర్వాభీష్ట సిద్ధికి కాలభైరవ ఉపాసన.
22) భూతప్రేత పిశాచ దుష్టగ్రహ నివారణకు భైరవ ఉపాసన.





23) సర్వమంగళప్రద సిద్ధికర భైరవ ఉపాసనా మంత్ర అనుష్ఠానములు మరియు దాంపత్య అనుకూలతకు, పుత్రప్రాప్తికి వివాహానికి ఉపాసన మార్గాలు.
24) సర్వాపదల నివారణకు మహాకాలభైరవ ఉపాసనా మార్గాలు.
25) సమస్త శ్రేయస్సుల కొరకు భైరవ సాధనా అనుష్ఠానము.
26) సర్వదు:ఖ సర్వబాధల నివారణకు భైరవదేవతా ఉపాసన.
27) నరదృష్టి, నరఘోష, నివారణకు అద్భుతమైన తాంత్రిక మార్గాలు.
28) శివైఖ్యసిద్ధికి, భైరవ్యైక్యసిద్ధికి మంత్రోపాసన మార్గాలు.
29) విద్య, ఉద్యోగ, వ్యాపార ఆరోగ్య సిద్ధికి కాలభైరవ మంత్రోపాసనా విధివిధానాలు.
30) స్వర్ణాకర్షణ సిద్ధికి, మోక్షమార్గానికి భైరవ అనుష్ఠాన విధివిధానాలు.
31) మంత్రాల సంపుటీకరణతో సర్వబాధోపశమనం.
32) కారాగార, పోలీసు నిర్బంధ,జైలుప్రాప్తి నివారణమార్గాలు.
33) భార్యాభర్తల అనుకూలతకు ఉపాసన.
34) నవగ్రహ దేవతల బాధా నివృత్తి మార్గాలు.
35) సుపుత్రప్రాప్తికి సాధనా మార్గాలు.
36) వివాహ ఆటంక నివారణా మార్గాలు.

ఈ విధంగా ఈ కాలభైరవ దేవతా అనుష్ఠాన మంత్ర సమ్మిళితమైన ఈ పుస్తకంలోని అనేక పరమపవిత్రమైన మంత్ర యంత్ర తంత్ర ఔషధ,సమిధల మూలికల ప్రయోగాలతో సర్వారిష్టములు నివారణమయ్యే మార్గాలు అలాగే సర్వాభీష్టములు సిద్ధింపజేసే మంత్రతంత్ర సాధనలు ఇవ్వబడినవి గాన సహృదయులైన భక్తులు, సాధకులు గురువు పర్యవేక్షణలో వీటిని ఉపాసించి భైరవుని శుభానుగ్రహములు పొందగలరు.

ఇట్లు
రచయిత
కొండపల్లి వెంకటేశ్వర్లు
సెల్: 8985185556

రచయిత స్వానుభవ ప్రత్యక్ష నిదర్శనము

ఈ పవిత్ర కాలభైరవ గ్రంథము వ్రాస్తున్న సమయంలో జరిగిన 2 సంఘటనలు – వానిలో ఒకటి స్వప్నమందు, రెండవది నిజజీవితంలో బజారులో జరిగిన సంఘటన.

ఈ గ్రంథ రచయితనైన నేను జూన్ 14, 2021 నాటి నుండి ఈ గ్రంథరచనకు పూనుకున్నాను. నేను కాలభైరవ దేవతారాధనను చేసినవాడను కాను. కాని పరమ శివుని అఖండ ఆరాధనకుడనని నిగర్విగా ఆనందంగా పాటకులకు తెలియజేస్తున్నాను. నా మీద పరమశివుని అనుగ్రహం ఎంతటిదంటే ఆ పరమాత్మ నన్ను ఒకానొక సందర్భంలో దివ్య స్వప్నమున నిన్ను శపిస్తాననడము. శపించమని భక్తితో నేను అడగడము, వెంటనే స్వామి వారి ఎడమ చేతిని నా వీపుపై ఉంచి నన్ను తన హృదయానికి హత్తుకొని నాతో "నిన్ను పరీక్షించడానికే ఇదంతా" అని స్వామి అనడము, స్వప్నము మెలకువ రావడం జరిగింది. ఈ సంఘటన నా పూర్వజన్మ పుణ్యము గాక ఇంకేంటి. ఆ పరబ్రహ్మ పరమాత్మ పరమశివుడు తన హృదయానికి పార్వతిని,గణపతిని, సుబ్రహ్మణ్యుని మాత్రం హత్తుకోవడం జరిగిందని వేదవిదులు చెప్పడం జరిగింది. ఆశ్చర్యం గదా! (ఈ పై విషయము సవివరంగా నాకు భగవంతుడు ఇచ్చిన దివ్య స్వప్నాలు అనే విభాగము క్రింద ఈ గ్రంథం మొదట్లో వ్రాయబడినది).

ఈ విధంగ గ్రంథరచన జరుగుతూ ఉన్నప్పుడు 14వ రోజున నా మనస్సులో కాలభైరవస్వామిని నేను ఆరాదించుటలేదు కదా! కనీసము ఆయన దర్శనం ఇస్తే బాగుండుగదా ! అయినా ఆయన ఆరాధకుడను కాదుగదా! నాకెందుకు దర్శనం ఇస్తాడులే అని అనుకున్నాను. ఆ రోజుగాక, మరుసటిరోజు దివ్యస్వప్నంలో వెన్నెలలో మా ఇంటికి పోతుంటాను. మా ఇల్లు కొంచెం దూరం ఉందనగ, నా ఎడమ ప్రక్క ఏదో తగులుతూ నాకుతూ ఉండగ, ఏమిటా అని చూడగ, ఒక 10 నెలల వయస్సుగల గోధుమవర్ణం(సాత్వికమైన) కుక్క నన్ను నాకుతూ, తన ముందర కాళ్లతో నన్ను టచ్ చేస్తూ, నాతో ఆప్యాయంగా సొంత ఇంటి కుక్క ప్రవర్తించే చలాకీ తనంతో ఉన్న సందర్భంలో, నా ఎడమచేత్తో నిమిరి, ఆహారం పెట్టుటకు మా ఇంటికి బయలుదేరి పోతుండగా మెలకువ వచ్చినది.

ఆ తర్వాత జులై 2వ తేదీన 2021 నాడు అష్టమి తిథిరాగా ఆ రోజున అన్నములో కూర కలిపి హైదరాబాద్‌లోని మా అపార్ట్‌మెంట్ ప్రక్కన కుక్కలకు ఆహారం ఇవ్వడానికి పోగా ఒక నల్లని కుక్క మరియు ఒక ఎర్రబిడ్డకుక్క ఉండగ వాటికి సంగంపైనే ఆహారాన్ని వేశాను. ఇంతలో నాకు వారం క్రితము స్వప్నంలో కన్పించిన 10 నెలల వయస్సున్న గోధుమ వన్నె పెద్దకుక్కపిల్ల పరిగెత్తుకొంటూవచ్చి, వచ్చీరావడంతోనే స్వంతమనిషిని అడిగినట్లు ఉత్సాహంవతో కదులుతూ నా మొఖము వైపు చూస్తూ ఉండి నాపాదాల దగ్గర నిలబడ్డ కుక్కకు నేను ఆహారాన్ని పెట్టడం జరిగింది. ఇది కాలభైరవుని మహిమగాక ఇంకేమిటి.

ఇట్లు మీ రచయిత
కొండపల్లి వెంకటేశ్వర్లు
హైదరాబాద్, సెల్: 8985185556

పాఠకులకు ఒక అతిముఖ్య సూచన

1. ఈ పుస్తకమును ముందు భక్తితో శ్రద్ధతో చదవండి.

2. మీరు ఏ మంత్రాన్ని అయినా అనుష్ఠానము చేయాలనుకున్నప్పుడు సరియైన వ్యక్తిని మానసగురువుగానో లేక మంత్రగురువునో భావించి వారి సలహాతో అలఘుమంత్రమును, లేక మూలమంత్రమును, మహామంత్రమును లేక మాలామంత్రమును లేక కవచమును లేక వీటిలోని తాంత్రిక క్రియలను ఉపాసించండి. తాంత్రిక ఉపాసనల జోలికి వెళ్లకండి.

3. రచయితనైన నేను ఏ మాత్రం గొప్పవాడినికాను. శ్రద్ధాభక్తితో కూడిన నిరహంకార నిస్వార్థంతో నా ఇంట్లోనే నిత్యము అనేక గంటలు ధ్యానంలో గడుపుతూ నా స్వానుభవముతో మోహన్ పబ్లికేషన్స్ వారి బలమైన కోరిక మేరకు గురుబలంతో, తల్లిదండ్రులు ఆకాశం నుండి ఇస్తున్న దీవెనలతో, నా స్వానుభవమును జోడించి ఉపాసనా కాలపరిమితిని భక్తులకోసం మార్పు చేస్తూ, ఆ మార్పును భైరవుడు అంగీకరించిన స్థితిలో ఈ పుస్తకం వ్రాదయడమైంది.

4. అనుష్ఠాన ఉపాసన లేక ధ్యాన జపాదుల కాలపరిమితులతో కలియుగకాలమును అనుగుణంగా, భక్తుల మనోగతాలకు సరిపోయేటట్లు ఈపుస్తకమును తీర్చిదిద్దడమైనది.

5. ఈ గ్రంథములోని విషయాలన్నీ ఋషిప్రోక్తాలైనను ఆంజనేయస్వామి ఒకానొక సందర్భంలో చెప్పినట్లు కాలానుగుణంగా మార్పులు సాధకులకొరకు చేసి వారికి అందించడమైనది. ఉపాసనకు సంబంధించి ఏ అనుమానాన్నైనా నన్ను సంప్రదించిన నాశక్తిమేరకు నేను సలహా ఇవ్వగలవాడను. ఎందుకంటే సాధనలో నేను కూడా మీలాగే నిరంతర విద్యార్థినే.

6. ఈ చిరు గ్రంథము విషయములోగాని, ముద్రణలోగాతని ఎవన్నా లోపాలు ఉంటే తెలియజేయగలరు.

ఇట్లు
మీ అభిమాన రచయిత
కొండపల్లి వెంకటేశ్వర్లు
సెల్: 8985185556

5) సర్వారిష్టాల నివారణకు సర్వాభీష్టాల సిద్ధికి ... ఇవి పరీక్షా కేంద్రాలు సుమా)

ఉపాసనాపరులు ఇంటిదగ్గరగాని గుడిలోగాని మూలమంత్ర లేక మాలా మంత్ర ధ్యానంచేస్తుంటారు. ఎంతకష్టమైనా శరీరమును నియంత్ర ణలో వుంచుకొని తెల్లవారుజామున్నే స్నాన సంధ్యాదులు ముగించి ఇంట్లో దేవతాపీఠము అధిరోహించి అతి తక్కువగానైనా 1008 సార్లు ధ్యానం చేయాలి. పంచపూజతో దేవతార్చన చేస్తేచాలు. భగవంతునికి కావల్సింది భక్తి శ్రద్ధలతోబాటు సచ్ఛీలత మాత్రమే. భక్తి శ్రద్ధలతో ఉపాసన చేసేవారు ఎంతో అదృష్టవంతులు. చేసుకున్న వాళ్ళకు చేసుకున్నంత దొరుకుతుంది. కుటుంబంలో కష్టాలు ఎదురైనపుడు వీలున్నపుడు సమయమెప్పుడైనా సరే ఒకగంట కనీసము దేవతార్చనలో గడపాలి. భయంకరమైన ఆర్థిక సమస్యలు, అష్టకష్టములు, కుజ, కాలసర్ప, నాగ, సర్ప, శనిదోషాలు వెంటాడుచున్నపుడు మరియు తొక్కిడి సంబంధ ప్రయోగాలు మరియు భయంకరమైన ప్రయోగాలు ఇతరులచే చేయబడినపుడు, ఉద్యోగప్రయత్నం చేయునపుడు ఇంట్లో నిత్యము 3 గంటలు లేక 5 గంటల కాలము ఉద యము, రాత్రికి ఒక 2 గంటల కాలము దేవతార్చన చేయవలయును. ఈ దేవతార్చనతోబాటు ఈ పుస్తక విభాగంలో వ్రాసిన నియమ నిష్టలు తప్పక పాటించాలి.

ముఖ్యంగా పైన పేర్కొన్న క్లిష్టసమస్యలు ఎదురైనపుడు ఇంట్లోగాని, దేవాలయంలోగాని శ్రీశూలినీదుర్గా, ప్రత్యంగిరా, బగళాముఖి, వనదుర్గా, వీరాంజనేయ, కాలభైరవ, పరమశివ, శ్రీ సుదర్శన మహావిష్ణు శ్రీ నారసింహ మూలమంత్రాన్ని (ఒకదేవతనులేక ఇద్దరుదేవతలనైనాసరే) మరియు మాలా మంత్రాన్ని జపించాలి. కనీసము 2 మండలములు ధ్యానించి ఆ మరుసటి రోజు తాను సాధనచేస్తున్న దేవతా స్వయంభూ దేవతా క్షేత్రమును దర్శించి ఒక 12 లేక 24 లేక 36 లేక 48 రోజులు అక్కడ ధ్యానించాలి. స్వయం భూ దైవక్షేత్రమంటే అపర వైకుంఠము లేక కైలాసము అని మర్చిపోరాదు. ఊసుపోనికబుర్లు అక్కడ అసలు చేయరాదు. తెల్లవారు జామున 4గం॥ నుండి రాత్రి 8 గం॥వరకు ధ్యానిస్తూ ఉండాలి. తప్పక సర్ప కీడులు సమూలంగా నాశనమైపోతాయి. ఇది నా 40 సంవత్సరాల అనుభవంతో వ్రాస్తున్నాను. రచయితనైన నేను ఉద్యోగరీత్యా గవర్నమెంటు కాలేజీలో లెక్చరర్‌గా

పనిచేస్తున్నను సెలవుల్లో ఘటికాచలము (దీనినే షోలింగరు అంటారు) వెళ్ళి అక్కడ ధ్యానంలో గడిపేవాడిని. ఈ క్షేత్రము తమిళనాడు లోని వేలూరు జిల్లాలో తిరుత్తణికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ క్షేత్రంలో ఒక మండలం నిత్యము 16 గంటల కాలము జప ధ్యానాదులతో గడిపేవాడిని. అలాగే ఒక 12 రోజులు శ్రీశైల స్వయంభూ క్షేత్రములో ఒక్కడినే (లేక నా గురువుతో కల్సియైనా) ధ్యానానికెళ్ళేవాడిని.

ఇంటిదగ్గర ఒక సంవత్సరము చేసినజప ధ్యానాదులన్నీ దివ్య స్వయం భూక్షేత్రంలో చెల్లించి (ఇవి పరీక్షా కేంద్రాలన్నమాట) నట్లవుతుంది. ఇలా సాధనచేస్తూ ఉంటే దేవతలు స్పష్టంగా మాట్లాడతారు. స్పష్టంగా దర్శనం స్వప్నంలో ఇస్తారు. ప్రయాణాలలోను, ఇతర దైనిందిక విషయాల్లోను చేదోడు వాదోడుగా ఉంటారు. ఇక్కడ ఒక సంగతి మర్చిపోరాదు. ఒక సంవత్సరము ఇంటిదగ్గర జపధ్యానాదులు పూర్తియైనపుడు ఇంట్లో స్వంతంగా గాని లేక బ్రాహ్మణ ఋత్విక్కులచేగాని హోమము చేయాలి. చేయుటకు వీలులేనపుడు విచారించనవసరములేదు. నేను ఒక 10 సంవత్స రాలనుండి కాశీలో కొన్ని నెలలు, తిరుమలలో ఒక నెలవంతున ఉపాసన చేస్తున్నాను. వయసురీత్యా అన్నిసంవత్సరాలు చేయలేని పరిస్థితియైనా కొన్ని సంవత్సరాలు చేయగలుగుతున్నాను. ఇలా సాధన చేయాలంటే అకుంఠిత దీక్ష మరియు పూర్వజన్మల సుకర్మ ఫలితము ఉండి ఉండాలి. సాధనలో మొదటి అడ్డంకి మనస్సు. దీన్ని జయిస్తే సృష్టిలో సమస్తము జయించినట్లే. దీనికి ఒక మార్గముంది. నిరంతరము భగవంతుణ్ణి ఈ అదృష్టాన్ని, అనుకూలతను ఇవ్వమని ఆయన పాదాలవైపు చూస్తూ అడుగు తుండాలి. పూజామందిరంలోమనకు ఆయన లేక ఆమెపాదపద్మములు తప్ప ఇంకేమీ కన్పించరాదు. అంటే ఎప్పుడూ పాదాలనే చూస్తూ శరణు వేడాలి. సాధకులు, భక్తులు పైని చెప్పిన రీతిని క్రమశిక్షణతో సాధన చేయగలరని ఆశిస్తున్నాను. శుభము కలుగుగాక.



ఇట్లు
కొండపల్లి వెంకటేశ్వర్లు
రచయిత

రచయితనైన నేను నా రిటైర్‌మెంట్ తర్వాత ఒకేసారి 5నెలల కాలములో 5 క్షేత్రాల్లో ఉపాసన చేసిన విధము

1. తిరుమల వెంకటేశ్వరుని సన్నిధిలో 30 రోజుల దర్శనము, ధ్యానముతో నా జన్మ పునీతమైనది 2. అలాగే కాశీలో 60 రోజులు కాశీవిశ్వేశ్వరుని, కాశీవిశాలాక్షి పాదసేవతో నా జన్మధన్యమైంది.అలాగే 3. ఘటికాచలంలో (షోలింగర్) 48 రోజులు యోగనృసింహ, యోగాంజనేయ, లక్ష్మీ దేవతల ధ్యానంతో నా జన్మ ధన్యమైంది.

నేను సామాన్యంగ ప్రతి సంవత్సరము శ్రీశైలంలో 12 రోజులు ఘటికాచలము (షోలింగర్‌లో-తిరుత్తణికి దగ్గరలో) ఒక మండలము లేక అర్ధమండలము ధ్యానము చేసుకొనేవాడిని. ఇలా 1984 నుండి ధ్యానం చేసుకునే అదృష్టాన్ని భగవంతుడు నాకు ప్రసాదించాడు. నిత్యము ఆక్షేత్రములో 17గంటలు ధ్యానంలో గడిపేవాడిని. నారిటైర్‌మెంట్ అయిన తర్వాత 2011లో కాలినడకన తిరుమలకువెళ్లి, స్వామి దర్శనము అనంతరము షోలింగర్‌లోని ఘటికాచలం వెళ్లి అక్కడ 48 రోజులపాటునిత్యము 17 గంటలు ధ్యానంలో గడిపాను.నిత్యము నృసింహస్వామి కొండకు 1405 మెట్లు ఎక్కి పోవాలి. అలాగే మధ్యాహ్నము 400లకుపైగా మెట్లెక్కి ఆంజనేయస్వామికి అక్కడ ధ్యానంలో గడిపేవాడిని.

ఆ తర్వాత గుంటూరువచ్చి వెంటనే కాశీకి రిజర్వేషన్ చేయించుకొని వారణాశి వెళ్లి అక్కడ నేను ఒక్కడినే 60 రోజులపాటు నిత్యము 17 గంటలు ధ్యానంలో గడిపాను. రెండుపూటలా గంగాస్నానము. ఈ స్నానము కూడ దేవతా స్నానంగ మలచి స్నానం చేసేవాడిని. దేవతలకందరకు గంగాజలంతో అర్ఘ్యము పితృదేవత లకు తర్పణము ఇచ్చేవాడిని.అక్కడే కేదార్‌నాథ్ శివలింగము దగ్గర కూర్చొని మధ్యాహ్నము 12 గం. వరకు ధ్యానం చేసుకొని తర్వాత కాశీవిశ్వేశ్వరుని అన్నపూర్ణదేవి, విశాలాక్షిని దర్శించుకొని ఇంటికి వచ్చేవాడను. అలాగే మధ్యాహ్నము 3 గం॥లకు వెళ్ళి మళ్ళా స్నానము తదుపరి ధ్యానము చేసుకొనేవాడిని. ఇలా రాత్రి 9 గంటల వరకు ధ్యానంలో ఉండే భాగ్యము భగవంతుడు ప్రసాదించాడు.

కాశీలో ధ్యానానంతరము గుంటూరు వచ్చి వెంటనే తిరుమలవెళ్ళి స్వామి దగ్గర 30 దినములు ధ్యానములో గడిపాను.తిరుపతిలో రూము తీసుకొని రోజు ఉదయం 6 గంటలకు తిరుమలకెళ్లి మరలా సాయంత్రం 6 గంటల వరకుకొండపై ధ్యానంలో గడిపేవాడిని. కోనేరులో గంటన్నరసేపు దేవతాస్నానం చేసేవాడిని. పితరులకు తర్పణము, దేవతలకు అర్ఘ్యము, ఇతరమానుష దైవికక్రియల నాచరించి అక్కడ ఒక పుణ్యాత్ముడైన పూజారి సహకారంతో ఒకచోట ప్రతిరోజు సాయంత్రం వరకు ధ్యానము చేసుకొనేవాడిని. ధ్యానానంతరము వేకంటేశ్వరుని దర్శనము 30 రోజులుచేసుకొనే భాగ్యము వేంకటేశ్వరుడు ప్రసాదించాడు. ఇలా 5 నెలల కాలంలో మూడు స్వయంభూ క్షేత్రాల్లో ఒకేసారి ధ్యానం చేసుకొనే భాగ్యముకల్గినది.

ఇట్లు, మీ అభిమాన రచయిత

కొండపల్లి వెంకటేశ్వర్లు

బాచుపల్లి, హైదరాబాద్; సెల్. 898518555[illegible]

సాధన చేసే వాళ్ళు కొన్ని సూచనలు - ఇవి తప్పక ఆచరించేది

1. యంత్రారాధనలో బీజాక్షరాలు వేరు, మూల మంత్రాలు వేరు అని సాధకులు గమనించాలి. మూల మంత్రాలకు బీజాక్షరాలు తోడైతే జప సాధనలో పరిపూర్ణత లభిస్తుంది.

2. గురువు, తండ్రి, అన్నగారు, భర్త ఈ నలుగురూ తప్ప ఇతరులు పూజించిన యంత్రాలను పూజించుట అంత శ్రేయస్కరం గాదని పెద్దల అభిమతము. ఇండ్లలో వుంచే యంత్రాలకు నియమం వర్తిస్తుంది.

3. మహా మంత్రాలను, బీజాక్షర మంత్రాలను గురుముఖత స్వీకరించి గురువుగారి పర్యవేక్షణలో మాత్రము సాధనచేయాలి. స్వంతంగ ప్రయత్నిస్తే వైఫల్యాలు, ప్రమాదాలు ఎదుర్కొనవల్సి రావచ్చు కాన చేయవద్దు.


4. మంత్ర స్వీకరణను పంచాంగ శుద్ధితో సంబంధం లేకుండ సూర్య గ్రహణం, చంద్రగ్రహణం సమయాల్లోను, అలాగే పంచాంగ శుద్ధితో సంబంధం లేకుండా కాశీ, ప్రయాగ, శ్రీశైలం, కురుక్షేత్రం ఈ నాలుగు స్థలాలల్లోను ఉపదేశం పొందవచ్చు. అలాగే ముహూర్త నిర్ణయం లేకుండానే అశోకాష్టమి, దేవీ నవరాత్రులు, శ్రీరామనవమి, విజయదశమి, కార్తీక శుద్ధ ఏకాదశి, వైకుంఠ ఏకాదశి తిథులలో ఉపదేశం పొందవచ్చు. ఇతర సమయాల్లో పంచాంగ శుద్ధితో ముహూర్తమును చూసి సాధన ప్రారంభిం చాలి.

5. తల్లి తండ్రి నుంచిగాని, తమ్ముడినుంచిగాని, శత్రుపక్షంలోని వారిచే గాని ఉపదేశం పొందరాదు. భర్త భార్యకు, తండ్రి కుమారులకు కూతుళ్లకు అన్నగారు తమ్ముడికి దీక్షనీయవలెనని వేదవిదులు చెబుతారు. సన్యాసి ఇంకొక సన్యాసికి దీక్ష ఈయవచ్చు. ఇతరులకు మంత్రోపదేశమునకు పనికిరాడు. అలాగే బ్రహ్మచారి కూడ. తండ్రి నుండి మంత్ర స్వీకరణ ఆధునికులు చేస్తున్నారు.

6. సంపదలకై సాధించే కర్మలను 'నమః' అనే పల్లవాన్ని, సాధన పుష్టి నిమిత్తం కొరకు 'స్వాహా' అనే పల్లవాన్ని, వశ్య కర్మలలో 'వషట్'ను, ఆకర్షణ కర్మలో 'వౌషట్'ను, విద్వేషణ కర్మయందు 'హుం'ను,ఉచ్చాటన కర్మలో 'ఫట్'నూ,మారణ కర్మలో 'ఖే ఖే' ను ఉపయోగించాలి. అవసరమును బట్టి దేవతనుబట్టి, సంకల్పమును బట్టి ఈ పల్లవములు మారుతుంటాయి.

7. సాధకులు సాధనచేసే క్రమంలో శాంతి పౌష్టిక కర్మలలో తెలుపు రంగు వస్త్రములు, వశ్యాకర్షణములందు ఎరుపు రంగు వస్త్రములు, స్తంభన కర్మలందు ఆకుపచ్చ వర్ణ వస్త్రములు, విద్వేషణమునందు ముదురు ఎరుపును, మారణ కర్మలందు నలుపు వస్త్రమును ధరించవలెను.






8. సాధకుడు కూర్చొను ఆసనము కూడ తగినదిగ ఉండాలి. రాళ్ళపై పలితము శూన్యమనిచెబుతారు. కృష్ణాజినము జ్ఞానసిద్ధికి. పులి చర్మము మోక్షమునకు. కంబళి సర్వ సిద్ధులకు. దర్భాసనము జ్ఞానసిద్ధి మంత్రసిద్ధిని ఒసంగ గలదు. పీటపై మెత్తని గుడ్డను పరచి మంత్ర సిద్ధిని పొందినవారు అనేకమంది గలరు.

9. ధ్యానించే జపము 1. వాచిక జపము (పెద్దగ ఉచ్చరించుట) 2. ఉపాంశు జపము (శబ్దము వినపడకుండా పెదవులను కదుపుచు జపిం చుట) 3. మానసిక జపము (అంతరంగము నందే మనస్సులో స్థిరదేహుడై జపించుట) ఈ మానసిక జపము ఉత్తమోత్తమమైనది. ఉపాంశు జపము మధ్యమము. వాచిక జపము అధమమైనది.

10. చేయు జపము సాఫల్యత పొందుటకు జపమాలతో జపించాలి. వశీకరణ కర్మలందు రత్నమాలను గాని లేక స్ఫటిక మాలనుగాని ఉపయోగించి జపించాలి. ఏనుగుదంతాలతో చేసిన జపము ఆకర్షణ ప్రదము. పసుపు కొమ్ములచే చేయబడిన మాల స్తంభన కర్మలందు ఉపయోగించాలి. పగడములు, ముత్యములు, స్ఫటికములుగల మాలతో జపము కోటిరెట్లు ఫలాన్నిస్తుంది. తులసిపూసలమాల, రుద్రాక్షమాల,మణుగుగల మాలా జపము అక్షయ ఫలితాన్ని ఇస్తుంది. జపమాలసంఖ్య 108 లేక 54 లేక 27 లేక 41 లేక 21 సంఖ్యలగ ఉండి జపిస్తుంటారు.

11. మంత్రములు బీజ, పూర్ణ, మాలా మంత్రములుగ ఉంటవి. ఒకటి నుండి 10 అక్షరాల వరకున్న మంత్రమును బీజమంత్రమని, 10 అక్షరాల నుండి 24 అక్షరముల వరకుంటే పూర్ణమంత్రమని, 24 అక్షరాలకు మించి అక్షరములున్న మంత్రాలను మాలా మంత్రములు అంటారు. బాల్యంలో బీజమంత్రములు, యౌవ్వనములో పూర్ణ మంత్రములు,ప్రౌఢ వయస్సులో మూడు రకముల మంత్రములు, వృద్ధాప్యంలో మాలా మంత్ర ములు జపించవచ్చునని వేదవిదులు సెలవిచ్చారు.

12. మంత్రోపాసకులకు కొన్ని లక్షణాలున్నవి. ఆహారం (సాత్వికం) తినే సందర్భంలో మౌనంగా తినాలి. పండ్లు కుట్టుకోరాదు. కోపముండ రాదు. సాత్విక స్థితి కలిగి వుండాలి. మౌనంగా వుండాలి. ప్రతి ఒక్కరిని తన బిడ్డలవలె చూడాలి. దేవతార్చన యందు పదార్థాలకన్నా భక్తి శ్రద్ధలకు పెద్దపీట వెయ్యాలి. సూర్యోదయానికి ముందు లేవాలి. పిల్లలను స్త్రీలను దైవాన్ని వృద్ధులను ఒకే విధంగ చూడాలి.





నిత్యము సద్గురు స్మరణ

శ్రీ సద్గురువుల దాసాను దాసుడనైన నాకు జన్మనిచ్చి తరింపచేసిన నా మాతా పితరుల సద్గురువుల పాదపద్మములకు శతసహస్రకోటి నమస్కారములు చేస్తున్నాను. ఈ సృష్టిలోని అందరి భక్తులకన్న నేను ఉపాసన పరంగా అదృష్టవంతుడనని చెప్పక తప్పదు. ఎందుకంటే నేను మంత్రోపదేశం కొరకు 6నెలలు కంటినీటి ప్రార్థనతో ప్రార్థిస్తూ వెతుకులాడాను. దొరకలేదెవ్వరు. సద్గురువు ఎలాఉండాలో నిశ్చితమైన అభిప్రాయం నాకుంది. మొదట పరిచయమైన వంగరకోటి రామాంజనేయ శర్మ గారు నేను బ్రహ్మచారిని మంత్రోపదేశము (సన్యాసికూడ) నీకివ్వడానికి తగను ఇంకెవ్వరినైనా ఉపాసకులను అడిగి చూడమని వాత్సల్యంతో చెప్పారు. సద్గురువు కుండాల్సిన లక్షణాలుగల వారెవ్వరూ ఆ ఆరునెలల కాలంలో దొరకలేదు. పైపెచ్చు కొంతమంది ఉపాసకులు నాకు చెప్పినదేమన అటువంటి గురువులు ఇప్పుడులేరని నిష్కర్షకంగా చెప్పడం జరిగింది. ఈ 6 నెలల కాలంలో నా మొదటి గురువు నా కిచ్చిన నారసింహ మరియు అంజనేయ శ్లోకమంత్రాలను నిత్యము ఒక్కొక్కటి సహస్రమువంతున జపించేవాడిని. ఈరెండు మంత్రాలకు తోడు శ్రీరామమంత్రాన్ని 504 సార్లు, లక్ష్మీదేవి మంత్రం 108 సార్లు చేస్తూ కొన్ని స్తోత్రాలు 3సార్లు లేక 5 సార్లు వంతున భక్తితో ఉపాసన చేసాను. చిట్టచివరకు నా ప్రార్థన మన్నించి శ్రీ ఆంజనేయస్వామి శనివారం అశ్వనీ నక్షత్రం రోజున తెల్లవారుజామున నాకు స్వప్న ములో 38 అక్షరాల పంచముఖి హనుమాన్ మహామంత్రాన్ని ఉపదేశించారు. ఆ అక్షరములన్నీ వ్రాసి పెట్టుకున్నాను గాని కొన్ని అక్షరాలు సరిగా వ్రాయలేక పోయిన సందర్భంలో మరుసటిరోజు మరలా భక్తి ప్రపత్తితో స్వామికి విషయము విన్నవించి మరలా ఆ అక్షరాలు చెప్పమని కోరగా మరుసటి రోజురాత్రి తెల్లవారుజామున స్పష్టంగా చెప్పడము, అవి నేను జాగ్రత్తగా వ్రాయడము, శర్మగారైన గురువు గారికి చూపడము వాటిని సంస్కరించి పంచముఖీ కవచం మధ్యలో ఈ పంచముఖీ మహా మంత్రాన్ని జపించే విధివిధానాలు చెప్పడము, నేను ఆచరించడము జరిగింది. రెండవ మానస గురువుగారు ఒక సంవత్సరం తర్వాత పరిచయమయ్యారు. మొదటి రోజే మేము ఇరువురము కొన్ని గంటలపాటు దేవతా మంత్ర యంత్ర తంత్ర అనుగ్రహ ఉపాసనా సంబంధ విషయాలు చర్చించాము.

పై ఇద్దరు మహాత్ములైనటువంటి సద్గురువులు నాకు దొరకడం నా అదృష్టమని చెప్పడం ఎందుకంటే నాకు ప్రతినిత్యము అడుగడుగునా గంటలకొద్దీ దేవతా ఉపాసనా విషయాలు వినుక్కోకుండ చెప్పేవారు. అవన్నీ నేను ఇంటికెళ్లి

గ్రంధస్తం చేసేవాడిని. వీరిరువురు ఎంతగొప్పవాళ్ళంటే (నేను అప్పటికి చాలామంది ఉపాసకు లను చూసి ఉన్నాను) శర్మగారు గురువుగారు ఏకాదశముఖ ఆంజనేయ, అష్టముఖ గండభేరుండ జ్వాలా నారసింహ ఉపాసకులు. నిత్యము ఇరువురు దేవుళ్లకు సహస్ర సంఖ్య జపము అంగన్యాస కరన్యాసాలతో చేసేవారు. దేవీ నవరాత్రులలో వీరు పంచదశిని సహస్ర సంఖ్యతో 9 రోజులూ ధ్యానించేవారు. వీరితోటి నేను తమిళనాడు లోని వేలూరు జిల్లాలోని ఘటికాచల క్షేత్రదేవతలైన లక్ష్మీ, యోగనరసింహ,యోగాంజ నేయ దేవతోపాసనకు (45 రోజులపాటు) వెళ్లేవారము. వీరు ఆంజనేయస్వామి దగ్గరకు పోయే త్రోవలో సుబ్రహ్మణ్య జపముచేసి కొండపైకి వచ్చేవారు. సుబ్రహ్మణ్య జపము చేస్తున్నపుడు దగ్గరలోనున్న సర్పాలు వీరిదగ్గరికి వచ్చి ఆడేవి. అలాగే ఇక రెండవ గురువుగారైన ఉపాధ్యాయులైన శ్రీ పెళ్లూరి కోటయ్యగారు నన్ను ఒకబిడ్డవలె, ఒక తమ్ముడివలె ఒక ప్రియబంధువువలే, ప్రియశిష్యునివలే దగ్గరతీశారు. నేను గుంటూరులోను, వారు కావలిలో (నెల్లూరుజిల్లా) ఉండేవారు. నేను వీలుదొరికి నప్పుడల్లా పోవడము 2 లేక 3 రోజులు వీరిదగ్గర ఉండి ఉపాసనావిషయాలు చర్చించేవారము. ఒక అద్భుతవిషయమేమంటే నాకు నా అదృష్టం కొద్ది దొరికిన ఇరువురు గురుదేవుళ్లలో వంగల రామాంజనేయశర్మగారు నిఖార్సైన 16 అణాల వైదిక బ్రాహ్మణవర్యులు. రెండవ వారైన శ్రీ పెళ్లూరి కోటయ్యగారు పరమ సాత్వికమైన సదాచార సంపన్నులైన వామాచార పద్ధతిన శ్రీబాలాత్రిపురసుందరీ (పంచదశీ మహా మంత్రోపాసన) ఉపాసనను చేస్తూ నిత్యము సహస్రసంఖ్య చేస్తూ తరించేవారు. నా జీవితంలో రెండు గొప్ప విషయాలను దర్శించాను. నేను పరిశీలించిన అద్భుత విషయాలేమన ఇద్దరు గురువులూ చాలా పేదవాళ్ళే. వైదిక పద్ధతిని ఉపాసించే శర్మగారు ఎవరికైనా ఈతిబాధలు, ప్రయోగబాధలు, అనారోగ్య ఇతర కామ్యకరబాధలు ఉన్నతరి వీరిని కల్సినపుడు వీరు వైదిక మార్గాన జపముచేసి (కొన్ని రోజులపాటు) ఆరోజులకు కూలి మాత్రమే తీసుకునేవారు. ఆశ్చర్యకర విషయమేమన రామాంజనేయ శర్మగురువు గారు బాగుచేయుతలపెట్టిన వారిలో 99 శాతం మందికి పనులు దిగ్విజయంగా అయి సంతోషంగా వారు వెళ్లడము గమనించాను. శ్రీరామాంజనేయ శర్మగారు తన ఉపాసనాబలంతో భూత భవిష్యత్ వర్తమాన విష యాలు సుస్పష్టంగా చెప్పేవారు. ఎంత ఖచ్చితంగా చెప్పేవారంటే కారణ వ్యక్తిపేరు, కారణభూతము, ప్రయోగ విషయాలు మరియు ఎన్నిరోజులకు అవుతుందో నిక్కచ్చిగ చెప్పేవారు.

వీరితో నేను ఘటికాలచల క్షేత్రానికి పోయినపుడు మేమిరువురము తెల్లవారు జామున 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ ధ్యానంలో ఉండేవారము. నాకు ఆధ్యాత్మిక పరిణితిని ఆధ్యాత్మిక జీవనాన్ని ప్రసాదించిన క్షేత్రాలు రెండు. అవి 1. ఘటికాచలము (షోలింగర్), రెండు శ్రీశైలము. ఇకపరమ సాత్వికమైన పరమ పవిత్రమైన వామాచార పద్ధతిలో ఒక 60 సంవత్సరాలపాటు శ్రీచక్రోపాసనను శ్రీ కోటయ్యగురుదేవులుచేసారు. ఇప్పుడు వారి వయస్సు 85 సంవత్సరాలు. ఒక అద్భుతమైన గొప్ప విశేషమును నేను వీరి దగ్గర గమనించినదేమన వీరు పసుపు, కుంకుమ, మారేడు, తులసి దళాలు, నిమ్మకాయలు, గుమ్మడికాయలు మాత్రం ఉపయోగించేవారు. తన దగ్గరకు వచ్చిన బాధాతృప్తులకు అంత్రములు కట్టేవారు. అలా తమిళనాడు నుండి ఒంగోలు వరకు వీరికి పేరు ప్రఖ్యాతులు గడించారు. ఒక ఆశ్చర్యకర విషయమేమంటే చెన్నయ్ పట్టణము వాసులుగాని,లేక వేరే ప్రాంత వాసులకు అపోలో మరియు విజయా ఆసుపత్రులలో డాక్టర్లు చేతులెత్తేసిన కేసులు వీరి దగ్గరకు వచ్చినపుడు వీరు 3 లేక 5వారాలు తాయెత్తులిచ్చి పూర్తి స్వస్థత వారికి చేకూర్చేవారు. ఎంతటి ప్రయోగమైనా ఎంతటి తొక్కిడ సంబంధమైనా లేక అనారోగ్యవంతులైనా వీరిముందు కూర్చున్న తరి ఆ వియం స్పష్టంగా చెప్పేవారు. కొన్ని వారాలు అంత్రములు వేయాలని చెప్పి నియమాలు చెప్పేవారు. వారు ఇచ్చినంతమాత్రం పుచ్చుకునేవారు. నేనునా ఇద్దరి గురుదేవుళ్ళ దగ్గరకు వెళ్లినపుడల్లా వారి పాదపద్మాలకు నమస్కరించి ఆశీర్వదచనము పొందేవాడను. నేను పూజ్య గురు దేవులు శ్రీ కోటయ్యగారు ఒక 20 సంవత్సరములపాటు ప్రతి సంవత్సరము శ్రీశైల ములో 12రోజులపాటు ధ్యానంలో గడిపేవాళ్లము. రాత్రి తెల్లవారుజామున 4గం. నుండి రాత్రి 8గం. వరకు శ్రీశైలము గుడిలో వెనక ప్రశాంత వాతావరణంలో కూర్చొని ధ్యానించేవాళ్లము. వీలున్నపుడు అనేక విషయాలుచర్చించు కొనేవారము. శ్రీ కోటయ్య గురువుగారు ఉపాధ్యాయుడైయుండి వాస్తు బ్రహ్మగా ప్రసిద్ధిపొందారు. గత 60 సంవత్సరాలనుండి వాస్తు చేస్తున్నారు. కొన్ని పుస్తకాలు సంకలనము చేశారు కూడ. ఈ దాసానుదాసుడనైన నాకు రెండవ జన్మనిచ్చి నన్నుద్ధరించిన ఇద్దరు గురుదేవుళ్ళ పాదపద్మాలకు శతసహస్రకోటి ప్రణామములు.

ఇట్లు గురుపాదదాసుడు

కొండపల్లి వెంకటేశ్వర్లు,రచయిత

హైదరాబాదు, 8986185556

అంతరంగ దేవతా ప్రార్థన

ఓ పరబ్రహ్మా ! పరమాత్మా! బ్రాహ్మీ ముహూర్తములో ఈ దాసుని గాఢ నిద్ర నుండి నిద్రలేపుము. అట్టి పరమ పవిత్ర బ్రాహ్మీ ముహూర్త కాలమున నా అంతరంగములో సదా నిన్నే స్మరించు నిత్య నిర్మల పవిత్ర బుద్ధిని ప్రసాదించి నన్ను అనుగ్రహించుము.

ఓ పరమాత్మా! పరంధామా! సర్వావస్థల సర్వకాలములందు నీ భక్తి కోటి సంపదలలో పొల్గొనే పరమ భాగ్యాన్ని నాకు ప్రసాదించుము. జీవిత చరమాంకములో, చివరి శ్వాస వరకు నిన్ను కీర్తించే మహా భాగ్యాన్ని ప్రసాదించుము. ఓపరబ్రహ్మా ! పరాత్పరా! ఎటువంటి సుఖదుఃఖములందును చివరి శ్వాసవరకు నిన్ను స్మరించే శక్తి నాకొసంగుము.

ఓ పరంధామా! సంసార సుఖముల పైన కామవాంఛల పైన సంపూర్ణ విరక్తిని కల్గించుము. పూర్ణ పరంజ్యోతివైనా హృదయ కమలాన ప్రకాశించుము. ఓ పరమేశ్వరా! తెల్సియో తెలియకగాని నా వల్ల అపకారము ఇతర జీవులకు జరుగకుండునట్లు ఈ జీవిత నౌకను నడిపించుము.

ఓ కరుణాకర దీనబంధో, సత్యము, అహింస, ధర్మము, కరుణ,ప్రేమ, త్యాగ భావము నా హృదయంలో నిరంతరము నిండియుండునట్లు, వీటిని ఆచరించే భాగ్యము నొసంగుము. విషయ సుఖములందు ఆ శక్తిని, దేహాభిమానాన్ని నశింపజేయుము. కీర్తి ప్రతిష్ఠలపైన, భోగభాగ్యాలపైన, ధన ధాన్యాల పైన నాకు నిరాశక్తిని ప్రసాదించుము.

ఓ కరుణాసింధూ ! సకలాంతర్యామీ ! సదానందా సర్వ ప్రాణులందు దయను, ప్రేమను, వాత్సల్యాన్ని నాలో పెంపొందింపజేయుము. నాలోని అరిషడ్వర్గాలను అథఃపాతాళానికి త్రొక్కివేయుము. సర్వప్రాణులందు నిన్నే దర్శించుకొనే భాగ్యాన్ని ప్రసాదించుము.

ఓ జగద్గురూ ! జగదానందదాయకా ! శ్రీ మన్నారాయణా ! పరమ శివా ! శ్రీరామకృష్ణ గోవిందా ! శ్రీలక్ష్మీ వేంకటేశ్వరా ! జగజ్జననీ ! జగన్మాతా ! శ్రీలలితాపరాభట్టారికా ! మహాలక్ష్మీ ! మహా సరస్వతీ దేవతలారా! నేను మిమ్ములను ఆరాధించు భావాలతోనే ఈ దీనుని అనుగ్రహించి సదా రక్షించుము. ఓం హరిః ఓం నమః శివాయ పరబ్రహ్మణే నమః ఓం.

ప్రాతఃకాలాన నిద్రనుండి లేచిన వెంటనే ఈ "అంతరంగ దేవతా ప్రార్థన"ను భూ ప్రార్థన, కరదర్శన అనంతరము పడకపై నుండిగాని, లేచి నిలబడిగాని భక్తి ప్రపత్తులతో పఠించవలెను.

కాలభైరవ మందిరం - కాలభైరవుడు (కాశీ)

కాశీఖండంలోని కథ ప్రకారం అబద్ధం చెప్పిన బ్రహ్మగారి ఐదవ తలను తన గోటితోత్రుంచుటకు పరమశివుని ఆగ్రహంతో జనించిన కాలభైరవుడు బ్రహ్మతలను త్రుంచివేశాడు. బ్రహ్మహత్యా పాతకం వల్ల ఆ తల కాలభైరవుని చేతికి అతుక్కుపోయినది. లోకాలన్నీ తిరిగినా పోని పాపం కాశీ ప్రవేశంతో నశించి, భైరవుని చేతికి అతుక్కున్న తల ఊడి క్రింద పడింది. (కాశీప్రవేశంతోనే బ్రహ్మహత్యాది పాతకాలు కూడ నశిస్తాయనడానికి ఇదే నిదర్శనం) అలా పాపరహితుడైన కాలభైరవుని విశ్వనాథుడు కాశీనగరాధిపతిగా కోత్వాలుగా నియమించాడు. కాశీకి వచ్చిన, అక్కడ ఉన్న భక్తుల పాపాలను భక్షించి వేయటం, వీరి పాప పుణ్యాల చిట్టాలు తన దగ్గర మెయిన్‌టైన్ చేయడం, కాశీలో మరణించిన జీవుల మరణ సమయంలో పాప రహితులను చేసి, విశ్వనాథుని కృపకు పాత్రులుగా చేసి వారికి తారక మంత్రముపదేశం చేసే విధంగా తీర్చిదిద్దుతారు. విశ్వనాథుని ముందుంచటం ఈయన చేసే ముఖ్య కర్తవ్యాలు. అందుకనుగుణంగా కాలాసాపేక్షత (టైమ్ రిలటివిటీ) పద్ధతిననుసరించి తక్కువ కాలంలో అతి కఠోరమైన శిక్షలను (భైరవ యాతనలు) ఈయన జీవులతో అనుభవింపచేస్తాడు. అంటే యమునికి,చిత్రగుప్తునికి కాశీలో నివసిస్తున్న, మరణించిన జీవులపై అధికారం లేదు. అందుకే కాలభైరవుని దర్శించి, పూజించి, ఆయన అనుగ్రహం సంపాదించడం కాశీయాత్రలకు, కాశీ వాసులకు తప్పనిసరి. మొదటిసారి విజయవంతంగా యాత్ర పూర్తి చేసి తమ ఇళ్ళకు చేరుకున్న కాశీయాత్రికులు ఈయనకు కృతజ్ఞతలు తెలుపుతూ 'కాలభైరవ సమారాధన' చేసి విశ్వనాథుడు, భవానీదేవి గణపతి గంగా సహితంగా కాలభైరవుని ఆయన వాహనమైన శునకరాజాన్ని కూడా పూజిస్తారు. ఈయన ముఖ్య మందిరం జెనరల్ పోస్ట్ ఆఫీసు వద్ద విశ్వనాథ మందిరానికి ఉత్తర దిశగా ఒకటిన్నర కి.మీ. దూరంలో కలదు.

కాలభైరవుని మందిరం వెనుక గల ద్వారం గుండా బయటకి వస్తే దగ్గరలోనే కాలదండపాణి, కాలకూపం, వ్యతీపాతేశ్వర, పాపభక్షేశ్వర, కాల మర్దనేశ్వర, గోపాల మందిరాలు ఉన్నాయి. అరకిలోమీటరు పరిధిలో మైదాగిన్ చౌరాహా చుట్టుపక్కల, బడా గణేష్, వృషేశ్వర (గోరక్షానాథమఠంలో) మధ్యమేశ్వర, జయదుగ్నీశ్వర, మందాకినీదేవి, ఋణ విమోచన, కృత్తివాసేశ్వర, రత్నేశ్వర మహాదేవులను, ధన్వంతరీ కూపం ఉన్న ఒకే ప్రాంగణంలో వృద్ధ

కాశేశ్వర, మహాకాళేశ్వరం, నాగేశ్వర మహాదేవులను, అసితాంగ భైరవుని, భీష్మ, త్రిభువన కేశవులను, మహామృత్యుంజయ మహాదేవుని దర్శించవచ్చు. ఇంకా ఓపిక ఉంటే ముందున్న బిర్లా హాస్పిటల్ ఎదురుగా, కుడివైపు గల్లీలలో కామేశ్వర దూర్వాసేశ్వర, త్రిలోచనేశ్వర, బదరీ విష్ణువు, బ్రహ్మేశ్వర, ప్రణవ వినాయకులను, హాస్పటల్ వెనుకవైపు కోయిలా బజారులో ఒక కి.మీ. దూరంలోగల ఓంకారేశ్వరులను దర్శించవచ్చు.

కాలభైరవుని కాశీలో ఆదివారం దర్శనము చేసుకుంటారు. మిగతా దినాలలో కూడ దర్శించుకోవచ్చు. కాలభైరవుని మహిమను వర్ణించడానికి బ్రహ్మతరం గాదు. మృత్యువునే భృత్యువునిగా చేసుకున్నాడు. పరమశివుని మారురూపం లేక మరోరూపం కాలభైరవుడు. పరమేశ్వరుని పరిపూర్ణావతారం కాలభైరవావతారం. శతరుద్ర సంహిత, శివపురాణం కాలభైరవుని గూర్చి అనేక విషయాలు తెలియజేస్తున్నాయి. మణికర్ణికా ఘాట్ కాశీలో కాలభైరవుని స్మశాన్‌బాబాగా పిలుస్తారు. ప్రతి సంవత్సరము ఇక్కడ మహాశివరాత్రి, రంగ్‌భరీ ఏకాదశి, హోలీపండుగ, శ్రీ కాశీకాలభైరవుల కళ్యాణోత్సవం, విజయదశమి, దీపావళి, కాలభైరవాష్టమును ఘనంగా జరుపుకుంటారు.

కాలభైరవుడి రూపం

కాలభైరవుడు అనేక రకాలుగా భయంకరంగాను, సౌమ్యంగాను కన్పిస్తాడు. శివాలయాలలో విడిప్రాకారంలో ఈశాన్య భాగాన ఉండే కాలభైరవుడు భీకరరూపుడు కాకపోయినా కొద్దిపాటి భయంకరరూపుడే. నల్లని మేనిఛాయ, త్రినేత్రాలు, జటాజూటం,నాలుగు చేతులు, చేతులలో శూలం, కపాలం, వెనక చేతులలో పాశం, ఢమరుకం, పూర్తి నిర్వాణావతారంతో శునకాన్ని వాహనంగా కలిగి ఉంటాడు. కాలభైరవుడు వివిధ శక్తులరూపంలో మనకు కన్పిస్తాడు. పరాక్యం అనే గ్రంథంలో భైరవుణ్ణి అష్టవిధ భైరవునిగా వర్ణించడమైనది. అవేవన:

1.అశితాంగ భైరవుడు	7.ఉన్మత్త భైరవుడు
2.రురుభైరవుడు	8.భీషణభైరవుడు
3.చండభైరవుడు	9.బటుకభైరవుడు
4.క్రోధభైరవుడు	10.స్వర్ణాకర్షణభైరవుడు
5.కపాలభైరవుడు	11.కాలభైరవుడు
6.సంహారభైరవుడు	12.ఆపదుద్ధారకభైరవుడు

కాశీలో నివసించే పౌరులు కాలభైరవ స్వామితో సమానంగా గోవులను, కుక్కలను గౌరవించి, పోషించి, పూజిస్తారు. కనపడిన వెంటనే నమస్కారము చేస్తారు. కాశీలో ఏపని చేస్తున్నా దైవస్మరణతో మాత్రమే చేస్తారు తప్ప వేరే ఆలోచన రాదు. రోజూ కాలభైరవ ఆలయానికి పోలేని వారు శునకానికి భక్తిపూర్వకంగా నమస్కరిస్తేచాలు. కాశీకి పోయి కాలభైరవాలయానికి పోయిన వారందరూ భైరవదండనము గావించు కొంటారు. భైరవుని మందిరం చుట్టూరా కనీసం 3 ప్రదక్షిణలు చేయాలి. స్వామిని తనివితీరా చూడాలి. కాశీ పోయిన వెంటనే కాలభైరవుని దర్శించి ఆ తర్వాత కాశీ విశ్వేశ్వర, అన్నపూర్ణ, విశాలాక్షి దేవతా దర్శనము చేయాలి. కాశీలో కాలభైరవుని "ఓం భం భటుకాయ కాలభైరవాయ నమ:" అంటూ ప్రార్థన చేస్తారు.

కాశీలో (వారణాశి) అష్టభైరవ స్థానములు

1. అసితాంగభైరవుడు –మృత్యుంజయ మహాదేవ మందిరము, ధారానగరి కూపం ప్రక్కన
2. రురు భైరవుడు – హనుమాన్ ఘాట్ దగ్గర.
3. చండభైరవుడు – దుర్గామందిరం దగ్గర.
4. క్రోధభైరవుడు – కామాక్షీ మందిరం దగ్గర.
5. ఉన్మత్తభైరవుడు – వటుకభైరవ మందిరం నందు.
6. కపాల భైరవుడు – రాజఘాట్‌లో ఉన్న లాట్ భైరవుడు.
7. భీషణ భైరవుడు – కాశీదేవి ఆలయం దగ్గర భూతభైరవుడు.
8. సంహారభైరవుడు – గాయఘాట్ – పాటన్‌దర్వాజా హనుమాన్ మందిరం దగ్గర.

పై అష్ట భైరవులతో బాటు ఏకాదశ రుద్ర భైరవ మందిరములు కూడ సుప్రసిద్ధములు. వాటి వివరములు ఇవి.

1. వటుకభైరవుడు – కామాక్షీ మందిరం దగ్గర.
2. రుద్రభైరవుడు – దుర్గామందిరం దగ్గర.
3. కేదారభైరవుడు – కేదారేశ్వరుని ఆలయం దగ్గర.
4. అష్టాంగభైరవుడు – సూర్యకుండము దగ్గర.
5. ఆస భైరవుడు – ఆసభైరవ రోడ్డు దగ్గర
6. కాలభైరవుడు –ఈభైరవుడు ప్రసిద్ధమైనవాడు.
7. ఆనందభైరవుడు – రాంఘాట్, సాంగవేద విద్యాలయం దగ్గర.
8. బిందు భైరవుడు – పంచగంగా ఘాట్ –బిందుమాధవ మందిరం దగ్గర.





9. కృష్ణభైరవుడు - మీర్‌ఘాట్ వృద్ధాదిత్య మందిరం దగ్గర.
10. అవిముక్త భైరవుడు - రాజగల్లి, దుండిమందిరం దగ్గర.
11. దండపాణిభైరవుడు - కాలభైరవ మందిరం వెనక సందు.


భైరవ కథ

'భైరవనాథుడు' అనే తాంత్రికుడు అతి క్రూరుడుగా ఉండేవాడు. అతని దగ్గర 360 మంది శిష్యులు ఉండేవారు. అతనికి వేరెవరన్నా ఇష్టం ఉండేదికాదు. భక్తులు కనిపిస్తే రక రకాలుగా ఇబ్బంది పెడుతుండేవారు. భక్తులు అతనికి భయపడేవారు. అతను చెప్పిన పనులన్నీ ధర్మబద్ధం కాకపోయినా చేసేవారు. ఆ దుష్టుడి సహవాసం వలన ప్రజలు అంతా మద్యమాంసాలకు బానిసలైపోయారు. స్త్రీలంతా పతివ్రతా ధర్మాన్ని విడిచిపెట్టారు.

రాజకుమారి చంద్రభాగ ఆదిపరాశక్తి అమ్మవారిని పూజిస్తూ ఉండేది. తన ప్రార్థన విన్న అమ్మవారు చంద్రభాగానది తీరాన వద్దకు వచ్చి నివసించసాగింది. క్రమ క్రమంగా వేల సంఖ్యలో భక్తులు వచ్చి ఆమెని దర్శించేవారు. అమ్మవారి కీర్తి అన్నివైపులా వ్యాపించింది. ఈ విషయాన్ని ఆనోటా ఈనోటా విన్న భైరవనాథుడు అమ్మవారిని పరీక్షించదలచి తన శిష్యబృందాన్ని తీసుకుని గోరఖ్‌టీలాకు నడుస్తూ వెళ్ళి, అమ్మ కొలువైవున్న మంత్రాపూర్‌కు వెళ్ళాడు.

మిగిలిన భక్తులను ఆదరించిన అమ్మ భైరవనాథ్ శిష్య బృందానికి స్వాగత సత్కారాలు చేసి మద్యమాంసాదులను వదిలేసి శాఖాహారాన్ని భుజించమని ఆదేశించింది. కాని వాడు అమ్మవారిని పరీక్షించదలచి అమ్మవారి ఆదేశాన్ని పట్టించుకోకుండా ఓ దేవీ! మీరు సకల కోరికలను తీరుస్తారని విన్నాను కనుక నా కోరికను కూడా తీర్చమని కోరుకున్నాడు. అతని వికృతచేష్టలను గమనించిన అమ్మ అక్కడ అదృశ్యమై జమ్ముకి ఐదుమైళ్ళ దూరంలో ఉన్న నగరికోటా అనే గ్రామానికి వెళ్ళింది.

అమ్మవారు అక్కడకు చేరుకునేసరికి ఊరిబైట కొందరు కన్యలు ఆటలాడుకుంటున్నారు. అమ్మవారు కూడా ఒక కుమారి రూపంతో ఉండి వారితో ఆటలో చేరింది. ఆటలన్నీ ముగిశాక వారికి రుచికరమైన భోజనంతో కడుపునింపింది. ఒక అమ్మాయితో అమ్మ "పాపా!నాకు దాహంగా ఉంది వెళ్ళి కొంచెం నీళ్ళు తెచ్చిపెట్టు"అని చెప్పింది. ఆ అమ్మాయి తన దగ్గర పాత్ర ఏదీలేదు, ఒక వేళ పాత్ర ఉన్నా దగ్గరలో నీళ్ళు లేవు అని చెప్పింది. వెంటనే





అమ్మవారు ఒక బంగారు పాత్రను సృష్టించి ఇచ్చి మట్టి కట్ట అవతల ఉన్న ఎండిపోయిన సరస్సును చూపించి అక్కడికి వెళ్ళి నీళ్ళు తెమ్మని చెప్పింది. ఆ అమ్మాయి అక్కడకు వెళ్ళి చూడగా అక్కడ సరస్సు నిండా మంచి నీరు ఉంది. ఆ పాప నీటిలో మునిచి నీటిని కదిలించింది. 'కన్యచేత కదిలించబడినది కనుక ఆ సరస్సును కౌల్ కంధోళ్ అని పిలువసాగారు. వైష్ణోదేవి యాత్రను చేసే భక్తులు తప్పక వచ్చి ఈ సరస్సును దర్శించుకుంటారు.

అమ్మ ఇక్కడ నివసిస్తూ భక్తుల కోరికలను తీర్చసాగింది. క్రమక్రమంగా భక్తులు ఈ పుణ్యక్షేత్రానికి రావటం మొదలుపెట్టారు. అక్కడ మాయిదేవా అనే వృద్ధురాలు ఉండేది. ఆవిడ చిన్నతనం నుండి అక్కడే నివసిస్తూ అమ్మవారిని ఆరాధిస్తూ, జీవితమంతా అమ్మవారి ఆరాధనలోనే గడిపింది. అమ్మవారు ఆవిడకు దర్శనమిచ్చి నాతోపాటు నీవుకూడా ప్రతిఒక్కరితో పూజలు అందుకుంటావు అని వరమిచ్చినది.

కౌల్‌కంధోళ్‌లో నివసిస్తున్న అమ్మవారి కీర్తి నలువైపులా వ్యాపించటంతో ఈ వార్త భైరవనాథుని చెవిన కూడా పడింది. వెంటనే తన శిష్యులను వెంటపెట్టుకుని జమ్ము వైపుకు వెళ్ళాడు.

మార్గమధ్యంలో 'హంసాలీ అనే గ్రామం ఒకటి ఉంది. అక్కడ అమ్మవారి కృపకు పాత్రుడైన బ్రాహ్మణుడు ఒకడు 'పండిత్ శ్రీధర్ భగత్' అనే పేరుతో ఉండేవాడు. ఆయన ఇంటికి శిష్యగణంతో వెళ్ళి ఈపూట నువ్వు నాకు, నా శిష్యగణానికి భోజనం ఏర్పాటు చేయాలి అని భీష్మించుకు కూర్చున్నాడు. ఆ బ్రాహ్మణుడికి వారికి భోజనం పెట్టటం సాధ్యంకాదు అందుకని బాధపడుతుంటే అమ్మవారు ఎదుట ప్రత్యక్షమై తన అభయహస్తాన్ని అందించి నేనున్నాను బాధపడకు అని చెప్పి అన్నీ నేను ఇస్తాను అని చెప్పింది. వెనువెంటనే బంగారు ప్రాతలలో అన్ని కూడా సిద్ధమైనాయి. ఆ దుష్ట తాంత్రికుడు భూమిక అనే ప్రదేశంలో తన శిష్యులకు భోజనం ఏర్పాటు చేయించాడు. స్వయంగా అమ్మవారు అందరికీ వడ్డించింది. తనకు అన్నం పెట్టటానికి వచ్చిన అమ్మవారి పట్ల మళ్ళీ భైరవనాథుడు అసభ్యంగా ప్రవర్తించాడు. తిరిగి అమ్మవారు అదృశ్యమైంది. దూరాన గల ఒక పర్వతం క్రింద అమ్మవారు నివసించసాగారు. ఆ ప్రదేశాన్ని ఇప్పుడు బాణగంగా అని పిలవబడుతోంది.

అమ్మవారి వాహనం అయినటువంటి పులికి బాగా దాహం వేసింది. అమ్మవారికి కూడా స్నానం చేయాలని అనుకున్నది. అందుకే అమ్మవారు వింటిని బాణమునకు ఎక్కుపెట్టి భూమిని చీల్చి పాతాళగంగను ఆ ప్రదేశానికి రప్పించింది. ఆ కారణంగా అది బాణాగంగ అని పిలువబడుతున్నది. అమ్మవారు

అక్కడ తలస్నానం చేసింది కనుక బాల్‌గంగ అని పేరుతో ఆ క్షేత్రాన్ని పిలుస్తారు. నీరు త్రాగుతున్న పెద్దపులిని వెనకాలనుండి చూసిన భైరవనాథుడు అమ్మవారు అక్కడ ఎక్కడో తప్పకుండా ఉంటుందని భావించి అక్కడకి వచ్చాడు. కాని అమ్మవారు అప్పటికే చరణ్‌పాదుకా అనే ప్రదేశానికి వెళ్ళిపోయింది. అమ్మవారు అక్కడికి హడావిడిగా వెళుతుంటే అమ్మవారి పాదుక ఒకటి జారిపడిపోయింది. కనుక ఈ క్షేత్రాన్ని చరణ్‌పాదుక అని పిలుస్తున్నారు. ఇంకొక కథ ఏమిటి అంటే సతీదేవి దక్షయజ్ఞంలో ప్రాణత్యాగం చేసిన తరువాత దుఃఖపూరితుడైన శివుడు సతీదేవి శరీరాన్ని భుజాన వేసుకొని ప్రపంచం అంతా తిరగసాగాడు. ఆయనను మళ్ళీయథాస్థితికి తీసుకురావడానికి విష్ణుమూర్తి తన సుదర్శన చక్రంతో అమ్మవారి శరీరాన్ని 18 భాగాలుగా ఖండించాడు. ఒక్కొక్క భాగం పడిన ప్రదేశం అమ్మవారి శక్తిపీఠాలుగా పిలవబడుతున్నాయి. అమ్మవారి కాళ్ళు పడిన స్థలము అవటం మూలానా దీన్ని చరణ్‌పాదుకా అని పిలుస్తున్నారు. భైరవనాథుడు చరణ్‌పాదుకా ప్రదేశానికి చేరుకునేసరికి అమ్మవారు ఆద్‌కుమారి అనే క్షేత్రానికి చేరుకున్నది. ఆది కుమారి పదం యొక్క అపభ్రంశమే ఆద్‌కుమారి ఈ స్థానంలో అమ్మవారు కాసేపు విశ్రాంతి తీసుకున్నది. ప్రస్తుతం ఈ ప్రదేశంలో చిన్నగుడి ఉంది. భైరవనాథుడి నుంచి తప్పించుకోవటానికి అమ్మవారు అక్కడి నుండి ముందుకు వెళ్ళి గర్భగుహలో ఒకవైపు నుండి ప్రవేశించి మరోవైపు వెళ్ళిపోయింది. భైరవనాథుడు అందులోకి వెళ్ళి చాలాకాలం అక్కడే ఉండిపోయాడు. తల్లి గర్భం లాంటిభ్రాంతిని ఆ గుహ కలిగిస్తుంది. బైటికి వచ్చిన తరువాత అమ్మ త్రికూట పర్వతమునకు వెళ్ళి గుహలో ప్రవేశించింది. ఆ గుహకు లాంగూల వీరుడిని కాపలాగా ఉంచింది. అన్ని లోకాల నుండి దేవతలు వచ్చి అమ్మవారిని పూజించసాగారు. గర్భగుహనుండి బైటకువచ్చిన భైరవనాథుడు త్రికూట పర్వతము చేరి ఆ గుహలోకి వెళదామని ప్రయత్నించాడు. అడ్డంగా నిలుచున్న లాంగూలవీరుడు అతనిని ఆపాడు, భైరవనాథుడు, అమ్మ తనను భోజనానికి ఆహ్వానించిందని మద్యమాంసాలతో తనకు ఆవిడ భోజనం వడ్డించాలని చెప్పాడు. అప్పుడు లాంగూలవీరుడు వానిని ధిక్కరించి యుద్ధానికి సిద్ధపడ్డాడు. ఆ యుద్ధం చాలా కాలంపాటు చేశారు. ఏ మనిషిచేత తను చావను అని వరం భైరవనాథుడు పొందాడని అమ్మకు తెలుసుకనుక ఇక లీలలు చేస్తూ కూర్చోకూడదని గ్రహించి ఉగ్రరూపముతో బైటికి వచ్చి భైరవనాథుని తలను నరికింది.

మహాశక్తిమంతుడైన భైరవనాథుని తల తెగగానే అహంకారం విడిచి తన తప్పును తెలుసుకుని అమ్మను స్తుతించి, ప్రాధేయపడ్డాడు. అమ్మవారు

కరుణా కటాక్షములతో వాడిని క్షమించి అమరుడివి కమ్మని తనతో సమానమైనటువంటి పూజలు అందుకోమని చెప్పి కటాక్షించింది. తన దర్శనం తరువాత వాడి దర్శనం చేసుకున్న భక్తులకు మాత్రమే వైష్ణవీయాత్ర దర్శన ఫలం దక్కుతుందని వరాన్ని ఇచ్చి సుదర్శన చక్రంతో తన గుహనుండి రెండు క్రోసుల దూరం విసిరివేసింది. గుహ దగ్గర ఉన్న అతని శరీరం, దూరంగా విసిరివేయబడిన తల శిలలుగా మారాయి. తలపడ్డ స్థలంలో భైరవ మందిరాన్ని నిర్మించారు. భైరవనాథుని శిష్యులు అందరూ అమ్మవారిని స్తుతించి ముక్తిని పొందారు. ఎవరయితే ఈ కథను విన్నా, చెప్పినా, చదివినా అన్నిరకాల పాపాలనుండి విముక్తులు అవుతారని వైష్ణోదేవి అమ్మవారు వరాన్ని భక్తులకు ప్రసాదించింది.

కాలభైరవ ఉత్పత్తి

భీరూణామభయప్రదో భవభయాక్రన్తస్య హేతుస్తతో,
హృదయాగ్ని ప్రథితస్య భీరవరూచామీశోஉ స్తకస్యాన్తక॥
భీరం వార్యతి యః స్వయోగినివహస్తస్య ప్రభుర్భైరవో,
విశ్వస్మిన్ భరణాదికృద్విజయతే విజ్ఞానరూపః పరః॥

'భైరవ' శబ్దం మూడు అక్షరాలతో నిర్మించబడింది. 'భ-ర-వ' యోగినీ హృదయం అనే గ్రంథంలో "విశ్వస్యభరణాద్ రమణాద్ వమనాత్ సృష్టి స్థితి సంహారకారీ పరశివః" విశ్వాన్ని సృష్టించి, పాలించి, తిరిగి సంహరించే కారణాన శివుడిని భైరవుడు అంటారు అని భైరవ ఉత్పత్తి అర్థం చెప్పబడింది.

"భీభీతే క్లేశో యస్మాదితి భైరవః" దుఃఖాలను, బాధలకు, కష్టాలను క్లేశాలను, విపత్తులనే భయానికి భీతికి లోనుచేసేవాడు భైరవుడు.

"భైరవః సర్వశక్తి భరితః" సమస్త శక్తులు సిద్ధులు భైరవుడి అనుచరులు. 'స్కంధపురాణం' కాశీఖండంలో గల 21వ అధ్యాయంలో భైరవ ఉత్పత్తి కథ ఉన్నది. ఒకానొకప్పుడు మేరు పర్వత శిఖరం మీద కూర్చుని ఉన్న బ్రహ్మ మొదలైన దేవతలను, ఋషులు "మీలో శ్రేష్ఠదేవత ఎవరు? అని ప్రశ్నించారు. అహంకరించిన బ్రహ్మ సంపూర్ణ సృష్టియొక్క పాలన కర్తను, అనాదిపురుషుడిని కనుక నేనే దేవతలలో శ్రేష్ఠుడిని అని అన్నాడు. బ్రహ్మ యొక్క ఈ గర్వాన్ని విన్న క్రతువు అనే వాడు నేను నారాయణుడి అంశనుండి ఉత్పన్నమైనవాడిని, యజ్ఞస్వరూపుడిని, ఈ సృష్టియొక్క పాలన , పోషణకర్తను నేను సర్వశ్రేష్ఠుడిని అని చెప్పాడు.

ఈ వాదనలు ఇలా జరుగుతూనే ఉన్నాయి ఈ విషయం ఎటూ తేలలేదు. చివరికి ఋషులు, వేదాలను నిర్ణయించండని అడిగారు. "వేదాల్లారా!

మీకు మీరే సాటి కనుక మీరు సమస్యలను పరిష్కరించడంలో సమర్థులు అని చెప్పారు.

ఎవరిలో అయితే మొత్తం సృష్టి నిండి ఉంటుందో, దేనినుండి అయితే అన్ని ప్రాణులు సృష్టించబడతాయో తనకు తాను ఏదైనా ప్రయాణమవుతాడో, దేనివల్లనయితే మొత్తం సృష్టి చైతన్యవంతం అవుతుందో అటువంటి శంకరుడు కైవల్యరూపం అని చెప్పాయి వేదాలు.

మాయకు విమోహితులు అయినటువంటి బ్రహ్మ క్రతువు స్మశానవాసి, సర్పాభూషణుడు, భస్మధారకుడు ఏ విధంగా పరబ్రహ్మ స్వరూపము అవుతాడు అని అన్నారు. ఇంతలో ప్రణవం ప్రత్యక్షమై శంకరుడే సనాతన పురుషుడు, పరాశక్తి శివ ఆయన శక్తి కనుక శివుడిని మించిన దేవతలు లేరు అని చెప్పింది.

ఓంకారమే స్వయంగా వివరించినా అహంకారం వదలకుండా ఇద్దరి మధ్య ఒక జ్యోతి ప్రకటమైనది. అది పురుషాకారంలోనే ఉన్నది. ఈ జ్యోతిని చూసిన బ్రహ్మ తన ఐదవ తలతో మాట్లాడు. మా ఇద్దరిలో నీకు నచ్చినది ఎవరు? వెంటనే ఆ దివ్య పురుషుడు నీలలోహితవర్ణుడు, త్రిశూలధారి, త్రినేత్రుడు, సర్పాభూషితుడు బాలరూపుడుగా పరివర్తనం చెంది ఏడవసాగాడు. ఏడుస్తున్న బాలుడిని చూసి బ్రహ్మ గర్వంతో ఇలా అన్నాడు. నువ్వు నా పంచమ ముఖం నుండి ఉద్భవించావు కనుక ఏడుస్తున్నావు కనుక నిన్ను రుద్రుడు అంటారు. ఆ పిల్లవాడు వెంటనే భైరవ ఆకృతిని పొందాడు. అయినా బ్రహ్మ తన అహంకారాన్ని విడిచిపెట్టలేదు. మళ్ళీ ఆయన ఇలా చెప్పారు. నాయనా! సంపూర్ణ సమ్మానాన్ని పొందగల సామర్థ్యం కల నీకు, కాలం భయపడుతుంది కనుక నీవు "కాలభైరవ" నామంతో ప్రసిద్ధుడవు అవుతావు" అన్నాడు.

బ్రహ్మయొక్క ఈ వరాన్ని స్వీకరిస్తూ ఆ భైరవాకృతి తన ఎడమచేతి చిటికెన వేలిగోటితో బ్రహ్మయొక్క ఐదవతలను నరికివేసింది. "ఓ బ్రహ్మ శివుడిని నిందించిన నీ ఐదవ ముఖాన్ని నేను ఖండించాను అని చెప్పింది. తన ఐదవ తల దూరమవగానే బ్రహ్మ అహంకారం పటాపంచలు అయింది. అప్పుడు శివుడి యొక్క మంచితనం, గొప్పతనం అర్థమైంది.

ఆ తరువాత శివుడు బాలస్వరూపుడితో "ఓ భైరవా! నీవు నరికిన ఈ బ్రహ్మ తలనుండి పుర్రెను తీసి భిక్షాటన చేస్తూ నీవు లోకంలో సంచరిస్తూ ఉండు. ఈ విధంగా చేయటం వలన బ్రహ్మహత్య పాతకం నుండి క్రమ క్రమంగా బైటపడతావు. ఇలా లోక సంచారం చేస్తూ నువ్వు కాశీ నగరానికి

చేరుకోగానే నీకు శాపవిమోచన అవుతుంది. అని చెప్పాడు. శివుడు చెప్పిన ప్రకారంగానే కాశీకి చేరిన భైరవుడికి శాపవిమోచనం కలిగింది. ఎక్కడ భైరవుడి చేతిలోనుండి కపాలం జారిపడిపోయిందో ఆ స్థలమే కపాలమోచనం అని పిలుస్తారు. శివుడు కాలభైరవుడిని కాశీక్షేత్రపాలకుడిగా చేశారు.

వినాశనమునకు కాలభైరవపూజ- ఆవశ్యకత

సకల శత్రువులను నాశనం చేయగలవాడు కాలభైరవుడు. ఆ శత్రువు దోషరూపంలో గాని ఋణరూపంలో గాని ఉండవచ్చును. మరియు 'తంత్ర చూడామణి!' అనేక తంత్రశాస్త్ర గ్రంథాలలో 'కాలభైరవపూజ' ముఖ్యముగా ఉంటుంది.

1. పూజ ఫలం : వివిధ రకాల కష్టాల నివారణకు, దోష నివారణకు, వ్యాధి నివారణకు, ఋణవిముక్తికి, చట్టపరమైన కోర్టు చిక్కులు ఎదుర్కోవడానికి అకాల మృత్యునివారణకై, మనశ్శాంతి కోసం.
2. సామాగ్రి: కాలభైరవ యంత్రం, సప్తగోమతి చక్రం, నల్ల జపమాల.
3. ధరించవలసిన వస్త్రం: తెలుపు లేదా ఎరుపు రంగు వస్త్రాలు.
4. ఆసనం: ఎరుపు.
5. కూర్చోవలసిన దిశ: పశ్చిమాభిముఖం (పడమరవైపు చూస్తున్నట్లు)
6. జపసంఖ్య: మూడు జపమాలలు (లేక అంతకన్నా ఎక్కువ)
7. వ్రత కాలం: మూడు రోజులు
8. విసర్జన చేయాల్సిన రోజు: విజయదశమి పర్వదినము.
9. మంత్రం: ఓం భం భైరవాయ నమః

కాలభైరవ యంత్రం, సప్తగోమతీ చక్రం, నల్లజపమాల చాలా పూజకు అవసరం వీటిని ముందుగా ప్రతిష్ఠించగలరు. రెండు చేతుల్లోనూ నీరు తీసుకుని సంకల్పాన్ని చెప్పగలరు. కాలభైరవ యంత్రానికి, గోమతీ చక్రాల పూజ చేయండి. బెల్లాన్ని నివేదించగలరు.

కాలభైరవ యంత్రంపై ఏకాగ్రత దృష్టి నిలిపి 3 జపమాలల సార్లు పూజ చేయండి. జపమాల పూర్తయిన తరువాత మీ కోరిక సిద్ధించగలవని కాలభైరవుణ్ణి మనసారా వేడ్కొనగలరు. తరువాత పూజా సామాగ్రిని విసర్జించగలరు.

కాలభైరవ దేవాలయం

వారణాశికి రక్షకుడుగా ప్రసిద్ధి చెందిన కాలభైరవుని ఆలయము గలదు. తప్పనిసరిగా దర్శించాలి. పూర్వం బ్రహ్మదేవుడు ఈ జగ్తుతునకు సృష్టికర్తనని, జగత్‌కు మూలకారణము తానేనని తన తత్వాన్ని మించింది లేదని గర్వంతో శివున్ని కూడా అవహేళనగా మాట్లాడినాడు. ఎవరైతే శివధూషణ చేస్తారో వారిని ఆ శివగణాలు తప్పనిసరిగా శిక్షిస్తాయి. బ్రహ్మ శివధూషణ చేయడాన్ని గమనించిన ఈశ్వరుడు తన అంశతో జటాజూటం, ఎర్రటి కళ్లు, డమరుక, త్రిశూలంతో, భయంకర రూపమైన భైరవుడుని సృష్టించినాడు. ఆ భైరవుడు శివుని ఆజ్ఞ మేరకు బ్రహ్మకున్న పంచముఖాల్లో ఒకదాన్ని తన గోటితో ఖండించినాడు. భైరవుడు బ్రహ్మహత్య చేసినందుకు పరిహారంగా ఆ పాతకాన్ని పోగొట్టుకునేందుకు బ్రహ్మకపాలాన్ని చేత్తో ధరించి భిక్షాటన చేస్తూ కాపాలిక వ్రతాన్ని చేసినాడు. ఆ కాలభైరవున్ని అంతకంటే భయంకర రూపమే 'బ్రహ్మహత్య' అనే కన్య తరుముతూ ఉంటుంది. ఆమె రూపాన్ని చూసి కాలభైరవుడు కూడా భయపడి ముల్లోకాలు తిరుగుతూ ఉంటాడు. అన్ని క్షేత్రాలు దర్శిస్తూ, ఎన్నో పుణ్యనదుల్లో స్నానం చేసినా బ్రహ్మహత్యవీడదు. చివరికి సాక్షాత్తూ రుద్రుని శరీరమైన కాశీ క్షేత్రానికి కాలభైరవుడు చేరగానే బ్రహ్మహత్య కాశీలో ప్రవేశించలేక పాతాళానికి పారిపోతుంది. కాలభైరవుని చేతిలో ఉన్న బ్రహ్మకపాలం పడిపోతుంది.అటువంటి మహాపాతకాన్ని కూడాక్షణాల్లో తుడిచిపెట్టగల శక్తి ఈ కాశీక్షేత్రానికి ఉంది. కాలభైరవుని దీక్షను మెచ్చుకున్న పరమేశ్వరుడు తన నివాసమైన కాశీకి రక్షకునిగా కాలభైరవుడిని నియమిస్తాడు. కావున కాలభైరవుని ఆలయం కాశీలో ఉన్నది. కాలభైరవుని సన్నిధిలో కాశీ తాడు ఉంచి పూజలు చేసి భక్తులకు అందచేస్తారు. కాలభైరవ ఆలయాన్ని దర్శించి తరువాత కాలభైరవుని అనుమతితో మిగతా ప్రదేశాలను దర్శించగలరు.

తరువాత దండపాణి ఆలయాన్ని చూడగలరు. కాశీ క్షేత్రానికి వచ్చిన వారి పాపాల జాబితా దండపాణి దగ్గర ఉంటుంది. అటువంటి వారిని కనిపెట్టి వారిని శిక్షించి ముక్తిని కలిగించే బాధ్యతను విశ్వేశ్వరుడు దండపాణికి అప్పగించాడని శాస్త్ర ఉవాచ. కాశీలో నేరాలు ఘోరాలు జరిపే వారిని దండపాణి శిక్షిస్తాడని మంచి నమ్మకం అందరికి ఉన్నది.

భైరవ సాధన

భైరవుడి అనంత రూపాలను శివుడి అవతారంగా, ప్రతిరూపంగా పూజిస్తారు. భగవంతుడి అవతారం ప్రపంచములో ఉన్న వారి కష్ట నష్టాలనులను నశింపచేసి శాంతిని స్థాపించడానికి ఉపయోగపడుతుంది. శివుడి ఈ రూపం భీకరముగా ఉంటుంది కాబట్టి భైరవుడి పేరుతో పిలువబడుతుంది.

ఈ అవతారం సాక్షాత్తు కాళుడి రూపమే. దీన్ని "అమర్ధక" పేరుతో కూడ పిలుస్తారు. భక్తుల సమస్త పాపాలను భక్షించి నందున "పాప భక్ష" అనే పేరూ కూడా ఉన్నది.

కొన్ని సాధనాలలో తంత్ర ప్రయోగాలు కూడా ఉన్నాయి. శత్రునాశనం, బాధా నివారణ, మారణ ప్రయోగం, స్తంభనం, వశీకణ ప్రయోగం మొదలైనవి కూడ గలవు. సాధకుడు తన కార్యము పూర్తి కోసమే కాకుండా బాధల నివారణ కోసం కూడా ప్రయోగించవచ్చును. కొన్ని విశేషమైన లక్ష్య సాధనాలను చేసి భవిష్యత్తులో ఎదురయ్యే కష్టాలను ఎదుర్కోనచ్చును.

సాధన ప్రయోగం:

భైరవ సాధన ఒక తాంత్రిక ప్రయోగం. ఈ సాధనకు సాధకుడు కొన్ని జాగ్రత్తలను తీసుకొనగలరు. ఏకాదశి రోజున ఉపవాసం, సాధన చేసే రోజు మంచి ఆరోగ్యము మరియు ఉత్సాహం కావాలి. సాధన ఏకాంత స్థలములో చేయగలరు. కనీసం ఏకాంత గదిలో సాధన చేయగలరు. సాధన సందర్భములో ఇతర విషయాలు ఆలోచించరాదు.

సాధన సామాగ్రి:

ఈ సాధన ప్రక్రియ కష్టము తీసుకుని వస్తే కార్య రూపానికి ఎంతో సులభం. ముందుగా ప్రాణప్రతిష్ట చేసిన భైరవ యంత్రం, రెండు ద్విముఖి రుద్రాక్షలు అవసరం. ఇంకా ఏరకమైన మాల అవసరం లేదు.

సాధన విధానం :

ముందు గురు స్మరణ చేయాలి. తరువాత భైరవపూజ చేసి పీఠంపైన యంత్రాన్ని స్థాపించగలరు. ధూప-దీపం పుష్పార్చన ముగించి ఈ మంత్రాన్ని 108 మార్లు స్మరించగలరు.

మంత్రం: ఓం భం భైరవాయ నమః
భైరవ యంత్రాన్ని జలముతో శుభ్రం చేసి సింధూరాన్నిసమర్పించాలి. ఎర్రాసనంపై వజ్ర ముద్ర,మోకాళ్ళ మీద కూర్చుని నృసింహా మంత్రాన్ని 108 సార్లు పఠించాలి.

మంత్రం: ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వముఖ
నృసింహాభీషణం భద్రం మృత్యుం మృత్యుం నమామ్యహమ్

మంత్రాన్ని జపించే సమయంలో సింధూరంతో రంగురంగుల అక్షితలను యంత్రానికి సమర్పించాలి. తరువాత ద్విముఖ రుద్రాక్షలను యంత్ర పాత్రకు ఎదురుగా బియ్యంపైన ఉంచగలరు. వాటిపైన గంధం అలంకరించాలు. శివునికి ధ్యానం చేయగలరు. పద్మాసనములో కూర్చోగలరు. పిదప రుద్రాక్షలపైన చల్లగలరు. ఇలా 108సార్లు చేయగలరు.

1 ఓం తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి తన్నో రుద్ర ప్రచోదయాత్: తరువాత మట్టి దీపాలను వెలించాలి. మంత్రాన్ని జపించే సమయంలో దీపాన్ని చూడరాదు. కావున దీపాన్ని మీ వీపువైపున ఉంచగలరు.
2 సర్వాబాధ ప్రశమనమ్ త్రైలోక్యస్యాఖిలేశ్వరి ఏవమేవ త్వయా కార్య మస్మద్వైరి వినాశనమ్॥ మంత్రాన్ని జపించే ముందు మీ కష్టనష్టాలను కాగితంపై రాసి దానిపైన ఒక ఎరుపురంగు దారం చుట్టి దీపం దగ్గర ఉంచగలరు. 108 సార్లు ఈ మంత్రాన్ని జపించిన తరువాత కాగితాన్ని దీప జ్వాలతో భస్మం చేయగలరు. వెంటనే దీపాన్ని ఆర్పివేయాలి. తరువాత ఆ భస్మాన్ని ఆవాలతో కలిపి ఎరుపురంగు వస్త్రంతో చుట్టి ఒక మూలలో ఉంచగలరు.

తరువాత ప్రసాదాన్ని మాత్రమే భుజించగలరు. యంత్రానికి నివేదించిన ప్రసాదాన్ని మాత్రమే శునకానికి (కుక్కకు) పెట్టాలి.
ఎరుపు రంగు వస్త్రాన్ని ఇంటినుండి దూరంగా భూమిలో పాతి పెట్టగలరు. తరువాత మరల స్నానం చేసి తెలుపు వస్త్రాలను ధరించి పరమేశ్వరునికి హారతి ఇవ్వగలరు.

ఈ భైరవ సాధనను కష్టాలు ఎక్కువగా ఉన్నప్పుడు, తీరని చింత ఉన్నప్పుడు ప్రతిక్షణం భయంతో ఉన్నప్పుడు చేయగలరు. సాధన వలన శత్రువు ప్రయోగించిన మాంత్రిక, తాంత్రిక,ప్రయోగాలను ఎదుర్కొనగలరు.
కాపిత్వార్ల ప్రదాత కాలభైరవుడు

మహావ్రతం' అనే శైవ మతశాఖకు చెందినవారు భైరవుణ్ణే పరమాత్మగా భావిస్తారు. వీరు భైరవ రూప ధారణతో పాటుగా, ఆ మార్గాన్నే అనుసరిస్తారు. ఆశలను, అనురాగాలను త్యజించి ఇప్పటికి కూడా ఊరు ఊరూరా తిరుగుతూ భిక్షాటన చేస్తూ జీవితాన్ని గడుపుతుంటారు. కాపాలికులు మరో శైవమతానికి చెందినవారు కపాల, త్రిశూలాలను చేతిలో ఉండిన భైరవమూర్తినే ఆరాధిస్తారు. ఈ మూర్తి ఉన్న విధంగానే అనుకరణ చేస్తూ జీవిస్తారు.

కాళాముకులు అనే మరో శైవమతానికి చెందినవారు భైరవుని తిరుకాయానికి ప్రాముఖ్యతను ఇవ్వడం విశేషం. ఈ వర్గం వారు తమ ఆరాధ్య దేవతకు మల్లేనే వారు కూడా శరీరమంతా నల్లని రంగును పూసుకుంటారు. పాశుపతం అనే మరో శైవమతస్తులు శరీరమంతా చితాభస్మాన్ని ధరించి భైరవుని గుణగణాలను కలిగి ఉంటారు. ఈ తెగలోనివారు ఉజ్జయినిలో మహాకాళేశ్వరుని ఆలయంలో నేటికి కూడా ఎక్కువ సంఖ్యలో సందర్శకులకు దర్శనమిస్తారు.

శివప్రాణ 64 మూర్తులను గురించి వివరించే 'శివపరాక్రమ్' అనే గ్రంథం భైరవుని గురించి, ఆయన భైరవమూర్తి, ఆపదోద్ధారకమూర్తి, క్షేత్రపాలకమూర్తి, వటుకమూర్తి, అని నాలుగు ఆకారాలను పొందినవాడు" అని వివరిస్తూ ఉన్నది. అలాగే 'పరాక్యం' అనే మరో గ్రంథం భైరవుణ్ణి అష్టవిధ భైరవునిగా వర్ణిస్తూ, ఆయన యొక్క ఎనిమిది భైరవ శక్తులను ఇక్కడ వివరిస్తున్నాము.

1. అశితాంగ భైరవుడు- బ్రాహ్మీ
2. రురు భైరవుడు- మహేశ్వరి
3. చండ భైరవుడు- కౌమారీ
4. క్రోధ భైరవుడు- వైష్ణవీ
5. కపాలీ భైరవుడు- మహేంద్రీ
6. సంహార భైరవుడు- చండికా
7. ఉన్మత్త భైరవుడు- వారాహీ
8. భీషణ భైరవుడు- చాముండా
9. బటుక భైరవుడు - భైరవి
10. స్వర్ణాకర్షణ భైరవుడు - ధనదాయక్షిణి
11. కాలభైరవుడు - త్రిపురకాళి ధూమావతి

కైలాసనాథుని పంచపుత్రులు క్రమంలో గణపతి, సుబ్రహ్మణ్యుడు, వీరభద్రుడు, అయ్యప్ప, వీరితోపాటుగా కాలభైరవుని కూడా చేర్చారు. దుఃఖమూ, లేక దుఃఖానికి కారణభూతము అయినటువంటి పాపము వినాశకం చేసే సర్వ పాప వినాశకుడైన నీలకంఠుడు,రుద్రుడు, అని భైరవుడు అని కూడా పిలుస్తున్నట్లు ఆగమంగళం అనే గ్రంథం తన అర్థ వివరణ ఇస్తోంది. ఇదే విధంగా ' శ్రీ మహాలక్ష్మీ మంత్రకోశం' అనే గ్రంథం, సువర్ణాకర్షణ భైరవ మంత్రం మరియు మంత్రం ద్వారా సువర్ణ నిధిని సాధించే పద్ధతి మొదలైన వాటిని వివరిస్తోంది. ఈ మంత్రానికి అధిపతి నామము వటుగ మహాముని, 'వటుగ' అనే పదం భైరవుణ్ణి సూచిస్తుంది.

తిరుమూలర్, తమ తిరుమంత్రంలో, "భక్తుల మనసులో కలిగే ద్వేషపూరి తమైనటువంటి అహంకారాన్ని మొదటిలో అంతమొందింప, కపాల-శూలములను చేతుల యందు, జ్ఞాన దేహ ఉత్సవ మూర్తిగా భైరవుడు దర్శనమిస్తున్నాడు. అంటూ ఒక పాటలో అభివర్ణించారు. తిరుమంత్రంలోని మరొకపాట, "కపాలం, శూలం, పాశం, ఖండిత శిరస్సు, ఢమరుకం, ఖడ్గాలను ధరించిన ఆరుచేతులు కలిగినటు వంటి భైరవుడు" అని వివరణ ఇస్తుంది. ఇంతేకాక కాలభైరవుడు అనే తిరునామాన్ని కాస్త క్షుణ్ణంగా పరిశీలించినట్లయితే కొన్ని సత్యాలు తెలుసుకోవచ్చును.

అఖండ దృశ్యచైతన్య స్థితిలో జీవించే సర్వజీవకులమూ, దివిమండలంలోని సూర్యచంద్రాది గ్రహాలు, నక్షత్రాలు, విశ్వ అనే కాల చక్రానికి అమర్చినటువంటి ఆకులు అవుతాయి. ఈ కాలచక్రానికి కాలక్రమానికి తగినట్లుగా నడిపించే అఖండ శక్తి స్వరూపుడు కాలభైరవుడే అవుతాడు. ఈ కాల స్థితిగతుల కాలచక్రంలో ఎదురయ్యే ఋణబాధలనుండి భక్తులను ఋణవిముక్తులను చేసి భైరవుణ్ణి, 'ఆపదోద్ధారక భైరవుడు' అని భక్తజనులతో పొగడబడుతూ గమనించవచ్చును. భయకారకుడూ, భయ నివారకుడు కూడా ఈయనే. ఈ విధమైన భైరవానుకరణ ద్వారా దేవతలతోపాటు మానవులూ అనేకానేక వరాలను, సకల సౌభాగ్యాలనూ పొందినట్లు నిరూపణ చేయు నిదర్శనలు ఎన్నో వున్నాయి.

సూర్యభగవానుని కుమారుడు అయిన శనీశ్వరుడు తన అన్నగారైన యముని చేత అవమానించబడి మానసిక వేదనకు గురై ఈ విషయాన్ని తన తల్లి అయినటువంటి ఛాయాదేవి వద్ద చెప్పి బాధపడతాడు. బిడ్డ బాధను అర్థం చేసుకున్న తల్లి తన బిడ్డకు జ్ఞానబోధ చేసి, ఆ బోధను అనుసరించి

శనీశ్వరుడు భైరవుణ్ణి ఆరాధించి, భైరవానుగ్రహాశీస్సులు పొంది, తన మనోబాధ నుండి విముక్తుడై, ఆ తరువాత నవగ్రహ పదవినీ, ఈశ్వర పదాన్నీ పొందుతాడు. "భైరవుడు శనీశ్వరునకు గురువై, గురుకటాక్ష సిద్ధిని ప్రసాదిస్తాడు. కావున భైరవునికి ప్రతి శనివారము సహస్రనామార్చన చేసి, ఏడేళ్ళనాటి శనితోపాటు, అష్టమ శని, మొదలుగాల శనిగ్రహబాధలు, తొందరగా తొలిగి, శుభం కలుగుతుంది." అని భైరవ తంత్రం వివరణ ఇస్తోంది.


పెండ్లికాని, యువతీ యువకులు ఆదివారంనాడు రాహుకాలంలో భైరవునికి రుద్రాభిషేకం కాని, విభూతి అభిషేకం కాని చేసి ,వడమాలలో అలంకరించి సహస్రనామార్చన పద్ధతిని విధిగా పాటించినట్లయితే తొందరగా వివాహం జరుగు తుందని భక్తుల నమ్మకం.

భైరవమూర్తికి కొన్ని ప్రత్యేక పుణ్యక్షేత్ర ప్రదేశాల్లో దేవాలయాలు ఉన్నాయి. తమిళనాడులోని కంచి క్షేత్రం నుంచి పశ్చిమదిశగా ఒక కిలోమీటర్ దూరంలో ఉండే చోళేశ్వరంలో ఒక భైరవాలయంల ఉంది. ఇక తమిళనాడ్ సీర్‌కాళిలో 'చొక్కనాథుడు' అనే నామధేయుడై మూలవిరాడ్రూపంతో విలసిల్లే భైరవమూర్తికి ఆ నామమెలా సార్థకమైందో అనే విషయాన్ని విశదీకరించే ఒక కథ కూడా ఉంది.

హిరణ్యకశిపుని సంహారం తరువాత అహంకార ప్రతిరూపంగా ఉండే శ్రీహరి నరసింహ రూపుడై పరమేశ్వరుని ఎదురుగా ప్రత్యక్షమవుతారు. శ్రీహరి అహంభావాన్ని అణగదలచిన పార్వతీనాథుడు భైరవుణ్ణి శ్రీహరికి చెందిన ఆ అహంకార ప్రతిరూపం మీదికి ఉసిగొల్పుతాడు. భైరవుడు పిడికిలి బిగించి ఆ ప్రతీక ఛాతిపై మోపడంతో, ఆ దెబ్బ దాటికి ఓర్వలేక శ్రీహరి అహంకార ప్రతీక క్రిందపడగా, భీతిల్లిన శ్రీదేవి, భైరవుని వద్ద మాంగల్య భిక్షను అర్థిస్తుంది. వెంటనే ఆమె అభ్యర్థనను ప్రసన్నుడవు తాడు భైరవమూర్తి. యథార్థ గ్రాహి అయిన శ్రీహరి, తమ ఆ ప్రతీక చర్మాన్ని, ఎముకలనూ భైరవునికి సమర్పిస్తాడు. ఆ విధంగా శ్రీహరి ద్వారా పొందిన చర్మాన్నీ చొక్కాగాను, ఎముకల సముదాయాన్ని గదగాను ధరించిన వీర భైరవుడు, "దండపాణి" అనే పేరుతో నేటికీ చొక్కనాథుని"గా స్తుతించబడుతున్నాడు.

ఈ కోవకు చెందిన భైరవమూర్తులు, తిరుకండి ఊరులోనూ, నాగాలోని శ్రీకామారోగనేశ్వర ఆలయంలోనూ, "ప్రాణమాల" అని నేటికీ వ్యవహరింపబడు తున్న "తిరుకొడుకుండ్ర" ఆలయాల్లోనూ వెలిసి భక్తుల మొక్కులను తీరుస్తున్నారు.





ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాకు చెందిన ఉదయగిరికి వాయువ్య దిశగా 28 మైళ్ళ దూరంలో 'భైరవకొండ' అని పిలువబడే ఓ దుర్గంలో భైరవునికో ప్రత్యేక ఆలయం ఉంది. అలాగే, తమిళనాడులోని కుంభకోణం నుండి మైలాడుదురై వెళ్ళే మార్గంలో విలసిల్లుతుండే 'క్షేత్రపాలపురం' అనే పుణ్యక్షేత్రం, భైరవ పుణ్యక్షేత్రాలలోకెల్లా అత్యంత ప్రాముఖ్యాన్ని సంతరించుకొని ఒప్పారుతోంది. ఈ క్షేత్రంలో వెలిసి ఇక్కడి వారికి దర్శనానుగ్రహాలను ప్రసాదిస్తుండే శ్రీ కాలభైరవుణ్ణి, ఇంద్రాదిగాగల నవగ్రహనాథులు సేవించి సత్ఫలితాలను పొందినట్లు ఈ క్షేత్ర పురాణం చెబుతోంది. అంతేగాక, పంచపాండవులు ఈ భైరవమూర్తిని సేవించారనీ, వారిలో అస్త్రవిద్యాధీరు డైన అర్జునుడు భైరవోపాసనతో స్వామిని సంతృప్తిపరిచి, తద్వారా 'పాశుపతం' అనే అస్త్రాన్ని పొందాడనీ ఈ స్థలపురాణం చెబుతోంది.

మహామహితాత్ముడైన భైరవమూర్తికి వాహనమైన శునకం ధన్యజీవి. అనేక సిద్ధపురుషులు మహాత్ములు శునకాలపట్ల చూపిన ప్రేమాదరణలను ఈ సందర్భంగా చర్చించడం ఏ మాత్రం దోషం కాబోదు ఇందుకు ప్రామాణికులుగా ప్రసిద్ధికెక్కిన వారిలో సంగీతం రామలింగస్వాములవారు ముఖ్యులు. ఈయన కుంభకోణం నుండి తిరునాగేశ్వరం వెళ్ళే దారిలో 3 కి.మీ దూరంలో ఉండే కోమల పేటలోని ముత్యపు కోనేటి మండపంలో 15సంవత్సరాల కాలం వసించి, అక్కడి ప్రజలకు గంజి కాచి పోస్తూ, మూలికల మందునుకూడా చేసి ఇస్తూ ఉండే వారు. ఆయన సదా భైరవోపాసకుడైన భక్తాగ్రేసరుడు. ఆ మహాత్ముడు ఏడాదికోపాటు ఓ దివ్య సంజ్ఞతో ఆ ఊరిలో సంచరించే అన్నింటినీ ఆహ్వానించేవాడు. ఆశ్చర్యాన్ని కలిగించేలా వెంటనే అక్కడ కుక్కలన్నీ ఆయనెదుట గుమిగూడేవి తర్వాత వాటన్నింటినీ క్రమబద్ధంగా కూర్చునేటట్లు చేసేవాడు. ఆపై ఆయన సమర్పించే సమాహారాలను, ఆ శునకాలు వికల చేష్టలను విడనాడి, ఎలాంటి అలజడినీ కలిగించకుండా, ఓ కట్టుబాటుతో సంతృప్తితో ఆరగించేవి. తదనంతరం స్వామివారు "ఇక తమరు నిష్క్రమించవచ్చు" అని సెలవివ్వగానే, ఆ కుక్కల మళ్ళీ వాటి నైజాన్ని పొంది, ఒకదాని నొకటి కొట్లుకుంటూ, చిందర వందరగా గంతులేస్తూ, పరిగెట్టినట్లు నేటికీ ఆ ప్రాంతవాసులు ఆ సంఘటనలన్ని కళ్ళకు కట్టినట్లు చెబుతున్నారు.

అన్ని కుక్కలనూ ఒకే ఒక సైగతో ఒకేచోట చేర్పించి, అత్యంత వినయాసక్తులతో ఆహారాన్ని తినేటట్లు చేసే అసాధారణ శక్తి, శ్రీ రామలింగ





స్వాములవారికి భైరవాదార అనుష్ఠానం వల్ల సిద్ధించిందనడం సముచితమే. జ్ఞానమూ, సన్మార్గమూ, సూచించేవాడు భైరవుడు" అని "విజ్ఞానభైరవం" అని గ్రంథం వివరిస్తోంది.

అంతేకాకుండా, ఈ గ్రంథం 112 పద్ధతులో కూడిన భైరవ యోగజ్ఞాన స్థాయిలను అభివర్ణిస్తూ "నిర్దిష్ట జ్ఞాన ప్రదాన యోగీశుడు, సిద్ధపురుష ఆనందభైరవుడు" అని కూడా సూచిస్తుంది. ఈవిధంగా వివిధ స్థాయిల నుండి ప్రారంభించబడి, కాలక్రమంలో కామ్యాదార స్థాయికి ఎదిగి, ఆపై సంయుక్తానుకరణగా విస్తరించి,. జ్ఞానానంద సదాచారమనెడి మహోన్నత స్థాయికి చేరి, అనంత సత్ప్రయోజనాలను సమృద్ధిగా చేకూర్చు మహత్తర సజీవ సాంప్రదాయానుష్ఠానం శ్రీ కాలభైరవ సాంప్రదాయమే అనటంలో ఎటువంటి సందేహం లేదు.

(మూలవ్యాస రచనా : యోగేశ్ మిత్రాగారి సౌజన్యంతో....

అనువాదం:- రమణయ్యగారు)

కాశీయాత్ర - కాలభైరవుని దర్శనం

దాదాపుగా అన్ని శివాలయాలలో మనకు కనిపించే విగ్రహం కాలభైరవుని విగ్రహం. ఈశ్వరుడున్న ప్రతిచోట ఉండే నందికి గల ప్రాముఖ్యతలో సగం భాగం చండికేశ్వరుడికి వుంటే, కాలభైరవుడికి ఏ మాత్రం ఉండదు.

కాలభైరవుడు అనగానే మనిషి పరమపదం చేరుకునేటప్పుడు పలుకవలసిన మాటగానూ, దేవుడిగానూ అనుకుంటాం. సర్వాభీష్ట ప్రదాత అయిన ఈశ్వరుడు కాలభైరవుడి రూపంలో లయకారకం చేస్తాడని ఒక నమ్మకం. వీటన్నిటినీ అపోహలు మాత్రమే అని కొట్టిపడేయలేం కానీ, ఇవన్నీ సంపూర్ణంగా నిజంకాదని చెప్పుకోవచ్చును. అసలు ఈ రకంగా కాలభైరవుడి గురించి అనుకోవడానికి ఒకకారణం ఆయన రూపం అనుకుంటే, మధ్యయుగాల్లో కొంతకాలం ఈ కాలభైరవుడిని క్షుద్రమాయా శక్తులను పొందగోరేవారు పూజించడం మరో కారణం.

అదీగాక, కొన్నిచోట్ల ఈ కాలభైరవుడికి జంతుబలులతో శాంతి చేసేవారు. అయితే ఇవన్నీ కూడా పూర్తి బూటకమే. చంద్రశేఖరుడిలాగానే కాలభైరవుడు కూడా చల్లనివాడే, భక్తుల పాలిట కల్పతరువే.

కాలభైరవుడికున్న ఇతర నామాలు

కల్పాంత భైరవుడు, క్రోధన భైరవుడు,8 కపాల భైరవుడు, సంహార భైరవుడు, ఉగ్రభైరవుడు, ఉన్మత్తభైరవుడు, గండభైరవుడు అనే సప్తనామాలతో పిలువబడుటమే కాదు; సప్తమూర్తులుగా భైరవుడు ఉన్నాడని, కలియుగాంతంలో శివలయ లీలలో విశ్వంభైరవ రూపంలో లీనమైపోతుందని మన పురాణాలు చెబుతున్నాయి.

భైరవుడు దేనికి ప్రధాన దేవుడిగా పూజింపబడతాడు

సాధారణంగా కాలభైరవుడు లయకారకుడే అయినా, యుగాంతం వరకు కాపలాదారుడిగానూ, సంరక్షకుడిగానూ పూజింపబడతాడు.

శివాలయాలలో ఉన్న భైరవుడు ఆ ఆలయానికి, శివుని ఆభరణాలకి, ఆ ఆలయ నిర్వహణకు ఆలయ నిధులకి రక్షక భటుడని నమ్ముతారు. ఆలయ నిర్వహణ శాఖవారంతా రోజూ కాలభైరవుడిని నమస్కరించుకుంటారు. ఇలా ప్రత్యేకించి ఈయననే కాపలాదారుడిగా అనుకోవడినికి కారణం లేకపోలేదు. దక్షయజ్ఞంలో అవమానం తాళలేక అగ్నికి ఆహుతి అయిన శక్తి కళేబరాన్ని భుజం మీద వేసుకుని ఉన్మాద తాండవం చేస్తుండగా, శ్రీహరి చక్రంతో ఆ శరీరాన్ని ముక్కలు చేయగా ఏర్పడినవే అష్టాదశపీఠాలని మనకు తెలుసు. ఈ అష్టాదశ పీఠాలను సంరక్షించుడానికి, రుద్రుడు ఈ కాలభైరవ రూపంలో ప్రతిచోట కాపలా కాస్తున్నాడని పురాణాలు మనకు చెబుతున్నాయి. కాపలా కాయడానికి అత్యంత విశ్వాసంగా ఉంటుంది కాబట్టే, శునకం ఈయనకు వాహనమయ్యిందేమో!

శునకాన్ని భైరవమని కూడా అంటారు. అలా ఈ భైరవాన్ని వాహనంగా పొంది నందువల్ల ఈయన కాలభైరవుడయ్యాడు.

కాలభైరవుడు చేసిన అసుర సంహారం

భూదేవిని వేదాలతో సైతం కొల్లగొట్టి, సముద్ర గర్భంలో దాగిన హిరణ్యాక్షుని శ్రీ మహా విష్ణువు వరాహావతారంలో సంహరించాడని మనకు తెలుసు. ఆ రాక్షసుని పుత్రుడూ అతిభీకరరూపుడూ, భయంకరుడిడూ, దేవతలను, ఋషిపుంగవులను సాధువులను హింసిస్తూ ఆనందిస్తున్న అంధకాసురుణ్ణి ఈ భైరవ రూపంలోనే సంహ రించాడు త్రినేత్రుడు. అంటే శివకేశవులెప్పుడూ పరస్పరం సముచిత ఆలోచనలతో, సదా లోకకళ్యాణమే వారి ప్రధానోద్దేశ్యంగా ఉండేవారు.

కాలభైరవుడు ఎలా ఉద్భవించాడు?

అనేక సార్లు జరిగిన ఈ సృష్టికి ముందుగా ఒకసారి సృష్టి జరగడానికి ముందు సృష్టికర్త బ్రహ్మదేవునికి కూడా ఈశయ్యకు లాగానే ఐదుతలలు ఉండేవి. తన ఐదో తలను చూసుకుని మురిసిపోవడమే గాక గర్వించాడు వాణీవల్లభుడు. ముల్లోకాలలో ఉన్న మునిపుంగవుల వద్దకు పోయి తానే ముల్లోకాలకు అధిపతినని, తానే ఆద్యంతరహితుడైన సర్వాంతర్యామినని, తన కోసమే అంతా తపస్సుచేయాలనీ ప్రగల్భంగా పలకసాగాడు. మునిపుంగవులంతా ఏకమై సర్వజ్ఞాని, తొలిదైవం, సర్వాంతర్యామి ఆ ఈశుడేనని, అంత గర్వం ఒక మహత్తర కార్యమైన సృష్టి చేయబోయేవాడికి ఉండకూడదని నచ్చచెప్పారు. ససేమిరా ఒప్పుకోక వారితో వాగ్వివాదం చేయసాగాడు సత్యలోకేశ్వరుడు.

ఎంతకూ పూర్తికాని వాగ్వివాదాన్ని పూర్తిగావించదలచాడు ముక్కంటి. తన ఆత్మతేజస్సుతో భైరవరూపం దాల్చి, బ్రహ్మ ముందు సాక్షాత్కరించి, తన ఎడమ చిటికెనవేలు గోటితో బ్రహ్మదేవుని ఐదవతల గిల్లి తొలగించి, బ్రహ్మను చతుర్ముఖునిగా చేశాడు.కానీ, బ్రహ్మదేవుడంటే సృష్టిలోని ఆదిబ్రాహ్మణుడు. బ్రాహ్మణజాతికే మూల పురుషుడు. అతని నుంచే ఆ జాతి ఉద్భవించింది. పంచమహాపాతకాలలో మొదటిది బ్రహ్మహత్యదోషం సర్వపాపమయం. ఆ బ్రహ్మహత్యాదోష కారణంగానే కాలభైరవుడి చేతికి బ్రహ్మదేవుడి కపాలం అంటుకుపోయింది. కాశీలో బ్రహ్మహత్యాపాతకం పోగొట్టుకుని కాలభైరవుడు చివరకు అక్కడే స్థిరపడిపోయాడు.

తనకోసం పాతకం తప్పించుకున్న కాలభైరవునకు శివుడు అభయమిస్తూ "భక్తులెవరైనా నిన్ను పూజించినట్లయితేనే నన్ను సేవించిన ఫలం లభిస్తుంది" అని వరమిచ్చాడు. అందుకే కాశీ వెళ్ళి వచ్చినవారు ఇంటికి వచ్చి 'కాలభైరవాష్టకం' అనే భైరవపూజ చేసుకుని భోజనాలు పెడతారు.

కాలభైరవుడి రూపం ఎలాంటిది

శివాలయాలలో విడి ప్రాకారంలో ఈశాన్య భాగాన ఉండే కాలభైరవుడు భీకర రూపుడు గాకపోయినా, కాస్త భయంకరరూపుడే,. కారుమేఘం వంటి నల్లని మేనిఛాయ, శివుని లాగానే త్రినేత్రాలు, జటాజూటం లాగా నిప్పులశిగ, ఉన్న నాలుగు చేతులలో మొదటి రెండు చేతులలోను శూలం, కపాలం, తక్కిన వెనక రెండు చేతులలోను పాశం, డమరుకం పూర్తి నిర్వాణావతారంతో శునకాన్ని వాహనంగా కలిగి వుంటాడు.





కాశీ కాలభైరవుడి ప్రాముఖ్యత ఏమిటి?

శివాలయాల్లో ఉండడమే తప్ప కాలభైరవుడు ప్రత్యేకంగా ఒక దేవాలయంలో ఉండడం చాలా అరుదు. కానీ, కాశీలో మాత్రం ప్రత్యేకంగా కాశీవిశ్వేశ్వరాలయం ప్రక్కన భైరవాలయం ఉంది. ఈ భైరవాలయంలో ఉన్న భైరవుడిని దర్శనం చేసుకుం టేనే కాశీయాత్ర పూర్తయినట్లు లెక్క.

కాశీయాత్ర అంటే ఏమిటి

కాశీయాత్ర అంటే కాశికి వెళ్ళి విశ్వేశ్వరుడిని, విశాలాక్షిని చూసి, దణ్ణం పెట్టుకుని వచ్చేయడం మాత్రమేకాదు. కాశీయాత్ర అంటే కాశికి వెళ్ళి, పుణ్యనది జీవనది. దైవనది అయిన గంగానదిలో స్నానమాడి, విశ్వేశ్వరుడిని, విశాలాక్షిని దర్శించుకుని, అక్కడే విక్రయిస్తున్న గంగచెంబుకానీ, మనం విడిగా తీసుకువెళ్ళిన పాత్రలో కాని గంగానది నీటిని తీసుకుని రామేశ్వరం వెళ్ళి, అక్కడ శ్రీరాముల వారిచే ప్రతిష్ఠింప బడిన ఈశ్వర లింగానికి ఈ గంగా జలంతో అభిషేకం చేయించి రామేశ్వర సముద్రస్నానంచేసి, ఆ సముద్రపు ఒడ్డున గల మన్ను తీసుకుని, తిరిగి మళ్ళీ కాశీ చేరుకుని, అక్కడ నున్న గంగానదిలో స్నానమాడి ఆ మన్ను నదిలో కలిపి, మరలా విశ్వేశ్వర విశాలాక్షులను దర్శనం చేసుకోవాలి. ఆ మొత్తం కలిపి చేస్తేనే కాశీయాత్ర పూర్తయినట్లు.

ఈ మొత్తం యాత్ర ఒకేసారి చేయాలి. ఈ రకమైన యాత్ర ఇప్పటిలా వారి వారి కుటుంబాలకు చెందినవారు ఒక్కరో, నలుగురో కాకుండా, వేర్వేరు కుటుంబా లకు చెందిన, జీవన అంతిమ దశ చేరుకున్నవారంతా కలిసి ఒక బృందంగా ఏర్పడిచేసేవారు. అలా వారు, ప్రయాణంలో వీలైనచోట, రాత్రింబవళ్ళు ఆగి, వంటలు చేసుకుని, విశ్రాంతి తీసుకుని, వెళ్తుండేవారు. దీనినే మజిలీ అంటారు. ఆ సమయంలో వారికి జరిగిన అద్భుతాలను, ఆదివరకు వారి పూర్వీకులకు జరిగిన అనుభవాలను తెలుసుకుంటూ దర్శించుకుంటూ దారి మధ్యలో ఉన్న సాధుసన్యాసుల నుంచి అనేక విషయాలు నేర్చుకుంటూ వారి యాత్ర సాగేది. ఆ అద్భుతానుభవ జీవైనక సత్యాలన్నీ క్రోడీకరించి లిఖితరూపమైనవే 12 భాగాలుగా ముద్రితమైన కాశీమజిలీ కథలు. ఈ యాత్రలో కాశీరామేశ్వర సంబంధాన్ని గురించి ఆలోచిస్తే మనకొక నిజంతెలుస్తుంది. కాశీ భారతదేశానికి పై భాగం ఉంది. రామేశ్వరం దక్షిణాన చిట్టచివర, అడుగుభాగాన ఉంది. ఇలా మజిలీ, మజిలీగా యాత్ర సాగించేటప్పుడు దారిలో వున్న అన్ని దివ్యాలయాలు, పుణ్యక్షేత్రాలు దర్శించుకునే అవకాశం ఉంటుంది. దారిలో మార్గమధ్యంలో ఒక దేవాలయం ఉందంటే,





చూడకుండా ఎవరూ ఉండరు. కానీ, అన్ని క్షేత్రాలు ఒక్కసారి ప్రయాణంలో చూడడం కుదరకపోవచ్చు. ఆలయం మూసేసివుండడమో, మరింకే రకమైన అవాంతరమో జరగవచ్చు. అందుకే, రెండోసారి మరల రామేశ్వరం నుంచి కాశీ వెళితే మొదటిసారి చూడనివి చూడవచ్చు. అలా మనిషి జీవితంలో అన్ని దివ్యక్షేత్రాలు దర్శించుకునే భాగ్యం కలుగుతుంది. అదీ కాశీయాత్ర అంతరార్థం. ఇంత గొప్ప విషయాలు దాగివున్న కాశీయాత్ర సంపూర్ణత, పరిపక్వత కాలభైరవుడి దర్శనంతోనే కానీ పూర్తికాదంటే, ఆ కాలభైరవుడు ఎంత పవిత్రదైవమో మనం ఆలోచించాల్సిందే. ఈ కాలభైరవుడిని దర్శించుకున్న ఆదిశంకరాచార్యులవారు "కాలభైరవాష్టకం" రచించారు. దీనినే కాశీవెళ్ళి వచ్చాక ప్రతిఒక్కరూ పూజలో పఠిస్తారు. కన్యాకుమారిలో కూడా ఈ కాలభైరవుడికి ప్రత్యేకమైన కోవెలవుంది. ఒక కుటుంబానికి చెందిన ఆరాధ్యదైవంగా, ఆలయంగా పేరుబడ్డ ఈ దేవాలయంలో, కాలభైరవుడి కాళ్ళు ఒక ఇనుపగొలుసుతో, బంధింపబడినట్లు ఉంటుంది. ఇదే ప్రాంతంలో గల శ్రీరాఘవేశ్వర ఆలయంలోగల భైరవుడి సన్నిధిలో, శునకం ఉండదు.


ఈ కాలభైరవుడి పూజ ఒక గురుతుల్యుని నుంచో ఇంటి ప్రధాన పురోహితుడి నుంచో ఉపదేశం పొంది చేయాలి. కాలభైరవుడు పూజ ద్వారా అకాల మృత్యుభయం తొలగిపోవడమే గాక, సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయువు కలుగుతాయి. ఈశ్వరుడు ఐశ్వర్య ప్రదాత కాబట్టి, ఈశ్వర అంశగా ఉద్భవించిన కాలభైరవుడు కూడా ఐశ్వర్యమొసగే దైవమే. ఈ ఫలితాలేగాక, మనిషి జీవన యాత్రకు కావలసిన అన్ని సౌకర్య సంతోష సుఖసత్ఫలాలు ఈ కాలభైరవుడి పూజ వల్ల మనకు కలుగుతాయి. అంటే, దేవుడు ఎవరైనా నిశ్చల భక్తికి, అపార నమ్మకానికి ఎప్పుడూ సత్ఫలితాలు ఉంటాయన్నమాట. మార్గశిర బహుళ అష్టమి నాడు కాలభైరవాష్టమి రోజున కాలభైరవుడుని తప్పక దర్శించి తరించాలి.

కాలభైరవాష్టమి

అహాన్ని దింపే కాలభైరవాష్టమి

తానే సృష్టిని చేసే శక్తిని కలిగి వుండటంతో తనకంటే మించినవారు ఇంకొకరు లేరని, తాను సర్వశక్తిమంతుడనని బ్రహ్మదేవుడు పలురీతుల అహంకారియై పరమేశ్వరునితో వాదులాటకు దిగాడు.

సృష్టికర్తకు అహంకారం ఉండకూడదని పరిపరివిధాలా నచ్చచెప్పాడు పినాకపాణి. కానీ విధి బ్రహ్మను సైతం కాటేసింది. దాంతో మహోగ్రుడైన పరమశివుడు- తన రౌద్రం నుండి ఓ భైరవుణ్ణి సృష్టింప చేసాడు.





బ్రహ్మదేవుడియందు అహాన్ని, గర్వాంధకారాన్ని ప్రేరేపించిన శిరస్సును
ఖండించమని ఆదేశించాడు. తన నాథుడి ఆజ్ఞను అనుసరించి బ్రహ్మ శిరస్సును
ఖండించాడు కాలభైరవుడు. కానీ బ్రహ్మహత్యా పాతకం చేకూరడంతో కపాలం
చేతబట్టి భూలోక సంచారం చేసాడు. అనంతరం కాశీక్షేత్రాన అన్నపూర్ణమ్మ
చేతివంట తిని తన పాప ప్రక్షాళన గావించుకున్నాడు.
కాలభైరవుడు- సాక్షాత్ ఈశ్వరునకు ప్రతిరూపం, పాపాన్ని ప్రక్షాళన
గావించుకోవ దానికి భూలోకాన్ని నిర్దేశించాడు త్రిశూలధారి!
తన ఆదేశాన్ని చేపట్టడం ద్వారా పంచమహాపాతకాల్లో ఒకటైన బ్రహ్మహత్యా
పాతకం చుట్టుకుంటుందని తెలిసినా గుర్వాజ్ఞను పాలించాడు కాలభైరవుడు.

కాశీక్షేత్ర సందర్శనా ఫలాన్ని అందించే తొలిదైవమయ్యాడు.
కాశీక్షేత్రాన్ని దర్శించుకునేవారు తప్పనిసరిగా కాలభైరవుని దర్శించుకుంటేనే
కాశీక్షేత్ర సందర్శనా ఫలితం కలుగుతుంది. కాలభైరవుని దర్శించకుండా వస్తే
, కాశీక్షేత్రాన్ని దర్శించుకున్న ఫలితం నిక్కచ్చిగా కలగదు.

కాలభైరవాష్టమినాడు ఏం చేయాలి?

కాలభైరవాష్టమినాడు కాశీవిశ్వేరుని, అన్నపూర్ణమ్మ పటాన్ని
పసుపుకుంకుమలతో, పూవులతో అలంకరించి, షోడశోపచారాది పూజలు
గావించాలి. అనంతరం శివపార్వతీ అష్టోత్తరాలను పఠించాలి. తరువాత
కాలభైరవాష్టకాన్ని పఠించాలి. పూజపాదికాలు పూర్తయ్యాకా స్వామికి అప్పాలు
లేదా గారెలు నివేదించాలి. ఆ ప్రసాదాన్నే ఆహారంగా భుజించాలి. రాత్రి
ఫలహారంతో గడపాలి. దూరంగా ఉండాలి. ఆ రోజు ఈశ్వరాలయములో(వీలైతే
కాలభైరవుడు ఉన్న ఆలయాన్ని) దర్శించుకుని స్వామిని ఆరాధించాలి.

కాలభైరవుడు - మహాకాలభైరవార్చన ప్రాముఖ్యత - అర్చన విధాలు - ఫలితాలు - స్వామితత్వం

ప్రక్క పేజీలలో భైరవుని కథా విశేషాలు కొన్ని తెల్పుకున్నాము. ఇంకను
కాలభైరవ భగవానుని గూర్చి స్వామి తత్వమును గూర్చి అర్చన విధానము
గూర్చి ఇంకను అనేక విషయాలు తెల్పుకుందాము. కాలభైరకవుడు పరమశివుని
ప్రధానాంశ. పరమశివుని భృకుటీ మండలము నుండి శివుని ఆజ్ఞమేరకు
ఈ భువిపై అవతరించిన మహామహితాత్ముడు. ఉగ్రతత్వం . యోగతత్వం,
దిగంబరతత్వం, సాధుతత్వం గల మహానుభావుడు. శివునిలోని సర్వగుణాలను
కల్గినవాడు కాలభైరవుడు. శనైశ్చరస్వామికి కాలభైరవస్వామి గురువు






కాలభైరవుడు కాశీ (వారణాశి) పట్టణానికి రక్షకుడు మరియు క్షేత్రపాలకుడు.
సృష్టిలో ఎవరిని చూస్తే సకలలోకాలు భయంత వణికిపోతాయో వాడే
కాలభైరవుడు. కాశీఖండములో కాలభైరవుని గూర్చి స్వామి మహిమలను గూర్చి
విశేషంగ వర్ణింపబడింది. కాశీలో కపాలిమోచన తీర్థంలో కాలభైరవుని అనేక
ఉత్సవాలు చేస్తారు. కాశీలో మార్గశిరమాసాన బహుళ అష్టమిని
కాలభైరవాష్టమిని పండుగగ చేస్తారున. దక్షిణ ఇండియాలో కార్తీకమాసంలో
ఈ పండుగను జరుపుకుంటారు. ఈ రోజున దేశంలో ఉత్సవాలు, పూజలు,
వ్రతాలు, ధ్యాన హోమాదులు జరుపుకుంటారు. ఈ రోజున భైరవ మంత్రాన్ని
సహస్రము చేయాలి. కాలభైరవాష్టకాన్ని వీలన్ని సార్లు పారాయణ చేయాలి.
కాశీలో పరమశివుడు ప్రధానంగ జ్ఞానాన్ని, ముక్తిని ప్రసాదిస్తాడు. మిగతావి
ఇవ్వడని కాదు. అన్నీ ఇస్తాడు. ఈ జ్ఞానముక్తిని ప్రసాదించే క్రియలో
శ్రీకాలభైరవుడు ప్రధానపాత్ర వహిస్తాడు. పశ్చిమముఖంగ ఉన్న భైరవుని
పూజించాలని చెబుతారు. తూర్పువైపుగ ఉన్న భైరవుని పూజించరాదని
కొంతమంది చెబుతారు.

ప్రధాన భైరవులు ఎనిమిదిమంది. ఎనిమిది దిక్కులకు వారు
అధిపతులుగ ఉండి లోకాన్ని రక్షిస్తూ ఉంటారు. అష్టభైరవుల వివరాలను గూర్చి
ఈ పుస్తకంలో వివరింపబడింది. ఈ అష్టభైరవులలో ఏ ఒక్కరిని పూజించినా
ఆయు: ఆరోగ్య ఐశ్వర్య విద్యా ఉద్యోగాభివృద్ధిని మోక్షమును కలుగజేస్తారు.
ఇంకనూ కొన్ని రచనలలో మొత్తం భైరవులు 108 మందిగా చెప్పడం
జరిగింది.నల్లని దుస్తులు ధరించి భైరవసాధన చేయాలి.

కాలభైరవస్వామి ఆరాధన

అష్టమి రోజున కాలభైరవుని ఆరాధిస్తే అంతా ఐశ్వర్యమే. ఉత్తర
భారతంలో భైరవుని విశేషంగ అర్చిస్తారు. దక్షిణ ఇండియాలో స్వామి అర్చన
చాల తక్కువే. ఆదిచెంచనగరిలో భైరవుని విశేష మందిరమున్నది. ఇక్కడ
అష్టభైరవులున్నారు. మారేడు దళాలతో కాయాలతో భైరవ మంత్రంతో శివుని
లాగే భైరవుని అర్చిస్తే సర్వాభీష్టాలు నెరవేరుతాయి. మంత్రశాస్త్రానుసారంగా
కాలభైరవుని పూజించాలి. కాశీలో భైరవదర్శనము చేస్తే భైరవుని అనుగ్రహము
కల్గుతుంది. కాలభైరవుడు నాగమును యజ్ఞోపవీతంగా ధరిస్తాడు. కాలభైరవుడు
తీవ్రభావము, శక్తి గల దేవత.స్మశానవాసి, భైరవునికి కొబ్బరికాయలో దీపం
పెట్టాలి. ప్రత్యేక దినాల్లో ఈ దీపం పెట్టాలి. దత్తాత్రేయస్వామికి భైరవునికి శు
నకము లంటే మహాప్రీతి. విశ్వాసానికి





బ్రహ్మదేవునియందు అహాన్ని గర్వాంధకారాన్ని ప్రేరేపించిన శిరస్సును ఖండించమని ఆదేశించాడు. తన నాథుడి ఆజ్ఞను అనుసరించి బ్రహ్మ శిరస్సును ఖండించాడు కాలభైరవుడు. కానీ బ్రహ్మహత్యా పాతకం చేకూరడంతో కపాలం చేతబట్టి భూలోక సంచారం చేసాడు. అనంతరం కాశీక్షేత్రాన అన్నపూర్ణమ్మ చేతిమంట తిని తన పాప ప్రక్షాళన గావించుకున్నాడు.

కాలభైరవుడు- సాక్షాత్ ఈశ్వరునకు ప్రతిరూపం, పాపాన్ని ప్రక్షాళన గావించలేక దానికి భూలోకాన్ని నిర్దేశించాడు త్రిశూలధారి! తన ఆదేశాన్ని చేపట్టడం ద్వారా పంచమహాపాతకాల్లో ఒకటైన బ్రహ్మహత్యా పాతకం చుట్టుకుంటుందని తెలిసినా గుర్వాజ్ఞను పాలించాడు కాలభైరవుడు.

కాశీక్షేత్ర సందర్శనా ఫలాన్ని అందించే తొలిదైవమయ్యాడు. కాశీక్షేత్రాన్ని దర్శించుకునేవారు తప్పనిసరిగా కాలభైరవుని దర్శించుకుంటేనే కాశీక్షేత్ర సందర్శనా ఫలితం కలుగుతుంది. కాలభైరవుని దర్శించకుండా వస్తే . కాశీక్షేత్రాన్ని దర్శించుకున్న ఫలితం నిక్కచ్చిగా కలగదు.

కాలభైరవాష్టమినాడు ఏం చేయాలి?

కాలభైరవాష్టమినాడు కాశీవిశ్వేశ్వరుని, అన్నపూర్ణమ్మ పటాన్ని పసుపుకుంకుమలతో, పూవులతో అలంకరించి, షోడశోపచారాది పూజలు గావించాలి. అనంతరం శివపార్వతీ అష్టోత్తరాలను పఠించాలి. తరువాత కాలభైరవాష్టకాన్ని పఠించాలి. పూజాపాదికాలు పూర్తయ్యాకా స్వామికి అప్పాలు లేదా గారెలు నివేదించాలి. ఆ ప్రసాదాన్నే ఆహారంగా భుజించాలి. రాత్రి ఫలహారంతో గడపాలి. దూరంగా ఉండాలి. ఆ రోజు ఈశ్వరాలయములో(వీలైతే కాలభైరవుడు ఉన్న ఆలయాన్ని) దర్శించుకుని స్వామిని ఆరాధించాలి.

కాలభైరవుడు - మహాకాలభైరవార్చన ప్రాముఖ్యత - అర్చన విధాలు - ఫలితాలు - స్వామితత్వం

ప్రక్క పేజీలలో భైరవుని కథా విశేషాలు కొన్ని తెల్సుకున్నాము. ఇంకను కాలభైరవ భగవానుని గూర్చి స్వామి తత్వమును గూర్చి అర్చన విధానము గూర్చి ఇంకను అనేక విషయాలు తెల్సుకుందాము. కాలభైరకవుడు పరమశివుని ప్రధానాంశ. పరమశివుని భృకుటీ మండలము నుండి శివుని ఆజ్ఞమేరకు ఈ భువిపై అవతరించిన మహామహిమాన్వితుడు. ఉగ్రతత్వం, యోగతత్వం, దిగంబరతత్వం, సాధుతత్వం గల మహానుభావుడు. శివునిలోని సర్వగుణాలను కల్గినవాడు కాలభైరవుడు. శనైశ్చరస్వామికి కాలభైరవస్వామి గురువు





కాలభైరవుడు కాశీ (వారణాశి) పట్టణానికి రక్షకుడు మరియు క్షేత్రపాలకుడు. సృష్టిలో ఎవరిని చూస్తే సకలలోకాలు భయంత వణికిపోతాయో వాడే కాలభైరవుడు. కాశీఖండములో కాలభైరవుని గూర్చి స్వామి మహిమలను గూర్చి విశేషంగ వర్ణింపబడింది. కాశీలో కపాలిమోచన తీర్థంలో కాలభైరవుని అనేక ఉత్సవాలు చేస్తారు. కాశీలో మార్గశిరమాసాన బహుళ అష్టమిని కాలభైరవాష్టమిని పండుగగ చేస్తారున. దక్షిణ ఇండియాలో కార్తీకమాసంలో ఈ పండుగను జరుపుకుంటారు. ఈ రోజున దేశంలో ఉత్సవాలు, పూజలు, వ్రతాలు, ధ్యాన హోమాదులు జరుపుకుంటారు. ఈ రోజున భైరవ మంత్రాన్ని సహస్రము చేయాలి. కాలభైరవాష్టకాన్ని వీలన్ని సార్లు పారాయణ చేయాలి. కాశీలో పరమశివుడు ప్రధానంగ జ్ఞానాన్ని, ముక్తిని ప్రసాదిస్తాడు. మిగతావి ఇవ్వడని కాదు. అన్నీ ఇస్తాడు. ఈ జ్ఞానముక్తిని ప్రసాదించే క్రియలో శ్రీకాలభైరవుడు ప్రధానపాత్ర వహిస్తాడు. పశ్చిమముఖంగ ఉన్న భైరవుని పూజించాలని చెబుతారు. తూర్పువైపుగ ఉన్న భైరవుని పూజించరాదని కొంతమంది చెబుతారు.

ప్రధాన భైరవులు ఎనిమిదిమంది. ఎనిమిది దిక్కులకు వారు అధిపతులుగ ఉండి లోకాన్ని రక్షిస్తూ ఉంటారు. అష్టభైరవుల వివరాలను గూర్చి ఈ పుస్తకంలో వివరింపబడింది. ఈ అష్టభైరవులలో ఏ ఒక్కరిని పూజించినా ఆయు: ఆరోగ్య ఐశ్వర్య విద్యా ఉద్యోగాభివృద్ధిని మోక్షమును కలుగజేస్తారు. ఇంకనూ కొన్ని రచనలలో మొత్తం భైరవులు 108 మందిగా చెప్పడం జరిగింది.నల్లని దుస్తులు ధరించి భైరవసాధన చేయాలి.

కాలభైరవస్వామి ఆరాధన

అష్టమి రోజున కాలభైరవుని ఆరాధిస్తే అంతా ఐశ్వర్యమే. ఉత్తర భారతంలో భైరవుని విశేషంగ అర్చిస్తారు. దక్షిణ ఇండియాలో స్వామి అర్చన చాల తక్కువే. ఆదిచెంచనగరిలో భైరవుని విశేష మందిరమున్నది. ఇక్కడ అష్టభైరవులున్నారు. మారేడు దళాలతో కాయాలతో భైరవ మంత్రంతో శివుని లాగే భైరవుని అర్చిస్తే సర్వాభీష్టాలు నెరవేరుతాయి. మంత్రశాస్త్రానుసారంగా కాలభైరవుని పూజించాలి. కాశీలో భైరవదర్శనము చేస్తే భైరవుని అనుగ్రహము కల్గుతుంది. కాలభైరవుడు నాగమును యజ్ఞోపవీతంగా ధరిస్తాడు. కాలభైరవుడు తీవ్రభావము, శక్తి గల దేవత.స్మశానవాసి, భైరవునికి కొబ్బరికాయలో దీపం పెట్టాలి. ప్రత్యేక దినాల్లో ఈ దీపం పెట్టాలి. దత్తాత్రేయస్వామికి భైరవునికి శునకము అంటే మహాప్రీతి. విశ్వాసానికి, రక్షణకు మారుపేరు శునకములు.





ప్రత్యేక భైరవుడు కాశీలో ఉన్నాడు. బియ్యము, నువ్వులు కలిపి దగ్గరుంచికొని భైరవమంత్రాన్ని పఠిస్తూ కొంచెం కొంచెం ధ్యాన్యాన్ని స్వామి పాదాలపై వేస్తూ పూజ చేయాలి. అలాగే ఎర్రని లేక ఏ పూలతో తమలపాకులతో, రక్తాక్షతలతో భైరవుని అర్చించాలి. అలాగే మారేడు దళాలను కూడ భైరవునికి సమర్పయామి అంటూ వేయాలి. శివాలయాల్లో, నదీసంగమక్షేత్రాల్లో, మారేడు చెట్టుక్రింద, నదీతీరాన కాశీలోని స్మశానవాటికల్లో, ముఖ్యంగ కాశీలో హరిశ్చంద్ర స్మశానవాటికల్లో కాలభైరవ మంత్రంతో సాధనచేస్తే ఫలితం వందరెట్లు ద్విగుణీకృతం అవుతుంది. కాలభైరవుడు శనికి గురువు, కాలభైరవుని గురువు బేతాళుడు. మంత్రజపం సాధన భైరవుని చిత్రపటం పెట్టి సాధన చేయాలి. భైరవుని మూలమంత్రాలు, భైరవ అష్టకాలు, కవచాలు, స్తోత్రాలు చదువుతూ ఉండాలి.నివేదనలుగ టెంకాయ, నిమ్మకాయలు, నువ్వులు కలిపిన మినప చిట్టిగారెలు, ఆవనూనె దీపము(ఆవనూనె దీపము ప్రత్యేక ఉపాసనల్లో పెట్టాలి). నల్లనువ్వులు, బెల్లం కలిపిన పదార్థము నువ్వులనూనె పూసిన రొట్టెలను వండిన మాంసము, ఉడికిన కోడిగుడ్లు, మద్యం, గోరువెచ్చనిపాలు, కల్లు, బ్రాంది, ఎండుకర్జూరం, నవధాన్యాల పిండి, పటికబెల్లం నెయ్యిని కలిపిన ధాన్యం పిండి, అటుకులపాయసం, నవధాన్యాలుపోపుపెట్టిన గుగ్గిళ్ళు, ఆవాలపిండి, బెల్లంపాయసం, నువ్వులు మిరియాలు కలిపిన క్షీరాన్నము, కొబ్బరిబెల్లము, నివేదనలుగ ఇవ్వవచ్చు. నివేదించిన గారెలను, పదార్థాలను శునకాలకు పెట్టాలి.

శునకానికి గారెలదండ వేయాలి. 8,17,26 తేదీల్లో పుట్టిన వాళ్ళు కాలభైరవ అష్టకాన్ని అనేక సార్లు పారాయణ చేసిన సర్వాభీష్టములు నెరవేరుతాయి.

ఏలిననాటి శని బాధిస్తున్నవారు స్వామిని ఆరాధించాలి. శనివారము, మంగళవారము, ఆరుద్ర నక్షత్రం, అమావాస్య, పౌర్ణమి, అష్టమి ఆదివారము అష్టమి దినాల్లో స్వామి అర్చన విశేషంగ చేయాలి. అలాగే పుష్యమి, అనురాధ, ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు, మకర, కుంభరాశులవాళ్ళు సాధన చేస్తే ఆయుః ఆరోగ్య ఐశ్వర్యాభివృద్ధి కల్గును. కాలభైరవ సాధనల్లో నల్లని వస్త్రములు ధరించి ఉపాసన చేస్తారు.

అష్టభైరవులను గూర్చి తెలుసుకోవడం జరిగింది. దుర్గామాత వీరిని రక్షకులుగా సృష్టించినట్లు కాశీఖండంలో చెప్పబడింది. శివుని సంచార రూపమే భైరవునిగా చెప్పబడుతుంది. అష్టభైరవులలో ఒక్కొక్కరి క్రింద ఎనిమిదిమంది





భైరవ అనుచరులున్నారు. మొత్తము 64 మందిగా చెప్పబడింది. అధినేత రారాజు ఇతని వాహనము శునకము.

నివేధనలు ఇచ్చే పదార్థాల విషయంలో సాధకుడు తాను ధర్మంగా న్యాయంగా సంపాదించిన పదార్థాలను మాత్రమే నివేదన ఇవ్వాలి. కాలభైరవుడు శీఘ్రంగ కరుణించే కరుణామయ దేవత. ప్రారంభ దశలో సాధకునికి కొంత ఉగ్రత్వము ఉండవచ్చు. సుదీర్ఘ ఉపాసన చేస్తే ధర్మసత్య అహింసలను ఆచరిస్తే సాధకునికి మానవాతీత శక్తులు కల్గుతాయి.

భైరవుడు నవగ్రహ పీడలనుండి రక్షిస్తాడు. శత్రువులనుండి సదా కాపాడతాడు. కాలభైరవుడు రుద్రాంశ సంభూతుడు. సదాశివుడు తంత్రశాస్త్రాన్ని సమూలంగ కాలభైరవునికి ఉపదేశించాడు. దశమహావిద్యాధి దేవతల అనుగ్రహాన్ని పొందాలంటే మహాకాలభైరవుణ్ణి ప్రసన్నం చేసుకోవాల్సిందే. కాలభైరవుడు సదా స్మశానంలో నివసిస్తాడు.

జ్యోతిర్లింగ ప్రదేశాలలో, శక్తి ఆలయాల్లో, స్మశానాల్లో, భైరవసాధన చేయాలి. అలాగే దేవతావృక్షాలక్రింద, శివాలయాల్లో నదీ సంగమ క్షేత్రాల్లో ఉపాసన చేయవచ్చు.

కాలభైరవునికి మూలమంత్ర అనుష్టాన సాధన పూర్తి అయిన తర్వాత తాము జపించిన జపసంఖ్యలో 10వ వంతు హోమము చేయవలెను. హోమమునందు గోఘ్రుతముతోబాటు ఈ క్రింది హోమ సమిధలు, ఆయుర్వేద మూలికలను హవనము చేయవలెను. అవేవన రావి, మర్రి, మోదుగ, తులసి, వేప, మేడి, జిల్లేడ, జమ్మి, ఆముదము, గరిక, తప్పతీగ, ఉత్తరేణి, ఆవుపిడకలు,మేడి, నల్లనువ్వులు, ఉప్పు, మోదుగ, దర్భలు, ఉసిరిక, ఉత్తరేణి, ఉమ్మెత్త, పాయసం మరియు జాతకునికి **కుజదోష, కాలసర్పదోష, నాగదోష** ముండి వాటివల్ల **అష్టకష్టాలు** పడుతున్నపుడు నాగముష్టి, విషముష్టి, నాగకేశరములు, ఉమ్మెత్త, పంచగవ్యాలు, ఎండిన గుమ్మడి ముక్కలు, గరుడమూలిక, సర్పాక్షి, బ్రహ్మదండి, వేపనూనె, బండిగురిజతీగ, కాలసర్పదోషానికి, త్రిఫలాలు, త్రికటువులు, సొంటి, తగరం, పిప్పళ్ళు, ఇంగువ, మిరియాలు, వ్యాఘ్రపాదం, మేకపాలు, (ఆయుర్వేద పై దినుసులను మేకపాలల్లో ముంచి హోమగుండంలో సమంత్రపూర్వకంగా హవనము చేయాలి). అలాగే పక్షవాతమునకు, నపుంసకత్వానికి తరచువచ్చే జ్వరాలకు చిట్టాముదం వేళ్ళు, మామిడివేళ్ళు, తెల్లతవగవేళ్ళు, నీలోత్పలం, తగరం, చెంగల్వకోష్టు, యష్టిమధురం, తెల్లచందనం, లక్ష్మణవేర్లు, మంజిష్ట, అతిమధురం, పంచదారముత్తువ, పులగం,





మేధ, అశ్వగంధ, మొదలగు సమిధలు, మూలికలు హోమములో ఉపయోగించాలి.

అలాగే కాలభైరవునికి ప్రత్యేక హోమము హవనానికి సంబంధించి కొన్ని ప్రత్యేక సమిధలు, మూలికలు ఉపయోగించబడతాయి. అవేమన గోమూత్రముతో బాటు బ్రహ్మజెముడు, నాగజెముడు, రుద్రజెముడు, మొద్దుజెముడు, కొబ్బరి, ఊడుగకర్రలు, బ్రహ్మదండివేర్లు, బ్రహ్మదండిబస్మం, ఆకారం, అభ్రకం, శీంగస్ఫటం, మైసాక్షి లోభాన్, గుగ్గిలం, సాంబ్రాణి, సల్ల(రాతి) పటిక, నల్లనువ్వులు, మిరియాలు, గుమ్మడిముక్కలు, మాంసము, నిమ్మదొప్పలు, నల్లనువ్వులతో చేసిన పిడ్డిగారెలు, తిప్పతీగ, నవధాన్యాలు, మారేడుదళాలు, ఇంకనూ అవసాని మొదలగు సమిధలు ద్రవ్యములు ఉపయోగించాలి. ఇంకనూ కరవీరపుష్పాలు, జాజి, దానిమ్మ, మిరియాలు కలిసిన క్షీరాన్నము, గంధపుచెక్క హోమమందు ఉపయోగించాలి.

ఉగ్రదేవతలలో ప్రధానమైన దేవత అయిన శ్రీమహాకాలభైరవుని అందరము అర్చించి సర్వ శుభములు పొందెదము.

కాముకాళ్ళ ప్రదాత కాలభైరవుడు

'మహావ్రతం' అనే శైవ మతశాఖకు చెందినవారు భైరవుణ్ణే పరమాత్మగా భావిస్తారు. వీరు భైరవ రూప ధారణతో పాటుగా, ఆ మార్గాన్నే అనుసరిస్తారు. అశేషం, అనురాగాలను త్యజించి ఇప్పటికి కూడా ఊరు ఊరూరా తిరుగుతూ భిక్షాటన చేస్తూ జీవితాన్ని గడుపుతుంటారు. కాపాలికులు మరో శైవమతానికి చెందినవారు కపాలం, త్రిశూలాలను చేతిలో ఉండిన భైరవమూర్తినే ఆరాధిస్తారు. ఈ మూర్తి ఉన్న విధంగానే అనుకరణ చేస్తూ జీవిస్తారు.

కాలాముఖులు అనే మరో శైవమతానికి చెందినవారు భైరవుని ఆరాధనానికి ప్రాముఖ్యతను ఇవ్వడం విశేషం. ఈ వర్గం వారు తమ ఆరాధ్య దేవతను మల్లేనే వారు కూడా శరీరమంతా నల్లని రంగును పూసుకుంటారు. పాశుపతం అనే మరో శైవమతస్థులు శరీరమంతా విభూతిస్నాని ధరించి భైరవుని గుణగణాలను కలిగి ఉంటారు. ఈ తెగలోనివారు ఉజ్జయినిలో మహాకాళేశ్వరుని ఆలయంలో నేటికి కూడా ఎక్కువ సంఖ్యలో సందర్శకులకు దర్శనమిస్తారు.





శివపురాణ 64 మూర్తులను గురించి వివరించే 'శివపరాక్రమ్' అనే గ్రంథం భైరవుని గురించి, ఆయన భైరవమూర్తి, అపదోద్ధారకమూర్తి, క్షేత్రపాలకమూర్తి, వటుకమూర్తి, అని నాలుగు ఆకారాలను పొందినవాడు" అని వివరిస్తూ ఉన్నది. అలాగే 'పరాఖ్యం' అనే మరో గ్రంథం భైరవుణ్ణి అష్టవిధ భైరవునిగా వర్ణిస్తూ, ఆయన యొక్క ఎనిమిది భైరవ శక్తులను ఇక్కడ వివరిస్తున్నాము.

1. అశితాంగ భైరవుడు- బ్రాహ్మీ
2. రురు భైరవుడు- మహేశ్వరి
3. చండ భైరవుడు- కౌమారీ
4. క్రోధ భైరవుడు- వైష్ణవీ
5. కపాలీ భైరవుడు- మహేంద్రీ
6. సంహార భైరవుడు- చండికా
7. ఉన్మత్త భైరవుడు- వారాహీ
8. భీషణ భైరవుడు- చాముండా
9. వటుక భైరవుడు - భైరవి
10. స్వర్ణాకర్షణ భైరవుడు - ధనదాయక్షిణి
11. కాలభైరవుడు - త్రిపురకాళి ధూమావతి

కైలాసనాథుని పంచపుత్రులు క్రమంలో గణపతి, సుబ్రహ్మణ్యుడు, వీరభద్రుడు, అయ్యప్ప, వీరితోపాటుగా కాలభైరవుని కూడా చేర్చారు. దుఃఖమూ, లేక దుఃఖానికి కారణభూతము అయినటువంటి పాపము వినాశనం చేసే సర్వ పాప వినాశకుడైన నీలకంఠుడు,రుద్రుడు, అని భైరవుడు అని కూడా పిలుస్తున్నట్లు ఆగమంగళం అనే గ్రంథం తన అర్థ వివరణ ఇస్తోంది. ఇదే విధంగా ' శ్రీ మహాలక్ష్మీ మంత్రకోశం' అనే గ్రంథం, సువర్ణాకర్షణ భైరవ మంత్రం మరియు మంత్రం ద్వారా సువర్ణ నిధిని సాధించే పద్ధతి మొదలైన వాటిని వివరిస్తోంది. ఈ మంత్రానికి అధిపతి నామము వటుగ మహాముని, 'వటుగ' అనే పదం భైరవుణ్ణి సూచిస్తుంది.

తిరుమూలర్, తమ తిరుమంత్రంలో, "భక్తుల మనసులో కలిగే ద్వేషపూరి తమైనటువంటి అహంకారాన్ని మొదటిలో అంతమొందింప, కపాల-

శూలములను చేతుల యందు, జ్ఞాన దేహ ఉత్సవ మూర్తిగా భైరవుడు దర్శనమిస్తున్నాడు. అంటూ ఒక పాటలో అభివర్ణించారు. తిరుమంత్రంలోని మరొకపాట, "కపాలం, శూలం, పాశం, ఖండిత శిరస్సు, ఢమరుకం, ఖడ్గాలను ధరించిన ఆరుచేతులు కలిగినటు వంటి భైరవుడు" అని వివరణ ఇస్తుంది. ఇంతేకాక కాలభైరవుడు అనే తిరునామాన్ని కాస్త క్షుణ్ణంగా పరిశీలించినట్లయితే కొన్ని సత్యాలు తెలుసుకోవచ్చును.

అఖండ దృశ్యచైతన్య స్థితిలో జీవించే సర్వజీవకులమూ, దివిమండలంలోని సూర్యచంద్రాది గ్రహాలు, నక్షత్రాలు, విశ్వ అనే కాల చక్రానికి అమర్చినటువంటి ఆకులు అవుతాయి. ఈ కాలచక్రానికి కాలక్రమానికి తగినట్లుగా నడిపించే అఖండ శక్తి స్వరూపుడు కాలభైరవుడే అవుతాడు. ఈ కాల స్థితిగతుల కాలచక్రంలో ఎదురయ్యే ఋణబాధలనుండి భక్తులను ఋణవిముక్తులను చేసి భైరవుణ్ణి, 'ఆపదోద్ధారక భైరవుడు' అని భక్తజనులతో పొగడబడుతూ గమనించవచ్చును. భయకారకుడూ, భయ నివారకుడు కూడా ఈయనే. ఈ విధమైన భైరవానుకరణ ద్వారా దేవతలతోపాటు మానవులూ అనేకానేక వరాలను, సకల సౌభాగ్యాలనూ పొందినట్లు నిరూపణ చేయు నిదర్శనలు ఎన్నో వున్నాయి.

సూర్యభగవానుని కుమారుడు అయిన శనీశ్వరుడు తన అన్నగారైన యముని చేత అవమానించబడి మానసిక వేదనకు గురై ఈ విషయాన్ని తన తల్లి అయినటువంటి ఛాయాదేవి వద్ద చెప్పి బాధపడతాడు. బిడ్డ బాధను అర్థం చేసుకున్న తల్లి తన బిడ్డకు జ్ఞానబోధ చేసి, ఆ బోధను అనుసరించి శనీశ్వరుడు భైరవుణ్ణి ఆరాధించి, భైరవానుగ్రహాశీస్సులు పొంది, తన మనోబాధ నుండి విముక్తుడై, ఆ తరువాత నవగ్రహ పదవినీ, ఈశ్వర పదాన్నీ పొందుతాడు. "భైరవుడు శనీశ్వరునకు గురువై, గురుకటాక్ష సిద్ధిని ప్రసాదిస్తాడు. కావున భైరవునికి ప్రతి శనివారము సహస్రనామార్చాన చేసి, ఏడేళ్ళనాటి శనితోపాటు, అష్టమ శని, మొదలుగాల శనిగ్రహబాధలు, తొందరగా తొలిగి, శుభం కలుగుతుంది." అని భైరవ తంత్రం వివరణ ఇస్తోంది.

పెండ్లికాని, యువతీ యువకులు ఆదివారంనాడు రాహుకాలంలో భైరవునికి రుద్రాభిషేకం కాని, విభూతి అభిషేకం కాని చేసి, వడమాలలో అలంకరించి సహస్రనామార్చన పద్ధతిని విధిగా పాటించినట్లయితే తొందరగా వివాహం జరుగు తుందని భక్తుల నమ్మకం.

కాలభైరవ ఉపాసన-దిగంబర రహస్యం

మూడుకాలాలను, మూడులోకాలను తనతో ఉంచుకో కలిగిన "దిగంబరుడు" ధర్మదాత, విధాత, సంధాత, కాలానికే కాలరాజు, లోకరక్షకుడు, కలియుగ దైవం క్షేత్రపాలకుడు అన్నీ ఆయనే కావడంవల్ల ఆయనను తెలుసుకున్న తర్వాత ఇక తెలుసుకోవలసిన యోగ్యమైనది అమూల్యమైనది మరొకటి ఏమియు ఈ లోకంలో లేదు. ఇదినిజం మనం కూడా దిగంబరంగా పుట్టి దిగంబరంగానే మరణిస్తాం. ఇదే దిగంబర తత్వం.

మనం ఈ భూమిపై తల్లిగర్భం నుండి మాయతోపాటు జన్మిస్తాం. నిజానికి కొంత సమయం తర్వాత మాయను బయట పడేస్తాం + బిడ్డను తల్లి ప్రక్కకు చేరుస్తాం.

కానీ అదే మాయలోనే జీవిస్తాం. అంటే అశాశ్వతమైన అంతులేని కోరికలు ఆస్తులు, అంతస్థులు, డబ్బు, బంగారం, భూములు, ఇండ్లు పేరు ప్రతిష్టలు మొ॥ వాటిపై ఆశపడుతూ, ఒక్కొక్కసారి వీటి సంపాదన కోసం ఎన్నో పాపాలు, అబద్ధాలు, నీతిలేని అక్రమ పనులు చేస్తూ ఉంటారు. ఆత్మసాక్షికి విరుద్ధమైన ఎన్నో అకృత్యాలు ఇదంతా ఒక్కొక్కసారి మనకు తెలియకుండా కూడా మాయలో భాగంగా జరిగిపోతుంది.

జనన – మరణంలేని మోక్ష లక్ష్యంతో మనల్ని దిగంబరంగా పుట్టించి, అనుక్షణం రక్షిస్తున్న ఆ దిగంబరున్ని (భగవంతుని) లోకరక్షకుణ్ణి మనం దూరం చేసుకుని– ఉదా: (సెల్ ఫోన్‌కి (మనిషి) కవరేజ్ సిగ్నల్ (భగవంతుడు). ఎక్కడ ఉంటే అక్కడే మనసెల్ పనిచేస్తుంది.) సిగ్నల్ లేకపోతే సెల్‌ఫోన్ ఉన్నా (మరణించినట్లే) పనిచేయదు. అలాగే మనం నిత్యం భగవంతుణ్ణి భక్తి శ్రద్ధలతో ప్రేమతత్వంతో ప్రార్థిస్తూ, ఆయన సిగ్నల్‌ను ఆధారం చేసుకొని జీవిస్తే మనకు అసలు కష్టాలుండవు.

దుఃఖ, దారిద్ర్య, అనారోగ్య, సమస్యల చట్రంలో చిక్కుకుంటున్నాము. ఇదే కర్మ సిద్ధాంతం. మనం చనిపోతూ, చనిపోతూ ఒక్కపైస ధనం కూడా తీసుకుపోలేము. మనం చనిపోయిన తర్వాత మనచుట్టూ ఉన్నా బంధువులు అంతా పరాయి వారే అవుతారు. మనకుపేరు, ప్రతిష్టల అవసరమేమి లేదు. కేవలం మనం చేసిన దానం, జపం, హోమం, ధర్మప్రచారం వంటివి మాత్రమే

అవసరం. దానం కూడా అపాత్ర దానం చేయకూడదు. మరి ఎందుకు ఈ ఆరాటం, ఎందుకీ ప్రాకులాట మీరే ఆలో చించండి.

మనం దిగంబర తత్వానికి భగవంతునికి దగ్గరగా బ్రతకడమే ఉపాసన. కచ్చితంగా, సూటిగా, భయంలేకుండా ఆనందంతో జీవించే మార్గమే కాల భైరవ సాధన మార్గం.

బహిర్ముఖ దృష్టిని వదిలిపెట్టి బుద్ధిని అంతర్ముఖం చేసే వారికి కాలభైరవస్వామి సాక్షాత్కారం దొరుకుతుంది. దానితో భూత, భవిష్యత్, వర్తమానాలు, మీకు ముందే తెలుస్తాయి, జీవితం భయం, బాధ, అనేవి మీ దరి దాపుల్లోకి కూడా రావు. ఇది యదార్థం. "కాలభైరవ" నామమునుండి ప్రసరించే కారుణ్య అమోఘం, మన జీవనం చుట్టు పేరుకున్న పాపాలను తొలగించే అఖండత్వమిదే. అందుకే ఆ దిగంబరుడు, దిగంబరంగా లోకాన్ని రక్షిస్తూ మనల్ని ఆడంబరంగా జీవించమని అనుగ్రహిస్తున్నారు. మనల్ని మనం ఉద్ధరించుకోవడమే దిగంబర రహస్యం.

కాలభైరవుని దక్షిణాచార మార్గంలో ఇతర దేవతలకు అభిషేకం చేసిన రీతిన అభిషేకం చేయాలి. జలముతో, ఆవుపాలతో, చందనంతో, పసుపు కుంకుమలతో, పంచామృతాలతో అభిషేకం చేస్తూ రకరకాల ఎర్రని, నీలపు పూలతో స్వామిని పూజించాలి. మద్యంతో సహా అనేక నివేదనలను సమర్పించాలి. స్వామి దగ్గరున్న విభూదిని ధరిస్తే సర్వాపదలనుండి రక్షింపబడతారు. ఉజ్జయిని, ద్రాక్షారామం, కాశీలోని స్వామినర్చించిన సమస్తదోషాలు నివారణగును.

కాలభైరవుని సాధకులు చతుర్కాలార్చన చేస్తారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, అర్ధరాత్రికాలంలో సాధన చేస్తారు. కాలభైరవుడు భక్తులకున్న 64 రకాల బాధలను రూపుమాపుతాడు. కలియుగంలో కలిపురుషుల బాధలనుండి ఉపసమనం పొందడానికి కాలభైరవుని పూజించాలి. పరమశివుని తీక్షణదంష్ట్ర దృష్టి స్వరూపమే కాలభైరవుడు. కాలభైరవునికి రాగిపాత్రలలో ఆలయంలోని బావిలోని నీరు తీసుకొని అభిషేకం చేస్తే స్వామి పరవశించిపోతాడట. కాలభైరవ భగవానుని పరిపూర్ణ అనుగ్రహము కావాలంటే సత్య ధర్మ అహింసలను మనసావాచా కర్మణా ఆచరిస్తూ నైతిక, నైమిత్తిక కర్మలను తూ. చా. తప్పక ఆచరిస్తేచాలు. స్వామి పరిపూర్ణ అనుగ్రహం ఇస్తాడు కాలం కలిసి వస్తే కాలభైరవుని దర్శనము కల్గుతుంది. కాలభైరవాష్టమి పర్వదినాన స్వామిని, అష్టకపారాయణతోను, కాలదంష్ట్రాష్టక పారాయణతోను,

మూలమంత్రముతోను, అష్టోత్తరముతోను కనీసం 5 గంటలపాటు ఉదయం, రాత్రికి 2 గంటలకాలము అర్చించాలి. అర్చించలేనివారు ఇంట్లో ఆహారాన్ని వండి కొన్ని కుక్కలకు తప్పక అష్టమి రోజున ఆహారంగ ఇవ్వాలి. రోజంతా " ఓం భం భైరవాయ నమ: " అంటూ గడపాలి. తెల్లవారు జామున మంచంపై నే అందరి దేవతలతోటి కాలభైరవునికి వందనములాచరించాలి. కాలభైరవుడు శనికి గురువు. కాలభైరవునికి గురువు బేతాళుడు.

కాలభైరవునికి నివేదనలు

సాధకుడు తాను చేస్తున్న సాధనలో భైరవుణ్ణి రక్తాక్షతలతో, తమలపాకులతో ఎర్రని పూలతో అర్చించాలి. భైరవుని నల్లని హకీక్ మాలతో, రుద్రాక్షమాలతో భైరవమంత్రాలను జపించాలి. నిత్యము టెంకాయలు, నిమ్మకాయలు, మాంసము, ఉడికిన గుడ్లు, మద్యం, బ్రాందీ, విస్కీ బెల్లంమరియు నల్లనువ్వులపిండి కలిపిన చలిమిడి, తేనె, నల్లద్రాక్ష, నవధాన్యాలపిండి, పటికబెల్లం నెయ్యికలిపిన ఏదైనా పిండి, పోపుపెట్టిన గుగ్గిళ్ళు, ఆవాలపిండి, బెల్లం పాయసము, నువ్వులు మిరియాలు కలిపిన పాలన్నము, అన్నం మరియు కూరలు నివేదనలుగ ఇవ్వాలి. నివేదనలను నివేదించిన తర్వాత కొంతభాగాన్ని కుక్కలకు ఆహారంగ ఇవ్వాలి. స్వామికి నిమ్మకాయల దండను, గారెలదండను వేయాలి. అష్టమి రోజున కుక్కలకు గారెల దండను వేయాలి. కుక్కలను హింసించరాదు. కాశీలో కుక్కలు కన్పించినా, గోవులు, కోడెదూడలు కన్పించినా నమస్కారం చేస్తారు.



వివిధ కాలభైరవుల స్వరూపాలు మరియు మూలమంత్రాలు - గాయత్రీమంత్రాలు

అసితాంగ భైరవుడు

ఈ భైరవస్వామి నల్లని శరీరముతో, శాంత రూపముతో దిగంబర శరీరముతో మూడు నేత్రాలతో, బ్రహ్మీయను శక్తితో కూడి పరమ శాంతుడై చతుర్భుజాలతో కన్పిస్తాడు. నాలుగు చేతులలో అక్షమాల, ఖడ్గము, కమండలం, పానపాత్రలను ధరించి ఉంటాడు. త్రిశక్తులలో సరస్వతీ ఉపాసకులు ఈ భైరవుని అర్చించి సిద్ధిపొందుతారు. తదుపరి వాగ్దేవిని అర్చించాలి. ఈయన బ్రహ్మశక్తి స్వరూపుడు. సరస్వతీక్షేత్రాలకు క్షేత్రపాలకుడు. తూర్పు దిశకు అధిపతియై, హంసవాహనుడై ఉంటాడు.

మహామంత్రం :- ఓం నమో భగవతే అసితాంగ భైరవాయ మమ సర్వాభీష్టదాయినే మమాభీష్టం కురు కురు హుంఫట్ స్వాహా ॥

గాయత్రీ మంత్రం : - ఓం దిగంబరాయ విద్మహే । మహా దిగంబరాయ ధీమహి । తన్నో అసితాంగ భైరవ ప్రచోదయాత్.

నిఖిలభైరవుడు

పరమపూజ్య భగవానులు అనంత మహావిభూతిపరుడు అయిన నిఖిలభైరవుడు సమస్త లోకాలను తన అరచేతిలో ధరించి ఎప్పుడూ ఘోరతపస్సు చేసే సన్యాస, అఘోర, తాంత్రిక ధర్మాలకు విభూతిని అలంకారాన్ని ఆపాదించే భగవంతుడు నిఖిలభైరవుడు. కోట్లమంది సాధకులను, భక్తులను, అఘోరాలను, తాంత్రికులను అమృతరసంతో ముంచెత్తే సదాశివ శక్తి నిఖిలభైరవుడు.

మంత్రం: - ఓం నిం నిఖిల ఖం భైరవాయ నమ:

గాయత్రి మంత్రం:- ఓం దిగంబరాయ విద్మహే ।
ఓం భైరవాయ ధీమహి । తన్నో నిఖిల: ప్రచోదయాత్"

రురు భైరవుడు

ఈ భైరవ భగవానుడు తెల్లని శరీరఛాయతో త్రినేత్రాలతో, చతుర్భుజాలతో దిగంబరంగ, మందహాస వదనంతో మహేశ్వరీదేవితో కూడి

వృషభవాహనుడిగా కన్పిస్తాడు. తన నాల్గు చేతులతో కత్తి, టంకము, పాత్ర, లేడిని ధరించి ఉంటాడు. దశమహావిద్యల శక్తి దేవతలను ఆరాధించే వారు ముందుగ రురుభైరవుడిని ఆరాధించాలి. ఈ భైరవుని కృపతోనే దశమహావిద్యలు సిద్ధిస్తాయి. రుద్ర శబ్ద అపభ్రంశమే రురు - ఈయన శివస్వరూపుడు. రుద్రశక్తి సంభవుడు. రుద్రాణి దేవతకు క్షేత్రపాలకుడు. ఆగ్నేయ దిశకు అధిపతి

రురుగాయత్రీ మంత్రం :- ఓం దిగంబరాయ విద్మహే। ఓం వృషభరూడాయ ధీమహి। తన్నో రురుభైరవ: ప్రచోదయాత్ " ॥

మహామంత్రం :- ఓం నమో భగవతే రురుభైరవాయ మమ సర్వాభీష్టదాయినే మమాభీష్టం కురు కురు హుంఫట్ స్వాహా ॥

మహేశ్వరీ శక్తి (రురుభైరవుడు క్షేత్రపాలకుడు)

మహేశ్వరీ శక్తి ఎక్కడున్నా రురుభైరవుడు క్షేత్రపాలకుడు. మహేశ్వరీదేవి వృషభవాహనాన్ని అధిరోహించి 5 ముఖాలతో త్రినేత్రాలతో, చంద్రవర్ణంతో, తలమీద నెలవంకతో ఉంటుంది. ఈమె 10 చేతులు కలదై అభయముద్ర, పాశం, అంకుశం, నాగం ధరించిన దశ హస్తాలు గలదై ఉంటుంది.


మహేశ్వరీయ మంత్రం:- ఓం మహేశ్వరి । సర్వతోమాం రక్ష రక్ష దుర్గే హుంఫట్ స్వాహా ॥

మహేశ్వరి గాయత్రి మంత్రం:- ఓం వృషరూడాయై విద్మహే । శూలహస్తాయై ధీమహి । తన్నో మహేశ్వరీ ప్రచోదయాత్ ॥

విరాట్ భైరవుడు

భైరవులు 8 మందిగాపండితులు చెబుతారు. అష్టభైరవులు వరుసగా అసితాంగ భైరవుడు, రురుభైరవుడు, చండభైరవుడు, క్రోధభైరవుడు, ఉన్మత్తభైరవుడు, కపాలిభైరవుడు, భీషణభైరవుడు, సంహారభైరవుడు మొదలగువారు. శివుడు తాను అష్టభైరవులుగా ఎందుకు అవతారమెత్తాడో వివరంగా చెప్పడము జరిగింది. లోకములో అనేక కష్టాలను అనుభవిస్తున్న మనుష్యులు వారి కష్టాలను రూపుమాపుకోవడానికి భైరవుడిని మనుషులు భజిస్తున్నారు. నా నుండి వేరుపడి శరీరత్యాగము చేసినసతీదేవి బాధను తట్టుకోలేక భైరువరూపాన్ని పొందానని చెబుతూ, భైరవుని పూజిస్తే నన్ను పూజించినట్లేనని సదాశివుడు చెప్పడం జరిగింది.





చండభైరవుడు

చండభైరవుడు త్రినేత్రాలతో, తెల్లని శరీర ఛాయతో, చతుర్భుజాలై దిగంబరుడిగా, కౌమారీ శక్తితో, శాంతకుమార రూపంతో నెమలినివాహనంగా కలిగి ఉన్నాడు.నాలుగు చేతుల్లో ధనుస్సును, ఖడ్గాన్ని, పాత్రను, బాణాన్ని కలిగి ఉంటాడు. మనుషులకు భక్తవత్సలుడై కోరిన కోర్కెలను సదా తీరుస్తుంటాడు. చండభైరవుడు దక్షిణదేశానికి అధిపతి. వేలాయుధుడికి క్షేత్రపాలకుడు. కన్యకాపరమేశ్వరిని, నెమలివాహనుడైన సుబ్రహ్మణ్యుని ఉపాసించేవారు ముందుగా చండభైరవుని ఉపాసన చేయాలి. సర్పదోష, కుజదోష, కాలసర్పదోష నివారణకు చండభైరవుని ఆరాదించాలని పండితులు చెబుతారు.

మంత్రం :- ఓం భగవతే చండభైరవాయ మమ సర్వాభీష్టప్రదాయినే మమా భీష్టం కురుకురు హుం ఫట్ స్వాహా ॥

గాయత్రి:- ఓం దిగంబరాయ విద్మహే । మహాదిగంబరాయ ధీమహీ । తన్నో చండభైరవ: ప్రచోదయాత్ స్వాహా ॥

శ్రీ కౌమారీ శక్తి (క్షేత్రపాలకుడు చండభైరవుడు)

కౌమారీశక్తి షణ్ముఖాలతో, పాటల వర్ణంతో, మయూర వాహినియై, 12 చేతులు కలిగి ఉంటుంది. తన చేతుల్లో ధనుస్సు, గంట, కుక్కుటం, గొడ్డలి కమండలం, అభయముద్ర, పతాకం, శక్తి దండం, పాత్ర కల్గి ఉంటుంది.

మంత్రం : - ఓం కౌమారీ సర్వతో మాం రక్ష రక్ష
దుర్గే హుం ఫట్ స్వాహా॥

గాయత్రి :- ఓం మయూర వాహనాయై విద్మహే ।
కుక్కుటహస్తాయై చ ధీమహీ॥
తన్నః కౌమారీ ప్రచోదయాత్ ॥

ఉన్మత్తభైరవుడు

త్రినేత్రాలతో మేని బంగారు ఛాయతో, దిగంబర శరీరం కలిగి, చతుర్భుజాలై వారాహీశక్తితో కూడిన శాంతకుమార రూపంతో అశ్వారూఢుడై కన్పిస్తాడు. నాల్గు చేతులతో కపాలము, కత్తి, వేటకత్తి, రోకలి కలిగి ఉంటాడు. కుబేరుని, వారాహి దేవతలను ఉపాసించేవారు తొట్టతొలుత ఉన్మత్తభైరవ ఉపాసన చేయాలి. స్వప్నాలకు ఈ భైరవుడు అధిపతి. పశ్చిమదిశకు అధిపతి కుబేర క్షేత్రపాలకుడుకూడ.





మంత్రం :- ఓం నమో భగవతే ఉన్మత్తభైరవాయ మమ సర్వాభీష్టప్రదాయినే మమా భీష్టం కురు కురు హుం ఫట్ స్వాహా॥

భైరవగాయత్రి :- ఓం దిగంబరాయ విద్మహే॥
అశ్వవాహనాయ ధీమహీ । తన్న : ఉన్మత్తభైరవ:
ప్రచోదయాత్॥

వారాహీశక్తి (ఉన్మత్తభైరవుడు క్షేత్రపాలకుడు)

ఈశక్తి వరాహాముఖంతో మహిష వాహనము కలిగి, నల్లని శరీరంతో, షడ్భుజాలు కలిగి ఉంటుంది. తన ఆరు చేతులలో వరుసగా దండం, వేటకత్తి, ఖడ్గం, అభయముద్ర, పాత్ర, వరముద్రతో కన్పిస్తుంది.

వరాహీ మంత్రం :- ఓం వారాహి॥ సర్వతో మాం రక్ష రక్ష
దుర్గే హుం ఫట్ స్వాహా ॥

వరాహీ గాయత్రి :- ఓం మహిష వాహనాయై విద్మహే॥
దండహస్తాయై చ ధీమహి ।
తన్నో వారాహి ప్రచోదయాత్॥

భీషణ భైరవుడు

భీషణ భైరవుడు త్రినేత్రాలతో నాలుగు చేతులతో, ఎర్రని శరీర ఛాయతో, చాముండాదేవి శక్తితో కూడిన శాంతబాలరూపంగా సింహ వాహనారుఢుడై కన్పిస్తాడు. నాల్గు చేతులలో ముద్గరం, శూలం, కపాలం, ఖడ్గం ధరించి ఉంటాడు. చండీదేవి, చాముండాదేవి ఉపాసకులు ముందుగాఈ భైరవుని అర్చించాలి. భీషణభైరవుని అనుగ్రహంతో చండీసప్తశతి లోని దుర్గాదేవి అనుగ్రహము లభిస్తుంది. ఈయన ఉత్తరదిశకు అధిపతి. చాముండాదేవి మందిరానికి ఈయన క్షేత్రపాలకుడుగ ఉంటాడు.

భీషణభైరవ గాయత్రి :- ఓం దిగంబరాయ విద్మహే ।
విద్మహే । సింహవాహనాయచ॥ ధీమహి ।
తన్నో భీషణభైరవ: ప్రచోదయాత్ ॥

మంత్రం :- ఓం నమోభగవతే భీషణభైరవాయ మమ సర్వాభీష్ట ప్రదాయినే మమా భీష్టం కురుకురు హుం ఫట్ స్వాహా ॥

ఛాముండాశక్తి క్షేత్రపాలకుడు

భీషణభైరవుడు

నల్లని మేను కాంతితో, ప్రేతాలతో సహవాసముచేస్తూ, కోరలు కలిగి, సర్పములే ఆభరణాలుగా కలిగి పది చేతులతో అందవికారంగా ఉండి, గుంటలు

పచిన నేత్రాలతో, సన్ననిపొట్టతో ఉన్న కామరూపిణి ఈమె. ఈమె తన దశ హస్తాలలో వరుసగా గొడ్డలి, ధనుస్సు, అంకుశము, ఖడ్గము, చక్రము, రోకలి, చామరము,దండము, పాశము ధరించి ఉండును.

చాముండా శక్తి మంత్రము :- ఓం చాముండే। సర్వతోమాం రక్ష రక్ష దుర్గే హుంఫట్ స్వాహా ॥

చాముండా గాయత్రి :- ఓం హరివాహనాయై చ విద్మహే।
ముసలహస్తాయై చ ధీమహీ ।
తన్నః చాముండా ప్రచోదయాత్ ॥

కపాల భైరవుడు

కపాల భైరవుడు నాలుగు చేతులతో, దిగంబర శరీరంతో, ఎర్రని దేహకాంతితో, త్రినేత్రుడై, ఇంద్రాణి శక్తితో కూడాన శాంతమైన బాలరూపంతో గజవాహనుడై ఉంటాడు. తన నాలుగు చేతులలో పానపాత్ర, పాశము, ఖడ్గము, వజ్రము కల్గి ఉంటాడు. ఇంద్రుని ఆరాధించు వారు ముందుగా కపాలభైరవుని ఆరాధించాలి. తద్వారా సుఖ సంతోషాలు సిద్ధిస్తాయి. వాయవ్యదిశకు అధిపతి, స్వర్గక్షేత్ర పాలకుడు.

కపాల భైరవ గాయత్రి :- ఓం దిగంబరాయ విద్మహే ।
గజవాహనాయ ధీమహి ।
తన్నః కపాలభైరవః ప్రచోదయాత్ ॥

మంత్రం :- ఓం నమోభగవతే కపాలభైరవాయ మమ సర్వాభీష్ట ప్రదాయినే మహాభీష్టం కురు కురు హుంఫట్ స్వాహా ॥

ఇంద్రీశక్తి క్షేత్రపాలకుడు
కపాల భైరవుడు

శ్రీ ఐంద్రీదేవి సహస్ర నేత్రాలతో బంగారు మేనితో ఏనుగు వాహనంగా కల్గి ఉంటుంది. షట్ హస్తాలతో వరుసగా పాత్ర, అభయహస్తం పద్మం, సూత్రం, పీఠముద్ర, వజ్రము, కలిగి ఉంటుంది.

ఐంద్రీశక్తి మంత్రమ్ :- ఓం ఐంద్రీ । సర్వతో మాం
రక్ష రక్ష దుర్గే హుం ఫట్ స్వాహా ॥

ఐంద్రీశక్తి గాయత్రీ మంత్రం :- ఓం గజవాహనాయై చ విద్మహే।
వజ్రహస్తాయై చ ధీ మహి ।
తన్నః ఐంద్రీ ప్రచోదయాత్॥

సంహార భైరవుడు

ఈ సంహార భైరవుడు శివుని వలె సర్వశక్తి స్వరూపుడు. సర్వతంత్రాలకు అధిపతి. త్రినేత్రాలతో దశహస్త ధరుడై, దిగంబరంగా, నాగయజ్ఞోపవీతము ధరించి బాలరూపంతో, కోరలుగల భయముకల్గించే నోటితో, భైరవుడు (కుక్క) వాహనం కలిగి ఉంటాడు. ఈశాన్య దిశకు పాలకుడు. పది చేతులతో ఢమరం, పాశం, వేటకత్తి, గద, శూలం, చక్రం, ఖడ్గం, గద, అంకుశం, ఒక పాత్ర కలిగి ఉంటాడు. ఇలాంటి భయంకరమైన రూపం కల్గి, చండికా శక్తితో కూడి ఉంటాడు. అఘోరులు, తాంత్రికులు, కాపాలికులు, యామలులు ఈ భైరవుని ఉపాసిస్తారు. తాంత్రిక షట్ కర్మలు ఈయనవల్లే సిద్ధిస్తాయి.

సంహారభైరవ గాయత్రి :-

ఓం దిగంబరాయ విద్మహే తంత్రక్షేత్రాధీశాయ ధీమహి ।
తన్న స్సంహార: ప్రచోదయాత్॥

మంత్రం :- ఓం నమో భగవతే సంహార భైరవాయ మమ సర్వాభీష్టదాయినే మహాభీష్టం కురు కురు హుం ఫట్ స్వాహా ॥

శ్రీ మహాలక్ష్మి క్షేత్రపాలకుడు సంహారకుడు సంహారభైరవుడు

శ్రీ మహాలక్ష్మి 18 చేతులు గలదై, హస్తములలో వరుసగా సుదర్శన చక్రము, ఖడ్గము, బాణము, పరశు, అక్షమాల, శూలము, దండము, పద్మము, శక్తి, అలాగే ఇంకనూ అమృతకలశము, శంఖము, కుండిక, ధనుస్సు, ఘంట, గద, ఖేటకము, పాశం, వజ్రము, ధరించి ఉంటుంది. ఎర్రనికాంతితో మహిషమర్ధినియై, పద్మంలో కూర్చొని ఉంటుంది.

మహాలక్ష్మి మంత్రం :- ఓం మహాలక్ష్మీ । సర్వతో మాం
రక్ష రక్ష దుర్గే హుంఫట్ స్వాహా ॥

మహాలక్ష్మి గాయత్రి :- ఓం అష్టాదశ భుజాయై విద్మహే।
శంఖచక్రధరాయై ధీమహి।
తన్నో మహాలక్ష్మీ ప్రచోదయాత్॥

క్రోధభైరవుడు

క్రోధభైరవుడు నీలి శరీర ఛాయతో, మూడు కన్నులతో, చతుర్భుజుడై, దిగంబర శరీరంతో, శాంతకుమార రూపంతో వైష్ణవీశక్తితో కూడి గరుడ వాహనా రూఢుడై ఉంటాడు. నాలుగు చేతుల్లో పానపాత్రను, శంఖాన్ని చక్రాన్ని గదను ధరించి ఉంటాడు. విష్ణు భగవానుని, ఆయన అవతారాలను ఆరాధించేవారు క్రోధభైరవుని ముందుగ అర్చించాలి. విష్ణుక్షేత్ర పాలకుడై నైఋతీదిశకు అధిపతిగ ఉంటాడు.





క్రోధభైరవ గాయత్రి :- ఓం దిగంబరాయ విద్మహే।
గరుడవాహనాయ ధీమహి।
తన్నః క్రోధభైరవః ప్రచోదయాత్॥

మంత్రం :- ఓం నమో భగవతే క్రోధభైరవాయ సర్వాభీష్ట ప్రదాయినే,
మహేశ్వర కురు కురు హుంఫట్ స్వాహా ॥

వైష్ణవిశక్తి క్షేత్రపాలకుడు క్రోధభైరవుడు

వైష్ణవీశక్తి నల్లని శరీర ఛాయతో పద్మములు కలదియై వనమాల ధరించి ఉంటుంది. ఆరుచేతులలో పద్మ,శంఖం, గద, వరముద్ర, అభయముద్ర, చక్రం ధరించి ఉంటుంది.

వైష్ణవీశక్తి గాయత్రి :- ఓం గరుడవాహనాయై విద్మహే। పద్మహస్తాయై చ
ధీమహి। తన్నో వైష్ణవీ ప్రచోదయాత్॥
వైష్ణవీ దేవి మంత్రము:- ఓం వైష్ణవీ। సర్వతోమాం
రక్ష రక్ష దుర్గే హుం ఫట్ స్వాహా॥

కాలభైరవుడు

(కాళి, త్రిపురభైరవి, ధూమవతి క్షేత్రపాలకుడు ఈ కాలభైరవుడు త్రినేత్రాలతో, చతుర్భుజాలతో భయంకరమైన కోరలతో ముఖంతో చెదరిన జటాజూటంతో గిరిజాదేవితో కూడి ఉంటాడు. త్రిశూలం, పద్మం, పాశం, టంకం ధరించి ఉంటాడు.

కాలభైరవ మంత్రము :- ఓం క్లాం క్లీం క్లూం క్లైం క్లౌం క్లం క్షేత్రపాలకాయ
నమ ॥

కాలభైరవ గాయత్రి :- ఓం దిగంబరాయ విద్మహే। కాశీక్షేత్రపాలాయ ధీమహి
తన్నః కాలభైరవః ప్రచోదయాత్॥

ఏకవక్త్ర భైరవుడు

క్షయ అనే రథమెక్కినవాడు, బ్రహ్మ సూత్రం ధరించినవాడు, నాలుగు వేదాలను ధరించేవాడు అయిన ఏకవక్త్ర భైరవుడిని భజిస్తున్నాను.

చతుర్భుజ స్వర్ణాకర్షణ భైరవుడు

శ్రీ స్వర్ణాకర్షణ భైరవుడు పసుపు పచ్చని శరీర ఛాయతో త్రినేత్రాలతో, చతుర్భుజాడై బంగారు వర్ణ వస్త్రాలు ధరించి అనేకమైన భూషణాలు ధరించి ఆనందాన్ని, సుఖాన్ని ప్రసాదించే రూపంలో ఉన్మత్తుడై కనిపిస్తూ దేవతలచే ఆరాధింపబడే ఈ భైరవుడు సిద్ధులను వరంగా ఇస్తాడు. నాలుగు హస్తాలలో





తం రంప రంపాహ్మ్రబ్ర యందసనజతన గంవేయువా వం వం వం
పం రూమభీ రంస్కభా యంలవినవభుత్రిస్త హడ్గఖ ఖం ఖం ఖం
క్రం చమిభూ తంలిచ్చా తాలిచ లచ లచ త్వాలిచ చం చం చం
లం పాత్రక్షే వంరభై తం తస తమణప్ర పంరూయిమా మం మం మం
మం మం మం మాయిరూపం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలం
చం చం చం చలిత్వా చల చల చలితా చ్చాలితం భూమిచక్రం
ఖం ఖం ఖం ఖడ్గహస్తం త్రిభువనవిలయం భాస్కరం భీమరూపం
వం వం వం వాయువేగం నతజనసదయం బ్రహ్మపారం పరం తం
ఓం ఐం క్లాం క్లీం క్లూం హ్రాం హ్రీం హ్రూం సః వం ఓం
5. ఓం ఐం క్లాం క్లీం క్లూం హ్రాం హ్రీం హ్రూం సః వం ఓం
శం శం శం శంఖహస్తం శశికరధవళం మోక్షసంపూర్ణ తేజం
మం మం మం మంమహాంతం కులమకులకులం మంత్రగుప్తం సునిత్యం
యం యం యం భూతనాథం కిలికిలి కిలితం బాలకేళిప్రధానం
అం అం అం అంతరిక్షం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలం
జం తేర్ణపూసంక్షమోళం వధరకశిశ స్తంహాఖశం శం శం శం
త్యం నిసు ప్తంగు త్రమం లంకుళకుమలకు తంహాం మమం మం మంమం
నం ధాప్ర ళికేలబా తంలికిలికిలికి ధంనాతభూ యం యం యం
లం పాత్రక్షే వంరభై తంతస తమణప్ర క్షంరితఅం అం అం అం
అం అం అం అంతరిక్షం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలం
యం యం యం భూతనాథం కిలికిలి కిలితంతం బాలకేళి ప్రధానం
మం మం మం మంమహాంతం కులమకులకులం మంత్రగుప్తం సునిత్యం


శం శం శం శంఖహస్తం శశికరధవళం మోక్షసంపూర్ణ తేజం
ఓం ఐం క్లాం క్లీం క్లూం హ్రాం హ్రీం హ్రూం సః వం ఓం
6. ఓం ఐం క్లాం క్లీం క్లూం హ్రాం హ్రీం హ్రూం సః వం ఓం
ఖం ఖం ఖం ఖడ్గబేధం విషమమృతమయం కాలకాలం కరాళం
క్షం క్షం క్షం క్షిప్రవేగం దహ దహనం తప్త సందీప్యమానం
హౌం హౌం హౌం హౌంకారనాదం ప్రకటిత గహనం గర్జితైర్భూమికంపం
వం వం వం వాలలీలం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలం
ళం రాక లంకాలకా యం మతమృమషవి దంబేడ్గఖ ఖం ఖం ఖం ఖం
నం మాప్యదీసంప్తత నంహద హద గంవేప్రక్షి క్షం క్షం క్షం
పం కంమిర్భూతైర్జిగ నంహగ తటికప్ర దంనారకాహౌం హౌంహౌంహౌం
లం పాత్రక్షే వంరభై తంతస తమణప్ర లంలీలవా వం వం వం
వం వం వం వాలలీలం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలం
హౌం హౌం హౌం హౌం కారనాదం ప్రకటిత గహనం గర్జితైర్భూమికంపం
క్షం క్షం క్షం క్షిప్రవేగం దహ దహనం తప్త సందీప్యమానం
ఖం ఖం ఖం ఖడ్గబేధం విషమమృత మయం కాల కాలం కరాళం
ఓం ఐం క్లాం క్లీం క్లూం హ్రాం హ్రీం హ్రూం సః వం ఓం
7. ఓం ఐం క్లాం క్లీం క్లూం హ్రాం హ్రీం హ్రూం సః వం ఓం
సం సం సం సిద్ధియోగం సకలగుణమఖం దేవ దేవం ప్రసన్నం
పం పం పం పద్మనాథం హరిహరమయనం చంద్రసూర్యాగ్ని నేత్రం
ఐం ఐం ఐం ఐశ్వర్యనాథం సతతభయహరం పూర్వదేవ స్వరూపం
రౌం రౌం రౌం రౌద్రరూపం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలం
న్నం నప్ర వందే వదే ఖంమణగులకస గంయోద్ధిసి సం సం సం
త్రం నేగ్నిర్యాసూద్రచం నంయమరహరిహ థంనాద్మప పం పం పం
పం రూస్వ వదేర్వపూ రంహమభతతస థంనార్యశ్వణ ఐం ఐం ఐం
లం పాత్రక్షే వంరభై తంతస తమణప్ర పంరూద్రరౌ రౌం రౌం రౌం
రౌం రౌం రౌం రౌద్రరూపం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలం
ఐం ఐం ఐం ఐశ్వర్యనాథం సతతభయహరం పూర్వదేవ స్వరూపం
పం పం పం పద్మనాథం హరిహరమయనం చంద్రసూర్యాగ్ని నేత్రం
సం సం సం సిద్ధియోగం సకల గుణమఖం దేవ దేవం ప్రసన్నం
ఓం ఐం క్లాం క్లీం క్లూం హ్రాం హ్రీం హ్రూం సః వం ఓం
8. ఓం ఐం క్లాం క్లీం క్లూం హ్రాం హ్రీం హ్రూం సః వం ఓం
హం హం హం హంసయానం హసిత కలహాకం ముక్తయోగాట్టహాసం


ధం ధం ధం నేత్రరూపం శిరముకుట జటాబంధ బంధాగ్రహస్తం
టం టం టం టంకారనాదం త్రిదశలటలటం కామ గర్వాపహారం
భృం భృం భృం భూతనాథం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలం
సం హాట్టగాయోక్తము కంహాలక తసిహానంమాసహం హం హం హం
స్తం హాగ్రథాబం ధబం టాజ టకుమురశి పంరూత్రనే ధం ధం ధం
రం హావర్వాగ మకాటంలటలశదత్రి దంనారకాటం టం టం టం
లం పాత్రక్షే వంరభై తం తస తమణప్ర థంనాతభూ భృం భృం భృం
భృం భృం భృం భూతనాథం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలం
టం టం టం టంకారనాదం త్రిదశలటలటం కామ గర్వాపహారం
ధం ధం ధం నేత్రరూపం శిరముకుట జటాబంధ బంధా గ్రహస్తం
హం హం హం హంసయానం హసిత కలహాకం ముక్తయోగాట్టహాసం
ఓం ఐం క్లాం క్లీం క్లూం హ్రాం హ్రీం హ్రూం సః వం ఓం

జగద్గురు శ్రీమత్ శంకరాచార్య విరచితమైన కాలభైరవాష్టకము పారాయణ చేయు విధానము (దరిద్ర నాశనానికి - లక్ష్మీప్రాప్తికి)

(The ways and Means of Prayerof Kalabhairavastakam written by Jagadguru Sankaracharya)

అష్టకష్టములు, అష్టదరిద్రాలు తొలగుటకు అలాగే శోకము, మోహము, దైన్యము, తాపము, మనోవ్యథ తొలగుటకు, శత్రుబాధలు తొలగుటకు, ఏలిననాటి శని, అర్ధాష్టమశని, అష్టమశని, లగ్నశని, కుజక్షేత్రములందున్న శని, శనిమహర్దశ జరుగుతున్నపుడు కాలభైరవాష్టకమును భక్తి శ్రద్ధలతో నియమిత కాలంలో పారాయణ చేస్తే సర్వబాధలుపశమిస్తవి. ఆయు : ఆరోగ్యాలు వృద్ధిపొందుతాయి. కుజదోషము, కాలసర్పదోష బాధల నివారణకు ఈ అష్టక పారాయణ చేయాలి. ఘోరాతి ఘోరమైన వ్యాధితో బాధపడుచున్నపుడు ఈ పారాయణ చేయాలి. నియమిత కాలవ్యవధిలో, అన్ని నియమాలు పాటిస్తూ, శుద్ధి శుచి శుభ్రతలతో కాలభైరవాష్టక పారాయణతో శ్రీ మహాకాలభైరవుని భక్తితో పారాయణ చేస్తూ, పంచపూజ సహితంగా నివేదనలైన చపాతీలు, నువ్వులు బెల్లముతో చేసిన గోధుమ రొట్టెలుగాని, నల్లనువ్వులుపాలతో కల్పిన పాలన్నాన్ని గాని, చక్కరపొంగలిగాని, నువ్వులు నల్ల మినుములతో చేసిన గారెలు గాని నివేదనిస్తూ, ఆ నివేదనను కుక్కలకు ఆహారంగా ఇచ్చిన సర్వబాధలు మటుమాయమగును.





పారాయణ చేయాల్సిన కాలవ్యవధి మరియు మంచికాల నిర్ణయము.

కాలభైరవ అష్టకమును సాధారణ సమయాల్లో రోజుకు 8 లేక 11 సార్లు చేయాలి. ప్రత్యేక దినములైన శివరాత్రినాడు, కాలభైరవాష్టమి లాంటి పర్వదినములలో ఉదయము 108 సార్లు, రాత్రికి 54 లేక 71 లేక 108 సార్లు పారాయణ చేయాలి. కష్టకాలమందును, దరిద్ర దేవత మనుజులను వేధిస్తున్నపుడు, పైన మొదటి పేరాలో వ్రాసిన అనేక బాధలు, సమస్యల నివారణకు సాధకులకు భక్తి శ్రద్ధలను బట్టి, వీలును బట్టి 11 రోజులు, 24 రోజులు, 48 రోజులు గాని లేక 72 లేక 108 దినాల కాలము పారాయణతో ఉపాసన చేయవచ్చు. సర్వాభీష్టాలు సిద్ధిస్థవి. ఈ పైన చేసిన 11, 24, 48, 72, 108 దినాలు ముఖ్యంగా శివరాత్రి నుండి గాని, కాలభైరవాష్టమి నుండి గాని వేరేదైనా పర్వదినాలందు మొదలుపెట్టి సంకల్పించిన దినాలలో నిత్యము పైన చెప్పిన ఏదేని ఒక సంఖ్యతో నియమాచరణతో పారాయణను చేయాలి.


ఇంకనూ ఈ పారాయణను నవరాత్రులలోని 9 రోజులూ నిత్యమూ ఉదయం 108 సార్లు రాత్రికి 108 సార్లు పారాయణ చేయవలెను. అలాగే కార్తీక మరియు మార్గశిర మాసాలలో 60 రోజులూ నిత్యము ఉదయం 27 లేక 54 లేక 71 లేక 108 సార్లు, అలాగే రాత్రికి కనీసము 27 లేక 54 సార్లు పారాయణ చేయాలి. అలాగే వైశాఖమాసాన 30 రోజులూ చేయనగును. దివ్యత్వము, సర్వమంత్రాక్షరము కల్గియున్న ఈ కాలభైరవ అష్టకము స్తోత్రాన్ని జీవితపర్యంతము 21 సార్లు రోజూ చేస్తున్న సర్వబాధలు మటుమాయమగును. ఆదివారము అమావాస్యమునాడు ఊరి బయట ఉన్న మర్రిచెట్టు క్రింద ఒంటరిగా కూర్చొని శత్రువుల నుద్దేశించి 108 మారులు ఈ స్తోత్రాన్ని పఠించిన ఆ శత్రుసమూహాలు నశించిపోవును.

పైన పర్వదినాలలో కాలభైరవాష్టకమును పారాయణ చేసే విధానమును గూర్చి తెలుపబడినది. అలాగే ఈ క్రింద చెప్పబోవు కాలములలో కూడ అష్టక పారాయణను చేయవచ్చును. కష్టమైన కార్యాల సాధనకు మిరియాలు చేతబట్టి పారాయణ చేయాలి.

పారాయణకు శుభకాలాల నిర్ణయము:-

ఈ పారాయణను గృహములోగాని లేక శివాలయములో గాని లేక కాలభైరవ అలయంలో గాని చేయవచ్చు. ఈ పారాయణ ఉపవాసముతో ఉదయం పూట చేయుట శుభకరము. అలాగే రాత్రిపూట కూడ మంచిదే.





ఈ పారాయణను బహుళ అష్టమినాడు మొదలుపెట్టి మరలా బహుళాష్టమి వచ్చు వరకు పారాయణ చేయాలి. పారాయణ మొదలుపెట్టేందుకు అష్టమి ఆదివారము లేక మంగళవారము కలిసివస్తే మంచిది. ఆదివారము అమావాస్య వచ్చిన పారాయణ మొదలు పెట్టవచ్చును. అష్టమితిథి, ఆరుద్ర నక్షత్రం కల్సివచ్చిన రోజు మొదలుపెట్టవచ్చు. మొదలుపెట్టే టైము శని, లేక కుజ వారాలలో మొదలుపెట్టిన మంచిది. అష్టమి ఆదివారము కూడ మంచిదే.

ఆదివారము అష్టమి ఆరుద్రనక్షత్రం వస్తే మొదలుపెట్టి పారాయణ చేయవచ్చు. ఒక ఆరుద్ర నక్షత్రం నాడు మొదలుపెట్టి మరలా ఆరుద్ర నక్షత్రం వచ్చు వరకు పారాయణ చేయవచ్చు. ఈ పారాయణను 8,17,26 తేదీలలో పుట్టినవాళ్ళు అలాగే ఉత్తరాబాద్ర, అనూరాధ, పుష్యమి నక్షత్రాలలో పుట్టినవాళ్ళు, ఆరుద్ర నక్షత్ర జాతకులు భైరవాష్టకము పారాయణచేస్తే మంచి ఫలితాలు కల్గును. మకరరాశి, కుంభరాశి, జాతకులు కాలభైరవుని ఆరాధన చేస్తే శుభఫలితాలు కల్గుతాయి. కష్టకాల, ఘోరవ్యాధుల, శత్రుబాధల నివారణకు దక్షిణముఖంగా కూర్చొని పారాయణ చేయాలి. నిత్యము స్వామికి నివేదించిన నైవేద్యాన్ని కుక్కలకు ఆహారంగ పెట్టాలి. అష్టమి లాంటి పర్వదినాలలో ఇంట్లో కాలభైరవుని ఫోటోకు, అలాగే కుక్కకు నల్లనువ్వులు నల్లమినుములతో చేసినచిట్టిగారెల దండలను వేయాలి. చేతబట్టి పారాయణ చేసిన మిరియాలను తర్వాత గృహంలో వాడుకోవచ్చు. ప్రతి మంగళ శనివారాల్లో గృహంలో దశాంగదూపాన్ని వేయాలి. (దశాంగదూపానికి " స్వర్ణాకర్షణ భైరవుడు - ఉపాసన -1 " లో చివరన చూడగలరు. గురువు సలహాతో, నియమాలు పాటిస్తూ పారాయణ చేసిన అన్ని శుభాలే కల్గుతాయి.

కాలభైరవాష్టమినాడు శివరాత్రినాడు ఏమి చేయాలి (మహా పర్వదినాలలో దేవతార్చన)

అదృష్టవంతులైతే ఎన్నో జన్మల పుణ్యరాశి తోడై వెంటవస్తేనే పై రెండు దినాలలో కాశీలో ఉండి కనీసము కాలభైరవుని దర్శనము అలాగే కాశీ విశ్వేశ్వరుని, విశాలాక్షిని, అన్నపూర్ణేశ్వరుని గంగానది స్నానానంతరము (మణికర్ణికాఘాట్) దర్శనము, ధ్యానాదులు చేసుకొనే భాగ్యము కల్గుతుంది. రచయితనైన నాకు ఆ భాగ్యము కలుగలేదు. 3 దపాలు (12+12+60 దినాల సేవ) కాశీవెళ్లినా పై దినాలు కలిసిరాక పోయినా నిత్యం 14 నుంచి 16 గంటలు ధ్యానంలో ఉండేవాడిని. ఇక కాలభైరవాష్టమి దినాన గృహములో పూజామందిరమును అలంకరించి, శివపార్వతుల, కాలభైరవుని ఫోటోలకు పుష్పాలంకరణ గావించి, పంచపూజకు అవసరమైన

1) పసుపు, కుంకుమ, విభూది, తులసిదళాలు, మారేడుదళాలు, తమలపాకులు 108 లేక 216 లేక 324 లను శుభ్రం చేసి దగ్గరుంచికొని, తదుపరి బియ్యము నల్లనువ్వుల మిశ్రమ ధాన్యము 500 గ్రాములను దగ్గరుంచికొని, ఎర్రటి పూలను లేక మామూలపూలను 350 సంఖ్యన దగ్గరుంచికోవాలి. అలాగే నైవేద్యానికి 2 టెంకాయలు, బెల్లం ఎండుకొబ్బరి మిశ్రమాన్ని, బెల్లంతో కలిపిన నువ్వుల పిండి, పాయసాన్నము, లేక ఉడికిన మాంసాన్ని గాని, బ్రాంఢీనిగాని దగ్గరుంచికోవాలి. శక్తిమేరకు నైవేద్యం ఇవ్వవచ్చు.

ఈ విధంగ పూజకు సంబందించి సంభారాలను దగ్గరుంచుకొని, భార్యా బిడ్డలను వీలున్న దగ్గరుంచుకొని ముందు 1) దుర్గామాతకు అష్టోత్తర నామావళి పూజ చేయాలి 2) పరమశివుని శివపంచాక్షరి, లేక మృత్యుంజయ లేక మహామృత్యుంజయ మంత్రంతో లేక శివాష్టోత్తర శతనామావళి పూజ చేయాలి. అలాగే 3) కాలభైరవుని అష్టోత్తర శతనామావళితో పైన పేర్కొన్న ద్రవ్యములతో పూజ చేయాలి.

4) ముగ్గురి దేవతల పూజకు ముందు అందరి దేవతలకు, ఋషులకు, పితృదేవతలకు, గురువులకు, గంగ, తులసి, నంది. సుదర్శనమునకు వందనములు ఆచరించి, కాలభైరవ మూలమంత్రము (ఈ క్రింద ఇవ్వబడినది) తో 1008 లేక 504 సార్లు గాని లేక 324 లేక 216 లేక 108 సార్లు మానసికంగా ధ్యానించాలి. పూజ పూర్తి అయిన తర్వాత దేవతలకు ఉద్వాసన చెప్పాలి. సమయమున్న బ్రహ్మ కవచమును ఎక్కువసార్లు పారాయణ చేయాలి.

పైలాగా ఇంట్లో చేయుటకు వీలుపడనివారు శివాలయంలో నవగ్రహదేవతలకు, నాగులకు,ఇతర దేవతలతోటి శివపార్వతులకు, కాలభైరవుని పదే పదే వందనములు ఆచరించి శివాలయము చుట్టూరా ఈ క్రింద వ్రాసిన ఏదో ఒక మంత్రంతో 108 ప్రదక్షిణలు భక్తి శ్రద్ధలతో తిరగాలి. అలాగే నవగ్రహదేవతలకు, నాగులకు, రావి,జమ్మి, వేపవృక్షాలకు 11 ప్రదక్షిణలు సమంత్రకంగా తిరగాలి. జమ్మివృక్షాన్ని శనివారం తకారాదు. అలాగే రావివృక్షాన్ని శనివారం మాత్రమే తాకాలి. ఇతర దినాలలో తాకిన దోషప్రదము. శివలింగ, పార్వతీ దర్శనము చేయాలి. తీర్థప్రసాదాలు తీసుకోవాలి.

కాలభైరవాష్టకపారాయణ – మహిమ – ఈ అష్టమినాడు కాలభైరవాష్టకమును ఉదయం కనీసం 27 సార్లు భక్తితో పారాయణ చేయాలి. ఈ అష్టమి పారాయణవల్ల కాశీలో అనుష్టానము చేసిన ఫలితము వస్తుంది. మరణకాలమున, మరణము తర్వాత భైరవయాతన తప్పుతుంది. కోపం నశించి

శాంతత ఏర్పడుతుంది. శోకము,మోహము, దైన్యము నశిస్తుంది. జ్ఞానం కలిగి తద్వారా ముక్తి కల్గుతుంది. శతృబాధలుండవు. ఆయుష్షు పెరుగుతుంది. శనైశ్చర, రాహు, కేతు బాధలుపశమిస్తాయి.

ధ్యానానికి, ప్రదక్షిణకు భైరవ మంత్రాలు

1. ఓం భం భైరవాయ నమః।
2. ఓం హ్రీం వం వటుకాయ ఆపదుద్దారణాయ కురు కురు వటుకాయ వం హ్రీం ఓం స్వాహా ।
3. ఓం శ్రీం హ్రీం క్లీం నమో భగవతే స్వర్ణాకర్షణ భైరవాయ మమ హిరణ్యం దాపయ దాపయ స్వాహా ॥
4. శివరాత్రి దినమందు కూ పై విధముగానే అర్చన చేయాలి.
5. గాయత్రి:– ఓం దిగంబరాయ విద్మహే ।
   శూలహస్తాయ ధీమహి । తన్నః : భైరవ:
   ప్రచోదయాత్ స్వాహా ॥



కోరుకున్నది వెంటనే జరుగుటకు

ప్రాత: కాలాన నిద్రలేచిన తర్వాత ప్రార్థించవలసిన మహా కాలభైరవ మంత్రము (దశనామావళి)

(To Pray Kalabhairava Dasanamavali Manthra at dawn of every day)

సాధకులు, భక్తులైన కాలభైరవ పాదానుదాసులకు తాము కోరుకున్నది తక్షణమే జరగాలని తలస్తే నిద్ర లేచిన వెంటనే మంచము మీద ఉండి సుఖాసనములో కూర్చొని కళ్లుమూసుకొని ఈ క్రింద చెప్పిన రీతిన కాలభైరవ దశనామావళి మహామంత్రాన్ని 11 సార్లు భక్తి శ్రద్ధలతో ధ్యానించాలి. ఈ 11 సార్లు ధ్యానించే సమయాన తన రెండు అరచేతులను చూస్తూ ధ్యానించాలి. పైన ధ్యానించమని చెప్పిన మహామంత్రాన్ని క్రింద ఇవ్వడమైనది. ఈ కాలభైరవ మహామంత్రమును పఠించే ముందు మంచముపైనున్న సాధకుడు

1)తన తల్లిదండ్రుల పాదాలకు, 2) సద్గురువుల పాదాలకు 3) సప్తఋషులకు 4)పితృదేవతలకు (మాతామహులు, పితామహులు,, ప్రాతామహులు, పితామహుఖలలైన సద్గురువులు లేక ఆచార్యులకు) వారి వారి పాదాలకు పదే పదే నమస్కారాలు చేసి సదా రక్షించి కాపాడమని కోరిన తర్వాత ఈ క్రింద

ఇచ్చిన కాలభైరవ దశనామావళి మంత్రాన్ని 11 సార్లు ధ్యానించాలి. భైరవగాయత్రీని కూడ జపించాలి.


మహామంత్రము:-" ఓం నమో భగవతే కాలభైరవాయ కపాలి కుండలి భీమ
భైరవో భీమ విక్రమ: ।
వ్యాలోప వీతి కవచి శూలి శూర: శివప్రియ: మమ
రక్ష రక్ష స్వాహా ॥

భైరవ గాయత్రి : ఓం దిగంబరాయ విద్మహే। శూలహస్తాయ ధీమహి ।
తన్నో భైరవ : ప్రచోదయాత్ ॥

వేరొక కాలభైరవ గాయత్రి మంత్రము :
ఓం కాలకాలాయ విద్మహే । కాలాతీతాయ ధీమహి
తన్నో కాలభైరవః ప్రచోదయాత్ స్వాహా ॥

మంత్రము కండ్లు మూసుకొని దృష్టి ఊర్ధ్వముఖంగ సారించి 11 సార్లు ధ్యానించాలి. తర్వాత భూమాతను ఈ క్రింద మంత్రంతో ధ్యానించాలి. ఓం సముద్ర వసనేదేవి పర్వతస్తన మండలే। విష్ణుపత్నీ నమస్తుభ్యం పాదస్పర్శ క్షమస్వమే ॥" యని ప్రార్థించి, భూదేవి పాదాలకు బావనా మాత్రంగ వందనములాచరించి, తన ముక్కులోని కుడి ముక్కు నుండి గాని, లేక ఎడమముక్కునుండి ధారాళంగ స్వాస ఉంటే ఆ పైపు ఉన్న కాలిని భూమిపై ఉంచాలి. భూప్రార్థనకు ముందు భూమిని కుడిచేత్తో తాకి కళ్లకు అద్దుకోవాలి. తర్వాత వెంటనే తల్లిదండ్రుల లేక తాతా అవ్వల, లేక పెద్దల పాదాలకు నమస్కారము చేసి ఆశీర్వచనము తీసుకోవాలి. వెంటనే తులసిని గాని మారేడు వృక్షాన్ని గాని ఇవేవి లేకపోతే వేపవృక్షాన్ని చూసి పదే పదే నమస్కరించాలి. పై కాలభైరవ మంత్రాన్ని భక్తి శ్రద్ధ ఉన్న 27 సార్లైనా ధ్యానించవచ్చు. ప్రతి ప్రయాణకాలముందు స్మరించి బయలుదేరాలి. మంచంమీద చేయుటకిష్టము లేనివారు మంచం దిగి నేలపై గుడ్డపరచి ధ్యానించవచ్చు.

ప్రయాణ కాలమందు గాని, ప్రయాణానికి ముందుగాని ఒక 12 సార్లు ధ్యానించి భైరవుని ప్రయాణ సమయాన సదా కాపాడమని ప్రార్థించాలి. ప్రయాణమైపోయే త్రోవలో రావిచెట్టు ఉంటే క్షణకాలంపాటు నిలబడి విష్ణువుకు నమస్కరించి కాపాడమని ప్రార్థించి ప్రయాణం సాగించాలి.

పై కాలభైరవ మహామంత్ర అర్థవివరణ :-


పుర్రెను చేతిలో ధరించినవాడును, చెవులకు కుండలములు ధరించినవాడును, భీషణ స్వరూపము కలవాడును, భయంకరమైన రవమును అనగ శబ్దమును చేయువాడును, అపరమితమైన మహా పరాక్రమము కలవాడును, పామును జందెముగా కలవాడును, కవచమును ధరించినవాడును, శూలమును ధరించిన వీరునకు, పరమశివునకు ఇష్టమైన వాడును అగు మహాకాలభైరవుడు సదా నన్ను రక్షించుగాక. ఈ కాలభైరవ మంత్రాన్ని రోజూ పూజా మందిరంలో జపించాలను కుంటే మంత్రము చివరన " స్వాహా " చేర్చి నిత్యము ఒకమాల జపము చేయవచ్చు. విధి విధానాలకు ఇతర కాలభైరవ మంత్రాలను చదివి ఆచరించగలరు.


మహాకాలభైరవార్చనతో కుబేరులయ్యే తంత్రం (భైరవబిక్ష తంత్రము)

(The Bhairava Biksha Thanthra which up lift the people as Millianairs)

మహాకాలభైరవుడు సాక్షాత్తూ శివభగవానుడే. కాలభైరవ భగవానునికి స్వర్ణదాతా, త్రినేత్రుడు, సంహాసనారూఢుడు, చతుర్భుజుడు, పిశాచాధిపతి, దిగంబరుడు,మహాకాలుడు. మంగళరూపుడు, ధర్మస్వరూపుడు,రుద్రస్వరూపుడు, త్రిశూలధరుడు, వామదేవుడు, నీలకంఠుడు, బ్రహ్మచారి, యజ్ఞస్వరూపుడు, నిర్వికారుడు, పాపవిమోచనుడు, దివ్యదేహుడు, విశ్వేశ్వరుడు, ఖడ్గహస్తుడు, లాంటి అనేక పేర్లు కలవు. మనస్సు బుద్ధిని చిత్తమును, జ్ఞానమును పెట్టి అనగా లగ్నముచేసి సత్యస్వరూపుడు ధర్మస్వరూపుడు, భైరవవాహనుడు, పరమాత్మ స్వరూపుడైన శ్రీమహాకాలభైరవునికి ఈ క్రింద చెప్పబడు వ్రతమును లేక దీక్షను లేక పూజను 48 రోజులు లేక అధమంగ 24 రోజులు భక్తి శ్రద్ధలతో ఆచరించిన ఎటువంటి పేదవారైనాసరే ధనవంతులై సుఖిస్తారు. భక్తి శ్రద్ధలకు లోటు రానీయరాదు.

వ్రత క్రియా విధానము :- కాలభైరవాష్టమికి 48 రోజుల ముందుగాని లేక శివరాత్రికి ముందు 48 రోజులముందురోజు మంచి కాలము చూసుకొని కాలభైరవ వ్రతాన్ని ఆరంబించాలి. ఇది గృహంలో చేస్తేనే మంచిది. శివాలయంలోనైనా చేయవచ్చు. గృహంలో అనుకూలంగా ఉంటుంది. స్మశానంలో అంత అనుకూలంగా ఉండకపోవచ్చు. పంచపూజ, నివేదన, సమర్పణ, జపము ఆచరించాలి. ప్రతిరోజూ కాలభైరవాష్టకాన్ని 27 సార్లుగాని లేక 33 సార్లుగాని లేక 54 సార్లుగాని పారాయణ చేయాలి. పారాయణ






అనంతరము కాలభైరవస్వామి మూలమంత్రమును ఒక దానిని 5 మాలలు అనగ 540 సార్లు ధ్యానించాలి. కాలభైరవ గాయత్రి మంత్రాన్ని కూడ శక్తిమేరకు జపించాలి. ఆ తర్వాత తన పడికెడు నిండ బియ్యాన్ని తీసి ఒక డబ్బాలో వేయాలి. బియ్యాన్ని మూలమంత్రంతో 11 సార్లు జపించాలి. దీనినే భైరవ దీక్ష అంటారు. భైరవమంత్రాన్ని రుద్రాక్షమాలతో జపించాలి. నల్లని వస్త్రములు శరీరానికి ధరించాలి. పూజ, జపము అనంతరము స్వామికి పాయసాన్నముగాని,నల్లనువ్వులతో చేసిన చిట్టిగారెలు గాని, టెంకాయలుగాని, ఉడికిన మాంసం లేక గుడ్లును, పాయాసాన్నము గాని, లేక మడితో చేసినస్వయంపాకముగాని నివేదన ఇవ్వాలి. ప్రతిరోజూ నివేదన ఇచ్చిన నివేదనను కనీసము ఒక కుక్కకైనాఆహారంగా అందించాలి. 48వ రోజు కాలభైరవాష్టమి లేక శివరాత్రి వస్తుందిగాన ఆ రోజు డబ్బాలోని బియ్యమును నివేదన కోసం పులహోరగానో లేక బెల్లం పాయసంగానో వండి పూర్తి పూజ, పారాయణ, జపము పూర్తి అయిన తర్వాత భైరవునికి నివేదన ఇచ్చి ఆ నివేదనకొంత స్వంతానికి తీసి పక్కనపెట్టి, కొద్ది బాగము ఇరుగుపొరుగువారికి ఉంచి,ఎక్కువ భాగము బజారులోని కన్పించిన కుక్కలన్నింటికి ఆహారంగా పిలిచి పెట్టవలె. ఆ రోజు రాత్రికి కూడ కాలభైరవ ఆరాధన చేయాలి.

కాలభైరవ మంత్రం:- "ఓం క్షాం క్షీం క్షూం క్షైం క్షౌం క్షం:
క్షేత్రపాలాయ కాలభైరవాయ నమ:

గాయత్రి: - ఓం దిగంబరాయ విద్మహే।
కాశీక్షేత్రపాలాయ ధీమహి।
తన్నో: కాలభైరవ: ప్రచోదయాత్॥

ఫలితము:- సంకల్పము చెప్పి 48 రోజులు పూజ చేస్తారు కావును,స్వామి మొర ఆలకించి సాధకుల సర్వ దరిద్రబాధలను రూపుమాపుతాడు. రోజు నివేదనలో నువ్వులు కల్పిన పెరగన్నము లేక పాలన్నము కూడ ఇవ్వవచ్చును. ఆయు: ఆరోగ్య విద్యా ఉద్యోగ వ్యాపారాభివృద్ధి, ఐశ్వర్యాభివృద్ధి కల్గి సుఖ సంపదలతో వర్ధిల్లగలరు. గృహంలోని సమస్త చెడులు పారిపోవును. గృహానికున్న నరదృష్టి నివారణగును. ఎప్పుడూ కూడ శునకానికి హాని చేయరాదు. ఈ ఉపాసనా కాలములో ప్రతి నిత్యము కాలభైరవ లేక శివాలయ దర్శనము చేయాలి. 3 ప్రదక్షిణలు భైరవమంత్రంతో చేయాలి. అచ్చట శనివారము జమ్మిచెట్టును తాకకూడదు. రావిచెట్టును ఒక్క శనివారము రోజున మాత్రమే తాకాలి. మిగిలిన దినాలలో తాకరాదు. నవగ్రహాలకు 11 ప్రదక్షిణలు నగ్రహ శ్లోకంతో చేయాలి.





మౌనం పాటించాలి. భార్యాభర్తలు అన్నినియమాలు ఈ 48 రోజులు పాటించాలి. ఒకవేళ 48 రోజులు పాటించలేని వారు 24 రోజులు పాటించవచ్చు.స్వప్నదర్శనము తప్పక లభించును.

శని కుజ రాహు కేతుగ్రహాల అంగారక, కాలభైరవ అష్టకములు, కాలభైరవ బ్రహ్మకవచ పారాయణ: భైరవ తంత్ర సాధన

మంగళవారమునాడు గాని, మంగళవారముతో కల్పిన అష్టమి తిధినాడుగాని, శనివారము నాడుగాని, శనివారముతో కల్పిన అష్టమి తిధినాడు గాని, ఆదివారము అష్టమి తిధినాడుగాని, చతుర్దశి రోజునగాని, కాలభైరవ అష్టమి తిధినాడు గాని, శివరాత్రి నాడు గాని, అంగారక చతుర్థినాడుగాని, ఆదివారము అమావాశ్యనాడు గాని, కాలభైరవ ఆలయంలోగాని, శివాలయంలోగాని, కాళికామాత ఆలయంలోగాని ఒక పళ్లెములో ఎర్రని నీరు పోసి అందు నల్లనువ్వులు, కందులు, మినుములు, ఉలవలు కొన్ని వేసి, ఆ ఎర్రనీళ్లలో కొంచెం పెద్ద ప్రమిదలను రెండింటిని పెట్టి ఆ ప్రమిదలలో ఆముదమునూనె, నువ్వులనూనె, నెయ్యిని సమపాళ్లలో పోసి 3 ఒత్తులను వేసి దీపాలు వెలిగించి, పడమటిదిక్కుగానైనా లేక దక్షిణదిక్కు ముఖంగా పీఠపైకూర్చొని పంచపూజలు, సంకల్పము చెప్పి కాలభైరవాష్టకమును 11 సార్లు, కాలభైరవ బ్రహ్మకవచాన్ని 11 సార్లు, సుబ్రహ్మణ్య అష్టకమును గాని లేక కవచాన్ని 11 సార్లు భక్తితో పారాయణ చేయాలి. పారాయణ చేస్తున్నంత సేపు ఎర్రని నీళ్లను, దీపాలను చూస్తుండాలి. చివరన తగు నివేదనిచ్చి, ఉద్వాసన చెప్పిన, సర్వ శని, కుజ, రాహు, కేతు దోషాలు (కాటేరుతో) సహా నశిస్తవి. చివరన ఆలయంలో శివపంచాక్షరీ మంత్రంతో 11 ప్రదక్షిణలు చేయాలి. సుబ్రహ్మణ్య అష్టకము మరియు కవచము " శ్రీ సుబ్రహ్మణ్య మంత్రసిద్ధి" బుక్‌లో ఉన్నవి.

పూర్వజన్మలలోని పితృదోష, మాతృదోష, గురుదోష, కులదేవతా శాప (దోషము), దైవదోషాలను రూపుమాపే పౌర్ణమినాడు చేసే దేవీ తాంత్రిక క్రియ.

(Full Moon Thanthrika Kriya to erdicate all Courses of all Devathas)

ఈ క్రింద చెప్పబోవు దైవసంబంధమైన, పరమ తాంత్రికమైన, సులభతరమైన పూజా విధానాన్ని ఆచరించుటద్వారా సాధకులకున్న పైన హెడ్డింగ్‌లో చెప్పబడిన పితృ,మాతృ,గురు, కులదేవతా, దైవ శాపాలు, దోషాలు

నాశనమై సాధకుడు శాపవిముక్తుడై శుభప్రదమైన స్థితిలో ఉండగలడు. ఈ క్రింద చెప్పిన తాంత్రిక క్రియ చేసే ముందు 12 రోజులముందు సాధకుడు పేర 11 రోజులపాటు శివునకు ఏకాదశ రుద్రాభిషేకము చేయించుట శుభప్రదము.

తాంత్రిక క్రియకు కావలసిన వస్తువులు :-

1. పసుపు, కుంకుమ, రక్తాక్షతలు, విభూతి, గంధము,అగరొత్తులు, దీపారాధన కుంది. ఒత్తులు,అగ్గిపెట్టె,నూనె, ఒక ఆసనము, నీళ్ళు ఉద్ధరిణి, పంచపాత్ర
2. కొంచెం మందపాటి ఎరుపురంగు దారము మర్రిచెట్టుకు 108 చుట్లు వచ్చే పొడుగు కలది, మరియు చెంబుడు పసుపునీరు. ఈ పసుపునీరుని చెట్టు మొదట్లో రోజూ పోస్తుండాలి.
3. నీలిరంగు పుష్పాలు (ప్రతిరోజూ 108 కి తగ్గకుండ), ఒకటెంకాయ
4. రాగి బిళ్ల 1న్నర అంగుళాల పరిణామంతో మధ్య ఒక రంధ్రము, చుట్టూరా 9 రంధ్రాలు చేసినది.
5. జపించాల్సిన మంత్రాలు. ఒకటి 1) కాలభైరవుని దశనామావళి :-

1) ఓం నమోభగవతే మహాకాలభైరవాయ నమ:

వ్యాలోపవీతి, కవచీ, శూలీశూర:

శివప్రియ: నమోన్నమ:

2. ఓం నమోనారాయణాయ నమ: మమ మాతృ, పితృ,గురు, దైవ శాపం నివారయ నివారయ స్వాహా ॥

3. ఓం శం షం సం శాంకర్యై నమ:॥

తాంత్రిక క్రియను సాధన చేసే విధానము:-

కొంచెము కష్టతరమైన సాధన అయినను పూర్వజన్మలోని 5 రకాల దోషాలను లేకుండా చేయుటలో అద్భుతమైనది ఈ తాంత్రికక్రియ. ఒక పౌర్ణమిరోజున సాధకుడు ఈ ఉపాసనను మొదలుపెట్టి 48 రోజులపాటు చేయవలెను. స్త్రీలైన ఒక పౌర్ణమి రోజున మొదలుపెట్టి 24 రోజులు, ఆ తర్వాత వచ్చుపౌర్ణమి రోజున మొదలుపెట్టి 24 రోజులు అనగా మొత్తము 48 రోజులు ఈ ఉపాసన చేయవలెను. పౌర్ణమి రోజుకు ముందురోజున

సాధ్యమైనంతవరకు వేర్లు, ఊడలు ఎక్కువగా భూమిలో పారని మర్రిచెట్టును ఎన్నుకొని అక్కడ నీళ్లు చల్లి శుభ్రంచేసి ఉంచాలి. పౌర్ణమిరోజున సాధ్యమైనంతవరకు తెల్లవారుజామయున ఉదయం 4 గంటలకు వెళ్లి ఈ పూజా కార్యక్రమమంతయు 9గంటలలోపు పూర్తి చేసుకోవాలి. మర్రిచెట్టుమొదటి దగ్గర తూరముఖంగ కూర్చొని, దీపారాధన చేసి దీపారాధన కొండెక్కకుండ చూసుకోవాలి. అందరి దేవతలను అనగా శివుని, నారాయణుని, దుర్గామాతను, సూర్యభగవానుని, అష్టదిక్పాలక, నవగ్రహదేవతలను, కాలభైరవుని ఆవాహన చేసి, పూర్వజన్మల దోష, శాపాల పరిహారార్థం జపేకరిష్యే అని సంకల్పం చెప్పి, పైన వ్రాసినటువంటి 3 మంత్రాలతో ఒక్కొక్క మంత్రాన్నినీలిపుష్పాలతో, రక్తాక్షతలతో, తులసి, మారేడు దళాలతో అర్చన, ధ్యానాదులు చేసి నివేదనలు ఇచ్చి తదనంతరము కాలభైరవ దశనామావళితో ధ్యానం చేస్తూ, ఎర్రటిదారాన్ని చేతిలో పట్టుకొని మర్రిచెట్టు చుట్టూరా 108 సార్లు ప్రదక్షిణ చేస్తూ దారాన్ని చుట్టాలి. ఒకటి రెండు చుట్లు ఎక్కువైనా పరవాలేదు. తక్కువ మాత్రం కాకూడదు. ఆ తర్వాత మర్రిచెట్టు మొదట్లో ముందు రోజే గుంతతీసి ఉంచిన దాంట్లో భైరవ నామాలు చదువుతూ పూర్వజన్మల శాపాల దోషాలు లేకుండ చేయమని చెబుతూ పౌర్ణమిరోజున రాగిబిళ్లను, బూడ్చిపెట్టాలి. సహాయార్థం శుచిగా ఉన్న ఒక వ్యక్తిని తోడు తీసుకెళ్లాలి.

ఆ తర్వాత 48 రోజులు పూర్తియగువరకు పై విధముగా చేయాలి. పూజానంతరము ప్రతిరోజు ఏదో ఒక నివేదనను ఇవ్వాలి. ప్రతిరోజూ దారాన్ని చుట్టనవసరము లేదు. 48 రోజులు మర్రిచెట్టు దగ్గర పూజానంతరము ఇంటికి వచ్చి టీ గాని, కాఫీగాని త్రాగి, పూజా మందిరంలో కూర్చొని ఒక కాలభైరవ అష్టోత్తరాన్ని గాని లేక సహస్రనామాన్ని గాని, లేక అష్టకాన్ని గాని, లేక కాలభైరవ బ్రహ్మకవచాన్ని గాని వీలున్నన్ని సార్లు పారాయణ చేసేది. పూజ మొదలెట్టేటపుడు స్నానం చేయనవసరం లేదు. ఎందుకంటే తెల్లవారుజామున ఒకసారి స్నానం చేస్తే సరిపోద్ది. కాళ్లు చేతులు కడుగుకొని పూజలో కూర్చొంటే సరిపోద్ది. పై పారాయణ చేసేటపుడు పిడికెడు బియ్యం కుడిచేత పట్టుకొని పారాయణ చేసి, పారాయణ అనంతరం ఒక డబ్బాలో వేసి 49 వ రోజున ఇంట్లో మాత్రం పూజ చేసి, ఆ బియ్యానికి కొంచెం చక్కర కలిపి, బెల్లం పాయసం చేసి నివేదన స్వామికిచ్చి ఆ ప్రసాదాన్ని 10 మందికి పంచాలి. కుక్కలకు కూడ ఆహారంగ ఇవ్వాలి. శ్రమ అనుకోకుండ ప్రతిరోజూ కుక్కలకు ఏదో ఒక నివేదనో లేక ఏదేని ఆహారాన్నో వాటికి ఆహారంగ ఇస్తే మంచిది. గురువు సలహాతో

నియమనిష్టలతో ఈ తాంత్రికక్రియను ఆచరిస్తే పూర్వజన్మల దోషాలు, శాపాలు తొలగిపోతాయి.

ఇదే కాలంలో సూర్యునికి ఒక 5 నిమిషాలపాటు, తులసీమాతకు 5 నిమిషాలపాటు, గోవుకు నమస్కారాలు, ప్రదక్షిణలు చేస్తే మంచిది.

సర్వదుష్టగ్రహ సర్వదుష్టపీడాగ్రహ బాధా నివారణకు అనారోగ్య నివారణకు తంత్రము:-

(To anihilate the evil power and diseases and ill - health by Kalabhairava Thanthrika Kriyas.

పీడా నాశనకరమహాకాలభైరవ మంత్రములు:-

1. ఓం హ్రాం జూం భం నమో భగవతే కాలభైరవాయ మమ దేహి మే సర్వదుష్టపీడాగ్రహ సర్వఅనారోగ్యబాధా నాశనం కురు కురు స్వాహా ॥

2. ఓం హ్రాం జూం భం నమో భగవతేమహాకాలభైరవాయ కపాలి కండలి భీమో భైరవో భీమవిక్రమః వ్యాలోపవీతీ కవచి శూలి శూరః శివప్రియః మమ రక్ష రక్ష స్వాహా ॥

3. **గాయత్రీమంత్రం :-** ఓం కాలకాలాయ విద్మహే। కాలాతీతాయ ధీమహి। తన్నో కాలభైరవః ప్రచోదయాత్ స్వాహా ॥

తాంత్రిక విధానము :- సాధకుడు నిత్యము మహాకాలభైరవుని శుచి శుభ్రతలతో భక్తి శ్రద్ధలతో పూజిస్తూ ధ్యానిస్తూ ఉండాలి. ఒక రోజు ముందర సాధకుడు కొన్ని మేడి ఆకులు, ఉత్తరేణి వేర్లు,జిల్లేడవేరు (తెల్లజజిల్లేడు మరీ శ్రేష్ఠం), మామిడి, జమ్మిఆకులు, దర్భవేరు, మర్రి, రావి వేళ్లను అన్నింటిని ఒక కొత్త చిన్నపాటి మట్టి పాత్ర యందుంచి, అందులో కొంచెము ఆవునెయ్యిని,ఆవుపాలను పోసి, వీటికి బియ్యము, ముడి శెనగలు,పెసలు, గోధుమలు, నల్లనువ్వులు, ఉలవలు, మినుములు, అలచందులు, కందులు, గోమూత్రము, తెల్లఆవాలు, దర్భను, చందనము, తేనె తగుమాత్రము కలుపవలెను. ఏ వ్యక్తి అయితే అనారోగ్యముతో, గ్రహపీడతో లేక తొక్కిడి సంబంధ బాధతో బాధపడుతున్నాడో ఆ వ్యక్తి పైన వ్రాసిన మహామంత్రాలు రెండింటిని, ఒక్కొక్కటి 216 సార్లు వంతున ఆ రోజు (శనివారం) సంకల్పము చెప్పుకొని జపించాలి. జపించిన తర్వాత సంకల్పము చెప్పుకొని జపమును జలముతో పళ్లెములో అర్పణ చేయాలి. పంచపూజలు పసుపు, కుంకుమ,

జలము, సాంబ్రాణి కడ్డీలు లాంటి పూజాద్రవ్యాలతో పంచపూజ చేయాలి. ఈ క్రియను ఇంటి దగ్గరైనా చేయవచ్చు లేక రావిచెట్టు దగ్గరైనా చేయవచ్చు. జపించిన తర్వాత ఆ పాత్రను పై మంత్రాన్ని జపిస్తూ వేరే వ్యక్తి, జబ్బుపడ్డ వ్యక్తి చుట్టూరా విలోమ అనులోమ పద్ధతిలో అటు ఇటు 11 సార్లు త్రిప్పాలి. ఈ క్రియను శనివారం సాయంత్రం చేయాలి. ఆ పాత్రను తదుపరి రావిచెట్టు వ్రేళ్ల దగ్గర ముందుగా త్రవ్వి ఉన్న గుంతలో కాలభైరవ మంత్రాన్ని జపిస్తూ పాతిపెట్టవలెను. ఆ తర్వాతను మరియు ఈ క్రియ చేసే ముందు 12 రోజులు ముందు, రోగబాధకుడు పై మంత్రాన్ని ఉదయం 2 మాలలు, సాయంత్రం 2 మాలలు జపిస్తూ ఉండాలి. ఈ క్రియ చేసే ముందు వారం రోజులు నియమాలు పాటించాలి. అలాగే క్రియ చేసిన తర్వాతకూడ వారం రోజులు నియమాలు పాటించాలి. సర్వ రోగ, పీడా బాధలు నివారణగును.

శత్రుబాధలు - శత్రుపీడలు - శత్రుకుయుక్తులు- శత్రుదాడులు - శత్రుప్రయోగాల నివారణకు, నాశనానికి ఆదివారము అమావాస్యనాడు చేయవల్సిన కాలభైరవ తాంత్రిక ఉపాసన.

ఉపోద్ఘాతము:- సకల శత్రుపీడా పరిహారార్థం ఆదివారం అమావాస్యనాడు ఈ క్రింద చెప్పిన కాలభైరవ తాంత్రికోపాసనను శ్రద్ధా భక్తులతో చేసిన, సమస్త శత్రువులు నిగ్రహింపబడి, వారి శత్రుక్రియలన్నీ సాధకునిపై పనిచేయకుండ నిలచిపోవును. శత్రువులు శత్రుభావాన్ని వీడి స్నేహంగా ఉంటారు. శత్రుక్రియలు మానివేస్తారు. శత్రువులు పలాయనము చిత్తగిస్తారు. శత్రుబాధాపీడ పూర్తిగా నివారణగును. సుఖ శాంతులు నెలకొంటాయి.

కావలసిన పూజా సామాగ్రి:-

చిన్నగుమ్మడికాయ, వేపనూనె లేక ఆవనూనె, దీపారాధన ఒత్తులు రెండు, నల్లనినువ్వులు, పంచపూజ సామాగ్రి, రక్తాక్షతలు,నువ్వులు బియ్యం కలిపిన ధాన్యము, 20 గారెలు (నువ్వులు పొట్టుమినుములతో చేసిన గారెలు), మారేడుదళాలు -108, రుద్రాక్షమాలలేక నల్లని హకీక్‌మాల, ప్లేట్లు-3, చాప మొదలైనవి కావలెను.

తాంత్రిక క్రియ చేయుస్థలము:-

కాలభైరవాలయమందుగాని, శివాలయమందుగాని, శివాలయంలోని రావిచెట్టు క్రిందగాని, కాళికాలయమందుగాని, దత్తాత్రేయుని ఆలయమందుగాని

ఈ తాంత్రిక పూజను గురువు సలహా సహకారాలతో దిగ్విజయముగా చేయవలెను. రాత్రిపూట చేస్తే శుభము. లేనపుడు పగలు అయినా చేయవచ్చు. కుజహోరాలో మొదలు పెడితే శుభము.

నివేదనలు :-

అవసర నివేదనకు టెంకాయ, మహా నివేదనకు నల్లనువ్వుల పొట్టుమినుములతో చేసిన చిట్టిగారెలు 20 కావలెను. శక్తి ఉంటే [illegible] పాయసము ఇవ్వవచ్చు.

ఉపాసన విధానము: మహామంత్రము:-

మహామంత్రము :- " ఓం హ్రీం వం వటుకాయ అపదోద్ధారణాయ సర్వశత్రునాశనాయ వటుకాయ వం హ్రీం ఓం స్వాహా "॥

భైరవ గాయత్రీ మంత్రములు: -

1. " ఓం దిగంబరాయ విద్మహే । శూలహస్తాయ ధీమహి।
   తన్నో భైరవ: ప్రచోదయాత్ " ॥
2. ఓం కాలకాలాయ విద్మహే । కాలాతీతాయ ధీమహి ।
   తన్నో కాలభైరవ: ప్రచోదయాత్॥

ఆదివారం అమావాస్యనాడు శుభముహూర్తమున అమావాస్య ఉన్న సమయాన సంభారాలన్నీ సమకూర్చుకొని చిన్న ఆశనముపై కూర్చొండి, ఒక చిన్నపాటి గుమ్మడికాయను తెచ్చి, లోపల గుజ్జును తీసివేసి, లోపల నల్లనువ్వులను కొన్ని పోసి, వేపనూనె గాని లేక ఆవనూనెనుగాని తగుమాత్రంగా పోసి నలుపు, తెలుపు,ఎరుపు దారాలతో పేనిన రెండు ఒత్తులను గుమ్మడికాయ యందు నూనెతో తడిపి వేసి వెలిగించవలెను. గుమ్మడికాయ క్రిందకూడ కొన్ని నువ్వులు పోయాలి. పంచపూజలతో కాలభైరవుని అష్టోత్తరంతో పూజించాలి. సమయమున్న రక్తాక్షతలతోగాని, మారేడు దళాలతోగాని, నువ్వులు బియ్యము మిశ్రమ ధాన్యంతోనైనా పూజించాలి. అవసరనివేదనగ టెంకాయ ఇవ్వవచ్చును. ఒత్తులదీపాలు కొండెక్కకుండ చూస్తుండాలి.

అష్టోత్తర పూజానంతరము మహా సంకల్పముగాని, లఘు సంకల్పమునిగా చెప్పి, పై మహామంత్రముతో 21 మాలల జపము (2268 సార్లు జపము చేయాలి) చేసి, గంగాజలంతో అర్పణ చేయాలి. పూజకు ఉ ద్వాసన చెప్పి. మంత్రజలమును తీర్థంగాను, మహానివేదనను ప్రసాదంగ కొన్ని తీసుకోవాలి. కొన్ని గారెలను భద్రపరచి, కుక్కలకు ఆహారంగ ఇవ్వాలి. ఆఖరికి కాళ్ళు చేతులు కడుగుకొని ఇంటికి రావాలి. సమయమున్న 27 సార్లు కాలభైరవ

గాయత్రీని కూడ చేయవలెను. జపానంతరము సమయమున్న కాలభైరవ అష్టకాన్ని 8సార్లు, అలాగే బ్రహ్మ కవచాన్ని 8 సార్లు పారాయణ చేసి జలంతో పారాయణ ఫలితాన్ని అర్పణ చేయాలి. పూజానంతరము భగవంతునికి ఉద్వాసన పలికి కాళ్ళు చేతులు కడుగుకొని ఇంటికి పోవలెను.

సర్వ ఆపదలను సర్వరోగాలను పారద్రోలే కాలభైరవాష్టమినాడుచేయాల్సిన మిరియాల కాలభైరవ దీప తాంత్రికక్రియ

(The Bullet Proof to Protect from all problems and Thanthrik Rituals)

ఈ క్రింద చెప్పబోవు సర్వదరిద్రాలను, శత్రుబాధలను, అనారోగ్యాలను పారద్రోలు ఒక కాలభైరవ మిరియాల తాంత్రిక క్రియను కాలభైరవాష్టమి రోజున కాలభైరవ స్వామిముందు (దేవాలయంలో మాత్రము) చేసిన సర్వబాధలు మటుమాయమగును. ఈ క్రియను కాలభైరవాష్టమి రోజునుంచి గాని లేదా ఏదేని అష్టమినాడైన ప్రారంభించి 8 అష్టమి దినాలుగాని 11 అష్టమి దినాలుగాని ఆచరించిన సర్వబాధలు, దరిద్రాలు ఉపశమిస్తవి.

తాంత్రిక క్రియకు కావల్సిన వస్తువులు:-

1. 10 లేక 22 మిరియాలు.
2. 2 కొత్త తెల్లని లేక నల్లని (ఒత్తికి సరిపోయేది) చతురస్రపు గుడ్డలు.
3. నువ్వుల నూనె, 4 మట్టి ప్రమిదలు.
4. ఎరుపురంగు పుష్పాలు, కొబ్బరిముక్కలు బెల్లము.
5. సునకానికి ఏదైన ఒక ఆహారము (గారెలు లేక చక్కెర పొంగలి)
6. భైరవుని ధ్యానించే ఒక మంత్రము:-

మంత్రము :- ఓం హ్రీం వం వుటకాయ ఆపదుద్ధారణాయ కురు కురు వటుకాయ వం హ్రీం ఓం స్వాహా॥

తాంత్రిక క్రియ చేయు విధానము :-

పై విషయవస్తువులను సేకరించి పెట్టుకొని ఒక రోజు ముందు రాత్రి 4 లేక 5 అంగుళాల చతురస్రపు గుడ్డలను రెండింటిని తీసుకొని ఒక్కొక్క గుడ్డలో 5వ వంతున లేక 11 వంతున మిరియాలు వేసి ఒత్తిలాగ మడచి చుట్టి మంచి ఒత్తిలాగ చేసి ప్రమిదలు రెండింటిలో రెండు ఒత్తులు వేసి ఉంచి రాత్రంతా నానాచాలి. తెల్లవారితే అష్టమితిథిగాని లేక మంగళవారము రాహుకాలంలో గాని, శనివారం రాహు కాలంలో గాని కాలభైరవ దేవాలయంనకు (శివాలయంలో భైరవునకైనాసరే) వెళ్లి దీపాలు వెలిగించి

కాలభైరవుని ముందు పెట్టి నమస్కరించాలి. ఒకవేళ కాలభైరవుని విగ్రహము శివాలయంలో లేనపుడు కాలభైరవుని పటము తీసుకెళ్లి శివాలయంలో ఎక్కడైనా అనువైనచోటు ఈ క్రియను నిర్వహించవచ్చు. భైరవుని పంచపూజలొనర్చి సంకల్పము చెప్పుకొని పైన ఇవ్వబడిన వటుకభైరవ మహామంత్రమును కనిష్టముగ 3 మాలలు గరిష్టంగ 5 మాలలు ధ్యానము చేసి, ధ్యానఫలితాన్ని గంగాజలంతో అర్పణ చేయాలి. తర్వాత కాలభైరవాష్టకాన్ని 3 సార్లుగాని 8 సార్లు గాని పారాయణచేసి, స్వామికి కొబ్బరిముక్కలు బెల్లం నైవేద్యాన్ని నివేదించాలి. స్వామి పాదాల ముందుగాని లేక పార్వతీదేవి పాదాల ముందు గాని ఎర్రనిపూలు సమర్పించాలి. ఆ రోజునే కుక్కలకు ఆహారాన్ని శక్తిమేరకు అందించాలి. ఇలా 8 లేక 11 వారాలు చేసిన సర్వ ఆపదలు, బాధలు నివారణగును. మంత్రార్పణ చేసిన జలాన్ని, స్వామికి ఇచ్చిన నివేదనను స్వీకరించాలి.

కాలభైరవగాయత్రీ మంత్రము:-

ఓం కాలకాలాయ విద్మహే ।
కాలాతీతాయ ధీమహి ।
తన్నో కాలభైరవ: ప్రచోదయాత్ స్వాహా ॥ (మూలమంత్రమును జపం చేసిన తర్వాత ఒక 27 సార్లు ఈ గాయత్రీ మంత్రమును ధ్యానము చేయాలి.

సర్వబాధలను నివారించే అమావాస్యతాంత్రిక శ్రీ కాలభైరవార్చన

(The Bullet Proof Jocket to Protect and remove all Problems and difficulties by doing Amaavasya Kalabhairava Thanthrika Pooja)

ఈ క్రింద చెప్పబోవు ప్రతి అమావాస్యనాడు లేక కొన్ని అమావాస్యల నాడు కాలభైరవుని అర్చించే ఈ విధానము వల్ల అద్భుతఫలితాలు కల్గుతాయి. శక్తిమేరకు ప్రతి అమావాశ్యనాడు ఈ తాంత్రిక సులభతర పూజా విధానాన్ని ఇంట్లో ఆచరించే కుటుంబానికి లేక వ్యక్తులకు ఎదురయ్యే చాలా సమస్యలు నివారింపబడతాయి. దుష్టగ్రహాలు దరిచేరవు. నరఘోష నరదృష్టి ఉండదు. ఇదే అమావాశ్య రోజులో రాత్రి 8గంటలకు ఇంట్లో దశాంగదూపము వేయవలె. దశాంగదూపమును గూర్చి ఈ పుస్తకంలో చాలా చోట్ల విపులంగా వ్రాయబడి ఉన్నది. కావున అమావాస్యలలో కొన్ని అమావశ్యలైనా వరుసగా ఆచరించిన చెడులు తొలగిపోయి శుభాలుకలుగుతాయి.

తాంత్రిక క్రియకు కావల్సిన వస్తువులు

1. దేవతారాధన పంచపూజ కవసరమైన సామాగ్రి.
2. చిన్న గుమ్మడికాయ.

3. నివేదన ఏదైనాసరే (గారెలు మరియు చక్కెర పాయసం)
4. కాలభైరవాష్టకము (11 లేక 18 లేక 27 సార్లు పారాయణ చేయాలి).
5. కాలభైరవ మంత్రము:-

ఓం హ్రాం జూం భం కాలభైరవాయ
ఆపదోద్ధారణాయ సంకష్టనాశాయ స్వాహా ॥


6. గాయత్రి మంత్రం:-

ఓం కాలకాలాయ విద్మహే। కాలాతీతాయ ధీమహి ।
తన్నో కాలభైరవ: ప్రచోదయాత్ స్వాహా॥

తాంత్రిక పూజా విధానము :-

నిత్యము కాలభైరవుని ఆరాదించువారికి, లేదా ఏదేవతనైనా నిత్యము ఆరాధించు వారికీ పూజా విధానము అతి సులవైనదిగ కన్పిస్తుంది. అమావాశ్యనాడు సాధకుడు శుచియై శక్తి ఉంటే నల్లని గుడ్డలు ధరించి లేనిఎడల ఏ వస్త్రములైనా సరే, కాలభైరవస్వామి ఫోటోకు ఎర్రనిపుష్పమాలను అలంకరింప జేసుకొని, పంచపూజలొనరించి, మొదటగా ఎర్రనిపూలతోగాని, రక్తాక్షతలతోగాని, లేక నల్లనువ్వులు బియ్యము మిశ్రమ ధాన్యముతోగాని కాలభైరవ అష్టోత్తరమును పారాయణ చేయాలి. దీపారాధనకు రోజూ వెలిగించే కుందులు వాడరాదు. పూజకుముందే చిన్నపాటి గుమ్మడికాయను రెండుభాగాలుగా మద్యకు ఖండించి, గుజ్జును శుభ్రంగ తీసివేసి,లోపల పసుపును పూసి, రెండు చిప్పలపైన పసుపువ్రాసి, కుంకుమ బొట్లు పెట్టి, లావుపాటి ఒత్తులను రెండు చిప్పలో ఉంచి నువ్వులనూనెను తగినంత పోసి ఆరాధన చేయాలి. కాలభైరవ అష్టోత్తర శతనామావళి పూజ అనంతరము, కాలభైరవాష్టకాన్ని 8 లేక 11 లేక 18 లేక 27 సార్లు భక్తితో పారాయణ చేసి, తర్వాత కాలభైరవ బ్రహ్మాకవచాన్ని 3 మార్లు పారాయణ చేయాలి. చివరన పైన ఇవ్వబడిన కాలభైరవ మంత్రాన్ని అతితక్కువగ 216 సార్లు, గరిష్టంగ 5 మాలలు జపించి గంగాజలంతో అర్పణచేసి, తీర్థమును చిరన స్వీకరించాలి. కాలభైరవగాయత్రీనికూడ 27 సార్లు ధ్యానించాలి. స్వామిఫోటోకు నువ్వులు పొట్టు మీనుములతో చేసిన గారెలదండను వేయాలి. ఒక 19 గారెలను నివేదన ఇవ్వాలి. నివేదన ఇచ్చిన గారెలను, ఇంకేదైనా ప్రసాదాన్ని కుక్కలకు ఇతరులకు నివేదనను పంచాలి. శక్తియున్న గారెల దండనుఒకకుక్క మెడలో వేయాలి. రాత్రికి దశాంగ దూపమును రాత్రి 8 గం.లకు ఇంటిల్లపాది వేయాలి. అన్నినెగిటివ్ పవర్స్ నశిస్తాయి.





సర్వజనార్షణమహాకాలభైరవ మహామంత్రము

(Massive Attractive Powerful Kalabhairava Mahamanthra)

మూలమంత్రము :-

"ఓం హ్రీం నమో కాలభైరవాయ ఘనఖడ్గ శూలధరాయ పుష్పమాలాలంకృతదేహాయ యోగినీ సంగమాయ నేత్రవారణ చంచలాయ, భూతనాథాయ హ్రీం హ్రీం క్లీం క్లీం సభాదృశ్యకరాయ ప్రజాదృశ్యకరాయ క్రాంక్రోం సర్వజనార్షణాయ ర: ర: సభాస్తంభనం కురు కురు హ్రీం ఓం నమ: " ॥

కాలభైరవ గాయత్రి మంత్రము:-

" ఓం దిగంబరాయ విద్మహే। శూలహస్తాయ ధీమహి।
తన్నో భైరవ: ప్రచోదయాత్ "॥

2. " ఓం కాలకాలాయ విద్మహే ।
కాలాతీతాయ ధీమహి ।
తన్నో కాలభైరవ: ప్రచోదయాత్॥

విధి విధానము:-


ఆదివారమునాడు గాని మంగళవారము నాడుగాని, కాలభైరవాష్టమినాడు గాని లేక ఏ పర్వదినాన్నైనా గాని శుచీభూతులై నదీతీరమునందు ఈ మంత్రమును 11 వేల పర్యాయములు జపించవలెను. మంత్ర శుద్ధి యగును. అవసర సమయాలలో చిటికెడు చితాభస్మమును ఈ మంత్రముతో 21 మార్లు అభిమంత్రించి.సభయందు ఊదినయెడలసభలో నున్న వారెల్లరూ సమ్మోహనము కాగలరు. కాలభైరవ గాయత్రీ మంత్రమునుకూడ 108 సార్లు ధ్యానం చేయగలరు.

గృహఛిద్రనివారణ గృహఉపద్రవ నివారణ మహాకాలభైరవ మహామంత్రము

(The Bullet Proof Jocket to remove all Household negative distrubances by Lord Kalabhairava)

ఓం హరాం జూం భం నమో భగవతే మహాకాలభైరవాయ మహాబల ప్రచండ ప్రతాపమహావీర కాలభైరవాయ భూతప్రేత పిశాచ శాఖినీ ఢాకీ యక్షిణీ పూతనా మహామారీ సకలవిఘ్న నివారణాయ సంకష్టనాశాయ సకలశత్రు సంహారణాయ సకల గృహఛిద్ర నివారణాయ సకల గృహ ఉపద్రవ నివారణాయ స్వాహా ॥





మహాకాలభైరవ గాయత్రీ మంత్రము:-

ఓం దిగంబరాయ విద్మహే। శూలహస్తాయ ధీమహి ।
తన్నోభైరవ: ప్రచోదయాత్ స్వాహా॥ (నిత్యము ఈ గాయత్రీమంత్రాన్ని 27 సార్లు ధ్యానించాలి).

కాలభైరవాష్టకము :- ఉపాసన చేస్తున్నంత కాలము నిత్యము ఉదయం కాలభైరవాష్టకాన్ని 8 సార్లు, సాయంత్రం 8 సార్లుభక్తి శ్రద్ధలతో పారాయణ చేయాలి. ఈ అష్టకము ఈ పుస్తకముందు ఉన్నది.

పైన వ్రాసి ఉన్న గృహచ్ఛిద్ర నివారణ మంత్రాన్ని జపించలేనివారు ఈ క్రింది మంత్రాన్ని జపించగలరు.

మహామంత్రం :- ఓం హరాం జూం భం మహాకాలభైరవాయ గృహచ్ఛిద్ర నివారణాయ, గృహ ఉపద్రవ నివారణాయ స్వాహా ॥

గృహచ్ఛిద్ర గృహఉపద్రవ నివారణకు ఉపాసనా విధానము :: గృహచ్ఛిద్ర నివారణకు సాధకులు నిత్యము పై 2 మంత్రములలో నేదైనను ఒక దానిని తీసుకొని నిత్యము మొదటి మంత్రమును అయితే 4 మాలలు, రెండవ మంత్రమైతే 7 మాలలు వంతున 48 రోజులు ధ్యానించి 49వ రోజున శివునకు ఏకాదశరుద్రాభిషేకము చేసి, 9 గ్రహాలకు పూజ చేయించి, 9 నవగ్రహ ధాన్యాలను దానం ఇస్తే గృహచ్ఛిద్రబాధలు తొలగిపోతాయి. రాత్రిపూటకూడ ధ్యానం చేయాలి.

పూజ లేక ఉపాసనకు సంబంధిచి ఇతర విషయాలకు, నివేదనలకు గాను, మంచిరోజు కాలము నిర్ణయానికి గాను, దశాంగధూప నిర్ణయానికి గాను చూడవలసి ఈ పుస్తకములోని విభాగము. :: ఈ పుస్తకంలో మొదట్లో ఉన్న "స్వర్ణాకర్షణ భైరవుడు - ఉపాసన 1 " లోని విషయాన్ని చూచి ఆచరించగలరు. ఇది భక్తులకొరకు సూచన. గురువు పర్యవేక్షణలో, వారి సలహాతో ఉపాసన ఆచరించదగును. నియమాలన్ని పాటించితీరవలె.

ఉద్యోగ సాధనా ప్రక్రియలో వినూత్న ప్రయత్న ప్రయోగం

(కాలభైరవకృపతో)

(The new expiriment Trails in getting employment & Livelyhood)

ఉద్యోగ సాధనలో ఇప్పుడు ఇక్కడ వ్రాస్తున్న విషయము ఒక ప్రత్యేక ప్రయత్న సాధనా మార్గంగ చెప్పవచ్చు. ఇప్పుడు ఇక్కడ వ్రాస్తున్న ఈ విషయ పేజీకి తర్వాత పేజీలలో ఉద్యోగము పొందే కాలభైరవ మహామంత్రాలు దగ్గర

ద్గరగా 13 మంత్రాలు అందించడమైనదని రచన సంకలన కర్తయైన నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఉద్యోగ సంబంధ మహామంత్రాలతో ఇన్ని మహామంత్రాలు ఇదివరకెవ్వరూ ఇవ్వలేదనే నేను భావిస్తున్నాను. ముందు పేజీలో ఉన్న ఉద్యోగ సంబంధ 13 మంత్రాలు, వాటి ఉపాసనా విధానమును ఆయా పేజీలలో సవివరంగా తెలియజేయడమైనది. అయిననూ ఒక అద్భుతమైన సులభతరమైన ఒక వినూత్న ఉద్యోగము పొందే దైవిక క్రియను ఇక్కడ తెలియజేస్తున్నాను. ముందు పేజీలలో ఉన్న 13 మంత్రాలు కూడ ఇక్కడ వ్రాయబడే విధానంతో తప్పక ఆచరించగలరు. తప్పక ఉద్యోగము లభిస్తుంది. పై మంత్రాలను నియమిత 48 లేక 96 రోజులు ధ్యానించిన లేక ప్రదక్షిణలు చేసిన తర్వాత ఈ క్రింద చెప్పబడిన విధముగా హోమాదులు ఈ వినూత్న పద్ధతిలో ఆచరించి శుభఫలితములను పొందగలరు.

ఉద్యోగసాధనకు మార్గము

1008 మారేడు దళాలపై ఎర్ర చందనంతో "హ్రీం" కారం నేరేడు పుల్లతో వ్రాసి "ఓం ఐం హ్రీం శ్రీం రాజరాజేశ్వర్యై రాజమాతంగ్యై రాజ్యసామ్రాజ్య మహాసామ్రాజ్య శాలిన్యై నమః" మంత్రంతో నిష్ఠగ నియమాలతో 48 రోజులు పూజించి 49వ రోజు 1008 మారేడు దళాలతోను, తులసి, నేరేడు, వేప, తెల్లనువ్వులు, నవధాన్యాలు, త్రిఫలాలు, త్రిదళము, రావి మొదలగు సమిధలతో 1008 సార్లు హోమం, 108 సార్లు తర్పణం తగినంతమందికి అన్నసంతర్పణ చేసిన ఉద్యోగము తప్పక లభించును. ఎర్రచందనం తడిపి హ్రీంకారాన్ని వ్రాయాలి.

పైన వ్రాసిన విధంగానే రెండవలైనులో వ్రాసిన మంత్రం స్థానంలో 13 రకాల కాలభైరవ మంత్రాలలో దేనినైనను ఒక మహామంత్రముతో

'హ్రీం' కారము వ్రాసిన మారేడు దళాలతో పూజించాలి. చిట్టచివరిరోజైన 49వ రోజును పైన వ్రాసిన హోమమును, తర్పణము, మార్జనము, అన్నసంతర్పణ గావించి, మరుసటిరోజు కాలభైరవ దేవతా స్వయంభూ దివ్యక్షేత్రాన గాని లేక శ్రీశైలము, వేములవాడలాంటి స్వయంభూ శివశక్తి దివ్యక్షేత్రానగాని నిద్ర, దర్శనము గావించిన, ఆ కాలభైరవ, భగవానుడు సాధకునకు ఉద్యోగము పొందే భాగ్యాన్ని కలిగిస్తాడు. ఈ 48 రోజుల్లో వచ్చు ఆదివారాలలోఉదయము గాని, లేక సాయంత్రం గాని నవగ్రహాల దగ్గర దీపారాధన చేడసి, నవగ్రహ శ్లోకంతో 108 ప్రదక్షిణలు తప్పక చేసేది. చివరి ఆదివారాన 9 గ్రహాలకు 9రకాల ధాన్యాలను దానంగ ఇప్పించేది.

ఉద్యోగ చింతిత ఉద్యోగలాభకర శ్రీ మహా కాలభైరవ దేవతా మంత్రము

దేవతా మంత్రము:- (Job Oriented Bhairava Vupasana)

మంత్రము:- ఓం హ్రాం జూం భం నమోభగవతే కాలభైరవాయ పరిపాలక స్వరూపాయ కలిదోష నివారణాయ మమ చింతిత ఫలం దేహి దేహి । ఉద్యోగం మే సాధయ సాధయ క్లీం క్లీం హుం ఫట్ స్వాహా ॥

ఉపాసనా సాధన క్రమము :- ఉద్యోగార్థులైనవారు తమ జాతక చక్రం వేయించి జ్యోతిష్యుని సంప్రదించి జాతకంలో 10వ స్థానాధిపతి, 10వ స్థానంలో ఉన్న గ్రహము, అలాగే 2, 11 స్థానాల గూర్చి విచారించి, రవిబలాన్ని సరిచూసుకొని, లోపాలను సరిదిద్దుకొనుటకు శక్తి ఉన్న బలహీనగ్రహాలకు ఇతరులచేత జపము చేయించేది. నవగ్రహాల దగ్గర దీపారాధన చేసి, బలహీనగ్రహాలకు ఒక్కొక్క రోజున పంతులుతో పూజాదికాలు చేయిస్తే సరిపోద్ది. ధానాలు కూడా ఇచ్చేది.

దేవతా మందిరం చుట్టూరా సమంత్రపూర్వక ప్రదక్షిణలు :-

ప్రస్తుతముపై ఉద్యోగ సాధనకర మంత్ర ఉపాసనాన్ని గూర్చి ఇక్కడ తెలుపడమైనది.

పై ఉద్యోగ సాధనా ఉపాసనాన్ని రెండు విధాలుగా చేయవచ్చు.

ఇంటిదగ్గర ధ్యానము జపము చేయలేని వారు శివాలయంలో మాత్రము రెండు మండలాలు అనగా 96 రోజులపాటు చేతిలో మిరియాల మూటను చేతబట్టి ప్రతి రోజూ 108 ప్రదక్షిణలు చేయాలి. ప్రదక్షిణలు పై మంత్రాన్ని ధ్యానిస్తూ భక్తితో తిరగాలి. తిరుగుతున్నపుడు జమ్మిచెట్టును శనివారం తాకరాదు. రావిచెట్టును ఒక్క శనివారం తాకవచ్చు. ఇతర వారాల్లో త్రాకరాదు. తాకిన దోషము కలుగుతుంది. ఇలా గరిష్టంగా 96 రోజులు లేక కనీసము తక్కువగా 48 లేక 72 దినాలు ప్రదక్షిణలు తిరగాలి. ఈ 96 రోజుల కాలంలో వచ్చు ఆదివారాలలో ఉదయం గాని లేక సాయంత్రం గాని నవగ్రహాల దగ్గర దీపారాధన (రవి గ్రహము దగ్గర) చేసి 108 ప్రదక్షిణలు " ఓం ఆదిత్యాయచ .... కేతవే నమ: " శ్లోకంతో తిరగాలి. 9 రకాల ధాన్యాలు దానాలు ఇవ్వాలి. 97 వ రోజున శివునకు ఏకాదశ రుద్రాభిషేకం మరియు తాను ప్రదక్షిణ చేసిన మంత్రమును 504 సార్లు గోమూత్రము, దేవతా సమిధలతో హోమము, తర్పణము, మార్జనము, అన్న సంతర్పణ చేసేది. 98 వరోజున శ్రీశైలదర్శనము నిద్ర గావించిన ఉద్యోగసాధన సఫలీకృతమగును. ఈ కాలములో నిత్యము కుక్కలకు ఏదో ఒక ఆహారాన్ని అందించాలి. శివునికి ఒక్కమారేడు దళాన్ని

గాని లేక తమలపాకులుగాని సమర్పించేది. అమ్మవార్కి ప్రతి ఆదివారము లేక శుక్రవారమునాడు ఎర్రని పూలను ఇచ్చేది. ఇంటిద్దర నిత్యము దీపారాధన చేయాలి. హోమానికి, నివేదనలకు సంబంధించి, మంచి కాల నిర్ణయానికి సంబంధించి ఇతర మంత్రాల క్రింద ఇచ్చిన ఉపాసనా విధానాలను చదివేది. గృహంలోగాని, లేక గుడిలోగాని ఉపాసన లేక ప్రదక్షిణలు పూర్తి అయిన తర్వాత కాలభైరవ కవచాన్ని 3సార్లు, అలాగే కాలభైరవాష్టకాన్ని 8 సార్లు పారాయణ చేయాలి.

గృహంలో చేయదగు దేవతా ఉపాసన:-

అలాగే ఇంట్లో జపధ్యానాదులు చేయువారు సుచీభూతులై దీపారాధన, పంచపూజలు, నివేదనలతోటి పై మంత్రమును ఉదయం 1008 సార్లు సాయంత్రం 504 సార్లు జపించాలి. మిరియాలు స్టీలుగిన్నెలో ఉంచుకొని పిడికిట బిట్టి ధ్యానించాలి. నిత్యము కాలభైరవుని తమలపాకులతో గాని, మారేడాకులతోగాని, బియ్యము నువ్వులు కలిపిన మిశ్రమదాన్యంతో గాని రక్తాక్షతలతోగాని స్వామి అష్టోత్తర శతనామావళి పూజ చేయాలి. ఎర్రనిపూలతో గాని లేక ఏ పూలతోనైనా గాని స్వామి నర్చించాలి. అష్టమి మరియు పర్వదినాలలో నిమ్మకాయలదండను గాని లేక తమలపాకుల దండను గాని స్వామికి వేసేది. నిత్యము ఇంట్లో ఏదైనా ఒక నివేదనను అది టెంకాయగాని, చిట్టిగారెలు, బ్రాంది, నువ్వులపిండి, పోపుపెట్టిన గుగ్గిళ్లు, నువ్వులు, మిరియాలు కలిసిన పాలన్నం లేక పెరుగన్నము, తేనె, నల్లద్రాక్ష, నిమ్మకాయలు కుంకుమ అద్దిన దొప్పలు, పాయాసము, పొంగలి, ఉడికిన మాంసము, గుడ్లు, మొదలగు వానిలో ఏదో ఒక దానిని ఇవ్వాలి. నివేదన ఇచ్చిన పదార్థాలలో కొంతభాగాన్ని రోజూ కుక్కలకు ఆహారంగ ఇవ్వాలి. ఒక అష్టమిరోజున గారెలదండను కుక్క మెడలో వేయాలి. నివేదనను మధ్యాహ్నం ఇస్తే మంచిది.

మిగిలిన విషయాలు అనగా శివాభిషేకం, హోమాదులు మొదలైన వాటికి పైన వ్రాసిన విధంగ ఆచరించేది. హోమ సమిధలకు, నివేదనలకు సంబందించి, మంచిరోజులు నిర్ణయానికి సంబందించి దశాంగ దూపముగూర్చి ఈ పుస్తకంలోని "స్వర్ణాకర్షణ భైరవుడు । ఉపాసన - మరియు -1 " విభాగంలో క్రింద వ్రాసిన విషయాలను చూచి భక్తులు ఆచరించేది. నియమాలన్నింటిని గురువు సలహాతో ఆచరించేది. గురువు పర్యవేక్షణ, సహాయసహకారాలతో ఉపాసన చేసేది. భక్తి శ్రద్ధలకులోటు రాకూడదు. ఇలా ఉపాసన చేసిన కోరుకున్న ఉద్యోగము లభిస్తుంది. జీవనోపాధికి ఎటువంటి లోటుండదు.

గాయత్రి: - ఓం దిగంగబరాయ విద్మహే ॥ శూలహస్తాయ ధీమహి ।
తన్నో భైరవ: ప్రచోదయాత్ ॥

(శక్తిమేరకు కనీసము 54 సార్లు గాని లేక 27 సార్లుగాని కాలభైరవ గాయత్రీ మంత్రాన్ని జపించాలి. జలంతో అర్పణ గావించాలి. కాలభైరవ గాయత్రీ మంత్రాన్ని జపించాలి. జలంతో అర్పణగావించాలి. శక్తియున్న బ్రహ్మకవచాన్ని, కాలభైరవాష్టకాన్ని 3 సార్లు పారాయణ చేయాలి.

ఉద్యోగ చింతిత ఉద్యోగలాభకర శ్రీమహాకాలభైరవ మహామంత్రము:-

(Job Oriented Bhairava Vupasana)

మూలమంత్రము:-

ఓం ఐం హ్రీం శ్రీం క్లీం హ్రీం హ్రీం హ్రాం మహాకాలభైరవాయ
దారిద్ర్యాపహారకాయ సర్వరక్షాకరాయ
శత్రుసంహారణాయ సకలైశ్వర్యప్రదాయ
మమ చింతిత ఫలం దేహి దేహి కలిదోష
నివారణాయ హ్రీం క్లీం శ్రీం ఉద్యోగం మే
సాధయ సాధయ క్లీం క్లీం హ్రీం హుంఫట్ స్వాహా ।

కాలభైరవ గాయత్రీ మంత్రం:-

" ఓం దిగంబరాయ విద్మహే।
శూలహస్తాయ ధీమహి ॥
తన్నో భైరవ: ప్రచోదయాత్" ॥

2. ఓం కాలకాలాయ విద్మహే। కాలాతీతాయ ధీమహి ॥
తన్నో కాలభైరవ: ప్రచోదయాత్ స్వాహా॥

ఉపాసనా విధానము:- ఉపాసనా విధానము కొరకు

భగవత్భక్తులు నిత్యము 1008 చొప్పున 48 లేక 72 లే 96 రోజులు మిరియాలు చేతబట్టి జపించి చివరిరోజున శివాలయం దర్శించిన కోరిన ఉద్యోగం లభించును.

మంత్రోపాసన ప్రయోజనము:-

ఈ మంత్ర ఉపాసనవల్ల సాధకులకు జీవనోపాధి లభిస్తుంది. కోరుకున్న ఉద్యోగము లభిస్తుంది. ఉద్యోగము లభిస్తుంది. ఉద్యోగ సాధనకు ప్రయత్నించే సాధకులు పరీక్షలకు ప్రిపేర్ అయ్యే సందర్భాలలో నిత్యము కనీసము 54 లేక

81 లేక108 సార్లు జపించాలి. అలాగే ఇంటర్వ్యూకి వెళ్లేటప్పుడు కూడ ఈ మంత్రాన్ని జపం చేస్తుండాలి. ఇంటర్వ్యూ లేక లిఖిత పరీక్షల హాలుల్లోకి పోయేంతవరకు జపిస్తూ ఉండాలి. శక్తి మేరకు కాలభైరవ గాయత్రీ మంత్రాన్ని కూడ జపించాలి. మిరియాలు చేతబట్టి ధ్యానము చేస్తే శీఘ్ర ఫలితముంటుంది. రోజూ చేతబట్టి మంత్రించే మిరియాలను ప్రతిరోజు ఒక 3 మిరియాలను చక్కెరలో కలిపి తినాలి. ఉపాసన అయిపోయిన తర్వాత కూడ మంత్రించిన మిరియాలను రోజూ ఒక మూడింటిని కొంచెము చక్కెరతో కలిపి తినాలి. ఆ తినేటప్పుడు " ఓం భం కాలభైరవాయ నమః " అని 11 సార్లు ధ్యానించి తినాలి. ఉపాసన చేయుకాలంలో ఒక శనివారం నుండి మొదలు పెట్టి 40 రోజులుపాటు ఆవుకు ప్రతిరోజు బెల్లం పెట్టిన ఉద్యోగలాభము కల్గును.

నివేదనలు, హోమాదులు మరియు ఇతర అన్ని విషయాలకు సంబంధించి " స్వర్ణాకర్షణ భైరవుడు - 1" విభాగంలోని విషయాలను చదివి వాటిని తూ చా తప్పక ఆచరించాగలరు. శక్తియున్న సాధకుడు ఉపాసనలో భాగంగ బ్రహ్మకవచమును 3 సార్లు, కాలభైరవాష్టకాన్ని 3 సార్లు పారాయణ చేయాలి. ఉపాసనా కాలంలో గురుపు సలహా సహకారాలతో నియమాలన్నీ ఆచరించి సత్ఫలితాలను పొందగలరు.

సలక్షణమైన మంచి ఉద్యోగ సాధనకర శ్రీమహాకాలభైరవ మహామంత్రము :-

(Job Oriented Bhairava Vupaasana)

ఉద్యోగ సాధనకర మహామంత్రము:-

" ఓం హ్రీం వం వటుకాయ ఆపదోద్ధారణాయ కురు కురు వటుకాయ వం హ్రీం ఓం ఉద్యోగం మే శీఘ్రం సాధయ సాధయ దేహి దేహి స్వాహా" ॥

భైరవ గాయత్రీ మంత్రము:-

1. ఓం దిగంబరాయ విద్మహే । శూలహస్తాయ ధీమహి ।
   తన్నో భైరవః ప్రచోదయాత్॥
2. ఓం కాలకాలాయ విద్మహే । కాలాతీతాయ ధీమహి।
   తన్నో కాలభైరవ ప్రచోదయాత్స్వాహా ॥

మహామంత్ర ఉపాసనా విధానము:-

నోట్: పై మహామంత్ర ఉపాసనా విధానము కొరకు :-

మంత్రోపాసన ప్రయోజనము:-

ఈ కాలభైరవ ఉద్యోగ సాధనకర మహామంత్ర సాధనవల్ల సాధకులకు శుభాహితకరమైన మంచి ఉద్యోగము లభిస్తుంది. ఉద్యోగము కోసము సంతతము ప్రయత్నిస్తూ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు రోజూ 1గంట కేటాయించి నియమ నిష్టలతో కాలభైరవస్వామిని పై మహామంత్రమును ధ్యానించవలెను. ఇంటర్వ్యూకి వెళ్లి పరీక్షా ఫలితాలు వచ్చేంతవరకు 90 శాతం కాలము ఉద్యోగ విద్యను అభ్యసించడానికి, పది శాతం కాలము మంత్ర ధ్యానానికి కేటాయించాలి. ఉద్యోగం వచ్చే రోజువరకు ధ్యానిస్తూ ఉండాలి. మిరియాలు చేతబట్టి ధ్యానిస్తే శీఘ్రఫలితముంటుంది. రోజూ మంత్రిస్తున్న మిరియాలను సాధనకాలంలో కూడ రెండు లేక మూడు మిరియాలను కొంచెము చక్కెరతో కలిపి తింటూండాలి. తర్వాత కూడ తినాలి. ఈ ఉపాసన కాలములో సరస్వతీ మాతకు, మేధా దక్షిణామూర్తికి, హయగ్రీవ భగవానునికి పదే పదే నమస్కరించాలి.

ఈ సాధనకాలంలో బ్రహ్మకవచాన్ని 9 లేక 5 సార్లు పారాయణ చేయాలి. అలాగే కాలభైరవ అష్టకాన్ని 3 సార్లు పారాయణ చేయాలి. నివేదనల విషయమై ఈ పుస్తకంలో " స్వర్ణాకర్షణ భైరవుడు - 1 విభాగములో చూసి ఆచరించగలరు. హోమదులు విషయంలోను ఇతర విషయాలు ఆచరించాలని భావిస్తే పైన చెప్పిన విభాగములోని విషయాలను చదివి ఆచరించగలరు. ఉపాసనానంతరము శివాలయముగాని కాలభైరవ దేవాలయముగాని దర్శనము చేసేది. ఈ పై ఉపాసనా కాలంలో ఒక శనివారము మొదలుపెట్టి 40 రోజులుపాటు ఆవుకు బెల్లము తినిపించిన ఉద్యోగలాభమవు కల్గును. నియమాలన్నీ ఆచరించాలి.

ఉద్యోగము లభింపజేసే మహాకాలభైరవ మహామంత్రాలతో మహాకాలభైరవ అష్టోత్తర శతనామావళి మరియు సహస్రనామావళి సంపుటీ కరణతో పారాయణ విధానము.

పారాయణ సంపుటీకరణ:-

1. కాలభైరవ అష్టోత్తర శతనామావళి = 108 నామాలు. (ప్రతి నామానికి ముందు " హ్రీం" చేర్చి, పారాయణ చేయాలి)(ఈ పుస్తకమందు గలదు) నామావళి ఈ పుస్తకమందు కలదు.
2. కాలభైరవ సహస్రనామావళి:- 1000 నామాలు. (ప్రతినామానికి ముందు హ్రీం చేర్చి పారాయణ చేయాలి) (ఈ పుస్తకమందు కలదు)

3.ఉద్యోగమును ప్రసాదించేమహాకాలభైరవ మహామంత్రాలు:-

ఎ) ఓం హాం జాం భం నమోభగవతే కాలభైరవాయ పరిపాలకస్వరూపాయ కలిదోష నివారణాయ మమ చింతిత ఫలం దేహి దేహి హర హర ఉద్యోగం మే సాధయ సాధయ క్లీం క్లీం హుం ఫట్ స్వాహా ॥

బి) ఓం శ్రీం హ్రీం క్లీం నమో భగవతే స్వర్ణాకర్షణభైరవాయ అస్మాకం దారిద్ర్యాం నాశయ । ప్రచురం ధనం మే దేహి దేహి ధన ధ్యాన్య ఉద్యోగ సిద్ధికరాయ। శీఘ్రం ధనం ధ్యాన్యం స్వర్ణం ఉద్యోగం ఉపాధిం దేహి దేహి వశ్య వశ్య కురు కురు క్లీం హ్రీం శ్రీం ఓం స్వాహా ॥ (సంపుటీకరణపారాయణకు స్వర్ణాకర్షణభైరవ అష్టోత్తర శతనామావళి మరియు కాలభైరవ సహస్రనామావళి ఈ పుస్తకమందున్నవి గాన చూడగలరు).

సి) ఓం ఐం హ్రీం శ్రీం క్లీం హ్రీం హ్రీం హ్రాం మహాకాలభైరవాయ దారిద్ర్యావహారకాయ సర్వరక్షాకరాయ శత్రుసంహారణాయ సకలైశ్వర్యప్రదాయ మమ చింతిత ఫలం దేహి దేహి కలిదోష నివారణాయ హ్రీం క్లీం శ్రీం ఉద్యోగం మే సాధయ సాధయ క్లీం హ్రీం హుం ఫట్ స్వాహా॥

డి) ఓం హ్రీం వం వటుకాయ ఆపదోద్ధారణాయ కురు కురు వటుకాయ వం హ్రీం ఓం ఉద్యోగం మే సాధయ సాధయ దేహి దేహి స్వాహా ॥

ఇ) ఓం శ్రీం హ్రీం క్లీం నమో భగవతి మహాత్రిపురభైరవి రాజ్యప్రదాయిని రాజ్యవల్లభా రాజకృపా రాజీకరనివేశిత సర్వరాజముఖరంజని సర్వదుఃఖ దారిద్ర్య భంజని ఉద్యోగం మే సాధయ సాధయ శ్రీం హ్రీం క్లీం హుం ఫట్ స్వాహా ॥

సంపుటీకరణతో పారాయణ విధానము:-

1. కాలభైరవ సహస్రనామావళి సంఖ్య= 1000
2. కాలభైరవ లేక స్వర్ణాకర్షణ కాలభైరవ అష్టోత్తర శతనామావళి సంఖ్య=108
3. పైన వ్రాయబడిన ఉద్యోగము లభింపజేసే మంత్రాలు = 5
4. కాలభైరవ గాయత్రి మంత్రము (ఈ పుస్తకంలో ఉన్నది) = 1
5. కాలభైరవ బ్రహ్మకవచం (ఈ పుస్తకంలో ఉన్నది) =1

మొదటగా కాలభైరవ అష్టోత్తర శతనామావళిలోని మొదటి నామానికి మొదట్లో " హ్రీం " చేర్చి పలకాలి. ఆ తర్వాత పైన వ్రాసిన ఉద్యోగ మంత్రాలలో

(కన్నది) ఏదేని ఒక మంత్రాన్ని ఉచ్ఛరిస్తూ ఎర్రటి పూలతోగాని, రక్తకలతోగాని, బియ్యము మరియు నల్లనువ్వుల మిశ్రమ ధాన్యంతో గాని లేక ఏవీ లభ్యము కానపుడు భావనామాత్రంగ భక్తితో చెప్పాలి. అలా అష్టోత్తర శతనామావళిలోని 108 నామాలు చెబుతూ, మీరు ఎన్నుకున్న ఉద్యోగ మంత్రాన్ని కూడ ప్రత్యేకంగా 108 సార్లు ధ్యానము చేయాలి. మొత్తం 216 సార్లు పారాయణ చేసినట్లగును.

ఒకవేళ సహస్రనామం చెప్పేపనైతే ప్రతినామానికి మొదట్లో " హ్రీం" చేర్చి చెప్పాలి. ఆ తర్వాత ఏదేని ఒక ఉద్యోగ మంత్రమును చెప్పాలి. అలా 1008 నామాలు చెబుతూ మంత్రమును 1008 మహా (ఉద్యోగ మంత్రాలు) మంత్రాలు, పైన చెప్పిన ద్రవ్యములతో భక్తిశ్రద్ధలతో పారాయణ చేయాలి. శక్తియున్న సహస్రనామావళితో పై పేరాలో చెప్పినట్లు పారాయణ చేసిన తర్వాత ఒక 4 లేక 5 మాలలు ఉద్యోగ మహామంత్రాన్ని జపించి జలంతో జప ఫలాన్ని అర్పణ చేయాలి. ఆ తర్వాత కాలభైరవ గాయత్రీ మంత్రాన్ని శక్తిమేరకు జపించి జలంతో జప ఫలాన్ని అర్పణ చేసి, కాలభైరవ బ్రహ్మకవచాన్ని 3 సార్లు పారాయణ చేయాలి. ఈ ఉపాసన చేయుకాలంలో ఒక శనివారము మొదలుపెట్టి 40 రోజులు బాటు గోవుకు బెల్లమును తినిపించిన ఉద్యోగము తప్పక లభిస్తుంది.

నివేదనలకు, ప్రదక్షిణ విధి విధానాలకు హోమాదులకు ఇతర ఉద్యోగ మహామంత్రాల క్రింద ఇచ్చిన సమాచారమును లేక " స్వర్ణాకర్షణ భైరవుడు - 1 విభాగములో దాని క్రింద వ్రాయబడిన విషయాన్ని చదివి ఆచరించగలరు.

భైరవ గాయత్రి :- ఓం కాలకాలాయ విద్మహే ।
కాలాతీతాయ ధీమహి॥
తన్నో కాలభైరవ : ప్రచోదయాత్ స్వాహా ॥ (శక్తి కొలది సంఖ్యను ఈ మంత్రాన్ని ధ్యానించాలి.)

ఉద్యోగ సాధనకర స్వర్ణాకర్షణభైరవ మహామంత్ర

(Job Oriented Kalabhairava Vupasana)

1.మూలమంత్రము:- " ఓం శ్రీం హ్రీం క్లీం నమోభగవతే స్వర్ణాకర్షణభైరవాయ అస్మాకం దారిద్ర్యం నాశయ నాశయ ప్రచురం ధనం మే దేహి దేహి । ధన ధాన్యం ఉద్యోగ సిద్ధికరాయ । శీఘ్రం ధనం ధాన్యం స్వర్ణం ఉద్యోగం ఉపాధిం దేహి దేహి వశ్య వశ్య కురు కురు క్లీం హ్రీం శ్రీం ఓం స్వాహా ॥

2. కాలభైరవ గాయత్రీ మంత్రం :- ఓం దిగంబరాయ విద్మహే । శూలహస్తాయ ధీమహి । తన్నో భైరవ: ప్రచోదయాత్॥

3. కాలభైరవ బ్రహ్మకవచము :- ఈ పుస్తకంలో కాలభైరవ బ్రహ్మకవచము కలదు. నిత్యము ఈ కవచాన్ని 3 సార్లు పారాయణ చేయాలి.

4. కాలభైరవాష్టకము :- ఈ కాలభైరవాష్టకము ఈ పుస్తకంలో కలదు. నిత్యము ఈ అష్టకాన్ని 8 సార్లు పారాయణ చేయాలి.

5. ఈ ఉపాసన చేస్తున్న అన్ని దినాలు గోవుకు బెల్లముపెట్టిన ఉద్యోగం లభిస్తుంది. పై 1వ మంత్రాన్ని నిత్యము 504 సార్లు ధ్యానించాలి.

సలక్షణమైన మంచి ఉద్యోగ సాధనకర శ్రీమహాకాలభైరవ మహామంత్రము :-

(Job Oriented Bhairava Vupaasana)

ఉద్యోగ సాధనకర మహామంత్రము:-

" ఓం హ్రీం వం వటుకాయ ఆపదోద్ధారణాయ కురు కురు వటుకాయ వం హ్రీం ఓం ఉద్యోగం మే శీఘ్రం సాధయ సాధయ దేహి దేహి స్వాహా" ॥

భైరవ గాయత్రీ మంత్రము:-

1. ఓం దిగంబరాయ విద్మహే । శూలహస్తాయ ధీమహి ।
   తన్నో భైరవ: ప్రచోదయాత్॥
2. ఓం కాలకాలాయ విద్మహే । కాలాతీతాయ ధీమహి।
   తన్నో కాలభైరవ ప్రచోదయాత్‌స్వాహా ॥

మహామంత్ర ఉపాసనా విధానము:-

మంత్రోపాసన ప్రయోజనము:-

ఈ కాలభైరవ ఉద్యోగ సాధనకర మహామంత్ర సాధనవల్ల సాధకులకు జీవనోపాధికరమైన మంచి ఉద్యోగము లభిస్తుంది. ఉద్యోగము కోసము నిరంతరము ప్రయత్నిస్తూ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు రోజూ 1గంట కేటాయించి నియమ నిష్ఠలతో కాలభైరవస్వామిని పై మహామంత్రమును ధ్యానించవలెను. ఇంటర్వ్యూకి వెళ్లి పరీక్షా ఫలితాలు వచ్చేంతవరకు 90 శాతం కాలము ఉద్యోగ విద్యను అభ్యసించడానికి, పది శాతం కాలము మంత్ర ధ్యానానికి కేటాయించాలి. ఉద్యోగం వచ్చే రోజువరకు ధ్యానిస్తూ ఉండాలి. మిరియాలు చేతబట్టి ధ్యానిస్తే శీఘ్రఫలితముంటుంది. రోజూ మంత్రిస్తున్న

మిరియాలను సాధనకాలంలో కూడ రెండు లేక మూడు మిరియాలను కొంచెము బెల్లంతో కలిపి తింటూండాలి. తర్వాత కూడ తినాలి. ఈ ఉపాసన కాలములో సరస్వతీ మాతకు, మేధా దక్షిణామూర్తికి, హయగ్రీవ భగవానునికి పదే పదే నమస్కరించాలి.

ఈ సాధనకాలంలో బ్రహ్మకవచాన్ని 9 లేక 5 సార్లు పారాయణ చేయాలి. అలాగే కాలభైరవ అష్టకాన్ని 3 సార్లు పారాయణ చేయాలి. నివేదనల విషయమై ఈ పుస్తకంలో " స్వర్ణాకర్షణ భైరవుడు - 1 విభాగములో చూసి ఆచరించగలరు. హోమదులు విషయంలోను ఇతర విషయాలు ఆచరించాలని భావిస్తే పైన చెప్పిన విభాగములోని విషయాలను చదివి ఆచరించగలరు. ఉపాసనానంతరము శివాలయముగాని కాలభైరవ దేవాలయముగాని దర్శనము చేసేది. ఈ పై ఉపాసనా కాలంలో ఒక శనివారము మొదలుపెట్టి 40 రోజులుబాటు ఆవుకు బెల్లము తినిపించిన ఉద్యోగలాభమపు కల్గును. నియమాలన్నీ ఆచరించాలి.

ఉద్యోగ ఉపాధి లభ్యతకు మహాత్రిపురభైరవి మహామంత్రము

(Job Oriented Bharavi Vupasana Manthram)

మహామంత్రము :- " ఓం శ్రీం హ్రీం క్లీం నమో భగవతి మహాత్రిపురభైరవి రాజ్యప్రదాయిని రాజ్యవల్లభా రాజకృపా రాజపీఠనివేశిత సర్వరాజముఖరంజని సర్వదు:ఖ దారిద్ర్యభంజిని ఉద్యోగం మే సాధయ సాధయ శ్రీం హ్రీం క్లీం హుం ఫట్ స్వాహా "॥

త్రిపురభైరవి గాయత్రి :- " ఓం త్రిపురాయైచ విద్మహే। భైరవ్యైచధీమహి।
తన్నో దేవి: ప్రచోదయాత్"

33. ఉద్యోగాన్ని ఉపాధిని జీవనభృతిని సుసంపన్నంచేసే ఉద్యోగములు పొందే మహిమాన్విత మహామంత్రాలు.

ఉద్యోగ ఉపాధి లభ్యతకు మహా త్రిపురభైరవి మహా మంత్రము
మూల మంత్రము : "ఓం ఐం హ్రీం శ్రీం క్లీం శ్రీ మహా త్రిపురభైరవియై రాజమాతంగ్యై రాజకృపాయై జగత్ దాత్రియై మహాసామ్రాజ్య శాలిన్యై హ్రీం క్లీం శ్రీం ఉద్యోగం మే సాధయ సాధయ హుంఫట్ స్వాహా॥"

ఉద్యోగసాధనకుమూలమంత్ర ఉపాసన విధానము :

ప్రభుత్వోద్యోగ లేక ప్రవేట్ ఉద్యోగ లభ్యతకు పైన చెప్పిన త్రిపురభైరవి మహా మంత్రమును నియమ నిష్ఠలతోను, భక్తి శ్రద్ధలతోను ఉపాసించిన భైరవిదేవి దయవల్ల భక్తునకు తప్పక ఉద్యోగము

పైన చెప్పబడిన మాలా మంత్రము అత్యంత మహిమాత్మకమైనది. సకల కుజ, సర్ప, కాలసర్పదోషాలను సమూలంగ నాశనము చేస్తుంది. సర్వరోగాలను, సర్వఆపదలను దునుమాడుతుంది. శుచీభూతుడైన సాధకుడు సాధారణ దినములలో పంచపూజ సహితంగ, నివేదనలు సహితంగా పూజారు ఒకసారి నిత్యము 3 లేక 5 సార్లు పారాయణ చేస్తున్న కుజ, కాలసర్ప నాగదోషాలు నిర్వీర్యమగును.

మాలామంత్ర సిద్ధికి ఉపాసనా విధి:-

పై మాలామంత్ర సిద్ధికి నిత్యము 54 సార్లు ఉదయము సాయంత్రము 27 సార్లవంతున 48 రోజులు పారాయణ / జపము చేసిన మంత్రసిద్ధి యగును. 49 వ రోజున రాహు కేతు కుజులకు పూజ చేయించాలి. అలాగే శివునకు ఏకాదశ రుద్రాభిషేకము చేయించాలి. 50వ రోజున శ్రీశైలము లేక తిరుమల లాంటి దివ్యక్షేత్ర దర్శనము చేసి నిద్ర చేయాలి. సర్వశుభాలు కలుగుతాయి. సమయమున్న బ్రహ్మకవచమును 3 మార్లు పారాయణ చేయాలి.

కుజ కాలసర్ప నాగ సర్ప దోష బాధలు నాశనమగుటకు మంత్ర దీక్ష విధానము: -

జాతకములో పై నవగ్రహ సర్పదోషాలు విజృంభించి జాతకుని బాధించుచున్నపుడు పై మాలామంత్రమును పంచపూజలు నివేదనల సహితంగా ప్రతిరోజు ఉదయం 54 సార్లు, సాయంత్రం 27 సార్ల వంతున 96 రోజులు ధ్యానము లేక పారాయణ భక్తి శ్రద్ధలతో చేసి 97 వ రోజున శివునకు ఏకాదశ రుద్రాభిషేకము మరియు హోమసమిధలతో పై మాలా మంత్రాన్ని 108 సార్లు గోఘృతంతో హోమము, తర్పణము, మార్జనము, అన్నసమారాధన చేయాలి. ఇదే రోజు కుజ, రాహు, కేతు, శనికి వారి వారి మూలామంత్రాలతో హోమాదులు చేసి స్వయంభూ శ్రీశైలం, వేములవాడ క్షేత్రాలలో దర్శనము, నిద్ర చేసి సర్వబాధలుఉపశమిస్తవి. భైరవునికి సింధూరము సమర్పించాలి. తమలపాకుల దండ, గారెలదండను వేయాలి. తమాలపాకులతోను, రక్తాక్షతలతోను అర్చించాలి. బియ్యం+నువ్వులు కలిపి కొంతభాగం కుక్కలకు ఆహారంగ ఇవ్వాలి.

తీక్షణ దంష్ట్రకాలభైరవునికి నివేదనలు:-

తీక్షణదంష్ట్ర భైరవ మూలమంత్ర హోమము:-

హోమసమిధలు– తీక్షణదంష్ట్ర భైరవునికి గృహములో తాను చేసిన జపానికి 10వ వంతు అలాగే భైరవ గాయత్రి మంత్రంలో కూడ 10వ వంతు జపహోమము చేయించవలెను. హోమ విధానానికి ఈ పుస్తకమందు ఇవ్వబడిన హోమ ప్రకరణమును చూడగలరు. ఆవుపేడతో హోమ మండపమును అలికి పుష్పాదులతో అలంకరించాలి. హోమగుండములో దేవతల కొరకు వేయవలసిన సమిధలు ఇవి. గోఘృతము, రావి,మఱ్ఱి మఱ్ఱిఊడలు, మేడి, రేగు, మోదుగ, జువ్వి, వేప, మారేడు, తులసి,తెల్లజిల్లేడు లేక మామూలు జిల్లేడు, మామిడి, జమ్మి నల్లనువ్వులు, తిప్పతీగ, షోడశపుష్పాలు, మందార పుష్పాలు, పాయసము, ఉత్తరేణి, ఆముదము కర్రలు, ఆవుపిడకలు, కరవీరపుష్పాలు, దానిమ్మ, జాజిపుష్పాలు, నవధాన్యాలు, నువ్వులు మిరియాలు కలిపిన పెరుగన్నము, లేక పాలన్నము తీపి పొంగలి మొదలగు సమిధలు, పదార్థములు, ద్రవ్యములు ఉపయోగించాలి. ఇంకను జాతి, దానిమ్మ, జపా పుష్పాల తో హవనం చేయాలి.

చేతబడులు, సర్ప నాగ దోష నివారణకు హోమ సమిధలు:-

సాధకునికి, ఉపాసకునికి, అతని కుటుంబసభ్యులకు ప్రయోగాలు, చేతబడి, చిల్లంగి, తొక్కిడ సంబంధ బాధలు బాణామతి మరియు కుజ, రాహు, కేతు, కుజక్షేత్రాన ఉన్న పాపగ్రహాల బాధల వల్ల నాగదోషాలు బాధిస్తున్నపుడు

ఈ క్రింది సమిధలు ఉపయోగించాలి. అవి నాగముష్టి, నాగకేశరాలు విషముష్టి, పిప్పళ్లు, తిప్పతీగ, ఎండిన గుమ్మడి ముక్కలు, రేగు, పంచగవ్యాలు, గరుడమూలిక, సర్పాక్షి, బ్రహ్మదండి, వేపనూనె, ఆదనూనె, అవాలు, బండిగురిజతీగ(కాలసర్పదోషానికి), సొంటి, త్రిఫలాలు, త్రికటువులు, ఇంగువ, వ్యాఘ్రపాదం, మేకపాలు(ఈ మేకపాలల్లో ఆయుర్వేదమూలికలను ముంచి హోమగుండంలో వేయాలి), మిరియాలు హవనము చేయాలి.

అలాగే నపుంసకత్వానికి, భూతజ్వరాలకు, పక్షవాతానికైన చిట్టాముదము వేళ్ళు, మామిడి వేళ్లు, తెల్లతెగడవేరు, నీలోత్పలం, తగరం, చెంగల్వకోష్టు, యష్టిమధురము, తెల్లచందనం, లక్ష్మణవేరు, మంజిష్ట, అతిమధురం, పంచదార, ముత్తువ, పులగం, మేధ, అశ్వగంధ, పసుపు,ఇంగువ, పదార్ధాలను సమిధలుగా ఉపయోగించిన అనారోగ్యాలు నివారణగును, సర్పదోషం నివారణగును. హోమం చేయడానికి సమర్థులైన ఋత్విక్కులను నియమించుకోవాలి.

నోట్ : ఈ పుస్తకములో వెనుక భాగములో హోమ సమిధలు వ్రాయబడి ఉన్నవి కావున చూడగలరు.

తీక్షణకాలభైరవ దేవతా హోమమందు ఉపయోగించే ప్రత్యేక సమిధలు.

తీక్షణకాల భైరవుడు భగవానునికి నివేదనలు : -

సాధకుడు తాను చేస్తున్న 90 లేక 120 లేక 180 రోజులు సాధన కాలంలో నిత్యము ఉదయము భైరవునికి నివేదన ఇవ్వాలి. నిత్యము టెంకాయలు, నిమ్మకాయలు, (కుంకుమ,పసుపు అద్దినవి) నువ్వులతో చేసిన చిట్టిగారెలు, ఎండుకర్జూరాలు, గోరువెచ్చనిపాలు, వండిన మాంసం, ఉడికిన కోడిగుడ్లు, మద్యం, బ్రాంది, నువ్వులనూనె వ్రాసిన రొట్టెలు, నల్ల నువ్వులు బెల్లం కలిపిన చిలిమిడి, తేనె, నల్లద్రాక్ష, నవధాన్యాల పిండి, పటికబెల్లాన్ని నెయ్యిని కలిపిన పిండి, మినపపిండికలిపిన పదార్థం, నవధాన్యాలను పోపుపెట్టిన గుగ్గిళ్లు, ఆవాలపిండి, బెల్లం, పాయసము, కొబ్బరిబెల్లము, నువ్వులు, మిరియాలు కలిపిన పెరుగన్నము లేక పాలన్నము, అన్నం, కూరలు, చపాతీలు, మొదలగున్నవి ఆపదుద్ధారక వటుకభైరవ నివేదన లివ్వాలి. రోజూ తీర్థమును తీసుకోవాలి. నివేదన ఇచ్చిన పదార్థాలను కుక్కలకు ఆహారంగ పెట్టి తాము కొంత భుజించాలి. స్వామికి నిమ్మకాయలదండను, తమలపాకులమాలను అష్టమి రోజునందు వెయ్యాలి. అష్టమి దినాన గారెల దండను కుక్కకు వేయవలె. కుక్కలను హింసించరాదు. తమలపాకులతోను మారేడు దళాలతోను రక్తాక్షతలతోను స్వామి నర్చించాలి. నివేదనను మధ్యాహ్నం ఇస్తే మంచిది.

కాలభైరవునికి నివేదన ఇచ్చిన నివేదలను పదిమందికి పంచాలి. కొంత కుక్కలకు ఆహారంగా పంచాలి. అష్టమిరోజున నివేదన ఇచ్చిన గారెలను కుక్కకు దండగ వేయాలి. పర్వదినాల్లో గారెల దండను స్వామికి దండగ వేయాలి. స్వామిని రాత్రిళ్ళు సాధనచేస్తే అమోఘమైన ఫలితాలుంటాయి. కాలసర్ప దోషం, శనిదోషం నివారణగును. శివాలయంలోను, స్మశానంలోను, ఇంట్లోను సాధన చేయవచ్చు.

కాలభైరవుని ఉపాసన, పూజ, హోమాదులు చేయవలసిన శుభదినాలు, తిథులు, నక్షత్రాలు, రాశులు:-

కాలభైరవునికి సంబంధించి ఏ కార్యమైనా మొదలు పెట్టాలని భావిస్తే శని, మంగళవారాలు, ఈ వారాలతో కల్సిన అష్టమి, ఆరుద్ర నక్షత్రం, చతుర్దశి, అమావాస్య,పౌర్ణమి, ఆదివారం అమావాస్య దినాల్లో శుభప్రదం. ఇంకనూ మకర, కుంభ, మేష, వృశ్చిక రాశులవాళ్లు పూజలు వ్రతాలు, హోమాదులు చేస్తే ఫలితాలు అమోఘంగ ఉంటాయి. భైరవ సాధన దేవతావృక్షాలక్రింద శివాలయంలో అడవిలో స్మశానంలోప నదీ సంగమక్షేత్రంలోను చేస్తే శీఘ్ర ఫలితము కల్గుతుంది. గృహంలో కూడ చేయవచ్చు.

దశాంగదూపము : -

ఈ పై ఉపాసనలు చేసినంతకాలము మరియు పర్వదినాలలోను, మంగళ శనివారాల్లోను సాధారణ దినాలలోను గృహములో రాత్రి 8 గం॥ల ప్రాంతంలో దశాంగదూపాన్ని వేసిన ఇంట్లోను, వంట్లోను ఉన్న నెగిటివ్ పవర్స్ వెళ్లిపోతావి. ఈ దశాంగ మిశ్రమాన్ని సాంబ్రాణి, కుక్కఆవాలు, తెల్లగుగ్గిలం, (నల్లగుగ్గిలం), తెల్లఆవాలు, గోరింటాకు విత్తనాలు లేక ఆకుల పొదరుల తో చేస్తారు. ఈ దూప మిశ్రాన్ని భైరవుని మూలమంత్రంతో జపించి దూపం వేస్తే ఫలితం బాగా ఉంటుంది.

తీక్షణదంష్ట్రకాలభైరవ మాలామంత్ర ప్రయోజనము:-

ఈ మహామాలామంత్రమును పైన చెప్పినరీతిన ఉపాసనచేస్తే సర్పనాగదోషములు, సర్పనాగసర్పశాపములు, రాహు, కేతు, కుజ మరియు కుజక్షేత్రములందున్న చంద్ర, శని దోషాలవల్ల సంభవించే దోషాలు నిర్వీర్యమవుతాయి. ఈ దోషాలవల్ల సంభవించు జీవిత విఘాతములు అన్నీ సమసిపోతాయి. సంతానదోషాలు,ర వివాహదోషాలు, పితృ,మాతృ గురు శాపాల తీవ్రత తగ్గిపోవును. ఆయుః ఆరోగ్య విద్యా ఉద్యోగ ఐశ్వర్యాభివృద్ధి కల్గును. పుత్ర పౌత్రాభివృద్ధి కల్గును. కాలభైరవుని అనుగ్రహము సంపూర్ణంగా కల్గుతుంది.




కుజదోషకాలసర్పదోష నివారణకు తీక్షణ దంష్ట్ర కాలభైరవాష్టకమ్ ఉపాసన

(Bullet Proof Jacket to Protect, you from and Kalasarpa Doshes)

తీక్షణదంష్ట్రకాలభైరవాష్టకమ్

ఓం యంయంయం యక్షరూపం దశదిశివిదితం భూమికం పాయమానమ్,
సంసంసం సంహారమూర్తిం శిరముకుటజటా శేఖరం చంద్రబింబమ్ ।
దందందం దీర్ఘకాయం వికృతనఖముఖం చోర్ధ్వ రోమంకరాళం
పంపంపం పాపనాశం ప్రణమిత సతతం భైరవం క్షేత్రపాలమ్ ॥ 1

రంరంరం రక్తవర్ణం కటికటితతనుం తీక్షణదంష్ట్రాకరాళం
ఘుంఘుం ఘుం ఘోషఘోషం ఘుఘుఘుఘు ఘటితం ఘర్ఘరం ఘోరనాదమ్,
కంకంకం కాలపాశం ధృకధృకధృకితం జ్వాలితం కామదేహం
తంతంతం దివ్యదేహం ప్రణమిత సతతం భైరవం క్షేత్రపాలమ్ ॥ 2

లంలంలం వదంతం లలల లలితం దీర్ఘజిహ్వాకరాళం
ధుంధుంధుం ధూమ్రవర్ణం స్ఫుటవికటముఖం భాస్కరం భీమరూపమ్ ।
రుంరుంరుం రుండమాలం రవితను నియతం తామ్రనేత్రం కరాళం
నంనంనం నగ్నభూషం ప్రణమిత సతతం భైరవం క్షేత్రపాలమ్ ॥ 3

వంవంవం వాయువేగం నతజనసదయం బ్రహ్మాపారం పరం తల
ఖంఖంఖం ఖడ్గహస్తం త్రిభువనవిలయం భాస్కరం భీమరూపమ్ ।
చంచంచం చలిత్వా చలచలచలితా చ్చాలితం భూమిచక్రం
మంమంమం మాయిరూపం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలమ్ ॥4
శంశంశం శంఖహస్తం శశికరధవళం మోక్షసంపూర్ణతేజం మంమం
మంమం మహంతం కులమకుళకులం మంత్ర గుప్తం సునిత్యమ్ ।
యంయంయం భూతనాథం కిలికిలికిలితం బాలకేళిప్రధానం
అంఅంఅం అంతరిక్షం ప్రణమిత సతతం భైరవం క్షేత్రపాలమ్ ॥ 5

ఖంఖంఖం ఖడ్గభేదం విషమమృతమం కాలకాలం కరాళం
క్షంక్షంక్షం క్షిప్రవేగం దహదహనం తప్తసందీప్యమానమ్ ।
హౌంహౌంహౌంహౌంకారనాదం ప్రకటిత గహనం గర్జితైర్భూమికంపం
వంవంవం వాలలీలం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలమ్ ॥ 6




ఐం ఐం ఐం ఐశ్వర్యనాథం సతతభయహరం పూర్వదేవ స్వరూపం
రౌంరౌంరౌం రౌద్రరూపం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలమ్ ॥ 7

హంహంహం హంసయానం హసితకలహకం ముక్తయో గాట్టహాసం
ధంధంధం నేత్రరూపం శిరముకుటజటాబంధ బంధాగ్రహస్తమ్ ।
టంటంటం టం కారనాదం త్రిదశలటలటం కామ గర్వాపహారం
భృంభృంభృం భూతనాథం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలమ్ ॥ 8

ఇత్యేవం కామయుక్తం ప్రపఠతి నియతం భైరవస్యాష్టకం
యో నిర్విఘ్నం దుఃఖనాశం సురభయహరణం డాకినీశాకినీనామ్ ।
నశ్యేద్ధి వ్యాఘ్రసర్పోహుతవహసలిలే రాజ్యశంసస్య శూన్యం
సర్వానశ్యంతి దూరం విపద ఇతి భృశం చింతనాత్సర్వసిద్ధిమ్ ॥ 9

భైరవస్యాష్టకమిదం షాణ్మాసం యః పఠేన్నరః
స యాతి పరమం స్థానం యత్రదేవో మహేశ్వరః ॥ 10

సిందూరారుణగాత్రం చ సర్వజన్మనిర్మితమ్ ॥ 11

ఇతి తీక్షణదంష్ట్ర కాలభైరవాష్టకమ్

వటుకభైరవ మహామంత్రములు

మంత్రము:-

1. ఓం హ్రీం వం వటుకాయ క్ష్వాం క్ష్వౌం
   ఆపదుద్ధారణాయ కురు కురు
   వటుకాయ హ్రీం వటుకాయ స్వాహా ॥
2. ఓం హ్రీం వం వటుకాయ
   ఆపదుద్ధారణాయ కురు కురు
   వటుకాయ హ్రీం ఫట్‌స్వాహా॥

విలక్షణమైన తీక్షణ దంష్ట్ర కాలభైరవాష్టకమ్ మరియు మూలమంత్రాల ఉపాసనా, పారాయణ విధానము

ఉపాసనా విధానము :-

భగవాన్ శ్రీ కాలభైరవస్వామి అష్టకాలంలో అమోఘమైనది. అప్రతిహతమైనది, అద్వితీయమైనది, అమోఘశక్తివంతమైనది ఈ తీక్షణ దంష్ట్ర కాలభైరవాష్టకము. యోగీశ్వరులచే విరచితమై భక్తులందరిచే పారాయణ చేయబడి వారికి ఆయుః ఆరోగ్యాలను ఐశ్వర్యాలను ప్రసాదిస్తున్నది

ఈ భైరవాష్టకము. పైన వ్రాయబడిన భైరవాష్టకము మరియు మూలమంత్రాన్ని ఉపాసించే విధానమును గూర్చి తెలుసుకుందాము. గృహములో సాధకుడు నిత్యము పంచపూజా లేక షోడషపూజలు అనంతరము శ్రీకాలభైరవస్వామి సంకల్పము చెప్పి ఒక 8 లేక 11 సార్లు భక్తిప్రపత్తులతో పారాయణ చేయాలి. తదనంతరము పైన వ్రాసిన శ్రీకాలభైరవ మహామూల మంత్రాలలో ఒకదాని ఎంచుకొని, మహాసంకల్పము లేక లఘు సంకల్పము చెప్పుకొని నిత్యము 108 సార్లు జపించి జలముతోగాని, గోక్షీరముతో గాని అర్పణ చేసేది., భైరవు ఉమ్మెత్త, జిల్లేడు పూలతో పూజించరాదు.

పై మాలమంత్రము సిద్ధి పొందాలని సాధకుడు భావిస్తే (నిత్యము అష్టకాన్ని 8 సార్లు పారాయణ చేస్తుండాలి) నిత్యము ఉదయము 1008 సార్లు సాయంత్రం 504 సార్లు జపిస్తూ అలా ఒక 96 రోజులు అనగా రెండు మండలములు దూపదీప నైవేద్యా సహితంగ అర్చించిన మంత్రసిద్ధి కలిగి సాధకుడుతనకు ఇష్టమైన కామ్య కార్యములను సాధించుకోవచ్చును.

వటుక గాయత్రీ మంత్రమును కూడ శక్తిమేరకు జపించేది.

గాయత్రీమంత్రము:-" ఓం దిగంబరాయ విద్మహే।

సారమేయ వాహనాయ ధీమహి ।

తన్నో బటుక భైరవ: ప్రచోదయాత్"॥

97వ రోజున ఏకాదశ రుద్రాభిషేకము చేయించి అదేరోజున తాను పారాయణ చేసిన తీక్షణ దంష్ట్రకాలభైరవాష్టకంతోను మరియు కాలభైరవ మూలమంత్రముతోను హవనము (హోమము) చేయవలెను. తాను జపించిన మూలమంత్ర సంఖ్యలో 10వ వంతు గోఘ్రుతముతో హోమమును అలాగే తీక్షణదంష్ట్ర కాలభైరవాష్టకంతోను హోమము చేయవలయును. ఎలాగన ఈ అష్టకము 9 విభాగములు గలది. ఒక్కొక్క విభాగాన్ని చెబుతూ (4లైనులుగలది) " క్షేత్రపాలకాయ స్వాహా " అంటూ హోమగుండమున గోఘ్రుతము మరియు ద్రవ్యములు వేయవలెను. ఇలా 8సార్లు అనగా 8×8=64 సార్లు వేయవలెను. నిత్యము స్వామికి నివేదనలు తప్పక ఇవ్వాలి. అమావాస్య అష్టమి తిదులప్పుడు గుమ్మడి కాయను బలి ఇవ్వవచ్చును. మూలమంత్రాన్ని మిరియాలు చేతబట్టి ధ్యానించిన శీఘ్రఫలితాన్ని ఇస్తాడు. భైరవగాయత్రీ మంత్రాన్ని కూడ ధ్యానించాలి.

సర్వమంత్రాక్షర సారము కల్గిఉన్న ఈ తీక్షణదంష్ట్ర భైరవస్తోత్రాన్ని నిత్యము 21 సార్లు పఠించుచున్న సర్వబాధలు మటుమాయమగును. అమావాస్య

ఆదివారమునాడు ఊరిబైట ఉన్న మర్రిచెట్టుకింద ఒంటరిగా కూర్చొని శత్రువుల సంకల్పించి 108 మారులు ఈ స్తోత్రాన్ని పఠించిన అశత్రు సమూహాలు నశించిపోవును.

తీక్ష్ణదంష్ట్ర కాల భైరవ భగవానునికి నివేదనలు :-

సాధకుడు తాను చేస్తున్న 90 లేక 120 లేక 180 రోజులు సాధన కాలంలో నిత్యము ఉదయము భైరవునికి నివేదన ఇవ్వాలి. నిత్యము టెంకాయలు, నిమ్మకాయలు, (కుంకుమ,పసుపు అద్దినవి) నువ్వులతో చేసిన చిట్టిగారెలు, ఎండుకర్జురాలు, గోరువెచ్చనిపాలు, వండిన మాంసం, ఉడికిన కోడిగుడ్లు, మద్యం, బ్రాంది, నువ్వులనూనె వ్రాసిన రొట్టెలు, నల్ల నువ్వులు బెల్లం కలిపిన చిలిమిడి, తేనె, నల్లద్రాక్ష, నవధాన్యాల పిండి, పటికబెల్లాన్ని నెయ్యిని కలిపిన పిండి, మినపపిండికలిపిన పదార్ధం, నవధాన్యాలను పోపుపెట్టిన గుగ్గిళ్లు, ఆవాలపిండి, బెల్లం, పాయసము, కొబ్బరిబెల్లము, నువ్వులు, మిరియాలు కలిపిన పెరుగన్నము లేక పాలన్నము, అన్నం, కూరలు, చపాతీలు, మొదలగున్నవి ఆపదుద్ధారక వటుకభైరవ నివేదన లివ్వాలి. రోజూ తీర్ధమును తీసుకోవాలి. నివేదన ఇచ్చిన పదార్ధాలను కుక్కలకు ఆహారంగ పెట్టి తాము కొంత భుజించాలి. స్వామికి నిమ్మకాయలదండను, తమలపాకులమాలను అష్టమి రోజుదండగ వెయ్యాలి. అష్టమి దినాన గారెల దండను కుక్కకు వేయవలె. కుక్కలను హింసించరాదు. తమలపాకులతోను మారేడు దళాలతోను రక్తాక్షతలతోను స్వామి నర్చించాలి. నివేదనను మధ్యాహ్నం ఇస్తే మంచిది.

కాలభైరవునికి నివేదన ఇచ్చిన నివేదలను పదిమందికి పంచాలి. కొంత కుక్కలకు ఆహారంగా పంచాలి. అష్టమిరోజున నివేదన ఇచ్చిన గారెలను కుక్కకు దండగ వేయాలి. పర్వదినాల్లో గారెల దండను స్వామికి దండగ వేయాలి. స్వామిని రాత్రిళ్ళు సాధనచేస్తే అమోఘమైన ఫలితాలుంటాయి. కాలసర్ప దోషం, శనిదోషం నివారణగును. శివాలయంలోను, స్మశానంలోను, ఇంట్లోను సాధన చేయవచ్చు.

తీక్ష్ణదంష్ట్ర కాల భైరవుడు మూలమంత్ర హోమము:-

హోమసమిధలు- తీక్ష్ణదంష్ట్ర భైరవునికి గృహములో తాను చేసిన జపానికి 10వ వంతు అలాగే భైరవ గాయత్రి మంత్రంలో కూడ 10వ వంతు జపహోమము చేయించవలెను. హోమ విధానానికి ఈ పుస్తకమందు ఇవ్వబడిన హోమ ప్రకరణమును చూడగలరు. ఆవుపేడతో హోమ మండపమును అలికి పుష్పాదులతో అలంకరించాలి. హోమగుండములో దేవతల కొరకు వేయవలసిన

సమిధలు ఇవి. గోమ్రుతము, రావి,మర్రి మర్రిఊడలు, మేడి, రేగు, మోదుగ, జువ్వి, వేప, మారేడు, తులసి,తెల్లజిల్లేడు లేక మామూలు జిల్లేడు, మామిడి, జమ్మి, నల్లనువ్వులు, తిప్పతీగ, షోడశపుష్పాలు, మందార పుష్పాలు, పారిజాత, ఉత్తరేణి, ఆముదము కర్రలు, ఆవుపిడకలు, కరవీరపుష్పాలు, దానిమ్మ, జాజిపుష్పాలు, నవధాన్యాలు, నువ్వులు మిరియాలు కలిపిన పెరుగన్నము లేక పాలన్నము తీపి పొంగలి మొదలగు సమిధలు, పదార్ధములు, ద్రవ్యములు ఉపయోగించాలి. ఇంకను జాతి, దానిమ్మ, జపా పుష్పాల తో హవనం చేయాలి.

చేతబడులు, సర్ప నాగ దోష నివారణకు హోమ సమిధలు:-

సాధకునికి, ఉపాసకునికి, అతని కుటుంబసభ్యులకు ప్రయోగాలు, చేతబడి, చిల్లంగి, తొక్కిడ సంబంధ బాధలు బాణామతి మరియు కుజ, రాహు, కేతు, కుజక్షేత్రాన ఉన్న పాపగ్రహాల బాధల వల్ల నాగదోషాలు బాధిస్తున్నప్పుడు ఈ క్రింది సమిధలు ఉపయోగించాలి. అవి నాగముష్టి, నాగకేశరాలు విషముష్టి పిప్పళ్ళు, తిప్పతీగ, ఎండిన గుమ్మడి ముక్కలు, రేగు, పంచగవ్యాలు, గరుడమూలిక, సర్పాక్షి, బ్రహ్మదండి, వేపనూనె, ఆవనూనె, ఆవాలు, బండిగురిజతీగ(కాలసర్పదోషానికి), సొంటి, త్రిఫలాలు, త్రికటువులు, ఇంగువ, వ్యాఘ్రపాదం, మేకపాలు(ఈ మేకపాలల్లో ఆయుర్వేదమూలికలను ముంచి హోమగుండంలో వేయాలి), మిరియాలు హవనము చేయాలి.

అలాగే నపుంసకత్వానికి, భూతజ్వరాలకు, పక్షవాతానికైన చిట్టాముదము వేళ్ళు, మామిడి వేళ్లు, తెల్లతెగడవేర్లు, నీలోత్పలం, తగరం, చెంగల్వకోష్ఠు యష్టిమధురము, తెల్లచందనం, లక్ష్మణవేరు, మంజిష్ట, అతిమధురం, పంచదార, ముత్తువ, పులగం, మేధ, అశ్వగంధ, పసుపు,ఇంగువ, పదార్ధాలను సమిధలు ఉపయోగించిన అనారోగ్యాలు నివారణగును, సర్పదోషం నివారణగును. హోమం చేయడానికి సమర్థులైన బుత్విక్కులను నియమించుకోవాలి.

కాలభైరవ దేవతా హోమమందు ఉపయోగించాల్సిన ప్రత్యేక సమిధలు (తీవ్రమైన సమస్యలకు) :-

ఆపదుద్ధారక వటుకభైరవునికి సంబంధించి శత్రునాశనకర ఘోరాతిఘోర రోగనాశనకర, ప్రయోగ సంబంద క్రియల ఆరోగ్య విద్యా ఉద్యోగ ఐశ్వర్యాభివృద్ధికి గాను, పై సమిధలు, గోమ్రుతముతో బాటుగా బ్రహ్మజెముడు, నాగజెముడు, రుద్రజెముడు, మొద్దుజెముడు, కొబ్బరి, ఉడుగ

కర్రలు, బ్రహ్మదండివేర్లు, బ్రహ్మదండిబస్మం, తాళకం, అభ్రకం,కీలస్తుప్పం, మైసాక్షి లోబాన్, గుగ్గిలం, సాంబ్రాణి, నల్ల (రాతి) పటిక, నల్లనువ్వులు, మిరియాలు, గుమ్మడి ముక్కలు, మాంసము, నిమ్మడొప్పలు, నల్లనువ్వులతో చేసిన చిట్టిగారెలు, తిప్పతీగ, నవధాన్యాలు, మారేడు దళాలు, కాయలు, ఆవనూనె మొదలగు సమిధలు ద్రవ్యములు ఉపయోగించాలి. ఇంకనూ కరవీరపుష్పాలు, జాతిదానిమ్మ, మిరియాలు నువ్వులు కలిసిన క్షీరాన్నము,గంధపుచెక్క హోమమునందు వాడవలెను.


కాలభైరవుని ఉపాసన, పూజ, హోమాదులు చేయవలసిన శుభదినాలు, తిథులు, నక్షత్రాలు, రాశులు:-


కాలభైరవునికి సంబంధించి ఏ కార్యమైనా మొదలు పెట్టాలని బావిస్తే శని, మంగళవారాలు, ఈ వారాలతో కల్సిన అష్టమి, ఆరుద్ర నక్షత్రం, చతుర్థశి, అమావాస్య,పౌర్ణమి, ఆదివారం అమావాస్య దినాల్లో శుభప్రదం. ఇంకనూ మకర, కుంభ, మేష, వృశ్చిక రాశులవాళ్ళు పూజలు వ్రతాలు, హోమాదులు చేస్తే ఫలితాలు అమోఘంగ ఉంటాయి. భైరవ సాధన దేవతావృక్షాలక్రింద శివాలయంలో అడవిలో స్మశానంలోప నదీ సంగమక్షేత్రంలోను చేస్తే శీఘ్ర ఫలితము కల్గుతుంది. గృహంలో కూడ చేయవచ్చు.

దశాంగదూపము : –

ఈ పై ఉపాసనలు చేసినంతకాలము మరియు పర్వదినాలలోను, మంగళ శనివారాల్లోను సాధారణ దినాలలోను గృహములో రాత్రి 8 గంIIల ప్రాంతంలో దశాంగదూపాన్ని వేసిన ఇంట్లోను, వంట్లోను ఉన్న నెగిటివ్ పవర్స్ వెళ్లిపోతావి. ఈ దశాంగ మిశ్రమాన్ని సాంబ్రాణి, కుక్కఆవాలు, తెల్లగుగ్గిలం, (నల్లగుగ్గిలం), తెల్లఆవాలు, గోరింటాకు విత్తనాలు లేక ఆకుల పొదరులతో చేస్తారు. ఈ దూప మిశ్రాన్ని భైరవుని మూలమంత్రంతో జపించి దూపం వేస్తే ఫలితం బాగా ఉంటుంది.

పైన చెప్పిన హోమము పూర్తి చేసి ఆమరుసటి రోజున శ్రీకాలభైరవుని స్వయంభూ దివ్యక్షేత్రమునగాని లేక పరమశివుని స్వయంభూ దివ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి, శ్రీశైలం, వేములవాడలు లాంటి క్షేత్రాలలో దేవతాదర్శనేము, నిద్రచేసిన మంత్రసిద్ధి తప్పక కల్గుటేగాక సాధకునికి ఆయు: ఆరోగ్య విద్యా ఉద్యోగ ఐశ్వర్యాభివృద్ధిని, పాపక్షయమును, దేవతానుగ్రహము తప్పక కల్గును.





సర్వశుభాలు కల్గును. భూతప్రేత పిశాచ శాకినీ ఢాకినీ కామినీ మోహినీ గ్రహాల బాధలు, కుజదోష, కాలసర్పదోష సర్పదోష గురు శాపాలు, సర్వ శాపాలు తొలగిపోవును. జన్మజన్మల నుంచి వచ్చే సర్వపాపాలు దగ్ధమైపోతాయి. ఆయు: ఆరోగ్యాలు, ఐశ్వర్యము, విద్యాభివృద్ధికి, వ్యాపారాభివృద్ధి కల్గును. శివ అనుగ్రహము చే కైలాస ప్రాప్తి కల్గును.

ఈ స్తోత్రమును రాత్రిపూట ఏకాంతంగ చేస్తే అమోఘ ఫలితమిస్తుంది. ఈ స్తోత్రముతో బాటు మూలమంత్రాన్ని జపిస్తే దేవతల,రాక్షసుల, భూతాలభయం నశిస్తుంది. విఘ్నములు నివారణగును. దు:ఖ నాశనమగును. ఎదురయ్యే అపజయాలు జయంగా ముగుస్తాయి. కోపశాంతి, తాపశాంతి కల్గును. ఆయుష్షు పెరుగుతుంది. అనారోగ్యం నశిస్తుంది. కష్టాలు తొలగును. సర్వరక్షాకరంగ ఉంటుంది.

నవగ్రహ దోష నివారక తీక్షణ దంష్ట్ర మహాకాలభైరవ మాలామంత్రము

(కుజ, రాహు,కేతు,శనిదోష నివారక మాలా మంత్రము)

ఓం హ్రాం హ్రీం హ్రూం శ్రీం క్లీం బ్లూం హ్రాం ఆం హ్రీం క్రోం శ్రీం ఓం నమో భగవతే తీక్ష్ణదంష్ట్ర మహాకాలభైరవాయ సకలదిఙ్మండలాయ నిజకీర్తి స్ఫూర్తి ధావళ్య వితానాయమాన జగత్త్రితయాయ అతులబలైశ్వర్య రుద్రావతారాయ వజ్ర శరీరాయ తత్త్వజ్ఞానదాయినే సర్వపాపవినాశాయ రుద్రతేజస్వినే సకల భయోచ్చాట నాయ అష్టభైరవరూపాయ నవబ్రహ్మా రాక్షసబిదాయ మహాకాలభైరవాయ అసితాంగ భైరవాయ రురుభైరవాయ చండభైరవాయ క్రోధభైరవాయ ఉన్మత్తభైరవాయ కపాల భైరవాయ భీషణభైరవాయ సంహారభైరవాయ సమ్మోహనభైరవాయ తాండవభైరవాయ వటుక భైరవాయ భూతభైరవాయ లుప్తభైరవాయ హుంఫట్ స్వాహా॥

ఓం హ్రాం శ్రీం దుం హుం ఫట్ స్వాహా। ఓం నమోభగవతే తీక్ష్ణదంష్ట్ర మహాకాలభైరవాయ సకల భయోచ్చాటనాయ పరమంత్ర పరయంత్ర పరతంత్ర పరకట్టు పరవాటు పరవేటు పరజప పరతప పరహోమ ఔషధాస్త్ర శస్త్రో సంహార సంహార మృత్యోర్ మోచయ మోచయ నవనాధ సిద్ధిభైరవాయ హుంఫట్ స్వాహా। ఓం నమో భగవతే రుద్రాయ నమః అసితాంగ భైరవాయ చతుష్షష్టి యోగినీ సహిత అసితాంగ భైరవ మండలం ప్రత్యక్షం బంధ బంధ సపరివారకం సర్వతో మాం రక్ష రక్ష మమ సకుటుంబాన్ రక్ష రక్ష హుంఫట్ స్వాహా





ఓం నమో భగవతే రురు భైరవాయ మమ సర్వారిష్ట నివారిణే మమ సర్వాభీష్ట ప్రదాయినే సర్వ ఉపద్రవాన్ నాశయ నాశయ। ఓం హ్రాం హ్రీం హ్రూం శ్రీం క్లీం బ్లూం హ్రాం ఆం హ్రీం క్రోం శ్రీం హుంఫట్ స్వాహా। ఓం దిగంబరాయ విద్మహే మహాదిగంబరాయ ధీమహి। తన్నో రురుభైరవః ప్రచోదయాత్ స్వాహా। ఓం నమో భగవతే చండభైరవాయ మమ సర్వాభీష్ట ప్రదాయినే మమాభీష్టం కురుకురు। దేవభయం అసురభయం గంధర్వభయం యక్షభయం బ్రహ్మరాక్షసభయం భూత ప్రేత పిశాచ శాకినీ ఢాకినీ కామినీ మోహినీ అష్టనాగకుల భయం విద్రావయ విద్రావయ హుంఫట్ స్వాహా।

ఓం నమోభగవతే రుద్రాయ నమః క్రీతవర్ణ త్రిశూలహస్త ఉన్మత్తభైరవో బధ్నాతు। భైరవమండలం బంధ బంధ। సపరివారకం సర్వతోమాం రక్ష రక్ష రాజ చోర సర్ప సింహ వ్యాఘ్రాది సర్వోపద్రవాన్ నాశయ నాశయ। భూతజ్వర ప్రేతజ్వర పిశాచజ్వర మహేశ్వర జ్వర బేతాళజ్వర బ్రహ్మరాక్షస జ్వర విషమజ్వర బేతాళపాశ మహానాగకులం అష్టనాగకుల విషం నిర్విషం కురు కురు ఝుట ఝుట దహ దహ హుంఫట్ స్వాహా। ఓం నమోభగవతే భీషణభైరవాయ కాలరుద్ర రౌద్రావతార సర్వ గ్రహాన్ ఉచ్చాటయ ఉచ్చాటయ ఆహ ఆహ ఏహి ఏహి దశదిశో బంధ బంధ। సర్వతో రక్ష రక్ష సర్వశత్రూన్ కంపయ కంపయ మారయ మారయ దాహయ దాహయ కబళయ కబళయ సర్వజనావేశయ ఆవేశయ మోహయ మోహయ ఆకర్షయ ఆకర్షయ హుంఫట్ స్వాహా॥

ఓం నమోభగవతే సంహారభైరవాయ మమ సర్వాభీష్ట ప్రదాయినే మమాభీష్టం కురుకురు స్వాహా। కటిశూల కుక్షిశూల పార్శ్వశూల పృష్ఠశూల శిరశ్శూల పాదశూల హస్తశూల జంఘాశూల సర్వశూలాదిగ్రహాన్ ప్రహారయ ప్రహారయ కంపయ కంపయ ఖేదయ ఖేదయ ఆత్మమంత్ర ఆత్మయంత్ర ఆత్మతంత్రాన్ స్థాపయ స్థాపయ మాం రక్ష రక్ష మమ పరివారాన్ రక్ష రక్ష। సంపూర్ణ ఆరోగ్యం కురు కురు । సర్వరోగాన్ నాశయ నాశయ । సర్వశాంతిం సర్వసౌఖ్యం దేహిమే కురు కురు । దుష్టం దారయ దారయ। దురితం హన హన। పాపం మథ మథ రోగం దహ దహ । సర్వదుష్ట గ్రహాన్ ఛింది ఛింది హా హా హా హా హుంఫట్ స్వాహా॥

ఓం నమోభగవతే మహాకాలభైరవాయ మమ సర్వాభీష్టదాయినే మహాభీష్టం కురు కురు స్వాహా। ఓం నమోభగవతే అసితాంగభైరవాయ మమ సర్వాభీష్ట

దాయినే మమాభీష్టం కురు కురు స్వాహా। ఓం నమో భగవతే చండభైరవాయ క్రోధభైరవాయ కపాల భైరవాయ భీషణభైరవాయ సమ్మోహన భైరవాయ తాండవభైరవాయ వటుక భైరవాయ భూతభైరవాయ లుప్తభైరవాయ నమో నమః స్వాహా। ఓం నమో భగవతే తీక్ష్ణదంష్ట్ర కాలభైరవాయ మానసిక సిద్ధిం మే కురు కురు। దేహిమే అమృతం కురుకురు। అత్యంత లక్ష్మీసారస్వత సిద్ధిం కురుకురు। సకలవిధ దారిద్ర్య విద్రావణం కురు కురు। అపరమిత ఐశ్వర్యం కురు కురు। మంత్రసిద్ధిం వాక్సిద్ధిం జ్ఞానసిద్ధిం సకలవిద్యాప్రవీణం కురు కురు ఓం నమోభగవతే మహాకాలభైరవాయ తీక్ష్ణ దంష్ట్రకాలభైరవాయ అనంత సకలశత్రు సమ్మోహనాయ మాం రక్ష రక్ష మమ హృదయే స్థిరోభవ పరోక్ష వాక్సిద్ధి ప్రదోభవ। మాం రక్ష రక్ష మమపరివారాన్ రక్ష రక్ష। ఓం నమోభగవతే మహాకాలభైరవాయ వీర ఘోర తీక్ష్ణకాలదంష్ట్ర మహాకాలభైరవాయ మమ హృదయే సదా ఏహ్యేహి। స్థిరోభవ సుస్థిరోభవ। ఓం హ్రాం హ్రీం హ్రూం క్లీం బ్లాం క్రోం ఆం హ్రీం క్రోం శ్రీం మహాకాలభైరవాయ హుంఫట్ స్వాహా।

ఉపాసనావిధానము మరియు మహిమ : ఈ కాలభైరవ మాలా మంత్రానికి సంబంధించి ధ్యానము, ప్రదక్షిణలు, హోమాదులు మొదలగునవి అన్నీ కూడ ఈ పుస్తక విభాగమునందుగల ముందున్న మాలామంత్రమునకు చెప్పబడిన విధి విధానములనే అనుసరించి ఉపాసించగలరు. శుభం భూయాత్.

ఉపాసనా విధానము: –

సాధారణ సమయాలలో మాలమంత్ర పారాయణ లేక ధ్యానము: శుచి శుభ్రతలతో పంచపూజ నివేదనలతో నిత్యము పై మాలామంత్రమును 5 మార్లు ఉదయం, 5 మార్లు సాయంత్రం జపిస్తున్న సర్వ నవగ్రహదోషాలు నశించును.

సర్వరోగ సర్వభాధ, కాలసర్పదోష కుజ దోష, ప్రయోగాదులు నివారణకు ఉపాసన విధి ::

అష్టకష్టాలు అష్టదరిద్రాలు చుట్టుముట్టినపుడు పై మాలా మంత్రాన్ని ఉదయం 33సార్లు పారాయణను 96 రోజులు చేసి, 97వ రోజున శివునికి ఏకాదశ రుద్రాభిషేకం, నవగ్రహపూజ, శ్రీశైలదర్శనము చేయాలి. అంతా శుభమే జరుగుతుంది.

సాధకుడు శత్రుపరివేష్టితమై ఉన్న సమయంలోను, దుష్టగ్రహపీడా బాధాపరివేష్టితుడైయున్నపుడు ఆదివారం అమావాస్యనాడు ఊరిబయట మర్రిచెట్టు క్రిందకూర్చొని విధివిధానాలు సంకల్పము చెప్పుకొని ఏకదాటిగా 108 సార్లు పఠించిన యెడల శత్రుసమూహములెల్ల అంతరించిపోగలవు.

నివేదనలు:–

కాలభైరవునికి నిత్యము శక్తిమేరకు ఏదైనా ఒక నివేదన ఇస్తేచాలు. బెండకాయలు, నిమ్మకాయలు, చిట్టిగారెలు, వండినమాంసం, ఉడికిన గుడ్లు, మద్యం, బ్రాంది, నువ్వులు బెల్లం చలిమిడి, నవధాన్యాలపిండి, నవధాన్యాలగుగ్గిళ్లు, ఆవాలపిండి, బెల్లంపాయసం, నువ్వులు మిరియాలు కలిపిన క్షీరాన్నం మొదలగునవి ఇవ్వాలి. స్వామిని రక్తాక్షతలు, తమలపాకులతో పూజించాలి. తమలపాకులదండ, గారెలదండను స్వామికి వేయాలి.

కాలభైరవ దేవతా హోమమందు ఉపయోగించాల్సిన ప్రత్యేక సమిధలు (తీవ్రమైన సమస్యలకు) :–

ఆపదుద్ధారక వటుకభైరవునికి సంబంధించి శత్రునాశనకర ఘోరాతిఘోర రోగనాశనకర, ప్రయోగ సంబంద క్రియల ఆరోగ్య విద్యా ఉద్యోగ ఐశ్వర్యాభివృద్ధికి గాను, పై సమిధలు, గోమూత్రముతో బాటుగా బ్రహ్మజెముడు, నాగజెముడు, రుద్రజెముడు, మొద్దుజెముడు, కొబ్బరి, ఊడుగ కర్రలు, బ్రహ్మదండివేర్లు, బ్రహ్మదండిబస్మం, తాళకం, అభ్రకం,కీలస్తుప్పం, మైసాక్షి, లోబాన్, గుగ్గిలం, సాంబ్రాణి, నల్ల (రాతి) పటిక, నల్లనువ్వులు, మిరియాలు, గుమ్మడి ముక్కలు, మాంసము, నిమ్మడొప్పలు, నల్లనువ్వులతో చేసిన చిట్టిగారెలు, తిప్పతీగ, నవధాన్యాలు, మారేడు దళాలు, కాయలు, ఆవనూనె మొదలగు సమిధలు ద్రవ్యములు ఉపయోగించాలి. ఇంకనూ కరవీరపుష్పాలు, జాతిదానిమ్మ, మిరియాలు నువ్వులు కలిపిన క్షీరాన్నము,గంధపుచెక్క హోమమునందు వాడవలెను.

కాలభైరవుని ఉపాసన, పూజ, హోమాదులు చేయవలసిన శుభదినాలు, తిధులు, నక్షత్రాలు, రాశులు:-

కాలభైరవునికి సంబంధించి ఏ కార్యమైనా మొదలు పెట్టాలని బావిస్తే శని, మంగళవారాలు, ఈ వారాలతో కల్సిన అష్టమి, ఆరుద్ర నక్షత్రం, చతుర్థశి, అమావాస్య,పౌర్ణమి, ఆదివారం అమావాస్య దినాల్లో శుభప్రదం. ఇంకనూ మకర, కుంభ, మేష, వృశ్చిక రాశులవాళ్లు పూజలు వ్రతాలు, హోమాదులు చేస్తే ఫలితాలు అమోఘంగ ఉంటాయి. భైరవ సాధన దేవతావృక్షాలక్రింద

శివాలయంలో అడవిలో స్మశానంలోప నదీ సంగమక్షేత్రంలోను చేస్తే శీఘ్ర ఫలితము కల్గుతుంది. గృహంలో కూడ చేయవచ్చు.

దశాంగధూపము : -

ఈ పై ఉపాసనలు చేసినంతకాలము మరియు పర్వదినాలల్లో మంగళ శనివారాల్లోను సాధారణ దినాలలోను గృహములో రాత్రి 8 గంటల ప్రాంతంలో దశాంగధూపాన్ని వేసిన ఇంట్లోను, వంట్లోను ఉన్న నెగిటివ్ శక్తులు వెళ్లిపోతావి. ఈ దశాంగ మిశ్రమాన్ని సాంబ్రాణి, కుక్కాఆవాలు, తెల్లగుగ్గిలం (నల్లగుగ్గిలం), తెల్లఆవాలు, గోరింటాకు విత్తనాలు లేక ఆకుల పొడులు కలిపి చేస్తారు. ఈ ధూప మిశ్రాన్ని భైరవుని మూలమంత్రంతో జపించి ధూపం వేస్తే ఫలితం బాగా ఉంటుంది.

కాలభైరవ గాయత్రి మంత్రం: " ఓం దిగంబరాయ విద్మహే । శూలహస్తాయ ధీమహి ॥ తన్నో భైరవ: ప్రచోదయాత్॥

దీర్ఘకాలిక రోగ దీర్ఘకాలిక పీడా నివారక ఉన్మత్తభైరవ మహామంత్రము :

(The Bullet Proof Jacket to protect you from prolonged evil powers & Illness)

ఉపోద్ఘాతము :- ఈ ఉన్మత్తభైరవ మహామంత్రమును ఈ క్రింద చెప్పినరీతిగ ధ్యానించి, తర్వాత జలముతో రాగి ఆకుతోను, మారేడు దళాలతోను, తులసిదళాలతో మార్జనము చేసుకున్న ఎటువంటి రోగమైనా తగ్గుముఖము పట్టును.

ఉన్మత్తభైరవ మహామంత్రము : - " ఓం హ్రీం హ్రీం ఉం ఉం ఉన్మత్తభైరవాయ మమ దేహి మే సంపూర్ణ ఆరోగ్యం కురు కురు ఠ: ఠ: స్వాహా ॥"

మంత్రము-2 :- " ఓం నమోభగవతే ఉన్మత్తభైరవాయ మమ సర్వాభీష్టప్రదాయే మమాభీష్టం కురు కురు హుం ఫట్ స్వాహా ॥"

కావలసిన వస్తువులు : - జలము, జలపాత్ర, రావిఆకు, మారేడుదళములు కొన్ని, తులసి దళములు కొన్ని, నాన్చిన చెనగలు గుప్పెడు, హకీక్‌మాల.

ఉన్మత్తభైరవ దేవత గాయత్రి మంత్రము:-

"ఓం దిగంబరాయ విద్మహే। అశ్వవాహనాయ ధీమహి। తన్న: ఉన్మత్తభైరవ ప్రచోదయాత్" ॥


రోగనివారణకు ఉన్మత్తభైరవ మంత్రాన్ని ఉపాసించే విధము :-


దీర్ఘకాలిక వ్యాధితో బాధపడే రోగగ్రస్తులు పైన వ్రాసియున్న మొదటి మంత్రమును పూజ మందిరమునగాని, శివాలయంలోగాని, కాలభైరవాలయంలోగాని, రుద్రాక్షమాలతోగాని లేక తెల్లని హకీక్‌మాలతోగాని ఒక మంచి సోమవారం రోజున మొదలుపెట్టి నిత్యము 504 సార్లకు తక్కువకాకుండ 48 రోజులపాటు ధ్యానించాలి. పంచపూజలు, నివేదనలు అన్నీ ఆచరించాలి. దేవాలయంలోనైతే దీపారాధన, నైవేద్యమిస్తే సరిపోతుంది. ప్రతిరోజు పై సంఖ్యను జపము చేసి, జలంలో అర్పణ చేసిన తర్వాత, రావిఆకును మధ్యవేలు బొటనవ్రేలు ఉంగరపువ్రేలుతో పట్టుకొని పై మంత్రాన్ని జపిస్తూ ఒక 27 సార్లు శరీరముపైన జలాన్ని చల్లుకోవాలి. జలంలో కొద్దిపాటి పసుపును వేయాలి. అలాగే మారేడు దళములతోను తర్వాత తులసి దళాలతోను మంత్రాన్ని 108 సార్లు జపిస్తే సరిపోతుంది. అప్పుడే నాన్చిన శెనగలను ఒక గుప్పెడు లేక అంతకన్నా తక్కువైనాసరే కొన్ని మారేడుదళాలతో కలిపి తినాలి. ఇలా 48 రోజులు గాని 72 రోజులుగాని లేక 96 రోజులుగాని చేసిన రోగము తగ్గిపోవును. ఈ తంతు అంతా ఉదయం పూట చేయాలి. రాత్రికి కూడ ఒక మాల జపము ధ్యానం చేసి జలంతో అర్పణ చేసి, ఆ జలాన్ని స్వీకరించాలి. చివరి రోజున శివునకు ఏకాదశ రుద్రాభిషేకం చేయించాలి. ఇదే రోజు శ్రీశైలదర్శనము చేయాలి.

ఈకాలంలో ఉదయం ఏ సమయంలోనైనాసరే సూర్యభగవానుని " ఓం నమోభగవతే భాస్కరాయ మమ శరీరే సర్వగ్రహపీడా నాశనం కురు కురు స్వాహా ॥" మంత్రంతో 12 సార్లు చెప్పి ధ్యానించాలి. తులసిమాతకు నమస్కారం చేయాలి. పైన చెప్పిన ఉపాసనా దినాలలో ఆదివారాలు వచ్చే రోజులలో నవగ్రహాల దగ్గర (రవిగ్రహం దగ్గర) దీపారాధన చేసి, " ఓం ఆదిత్యాయచ సోమాయ మంగళాయ ..... రాహవే కేతవే నమః" శ్లోకంతో 108 ప్రదక్షిణలు తిరగాలి. సర్వరోగాలు నశిస్తాయి. ఇదే కాలంలో నిత్యము కాలభైరవ అష్టకాన్ని, బ్రహ్మకవచాన్ని వీలైనన్ని సార్లు పారాయణ చేయాలి. మహామంత్ర జపాన్ని సాయంత్రము కూడ చేసిన మంచి ఫలితాలు కలుగును.

అథభైరవ నామాని

ఓం నీలకంఠాయ నమః, ఓం విశాలాక్షాయ నమః, ఓం మార్తాండాయ నమః, ఓం మదన ప్రియాయ నమః, ఓం స్వచ్ఛందాయ నమః, ఓం సంతుష్టాయ నమః, ఓం ఖేచరాయ నమః, ఓం సచరాచరాయ నమః, ఓం హసితాంగధరాయ






నమః, ఓం క్రూరదంష్ట్రాయ నమః, ఓం మహోదరాయ నమః,
ఓం విశ్వరూపాయ నమః, ఓం విరూపాక్షాయ నమః, ఓం నానారూపధరాయ
నమః, ఓం వజ్రహస్తాయ నమః, ఓం మహాకాయాయ నమః, ఓం ప్రచండాయ
నమః, ఓం ప్రళయాంతకాయ నమః, ఓం భూమికంపాయ నమః, ఓం భీషణాయ
నమః, ఓం సంహారకుల పాలకాయ నమః, ఓం కందమూలాయ నమః,
ఓం ప్రజాపాలాయ నమః, ఓం రక్తాంగాయ నమః, ఓం పింగళాక్షాయ నమః,
ఓం అభ్రరూపాయ నమః, ఓం ధరాపాలాయ నమః, ఓం కుటిలాయ నమః,
ఓం మంత్రనాయకాయ నమః, ఓం రుద్రాయ నమః, ఓం పితామహాయ
నమః, ఓం విష్ణవే నమః, ఓం వటునాథ భైరవాయ నమ, ఓం కపాలాయ
నమః, ఓం భైరవాయ నమః, ఓం భేతాళాయ నమః, ఓం త్రినేత్రాయ నమః,
ఓం వరదాయ నమః, ఓం పర్వతవాసాయ నమః, ఓం శంకరాయ నమః,
ఓం శశిభూషణాయ నమః, ఓం యోగీశాయ నమః, ఓం బ్రహ్మరాక్షసభైరవాయ
నమః,ఓం సర్వజ్ఞభైరవాయ నమః,ఓం సర్వదేవేశాయ నమః, ఓం సర్వభూతహృ
స్థితాయ నమః, ఓం ఘోరనాథాయ నమః, ఓం భయహరాయ నమః,
ఓం ముక్తి ప్రదాయ నమః, ఓం కాలాగ్నిభైరవాయ నమః, ఓం మహారౌద్రభైరవాయ
నమః, ఓం దక్షిణాముఖస్థితాయ నమః (చతురస్రాంతే లోకపాలాన్ సమర్చయేత్)
ఓం ఇంద్రాయ నమః, ఓం అగ్నయే నమః, ఓం యమాయ నమః,
ఓం నిఋతయే నమః, ఓం వరుణాయ నమః, ఓం వాయవే నమః,
ఓం కుబేరాయ నమః, ఓం ఈశానాయ నమః (పద్మదళాగ్రేషు అష్టభైర)
ఓం అసితాంగభైరవాయ నమః, ఓం రురుభైరవాయ నమః, ఓం క్రోధభైరవాయ
నమః, ఓం ఉన్మత్తభైరవాయ నమః, ఓం కపాలభైరవాయ నమః,
ఓం భీషణభైరవాయ నమః, ఓం సంహారభైరవాయ నమః (తదష్టదళమధ్యేషు)
ఓం బ్రాహ్మ్యై నమః, ఓం మాహేశ్వర్యై నమః, ఓం కౌమార్యై నమః,
ఓం వైష్ణవ్యై నమః, ఓం వారాహ్యై నమః, ఓం ఇంద్రాణ్యై నమః,
ఓం చాముండాయై నమః, ఓం చండికాయై నమః, ఓం నారసింహ్యై నమః
ఓం వారాహ్యై నమః (షట్కోణపరితః) ఓం కౌమార్యై నమః, ఓం త్రిమూర్త్యై
నమః, ఓం కల్యాణ్యై నమః, ఓం రోహిణ్యై నమః, ఓం కాళికాయై నమః
ఓం చండికాయై నమః, ఓం శాంభవ్యై నమః, ఓం దుర్గాయై నమః
ఓం సుభద్రాయై నమః (దుర్గాపరితః) ఓం పుష్టికర్త్యై నమః, ఓం పార్వత్యై
నమః, ఓం త్రిమూర్త్యై నమః, ఓం కాళికాయై నమః, ఓం సుభగాయై నమః
ఓం మహిష్యై నమః, ఓం మాలిన్యై నమః, ఓం కాలసంకర్షిణ్యై నమః




ఓం అపరాజితాయై నమః, ఓం రుద్రాణ్యై నమః, ఓం భైరవ్యై నమః,
ఓం మహాలక్ష్మ్యై నమః, ఓం పీఠాధి నాయికాయై నమః, ఓం క్షేత్రాధినాయికాయై
నమః (షట్కోణేషు) ఓం నందాయై నమః, ఓం రక్తదంతాయై నమః,
ఓం శాంకర్యై నమః, ఓం సుజీవికాయై నమః, ఓం భ్రామర్యై నమః,
ఓం శివదూత్యై నమః (త్రికోణబాహ్యే వామపార్శ్వే) ఓం సురధాయై నమః
(దక్షిణే) సమాధయై నమః (సమీపస్థభాగే) ఓం తుర్యై నమః, ఓం కైటభాయై
నమః, ఓం దైత్యాయై నమః, ఓం చక్షురాయై నమః, ఓం చామరాయై నమః,
ఓం ఉదగ్రాయై నమః, ఓం హనువే నమః, ఓం అసిరోమాయై నమః,
ఓం భాస్కరాయ నమః, ఓం కాలాయ నమః, ఓం బిడాలకాయ నమః,
ఓం కరాళకాయ నమః, ఓంయిద్ధాతాయ నమః, ఓం తామ్రాయ నమః,
ఓం అంధకాయ నమః, ఓం ఉగ్రాస్యాయ నమః, ఓం ఉగ్రవీర్యాయ నమః,
ఓం త్రినేత్రకాయ నమః, ఓం దుర్ధరాయ నమః, ఓం దుర్ముఖాయ నమః,
ఓం ధూమ్రలోచనాయ నమః, ఓం చండాయ నమః, ఓం ముండాయ నమః,
ఓం రక్తబీజాయ నమః, ఓం నిశుంభాయ నమః, ఓం శుంభాయ నమః
(పూర్వే) ఓం దుర్గాయై నమః (పశ్చిమే) ఓం ఏకవీరాయ నమః (త్రికోణాగ్రే)
ఓం కామేశ్వరై నమః (దక్షిణకోణే) ఓం వజ్రేశ్వర్యై నమః (కోణత్రయేషు) ఓం
రత్యై నమః, ఓం మనోభవాయై నమః, ఓం ఇచ్ఛాశక్త్యై నమః, ఓం జ్ఞానశక్త్యై
నమః, ఓం క్రియాశక్త్యై నమః, ఓం మహాకాళ్యై నమః, ఓం మహాలక్ష్మ్యై నమః,
ఓం మహా సరస్వత్యై నమః (త్రికోణబిందోర్మధ్యే) (వామపార్శ్వే) ఓం
బటునాయకాయ నమః (దక్షిణే) ఓం త్రివేదభైరవాయ నమః (పృష్ఠభాగే) ఓం
కాలమృత్యవే నమః, ఓం వాణీ హిరణ్యగర్భాయ నమః (దక్షిణే) ఓం ఉ
మామహేశ్వరాభ్యాం నమః (ఉత్తరే) ఓం లక్ష్మీనారాయణాభ్యాం నమః
(బిందుబాహ్యే పూర్వభాగే) ఓం మహాకాళ్యై నమః (దక్షిణే) ఓం మహాలక్ష్మ్యై
నమః (ఉత్తరే) ఓం మహాసరస్వత్యై నమః (బిందుమధ్యే) ఓం చండికాయై
నమః (తస్మిన్ దక్షిణే) ఓం అధిదేవతాయై నమః, ఓం ధ్వజాసనాయ నమః
(ఉత్తరే) ఓం అష్టభుజాయై నమః, ఓం ప్రత్యధిదేవతాయై నమః (తత్సమీపే)
ఓం శ్రీ గురవే నమః, ఓం పరమగురవే నమః, ఓం పరమేష్ఠిగురవే నమః
ఇతి పీఠపూజా. విధిప్రకారేణ హంసగాయత్రీజపం కుర్యాత్ ॥





కాలభైరవ దశనామ రక్షాస్తోత్రం

శ్లో॥ కపాలీ కుండలీ భీమో భైరవో భీమవిక్రమః
వ్యాలోపవీతీ కవచీ శూలీ శూరః శివప్రియః
ఏతాని దశనామాని ప్రాతరుత్థాయ యఃపఠేత్
భైరవీ యాతనానస్యాద్ భయంక్వాపి నజాయతే ॥

ఉదయం లేవగానే ఎవరు ఈ స్తోత్రం చదువుతారో వారికి ఆ శుభం జరుగును.

అర్థం : పుర్రె ధరించినవాడు, చెవులకు కుండలములు, భీషణుడు అయినవాడు, భయంకరమైన శబ్దము చేయువాడు, భయంకరమైన పరాక్రమము కలవాడు, పామును జందెముగా ధరించువాడు, కవచము ధరించువాడు, శూలం ధరించువాడు, వీరుడు, శివునకు ఇష్టుడైనవాడు.

శనీశ్వరునియొక్క - గురువు కాలభైరవుడు

సూర్యభగవానుని కుమారుడు శని అవిటివాడు కావడంవల్ల తోటివారు హేళన చేస్తే భరించలేక బాధపడుతూంటే తల్లి చాయాదేవి, కాలభైరవుని గూర్చి తపస్సు చేయమని చెప్పింది. శని కాలభైరవ సాధనచేసి నవగ్రహము లలో అగ్రస్థానాన్ని ప్రధానస్థానాన్ని భైరవుడి అనుగ్రహంవల్ల పొందగలిగాడు. కాన శనిదోష నివారణకు కాలభైరవ సాధన ప్రత్యేకంగా చేయతగినది.

అష్టదిక్కులు	- అష్టభైరవులు	- అష్ట భైరవీ శక్తులు
తూర్పు	- అసితాంగ భైరవుడు	- బ్రాహ్మీశక్తి
ఆగ్నేయం	- రురు - భైరవుడు	- మహేశ్వరిశక్తి
దక్షిణం	- చండ - భైరవుడు	- కౌమారిశక్తి
నైరృతి	- క్రోధ - భైరవుడు	- వైష్ణవిశక్తి
పశ్చిమ	- ఉన్మత్త - భైరవుడు	- వారాహీశక్తి
వాయువ్య	- కపాల - భైరవుడు	- ఇంద్రాణిశక్తి
ఉత్తరం	- భీషణ - భైరవుడు	- చాముండిశక్తి
ఈశాన్యం	- సంహార - భైరవుడు	- మహాలక్ష్మిశక్తి





పరమంత్ర పరయంత్ర పరతంత్ర ప్రయోగ, సకల శత్రు సకలవ్యాధి నాశనకర మహాకాలభైరవ మాలామంత్రము

(The Bullet Proof to Protect you from all evil powers and enemies)

ఓం ఐం హ్రీం హ్రీం క్లీం నమో భగవతే మహాకాలభైరవాయ వీరభైరవాయ తీక్షణదంష్ట్ర కాలభైరవాయ సకలదారిద్ర్య ధ్వంసనాయ సకలాపత్ నివారణాయ సకల దుఃఖ నివారణాయ భూతప్రేత పిశాచ శాకినీ ఢాకినీ కామినీ మోహినీ నాగినీ హాకినీ బ్రహ్మరాక్షస గ్రహాన్ హన హన భంజయ భంజయ మారయ మారయ పరమంత్ర పరయంత్ర పరతంత్ర పరకట్టు పరవాటు పరవేటు పరజప పరతప పరహోమ ఔషదాస్త్ర శస్త్రాది సంహార సంహార మృత్యోర్మోచయ మోచయ నానావిధ సర్వజ్వరాన్ సర్వశూలబాధాన్ సర్వదీర్ఘ వ్యాధిన్ నానావిధ సర్పవిషాన్ సకలశత్రుమూకన్ నాశయ నాశయ॥ ఓం నమో భగవతే తీక్షణదంష్ట్ర మహాకాలభైరవాయ సర్వదిక్ క్షోభణకరాయ సదాశివాయ హుంఫట్ పరబ్రహ్మణే మహా కాలభైరవాయ స్వాహా॥

కాలభైరవ గాయత్రి మంత్రం :-

1. "ఓం దిగంబరాయ విద్మహే । శూలహస్తాయ ధీమహి ।
   తన్నో భైరవః ప్రచోదయాత్ " ॥
2. "ఓం కాలకాలాయ విద్మహే॥ కాలాతీతాయ ధీమః ॥
   తన్నో కాలభైరవః ప్రచోదయాత్ స్వాహా॥

పై కాలభైరవ మాలా మంత్ర ప్రభావము:-

ఇక్కడ ఇవ్వబడిన మహాప్రభావవంతమైన మహాశక్తివంతమైన అద్వితీయమైన అమోఘమైన పరప్రయోగ, శత్రునాశనకర, సకలవ్యాధి నాశనకర మహాకాలభైరవ, తీక్ష్ణదంష్ట్ర కాలభైరవ మంత్ర ప్రభావము చెప్పనలవిగాదు.

సాధారణ దినాలలో మాలామంత్ర ఉపాసన :-

ఆయుః ఆరోగ్య ఐశ్వర్యాభివృద్ధికి, సర్వారిష్టనివారణకు, సర్వాభీష్టసిద్ధికి, సకశత్రు నాశనానికి, సర్వరోగనాశనానికి నిత్యము ఉదయం 11 సార్లు రాత్రికి, 11 సార్లు, పర్వదినాలలోను అష్టమి, అమావాస్య పౌర్ణమి దినాలలో రోజు ఒక్కింటికి 54 మార్లు లేక 108 మార్లు ధ్యానించేది. పంచపూజ, నివేదనలు, భక్తి శ్రద్ధలతో పై విధంగ ఆరాధిస్తే సాధకుని, అతని కుటుంబమును తీక్షణదంష్ట్ర కాలభైరవస్వామి కంటికి రెప్పవలె కాపాడుతాడు. మాలామంత్ర ధ్యానానంతరము, కాలభైరవ గాయత్రీ మంత్రాన్ని శక్తిమేర సంఖ్యను జపించేది.

నిత్య నివేదన తప్పక ఇచ్చేది. నివేదనలు, హోమాదులు, మంచి విషయాలకు సంబంధించిన విషయాలు క్రింద వ్రాయబడినవిగాన చూడగల భైరవుని రక్తాక్షతలు, తమలపాకులు మారేడు దళాలు బియ్యం న మిశ్రమంతోను అర్చించాలి. చిట్టిగారెలదండను తమలపాకులదండను స్వా దండ వేయాలి.

మహావిపత్తులు, అష్టకష్టాలు, అష్టదరిద్రాలతోటి భూతప్రే ప్రయోగాలు చుట్టుముట్టినపుడు చేయాల్సిన ఉపాసనా విధి:-

పైన చెప్పబడిన విపత్కర పరిస్థితులు, శత్రుమూక దాడి చేస్తున్నపుడు సమర్థుడైన సాధకుడు పంచపూజాదులతోను. నైవేద్య వితరణతోను, హోమాదులతోను పై మాలామంత్రాన్ని ఉపాసించిన సర్వబాధలు క్రమీణా కనుమరుగై పోతాయి. నిత్యము సాధకుడు ఉదయం 108 సార్లు, సాయంత్రం 108 సార్లు 96 రోజులపాటు ఉపాసించాలి. 97 వ రోజున పరమశివునకు ఏకాదశరుద్రాభిషేకము శివాలయంలో చేయాలి. నవగ్రహదేవతలకు పూజలు, దానాలు ఇవ్వాలి. పైన చెప్పబడిన 96 రోజులు కాలంలో వచ్చు ఆదివారాల్లో నవగ్రహాల దగ్గర దీపము పెట్టి " **ఓం ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమ:** " శ్లోకంతో 108 ప్రదక్షిణలు చేయాలి. 97 వ రోజునే మాలామంత్ర కనీససంఖ్య (216 సార్లు) తో గోఘ్రుతముతో హోమము చేసి, 98వ రోజున శ్రీశైలము లేక వేములవాడ లేక స్వయంభూ కాలభైరవ క్షేత్ర దర్శనము, నిద్రచేసిన సర్వబాధలు మటుమాయము అవును. స్వామి అనుగ్రహము పరిపూర్ణంగ ఉండగలదు.

కాల భైరవ భగవానునికి నివేదనలు :-

సాధకుడు తాను చేస్తున్న 90 లేక 120 లేక 180 రోజులు సాధన కాలంలో నిత్యము ఉదయము భైరవునికి నివేదన ఇవ్వాలి. నిత్యము టెంకాయలు, నిమ్మకాయలు, (కుంకుమ,పసుపు అద్దినవి) నువ్వులతో చేసిన చిట్టిగారెలు, ఎండుకర్జూరాలు, గోరువెచ్చనిపాలు, వండిన మాంసం, ఉడికిన కోడిగుడ్లు మద్యం, బ్రాంది, నువ్వులనూనె వ్రాసిన రొట్టెలు, నల్ల నువ్వులు బెల్లం కలిపిన చిలిమిడి, తేనె, నల్లద్రాక్ష, నవధాన్యాల పిండి, పటికబెల్లాన్ని నెయ్యిని కలిపిన పిండి, మినపపిండికలిపిన పదార్థం, నవధాన్యాలను పోపుపెట్టిన గుగ్గిళ్లు ఆవాలపిండి, బెల్లం, పాయసము, కొబ్బరిబెల్లము, నువ్వులు, మిరియాలు కలిపిన పెరుగన్నము లేక పాలన్నము, అన్నం, కూరలు, చపాతీలు, మొదలగునవి ఆపదుద్ధారక వటుకభైరవునకు నివేదన లివ్వాలి. రోజూ తీర్థమును తీసుకోవాలి. నివేదన ఇచ్చిన పదార్థాలను కుక్కలకు ఆహారంగ పెట్టి తాము కొంత భుజించాలి. స్వామికి నిమ్మకాయలదండను, తమలపాకులమాలను అష్టమి రోజుదండ

వెయ్యాలి. అష్టమి దినాన గారెల దండను కుక్కకు వేయవలె. కుక్కలను హింసించరాదు. తమలపాకులతోను మారేడు దళాలతోను రక్తాక్షతలతోను స్వామి నర్చించాలి. నివేదనను మధ్యాహ్నం ఇస్తే మంచిది.

కాలభైరవునికి నివేదన ఇచ్చిన నివేదలను పదిమందికి పంచాలి. కొంత కుక్కలకు ఆహారంగా పంచాలి. అష్టమిరోజున నివేదన ఇచ్చిన గారెలను కుక్కకు దండగ వేయాలి. పర్వదినాల్లో గారెల దండను స్వామికి దండగ వేయాలి. స్వామిని రాత్రిళ్ళు సాధనచేస్తే అమోఘమైన ఫలితాలుంటాయి. కాలసర్ప దోషం, శనిదోషం నివారణగును. శివాలయంలోను, స్మశానంలోను, ఇంట్లోను సాధన చేయవచ్చు.

కాల భైరవుని మూలమంత్ర హోమము:-

హోమసమిధలు- స్వర్ణాకర్షణ భైరవునికి గృహములో తాను చేసిన జపానికి 10వ వంతు అలాగే భైరవ గాయత్రి మంత్రంలో కూడ 10వ వంతు జపహోమము చేయించవలెను. హోమ విధానానికి ఈ పుస్తకమందు ఇవ్వబడిన హోమ ప్రకరణమును చూడగలరు. ఆవుపేడతో హోమ మండపమును అలికి పుష్పాదులతో అలంకరించాలి. హోమగుండములో దేవతల కొరకు వేయవలసిన సమిధలు ఇవి. గోఘ్రుతము, రావి,మర్రి మర్రిఊడలు, మేడి, రేగు, మోదుగ, జువ్వి, వేప, మారేడు, తులసి,తెల్లజిల్లేడు లేక మామూలు జిల్లేడు, మామిడి, జమ్మి, నల్లనువ్వులు, తిప్పతీగ, షోడశిపుష్పాలు, మందార పుష్పాలు, పాయసము, ఉత్తరేణి, ఆముదము కర్రలు, ఆవుపిడకలు, కరవీరపుష్పాలు, దానిమ్మ, జాజిపుష్పాలు, నవధాన్యాలు, నువ్వులు మిరియాలు కలిపిన పెరుగన్నము, లేక పాలన్నము తీపి పొంగలి మొదలగు సమిధలు, పదార్థములు, ద్రవ్యములు ఉపయోగించాలి. ఇంకను జాతి, దానిమ్మ, జపా పుష్పాల తో హవనం చేయాలి.

చేతబడులు, సర్ప నాగ దోష నివారణకు హోమ సమిధలు:-

సాధకునికి, ఉపాసకునికి, అతని కుటుంబసభ్యులకు ప్రయోగాలు, చేతబడి, చిల్లంగి, తొక్కిడ సంబంధ బాధలు బాణామతి మరియు కుజ, రాహు, కేతు, కుజక్షేత్రాన ఉన్న పాపగ్రహాల బాధల వల్ల నాగదోషాలు బాధిస్తున్నపుడు ఈ క్రింది సమిధలు ఉపయోగించాలి. అవి నాగముష్టి, నాగకేశరాలు విషముష్టి, పిప్పళ్లు, తిప్పతీగ, ఎండిన గుమ్మడి ముక్కలు, రేగు, పంచగవ్యాలు, గరుడమూలిక, సర్పాక్షి, బ్రహ్మదండి, వేపనూనె, ఆదనూనె, ఆవాలు, ఇండిగురిజతీగ(కాలసర్పదోషానికి), సొంటి, త్రిఫలాలు, త్రికటువులు, ఇంగువ, వ్యాఘ్రపాదం, మేకపాలు(ఈ మేకపాలల్లో ఆయుర్వేదమూలికలను ముంచి హోమగుండంలో వేయాలి), మిరియాలు హవనము చేయాలి.

అలాగే నపుంసకత్వానికి, భూతజ్వరాలకు, పక్షవాతానికైన చిట్టాముదము వేళ్ళ,

మామిడి వేళ్లు, తెల్లతెగడవేరు, నీలోత్పలం, తగరం, చెంగల్వకోష్టు, యష్టిమధురము, తెల్లచందనం, లక్ష్మణవేరు, మంజిష్ట, అతిమధురం, పసుపు, ముత్తువ, పులగం, మేధ, అశ్వగంధ, పసుపు,ఇంగువ, పదార్థాలను సమిధలు ఉపయోగించిన అనారోగ్యాలు నివారణగును, సర్పదోషం నివారణగును, హోమం చేయడానికి సమర్థులైన ఋత్విక్కులను నియమించుకోవాలి.

కాలభైరవ దేవతా హోమమందు ఉపయోగించాల్సిన ప్రత్యేక సమిధలు (తీవ్రమైన సమస్యలకు) :-

ఆపదుద్ధారక వటుకభైరవునికి సంబంధించి శత్రునాశనకర ఘోరాతిఘోర రోగనాశనకర, ప్రయోగ సంబంధ క్రియల ఆరోగ్య విద్యా ఉద్యోగ ఐశ్వర్యాభివృద్ధికి గాను, పై సమిధలు, గోఘృతముతో బాటుగా బ్రహ్మజెముడు, నాగజెముడు, రుద్రజెముడు, మొద్దుజెముడు, కొబ్బరి, ఈదుగ కర్రలు, బ్రహ్మదండివేర్లు, బ్రహ్మదండిబస్మం, తాళకం, అభ్రకం,కీలసున్నం, మైసాక్షి, లోబాన్, గుగ్గిలం, సాంబ్రాణి, నల్ల (రాతి) పటిక, నల్లనువ్వులు, మిరియాలు, గుమ్మడి ముక్కలు, మాంసము, నిమ్మడొప్పలు, నల్లనువ్వులతో చేసిన చిట్టిగారెలు, తిప్పతీగ, నవధాన్యాలు, మారేడు దళాలు, కాయలు, ఆవనూనె మొదలగు సమిధలు ద్రవ్యములు ఉపయోగించాలి. ఇంకను కరవీరపుష్పాలు, జాతిదానిమ్మ, మిరియాలు నువ్వులు కలిసిన క్షీరాన్నము,గంధపుచెక్క హోమమునందు వాడవలెను.

కాలభైరవుని ఉపాసన, పూజ, హోమాదులు చేయవలసిన శుభదినాలు, తిధులు, నక్షత్రాలు, రాశులు:-

కాలభైరవునికి సంబంధించి ఏ కార్యమైనా మొదలు పెట్టాలని బావిస్తే శని, మంగళవారాలు, ఈ వారాలతో కల్సిన అష్టమి, ఆరుద్ర నక్షత్రం, చతుర్థి, అమావాస్య,పౌర్ణమి, ఆదివారం అమావాస్య దినాల్లో శుభప్రదం. ఇంకను మకర, కుంభ, మేష, వృశ్చిక రాశులవాళ్లు పూజలు వ్రతాలు, హోమాదులు చేస్తే ఫలితాలు అమోఘంగ ఉంటాయి. భైరవ సాధన దేవతావృక్షాలక్రింద శివాలయంలో అడవిలో స్మశానంలో నదీ సంగమక్షేత్రంలోను చేస్తే శీఘ్ర ఫలితము కల్గుతుంది. గృహంలో కూడ చేయవచ్చు.

దశాంగధూపము : -

ఈ పై ఉపాసనలు చేసినంతకాలము మరియు పర్వదినాలలోను మంగళ శనివారాల్లోను సాధారణ దినాలలోను గృహములో రాత్రి 8 గంటల ప్రాంతంలో దశాంగధూపాన్ని వేసిన ఇంట్లోను, వంట్లోను ఉన్న నెగిటివ్ పవర్స్ వెళ్లిపోతావి. ఈ దశాంగ మిశ్రమాన్ని సాంబ్రాణి, కుక్కఆవాలు, తెల్లగుగ్గిలం

(నల్లగుగ్గిలం), తెల్లఆవాలు, గోరింటాకు విత్తనాలు లేక ఆకుల పొడరుల తో క్రేస్తారు. ఈ ధూప మిశ్రాన్ని భైరవుని మూలమంత్రంతో జపించి ధూపం వేస్తే ఫలితం బాగా ఉంటుంది.

సర్వమంగళ ప్రదాయక శ్రీమహాకాలభైరవ మహా మాలామంత్రము

మాలామంత్రము :- " ఓం ఐం హ్రీం శ్రీం క్లీం నమోభగవతే మహాకాలభైరవాయ సకలసిద్ధికరాయ దిగంబరాయ సర్వమంగళ స్వరూపాయ వాంఛిత ఫలప్రదాయ సర్వజీవ వశీకరాయ దారిద్ర్య విధ్వంసనాయ పరమమంగళాయ సర్వదు:ఖ నివారణాయ ఈశ్వరపుత్రాయ సకలసంపత్తికరాయ సప్రకాశాయ ఓం హ్రీం శ్రీం హ్రాం హుంఫట్ స్వాహా ॥"

కాలభైరవ గాయత్రి మంత్రము:-

" ఓం దిగంబరాయ విద్మహే । శూలహస్తాయ ధీమహి।
తన్నో భైరవ: ప్రచోదయాత్ "॥


మూలమంత్ర ఉపాసనా విధివిధానాలు:-


నిత్యసాధనకు సాధారణ దినాలలో ఉపాసనకు : ప్రతిరోజు శుచి శుద్ధక్రియలతో పంచపూజతో, నైవేద్య సమర్పణతో ఉదయం 108 సార్లు రాత్రికి 54సార్లు ధ్యానించిన భైరవుని అనుగ్రహము ద్వారా సర్వాభీష్టసిద్ధి కల్గును. సర్వబాధలు నిర్వీర్యమగును.

పై మూలమంత్ర సిద్ధికి ఉపాసనా విధి :

మంత్రసిద్ధికి నిత్యము 1008 సార్లు ఉదయము, సాయంత్రం 504 సార్ల వంతున 96 రోజులు ధ్యానించిన మంత్రసిద్ధి కల్గును. 97 వ రోజున శివునకు ఏకాదశ రుద్రాభిషేకం, హోమాదులు నిర్వహించి శ్రీశైల దర్శనం చేసిన పూర్ణ మంత్ర సిద్ధి కల్గును. స్వామిని తమలపాకులతోను, నువ్వులు, బియ్యం విశ్రమం, మారేడు దళాలతోను, రక్తాక్షతలతోను, ఎర్రనిపూలతోను అర్చించాలి. అష్టమి రోజున గారెలదొండను, తమలపాకుల దండను స్వామికి వేయాలి. నివేదనలతో కొంతభాగము కుక్కలకు ఆహారంగ ఇవ్వాలి. కుక్కలను హింసించరాదు. అష్టకష్టాల అష్టదరిద్రాల నవగ్రహ(శని) బాధా నివారణకు ప్రత్యేక అనుష్టాన ప్రక్రియ. సర్వమంగళములు చేకూర్చును.

సర్వ బాధల ఉపశమనానికి నిత్యము పై మూలమంత్రాన్ని 1008 సార్లు ఉదయము, సాయంత్రం 504 సార్లు జపించి (96 రోజులు) 97 వ రోజున





జపించిన మంత్ర సంఖ్యకు 10వ వంతు హోమము, తర్పణము, మార్జనము, అన్న సమారాధన చేసి, అదే రోజు శివునకు ఏకాదశ రుద్రాభిషేకాన్ని చే 98 వ రోజు శ్రీశైలములాంటి దివ్య క్షేత్రాన్ని దర్శించి నిద్రచేసిన స బాధలుపశమిస్తవి. సర్వాభీష్టసిద్ధి కల్గును. జాతక స్థితి కఠినంగా ఉన్న ఈ పుస్తకంలో ఉన్న శని- శనిదీపం అనే దాని క్రింద వ్రాసిన శనిదీపా శనివారాలు తప్పక ఆచరించేది.

మంత్ర ప్రయోగజనము:-

ఈ మాలామంత్ర అనుష్టానమువలన సాధకునికి ఆయు: ఆరో విద్యా, ఉద్యోగములందు, వ్యాపారాదులందు సర్వశుభములు కల్గును. కో కోర్కెలన్న నెరవేరతాయి. సర్వదు:ఖ బాధలన్నీ నివారించబడతాయి. వివా శుభకార్యములు ఎటువంటి ఇబ్బంది లేకుండా జరిగిపోతాయి. పు పౌత్రాభివృద్ధి కల్గును. ధనలోపముండదు. దారిద్ర్యబాధలుపశమిస్తా కాలభైరవుని పరిపూర్ణ అనుగ్రహము కల్గుతుంది. ఈ మహామంత్ర ధ్యానం భాగంగ భాగంగ కాలభైరవ అష్టకాన్ని 8 సార్లు, బ్రహ్మకవచాన్ని 3 సా పారాయణ చేసి, పారాయణ ఫలితాన్ని గంగా జలంతో పళ్లెంలో అర్పణ చేయా







అసాధ్యసాధక కార్యసాఫల్యతకు సకలాపత్ నివారణకు మహాకాలభైరవ మహామంత్రము

మూలామంత్రము:-" ఓం ఐం హ్రీం శ్రీం క్లీం నమో భగవతే కాలభైరవాయ అసాధ్యం మమ కార్యేషు జ్వల జ్వల ప్రజ్వల అసాధ్యం సాధయ సాధయ మాం రక్ష రక్ష సర్వదుష్టేభ్యో హుంఫట్ స్వాహా ॥"

మూలమంత్ర ఉపాసనా విధివిధానాలు:-

నిత్యసాధనకు సాధారణ దినాలలో ఉపాసనకు :: ప్రతిరోజు శుచి శుద్ధక్రియలతో పంచపూజతో, నైవేద్య సమర్పణతో ఉదయం 108 సార్లు రాత్రికి 54సార్లు ధ్యానించిన భైరవుని అనుగ్రహము ద్వారా సర్వాభీష్టసిద్ధి కల్గును. సర్వబాధలు నిర్వీర్యమగును.

పై మూలమంత్ర సిద్ధికి ఉపాసనా విధి ::

మంత్రసిద్ధికి నిత్యము 1008 సార్లు ఉదయము, సాయంత్రం 504 సార్ల వంతున 96 రోజులు ధ్యానించిన మంత్రసిద్ధి కల్గును. 97 వ రోజున శివునకు ఏకాదశ రుద్రాభిషేకం, హోమాదులు నిర్వహించి శ్రీశైల దర్శనం చేసిన పూర్ణ మంత్ర సిద్ధి కల్గును. స్వామిని తమలపాకులతోను, నువ్వులు, బియ్యం మిశ్రమం, మారేడు దళాలతోను, రక్తాక్షతలతోను, ఎర్రనిపూలతోను అర్చించాలి. అష్టమి రోజున గారెలదొండను, తమలపాకుల దండను స్వామికి వేయాలి. నివేదనలతో కొంతభాగము కుక్కలకు ఆహారంగ ఇవ్వాలి. కుక్కలను హింసించరాదు. అష్టకష్టాల అష్టదరిద్రాల నవగ్రహ(శని) బాధా నివారణకు ప్రత్యేక అనుష్టాన ప్రక్రియ. సర్వమంగళములు చేకూర్చును.

::సర్వ బాధల ఉపశమనానికి నిత్యము పై మూలమంత్రాన్ని 1008 సార్లు ఉదయము, సాయంత్రం 504 సార్లు జపించి (96 రోజులు) 97 వ రోజున జపించిన మంత్ర సంఖ్యకు 10వ వంతు హోమము, తర్పణము, మార్జనము, అన్న సమారాధన చేసి, అదే రోజు శివునకు ఏకాదశ రుద్రాభిషేకాన్ని చేసి, 98 వ రోజు శ్రీశైలములాంటి దివ్య క్షేత్రాన్ని దర్శించి నిద్రచేసిన సర్వ బాధలుపశమిస్తవి. సర్వాభీష్టసిద్ధి కల్గును. జాతక స్థితి కఠినంగా ఉన్నప్పుడు ఈ పుస్తకంలో ఉన్న శని- శనిదీపం అనే దాని క్రింద వ్రాసిన శనిదీపాన్ని 3 శనివారాలు తప్పక ఆచరించేది.

కాలభైరవగాయత్రి:-

1. ఓం దిగంబరాయ విద్మహే॥ శూలహస్తాయ ధీమహి ।
   తన్నో భైరవ: ప్రచోదయాత్॥
2. ఓం కాలకాలాయ విద్మహే। కాలాతీతాయ ధీమహి।
   తన్నోకాలభైరవః ప్రచోదయాత్ స్వాహా ॥

పై అసాధ్య సాధక మంత్ర ప్రయోజనము :-

పై మంత్రాధి దేవత కాలభైరవుడు. పైన వ్రాసినట్లు సాధకుడు కాలభైరవుని ఉదయం, సాయంత్రం ఉపాసిస్తే దు: సాధ్యమైనటువంటి కఠినమైనటువంటి కార్యములు సుసాధ్యమవుతాయి. తీవ్ర అనారోగ్య సమస్యలు నివారణ అవుతాయి. కోర్టుకేసులు న్యాయమైనవి అయితే తప్పక విజయము సాధిస్తారు. విద్యావిషయములందు విజయము సాధిస్తారు. ఉద్యోగ అభివృద్ధి కల్గుతుంది. వ్యాపారాభివృద్ధి కల్గుతుంది. మిత్రుల సహకారము కల్గుతుంది. భూత ప్రేత పిశాచ శాకినీ ఢాకినీ కామినీ మోహినీ ప్రయోగ తంతు బాధలన్నీ మటుమాయమవుతాయి. విజయము సాధించమనుకున్న అన్ని విషయములలో కార్యానుకూలత సిద్ధిస్తుంది. కాలభైరవ దేవతానుగ్రహము కలుగుతుంది. ఈ ఉపాసనలో భాగంగా సాధకులు కాలభైరవ అష్టకాన్ని 8 పర్యాయములు, అలాగే బ్రహ్మ కవచమును 3 సార్లు పారాయణ చేసి, పారాయణ ఫలితాన్ని గంగాజలంతో పళ్లెంలో అర్పణచేసి, తీర్థప్రసాదాలు తీసుకోవలయును.

గృహంలో చోరభయం, లేకుండ చేసే చోరస్తంభన కాలభైరవ మహామంత్రము

మూలామంత్రము:- " ఓం క్లీం వైష్ణవ్యై నమ: క్రోం క్రోధభైరవాయ నమ: ఓం క్లీం కృష్ణపుత్రాయ నమ: సర్వచోరాన్ స్తంభయ ఛేదయ ఛేదయ హుంఫట్ స్వాహా ॥

(The Kalabairava Power which Prevent from all Roberies and thieves activities)

మూలమంత్ర ఉపాసనా విధానము- ఫలితములు:-

మంత్రానుష్ఠాన ఫలితములు :- విధివిధానము ప్రకారము పై చోరస్తంభన మహామంత్రాన్ని ఉపాసించి క్రోధభైరవ భగవానుని అనుగ్రహము పొందితే తాను నివసిస్తున్న గృహములోకి దొంగలు ప్రవేశించలేరు.ఒకవేళ

ప్రవేశించినా స్తంభీభూతులై నిర్వీర్యులై పోతారు. భయపడి పారిపోతారు. దొంగలకుగృహమును చూచిన వెంటనే క్రోధభైరవుడు ఆగ్రహానికి గురియై స్తంభీభూతులై నిశ్చేష్టులౌతారు.

మూలమంత్రోపాసనా విధి విధానము :-

ప్రభావవంతమైన పై క్రోధభైరవుని మూలమంత్రమును శుచీభూతుడైన సాధకుడు భక్తిశ్రద్ధలతో, పంచపూజ, నివేదనలతో క్రోధభగవానుని ఆరాదిస్తూ మూలమంత్రమును ప్రతిరోజు 504 లేక 756 లేక 1008 సార్లు జపిస్తూ కేవలం 48 రోజులు జప ధ్యానాదులుతో ఆరాదిస్తే మంత్రసిద్ధి కల్గి, క్రోధభైరవుని అనుగ్రహము పొందిన సాధకుని గృహములోకి చోరులు రాకుండ స్వామి కాపాడు. 48 రోజుల ధ్యానానంతరము 49వ రోజున శివునకు ఏకాదశ రుద్రాభిషేకము మరియు గోఘృతములోను హోమసమిధలతోను హోమగుండమున తాను ధ్యానించిన జప సంఖ్యకు 10వ వంతు సంఖ్యన హోమము చేసి, తదుపరి తత్ దశాంశము తర్పణము, తత్ దశాంశము మార్జనము, అన్న సంతర్పణ చేసిన దైవానుగ్రహము కలిగి చోరభయము నశించును. ఉపాసనకు నల్లని వస్తువులు ధరించాలి.

నివేదనలు:-

నిత్యపూజావిధిలో స్వామికి బెల్లపుపాయసము, టెంకాయలు, నిమ్మకాయలు, చిట్టిగారెలు, ఉడికిన మాంసము, ఉడికిన కోడిగుడ్లు, మద్యం, బ్రాంది, నల్లద్రాక్ష, బెల్లం నల్లనువ్వుల మిశ్రమ చలిమిడి, పోపుపెట్టిన గుగ్గిళ్లు, ఆవాలపిండి, నువ్వులు మిరియాలు కలిసిన పాలన్నము నివేదనలు ఇవ్వాలి. స్వామికి నివేదన ఇచ్చిన గారెల దండ మరియు నిమ్మకాయల దండలు అష్టమినాడు వేయాలి. స్వామికి నివేదన మధ్యాహ్నాం ఇస్తే మంచిది.

క్రోధభైరవునికి ప్రతిరోజు జపానంతరము చేసిన జపంలో 10వ వంతు ఈ క్రింది గాయత్రీమంత్రంతో ధ్యానించాలి. భైరవుని రక్తాక్షతలతో పూజించాలి. స్వామికి తమలపాకులదండను వేయాలి. తమలపాకులతో స్వామిని పూజించాలి. మారేడుదళాలతో పూజించాలి.

క్రోధభైరవ గాయత్రి:-

ఓం దిగంబరాయ విద్మహే। గరుడవాహనాయ ధీమహి।
తన్నః క్రోధ భైరవ: ప్రచోదయాత్॥

(మూలమహామంత్ర ధ్యానము అనంతరము భైరవగాయత్రీ మంత్రాన్ని కనీసము 27 సార్లైనా చేయవలెను).

హోమమునందు హవనము చేసే హోమ సమిధల వివరాలకు "స్వర్ణాకర్షణ భైరవ మహామంత్ర ఉపాసన" క్రింద ఇవ్వబడిన వాటిని చూడగలరు. వైష్ణవోపాసకులు, గరుడ, హనుమ, సుదర్శన, నృసింహ, లక్ష్మీనారాయణ, వరాహ, దధివామన, కృష్ణాది భక్తులు ముందుగా క్రోధభైరవుని ఉపాసన చేయాలి. ఈయన నైఋతి దిశకు అధిపది. విష్ణుక్షేత్ర పాలకుడు.

ఇతర ఉపాసన వివరాలకు స్వర్ణాకర్షణ భైరవ ఉపాసనలో (ఈ పుస్తకంలో) వ్రాసిన వాటిని చదివి ఆచరించగలరు. భైరవోపాసన దేవతావృక్షముల క్రింద, గృహములో శివాలయంలో, అడవిలో, నదీసంగమ క్షేత్రంలో శ్మశానంలో చేస్తే భైరవులు కరుణించి మంత్ర సిద్ధిని కలుగజేస్తారు. నివేదనలను మధ్యాహ్నకాలంలో ఇస్తే కాలభైరవుడు సంతోషిస్తాడు. రాత్రిపూట ధ్యానం విషయ ఫలాన్నిస్తుంది. శివాలయంలోను, నదీ తీరంలోను, నదీ సంగమ శైవక్షేత్రాలలోను, స్మశానంలోను, మారేడు వృక్షముక్రింద జప ధ్యానాదులు చేసిన శీఘ్రఫలితము ఉంటుంది. స్వగృహంలో కూడ గురువు సలహాతో పూజాదికాలు చేయవచ్చు. ఉపాసనకు భక్తి శ్రద్ధలతో గురువు పర్యవేక్షణలో చేస్తే ఫలితం బాగా ఉంటుంది. నియమాల నన్నింటిని తూ చా తప్పక పాటించాలి.

మంత్రోపాసన ప్రయోజనము :-

ఈ చోరస్తంభన మహామంత్రమును ఉపాసిస్తే తన గృహములోకి దొంగలు ప్రవేశించలేరు. ప్రవేశించినా స్తంభీభూతులౌతారు. దొంగల కాళ్ళ చేతులు కదలకుండ కాలభైరవుడు స్తంభింపజేయును. యాత్రలందు, పరాయి ఊళ్ళ ప్రయాణములందు కాలభైరవుడు తోడుగ ఉంటాడు దొంగల భయముండదు.

సర్వదుష్టగ్రహ నాశనకర సర్వకార్యసాధనకర మహాకాలభైరవ మాలామంత్రము

(The Bullet Proof to Protect you from all evil Powers)

మాలా మంత్రము :- " ఓం నమో భగవతే ప్రచండ ప్రతాపరుద్రమహా కాలభైరవాయ విజయ కాలభైరవాయ స్తంభినీ, మోహినీ, వశీకరణీ, విద్వేషిణీ మారిణీ, పంచీకరణీ, నామపదమ్ బంధన బలముఖ బంధన గ్రామముఖ


బంధన నారీముఖ బంధన మకర చౌషష్టి బంధన సింహ వ్యాఘ్ర వరాహ సర్ప వృశ్చిక భూతచరాగ్ని బాధా పాషాణ నిర్వాంత సర్వవైరిముఖ బంధన కుంజర వృషభ మహిష భల్లూక ముఖ బంధన వీర కాలభైరవాయ చండరూపాయ సంహారరూపాయ శివపుత్రాయ పాతు పాతు బాంధవ విక్రమ కైలాసనాధాయ శత్రువిధ్వంసనశత్రుక్షయాయ ఓం హ్రాం హ్రీం ఏహి ఏహి సర్వవిషయే సర్వజన వశీకరణ పరబలం ఖాదయ ఖాదయ మమ సర్వకార్యాణి సాధయ సాధయ। మమ శత్రుపక్షం నాశయ నాశయ ఓం హ్రాం హ్రీం హ్రూం హుంఫట్ స్వాహా ॥"


ఉపాసనా విధానము :- సర్వకార్యసిద్ధికర సర్వదుష్టగ్రహ నాశనకర మహాకాలభైరవ మాలామంత్రము మహామహిమాత్మకము అయినది. మానవుల బాధాకరమైన జీవితమును చక్కదిద్ది సకల బాధలనుండి విముక్తిని కల్గిస్తుందీ మాలామంత్రము. చక్కని శుభదినాన శుచీభూతుడై పంచపూజ నివేదన సహితంగాను, గణపతి గురు ప్రార్థనచేసి, భైరవుని అష్టోత్తర శతనామావళితో స్వామిని అర్చించిన అనంతరము మాలామంత్రమును జపించవలెను.

భైరవుని నిత్యము రక్తాక్షతలు, తమలపాకులు, మారేడుదళాలు బియ్యము మరియు నువ్వులమిశ్రమంతో అర్చన చేయాలి. ఏమీ లేకపోయినా భావనామాత్రంగా చేయవచ్చు. భైరవునికి నువ్వులతో చేసిన చిట్టిగారెలదండను. తమలపాకుల దండను స్వామి విగ్రహానికి ఫోటోకు గాని వేయాలి. ఈ మంత్రాన్ని శివాలయంలోను, స్మశానంలోను, నదీతీరక్షేత్రాల్లోను దేవతా వృక్షాలక్రింద జపించాలి. నిత్యము 108 నుండి 216 సార్లు ధ్యానిస్తూ 48 రోజులు జపించిన మంత్ర సిద్ధి కలుగును. తదుపరి ఇతర మాలామంత్రములలో చెప్పినట్లు హోమము, తర్పణము, మార్జనము, పేదవార్కి అన్న సంతర్పణ చేసి, శ్రీశైలదర్శనము చేసిన మంత్రసిద్ధి కల్గుటేగాక సర్వాభీష్టసిద్ధి కల్గును. నైవేద్య వితరణ కూడ ఈ పుస్తకములోని ఇతర మాలామంత్రాలు లో వ్రాసిన విధంగ నైవేద్యం ఇవ్వగలరు. మూలామంత్ర జపానంతరము " కాలభైరవుని గాయత్రీని కనీసం నిత్యము 54 సార్లు చేయాలి.

కాలభైరవ గాయత్రి:-

" ఓం దిగంబరాయ విద్మహే ॥ శూలహస్తాయ ధీమహి॥
తన్నో భైరవ: ప్రచోదయాత్"॥





మంత్ర సాధనవల్ల ప్రయోజనము:-

మంత్రోపాసన వల్ల సర్వకార్యాలు సిద్ధిస్తాయి. సర్వదోషాలు నశిస్తాయి. రాహు కేతు కుజ శని దోషాలు నశిస్తాయి. విషమును చిందించే విషప్రయోగాలు నాశనమగును. చేతబడి, చిల్లంగి లాంటి ప్రయోగాలు నిర్వీర్యమగును. ఉపాసన కాలాల్లో శివాలయ దర్శనం గావించేది. నియమాలన్నీ తప్పక ఆచరించేది. నివేదనలు, ఉపాసన, హోమ సమిధల కొరకు ఈ పుస్తకంలో ఇతర మహామంత్రములు, మాలా మంత్రములను చూడగలరు.

దుష్ట గ్రహ నాశన మహాకాలభైరవ మాలామంత్రము

(The Bullet Proof to Protect from all evil and Bad Powers)

మాలా మంత్రము :- ఓం నమో భగవతే మహాకాలభైరవాయ మహాభూతేశ్వరాయ కలి కలి నఖాయ రౌద్ర దంష్ట్రాకరాళవక్త్రాయ త్రినయనాయ ధగద్ధగిత పింగళ లలాట నేత్రాయ తీవ్రకోపానల అమితతేజ శూల ఖడ్గ ఖట్వాంగ అంకుశ పాశ పరశు హస్తాయ బస్మరాగరంజితాయ జయ జయ భూతనాథాయ వైష్ణవ కౌమారీ మహేశ్వరి ఇంద్రాణీ చాముండా శక్తి సహితాయ అసురాత్మక రూపం నృత్య నృత్య చల చల పాశేన బంధ బంధ హుంకారేణ త్రాసయ త్రాసయ వజ్రదండేన హన హన నిశితఖడ్గేణ ఛింది ఛింది శూలాగ్రేణ చింది చింది ముద్గరేణ చూర్ణయ చూర్ణయ పరమంత్ర పరయంత్ర పరతంత్ర పరకృత్య పరవాటు పరవేటు పరజప పరతప పరహోమ ఔషదాస్త్ర శస్త్రాణి సంహర సంహర సర్వదుష్టగ్రహాన్ ఆవేశయ ఆవేశయ హుంఫట్ స్వాహా ॥

కాలభైరవ గాయత్రీ మంత్రం:-

1. " ఓం దిగంబరాయ విద్మహే। శూలహస్తాయ ధీమహి।
   తన్నోభైరవః ప్రచోదయాత్॥"

2. ఓం కాలకాలాయ విద్మహే। కాలాతీతాయ ధీమహి।
   తన్నోకాలభైరవః ప్రచోదయాత్ ॥





సకలాపత్ నివారక మహాకాలభైరవ మహామంత్రం

మూలమంత్రము :- " ఓం ఐం హ్రీం శ్రీం క్లీం నమో భగవతే మహాకాలభైరవాయ సకలాపత్ నివారకాయ । మమ కార్యేషు జ్వల జ్వల ప్రజ్వల ప్రజ్వల అసాధ్యం సాధయ సాధయ । మాం రక్ష రక్ష । మమ సకుటుంబాన్ రక్ష రక్ష । సర్వదుష్టేభ్యోం హుంఫట్ స్వాహా॥"

మహాకాలభైరవ మంత్రోపాసన విధానము :-

సాధారణ రోజువారీ సమయాల్లో అనుష్టానము :-

సాధారణ దినాలలో భక్తులు నిత్యము పై సకలాపత్ నివారక మహాకాలభైరవ మహామంత్రాన్ని నిత్యము 108 సార్లు ఉదయం, సాయంత్రం 108 సార్లు జపిస్తున్న భైరవ భగవానుడు సాధకుని అతని కుటుంభ సభ్యులకు వచ్చే సర్వ ఆపదలనుండి ఎల్లపుడు కాపాడతాడు. స్వామికి శుచి శుభ్రత పంచపూజ నివేదనలు, తప్పక ఆచరించాలి. నివేదనలు, హోమము, హోమసమిధలు గూర్చి ఈ క్రింద వివరింపబడినది. స్వామిని రక్తాక్షతలు, తమలపాకులు నువ్వులు బియ్యం మిశ్రమ దాన్యంతో అర్చన చెయ్యాలి. అలాగే గారెలదండను,తమలపాకుల మాలను స్వామిక వేయాలి.

మూలామంత్ర సిద్ధికి సాధకుడు చేయాల్సిన అనుష్టానం :-

పైన లిఖించబడిన సకలాపత్ నివారక కాలభైరవ మంత్రాని సాధకుడు నిత్యము ఉదయం 1008 సార్లు, సాయంత్రం 504 సార్లు శుచి శుభ్రత పంచపూజ నివేదన సహితంగా ధ్యానిస్తూ 48 రోజులపాటు ఉపాసన చేసిన మంత్ర సిద్ధి కల్గుతుంది. 49వ రోజున శివునకు ఏకాదశ రుద్రాభిషేకము, మరియు గోఘృతముతో తాను జపించిన మంత్ర సంఖ్యకు 10వ వంతు హోమసమిధలతో చేసి, 50 వ రోజున శ్రీశైలము లేక ఏదైని కాలభైరవ స్వయంభూ దేవాలయ దర్శనము, నిద్రచేసిన మంత్రసిద్ధి కలిగి కామ్య కార్యములు నెరవేర్చుకో వచ్చును. సకల ఆపదలనుండి సాధకుడు, సాధకుని కుటుంబసభ్యులను కాలభైరవుడు సదారక్షించును .

కాలభైరవ గాయత్రి:- " ఓం దిగంబరాయ విద్మహే।
శూలహస్తాయ ధీమహి।
తన్నో భైరవ: ప్రచోదయాత్ ॥

భైరవునికి నివేదనలు:-

పూజయందు భైరవునికి నిత్యము టెంకాయలు, బెల్లంపాయసము, నిమ్మకాయలు, చిట్టిగారెలు, ఉడికిన మాంసం, గుడ్లు, నల్లద్రాక్ష, నువ్వులనూనె వేసిన రొట్టెలు, మద్యం, బ్రాంది, విస్కీ చపాతీలు, బెల్లం నల్లనువ్వులు చలిమిడి, గారెలు,తిరగమాత వేసిన గుగ్గిళ్లు, నవధాన్యాల పిండి, ఆవాలపిండి, మిరియాలు కలిపిన పొలన్నము ఇవ్వవచ్చు. స్వామికి గారెలదండ, నిమ్మకాయలదండ వేయాలి. నివేదించిన నివేదనలను కుక్కలకు ఆహారంగా వేయాలి. అష్టమిదినాన గారెలదండ తమలపాకుల దండ వేయాలి. రక్తాక్షతలు, ఎర్రనిపూలు, తమలపాకులతో అర్చన చేయాలి.

భైరవునికి హోమ సమిధలు:-

కాలభైరవుని హోమానికి సమిధలుగ వేటిని వాడాలో ఆ సమిధలను " స్వర్ణాకర్షణ భైరవుడు - ఉపాసన" -1 అనే ఈ పుస్తకంలో వ్రాసినట్టి విభాగములో వ్రాసిఉన్నవి చూడగలరు. (ఇది భక్తులకు సూచన.)

15. ఓం నమో భగవతే కాలరూపాయ వటుకభైరవాయ ' అముకం' (వ్యక్తిపేరు,గోత్రము) భస్మం కురు కురు స్వాహా ॥

16. కాలభైరవ గాయత్రీ మంత్రము :- " ఓం దిగంబరాయ విద్మహే । మహాదిగంబరాయ ధీమహి । తన్న ః కాలభైరవ ప్రచోదయాత్ స్వాహా ॥

పైన వ్రాసిన 15 కాలభైరవ మంత్రాల అనుదిన అనుష్ఠాన విధి విధానాలు

(ఈ మహామంత్రాన్నీ గురువుగారి పర్యవేక్షణలో ఉపాసన చేయాలి)

1) ఓం నమో భగవతే అసితాంగ భైరవాయ మమ సర్వాభీష్ట ప్రదాయినే మమాభీష్టం కురు హుం ఫట్ స్వాహా ॥

అసితాంగ గాయత్రి మంత్రము:- ఓం దిగంబరాయ విద్మహే । హంస వాహనాయ ధీమహి । తన్నో అసితాంగః ప్రచోదయాత్ ॥

ఉపాసన విధానము :-

పైన వ్రాయబడిన అసితాంగ భైరవ మహామంత్రాన్ని పంచపూజ, నివేదనలతో సాధన చేస్తూ నిత్యము ఉదయము 108 లేక 216 లేక 324 సార్లు ధ్యానిస్తున్న, కాలభైరవుడు సాధకుల సర్వాభీష్టాలను నెరవేరుస్తాడు. శక్తిమేరకు గాయత్రి మంత్రాన్ని జపించాలి.

2) ఓం నమో భగవతే రురు భైరవాయ మమ సర్వాభీష్టదాయినే మమాభీష్టం కురు కురు హుం ఫట్ స్వాహా ॥

గాయత్రీ మంత్రము:-

ఓం దిగంబరాయ విద్మహే । వృషారుఢాయ ధీమహి । తన్నో రురుభైరవః ప్రచోదయాత్ ॥

ఉపాసన విధానము:-

స్వామిని పంచపూజ, నివేదనల సహితంగ ఆరాధించాలి. నిత్యము ఉదయము సాయంత్రము 108 సార్లకు తక్కువ కాకుండ ధ్యానించాలి. శక్తి ఉన్న సాధకులు 504 లేక 1008 సార్లు ధ్యానించాలి. ఈయన అనుగ్రహంతోనే రుద్రాణి దేవత సిద్ధిస్తుంది. ఆయు ః ఆరోగ్యాలను ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తారు.

3) ఓం నమో భగవతే చండభైరవాయ మమ సర్వాభీష్టదాయినే మమాభీష్టం కురు కురు హుం ఫట్ స్వాహా ॥

గాయత్రీమంత్రము:-

ఓం దిగంబరాయ విద్మహే। శిఖివాహనాయ ధీమహి। తన్నశ్చండభైరవః ప్రచోదయాత్ ॥

ఉపాసనా విధానము:-

స్వామిని పంచపూజ నివేదల సహితంగ ఆరాదించాలి. నిత్యము రెండుపుటలా 108 లేక 216 లేక 324 సార్లకు తగ్గకుండ ధ్యానించాలి. సర్వాభీష్టసిద్ధి కల్గుతుంది. సుబ్రహ్మణ్యారాధకులు ఈ స్వామిని ఆరాదిస్తారు. సంతానాన్నిస్తాడు, సర్వదోషాలను, వివాహ దోషాలను లేకుండ చేస్తాడు.

4) ఓం నమో భగవతే **క్రోధభైరవాయ** మమ సర్వాభీష్టదాయినే మమాభీష్టం కురు కురు హుంఫట్ స్వాహా ॥

గాయత్రీమంత్రము:-

ఓం దిగంబరాయ విద్మహే గరుడవాహనాయ ధీమహి। తన్నః భైరవః ప్రచోదయాత్ ॥

ఉపాసనా విధానము:-

వైష్ణవోపాసకులు ఈ స్వామిని ఆరాధిస్తారు. నిత్యము పంచపూజ నివేదనతో సహా ఆరాదిస్తూ అనుదినము రెండుపూటలా 108 లేక 216 లేక 324 లేక 504 సార్లు ధ్యానించాలి. శక్తిమేరకు పై గాయత్రీ మంత్రాన్ని ధ్యానం చేయాలి. సరాభీష్టసిద్ధిప కల్గుతుంది.

5) ఓం నమో భగవతే ఉన్మత్తభైరవాయ మమ సర్వాభీష్టదాయినే మమాభీష్టం కురు కురు హుం ఫట్ స్వాహా ॥

గాయత్రీ మంత్రము:-

ఓం దిగంబరాయ విద్మహే। అశ్వవాహనాయ ధీమహి। తన్నః ఉన్మత్తభైరవః ప్రచోదయాత్॥

ఉపాసనా విధానము:-

వారాహి, కుబేర దేవతా ఉపాసకులు ముందుగా ఉన్మత్తభైరవుని ఉపాసన చేయాలి. ఈ మంత్రోపాసనకు ఈ పుస్తకంలో వ్రాయబడిన " ఉన్మత్తభైరవ సాధన " విభాగమును చూసి ఉపాసన మొదలు పెట్టండి. నిత్యము ఉదయం సాయంత్రం ఈ మహామంత్రమును శుచి శుభ్రతలతో, పంచపూజ, నివేదన హితంగా కనీసము 108 సార్లు లేక 216 లేక 324 లేక 504 సార్లు జపించండి. ఆయుః ఆరోగ్యాలు కల్గుతేగాక సర్వదోషాలు నశిస్తాయి. ఈ స్వామి వశీకరణ మంత్రము ఇక్కడ ఇవ్వబడమైనది. " ఓం ఝూం ఝూం ఝూం హేం హేం హేం హేం హేం ఆముకం (పేరు) మమ వశం కురు హూం స్వాహా ". అలాగే సర్వదోష నివారణకు, దృష్టిదోష నివారణకు ఆవాలతో మంత్రించే హ్రాః హ్రాః ఫట్ స్వాహా ". మంత్రిచిన ఆవాలను రోగి శరీరంపై చల్లిన వారి దోష బాధలు తొలగును. గాయత్రి మంత్రాన్ని కూడ శక్తిమేరకు ధ్యానించాలి.

కపాల భైరవమహామంత్రం:-

ఓం నమో భగవతే కాపాలభైరవాయ మమ సర్వాభీష్టదాయినే మమాభీష్టం కురు కురు హుం ఫట్ స్వాహా ॥

గాయత్రీ మంత్రం:-

ఓం దిగంబరాయ విద్మహే। గజవాహనాయధీమహి । తన్నః కపాలభైరవః ప్రచోదయాత్ స్వాహా ॥

ఉపాసనా విధానము:-

ఇంద్రదేవ ఉపాసకులు ముందుగా కపాలభైరవుని ఉపాసన చేయాలి. తద్వారా స్వర్గంలో సుఖ భోగాలు లభిస్తాయి. ఈ భైరవుడు ఇంద్ర స్వరూపుడు. ఈ భైరవుని శుచి శుభ్రతలతో పంచపూజ, నివేదనలతో నిత్యము 108 లేక 216 లేక 324 లేక 504 సార్లు ధ్యానిస్తున్న ఇహ పర లోకాల్లో స్వర్గసుఖ భోగాలను ప్రసాదిస్తాడు.

7) భీషణభైరవుడు:-

ఓం నమో భగవతే భీషణభైరవాయ మమ సర్వాభీష్టప్రదాయినే మహాభీష్టం కురు కురు హుం ఫట్ స్వాహా ॥

గాయత్రీమంత్రము:-

ఓం దిగంబరాయ విద్మహే। సింహవాహనాయ ధీమహి। తన్నో భీషణభైరవః ప్రచోదయాత్ ॥

ఉపాసనా విధానము:-

చండీమాత ఉపాసకులు ఈ భైరవుని ముందుగా ఉపాసించాలి. ఈ స్వామి చాముండాశక్తితో కూడిన, శాంత బాల రూపంతో కన్పిస్తాడు. ఈ స్వామిని భక్తి శ్రద్ధలతో అర్చిస్తే సర్వ శతృవులను దునుమాడి, సర్వాపదలనుండి రక్షిస్తూ, ఆయుః ఆరోగ్య ఐశ్వర్యాలను ప్రసాదిస్తాడు. స్వామి మూలమంత్రాన్ని 108 లేక 216 లేక 324 సార్లు ధ్యానించాలి. గాయత్రీ ని కూడ ధ్యానించాలి.

8) సంహారభైరవుడు:-

ఓం నమో భగవతే సంహారభైరవాయ మమ సర్వాభీష్ట ప్రదాయినే మమాభీష్టం కురు కురు హుం ఫట్ స్వాహా ॥

గాయత్రీమంత్రము:-

ఓం దిగంబరాయ విద్మహే। తంత్ర క్షేత్రాధీశాయ ధీమహి । తన్నః సంహారః ప్రచోదయాత్ ॥

ఉపాసనావిధానము:-

భక్తులకు అష్టైశ్వర్యాలను ప్రసాదించేవాడు సంహారభైరవుడు. శుచీభూతులైడన సాధకుడు ఈ భైరవస్వామిని పంచపూజ నివేదనలతో అర్చించి నిత్యము 108 లేక 216 లేక 324 లేక 504 సార్లు ధ్యానిస్తూ, గాయత్రీ మంత్రాన్ని కూడ యథా శక్తిగా జపిస్తున్న ఆయు : ఆరోగ్యాలను ఐశ్వర్యాలను ప్రసాదించడమేగాక శతృవులను నాశనము చేస్తాడు.

9) సమ్మోహనభైరవుడు:-

ఓం నమో భగవతే సమ్మోహనభైరవాయ మమ సర్వాభీష్టప్రదాయి మమాభీష్టం కురు కరు హుం ఫట్ స్వాహా ॥

ఉపాసనా విధానము:-

పైన సంహారభైరవుని ఆరాధించినట్లే సమ్మోహన భైరవుని ఆరాధించాలి.

10) తాండవభైరవుడు:-

ఓం నమో భగవతే తాండవభైరవాయ మమ సర్వాభీష్టదాయి మమాభీష్టం కురు కురు హుం ఫట్ స్వాహా ॥

ఉపాసనా విధానము:-

నిత్యము సాధకుడు శుచీభూతుడై 108 లేక అంతకన్నా ఎక్కువ శక్తిమేరకు జపిస్తున్న సర్వాభీష్టాలు నెరవేరుస్తాడు.

11) కాలభైరవుడు:-

ఓం నమో భగవతే కాలభైరవాయ మమ సర్వాభీష్టప్రదాయి మమాభీష్టం కురు కురు హుంం ఫట్ స్వాహా ।

గాయత్రీమంత్రం:-

ఓం దిగంబరాయ విద్మహే। శూలహస్తాయ ధీమహి। తన్నో భైరవః ప్రచోదయాత్॥

ఉపాసనా విధానం:-

ఆదివారం అష్టమిరోజున నల్లనివస్త్రాలు ధరించి, నల్లని గొంగళి పీఠముపై పరిచి దక్షిణంవైపు ముఖముంచి, అష్టోత్తరాలతోను, పై కాలభైరవ మంత్రంతోను, గాయత్రీ మంత్రముతోను సాధన చేయాలి. నిత్యం ఉదయం సాయంత్రం 108 అత్యల్పంగాను, 1008 సార్ల తోనైనా జపించాలి. ఇలా నిత్యం సాధన చేస్తున్న సర్వ ఈప్సితాలను అందుకొంటారు.

12) వటుకభైరవుడు:-

ఓం హ్రీం వటుకభైరవాయ ఆపదుద్ధారణాయ కురు కురు స్వాహా ॥

13) ఓం హ్రీం భైరవ భయంకర హర మాం రక్ష రక్ష హుం ఫట్ స్వాహా ॥

గాయత్రీమంత్రం:-

ఓం దిగంబరాయ విద్మహే। శూలహస్తాయ ధీమహి। తన్నో భైరవః ప్రచోదయాత్॥

ఉపాసన విధానము:-

ఎర్రని వస్త్రంపై భైరవ విగ్రహాన్నుంచి ఉత్తరముఖంగా సాధన చేయాలి. ఎర్రనిపూలతో అర్చన చేయాలి. మూలమంత్రమును 108 లేక 216 లేక 324 లేక 504 సార్లు ఉదయం సాయంత్రం జపించాలి. సర్వాభీష్ట సిద్ధి కల్గుతుంది.

నివేదనలు హోమవిధానమును గూర్చి వివరణ :-

నివేదనలు భైరవునికి టెంకాయలు, నిమ్మకాయలు, నువ్వులు మినుములతో చేసిన చిట్టిగారెలు, వండిన మాంసము, ఉడికిన గ్రుడ్లు, బ్రాందీ. నల్లనువ్వులపిండితో బెల్లం కలిసిన చలిమిడి, తేనె, నల్లద్రాక్ష, పటికబెల్లం నెయ్యి కలిపిన నవధాన్యాలపిండి, పోపు పెట్టిన గుగ్గిళ్లు, ఆవాలపిండి, బెల్లం పాయసం, నువ్వులు మిరియాలు కలిపిన క్షీరాన్నము మొదలగునవి ఇవ్వవచ్చును.


అలాగే హోమ సమిధలను గూర్చి, పూజ చేయాల్సిన మంచికాలాన్ని గురించి, దశాంగదూప విషయాన్ని గూర్చి ఈ పుస్తకమందుగల "స్వర్ణాకర్షణభైరవుడు - ఉపాసన - 1 " :- విభాగములో ఉన్నవి గాన భక్తులు చూడగలరు.


స్వామికి గారెలదండను, తమలపాకుల దండను వేయాలి. (అష్టమినాడు). రక్తాక్షతలతోను తమలపాకులతోను అర్చించాలి. బియ్యము నువ్వులు కలిపిన మిశ్రమ ధాన్యంతో స్వామిన అర్చించాలి. మారేడు దళాలతోను స్వామిని అర్చించాలి.

కాలభైరవ సాధన

కాలభైరవ సాధన

ఈ సాధన ఏదైనా ఆదివారం లేదా అష్టమిన ప్రారంభించాలి. రాత్రి స్నానం చేసి నల్లనివస్త్రాలు ధరించి, నల్లని గొంగళిమీద దక్షిణం వైపు ముఖం





చేసి కూర్చుని, సింధూర తిలకం ధరించి కూర్చోవాలి. ఎదురుగా పీటమీద ఎఱ్ఱని వస్త్రం పరిచి దానిమీద నల్ల నువ్వులతో అష్టదళ పద్మాన్ని నిర్మించాలి. మధ్యలో "కాలభైరవ యంత్రం" నిలిపి, 8 దళాలలో పూర్ణంగా ఉండే వక్కపొడి పోకలు (సుపారీ) నిలపాలి. ఎఱ్ఱని పుష్పాలు, ఎఱ్ఱని అక్షతలు, సింధూరం ఉపయోగిస్తూ యంత్రాన్ని ఆ పోకలను పూజించండి. ఆ ఎనిమిది అష్టభైరవుల మధ్యలో కాలభైరవుడిని కల్పించి సహస్రనామాలతోనూ, అష్టోత్తర శతనామాలతోనూ అర్చించండి. నల్లనువ్వులనూనెతో దీపం వెలిగించండి. మైసాక్షి, గుగ్గిలం, సాంబ్రాణి పొగవేయండి. నల్లని హకీక్ మాలతో ఈ క్రింది మంత్రాన్ని 51 మాలలు జపించండి. ఇలా 21 రోజులలో లేదా రోజుకు 101 మాలల చొప్పున 11 రోజులలో లక్ష జపించండి.

మన్త్రమ్ :

ఓం క్రీం క్రీం కాలభైరవాయ ఫట్ ॥

మరో ప్రయోగం : మొదట నల్లని హకీక్ మాలను, భైరవయంత్రాన్ని సంపాదించండి, ఏదైనా ఆదివారం రాత్రి 10 గంటల తరువాత నల్లని వస్త్రాలు ధరించి, నల్లని ఆసనం మీద దక్షిణ ముఖంగా కూర్చొని సాధన ప్రారంభించండి. మొదట నూనె నిండిన పెద్ద దీపం వెలిగిస్తూ ఈ క్రింది మంత్రం ఉచ్చరించండి.

ఓం హ్రీం ఐం శ్రీం క్లీం ఐం హ్రీం శ్రీం సర్వజ్ఞాయ ప్రచండ పరాక్రమాయ వటుకాయ ఇమం దీపం గృహాణ సర్వకార్యాణి సాధయ - సాధయ, దుష్టాన్ నాశయ - నాశయ, త్రాసయ - త్రాసయ, సర్వతో మాం రక్షాం కురుకురు హుం ఫట్ స్వాహా ॥

ఈ క్రింది మంత్రంతో దీపాన్ని పూజించండి.

గృహాణ దీపం దేవేశ, వటుకేశ మహాప్రభో ।


మమాభీష్టం కురు క్షిప్రేమాపద్భ్యో సముద్ధర ॥

ఈ క్రింది మంత్రం చదువుతూ దీపానికి నమస్కరించండి.

భోవటుక! మమసమ్ముఖోభవ, మమకార్యం కురు-కురు ఇచ్ఛితం దేహిఽదేహి మమసర్వ విఘ్నాన్ నాశయ-నాశయ స్వాహా ॥

ఇక మీ కష్టాలు, కోరికలు అన్ని భైరవుడికి చెప్పుకోండి. భైరవ యంత్రాన్ని పూజించి నల్లని హకీక్ మాలతో క్రింది మంత్రాన్ని 101 మాలలు జపించండి.





ఓం హ్రాం కాలభైరవాయ హ్రీం నమః ॥

జపానంతరం క్రింది మంత్రం ఉచ్చరిస్తూ దీపానికి నమస్కరించండి.

శ్రీభైరవ నమస్తుభ్యం సత్వరం కార్యసాధక

ఉత్సర్జయామి తే దీపం త్రాయస్వ భవసాగరాత్

మంత్రేణాక్షరహీనేన పుష్పేణ వికలేన వా

పూజితోఽసి మయాదేవ! తత్క్షమస్వ మమ ప్రభో ॥

ఇలా 11 రోజులు సాధన చేయండి. ఈప్సితఫలాలనందుకుంటారు.

కాలభైరవ ఉగ్రసాధన

ఈ సాధన శత్రుస్తంభన కొరకు, ప్రాణసంకటస్థితిలో ఆత్మరక్షణ కొరకు, శత్రు సంహారంకొరకు, అపమృత్యుదోష నివారణకొరకు చేస్తారు. స్త్రీలు కూడా ఈ సాధన చేయవచ్చు. కాలాష్టమి లేదా ఏదైనా అష్టమికి ఈ సాధన ప్రారంభించాలి. ఇది ఒకే రోజు చేసే రాత్రికాలీన సాధన. సాధకుడు ఎరుపు లేదా పసుపు వస్త్రం ధరించాలి. ఎఱ్ఱని ఆసనంపైన దక్షిణ ముఖంగా కూర్చోవాలి. ఎదురుగా స్టీలు ప్లేటులో "ఓం భం భైరవాయ నమః" అనే అక్షరాలు కుంకుమతో వ్రాయాలి. దానిమీద కాలభైరవ యంత్రాన్ని పెట్టి, దానిమీద మహా మృత్యుంజయ గుటికను నిలపాలి. ఇంట్లోవారి రక్షణకొరకు కొన్ని మేకులు (ఇనుపమొలలు) తీసుకురండి. "ఓం భం భైరవాయ నమః"

అనే మంత్రం జపిస్తూ ఒక్కొక్క మేకును మౌళీదారంతో బంధించండి. ఏ వ్యక్తుల రక్షణ కోరుతున్నారో వారి పేర్లు చెబుతూ ఒక్కొక్క మేకు యంత్రం మీద పెట్టండి. దీపం వెలిగించి, యంత్రాన్ని యథావిధిగా పూజించి ఈ క్రింది శ్లోకాన్ని మీ ఆత్మరక్షణ కొరకు 108 సార్లు ఉచ్చరించండి.

యం యం యం యక్షరూపం దశ దిశి విదితం భూమి కంపాయమానం ।

సం సం సం సంహార మూర్తిం శిర ముకుట జటా శేఖరం చంద్రబింబమ్ ।

దం దం దం దీర్ఘకాయం వికృత నఖ ముఖం ఊర్ధ్వరోమం కరాళం।

పంపంపం పాపనాశం ప్రణమత సతతం భైరవం క్షేత్రపాలమ్ ॥

ఆ తరువాత చేతిలోకి కొన్ని ఆవాలు తీసుకొని కిందిమంత్రాన్ని 11 సార్లు ఉచ్చరించి, మీ తలచుట్టూ వాటికి మూడుసార్లు తిప్పుకొని ఒక కాగితంలో పొట్లంకట్టి పెట్టుకోండి.

"ఓం కాల భైరవ్, శ్మశాన భైరవ్, కాలరూప కాలభైరవ్! మేరో వైరి తేరో అహార్ రే। కాడీ కరేజా చఖన్ కరో, కట-కటా! ఓం కాలభైరవ్! వటుక భైరవ్! భూతభైరవ్! మహాభయ వినాశనం దేవతా! సర్వసిద్ధిర్భవేత్॥"

ఇక ఈ క్రింది మంత్రాన్ని రెండుగంటలు ఏకధాటిగా, ఏకాగ్రచిత్తంతో వేగంగా జపించండి.

మన్త్రమ్ :

"ఓం భైరవాయ వం వం వం క్ర్వేం నమః ॥"

సాధన పూర్తి అయిన తరువాత, భైరవుడికి నివేదించిన ప్రసాదం, మేకులు, ఆవాలు, యంత్రం, గుటిక ఏదైనా జంక్షన్ (చౌరస్తా, నాలుగు దారుల కూడలి)లో వదలిపెట్టండి. కాళ్ళు, చేతులు కట్టుకొని, కండ్లు తుడుచుకొని, పుక్కిలించి ఉమ్మేసి విశ్రమించండి.

భైరవ మంత్రము

వినియోగః

ఓం అస్యశ్రీ ఆపదుద్ధారణ వటుక భైరవ మంత్రస్య బృహదారణ్యకో నామ ఋషిః అనుష్టుప్ ఛందః, శ్రీ వటుక భైరవోదేవతా, హ్రాం బీజం స్వాహా శక్తి హ్రాం బీజం స్వాహా శక్తి భైరవః కీలకం, మమ అముక కార్యసిద్ధ్యర్థే జపే వినియోగః

ఋష్యాదిన్యాసః

బృహదారణ్యక ఋషయే నమః శిరసి ।
త్రిష్టుప్ఛందసే నమః ముఖే ।
శ్రీ బటుక భైరవదేవతాయై నమః హృదయే ।
హ్రాం బీజాయ నమః గుహ్యే ।
స్వాహా శక్తియే నమః నాభౌ ।
భైరవః కీలకాయ నమః నాభౌ ।
వినియోగాయ నమః సర్వాంగే ।

కరన్యాసః

ఓం హ్రాం వాం అంగుష్ఠాభ్యాం నమః ।
ఓం హ్రీం వీం తర్జనీభ్యాం నమః ।
ఓం హ్రూం వూం మధ్యమాభ్యాం నమః ।
ఓం హ్రైం వైం అనామికాభ్యాం నమః ।
ఓం హ్రౌం వౌం కనిష్ఠికాభ్యాం నమః ।
ఓం హ్రః వః కరతలకరపృష్ఠాభ్యాం నమః ।

అంగన్యాసః

ఓం హ్రాం వాం హృదయాయ నమః ।
ఓం హ్రీం వీం శిరసే స్వాహా ।
ఓం హ్రూం వూం శిఖాయై వషట్ ।
ఓం హ్రైం వైం కవచాయహుం ।
ఓం హ్రౌం వౌం నేత్రత్రయాయ వౌషట్ ।
ఓం హ్రః వః అస్త్రాయఫట్ ।
భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానమ్:

శాంతం పద్మాసనస్థం శశిముకుటధరం ముండమాలం త్రినేత్రం
శూలం ఖడ్గం చ వజ్రం పరశుముసలకే దక్షిణాంగే వహన్తమ్ ।
నాగం ఘంటాం కపాలం నలినకరయుతం సాంకుశం పాశహస్తే
నానాలంకారయుక్తం స్ఫటిక మణినిభం నౌమి బాలం శివాఖ్యమ్ ॥

మన్త్రమ్:

ఓం హ్రీం వం వటుకాయ ఆపదుద్ధారణాయ కురుకురు వటుకాయ వం హ్రీం ఓం స్వాహా ॥

భైరవ గాయత్రి :-

1)" ఓం దిగంబరాయ విద్మహే । శూలహస్తాయ ధీమహి।
తన్నో భైరవ: ప్రచోదయాత్"

2)" ఓం కాలకాలాయ విద్మహే । కాలాతీతాయ ధీమహి ।
తన్నో కాలభైరవ: ప్రచోదయాత్"

సాధారణ సమయాల్లో భైరవార్చన: -

పైన చెప్పబడి ఆపదుద్ధారక భైరవ మంత్రము మహామహిమాత్మకమైనది. సర్వాపదలను దనుమాడి సర్వాభీష్టాలను నెరవేరుస్తుందీ మంత్రము మరియు కాలభైరవుని సాధారణ పూజా విధి నిత్యకృత్యములలో నిత్యము సాధకుడు శుచీభూతుడై పూజా మందిరాన ప్రవేశించి దీపారాధన చేసి పంచపూజలు, నివేదనను ఇచ్చి కాలభైరవుని అర్పించాలి. ఈ కాలభైరవార్చనను గృహములోగాని, శివాలయమందుగాని, స్మశానమందుగాని, నదీతీర మందుగాని, నదీతీర లేక నదులు సంగమ శివక్షేత్రమందుగాని భైరవార్చనను

గావించవలయును. నిత్యము పూజామందిరాన రక్తాక్షతలతోను, ఎర్రని పూలతోను, తమలపాకులతోను, మారేడు దళాలతోను, బియ్యము మరియు నువ్వుల మిశ్రమ ధ్యాన్యంతోను కాలభైరవ అష్టోత్తర శతనామావళిని లేక సహస్ర నామావళితోను అర్చించి తదుపరి ఆపదుద్ధారక భైరవమంత్రాన్ని 108 లేక 216 సార్లుగాని లేక అంతకన్నా ఎక్కువమార్లైనా ధ్యానించి, గంగాజలంతో పళ్లెములో అర్పణ చేయాలి. స్వామిని మారేడుదళాలతో పళ్లెములో అర్పణ చేయాలి. స్వామిని మారేడుదళాలతో కూడా అర్చించాలి. క్రిందభాగంలో చెప్పిన నైవేద్యములలో ఏదో ఒకటి లేక రెండు నివేదనలు స్వామికి అర్పించాలి. గారెలదండను, తమలపాకుల దండను స్వామికి అష్టమి రోజున వేయాలి. కుక్కకు అష్టమి రోజున గారెల దండను వేయాలి. ఉపాసన రోజుల్లో కుక్కలకు ఆహారాన్ని ఇవ్వాలి (నివేదనలు).

అష్టకష్టాలు అష్టదరిద్రాలు ప్రయోగతంతు బాధలు వెంటాడు సమయాన కాలభైరవార్చన :-

సాధకుని, అతని కుటుంబమును అనేక బాధలు చుట్టుముట్టి బాధించుచున్నపుడు సాధకుడు పంచపూజలు, నివేదనలతోటి కాలభైరవుని 96 రోజులుపాటుగాని లేక 108 రోజులుగాని కఠోర నియమాలతో అర్చన చేయాలి. ఉదయము అష్టోత్తర శతనామావళితో గాని లేక సహస్ర నామావళితో గాని అర్చించాలి. తదుపరి పైన మొదట్లో ఉన్న ఆపదుద్ధారక భైరవమంత్రాన్ని ఉదయము 2500, రాత్రికి 1008 వంతున పంచపూజలతో ధ్యానించి ధ్యానాన్ని గంగాజలంతో అర్పణచేసి ఆతీర్థాన్ని అందరూ స్వీకరించాలి. ఇలా 108 రోజులు ధ్యానించి, 109 వ రోజున తాను జపించిన పదవ వంతు జపాన్ని హోమగుండమున గోఘృతంతో దేవతాసమిధలతో హోమము చేయాలి. తదుపరి తర్పణము మరియు మార్జనము, అన్న సంతర్పణ చేయాలి. అదే రోజున శివునకు ఏకాదశ రుద్రాభిషేకము చేయాలి. అలాగే 108 రోజులు మధ్య కాలములో వచ్చు ఆదివారాలలో శివాలయంలో నవగ్రహాల దగ్గర దీపారాధన చేసి, నవగ్రహ శ్లోకంతో 108 ప్రదక్షిణలు చేయాలి. తర్వాతి రోజున శ్రీశైలక్షేత్ర కాలభైరవక్షేత్ర దేవతలను దర్శించి, నిద్రచేసిన సర్వబాధలనుండి విముక్తి లభిస్తుంది. 108 దినాలు ఉపాసన చేయలేనివారు 96 రోజులు గాని లేక 72 రోజులుగాని లేక అధమపక్షంగ 48 రోజులుగాని ఉపాసన చేయాలి.

ఇంట్లో ధ్యానము కుదరని వారు శివాలయంలో భైరవుని పై మూలమంత్రమును ధ్యానిస్తూ నిత్యము 108 ప్రదక్షిణలు చేయాలి. మిరియాలు దీపం చేస్తే శీఘ్ర ఫలితాలు కల్గుతాయి. మిగిలిన విషయాలకు సంబంధించి పైన చెప్పిన విధమునవే అనుసరించి చేయగలరు.

అఘోరా విధానము - దత్తాత్రేయ పూజావిధానం


భారతదేశంలో అఘోరీలు స్మశానంలో కూర్చుండి ప్రయోగాలు చేస్తారు. వీరు శవముపై కూర్చొని ప్రయోగ క్రియలుచేసిన అనంతరము ఆ శవాన్ని ప్రసాదంగా తింటారు. అఘోరా విధానానికి మూలపురుషుడిగా దత్తాత్రేయుడిని చెబుతారు. దత్తాత్రేయుని "అఘోరా" అని పిలుస్తారు. ఇలాంటి దత్తాత్రేయుడిని ప్రసన్నం చేసుకొనే ఒక మూల మంత్రాన్ని చేతబడి మంత్రంగా ఎలా మార్చవచ్చో ఇక్కడ చూడవచ్చు.

మూలమంత్రం : "ఆం హ్రీం క్రోం ఏహి దత్తాత్రేయస్వాహా" ఈ మంత్రంతో (వైదికమంత్రం) దత్తాత్రేయుని ప్రసన్నం చేసుకోవచ్చు. కాని ఈ మంత్రాన్ని విలోమ అనగా తల్లక్రిందులుగా చేసి పఠిస్తే అప్పుడా మంత్రం శత్రువులను నాశనంచేసే పాశుపతాస్త్రంగా మారుతుంది. విలోమ మంత్రము ఇది. "హాస్వా యాత్రేత్తాదా హి ఏక్రోం హ్రీం ఆం" దీనిని చేతబడి మంత్రంగా భావించవచ్చు. ఇటువంటి అభిచారిక క్రియలు పాపభూయిష్టమైనవి. కుటుంబాలు నాశనమైపోతాయి. ఈ క్రియలు ఆచరిస్తే.


అదేవిధంగా వైదిక మంత్రాలను విలోమంగాచేసి అనగా దేవీ, నారసింహ, సుబ్రహ్మణ్యాలాంటి మంత్రాలను అభిచారిక క్రియలుగా ప్రయోగించవచ్చు. వీటిద్వారా మారణ క్రియలు చేయువారు అనేక ప్రమాదాలను ఎదుర్కొనవల్సి వస్తుంది. స్త్రీ దేవతల నర్చించే తాంత్రికులు ప్రత్యంగిర, శరభకాళి, తార, దక్షిణకాళి, అధర్వణ భద్రకాళి అనే పంచకాళికా విద్యలను కూడ విలోమ విధిన ప్రయోగిస్తారు. గురుముఖత విద్యనేర్పుట అవసరం.

కాలభైరవ దేవతా రూపాల గాయత్రీ మంత్రాలు


1. ఓం దిగంబరాయ విద్మహే । హంసవాహనాయ ధీమహి । తన్నో అసితాంగః ప్రచోదయాత్ ॥
2. ఓం దిగంబరాయ విద్మహే । వృషారుఢాయ ధీమహి । తన్నో రురుభైరవః ప్రచోదయాత్॥
3. ఓం దిగంబరాయ విద్మహే । శిఖివాహనాయ ధీమహి । తన్నశ్చండభైరవః ప్రచోదయాత్॥





4. ఓం దిగంబరాయ విద్మహే । గరుడవాహనాయ ధీమహి । తన్నః క్రోధభైరవః ప్రచోదయాత్॥
5. ఓం దిగంబరాయ విద్మహే । అశ్వవాహనాయ ధీమహి । తన్న ఉన్మత్తభైరవః ప్రచోదయాత్॥
6. ఓం దిగంబరాయ విద్మహే । గజవాహనాయ ధీమహి । తన్నః కపాలభైరవః ప్రచోదయాత్॥
7. ఓం దిగంబరాయ విద్మహే । సింహవాహనాయ ధీమహి । తన్నో భీషణభైరవః ప్రచోదయాత్॥
8. ఓం దిగంబరాయ విద్మహే । తంత్రక్షేత్రాధీశాయ ధీమహి । తన్న స్సంహారః ప్రచోదయాత్॥
9. ఓం గాంగేయపాత్ర హస్తాయ విద్మహే। స్వర్ణ వర్ణాయ ధీమహి । తన్నః స్వర్ణాకర్షణ భైరవః ప్రచోదయాత్॥
10. ఓం అమృతకలశ హస్తాయ విద్మహే। శ్యామలాంగాయ ధీమహి। తన్నో బటుకభైరవః ప్రచోదయాత్॥
11. ఓం హ్రాం హ్రాం నమః ఓం భూః ఓం భువః ఓం స్వః ఓం హ్రీం వటుకాయ విద్మహే । ఆపదుద్ధారణాయ ధీమహి। తన్నో వటుకః ప్రచోదయాత్ ॥ ఓం స్వః ఓం భువః ఓం భూః ఓం నమః హ్రాం హ్రాం ఓం ॥
12. ఓం దిగంబరాయ విద్మహే । మహాదిగంబరాయ ధీమహి । తన్నః భీషణభైరవః ప్రచోదయాత్॥
13. ఓం దిగంబరాయ విద్మహే । మహాదిగంబరాయ ధీమహి । తన్నో అసితాంగ భైరవః ప్రచోదయాత్॥
14. ఓం దిగంబరాయ విద్మహే ।మహాదిగంబరాయ ధీమహి। తన్నో రురుభైరవః ప్రచోదయాత్॥
15. ఓం దిగంబరాయ విద్మహే । మహాదిగంబరాయ ధీమహి । తన్నో చండభైరవః ప్రచోదయాత్॥
16. ఓం దిగంబరాయ విద్మహే ।మహాదిగంబరాయ ధీమహి। తన్నో క్రోధభైరవః ప్రచోదయాత్॥

17 ఓం కాలకాలాయ విద్మహే। కాలాతీతాయ ధీమహి । తన్నో కాలభైరవ ప్రచోదయాత్।
18. ఓం దిగంబరాయ విద్మహే । మహాదిగంబరాయ ధీమహి । తన్న ఉన్మత్తభైరవః ప్రచోదయాత్॥
19. ఓం దిగంబరాయ విద్మహే । మహాదిగంబరాయ ధీమహి । తన్నః కపాలభైరవః ప్రచోదయాత్॥
20. ఓం దిగంబరాయ విద్మహే । మహాదిగంబరాయ ధీమహి । తన్నః సంహారభైరవః ప్రచోదయాత్॥
21. ఓం దిగంబరాయ విద్మహే ।మహాదిగంబరాయ ధీమహి। తన్నః సమ్మోహనభైరవః ప్రచోదయాత్॥
22. ఓం దిగంబరాయ విద్మహే ।మహాదిగంబరాయ ధీమహి । తాండవభైరవః ప్రచోదయాత్॥
23. ఓం దిగంబరాయ విద్మహే ।మహాదిగంబరాయ ధీమహి । తన్నః కాలభైరవః ప్రచోదయాత్॥
24. త్రిపురభైరవ గాయత్రీ మంత్రము:-
ఓం త్రిపురాయైచ విద్మహే। భైరవ్యైచ ధీమహి।
తన్నో దేవిః ప్రచోదయాత్॥
25. ఓం దిగంబరాయ విద్మహే। శూలహస్తాయ ధీమహి।
తన్నో భైరవః ప్రచోదయాత్॥
26. ఓం దిగంబరాయ విద్మహే । కాశీక్షేత్రపాలాయ ధీమహి।
తన్నః కాలభైరవః ప్రచోదయాత్
27. ఓం భైరవాయ విద్మహే। హరి హర బ్రహ్మాత్మకాయ ధీమహి ।
తన్నః స్వర్ణాకర్షణ భైరవః
28. ఓం త్రిపురాదేవ్యైచ విద్మహే। కామేశ్వరీ చ ధీమహి।
తన్నో భైరవీ ప్రచోదయాత్





సుప్రసిద్ధ భైరవాలయాలు

అష్టాదశ శక్తిపీఠాలు - భైరవాలయాలు :

మన భారతదేశంలో అష్టాదశ శక్తిపీఠాలు ఎంతో ప్రసిద్ధి చెందిన దివ్యస్థలాలు. ఈ క్షేత్రాలలో దాదాపు అన్ని చోట్ల శ్రీకాలభైరవ ఆలయాలున్నాయి. వీటిలో సుప్రసిద్ధమైనవి కాశీక్షేత్రం లోని శ్రీ కాలభైరవ, కపాలభైరవ (బటుక) వటుక భైరవ ఆలయాలు ఉజ్జయినీ క్షేత్రంలో ఉన్న కాలభైరవుడి ఆలయం.

ద్వాదశ జ్యోతిర్లింగాలు - కాలభైరవుడు :

అష్టాదశ శక్తిపీఠాలలాగా ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలు కూడా ఎంతో మహిమాన్వితమైనవి. ఈ దివ్యక్షేత్రాలలో కూడా శ్రీ కాలభైరవ మందిరాలున్నాయి.

కర్ణాటక :

కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులో హోస్‌కోట్ జడిజనహళ్ళి ప్రాంతంలో శ్రీ కాలభైరవ ఆలయం ఉంది. ఇది చోళుల కాలంలో నిర్మించబడింది.

ఉత్తరప్రదేశ్ :


1. ఉత్తరప్రదేశ్‌లోని కాశీక్షేత్రంలో విశ్వనాథుడి ఆలయానికి 1 కి.మీ. దూరంలో శ్రీ కాలభైరవాలయం ఉంది.
2. మీర్జాపూర్ జిల్లా వింధ్యాచలం దగ్గర " ప్రాచీన బడాలాల్ భైరవ" మందిరం ఉంది.
3. అలహాబాద్‌లో మరొక కాలభైరవాలయం ఉంది.

ఉత్తరాఖండ్:

1.భైరవనాథ్ దేవాలయం కేదార్‌నాథ్ 2.భైరవ ఆలయం ఉత్తరకాశీ దగ్గర. 3.భైరవ ఆలయం గంగోత్రికి సమీపంలోని భైరాన్ ఘాటీ ప్రాంతం 4.అల్మోరా పర్వత ప్రాంతాలలో అష్టభైరవుల ఆలయాలు, 5.భాగేశ్వర్‌లో భైరవ ఆలయం 6.దేవ ప్రయాగలో భైరవ ఆలయం నెలకొని ఉన్నాయి.

జమ్ము & కాశ్మీర్:

జమ్మూలో ఉన్న సుప్రసిద్ధ మాతా వైష్ణవీదేవి ఆలయ ప్రాంగణంలో శ్రీభైరవ మందిరం ఉంది.



హిమాచల్ ప్రదేశ్:

హిమాచల్‌ప్రదేశ్ లోని లాహుల్‌స్పిట్ జిల్లాలో " మహాకాల వజ్రభైరవ", అలాగే మండి ప్రాంతంలో ' వటుక భైరవ' దేవాలయాలు ఉన్నాయి.

అస్సాం:

అస్సాంలోని గౌహతిలో బ్రహ్మపుత్రానదిలో చిన్న పర్వతం మీద ఆనందభైరవుడు కొలువై ఉన్నాడు. అలాగే తేజ్‌పూర్ ప్రాంతంలోని మహాభైరవ ఆలయం కూడా ఎంతో ప్రాచీనమైనది.

పశ్చిమబెంగాల్ :

ధన్‌బాద్ దగ్గర్లో టెల్‌కుపి ప్రాంతంలో 'భైరవస్థాన్' అనే ప్రాచీన భైరవాలయం ఉంది.

ఒరిస్సా:

జగత్‌సింగ్‌పూర్ లో నేగోన్ ప్రాంతంలో " అజైకపాద భైరవాలయం ఉన్నది.

జార్ఖండ్:

జార్ఖండ్ లోని మధుబన్ లో జైన్‌శ్వేతాంబర్ కోఠి ప్రాంతంలో " భోమియాజీ" అనే పేరుతో ప్రసిద్ధ భైరవాలయం ఉంది.

రాజస్థాన్:

1. ఖేత్రి ఖార్‌ఖరా ప్రాంతంలో " చౌముఖ భైరవాలయం,
2. జైపూర్‌లోని అజ్మీర్ కోట దగ్గర ' శ్రీకాలభైరవ ఆలయం
3. లధ్నూర్ నగర్ తెహసీల్ గ్రామంలో 'భైరవజీ" మందిరం
4. జోధ్‌పూర్‌లోని మండోర్ ప్రాంతంలో 'కాల-ఘోరభైర" మందిరం.
5. జోధ్‌పూర్‌లోని బల్లె ప్రాంతంలో 'భైరవమందిరం'
6. శ్రీదుంగాఘర్‌లోని భైలాసార్ ప్రాంతంలో 'కాలభైరవ ఆలయం'
7. బర్మర్ జిల్లాలో ' శ్రీ నకోడా భైరవ జైన దేవాలయం
8. బికనీర్ జిల్లాలోని 'కొడండేశ్వర్ భైరవ మందిరం.
9. ముండాలీ ప్రాంతంలో శ్రీ రక్త భైరవమందిరం" ప్రసిద్ధమైనవి.

మధ్యప్రదేశ్:

1. ఉజ్జయినీలో ఉన్న శ్రీ కాలభైరవ ఆలయం
2. అడెగావ్‌లో ఉన్న శ్రీ కాలభైరవ ఆలయం ప్రసిద్ధమైవి.

గుజరాత్:

1. అహమ్మదాబాద్‌లోని మశీనగర్‌లో 'భైరనాథ్' మందిరం
2. సూరత్‌లోని బకామ్‌రెజ్ ప్రాంతంలో "శ్రీ కాలభైరవ మందిరం.
3. కచ్ జిల్లాలో భైదడ ప్రాంతంలో వటుక, భైరవ ఆలయం,
4. సిద్ధ్‌పూర్ ప్రాంతంలో అష్టభైరవ దేవాలయం
5. భావనగర్ జిల్లాలో 'భైరవనాథ్' ఆలయం.
6. జునాఘడ్‌లో గిర్నార్ పర్వతప్రాంతంలో భైరవ జపా అనే పేరుతో ఉన్న ప్రాచీన భైరవ శిల సుప్రసిద్ధమైనవి.

మహారాష్ట్ర:

1. నాసిక్‌లో గోదావరి తీరం దగ్గర "శ్రీకాలభైరవనాథ్" మందిరం.
2. నాసిక్‌లో సిన్నార్ ప్రాంతంలో 'భైరవనాథ్' ఆలయం
3. సతారా జిల్లాలో వర్నే ప్రాంతంలో 'శ్రీ కాలభైరవ మందిరం
4. సతారా జిల్లాలో ఏ/పి భవేదన్, తై-వై ప్రాంతంలో "శ్రీ కాలభైరవ జోగేశ్వర మందిరం"
5. పూనేలో కస్‌బా పేట్ ప్రాంతంలో "నవ కాలభైరవ మందిరం" ప్రసిద్ధమైనవి.

గోవా:

1. గోవాలోని ధర్‌గల్ ప్రాంతంలో కాలభైరవ ఆలయం ఉంది.

ఆంధ్రప్రదేశ్:

1. నిజామాబాద్ జిల్లాలో కామారెడ్డి దగ్గర "శ్రీ కాలభైరవ స్వామి ఆలయం"
2. నెల్లూరు జిల్లాలో సోమశిల ప్రాంతంలో నాగభైరవ కోనలో భైరవమూర్తులు.
3. శ్రీశైల క్షేత్రంలో భైరవశిల లేక బయలు భైరవుడు.
4. ప్రకాశం జిల్లాలోని పామూరు ప్రాంతంలో భైరవ కోన
5. తిరుపతి దగ్గర్లో యోగిమల్లవరం గ్రామంలో మృత్యుంజయస్వామి ఆలయ ప్రాంగణంలోని "కాలభైరవ మందిరం"
6. మెదక్ జిల్లాలో ఖాజీపల్లి దగ్గర ఉన్న శ్రీ కాలభైరవ ఆలయం.

7. రామగిరి ప్రాంతంలో "సంతానప్రాప్తి కాలభైరవ" ఆలయం
8. కడపజిల్లా మోపూరు గ్రామంలో కొండమీద "భైరవాలయం" ఎంతో సుప్రసిద్ధమైనది.


కర్ణాటక:

1. ఉత్తర కన్నడ ప్రాంతంలో యాన అన్నచోట వున్న "కాలభైరవాలయం"
2. అడమంచునగిరి ప్రాంతంలో "కాలభైరవేశ్వర ఆలయం"
3. బీదర్‌జిల్లాలో హోమ్నాబాద్ దుబ్బగుండి ప్రాంతంలోని "కాలభైరవాలయం"
4. మంగళూర్‌లో కద్రి ప్రాంతంలో జోగిమఠం దగ్గర ఉన్న "కాలభైరవ ఆలయం సుప్రసిద్ధమైనవి.

తమిళనాడు :

1. కోయంబత్తూరులో నజుండపురం ప్రాంతంలో "కాలభైరవర్ కాయంతస్థానం" అనే ఆలయం
2. ధరమ్‌పురి జిల్లాలో అదియమన్ కోట్టై ప్రాంతంలో 'కాలభైరవాయం'
3. గుడియాత్తం జిల్లాలో పోగులూర్ గ్రామంలో "శ్రీ కాలభైరవ ఆలయం"
4. తిరువణ్ణామలై కగాఆశ్రమం ప్రాంతంలో "శ్రీ స్వర్ణ కాలభైరవ పీఠం
5. కుర్తాళం ప్రాంతంలో శ్రీ కాలభైరవ ఆలయం.
6. అరుగలూర్ ప్రాంతంలో కామనాధేశ్వర్ ఆలయ ప్రాంగణంలో 'అష్టభైరవమందిరం"
7. కుంభకోణంలోని చోళపురంలోని "భైరవేశ్వర ఆలయం"
8. నమ్మక్కళ్ జిల్లాలో మోరేపాల్యం ప్రాంతంలో 'భైరనాథమూర్తి' ఆలయం
9. కరైకుడి ప్రాంతంలో 'శ్రీ వైరవమూర్తి లుప్పైమ్మడి" ఆలయం
10. ధారాపురంలోని కుందడం ప్రాంతంలో 'కొంగువడుగనాధస్వామి" ఆలయం
11. గుడియాత్తం జిల్లాలోని పోగులర్ గ్రామంలో పర్వతశ్రేణుల దగ్గరవున్న 3000 సం॥ నాటి అత్యంత ప్రాచీన "భైరవాలయం"
12. దిండుగుల్‌లో తాడికొంబు పెరుమాళ్ ఆలయ ప్రాంగణంలోని "స్వర్ణాకర్షణ భైరవ" ఆలయం.
13. చెంగల్‌పట్ లోని భైరవనగర్ ప్రాంతంలో ఉన్న "మహాభైరవ రుద్రాలయం" సుప్రసిద్ధమైనవి.





ఖాట్మండ్:

నేపాల్ దేశరాజధాని ఖాట్మండ్ దర్బార్ స్క్వేర్ ప్రాంతంలో ఎంతో ప్రాచీనమైన భైరవ ఆలయం ఉన్నది. ఇక్కడ అతిపెద్ద భైరవుడి శిరస్సు పూజలందుకుంటోంది. చరిత్రకారుల అంచనా ప్రకారం ఈ శిల ఎంతో ప్రాచీనమైనది. నేపాల్‌లోని ఖాట్మండ్‌లో ఆకాశభైరవ మందిరంలో " ఇంద్ర జత్ర " ఉత్సవం వైభవంగా జరుగుతుంది. నేపాల్ దేశంలో చాలా ప్రాంతాల్లో భైరవాలయాలున్నాయి.

1.ఖాట్మండ్ దర్బార్ స్క్వేర్ ప్రాంతంలో ఉన్న శ్రీ కాలభైరవ ఆలయం సుప్రసిద్ధమైనది. 12 అడుగుల ఎత్తు ఉన్న కాలభైరవమూర్తి శిల్పాన్ని క్రీ.శ. 5-6 శతాబ్దాలలో చెక్కించారు. పూర్వం ఈ ఆలయప్రాంగణంలో న్యాయనిర్ణయం (తీర్పులు చెప్పటం) చేసేవారట. ఇంకా ఈ దేశంలో ఉన్న ఇక్కడ శ్వేతభైరవ, శాంతిభైరవ, ఉన్మత్తభైరవ, బాగ్‌భైరవ, బటుకభైరవ, శ్రీస్వర్ణకళాభైరవ ఆలయాలు సుప్రసిద్ధమైనవి.

రాహుకాలంలో రాహు దీపమ్ (కుటుంబ సమస్యల పరిష్కారానికి)

16. రాహుకాలంలో రాహుదీపమ్

ఈ రాహు దీపారాధన కొన్నివేల సంవత్సరాలనుండి అనాదిగా వస్తున్న సంప్రదాయం. అనేకమైన పూజలు, హోమాలు చేయని లేనివారు కేవలం భక్తి శ్రద్ధలతో రాహుకాలంలో రాహుదీపమ్ వెలిగించి, చండీపారాయణం, కాలభైరవ మంత్రజపం చేస్తే చాలు శివశక్తుల అనుగ్రహము ద్వారా రాహుగ్రహ అనుకూలత కలిగి అన్ని సమస్యల నుండి విముక్తి పొంది మీ జీవితం సుఖమయమగును.

రాహుదీపమ్ దేవాలయంలో అయితే ఎండించిన నిమ్మ డొప్పలలో, ఇంటిలో అయితే 9 మట్టి ప్రమిదలలో మాత్రమే వెలిగించాలి. శుక్రవారము (ఉదయం 10.30 నుండి 12.00); మంగళవారము (మధ్యా 3.00 నుండి 4.30) శుభప్రదం.

రాహుదీపము వెలిగించు విధానం :

ముందుగా రాహుకాలంలో ఒక చిన్న పీటను తీసుకొని, దానిపై ఎరుపురంగు వస్త్రం వుంచి, దానిపై వరిపిండితో అష్టదళ పద్మము ముగ్గు





వేయాలి. ఆ ముగ్గులో పసుపు, కుంకుమ, గంధం, ఎరుపుపువ్వులతో అలంకరించాలి. ఆ పద్మములో 9 మట్టిప్రమిదలు పెట్టి ఒక్కొక్క ప్రమిదలో నల్ల నువ్వుల నూనెపోసి, ఒక్కొక్క ప్రమిదలో ఆరు సన్నని ఎర్రని వత్తులతో దీపారాధన చేయాలి. వెలుగుతున్న దీపాలను అమ్మవారి తేజోరూపముగా భావించి (పంచోపచారపూజ పూజచేయాలి. 1) గంధం 2) పువ్వులు 3) అగరుబత్తి 4) దీపం 5) నైవేద్యం సమర్పించాలి. నల్లమినపప్పుతో పొట్టు తీయకుండా, రంధ్రం చేయకుండా అల్లం కలిపి 24 చిన్న చిన్న గారెలు నైవేద్యంగా పెట్టాలి. (సగంప్రసాదం మూగజీవులకు, సగం ప్రసాదం మీకు) పూజాసమయం రాహుకాలములో గంట ముప్పై నిమిషాల సమయంలో ఆ దీపాల వెలుగులో 9సార్లు చండీకవచం పారాయణం , 1 మాల భైరవమంత్ర జపం చేయాలి. రాహుకాలం అయిన తర్వాత ప్రసాదం స్వీకరించండి. "కలౌ చండి వినాయకౌ" కలియుగంలో చండిమాత ప్రత్యక్ష ఫలప్రదం అపరాజితగా పేరుపొందినది. ముందుగా కాలభైరవ మంత్రం ఒక మాల జపం చేసి తర్వాత చండీకవచం పారాయణం వల్ల సమస్త గ్రహ దోషాలు శాంతించి అమృతయోగం పడుతుంది.

" శ్రీ దుర్గాకవచము" ఇక్కడ ఇవ్వబడినది. పారాయణ చేయగలరు.

" జయశ్రీమంత్రనిధి"

శ్రీ దుర్గా కవచమ్

నారద ఉవాచ

కవచం కథితం బ్రహ్మన్ పద్మయాశ్చ మనోహరం ।
పరం దుర్గతి నాశిన్యాః కవచం కథయప్రభో ॥
పద్మాక్ష ప్రాణ తుల్యంచ జీవదాయచ ప్రేరణం ।
కవచానాం చ యత్సారం దుర్గ నావన కారణం ॥
(నారదునిచే అడగబడిన కవచమును నారాయణుడు చెప్పుచున్నాడు.)

నారాయణ ఉవాచ

శృణునారద! సర్వజ్ఞో యోగినాం చ గురుర్యతిః ।
శివతుల్యో గౌతమశ్చ బభూవ మునిసత్తమ ॥ 1

బ్రహ్మాణ్డ విజయస్యాస్య కవచస్య ప్రజాపతిః
ఋషి శ్ఛన్దశ్చ గాయత్రీదేవి దుర్గతినాశినీ ॥ 2

బ్రహ్మాండ విజయేష్వేనియోగః ప్రకీర్తితః ।
పుణ్యజీవళ్ళ మహతాం కవచం పరమాద్భుతమ్ ॥ 3
దుర్గా దుర్గతి నాశిన్యై స్వాహామేపాతు మస్తకమ్ ।
హ్రీం మే పాతు కపోలంచ ఐం హ్రీం శ్రీం పాతులోచనే ॥ 4
పాతుమే కర్ణయుగ్మంచ దుం దుర్గాయై నమస్సదా ।
ఐం హ్రీం శ్రీమితి నాసాంమే సదామాంపాతుసర్వతః ॥ 5
దుర్గే దుర్గే రక్షణీతిస్వాహాచాస్యం సదావతు ।
శ్రీం హ్రీం క్లీమితి దన్తాళింపాతు హ్రీమోష్ఠయుగ్మకమ్ ॥ 6
హ్రీం హ్రీం హ్రీం పాతుకంఠంచ దుర్గేరక్షంతు గండకమ్ ।
స్కంధం దుర్గవినాశిన్యై స్వాహాపాతు నిరంతరమ్॥ 7
వక్షోవిపద్వినాశిన్యై మే స్వాహాపాతు సర్వతః ।
దుర్గే దుర్గే రక్షణీతి స్వాహానాంభి సదావతు ॥ 8
దుర్గే దుర్గే రక్షరక్ష పృష్ఠంమే పాతు సర్వతః ।
ఓం దుం దుర్గాయై స్వాహాచ హస్తౌపాదౌ సదావతు ॥ 9
శ్రీం హ్రీం దుర్గాయై స్వాహా చ సర్వాంగం యే సదావతు ।
ప్రాచాం పాతుమహామాయా చాగ్నేయాం పాతుకాళికా ॥ 10
దక్షిణే దక్షకన్యాచ నైఋత్యాం శివసుందరీ ।
పశ్చిమే పార్వతీ పాతు వారాహీ వాయుకోణగా ॥ 11
కుబేరమాతా కౌబేర్యా మీశాన్యా మీశ్వరీసదా ।
ఊర్ధ్వం నారాయణీ పాతు హ్యమ్బికాధ స్సదావతు ॥ 12
జ్ఞానం జ్ఞేయప్రదాపతు స్వప్నే స్వప్నేసదావతు ।
ఇతితేకథితం వత్స! సర్వమంత్రౌఘ విగ్రహమ్ ॥ 13
బ్రహ్మాండ విజయం నామకవచం పరమాద్భుతమ్ ।
స్నాత స్సర్వ తీర్థషు సర్వదానేషు యత్ఫలమ్ ॥ 14
సర్వవ్రతోపవాసేచ తత్ఫలం లభతేనరః ।
గురుమభ్యర్చ్యవిధిః వస్త్రాలంకార చందనైః ॥ 15
కంఠేవా దక్షిణే బాహౌ కవచం ధారయేత్తుయః ।
సదుర్గాయాః ప్రసాదేన సర్వత్ర విజయీభవేత్ ॥ 16
కవచం కాణ్వ శాఖోక్తముక్తం నారద! సుందరమ్ ।
తస్మై సదాతవ్యం గోపనీయం సుదుర్లభమ్ ॥ 17
శ్రీ దుర్గా కవచము మహిమ : నారదమహర్షిచే అడగబడి

శ్రీమన్నారాయణునిచే చెప్పబడిన ఈ దుర్గాకవచమును ఎవరైతే నిత్యము పారాయణ చేస్తుంటారో వారి ఆయుః ఆరోగ్య ఐశ్వర్య విద్యా ఉద్యోగాది సమస్త విషయములు ఆ దుర్గామాత చూసుకొంటుంది. దర్గతి నాశనమొనర్చుతుంది తల్లి. ప్రయాణ కాలములందు, ఉద్యోగ వ్యాపార కాలాలందు, ఆపత్కాలములందు శరీరములోని శిరస్సునుండి పాదాలవరకు గల సమస్త శరీర భాగాలను దుర్గామాత సంరక్షిస్తుంది. గండాలను, అతిగండాల నద్దుకొంటుంది. సర్వదుఃస్వప్నాలను నాశనం చేస్తుంది. పుత్రపౌత్రాభివృద్ధిని కలుగజేస్తుంది.

సర్వరక్షణలు కలుగచేస్తుంది. మిరియాలు చేతబూని నిత్యం 3 లేక 5 లేక 11 సార్లు పారాయణ చేయాలి. ఆ మిరియాలను పారాయణానంతరం తినాలి.

2) కాలభైరవ మంత్రము :– " ఓం హ్రీం వం వటుకభైరవాయ ఆపదుద్ధారణాయ కురు కురు వటుకాయ వం హ్రీం ఓం స్వాహా " ॥ (ఈ మంత్రాన్ని నిత్యము 108 సార్లు ధ్యానించండి)

దేవతార్చనలో హోమ విధాన ప్రక్రియ

హోమ విధానము

హోమమును రంగులతో, పూలతో, దర్భలతో, కంకణ ములతో అలంకరించేది.

అగ్నిని ప్రజ్వలించుట

ఆచమ్య. ఓం అగ్నయే స్వాహా – ఓం జాతవేదసే స్వాహా ఓం సప్తజిహ్వాయ స్వాహా – పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ. మమ గృహే మహా యంత్రస్థాపన పూజార్థం – అగ్నిపూజనం చ కరిష్యే ॥

కర్పూరంతో అగ్నిని ప్రజ్వలింపచేయుట

మం॥ ఓం భూర్భువస్సువరోం – చత్వారిశృంగా త్రయో అస్య పాదా ద్వేశీర్షే సప్తహస్తాసో అస్య । త్రిధాబద్ధో వృషభో రోరవీతి మహాదేవో మర్త్యాగ్ం ఆవివేశ ।

అగ్ని ప్రార్థనము : నమస్కరించేది.

శ్లో॥ సప్తహస్తశ్చతుశ్శృంగః । సప్తజిహ్వో ద్వీశీర్షకః ।
త్రిపాత్ప్రసన్నవదనం । సుఖాసీన శ్శుచిస్మితః ।

స్వాహాంతు దక్షిణే పార్శ్వే । దేవీం వామే స్వధాం తథా ।
బిభ్రత్ దక్షిణ హస్తైస్తు । శక్తిమన్నం స్రుచం స్రువమ్ ।
తోమరం వ్యజనం వామైః । ఘృత పాత్రంతు ధారయన్,
మేషారూఢం జటాబద్ధం । గౌరవర్ణం మహోజసం ।
ధూమధ్వజం లోహితాక్షం । సప్తార్చిస్సర్వకామదం ।
ఆత్మాభిముఖమాసీనం । ఏవం ధ్యాయేత్ హుతాశనం

అగ్నిని ప్రసన్నం చేసుకొనుట

అగ్నికి ఎదుట దోసిలి యుంచి, ఈ క్రింది మంత్రము చదువుతూ, దోసిలిని చక్రమువలె తిప్పుచూ ఉంచేది.

ఓం ఏషహి దేవః ప్రదిశోను సర్వాః । పూర్వోహి జాత స్సఉగర్భే అంతః । సవిజాయ మానసజనిష్య మాణః ప్రత్యఙ్ముఖా స్తిష్ఠతి విశ్వతోముఖః। ప్రాఙ్ముఖాగ్నే మమాభి ముఖోభవ । సుముఖోభవ । సుప్రసన్నోభవ । వరదో భవ । యథోక్త జిహ్వయా హవిర్గృహాణ । భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం। భర్గోదేవస్య ధీమహి । ధియో యోనః ప్రచోదయాత్ ।

శాంతి శ్శాంతిః శ్శాంతిః

నీటిని అగ్నికుండము చుట్టూ చల్లుతూ, పుష్పములు అక్షతలు తూర్పునుండి ఈశాన్యము వరకు అన్ని దిక్కులందు ఉంచాలి. ఈ క్రింది మంత్రములు చదువుతూ ఉండాలి.

తూర్పు జాతవేదసే నమః - అగ్నేయం - అగ్నయే నమః
దక్షణం హుతవహాయ నమః - నైరుతి - హుంతాశినే నమః
పశ్చిమం కృష్ణవర్త్మనే నమః -వాయవ్యం -దేవముఖాయ నమః
ఉత్తరం సప్తజిహ్వాయ నమః ఈశాన్యం - వైశ్వానరాయ నమః

పై విధముగా మూడు తంతెలమీద కూడ అక్షితాదులను ఉంచేది. నాలుగు దిశలందు దర్భలు ఉంచేది. పాత్రలన్నియునూ శుద్ధిగా అగ్నివేడికి చూపించి, ఉపయోగించేది. నెయ్యిని అగ్ని వేడిన కరిగించేది. యధాశక్తిగా పాత్రలన్నియునూ సంస్కరించేది.

హోమము ప్రారంభము

యజమాని కర్రగెంటెతో ఆవునెయ్యిని, యజమానురాలు హోమ ద్రవ్యమునూ నవధాన్యములనూ - బంధు వర్గముతో సమిధలు వగైరా సామాగ్రి అంతయునూ హోమము నందు స్వాహా చెప్పుచూ హోమము చేసేది.

ఓం ప్రాగ్దేవతాయ స్వాహా - ఆగ్నేయ దేవతాయ స్వాహా
యమ దేవతాయ స్వాహా - నైరుతి దేవాయ స్వాహా
వరుణాయ స్వాహా - వాయువే స్వాహా
కుబేరాయ స్వాహా - ఈశాన్యాయ స్వాహా
నైరుత్యాది ఈశాన్యాంతం దేవాయ స్వాహా
ఆగ్నేయాది వాయవ్యాంతం దేవాయ స్వాహా
భూస్స్వాహా భువస్స్వాహా ఓగ్ం స్వాహా భూర్భువస్సువ స్వాహా

సంకల్పము

మమ గృహే యంత్రస్థాపన పూజాంగత్వేన సర్వదేవతా హోమం కరిష్యే

నవగ్రహ హోమము

ఓం హ్రాం హ్రీం హ్రౌం సః - సూర్యగ్రహాయ స్వాహా
ఓం శ్రాం శ్రీం శ్రౌం సః - చంద్రగ్రహాయ స్వాహా
ఓం క్రాం క్రీం క్రౌం సః - భౌమగ్రహాయ స్వాహా
ఓం బ్రాం బ్రీం బ్రౌం సః - బుధగ్రహాయ స్వాహా
ఓం హ్రాం హ్రీం హ్రౌం సః - బృహస్పతి గ్రహాయ స్వాహా
ఓం ద్రాం ద్రీం ద్రౌం సః - శుక్రగ్రహాయ స్వాహా
ఓం ఖ్రాం ఖ్రీం ఖ్రౌం సః - శనిగ్రహాయ స్వాహా
ఓం ఖ్రాం ఖ్రీం ఖ్రౌం సః - రాహుగ్రహాయ స్వాహా
ఓం ప్రాం ప్రీం ప్రౌం సః - కేతుగణాయ స్వాహా
ఓం క్షేత్రపాలకాయ స్వాహా - ఓం యంత్రరాజాయ స్వాహా
ఓం గణేశాయ స్వాహా - మృత్యుంజయాయ స్వాహా
ఓం బ్రహ్మణే స్వాహా - విష్ణవే స్వాహా - రుద్రాయ స్వాహా
ఓం సరస్వత్యై స్వాహా - మహాలక్ష్మియై స్వాహా
ఓం గౌరీదేవ్యై స్వాహా-ఓం భూ స్వాహా-భువస్వాహా ఓగ్ం స్వాహా
భూర్భువస్సువ స్వాహా - ఓం శాంతి శ్శాంతిః శ్శాంతిః

యంత్ర దేవతా హోమము

1. మూల మంత్రంతో 108 సార్లు హోమము చేయాలి.

2. యంత్ర గాయత్రీతో 108 సార్లు హోమము చేయాలి.

3. యంత్రమునకు సంబంధించిన శతనామములతో హోమము యధావిధిగా చేయాలి.

ఆవు నెయ్యి హోమచూర్ణము, నవధాన్యములు హోమములో వేయవలసి ఉందాలి. రావిపుల్లలు, మామిడి, చంద్ర, జిల్లేడు, మోదుగ, గరిక, దర్భలు, త్రిరేణి మున్నగు పుల్లలతో హోమము చేయాలి. పాయసమును తయారుచేసి మధ్య మధ్య మూలమంత్రములతో హోమము చేసేది. ప్రయోగ సంహారముల నెతింగి ఆయా ద్రవ్యములతో, మూల మంత్రములతో హోమము చేసేది. పౌరోహిత్యుని సామర్థ్యము వలన హోమము చక్కగా చేయుట ముఖ్యమని భావము.

పూర్ణాహూతి హోమము

ముందుగా జయాది హోమము చేసి, తదుపరి పూర్ణాహూతి ద్రవ్యపూజ లొనరించి - పూర్ణాహూతి పూర్ణముగా అగ్నికి అర్పించేది.

జయాది హోమము

ఓం చిత్తంచ స్వాహా - చిత్తిశ్చ స్వాహా - ఆకూతం చ స్వాహా
ఆకూతిశ్చ స్వాహా - విజ్ఞాతం స్వాహా - విజ్ఞానం చ స్వాహా
మనశ్చ స్వాహా - శక్వరీశ్చ స్వాహా - దర్శశ్చ స్వాహా
పూర్ణమాసశ్చ స్వాహా - బృహచ స్వాహా
రధంతరం చ స్వాహా - ప్రజాపతయే స్వాహా ॥

1. అగ్నిర్భూతానాం అధిపతయే స్వాహా
2. ఇంద్రో జ్యేష్టానామధిపతయే స్వాహా
3. యమః పృధివ్యాం అధిపతయే స్వాహా
4. వాయురంతరిక్షస్యామధిపతయే స్వాహా
5. సూర్యోదివోధిపతయే స్వాహా
6. చంద్రమా నక్షత్రాం అధిపతయే స్వాహా
7. బృహస్పతి బ్రహ్మాణోధిపతయే స్వాహా

8. మిత్ర సత్యానాం అధిపతయే స్వాహా
9. వరుణోపామధిపతయే స్వాహా
10. సముద్రస్రోత్యానామధిపతయే స్వాహా
11. అన్నగ్‌ం సామ్రాజ్యానామధిపతయే స్వాహా
12. సోమ ఓషధీనామధిపతయే స్వాహా
13. సవితా ప్రసవానామధిపతయే స్వాహా
14. రుద్రః పశూనామధిపతయే స్వాహా
15. త్వష్టా రూపాణామధిపతయే స్వాహా
16. విష్ణుః పర్వతానామధిపతయే స్వాహా
17. మరుతోగణానాం అధిపతయే స్వాహా
18. భూస్స్వాహా భువస్స్వాహాసువస్స్వాహా భూర్భువస్సువస్స్వాహా

పూర్ణాహూతి

వట్టివేళ్లు, జాజికాయ, జాపత్రి, ఖర్జూరములు, అగరు, ఎండుకొబ్బరి, రవికగుడ్డ, యాలుకలు, లవంగాలు ఇత్యాది సుగంధ ద్రవ్యములు ఒక పళ్ళెములో వుంచి - ఆవునెయ్యిని ఆ ద్రవ్యముల మీద 12 సార్లు ఉంచి, షోడశ నామపూజ సల్పి- యజ్ఞకుండము చుట్టూ ప్రదక్షణలు 3సార్లు చేసి యా ద్రవ్యము లన్నింటిని ఈ క్రింది మంత్రములతో - హోమములో వేసేది. యావన్మంది హోమచూర్ణము కూడ హోమములో ఉంచేది.

పూర్ణాహూతి ప్రదక్షిణ మంత్రం

ఓం సప్తతే అగ్నే సమిధ స్సప్తజిహ్వాః సప్తర్షయః స్సప్తధామ ప్రియాణి । సప్తహోత్రా స్సప్తధాత్వా యజంతి సప్తయోనీరా పృణస్వాఘృతేన । పునరూర్జా నివర్తస్వ పునరగ్న ఇషాయుషా । పునర్నః పాహి విశ్వతః । సహరయ్యా నివర్తస్వాగ్నే పిన్వస్వ ధారయా । ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

హోమద్రవ్యాణి పాత్రే నిధాయ, ఏకం, ద్వే, త్రీణి చత్వారి, పంచ, షట్, సప్త, అష్టౌ, నవ, దశ, ఏకాదశ, ద్వాదశ, ఆజ్యాహూతి తేన సప్తతే అగ్నేచ స్వాహా, పూర్ణాహూతి ముత్తమం జుహోతి, సర్వం వై పూర్ణాహూతిః । సర్వమేవాప్నోతి, అథో ఇయం, వై పూర్ణాహూతిః । అస్యా మేవ ప్రతితిష్టతి, వసోర్ధారాం జుహోతి, వసోర్ధారా సదితి వా ఏష ఆహూయాతే ఘృతస్య వా ఏన మేషాధారాముష్మిన్లోకే

పిన్వమానోపతిష్ఠత ఆజ్యేన జుహోతి తేజోవా ఆజ్యం తేజో వసోర్ధారా తేజసైవాస్మై తేజోవరుంధేథో కామాయై వసోర్ధారా కామానేవ అవరుంధే ॥ పూర్ణాహూ ముహూర్త స్సుముహూర్తః అస్తు – ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

తదుపరి హోమానికి పునః పూజాదులు, యజమానులకు మహదాశీర్వచనం చేసి బ్రాహ్మణ సంతర్పణయందు పాల్గొని మృష్టాన్న భోజనాదులారగించేది. ఇయ్యది శుభమగుగాక.

హోమము చేయువారికి కొన్ని ముఖ్యసూచనలు

1. హోమము చేయు ఋత్విక్కులు వేదపండితులై ఉండాలి. హోమము చేయు బ్రాహ్మణులు హోమము చేయునపుడు పాదములు తడుముకోరాదు. అలాగేశిరస్సుపై వెంట్రుకలను తడముటగాని, తలను గీరుటగాని చేయరాదు. ఎటువంటి పరిస్థితులలోను అనవసరంగా మాట్లాడరాదు. జోకులు ఒకరిమీద ఒకరు వేయరాదు. తమ మనస్సును హోమ అధిష్టాన దేవత పాదపద్మములపై ఉండాలి. హోమము చేయువారు సదాచార సంప న్నులై, నిత్యము సంధ్యావందనము మరియు గాయత్రినిగాని లేక ఏ ఇతర ఇష్టదైవాన్ని ఉ పాసించేవారై ఉండాలి. కుష్టు, టి.బి. లాంటి రోగగ్రస్తులై ఉండరాదు. అంగవైకల్యము ఉండకూడదు. తలస్నానము అనంతరము మడిబట్టలతో కూర్చోవాలి.

2. హోమగుండము చతురస్రం, యోని, అర్ధచంద్రం, త్రికోణం, వర్తులం, షట్కోణం అని అనేక రకాలు గలవు. వీటిలో చతురస్ర హోమ కుండం సర్వసిద్ధికరంగా చెప్పబడ్డది దశాంశ హోమాన్ని లేదా ఇష్టకామ్య సిద్ధి హోమాన్ని సాధకుల శక్త్యానుసారం 1,2,3,5 రోజులలో హోమం చేసుకోవచ్చు ఈ రోజులలో హోమగుండంలో అగ్ని ఆరకుండా జాగ్రత్త పడాలి. హోమగుండమును ఒకరోజు లేకముందురోజు రాత్రికి స్వచ్ఛమైన ఆవుపేడతో అలికి ఉంచాలి. హోమగుండం చుట్టూరా ఆవుపేడతో అలికి వుంచి ఆ అలికిన నేలపై ఋత్విక్కులు కూర్చోనేలా చేయాలి.

3. హోమక్రియ ఆరంభమైనపుడు దగ్గరకు ఎలాంటి జంతువులు,పక్షులు రాకుండా జాగ్రత్త వహించవలె. ఇంట్లోనివారు, బయటివారైన బంధువులు, మిత్రులువచ్చి కూర్చొనే వారిలో భయంకర వ్యాధిగ్రస్తులు,అంగవైకల్యము గలవారు ఉండరాదు. వారు ఉంటే దూరంగా కూర్చొని తిలకించాలి.

అందరుతలస్నానముచేసి కూర్చోవలెను. హోమానికి ముందు హోమ గుండాన్ని పసుపు, కుంకుమ, అక్షతలు పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి హోమమును ప్రారంభించాలి. స్త్రీలలో ఎవరైనా సరే మైలపడి నపుడు 7 రోజుల తర్వాత కూర్చోవచ్చు. హోమజ్వాల ఆరిపోకుండా ఋత్వి క్కులుజాగ్రత్త వహించాలి.

4. కామ్యహోమంలో హోమం చేసేటపుడు వశీకరణకు 1.ఎర్రని అక్షతలతో కల్సిన నువ్వులు 2. బెల్లము 3.జొన్నలతో కలిపిన నువ్వులు 4. మధుర వస్తువులు 5. ఎర్రటిపూలు 6. నువ్వుల నూనె ఉపయోగించాలి. అలాగే ఐశ్వర్యానికి 1. తామరపూలు 2. కలువపూలు 3. పసుపుపచ్చరంగు పూలు 4. తామరగింజలు5. మారేడు దళాలు, సమిధలు, పండ్ల ముక్కలు, బెల్లపు పొంగలి 6. ఎర్రకలువలు, జాజిపూలు, మల్లెపూలు 7. నువ్వులు, బియ్యము ఉపయోగించాలి. దుష్టగ్రహ నివారణకు 1.ఆవాలు 2. కుంకుమ కలిపిన ఉప్పు 3. మిరియాలు 4. ఎండుమిర్చి 5. వేపసమూలాలు ఉడుగ సమిధలు, మేడి సమిదలు,తిప్పతీగ, ఆవనూనె ఉపయోగించాలి. వివాహ సిద్ధికి 1.పసుపు,జీలకర్ర 2. బెల్లము,పేలాలు, పాలు, పెరుగు,నెయ్యి వాడాలి. సంతాన సిద్ధికి 1. వెన్న 2. తామరగింజలు 3. ఎండినమామిడి పండ్ల ముక్కలు, మామిడితాండ్ర ఎండిన ముక్కలు 4. మినపసున్ని 5.గారె ముక్కలు, మామిడి, రావి, మారేడు సమిదలు వాడాలి. సర్ప సంబంధ మరి ఏ ఇతర గ్రహబాధకు రోగనివారణకు ఆయుర్వేద మూలికలైన పిప్పళ్లు, తిప్పతీగ, సర్పాక్షి,గరుడమూలిక, విషముష్టి, నాగముష్టి, సొంటి, ఆవాలు, బండిగురిజ తీగలాంటి అనేక ఇతర మూలికా సమిధలనువాడాలి. హోమ గుండము పరిసర ప్రాంతాలలోకి ఏదేవతలనైతే ఆవాహయామి అంటూపిలు స్తారో వారందరు అదృశ్యరూపమున భూమిని తగలకుండ వచ్చి కూర్చుం టారు. ఆహుతులనునేరుగా స్వీకరిస్తారు. కావున పరిసరప్రాంతాలు, వ్యక్తులు పరిశు భ్రంగా ఉండాలి. అలాగే షామియానాలు వాడరాదు. అవి యన్నీ పూర్తిగ మైలపడి ఉంటాయి. హోమము ముందురోజు, ఆరోజు హోమం చేయించేవారు నియమాలను పాటించాలి.

సంసార కష్టాల కడలి తీరం దాటాలంటే చేయాల్సిన విధి

మోక్షం కోరేవారు, ముఖ్యంగ మోక్షతీరాలకు చేరేముందు సర్వ కష్టాలను సర్వ ఆపదలను, సంసారాన్ని దాటాలంటే మహారుద్రాభిషేకం (మహాన్యాస పూర్వకంగ) 48 రోజులపాటు (ఒకమండలం) శివపార్వతుల స్వయం

ఘాక్షేత్రంలో (కోటప్పకొండ, కాకాని, లేక సుప్రసిద్ధ పాత శివాలయాలు) వ్యాస్తా రీతిలో అభిషేకం చేసేవారు గాకుండ, తాను గృహంలో తన పీఠంలో నిత్యం రుద్రాభిషేకం చేస్తూ సిద్ధిపొందిన వ్యక్తిగాని లేక అమ్మవారి షోడశి లేక పంచదశి శ్రీచక్రోపాసనలో సిద్ధిపొందిన వ్యక్తి ఆధ్వర్యంలో 11 మంది సదాచార బ్రాహ్మణులచే (ఏరి కోరి ఎన్నుకునేందుకు ఎక్కువ సమయం స్వయంగతీసుకొని ప్రయత్నించాలి.) 11 రోజులపాటు, చేయించు కొనే వ్యక్తి నక్షత్రమునకు సరియగు రోజునగాని లేక శివరాత్రి, విజయ దశమి, రథసప్తమి, వినాయకచతుర్థిలాంటి పవిత్ర దినంలో, నిరాఘాటంగా ఏకాదశ రుద్రాభిషేకం మొదలుపెట్టాలి. ఈ అభిషేకం పవిత్రమాసాలైన వైశాఖ, మార్గశిర, మాఘ, కార్తీక, శ్రావణ మాసాల్లో చేయించాలి. హోమద్రవ్యముల విషయంలో పంచామృతాలేగాకుండ, నవగ్రహ ధాన్యాలు తొమ్మిది, విభూతి భస్మం, బిల్వదళాలు, పశుపు, నువ్వుల నూనె, బంగారు,రుద్రాక్షలుంచిన నీరు, మామిడిపండ్లరసం, గంగ, కృష్ణ, గోదావరి జలాలు, అన్నము, కుంకుమ, వరిపేలాలు, వట్టివ్రేళ్ల భస్మం, పచ్చకర్పూరం, సముద్రజలం, ఉసిరిక ఆకులు, నేరేడు పండ్లరసం, బొప్పాసి రసం, నల్లద్రాక్ష, చందనోదకం లాంటి ద్రవ్యాలను తప్పక అభిషేకంలో 11 రోజులపాటుగాని 48 రోజుల పాటుగాని చెయ్యించాలి. (సూచన 11 మందితో అయిన 11 రోజులపాటు చేయాలి. ఒక వ్యక్తితో అయితే 48 రోజులపాటు చేయించాలి.) పైన సూచించిన అభిషేక ద్రవ్యాలు పాపప్రక్షాళనకు, నిర్గుణతత్వంవైపు పయనించ డానికి, మోక్షగామియగుటకు ఉపకరిస్తుంది.

అభిషేకానంతరం శివలింగానికి సరిపడే కొలత ప్రకారము నాగ సర్పాన్ని తయారుచేయించి శివలింగానికి అమరిస్తే బాగుంటుంది. ప్రతి నిత్యం బీదవారికి (అనగా అనాథ వృద్ధాశ్రమ వాసులకు, నిర్మల హృద యంలోని అనాథలకు, అనాథాశ్రమ బాలలకు) కొంతమందికి అన్నదానము చేయవలె.

పూజాదికాలు (అభిషేకం) చేసే బ్రాహ్మణులు అభిషేకానికి ముందు నవగ్రహాలకు శాంతి జరిపించి పూజ మొదలుపెడతారు. కనుక చేయించే కర్తకు ఏదైనా దోషము వుంటే అది తొలగిపోతుంది.

12వ రోజున లేక 49వ రోజున రుద్రహోమము తప్పక చేయవలె. రుద్ర మంత్రాలతో, మహామృత్యుంజయ మహా మంత్రాలతో ఈ క్రింది ద్రవ్యాలతో హోమం చేయించవలె. హోమం చేసే వ్యక్తులు మాట్లాడరాదు. ఇతరులతో అకారణంగా, వారి పాదములను తడుమరాదు. మొదటి రోజునుండి

చివరి హోమం రోజువరకు నియమనిష్ఠలతో, బ్రహ్మ చర్యము ఆచరిస్తూ ఉండాలి. కాశీ లాంటి ప్రదేశంలో ఈ కార్యక్రమం చేసేటు వంటి అదృష్టం ఎంతమందికి కల్గుతుందో మరి. హోమము నందు ఈ క్రింది ద్రవ్యాలు తప్పక ఉపయోగించాలి. ఆవునెయ్యి, తెల్లనువ్వులు, ఎర్ర కలువలు, నవధాన్యాలు, తెల్లజిల్లేడు (లేక మామూలు జిల్లేడు) చందనం, మారేడు ఆకులు, మారేడుకాయలు, పనసపండ్లు, త్రిఫలాలు, త్రిమధువులు, గుగ్గిలం, రావి, మర్రి, వేప, సమిధలు, ఆవుపిడకలు, పచ్చకర్పూరము (చాలా ముఖ్యం) మామిడి సమిధలు, తేనె, ఉప్పు, పాయసము, హరితాళము క్షీరాన్నం మొదలగునవి తప్పక ఉపయోగించాలి.


ఒకవేళ ఈ కార్యక్రమం చేయించు వారికి ఘోరాతి ఘోరమైన సర్ప, నాగ, కుజ, కాలసర్ప, శని దోషాలున్న తరి తత్ఫలితంగా ఆరోగ్యబాధలు, అష్టకష్టములు పడుతూ, వ్యాపార, రాజకీయ నష్టాలు కలుగుతున్న సందర్భంలోను, శనిబాధలు విజృంభించు సమయంలోను సర్ప సంబంధమూలికలైన ఉమ్మెత్త, ఉత్తరేణి, ఉప్పు, నాగముష్టి, విషముష్టి, నాగకేశరాలు, తిప్పతీగ, నల్లనువ్వులు, గుమ్మడి ఎండినముక్కలు, తగరం,పిప్పళ్లు, ఇంగువ, గరుడ మూలిక, పంచగవ్యాలు, సొంఠి, మిరియాలు, వ్యాఘ్రపాదము, మేకపాలు వాడాలి. (ఈ మేకపాలల్లో ఆయుర్వేద మూలికలను ముంచి హవనము చేస్తారు.) చిట్ట చివర రోజున శ్రీశైలం, లేక తిరుమల లేక స్వయంభూ నారసింహ క్షేత్ర దర్శనం నిద్రచేయాలి.

కాలభైరవ, భైరవీప్రయోగ తంత్ర సాధనలో వాడాల్సిన ప్రత్యేక హోమసమిధలు

భైరవ, భైరవీ మంత్ర తంత్ర సాధనలో హోమమునందు త్రిమధువులను, దోషాలులేని ఎర్రని పద్మాలను వినియోగిస్తూ మంత్రాలతో హవనము చేసి, తర్పణము, మార్జనము, అన్నసంతర్పణ చేసి, అందమైన స్త్రీలను భైరవీ స్వరూపాలుగా భావించి వారిని పూజించి తాంబూల భోజనాదులతో తృప్తిపరిచి, హోమ ఋత్విక్కుల ఆశీర్వచనము పొందితే ప్రపంచమంతము వశీభూత మవుతుంది. ఇవేగాక కరవీర పుష్పాలు, తిలలతో కలసిన క్షీరాన్నం, రక్తోత్పలాలు హవనం చేస్తే ప్రపంచము వశీభూతమవుతుంది.

పాలలో కలిపిన గుడూచి హవనం చేస్తే అపమృత్యు దోషము తొలగుతుంది. కర్పూరం, గుగ్గిలం, సాంబ్రాణి కలిపి హవనము చేస్తే జ్ఞానము





కల్గుతుంది. మోదుగ పూలతో హవనము చేస్తే వాక్‌సిద్ధి కల్గుతుంది. పాలతో దూర్వా(గడ్డి) కలిపి 3 రోజులు హవనము చేస్తే దీర్ఘాయుష్షు కల్గుతుంది. గన్నేరుపూలతో హవనము చేస్తే రాజపత్నులు, గిరికర్ణి పుష్పాలతో హవనము చేస్తే బ్రాహ్మణులు, కల్హార పుష్పాలతో హవనము చేస్తే రాజసమూహాలు, [illegible] పూలతో హవనము చేస్తే రాజపుత్రులు, పాటల పుష్పాలతో హవనము చేస్తే శూద్రులు, పీతఘంటీ పూలతో హవనము చేస్తే వైశ్యులు వశీభూతులవుతారు. మంత్రాన్ని అనులోమంగాను మధ్యలో సాధ్య నామం చేర్చి మళ్లీ విలోమంగాను చేసి త్రికటువులు, త్రిమధువులు, సర్షపాలపిరి కలిపి హోమం చేస్తే శాసకులు వశీభూతమవుతారు.

త్రిమధువుతో జాతిపుష్పాలు, బిల్వఫలాలు, జాతి ఫలాలు, బిల్వఫలాలు కలిపి హోమం చేస్తే స్త్రీ పురుషులు, రాజులు వశీభూతమౌతారు. గంధం, మాలతీ వకుళ పుష్పాలతో హోమం చేస్తే సాధకుడు ఒక సంవత్సరంలో కవిత్వశక్తి సాధించగలరు. త్రిమధు, బిల్వఫలాలు కలిపి హవనము చేస్తే ప్రపంచము వశమవడమేగాక సంపదలు ప్రాప్తిస్తవి. పాటలు, కాంచన, కుంద, సన్నావర్త ఉత్పల, చంపక, నాగకేశర పుష్పాలు కలిపి హోమం చేస్తే ఒక సంవత్సరం లోపే సకల ఐశ్వర్యాలు ప్రాప్తిస్తాయి. కుంకుమ మంచి కర్పూరాలతో హోమం చేస్తే అందగాడవుతాడు. ఆవు పాలల్లో వరియన్నం కలిపి హోమము చేస్తే అఖండమైన అన్నం లభిస్తుంది. పాలు, పెరుగు, గోఘ్రుతము, పేలాలు కలిపి హోమం చేస్తే సర్వరోగాలు మాయమై ఆయుష్షు పెరుగుతుంది.

సాధారణ భైరవహవనమైతే ఆవునెయ్యి, ఆవుపిడకలతో చేసిన పిడకలతో చేయవచ్చు. మామిడి, రేగు సమిధలతో హవనము చేస్తారు. మారణ ఉచ్చాటన మొదలగు వానికైతే వేపనూనె,విప్పనూనె, అవిశనూనె, నువ్వులనూనె, ఆవనూనె, రమ్ము, (ఆల్కాహాల్) కలిపి వాడతారు. ధాన్యవృద్ధికైతే వడ్లు, జొన్నలు, తిలలు, గోఘ్రుతము కలిపి హవనము చేస్తారున. హోమగుండము 12 అంగుళాల వర్గాకారంలో ఏర్పాటు చేసుకోవాలి. హోమ గుండమును ఆవుపేడతో అలకాలి.


ఇతరదేవతా హోమంలో వాడే సమిధలు:-

ఇంక గణపతి తామరపూలు, గింజలు, ద్రాక్ష, వెలగపండ్లు, అరటిపండ్లు వాడుతూ హవనము చేయాలి.

కార్తవీర్యార్జుని బంధాలకు

క్షీరాన్నం, తెల్ల నల్ల నువ్వులు, కొబ్బరికోరు, తెల్లజిల్లేడు, అన్నం పేలాలను హవనంలో వాడతారు.





క్షేత్ర దిగ్బంధనాలకు

హవనంలో మారేడు కాయలు, దళాలు, సమిధలు, మేడి కాయలు, దళాలు, సమిధలు, ఉసిరిక కాయలు, దళాలు, జువ్విసమిధలు, నెయ్యి వాడతారు.

సర్ప బంధాలకు

విషముష్టి విత్తనాలు, చెక్క సంతానం కొరకు మామిడివేరు, వ్యాఘ్రపాదము, త్రివృత్తమూలము, లక్ష్మణవేరు, ఉత్పలం, తగరం, చెంగల్వకోష్ఠు, యష్టిమధురం, చందనంలను మేకాలల్లో ముంచి హవనము చేస్తారు. సర్పదోషం వల్ల బహిష్టుదోష అనారోగ్యాలు ఉంటే శొంఠి,మిరియాలు, పిప్పళ్ళు, త్రికటువులు, కరక్కాయలు, తానికాయలు, ఉసిరికాయలు,చిత్రమూలం, ఇంగువ లక్ష్మణవేరులను మేకపాల్లో ముంచి హవనము చేస్తారు. సర్పదోషం వల్ల పక్షవాతం, తీవ్రజ్వరం ఉంటే చిట్టాముదం వేరు, మామిడివేరు, తెల్లతెగవేరు, నీలోత్పలం, తగరం, చెంగల్వకోష్టు, యష్టిమదురం, తెల్లచందనం, లక్ష్మణవేరు, మేకపాలల్లో ముంచి హవనము చేస్తారు. సర్పదోషం వల్ల నపుంసకత్వం ఉంటే మంజిష్ట, అతిమధురం, చెంగల్వకోష్టు, త్రిఫలాలు, పంచదార, ముత్తవ పులగం, మేధ, పయస్యా, కాకలీదుంప, అశ్వగంధ, అజామోధ, పసుపు, ఇంగువ, కటుకరోహిణి, ఉత్పలం, కలువ ద్రాక్ష, రెండురకాల చందనం కలిపి హవనము చేయాలి.

వైష్ణవ దిగ్బంధనాలకు

హోమంలో క్షీరాన్నం, ద్రాక్ష, ఆవునెయ్యి, కిస్‌మిస్, కొబ్బరి, బాదం పలుకులు, జీడిపలుకులు హవనము చేయాలి.

దశమహావిద్యలకు

హోమంలో దర్భ, గరిక, తెల్లఆవాలు, నవధాన్యాలు, మారేడుకాయలు, బార్లీగింజలు, తెల్లనువ్వులు, కమలబీజాలు, వరిపేలాలు(మరమరాలు), పంచామృతాలు, బెల్లం, కొబ్బరి(కురిడి), అరిటిపండ్లు, హవిష్యాన్నం, లడ్డు, విప్పపూలు హవనము చేయాలి.

యోగినీ, యక్షిణీ దిగ్బంధనాలకు

హోమంలో చెరకు, తాళ, వేప, (ఇవన్నీ శత్రు దిగ్బంధనకు) భూర్జపత్రం, తేనె, పలక, లవంగ, నిమ్మ, దానిమ్మ, మందపసుపు, నల్లపసుపు, వేలములికి(నాలుగు రంగులలో తెలుపు, పసుపు, ఎరుపు, నీలి రంగులు), నారింజ, జటామాసి, సంపెంగలను హవనము చేయాలి.

అప్సర, కిన్నరి దిగ్బంధనాలకు

హోమంలో ఈ సమిధలు వాడి వశీకరణం చేయవచ్చు. సైంధవలవణం, రావి, మర్రి, మామిడి, ఉత్తరేణి, తులసి, అత్తిపత్తి, తెల్లగలిజేరు, విష్ణుక్రాంత, తెల్లమోదుగ, ఎర్రమోదుగ (తీగమోదుగ వాడరాదు), తెల్లజిల్లేడు, తెల్లగరిక, నల్లఉమ్మెత్త, బ్రహ్మదండి, నక్కపీతరిగడ్డ, మొదలగు వానిని హవనంగా వాడాలి.

భైరవీ, భైరవ బంధనాలలో

హోమంలో మారణము, ఉచ్చాటనము చేయుటకు బ్రహ్మజెముడు, నాగజెముడు, రుద్రజెముడు, మొద్దుజెముడు, కొబ్బరి, ఊడుగు, బ్రహ్మదండి వేళ్లు, భస్మం, తాళకం, అభ్రకం, కిలస్తుఘ్నం, మైసాక్షి, లోభాన్, గుగ్గిలం, సాంబ్రాణి, నల్ల(రాతి)పటిక, నల్లనువ్వులు, మిరియాలను హోమంలో వాడవలె.

అలాగే శక్తి దిగ్బంధనాలకు

దశమహావిద్యలకు వాడే పదార్థాలతో బాటు కుంకుమ కలిపిన అన్నం కూడ వాడాలి.

ప్రత్యంగిరల దిగ్బంధనానికి

తానికాయలు, తెల్లజిల్లేడు, చంద్ర, సొంతి, పిప్పళ్లు, తిప్పతీగ, మిరియాలు, నల్లనువ్వులు, వెల్లుల్లి, ఎండిమిరపకాయలు, వేపనూనె, ఆముదము, నల్లనువ్వులనూనె, అవిశనూనె, విప్పనూనె, వాడాలి.

ఇక జ్వరహరణ మంత్రాలకు అపమృత్యు నివారణకు మంత్రాలకు

ఆహార పాచన మంత్రాలకు మాలామంత్రాలకు, గాయత్రీమంత్రాలతో హవనానికి మిరియాలు, గోఘృతము వాడతారు.

హోమ సమిధలు - ఫలితములు

ద్రవ్యములు	=	సిద్ధి
1. తిలలు	=	శాంతి
2. ఆజ్యము	=	శాంతి, సిద్ధి
3. అన్నము	=	అన్న సమృద్ధి
4. మామిడి చిగుళ్ళు	=	ఆయుష్షు వృద్ధి
5. గరిక	=	ఆయుష్షు వృద్ధి
6. కృతమాల పుష్పము	=	ధన సమృద్ధి
7. కలువ	=	భోగము

8. మారేడు దళములు	=	రాజ్యప్రాప్తి
9. పేలాలు	=	కన్యాప్రాప్తి
10. నంద్యావర్త పుష్పాలు	=	కవిత్వము ప్రాప్తి
11. మల్లె, పున్నాగ, జాజి	=	భోగ్యవృద్ధి
12. విప్ప,మందార పుష్పాలు	=	ఐశ్వర్యము
13. కదంబ పుష్పములు	=	వశ్యము
14. ఉప్పు	=	ఆకర్షణ
15. బియ్యము, ధాన్యాలు	=	ధాన్య సమృద్ధి
16. కుంకుమ	=	సౌభాగ్యము
17. గోరోచనము	=	సౌభాగ్యము
18. మోదుగపూలు	=	తేజస్సు
19. ధత్తూరము	=	ఉన్మాదము
20. విషవృక్షము	=	శత్రునాశనము
21. వేప	=	శత్రునాశనము
22. వేపనూనె, ఉప్పు	=	మారణము
23. ఎర్రకలువలు, వకుళపుష్పాలు	=	వశీకరణ
24. తేనె	=	సర్వసిద్ధి
25. లవణయుక్త త్రిమధురములు	=	సౌందర్యవంతుల ఆకర్షణ
26. దూర్వ	=	ఆయుర్వృద్ధి
27. నిమ్మపూలు	=	వాంఛిత ధనసిద్ధి
28. పసుపు లవణము	=	వైరిస్తంభనము
29. రసయుక్త ఫలములు	=	మనోరథసిద్ధి
30. సుగంధపుష్పములు	=	మనోరథసిద్ధి
31. చందన, అగరు, మిశ్రితము	=	వశీకరణము
32. గోరోచనము, కుంకుమ కర్పూర మిశ్రమము	=	వశీకరణము
33. అరటిపండ్లు, గోరోచనాది అష్టద్రవ్యములు	=	రాజవశ్యము
34. ఖర్జూరాలు	=	అధికారుల వశ్యం

35. మామిడిపండ్ల రసం = జనవశ్యం,రోగనాశనము
36. నల్లద్రాక్ష = సర్వదోష హరణము
37. గుగ్గిలం = జాతర దోషాల హరణం
38. త్రిమార్ధం,(వేప+మారేడు+తులసి= అరిష్టాలు తొలగును
39. ఇంగువ = భూతనాశనం
40. మర్రిపుల్లలు, తిప్పతీగ సమిధలు
(పంచగవ్యాలలో ముంచి వేయాలి = వ్యాధి నివారణ
41. అర్కపత్రాలు, కాదలు = రోగ నాశనము
42. మోదుగ సమిదలు = బ్రహ్మత్వం కల్గును.
43. ఉత్తరేణి,బెల్లము,నెయ్యి,పెరుగు = రోగనాశనము
44. ఆవాలు = శతృనాశనము
45. క్షీరాన్నం = ఐశ్వర్య,
దేవతాతృప్తి
46. నువ్వులు+బియ్యం+నెయ్యి = మంత్రసిద్ధి
47. త్రిఫలాలు, త్రికటువులు = కష్టాల నివారణ
48. అవుపిడకలు, నెయ్యి = జాతకదోషహరణము
49. పచ్చ కర్పూరం = సర్వదేవతా అనుగ్రహము

ఇతర మహాకాలభైరవమంత్రములు

1. ఓం శ్రీం హ్రీం సంతాన కాలభైరవాయ మమ పుత్రం దేహి దేహి స్వాహా
2. ఓం హ్రీం శ్రీం క్లీం నమోభగవతే మహాకాలభైరవాయ మహాకాలకాలాయ మమ సర్వారిష్టం నాశయ నాశయ మాం సర్వసుఖ భాజనం సంపాదయ సంపాదయ హూం శ్రీం ఐం ఫట్ స్వాహా
3. ఓం నమో భగవతే కాలభైరవాయ హ్రీం శ్రీం క్లీం వటుకభైరవాయ సర్వరక్షకాయ స్వాహా
4. ఓం ఐం హ్రీం శ్రీం ఉం ఉన్మత్తభైరవాయ సర్వరోగ నివారణాయ అష్టాబాండ హస్తాయ మాం భయత్ సర్వతో రక్ష రక్ష । శ్రియం వర్ధయ వర్ధయ సర్వదా శరీరారోగ్యం దేహి మే దేహి దేహి నమోస్తుతే స్వాహా।

5. కాలభైరవ గాయత్రి:-

1. ఓం దిగంబరాయై విద్మహే । శూలహస్తాయ ధీమహి । తన్నో భైరవః ప్రచోదయాత్ ॥
2. ఓం కాలకలాయ విద్మహే। కాలాతీతాయ ధీమహి । తన్నో కాలభైరవ ః ప్రచోదయాత్ స్వాహా

పై మూలమంత్రముల ప్రాముఖ్యత-ఉపాసనావిధానము:-

ఒకటవ మంత్రము:-

ఈ మంత్రమును నిత్యము భార్యాభర్తలు నియమ నిష్టలతో పంచపూజ నివేదన సహితంగా నిత్యము 108 సార్లు కనిష్టంగా 1008 సార్లు గరిష్టంగా జపిస్తూ ఉన్న శీఘ్రమే సంతానము కల్గుతుంది. కుజ కాలసర్పదోషాలు సంతానోత్పత్తికి అడ్డంకిగ ఉన్న యెడల శివాలయంలో నవగ్రహ శ్లోకంతో ప్రదక్షిణలు చేసేది. నాగులను పూజించేది. జమ్మిచెట్టు, రావిచెట్టు, మేడిచెట్టు, వేపచెట్లు కైవారము శివాలయంలో ఉన్నట్లైన ఆ వృక్షాల కైవార ప్రదక్షిణతో పై కాలభైరవ మంత్ర ధ్యానంతో ప్రదక్షిణలు తిరిగేది. జమ్మిచెట్టును శనివారము తప్ప ఏ వారమైనా తాకవచ్చు. రావి వృక్షమును శనివారము మాత్రము తాకవచ్చు. మిగిలిన వారాలు తగిలిన దోషము కల్గును.

రెండవ మంత్రము:-

తెలివిగల జ్ఞానముగల అదృవంతుడైన ఏ జాతకుడైనా భక్తి శ్రద్ధలతో పంచపూజ సహితంగా, నివేదన సహితంగా అర్చిస్తూ కాలభైరవుని అష్టోత్తర శతనామాలతో అక్షతలతో పూజించిన అనంతరం పై కాలభైరవ మంత్రాన్ని నిత్యము 108 కి తగ్గకుండాను, వీలున్న 216, 324 లేక 504 సార్లు జపిస్తూ తత్ జపసంఖ్యలో పదవవంతు సంఖ్యన కాలభైరవ గాయత్రిని జపిస్తున్న సాధకునికి స్వామి అనుగ్రహము కలిగి సర్వారిష్టాలు నాశనమై సర్వాభీష్టాలు సిద్ధించును. సర్వ శుభాలు కల్గును. నివేదనలు, హోమాదుల కొరకు ఈ పుస్తకంలోని మాలా మంత్రముల క్రింద వ్రాసిన ఉపాసనా విధానమును చదివి ఆచరించగలరు.

మూడవ మంత్రము:-


ఈ మహామంత్ర ఉపాసన వల్ల సాధకునకు సర్వారిష్టములు నివారణకై సర్వాభీష్టములు నెరవేరును. సర్వ ఆపదల నుండి రక్షించబడును. నిత్యము 2వ మంత్రము మాదిరి వటుక భైరవుని అర్చించిన స్వామి అనుగ్రహము కల్గి సర్వశుభాలు కల్గును. కాలభైరవ గాయత్రిని కూడ జపించేది.కాలభైరవునకు నివేదనలు ఇచ్చేది

నాల్గవ మంత్రము:-

2వ మంత్రము ఎలా ఉపవసించారో అదే విధంగా కాలభైరవుని అర్చించి తరించగలరు.

పూజా విధానాన్ని గూర్చి, అనేక రీతుల ఉపాసించే ప్రక్రియలగూర్చి నివేదనల గూర్చి, దశాంగదూపము గూర్చి, మంచి దినాలు, తిధుల గూర్చి మరియు ఇతర విషయాల గూర్చి ఈ పుస్తకంలోని వివిధ మాలామంత్రాలు,మూలమంత్రాల క్రింద విధి విధానాలు వ్రాయబడి ఉన్నవిగాన చదివి ఆచరించగలరు.(స్వర్ణాకర్షణ భైరవ విభాగం చూడండి).

భైరవ పూజా యంత్రము



మూల మంత్రము

మూలయంత్రము

"ఓం రీం క్రోం సిజ్ వజ్ జటాయ జటాయ మహేశ్వర జటాయ స్వాహా"

ఈ మంత్రమును 10 దినములు పరమ నియమముతో ప్రతి దినము 1108 చొప్పున జపించిన మంత్ర సిద్ధియగును. ఈ మంత్రమునకు ఆచారము ముఖ్యంగా గమనించవలయును.


మరియు జపము ముగిసినపిమ్మట ఈ క్రింది విధమున ప్రతి నిత్యము 1108 సార్లు ధ్యానించవలయును.

" ఓం భైరవదేవా,ఓం కాలభైరవాశక్తి, సంహార భైరవా, సర్వభూత ప్రేత పిశాచాని సంహారయ సంహారయ స్వాహా "

ఈ విధముగా శుచి గలిగి ఆచరించవలయును.

(మహామంత్ర తంత్ర యంత్ర శిరోమణిలో)

త్రిపుర భైరవ యంత్రము



చిన్న పిల్లలకు భూత ప్రేత పిశాచసంబంధముచే కలుగు మానసిక బాధలు, పిచ్చి చేష్టలు. ఈ యంత్రము వలన దూర మగును. అప్పుడే పుట్టిన పిల్లలకు ఈ యంత్రము విశేషించి ఉపయోగించను పిల్లలు పరిశుభ్రముగా నుందురు. గాన వారిపై అవాంతర భూతముల ప్రభావము పడును. అందువలన త్రిపుర భైరవ యంత్రమును భూర్జపత్రముపై కర్పూరము, కస్తూరి, గోరోజనము కేసరి, శ్రీగంధము అనువాని చూర్ణముతో వ్రాసి పూజింపవలెను. రాగిది గాని, వెండిదిగాని, తాయెత్తు చేయించి అందు దీనిని నింపి చాలుని మెడలో కట్టవలెను. కట్టుటకు ముందు ఈ యంత్రమును ముందుంచుకొని " హ్రీం భూత ప్రేత పిశాచ వినాశిన్యైనమః " అను మంత్ర మును పదునాలుగు వందల (1400) జపించవలెను. కట్టు నపుడు బాలుడు పేరు యంత్ర మధ్యయందు ఖాళీ స్థలమునకు వ్రాయవలెను.

అభీష్ట సిద్ధి యంత్రము

ప్రక్క పేజీలో ఈయబడిన యంత్రమును భూర్జ పత్రముపై అష్టగంధ చూర్ణమును ప్రతిదినము ఏదేని ఒక సంఖ్యను నియమించుకొని పదిహేను వేల (15000) సార్లు వ్రాసినయెడల యంత్రము సిద్ధించును. పదిహేనువేల యంత్రములను గోధుమపిండిలో కలిపి ఉండలు చేసి స్వచ్ఛమైనుదకములోని చేపలకు వేయవలెను. ఇట్లు చేయుటవలన మనస్సు లోని కోరిక - తప్పక సిద్ధించును.

మహాకాలభైరవ ఇతర లఘు మంత్రములు ఉపాసనా విధానము

(The Bullet Proof Jockets to Protect You and disttroy evil Powers)

1. ఓం నమో భగవతే కాలభైరవాయ శుభం శుభం కురు కురు కాలభైరవాయ నమ : ఓం.
2. ఓం నమో భగవతే కాలభైరవాయ
3. ఓం హ్రీం మహాకాలభైరవాయ సర్వవిద్యా దత్తం కురు కురు స్వాహా.
4. ఓం నమో భగవతే మహాకాలభైరవాయ మమ మనో చింతిత కార్యాన్ సాధయ సాధయ హుంఫట్ స్వాహా.
5. ఓం హ్రీం ఓం నమః కాలభైరవాయ హ్రీం.
6. గాయత్రి :- ఓం కాలకాలాయ విద్మహే । కాలాతీతాయ ధీమహి । తన్నో కాలభైరవాయ ప్రచోదయాత్ స్వాహా ॥

పైన వ్రాయబడిన మహామహిమాన్వితమైన కాలభైరవ మంత్రోపాసన విధానము.

1. ఓం నమః కాలభైరవాయ శుభం శుభం
కురు కురు కాలభైరవాయ నమః ఓం ।

విధానం : పై మూడు (12,13,14) మార్కండేయ పాశుపతాలు ఏవైనా ఐదురకాల పండ్ల రసాలతో, మూలికారసాలతో అభిషేకిస్తూ, ఉమ్మెత్తపూలతో అర్చిస్తూ అరటిపండ్లు, కొబ్బరికాయ నివేదిస్తూ 41వరోజు గుమ్మడికాయను బలి ఇవ్వాలి.

ఫలం : అపమృత్యుదోషం, భయంకరమైన రోగాలు నివారించ బడ తాయి. విజయవాడలోని అమరా వెంకటేశ్వర్లు అనే డాక్టర్‌గారికి నేను ఈ మంత్రాలతో వైద్యం చేసి, ఆపరేషన్‌కు సిద్ధంగావున్న మూత్రపిండాలు తిరిగి పనిచేసేలా చేశాను. దీని జపము వలన ఎన్నాళ్ళ నుండి ఉన్న దీర్ఘరోగాలైనా తప్పక నశించి ఆరోగ్యము కలుగుతుంది.

ఋణవిమోచన పాశుపతం :

యద్ధస్తాభ్యాం చకృమ కిల్బిషాణ్యక్షణాం గత్నుముపలిప్సమానాః ।
ఉగ్రంపశ్యే ఉగ్రజితౌ తదద్యా రసావను దత్తా మృణం నః ॥

ఉగ్రంపశ్యే రాష్ట్రభృత్ కిల్బిషాణియ దక్షవృత్త దత్తం న ఏతత్ ।
ఋణాన్నో నర్ణమేర్త్సమానో యమస్య లోకే అధిరజ్జురాయత్ ॥

యస్మా ఋణం యస్యజాయా ముపైమి యంయాచమానో అభ్యైమి దేవాః ॥
తేవాచం వాదిషుర్మోత్తరాం మద్గీవపత్నీ అప్సరసావధీతమ్ ॥

మృత్యు నివారణ పాశుపతం :

"యేతే సహస్రమయుతం పాశామృత్యో మర్త్యాయ హంతవే తాన్ యజ్ఞస్య మాయయా సర్వానవ యజా మహే! మృత్యవేస్వాహా, మృత్యవేస్వాహా! ఓం నమో భగవతే రుద్రాయ విష్ణవే మృత్యుర్మే పాహి"

విధానం : పై విధంగానే

తనయ పాశుపతం :

"అనువ్రతః పిత్రుః పుత్రో మాత్రా భవతు సన్మనాః ।"

విధానం : ఏకాదశ రుద్రాలతో సంపుటీక పారాయణం. 40 రోజుల తరువాత పేదవిద్యార్థులకు భోజనం, స్కాలుఫీజులు దానం చేయడం. భౌతిక పూజాద్రవ్యాలు అవసరంలేదు.

ఫలం : మాట వినని పిల్లలు దారికి వస్తారు.

సోదర సోదరీ పాశుపతం :

"మా భ్రాతా భ్రాతరం ద్విక్ష న్మా స్వసారముత స్వసా
సమ్యఞ్చః సవ్రతా భూత్వా వాచం వదతు భద్రయా॥"

విధానం : ఏకాదశ రుద్రాలతో సంపుటీక పారాయణం. 40 రోజుల తరువాత పేదపిల్లలకు అన్నవస్త్రదానం.

ఫలం : అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు, అన్నాచెల్లెళ్ళు, అక్కాతమ్ముళ్ళ మధ్య సఖ్యత. దీని వలన గొప్పగా కుటుంబ సఖ్యత యేర్పడును.

దీర్ఘాయు పాశుపతం :

ఆయుర్దా అగ్నే జరసం వృణానో ఘృత ప్రతీకో ఘృతపృష్ఠో అగ్నే॥ ఘృతంపీత్వా మధుచారు గవ్యం పితేత పుత్రా నభిరక్షతాదిమం॥ పరింధత్త ధత్తనో వర్చసేమం జరామృత్యుం కృణుత దీర్ఘమాయుః బృహస్పతిః ప్రాయచ్ఛత్ వాస ఏతత్ సోమాయరాజ్ఞే పరిధాతవా ఉ॥ పరీదంవాసో అధిథాః స్వస్తయేఽభూర్గృష్టీనా మభీ శస్తిపా ఉ శతం చ జీవశరదః పురూచీ రాయశ్చపోష ముపసంయయస్వ॥ ఏహ్యా శ్మానమా తిష్ఠాశ్మాభవతుతే తనూః॥ కృణ్వంతు విశ్వేదేవాః ఆయుస్తే శరదః శతం యస్యతేవాసః ప్రథమ వాస్యం హరామస్తంత్వా విశ్వేఽవంతుదేవాః॥ తంత్వా భ్రాతరః సువృధా వర్ధమాన మనుజాతంతాం బహవః సుజాతమ్॥

విధానం : జన్మించిన తిథి, లేదా వారం, నక్షత్రం రోజున రోజూ ఈ సూక్తాన్ని 108సార్లు పారాయణం చేయాలి లేదా ఒకరుద్రంలో సంపుటించి 108రోజులు ప్రయోగించాలి. చివరికి ఆయుష్య హోమం చేయడంవల్ల ఆయుర్దాయం పెరుగు తుంది.

ఆరోగ్యపాశుపతం :

"యదక్షితాయుర్యదివా పరేతో యదిమృత్యో రంతికం నీతిఏవ॥
తమాహరామి నిబుతే రుపస్థాదస్పార్శ మేనం శతశారదాయ॥

విధానం : అనేకరోజులదీర్ఘరోగాలు నిదానించి ఆరోగ్యం పొందడం కొరకు ఈ పాశుపతాన్ని 40 రోజులు పాశుపతప్రయోగం చేస్తారు. లగ్న రాహువు, రాహు మహర్దశ, చతుర్థరాహువు, అష్టమ రాహువు, సప్తమ రాహువు దోషాలు తొలగడానికి కూడా ఈ ప్రయోగం చేస్తారు.

ఆయుః పాశుపతం :

శతం జీవ శరదో వర్ధమానః
శతం హేమంతాన్ శతం వసంతాన్॥
శతంత ఇంద్రో అగ్నిః
శతాయుషా హవిషా హర్ష మేనమ్॥

విధానం : ఫలం, రుద్రజట వేళ్ళునూరి ఆ జలంలో 40 రోజులు అభిషేకం రుద్రజటపూలు ఆకులతో పూజ (మృత్యుంజయ సహస్రనామాలు) ఆయుర్వృద్ధి ఫలం.

విషహార పాశుపతం :

తాబువం నతాబువం నఘేత్ త్వమసి తాబువమ్ ॥ తాబువేనా రసం విషమ్॥
తస్తువం న తస్తువం నఘేత్ త్వమసి తస్తువమ్॥ తస్తువేనా రసం విషమ్ ॥

విధానం-ఫలం : ఈరెండు (127,128) మంత్రాలలో ఏదైనా సరే 21 రోజులు పాశుపత ప్రయోగంచేసి సిద్ధించుకుంటే, పాముకాటు పడినవారికి నీరు మంత్రించి ఇచ్చినా వేపమండతో దిగుడుదీసినా సరే విషం దిగిపోతుంది.

రోగ శాంతి పాశుపతం :

ఏకాచమే దశచమేఽపవక్తార ఓషధే
ఋతంజాత ఋతావరి మధుమే మధులాకరః ।
ద్వేచమే వింశతిశ్చమేఽపవక్తార ఓషధే
ఋతంజాత ఋతావరి మధుమె మధులాకరః ॥
తిస్రశ్చమే త్రింశచ్చ మేఽనవక్తార ఓషధే
ఋతంజాత ఋతావరి మధుమే మధులాకర॥

కుష్ఠరోగ నివృత్తి పాశుపతం :

అశ్వత్థో దేవసదన స్తృతీయ స్యామితో దివి
తత్రామృతస్య చక్షణం దేవాః కుష్ఠమవన్వత
హిరణ్మయా నౌరచర ద్ధిరణ్య బంధనా దివి
తత్రామృతస్య పుష్పందేవాః కుష్ఠమవన్వత ।
గర్భో అస్యోషధీనాం గర్భో హిమవతా మత
గర్భో విశ్వస్య భూతస్యేమం మే అగదం కృధి ॥

విధానం-ఫలం : ఈ ఔషధి ఏమిటో తెలిసిరావడంలేదు. కానీ ఈ మంత్రాన్ని 120 రోజులు పాశుపతప్రయోగంచేస్తే ఎంత ముదిరిన కుష్ఠయినా తగ్గిపోతుంది.

ధన పాశుపతం :

ధాతా దధాతు నోరయి మీశానో జగతస్పతిః ॥ ననః పూర్ణేన యచ్ఛతు ॥

విధానం-ఫలం : 120 రోజులు పాశుపతప్రయోగం లేదా 40 రోజులు ప్రయోగం 4 పాశుపతాల వాహనంచేస్తే జీవితంలో ఇక ధనానికి కొదవుండదు.

దుస్స్వప్న శాంతి పాశుపతం :

స్వప్నే అన్నమశ్నామి నప్రాత రధిగమ్యతే ॥
సర్వం తదస్తు మే శివం స హితద్ దృశ్య తే దివా ॥

విధానం-ఫలం : నిజజీవితంలో మనకోరికలు, కష్టాలు, భయాలు మొదలైనవి కలగాపులగంగా మారి దుస్స్వప్నాలౌతాయి. ఒక్క పాశుపతప్రయోగంతో వీటిని అంతం చేయవచ్చు.

పతివశీకరణ పాశుపతం :

రథజితాం రాథజితేయీనా మప్సరసా మయం స్మరః
దేవా ప్రహిణుత స్మరమసౌ మా మనుశోచతు ॥
అసౌ మే స్మరతాదితి ప్రియో మే స్మరతాదితి
దేవాః ప్రహిణుత స్మరమసౌ మామను శోచతు ॥
యథామమ స్మరాదసౌ నాముష్యాహం కదాచన
దేవాః ప్రహిణుత స్మరమసౌ మామనుశోచతు
ఉన్మాదయత మరుత ఉదంతరిక్ష మాదయ
అగ్న ఉన్మాదయా త్వమసౌ మా మనుశోచతు ॥

పుత్రప్రాప్తి పాశుపతం :

"శమీ మశ్వత్థ ఆరూఢః తత్ర పుంసవనం కృతం
తద్వై పుత్రస్య వేదనం తత్ స్త్రీష్వా భరామసి ॥

విధానం-ఫలం : పుత్రప్రాప్తి కొరకు 41 రోజులు ఈ పాశుపతం ప్రయోగించాలి.

మృత్యుంజయ పాశుపతం :

నమో దేవవధేభ్యో నమో రాజవధేభ్యః
అథోయే విశ్వానాం వధా స్తేభ్యో మృత్యో నమోஉస్తుతే ॥
నమస్తే అధివాకాయ పరావాకాయ తే నమః ॥

సుమత్యై మృత్యో తే నమో దుర్మత్యైత ఇదం నమః ॥
నమస్తే యాతుధానేభ్యో నమస్తే భేషజేభ్యః ॥
నమస్తే మృత్యో మూలేభ్యో బ్రాహ్మణేభ్య ఇదం నమః॥

విధానం-ఫలం : అపమృత్యుదోష నివారణకొరకు, జన్మరాహిత్యం కొరకు, రోగ-ఋణరూప మృత్యుగమనానికి ఈ పాశుపతం ప్రయోగిస్తారు.

దృష్టి దోషనివారణ పాశుపతం :

దుష్ట్యే హిత్వా భత్స్యామి దూషయిష్యామి కాబవం॥
ఉదాశవో రథాఇవ శపథేభిః సరిష్యథ ॥

శత్రుంజయ పాశుపతం

కశ్యపస్త్వా మస్పృజత్ కశ్యపస్త్వా మవైరమత్ ।
అభిభవస్త్వేంద్రో మానుషే విభ్రత్ సంశ్రేషిణో జయత్ ॥

విధానం-ఫలం : వరణ వృక్షం నుండి తయారుచేయబడే పూస (మేడి)ని ఈ మంత్ర రుద్ర సంపుటీకంలో అభిషేకించి ధరిస్తే శత్రువులను జయించవచ్చు. వ్యక్తికి ధైర్యం పెరుగుతంది.

పారాయణ, ధ్యానము, జపము చేయు విధానము:-

పైన వ్రాయబడిన 27 పాశుపత మంత్రాలు మహామహిమ కల్గినవి. ప్రతి మంత్ర పాశుపతమును రుద్రసంపుటితో (నమకము) నియమిత సంఖ్యలో నిర్ణయించిన దినాలలో ధ్యాన, జపాలు చేస్తే ఏ మంత్ర పాశుపతము దేనికోసము నిర్ణయింపబడ్డదో ఆ ఉద్దేశ్యము నెరవేరి సాధకులకు, మనుజులకు ఆయుః ఆరోగ్య విద్యా ఉద్యోగ వ్యాపార ఐశ్వర్యాభివృద్ధి కలిగి సుఖిస్తారు.

శివాభిషేకమునకు అభిషేక ద్రవ్యములు - వాటి ఫలితములు

రుద్రకామ్యార్చన - రుద్రాభిషేక ద్రవ్యాలు

1. విభూతి = సర్వపాపహరణం
2. పంచామృతాలు = సర్వశుభాలు కల్గును
3. పుష్పోదక జలం = గృహ,భూ లాభాలు కల్గును.
4. పసుపు, కుంకుమ,చందనము = మాంగళ్యదోషాలు హరించును.
5. బిల్వదళ జలము = సర్వసంపదలు కల్గుతాయి.
6. నేరేడుపండ్ల రసం = వైరాగ్యము కల్గును.
7. దుర్వోదక జలము = నష్టద్రవ్యము తిరిగి వస్తుంది.

8. పంచదార = దరిద్రహరణం, మనోచీకాకులునశించును
9. నువ్వులనూనె = అపమృత్యుదోషహరణం
10. రుద్రాక్షజలం = మహదైశ్వర్యం కల్గును.
11. కస్తూరి జలం = రాజు, చక్రవర్తి, అధికారయోగం
12. మజ్జిగ, మామిడిపండ్లరసము = దీర్ఘకాలిక రుగ్మత నశిస్తుంది.
13. చందనం = పుత్రసంతానం కల్గుతుంది.
14. నల్లద్రాక్షరసం = ఉద్యోగలాభం కల్గుతుంది.
15. నపోటారసం = వీర్యవృద్ధి కల్గును.
16. నవధాన్యాలు = నవగ్రహదోష నివారణ, పాడి, పంటలు, ధాన్యాభివృద్ధి.
17. చెరుకురసం = వ్యాపారాభివృద్ధి కల్గును.
16. నదీ,సముద్ర జలాలు = అభీష్టసిద్ధి
19. తేనె = సర్వదోష హరణం
20. వరిపేలాలు = విఘ్నాలు నశించును
21. దోసపప్పు = జ్ఞానప్రాప్తి కల్గును.
22. అన్నం = రాజ్యప్రాప్తి, ఆరోగ్యం కల్గును.
23. గంధోదకం = పుత్రలాభం కల్గును.
24. సువర్ణజలం = దరిద్రం నాశనమగును.
25. ఖర్జూరఫలాలతో = శత్రువులకు హాని కల్గును.
26. నవరత్న జలం = ధ్యానం, గృహ, గోప్రాప్తి కల్గును.

సదా శివునకు అత్యంత ప్రీతిపాత్రమైన కైంకర్యాలు కొన్ని ఉన్నవి. తెల్లజిల్లేడు చెట్టు సమూలాలు, ఉమ్మెత్తకాయలు, వేపాకు, వేపకాయలు, నల్లనువ్వులు, తెల్లనువ్వులు, తులసిదళాలు, మారేడుదళాలు మరియు కాయలు, ఉమ్మెత్తపూలు, అవిశెపూలు, తుమ్మిపూలు శివునకు అత్యంత ప్రీతిపాత్రమైనది, కొడెశ పూలతో శివుని పూజించరాదు. అలాగే మొగిలి పూలతో అర్చించరాదు.

అలాగా శివాభిషేకాన్ని సాధకులు తమ జన్మ నక్షత్రం రోజున గాని, ఆరుద్ర నక్షత్రం రోజున గాని, మాసశివరాత్రి, శివరాత్రి, చతుర్దశి దినాలలోను, ఇతర దేవతల పర్వదినాలలో చేయించవలెను. శివునకు ఏకాదశ రుద్రాభిషేకము సంవత్సరానికి ఒకసారి తప్పక చేయించాలి. పేరున్న పాలకాలపు శివాలయాల్లోను, పడమటి దిక్కు సింహద్వారముగా కల్గిన శివాలయాల్లోగాని అభిషేకములు, పూజలు చేయించాలి.

నవగ్రహ ప్రదక్షిణ నమస్కార జప మంత్రములు

1. ఓం ఆదిత్యాయచ సోమాయ మంగళాయబుధాయచ। గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః॥
2. ఓం రవి చంద్ర కుజశ్చైవ సౌమ్య జీవభృగుస్తదా। శని రాహుస్తదా కేతో ప్రణతోస్మి సదా మమ॥
3. ఓం విష్ణురూపాయ నమస్తుభ్యం గ్రహరూప నమోస్తుతే। శత్రూన్ సంహర మాం రక్ష శ్రియం దాపయ దేహి మే॥
4. ఓం హ్రీం గ్రహేశాయ నమః
5. ఓం ఆం హ్రీం క్రోం శ్రీమహావిష్ణవే గ్రహారిష్టం నాశయ నాశయ స్వాహా॥
6. ఓం హ్రీం శ్రీం ఐం గ్రహపీడాం శమయ శమయ ఐం క్లీం సౌః సర్వ సమృద్ధిం దేహి దేహి స్వాహా॥
7. ఓం వాం వీం హ్రీం శ్రీం ఐం శ్రీమహావిష్ణవే శక్తిత్రయోద్భాసితాయ నవగ్రహరూపాయ మమ అభీష్టం యచ్ఛ యచ్ఛ స్వాహా॥
8. ఓం హ్రీం సర్వేగ్రహాః ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ గురు శుక్ర శనిభ్యశ్చ రాహు కేతు సహితా మమ సానుగ్రహా భవన్తు ఓం హ్రీం అసి ఆఉసా స్వాహా॥
9. సూర్యగ్రహ శ్లోకము :
జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిం । తమోరిం సర్వపాపఘ్నం ప్రణతోస్మి దివాకరమ్॥
10. చంద్రగ్రహ శ్లోకము :
దధిశంఖ తుషారాభం క్షీరోదార్ణవ సముద్భవమ్। నమామి శశినం సోమం శంభోర్మకుట భూషణమ్॥
11. కుజగ్రహ శ్లోకము :
ధరణీగర్భ సంభూతం విద్యుత్కాంతి సమప్రభమ్। కుమారం శక్తిహస్తం తం మంగళమ్ ప్రణమామ్యహం॥
12. బుధ గ్రహ శ్లోకము :
ప్రియంగు కలికా శ్యామం రూపేణాం ప్రతిమం బుధం। సౌమ్యం సౌమ్య గుణోపేతం తం బుధం ప్రణమామ్యహం॥

13. గురుగ్రహ శ్లోకము :
దేవానాంచ ఋషీనాంచ గురుకాంచన సన్నిభమ్। బుద్ధిమంతం త్రిలోకేశం తం నమామి బృహస్పతిమ్॥

14. శుక్ర గ్రహ శ్లోకము :
హిమకుంద మృణాలాభం దైత్యానాం పరమమ్ గురుమ్। సర్వశాస్త్ర ప్రవక్తారం భార్గవమ్ ప్రణమామ్యహం॥

15. శనిగ్రహ శ్లోకము :
నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజమ్। ఛాయామార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరమ్॥

16. రాహుగ్రహ శ్లోకము :
అర్ధకాయం మహావీరం చంద్రాదిత్య విమర్దనం । సింహికాగర్భ సంభూతం తం రాహుం ప్రణమామ్యహం॥

17. కేతు గ్రహ శ్లోకము :
ఫలాశపుష్ప సంకాశం తారాకగ్రహ మస్తకమ్। రౌద్రం రౌద్రాత్మకం ఘోరం తం కేతుం ప్రణమామ్యహం॥

18. సర్పసూక్త మంత్రము :
ఓం నమోస్తు సర్పేభ్యో ఏకేచ పృథివీ మనుః యే అంతరిక్షే ఏదివితేభ్యః సర్పేభ్యో నమః॥

అలాగే గారుడమంత్రాలు : 1. ఓం రం ఓం పక్షి స్వాహా రం దహ దహ పచ పచ దహ దహస్వాహా॥

2. ఓం ఐం హ్రీం శ్రీం గరుడధ్వజాయ పక్షిరాజాయ నాగకులాంతకాయ హ్రీం క్షిప ఓం స్వాహా॥

3. ఓం నమోభగవతే గరుడధ్వజాయ సర్పనాగ దోష నాగవిషహరాయ పక్షి రాజాయ హ్రీం క్షిప ఓం స్వాహా॥

ఉపాసనా విధానము : పైన వ్రాయబడిన 1నుండి 8 వరకు వ్రాసిన నవగ్రహ సమిష్టి మంత్రములు చాలా శక్తివంతమయినవి. ముఖ్యంగ 1,2,3,5,6,7,8, మంత్రా లలో ఏ మంత్రాన్నైనా 9 గ్రహాల సమిష్టి మంత్రాలుగా చెప్పవచ్చు. నవగ్రహాల దగ్గర 11 ప్రదక్షిణలు నుండి 108 ప్రదక్షిణములు తిరగాలి. ఫలితాలు అమోఘంగ ఉంటాయి. అలాగే తర్వాత 9 గ్రహాలకు విడివిడిగా వ్రాయబడిన శ్లోకాలను అవసరాన్నిబట్టి ఆ గ్రహ మంత్రాన్ని చదువుతూ ప్రదక్షిణలు

చేయవచ్చు. 9 గ్రహాలకు సంబంధించి ఒక్కొక్క గ్రహానికివ్వబడ్డ శ్లోకాలను ప్రదక్షిణతో జపించేటపుడు ముందు సూర్య శ్లోకమును ధ్యానిస్తూ 11 ప్రదక్షిణలు తర్వాత వెంటనే ఒక గ్రహము శ్లోకంతో 11 ప్రదక్షిణలు తిరగాలి. అలా అన్ని గ్రహాలకు తిరగాలి. ఎందుకంటే రవి గ్రహాలకు రారాజు. రవి ననుసరించి మిగతా గ్రహాల ఫలితాలు ఉంటాయి. అలాగే గారుడ మంత్రాలను కూడ ధ్యానించాలి.

కలియుగములో మోక్షము కోరువారు తమ మరణము సమీపించేముందు కాలంలో చేయాల్సిన జప తప హోమాది దైవిక క్రియలు (తప్పనిసరి అని భావించాలి)

పై విషయము ఈ క్రింద బుక్‌లో ఉన్నది.

కలియుగములో మోక్షము కోరువారు తమ మరణము సమీపించే ముందు కాలంలో చేయాల్సిన జప తప హోమాది దైవిక క్రియలు (తప్పనిసరి అని భావించాలి.) ఇక తనకు 3 నెలల్లోనో 6 నెలల్లోనో ప్రాణము పోతుందనే ఒక నిర్ణయానికి వచ్చినపుడు అలాగే ఒకనెల మాత్రం ప్రాణంతో ఉంటానని భావించినపుడు, మరణించే వ్యక్తిగాని లేక తన స్వజనులుగాని ఈ క్రింద చెప్పబోవు జప,తప, హోమ దైవిక క్రియలు ఆచరించిన మంచములో దాపుకు ఇంక కొద్దికాలంలో సిద్ధంగా ఉన్న వ్యక్తియొక్క ఆత్మకు, బుద్ధికి, మనస్సుకు, చిత్తానికి, దేహానికి ఆవరించి ఉన్న అనేక జన్మ జన్మల పాపపంకిలములో కొంత నాశనమగును. ఇలా ఎవరైతే ఏర్పాటు చేసుకొని ఆచరిస్తారో వారు గొప్ప అదృష్టవంతులే మరి.

ఆచరించాల్సిన జప,తప, హోమాది దైవిక క్రియలను చనిపోయేముందు 11 రోజులుగాని, 18 రోజులుగాని, 27 రోజులుగాని లేక 33 రోజులుగాని లేక శక్తి వున్న ఒక మండలము అనగా 48 రోజులపాటు ఈ క్రింది చెప్పిన జప తప హోమాదులు ఆచరించవలెను. అవి ఏవన:

1. శివునకు ఏకాదశ రుద్రాభిషేకము ఈ క్రింద చెప్పిన ద్రవ్యములతో మాత్రం అన్ని రోజులూ చేయించవలెను. శివాభిషేకంలో ఉపయోగించే ద్రవ్యములు.
1.పంచామృతాలు 2.విభూతి భస్మము 3. బిల్వ దళములు 4.నువ్వులనూనె 5. రుద్రాక్ష జలము 6. బంగారు జలము 7. మామిడిపండ్ల రసము 8. చక్కర 9. గంగానది జలం 10. తెల్లఆవాలు 11.వరిపేలాలు 12. నవధాన్యాల పిండి 13. దోసపప్పు 14.పాశుపత రుద్రంతో అభిషేకం

చెయ్యాలి. 15. అన్నము 16. సముద్ర జలము 17. పచ్చకర్పూరం 18. చందనోదకము ప్రతిరోజూ అభిషేకానంతరం తీర్థమును తీసుకోవలెను.

2. జపతపాదులు, హోమం చేసే వ్యక్తులను మంచివారినిగా ఎంచి నియమించుకోవలెను. మంత్రసిద్ధిని పొందినవారిని వేదపండితులను నియమించుకోవాలి.

3. ఒక ప్రక్క పైన చెప్పిన రుద్రాభిషేకాలుజరుగుతున్న రోజులలో మహా మృత్యుంజయ మంత్రమును ఒక వ్యక్తితో అన్ని రోజులు జపము చేయించవలె.

4. పైన రెండు జపాలు జరిగినన్నిరోజులు గాయత్రీ మంత్ర జపమునుఒక వ్యక్తితో చేయించవలెను.

5. అలాగే శ్రీ సుదర్శన మాలామంత్రమును (గోపాల సుదర్శనము) ఒకవ్యక్తి జపించవలెను.

6. పై జపాలు ఏరోజుకారోజు పూర్తి అయిన తర్వాత ప్రతిదినం ఆ తీర్థాన్ని రోగికి ఇవ్వవలెను. రోగి శరీరముపైన చల్లవలెను.

7. ఎన్నిరోజులు దైవిక క్రియలు చేయాలో అన్ని రోజులు శ్రీదేవీ లలితా సహస్ర నామాన్నిగాని, శ్రీదేవి ఖడ్గమాలనుగాని లేక శ్రీమహావిష్ణు సహస్రనామాన్ని గాని అన్ని రోజులు ఒక వ్యక్తితో రోజూ 27 సార్లు వంతున చేయించాలి. మధ్యలో పౌర్ణమిగాని, పర్వదినముగాని వస్తే రాత్రిపూట వెన్నెలలో 108 సార్లు చేయించాలి.

సంకల్పించిన అన్ని రోజులూ అభిషేకాలు, జపాలు పూర్తియైన మరుసటి రోజున రుద్రహోమము, మృత్యుంజయ హోమము, గాయత్రీ హోమము, శ్రీ గోపాల సుదర్శనహోమము విడివిడిగా సదాచారపరులైన ఋత్విక్కులతో జరిపించవలెను. చేయించుకొనే వ్యక్తికి ఓపికయున్న హోమం జరిగిన మరుసటి దినము శ్రీశైలము లేక కాశీకి పోయి దేవతల దర్శనము, నిద్రచేసిన సర్వపాపాలు దగ్ధమైపోవును. మోక్షము లభించును. ఇలా మహాసంకల్పంచేసి చేయించుకొనే అదృష్టము కలియుగ ములో 1000 మంది భక్తులలో ఒకళ్లకు లేక ఇద్దరకు మాత్రమే లభిస్తుందంటే ఆశ్చర్యం లేదు. కోట్లకు కోట్లు ధనమున్నా పైవిధంగా చేయించుకుందామనే ఆలోచనే రాదు.

వచ్చినా అన్నిరోజులు మనము చేయించలేములే, మనవల్ల గాదనే శ్రద్ధా రహితమైన భావనతో ఉంటారు. కోట్లకు డబ్బున్నా ఓయమ్మో ఇంతఖర్చా మనవల్ల గాదులే, ముసలోడికి చేసేదేంటి,ఉన్నన్నాళ్లు మంచిగా తిండిపెడదాము అని ఆడవాళ్లు మగవాళ్లు కలసి నిర్ణయించుతారు. అదృష్టవంతులైన స్వర్గస్తులు కాబోవు తల్లిదండ్రులు బ్రతికుండగనే సాలగ్రామదానాలు, గోదానాలు లాంటివిచేయాలి. (వివరాలకు మోక్షమార్గదర్శిని పుస్తకంచూడండి). ఈ మోక్షమార్గదర్శిని పుస్తకము మోక్షమును కోరు సమస్త జనులు తెల్సుకొని ఆచరించే సమస్తములైన విషయాలను 300లకు పైగా ఇదివరకు ఎవ్వరూ వ్రాయనటువంటి రీతిలో వ్రాయడమైనది. పితరులను గూర్చి వారి నెట్లు ఆరాధించాలో తెలిపే 73 విషయాలను, గూర్చి ఇందులో రచయిత కొండపల్లి వెంకటేశ్వర్లు వ్రాశారు. అలాగే దేవతా వృక్షములు, అనే పుస్తకము ద్వారా తులసి, రావి, జమ్మి,మారేడు, మామిడి, వేప, అరటి, మర్రి, చింత, కొబ్బరిచెట్టు, మేడి లాంటి దేవతావృక్షాల పూజా విధానాలు లాంటి అన్ని విషయాలను రచయిత వ్రాశారు. గోమాత గూర్చి గోమాత వైభవము పుస్తకాన్ని రచించారు కూడ.

ఇప్పటివరకు రచయితనైన నేను వ్రాసినవన్నీ కాలభైరవునికి సంబంధించిన విషయాలే. ఇక్కడ ఈ క్రింద వ్రాస్తున్నవి ఇతర దేవతల మాలామంత్రాలు గాన వాటిని సంబందించి మేటర్ ఈ క్రింద వ్రాస్తున్నాను. వీటిని ఒక ప్రత్యేక పేజీలో డి.టి.పి చేయండి . ఇంకే మేటర్ కంటిన్యూ చేయవద్దు

ఈ పుస్తకంలో వెనుక పేజీలలో కాలభైరవునికి సంబందించిన అనేక మంత్రానుష్టాన విషయాలు వ్రాయడమైనది. మరియు ఇప్పుడు అదనంగా పరమ శివాంశ సంభూతులైన మహాగణపతి, వీరాంజనేయ, సుబ్రహ్మణ్యస్వామి, దత్తాత్రేయస్వాముల మాలామంత్రాలు, పరమశివుని ధర్మపత్నియైనటువంటి దుర్గా మాతకు సంబందించిన మాలామంత్రమును, సుదర్శన చక్రమాలామంత్రాలను ఇవ్వడమైనది గాన ఆ మాలామంత్రాలను ఉపాసించి తరించగలరు.

ఇట్లు
రచన సంకలనకర్త

హనుమత్ హృదయ స్తోత్రం

అస్యశ్రీ పంచముఖి హనుమత్ హృదయ స్తోత్ర మహామంత్రస్య బ్రహ్మ ఋషిః గాయత్రి ఛందః శ్రీపంచముఖి హనుమాన్ దేవతా హ్రాం బీజం హ్రీం శక్తిః హ్రూం కీలకం శ్రీపంచముఖి హనుమత్ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగః.

మాలా మంత్రం : ఓం హ్రాం క్ష్రౌం గ్లౌం హుం హ్సౌం ఓంనమో భగవతే పంచవక్త్ర హనుమతే ప్రకట పరాక్రమాకాంత సకల దిఙ్మండలాయ, నిజకీర్తి స్ఫూర్తి ధావళ్య వితానాయమాన జగత్త్రితయాయ అతులబలైశ్వర్య రుద్రావతారాయ, మైరావణ మదవారణ గర్వనిర్వాపణోత్కంట కంఠీరవాయ, బ్రహ్మాస్త్రగర్వ సర్వంకషాయ, వజ్రశరీరాయ, లంకాలంకారహారిణే, తృణీ కృతార్ణవ లంఘనాయ, అక్షశిక్షణ విచక్షణాయ, దశగ్రీవ గర్వ పర్వతోత్పాట నాయ, లక్ష్మణ ప్రాణదాయినే, సీతామనోల్లాసకరాయ, రామమానస చకోరా మృతకరాయ, మణికుండల మండిత గండస్థలాయ, మందహాసోజ్వల న్ముఖార విందాయ, మౌంజీకౌపీన విరాజత్కటితటాయ, కనక యజ్ఞోప వీతాయ, దుర్వారవారకీలిత లంబశిఖాయతటిత్కోటి సముజ్వల పీతాంబరా లంకృతాయ, తప్తజాంబూనద ప్రభాభాసుర రమ్య దివ్యమంగళ విగ్రహాయ మణిమయ గ్రైవే యాంగద హారకింకిణీ కిరీటోదారమూర్తయే, రక్తపంకేరు హాక్షాయ, త్రిపంచనయన స్ఫుర త్పంచవక్త్ర ఖట్వాంగ త్రిశూల ఖడ్గోగ్ర పాశాంకుశ క్ష్మాధర భూరుహ కౌమోదకీ కపాల హల భృద్దశ భుజాటోప ప్రతాప భూషణాయ, వానర నృసింహ వరాహ హయగ్రీవానన ధరాయ, నిరంకుశ వాగ్వైభవ ప్రదాయ, తత్వజ్ఞానదాయినే, సర్వోత్కృష్ట ఫలప్రదాయ, సుకుమార బ్రహ్మచారిణే, భరతప్రాణ సంరక్షణాయ, గంభీర శబ్దశాలినే సర్వపాప వినాశాయ రామ సుగ్రీవ సంధాన చాతుర్య ప్రభావాయ సుగ్రీవాహ్లాదకారిణే వాలి వినాశ కారణాయ రుద్రతేజస్వినే వాయు నందనాయ అంజనాగర్భ రత్నాకరామృతకరాయ నిరంతర రామచంద్ర పాదారవింద మకరంద మత్త మధుకరాయ మాణమానసాయ నిజవాల వలయీకృత కపిసైన్య ప్రాకారాయ సకల జగన్మోద కోత్రుష్టకార్య నిర్వాహ కాయ కేసరీనందనాయ కపికుంజరాయ భవిష్యత్ బ్రహ్మణే

1. ఓం నమో భగవతే పంచవక్త్ర హనుమతే తేజోరాశే ఏహ్యేహి దేవభయం అసురభయం గంధర్వభయం యక్షభయం బ్రహ్మరాక్షసభయం భూతభయం ప్రేతభయం పిశాచభయం విద్రావయ విద్రావయ బంధుభయం మిత్రభయం రాజభయం చోరభయం శత్రుభయం సర్పభయం వృశ్చికభయం మృగభయం పక్షిభయం క్రిమిభయం కీటకభయం ఖాదయ ఖాదయ

2. ఓంనమోభగవతే పంచవక్త్ర హనుమతే జగదాశ్చర్యకర శౌర్యశాలినే, ఏహ్యేహి శ్రవణజ భూతానాం దృష్టిజ భూతానాం శాకినీ డాకినీ కామినీ మోహినీనాం బేతాళ బ్రహ్మరాక్షస సకల కూష్మాండానాం విషయ దుష్టానాం విషమ విశేషజానాం భయం హర హర మథ మథ భేదయ భేదయ ఛేదయ ఛేదయ మారయ మారయ శోషయ శోషయ ప్రహారయ ప్రహారయ ఠ ఠ ఠ ఠ ఖ ఖ ఖ ఖ ఖ ఫే ఫే

3. ఓంనమోభగవతే పంచవక్త్ర హనుమతే శృంఖలా బంధ విమోచ నాయ, ఉమామహేశ్వర తేజో మహిమావతార, సర్వవిషభేదన, సర్వ భయోత్పాటన, సర్వజ్వరచ్ఛేదన, సర్వభయ భంజన

4. ఓం నమోభగవతే పంచవక్త్ర హనుమతే కబళీకృతార్కమండల భూతమండల ప్రేతమండల పిశాచమండలా నిర్ఘాటయ నిర్ఘాటయ భూతజ్వర ప్రేతజ్వర పిశాచజ్వర మహేశ్వరజ్వర బేతాళజ్వర బ్రహ్మరాక్షస జ్వర ఐకాహిక జ్వర ద్వాహికజ్వర త్ర్యాహికజ్వర చాతుర్థికజ్వర పాంచరాత్రిక జ్వర విషమజ్వర దోషజ్వర బ్రహ్మరాక్షసజ్వర బేతాళపాశ మహానాగకుల విషం నిర్విషం కురు కురు ఝట ఝట దహ దహ

5. ఓం నమోభగవతే పంచవక్త్ర హనుమతే కాలరుద్ర రౌద్రావతార సర్వ గ్రహాన్ ఉచ్చాటయోచ్చాటయ ఆహ ఆహ ఏహి ఏహి దశ దిశో బంధ బంధ సర్వతో రక్ష రక్ష సర్వశత్రూన్ కంపయ కంపయ మారయ మారయ దాహయ దాహయ కబళయ కబళయ సర్వజనావేశయ ఆవేశయ మోహయ మోహయ ఆకర్షయ ఆకర్షయ

6. ఓం నమోభగవతే పంచవక్త్ర హనుమతే జగద్గీతి కీర్తయే ప్రత్యర్థి దర్పదళనాయ పరమంత్ర దర్పదళనాయ పరమంత్ర ప్రాణనాశాయ ఆత్మ మంత్ర పరిరక్షణాయ పరబలం ఖాదయ ఖాదయ క్షోభయ క్షోభయ హారయ హారయ త్వద్భక్త మనోరథాని పూరయ పూరయ సకల సంజీవనీ నాయకవరం మే దాపయ దాపయ

7. ఓం నమోభగవతే పంచవక్త్ర హనుమతే ఓం హ్రాం క్ష్రౌం క్ష్మాం గ్లౌం హ్సౌం శ్రీం క్రీం ఫ్రీం ఓం వ్రాం క్లీం హ్రాం హ్రాం హ్రాం హ్రైం హ్రాం హ్రః హుం ఫట్ ఫే ఫే హుం ఫట్ స్వాహా॥

ఆంజనేయగాయత్రి : "ఓం ఆంజనేయాయ విద్మహే వాయుపుత్రాయ ధీమహి । తన్నో హనుమాన్ ప్రచోదయాత్ స్వాహా॥"

ఉపాసన చేయు విధానము :

1. సాధారణ సమయాలలో ఆంజనేయ అనుగ్రహము సర్వశుభాలు కల్గుటకు జపించాల్సిన మంత్రసంఖ్య.

రోజు 1కి 5సార్ల వంతున ప్రతిరోజు జపించాలి.

2. వివాహ ఆటంకాలకు, సంతాన ఆటంకాలకు,కుజ,నాగ,సర్ప, కాలసర్పదోష, శనిబాధల నివారణకుఉపాసించాల్సిన మాలామంత్రసంఖ్య

రోజు1కి ఉదయం 27 సార్లు రాత్రికి 27సార్ల వంతున 48 రోజులు ధ్యానించాలి. మిరియాలు చేతపట్టి ధ్యానించాలి.

3. భూతప్రేత పిశాచ ప్రయోగ తొక్కిడ సంబంధ ప్రతిబంధాలకు మరియు దారిద్ర్యబాధల నివారణకు జపించాల్సిన మాలామంత్ర సంఖ్య.

రోజు 1కి 54సార్లు ఉదయము, రాత్రికి 27 సార్లవంతున పూర్తిగ రహితమయ్యేవరకు (కనీసం 96రోజులు) మిరియాలు చేతబట్టి జపించాలి. వీలుపడినపుడు ఆంజనేయస్వామి దేవళంలో రోజు ఉదయం 108 ప్రదక్షిణలు,రాత్రికి 54 ప్రదక్షిణలు మంత్రంబట్టీ పట్టి మిరియాలు చేతపట్టి తిరగాలి. చివరన దేవతా సమిధలైన రావి, మర్రి, మారేడు, వేప,మేడి,జిల్లేడు ఉసిరి, జువ్వి, జమ్మి, మోదుగ, ఉత్తరేణి, గరిక, దర్భ, రేగు, తెల్లఆవాలు గరుడమూలిక సర్పాక్షి, విషముష్టి,నాగముష్టి, నాగకేశరాలు, పంచగవ్యాలు, ఉమ్మెత్త, గుమ్మడిముక్కలు, ఆవుపిడకలు సర్పాక్షి త్రిఫలాలు, త్రికటువులు, సొంఠి, తగరం, పిప్పళ్లు, ఇంగువ మిరియాలు వ్యాఘ్రపాదం, మేకపాలు (పై ఆయుర్వేద దినుసులను మేకపాలలో ముంచి హోమం చేయాలి.) పాయసాన్నము ఆవుపిడకలు ఉపయోగించి జపసంఖ్యలో 10వ వంతు హోమము, తర్పణం, మార్జనంచేసి స్వయంభూ ఆంజనేయస్వామి దర్శనము నిద్రచేయాలి. రోజూ హనుమత్ గాయత్రీని కూడ చేయాలి.

కార్యసాధనకర పరమంత్ర నిర్మూలనకర గణపతి మాలా మంత్రం

కేశవనామాలు, గురుప్రార్థన, గణపతి ప్రార్థన, పంచపూజలు, నివేదన సమర్పించాలి. తదుపరి సంకల్పము చెప్పుకోవాలి.

గణపతి మాలా మంత్రము : ఓం నమో భగవతే మహాగణపతే సింధూర రంజితాయ పుండ్రేక్షు గదా శూల పరశుపాశాంకుశ ధరాయ ఓం శ్రీం హ్రీం

క్లీం సర్వజన సంరక్షకాయ అష్టలక్ష్మీప్రదాయ సర్వజన వశీకరణాయ క్రాం క్రోం క్రోం ఆం ఆం ఆం క్లీం క్లీం క్లీం పాశాంకుశాభ్యాం సకలరాజ మండలం మమ వశమానయ వశమానయ క్లీం క్లీం క్లీం సకల విషాది నివారణం కురు కురు రం రం రం హ్రీం హ్రీం హ్రాం క్షం సకల భూతప్రేత పిశాచ శాకినీ ఢాకినీ కామినీ మోహినీ నాగినీ బ్రహ్మరాక్షస యక్షిణీ బేతాళగ్రహ విధ్వంసనం కురు కురు పరమంత్ర పరయంత్ర పర తంత్ర పరకట్టు పరవాటు పరవేటు పరహోమ ఔషదాస్త్ర శస్త్రాది సంహార సంహార కటిశూల కుక్షిశూల పార్శ్వశూల పృష్ఠశూల శిరశ్శూల సర్వశూలాది గ్రహాన్ నాశయ నాశయ సర్వ జ్వరాన్ నాశయ నాశయ సర్వరోగం నాశయ నాశయ దేహిమే ఆరోగ్యం కురు కురు శాంతి సౌఖ్యం దేహిమే కురు కురు ప్రాం ప్రాం ప్రాం సకల చోరభయం నివారయ నివారయ ఠం ఠం ఠం శత్రుమండలం స్తంభయ స్తంభయ గ్లాం గ్లాం గ్లాం సకల విఘ్నాన్ విధ్వంసయ విధ్వంసయ సాం శ్రీం మమ మనోరథం సాధయ సాధయ ఓం శ్రీం హ్రీం క్లీం సర్వకార్యసాధనం శీఘ్రం కురు కురు హ్రీం శ్రీం క్లీం గ్లాం గం శ్రీమహాగణపతయే హుంఫట్ స్వాహా॥

సాధనచేయు విధము : సాధనచేయ సంకల్పించినవారు శుచీభూతులై పంచపూజలాచరిస్తూ నిత్యము రోజు ఒక్కింటికి 108సార్లు జపిస్తూ 48 రోజులు నియమనిష్ఠలతో జపించిన మంత్రశుద్ధి యగుటలేగాక ఈ మహా మహిమాన్వితమైన మాలా మంత్ర ప్రభావముచే సర్వమంత్ర యంత్ర తంత్రములను, భూతప్రేత పిశాచాది దుష్టగ్రహాలను నాశనము చేయుటద్వారా ఆయు: ఆరోగ్య ఐశ్వర్యాభివృద్ధి కలిగి సుఖించెదరు. భూత ప్రేత ప్రయోగాలకు రోజూ ఉదయం 108 సార్లు,సాయంత్రం 27 సార్లు వంతున 48రోజులు జపించి, 49వ రోజున 1300 సార్లు గోక్షీర తర్పణము, 130సార్లు గోఘృతముతో హోమము, 13సార్లు మార్జనము, తగినంత మందికి భోజన ఏర్పాట్లుచేసి ఆచరించవలెను. 50వ రోజున లక్ష్మీగణపతి స్వయంభూ క్షేత్రదర్శనము, నిద్ర చేయవలెను. 48 రోజులు గణపతిని గరికతో అష్టోత్తర శతనామ పూజతో అర్చించాలి.

మూలమాలా మంత్రముతో హోమము చేయునపుడు గోఘృతముతో పాటు రావి, మర్రి, వేప, జువ్వి, జమ్మి, గరిక, తిప్పతీగ, ఉత్తరేణి, ఆవు పిడకలు, మేడి, తెల్లనువ్వులు, ఉప్పు, మోదుగ, గరిక, దర్భలు, సర్పదోష ముష్టి నాగముష్టి, విషముష్టి, నాగకేశరాలు ఇతర ఆయుర్వేద మూలికలు, మరియు తెల్లనువ్వులు, ఉమ్మెత్త, పంగవ్యాలు, ఎండిన గుమ్మడిముక్కలు, గరుడమూలిక, సర్పాక్షి,

బ్రహ్మదండి, వేపమాని, బండిగురిజతీగ, త్రిఫలాలు, త్రికటువులు, సొంఠి, తగరం, పిప్పళ్ళు, ఇంగువ, మిరియాలు, వ్యాఘ్రపాదం, మేకపాలు (మేకపాలలో నై మాలికలు ముంచి హోమము చేసిన సంతాన దోషము, కుజదోషం, కాలసర్పదోషం, పక్షవాత నిర్మూలన, నపుంసక/ పుంసనము లేకుండుట, అనారోగ్యహరణము జరుగును.) మారేడు, తీపి పొంగలి, నవధాన్యాలు, కుడుములు (కొబ్బరి లౌజుతో ఉండాలి) తప్పక ఉపయో గించాలి. ఉపాసనా కాలము 48+1=49 రోజుల్లో నిత్యము ఆవుపాలతో 3 సార్లు లేక అంతకన్నా ఎక్కువసార్లు అర్ఘ్యము ఇవ్వవలెను.

శ్రీ సుబ్రహ్మణ్య మాలా స్తోత్రమ్ (మాలామంత్రం)

ఓం నమోభగవతే సుబ్రహ్మణ్యాయ మహాబలపరాక్రమాయ, క్రౌంచ గిరిమర్దనాయ, అనేకాసుర ప్రాణాపహారాయ, ఇంద్రాణీ మాంగళ్య రక్షకాయ, త్రయత్రింశత్కోటిదేవతావందితాయ, మహాప్రళయ కాలాగ్ని రుద్రపుత్రాయ, దుష్టనిగ్రహ శిష్టపరిపాలకాయ, మహాబలవీరసేవిత భద్రకాళీ వీరభద్ర మహాభైరవ సహస్రశక్త్యం ఘోరాస్త్ర వీరభద్ర మహాబల హనుమంత నారసింహవరాహాది దిగ్బంధ నాయ, సర్వదేవతా సహితాయ, ఇంద్రా-గ్ని యమ నిరృతి వరుణ వాయు కుబేర ఈశాన్యా -కాశ పాతాళ దిగ్బంధనాయ, సర్వచండ గ్రహాది నవకోటిగురు నాథాయ, నవకోటిదానవ శాకినీ ఢాకినీ కామినీ మోహినీ స్తంభినీ గండభైరవ భూం భూం దుష్టభైరవ సహితాది కాటేరి సీటేరి పంపు శూన్య భూత ప్రేత పిశాచ భేతాళ బ్రహ్మరాక్షస దుష్టగ్రహాన్ బంధయ, బంధయ, షణ్ముఖాయ, వజ్రశక్తి చాపధరాయ, సర్వ దుష్టగ్రహాన్ ప్రహారయ ప్రహారయ, సర్వదుష్టగ్రహాన్ ఉచ్చాటయ, ఉచ్చాటయ, సర్వదుష్టగ్రహాన్ బంధ బంధ సర్వదుష్టగ్రహాన్ ఛింది ఛింది, సర్వదుష్ట గ్రహాన్ నిగ్రహనిగ్రహ, సర్వదుష్టగ్రహాన్ భేదయ భేదయ, సర్వదుష్టగ్రహాన్ నాశయ నాశయ సర్వజ్వరంనాశయ నాశయ సర్వరోగం నాశయ నాశయ సర్వదురితం నాశయ నాశయ, ఓం శ్రీం హ్రాం హ్రీం శరవణభవోద్భవాయ, షణ్ముఖాయ, శిఖివాహనాయ, కుమారాయ, కుంకుమవర్ణాయ, కుక్కుటధ్వజాయ హుం ఫట్ స్వాహా॥

జపవిధానవిధి : పరమ పవిత్రమైన ఈ సుబ్రహ్మణ్య మాలా స్తోత్రం (మాలా మంత్రం) మహా మహిమాత్మకమైనది. భక్తి శ్రద్ధలతో నిత్యము జపిస్తున్న సర్వభూత ప్రేత పిశాచాది భూతగణాల బాధలన్నీ మటుమాయ మవుతాయి. చేతబడి,

చిల్లంగిలాంటి ప్రయోగ బాధలన్నీ మటుమాయమవు తాయి. ప్రయోగాది బాధలుపడుతున్నవారు, ఒక మండలము లేక రెండు మండలములపాటు (96రోజులు) సుబ్రహ్మణ్యోపాసన చేస్తూ ఈ మాలా మంత్రమును ఉదయము 54సార్లు రాత్రిపూట 54 సార్లు జపిస్తూ షోడశోప చార పూజలు చేస్తూ,నిత్యం నివేదన ఇస్తూ,పవిత్రంగ నియమాలు పాటిస్తూ, 96 రోజుల అనంతరము సుబ్రహ్మణ్య స్వయంభూక్షేత్రాన్ని (మోపిదేవి, కృష్ణా జిల్లా) దర్శించి మూడు రాత్రులు నిద్రచేసిన సర్వబాధల నుండి విముక్తులగుదురు. హోమాదులు తప్పక చేయవలెను. హోమద్రవ్యాలు, ఇతర సమాచారం కోసం, ఇతర మాలా మంత్రాలలో వివరణ చదివి ఆచరించాలి.

సర్వారిష్టములను హరించి సర్వాభీష్ట సిద్ధిని కలుగజేసే శ్రీ దత్తాత్రేయ మాలా మంత్రము

సర్వారిష్టములను హరించి సర్వాభీష్ట సిద్ధిని కలుగజేసే

శ్రీ దత్తాత్రేయ మాలా మంత్రము

కేశవనామాలు, గురుప్రార్థన, గణపతి ప్రార్థన గావించి,సంకల్పము చెప్పుకొన వలయును.

అస్యశ్రీ దత్తాత్రేయ మాలా మహామంత్రస్య సదాశివ ఋషిః అనుష్టుప్ఛందః శ్రీ దత్తాత్రేయ పరబ్రహ్మ దేవతా ఓం బీజం స్వాహా శక్తిః ద్రామితి కీలం- శ్రీదత్తాత్రేయ పరబ్రహ్మ దేవతా, అనుగ్రహ ప్రసాద సిద్ధ్యర్థం, మమ సర్వారిష్ట నివారణార్థం మమ సర్వాభీష్ట సిద్ధ్యర్థం, శ్రీ దత్తాత్రేయ స్వామి పరబ్రహ్మ దేవతా ప్రీత్యర్థే శ్రీ దత్తాత్రేయ మాలా మంత్ర జపే వినియోగః

మాలా మంత్రము :

ఓం నమో భగవతే దత్తాత్రేయాయ స్మరణమాత్ర సంతుష్టాయ మహాభయ నివారణాయ మహాజ్ఞానప్రదాయ చిదానందాత్మనే బాలోన్మత పిశాచ వేషాయ మహా యోగినే అవధూతాయ అనసూయానందవర్ధనా అత్రిపుత్రాయ సర్వకామఫలప్రదాయ ఓం భవబంధమోచనాయ హ్రీం సకల విభూతిప్రదాయ క్రోం సాధ్యాకర్షణాయ సౌః సర్వమనః క్షోభణాయ శ్రీం మహాం చిరంజీవినే వషట్ వశీకురు వశీకురు వౌషట్ ఆకర్షయ ఆకర్షయ హుం విద్వేషయ విద్వేషయ ఫట్ ఉచ్చాటయ ఉచ్చాటయ ఠం స్తంభయ స్తంభయ ఖఖ మారయ మారయ నమః సంపన్నాయ నమః సంపన్నాయ స్వాహా పోషయ పోషయ పరమంత్ర పరయంత్ర పరతంత్ర పరకట్టు పరవాటు పరవేటు పరజప పరతప పరహోమ

ఔషదాస్త్ర శస్త్రాణీ సంహారయ సంహారయ సర్వవ్యాధి బాధాన్ నివారయ నివారయ సర్వదుఃఖ హర హర దారిద్ర్యం విద్రావయ విద్రావయ దేహం పోషయ పోషయ చిత్తం తోషయ తోషయ భూతప్రేత పిశాచ శాకినీ ఢాకినీ కామినీ మోహినీ నాగినీ బ్రహ్మరాక్షస గ్రహాన్ నాశయ నాశయ సర్వ మంత్ర సర్వయంత్ర సర్వతంత్ర సర్వ పల్లవ స్వరూపాయ ఓం హ్రీం ఓం నమశ్శివాయ స్వాహా

ఉపాసనావిధానము : సర్వారిష్టములను దునుమాడి సర్వాభీష్టాలను సిద్ధింపజేసే ఈ దత్తాత్రేయ మాలా మంత్రము అత్యంత మహిమ గలది. ఉపాసనాపరుడు శుచీ భూతుడై స్వగృహమున పీటమును ఏర్పరుచుకొని రోజు ఒక్కింటికి ఉదయము 54 సార్లు సాయంత్రం 54 సార్లు భక్తి శ్రద్ధలతో జపించేది. ఇలా 48 రోజులు జపించిన మంత్రము సిద్ధించుటేగాక భూత ప్రేత పిశాచ బాధలు నివారణగును. సర్వారిష్టాలు నివారణగును. ఆరోగ్యముసిద్ధించును. 49వ రోజు బ్రాహ్మణ ఋత్విక్కుతో హోమ ద్రవ్యములతో 300సార్లు ఆవుపాలతో తర్పణము, ఒక 50సార్లు గోఘృతముతో హోమమును, తగినన్నిసార్లు మార్జనము, బ్రాహ్మణ భోజనము పెట్టవలె.హోమము నందు రావి, మర్రి, జువ్వి, మేడి, వేప, జమ్మి తులసి, తిప్పతీగ (అమృతవల్లి) పంచ గవ్యాలు మోదుగ, గరిక, దర్భలు, నల్లనువ్వులు, ఉమ్మెత్త, ఉప్పు, వరి అన్నము, ఉత్తరేణి, నాగముష్టి, నాగకేశరాలు, తెల్లనువ్వులు, గుమ్మడిముక్కలు, పంచగవ్యాలు, విషముష్టి, గరుడమూలిక, సర్పాక్షి బ్రహ్మదండి, బందిగురిజతీగె, సొంటి, మిరియాలు, మేకపాలు (సర్పదోష నివారణకు) అవుపిడకలు,తీపి పొంగలి, నవధాన్యాలుపయో గించాలి. 50వ రోజు దత్తాత్రేయ లేక శివ లేక నారాయణ స్వయంభూ క్షేత్రాన్ని దర్శించి నిద్రగావించవలె.

శ్రీమహాసుదర్శన గోపాల మాలామంత్రము

(సర్వారిష్ట నివారక,సర్వాభీష్ట సిద్ధికర కాలసర్పదోషనివారక మంత్రం)

ఓం శ్రీం హ్రీం క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీజన వల్లభాయ పరాయ పరమ పురుషాయ పరబ్రహ్మ పరమాత్మనే పరకర్మ పరమంత్ర పరయంత్ర పరతంత్ర పరకట్టు పరవాటు పరవేటు పరజప పరతప పరహోమ ఔషదాస్త్ర శస్త్రాది సంహర సంహర మృత్యోర్ మోచయ మోచయ ఓం నమో భగవతే మహాసుదర్శన చక్రరాజాయ సహస్ర శీర్షాయ భయంకర సహస్రబాహవే సర్వ దుష్టగ్రహాన్నాశయ నాశయ సర్వరోగాన్ హన హన దేహిమే ఆరోగ్య సిద్ధిం కురు కురు సర్వతో మాం రక్ష రక్ష శాంతి సౌఖ్యం దేహిమే కురు కురు మమ గృహే అష్టసిద్ధిం కురు కురు ఓం నమో భగవతే సుదర్శన చక్రరాజాయ సర్వగ్రహాన్

ఉచ్చాటయోచ్చాటయ ఆహా ఆహా ఏహి ఏహి దశదిశో బంధ బంధ సర్వతో రక్ష రక్ష సర్వశత్రూన్ కంపయ కంపయ మారయ మారయ కటిశూల కుక్షిశూల పార్శ్వశూల పృష్ఠశూల శిరశ్శూల సర్వశూలాది గ్రహాన్ ప్రహారయ ప్రహారయ కంపయ కంపయ భేదయ భేదయ ఆత్మమంత్ర ఆత్మయంత్ర ఆత్మతంత్ర ఆత్మవిద్యా స్థాపయ స్థాపయ మాం రక్ష రక్ష మమ పరివారాన్ రక్ష రక్ష ఓం నమో భగవతే సుదర్శన చక్రరాజాయ ధగద్ధగిత ధరాధరాంతర జ్వల జ్వల ప్రజ్వల ప్రజ్వల దుష్టదానవ భయంకర బ్రహ్మరాక్షస భూచర ఖేచర నిశాచరాంతరిక్ష చరకాలసర్పకాన్ స్వాహా ఓం నమో భగవతే మహాసుదర్శన చక్రరాజాయ దీప్త్రే జ్వాలా పరిదాయ సర్వదిక్ క్షోభణకరాయ హుంఫట్ పరబ్రహ్మణే పరం జ్యోతిషే స్వాహా! ఓం సహస్రార హుంఫట్ స్వాహా!

సుదర్శన గాయత్రి : "ఓం సుదర్శనాయ విద్మహే । హేతిరాజాయ ధీమహి। తన్నశ్చక్రః ప్రచోదయాత్॥

ఉపాసనా క్రమము : ఈ సర్వారిష్ట నివారకము సర్వాభీష్ట సిద్ధికరమగు పరబ్రహ్మ గోపాల సుదర్శన మాలామంత్రము కోరిన కోర్కెలు తీర్చుటలో దీనికిదేసాటి. అనుష్టించదలచిన ఉపాసనాపరుడు శుచీభూతుడై, నియమ నిష్టలు ఆచరిస్తూ గృహమున లేక విష్ణు / నారసింహ లేక శ్రీకృష్ణ మందిర మునగాని నిత్యము ఉదయము 108సార్లు, సాయంత్రము 108 సార్లు వంతున 48 రోజులు అనుష్టించిన మాలామంత్రము సిద్ధియగును. మండలము (48) రోజులు పూర్తియైన తదుపరి రోజు ఆచరణాపరులు, జ్ఞానులు అయినటువంటి ఋత్విక్కులచే 1008సార్లు గోఘృతముచే హోమము 100సార్లు గోక్షీరముతో తర్పణము తగినంతమందికి అన్న సంతర్పణ చేయవలెను. 50వరోజున మహావిష్ణు లేక శ్రీకృష్ణ లేక శ్రీ లక్ష్మీనారసింహ లేక శ్రీ వేంకటేశ్వరస్వామి స్వయంభూ క్షేత్ర దర్శనము, నిద్రగావించిన మాలామంత్ర సిద్ధి. శుద్ధి యగుటేగాక తనను ఆవరించి బాధించుచున్న బాధలు నిర్వీర్యమగును. ఒకవేళ భయంకరమైన కాలభైరవ, కాళీ, చండీ, నారసింహ, మరియు ఇతర క్షుద్ర దేవతల ప్రయోగాలు వ్యక్తిపై చేసినపుడు ఉపాసనాపరుడు రెండుమండలములు (96రోజులు) కనీసము ధ్యానించి ఆ తదుపరి హోమాదులు,స్వయంభూ క్షేత్ర దేవతా దర్శనము, నిద్ర గావించిన ప్రయోగాదులు, అనారోగ్యము, భయంకర ఈతిబాధలు పూర్తిగ ఉపశమిస్తాయి. ఏ సుదర్శన మంత్రమునైనా ఉపా సించు సమయంలో కార్యము సమర్థవంతముగా సఫలీకృతమగుటకు, మిరియాలు (100గ్రా.) చేతబట్టి మాలామంత్రాన్ని జపించేది. ఉపాసనా నంతరము ఈ మిరియాలను పైల తగలకుండ ఉంచి రోజు తినవచ్చును లేక ఇంట్లో వాడుకోవచ్చును.

ఋత్విక్కులు హోమము చేయునపుడు ఆ గోమయముతో హోమ మండపమును అలకవలెను. హోమమునందు హోమ సమిధలుగా దేవతా సమిధలైన రావి, మేడి, మర్రి, జువ్వి, వేప, మారేడు, తులసి, తెల్లజిల్లేడు (మామూలు జిల్లేడైనాసరే) మామిడి, జమ్మి, తెల్లనువ్వులు తిప్పతీగ, ఉమ్మెత్త ఉత్తరేణి, ఆముదము కర్రలు, ఆవుపిడకలు, నవధాన్యములు,తీపి పొంగలి, మేడి మండలు లాంటివి తప్పక వినియోగించాలి. చేతబడుల క్రియలై అవి సర్పసంబంధం అయినపుడు నాగముష్టి,నాగకేశరాలు, విషముష్టి, పిప్పళ్లు ఎండిన గుమ్మడిముక్కలు, పంచగవ్యాలు, గరుడమూలిక, సర్పాక్షి బ్రహ్మదండి, వేపనూనె, బండి గురిజ తీగ, సొంఠి,త్రిఫలాలు, ఇంగువ, వ్యాఘ్రపాదం, మేకపాలు (ఆయుర్వేద మూలికలు.) మూలికలు ఈ పాలలో ముంచి హవనం చేయాలి. ఆయుర్వేద దినుసులు తప్పక వినియో గించాలి. 96 రోజులపాటు విభూదిని ఒక11సార్లు మంత్రించి, జపానంత రము ఆ విభూదిని కొంత నోటిలో వేసుకొని తినాలి. కొంతను మంత్రాన్ని జపిస్తూ శరీరానికి పూయాలి. కాళ్లకు పూయరాదు. మాలా మంత్ర జపా నంతరము, సుదర్శన గాయత్రిని ఒక 27 లేక 54 సార్లు జపించాలి. నియమాలు తప్పనిసరి. ధ్యానించలేనివారు 96 రోజులు దేవాలయంలో 108 సార్లు ఉదయము, సాయంత్రం 27 సార్లు ప్రదక్షిణలు చేయాలి.

పరమంత్ర పరతంత్ర పరతంత్ర ఉచ్చాటన యోగ నారాయణాస్త్ర మాలామంత్రము

పరమంత్ర పరయంత్ర పరతంత్ర ఉచ్చాటన యోగ నారాయణాస్త్ర మాలా మంత్రము

సంకల్పము, గురుప్రార్థన, గణపతి ప్రార్థన గావించవలెను.

మాలా మంత్రము :

ఓం హరిః ఓం నమోభగవతే శ్రీమన్నారాయణాయ నమో నారాయ ణాయ విశ్వమూర్తయే నమః శ్రీపురుషోత్తమాయ పుష్పదృష్టిం ప్రత్యక్షంవా పరోక్షంవా. అజీర్ణం మలబద్ధకం పంచవిషూచికాం హన హన ఏకాహికం ద్వాహికం త్ర్యాహికం చాతుర్థికం జ్వరం నాశయనాశయ చతురశీతివాతాన్ అష్టాదశ కుష్టాన్ అష్టాదశ క్షయరోగాన్ హన హన సర్వదోషాన్ భంజయ భంజయ తత్సర్వం నాశయ నాశయ శోషయ శోషయ ఆకర్షయ ఆకర్షయ సర్వశత్రూన్

మారయ మారయ ఉచ్చాటయ ఉచ్చాటయ విద్వేషయ విద్వేషయ స్తంభయ స్తంభయ నివారయ నివారయ విఘ్నేర్హన హన హన దహ దహ మథ మథ విధ్వంశయ విధ్వంశయ పరమంత్ర పరయంత్ర పరతంత్ర పరకట్టు పరవాటు పరవేటు పరజప పరతప ఔషదాస్త్ర శస్త్రాణి సంహర సంహర నాశయ నాశయ విధ్వంసయ విధ్వంసయ కటిశూల కుక్షిశూల పార్శ్వశూల పృష్టశూల శిరశ్శూల సర్వశూలాది గ్రహాన్ నాశయ నాశయ ప్రహారయ ప్రహారయ చక్రం గృహీత్వా శీఘ్రం ఆగచ్ఛా గచ్ఛ చక్రే హత్వా పరవిద్యాం ఛేదయ ఛేదయ భేదయ భేదయ ఆత్మవిద్యాన్ సంరక్షయ సంరక్షయ చతుశ్శీతాని విస్ఫోటయ విస్ఫోటయ అర్శవాత శూల దృష్టి సర్పసింహ వ్యాఘ్ర ద్విపదే చతుష్పద బాహ్యాన్ దివి భువ్యంతరిక్షే అన్యేపికేచిత్ తాన్ ద్వేషకాన్ సర్వాన్ హన హన విద్యున్మేఘ నదీ పర్వతాటవీ సర్వస్థాన రాత్రి దినపథ చోరాన్ వశం కురుకురు హరిః ఓం నమోభగవతే శ్రీమన్నారాయణాయ హ్రీం హుం ఫట్ స్వాహా ఠంఠంఠంఠంఠం నమః

ఉపాసనా విధానము : ఈ ఉచ్చాటనాయోగ నారాయణాస్త్ర మాలా మంత్రము మాలా మంత్రరాజములలోకెల్ల అద్భుత ప్రభావము కలది. ఈ నారాయణాస్త్రమునకు ఎదురునిలచే దైవశక్తి, క్షుద్రశక్తి, మంత్రశక్తి తంత్రశక్తి ఈ ప్రపంచమునలేదు. మనుజుని పీడించుచున్న అంతర్ బహిర్ శత్రువులను ధ్వంసము చేస్తుందీ నారాయణాస్త్రము. పరమంత్ర పరతంత్ర పరయంత్ర ఔషదాస్త్ర శస్త్రాలను నిర్వీర్యము చేస్తుంది. శరీర సర్వరోగాలను నాశనము చేస్తుంది. ఈ నారాయణాస్త్ర మాలా మంత్రమును నిత్యము 108 సార్లు ఉదయము, సాయంత్రము 27 సార్లు పంచపూజ, నివేదన సహితంగా జపిస్తూ 48 రోజులు జపించిన మంత్రశుద్ధి అవుతుంది. అలాగే అనారోగ్యాల బారినపడి, దుష్టగ్రహ ప్రయోగాల బారినపడి, అంతర్‌బహిర్ శత్రువులు బాధించుచున్నపుడవన్నీ నిర్వీర్యము కాగలవు. 48 రోజుల అనంతరము 49వ రోజున బ్రాహ్మణ ఋత్విక్కులచే నారాయణాస్త్ర మాలా మంత్రమును 150 సార్లు గోక్షీరముతో తర్పణము, ఒక 108మార్లు మూల మాలా మంత్రముతో హోమము చేయవలయును. హోమము నందుగో ఘృతముతోపాటు రావి, ఉమ్మెత్త, నాగముష్టి, విషముష్టి, నాగకేశరాలు, సర్పాక్షి పంచామృతాలు గరుడమూలిక, సొంఠి త్రిఫలాలు తగరం, ఇంగువ, పిప్పళ్లు, బ్రహ్మదండి, వేపనూనె, బండిగురిజతీగె, వ్యాఘ్రపాదము మేకపాలు (ఆపాలల్లో ఆయుర్వేదమూలికలు ముంచి హోమంలో వేయాలి) సర్పదోషానికి. మర్రి, జువ్వి, తెల్లజిల్లేడు (రాజుజిల్లేడైనసరే) జమ్మి, మారేడు, తులసి, అమృతవల్లి, మోదుగ, తిప్పతీగ, ఉత్తరేణి, మేడిలాంటి దైవిక సమిధలు, ఆవుపిడకలు,గరిక చెక్కెర లేక బెల్లము

పొంగలి, తెల్లనువ్వులు నవధాన్యాలు తప్పక ఉపయోగించాలి. హోమానంతరము మరుసటిరోజు ఏదైన నారాయణ క్షేత్రమును (తిరుమల, యాదగిరిగుట్ట, వేదాద్రి, అన్నవరం మొదలగునవి) దర్శించి నిద్రచేసిన సర్వారిష్టములు నివారణయై సర్వాభీష్ట ములు నెరవేరును. పై జప హోమ క్రియలు చేయలేనివారు ఒక 48 రోజులపాటు మిరియాలు చేతబూని మాలా మంత్రాన్ని ధ్యానిస్తూ రోజు ఒక్కింటికి 108 ప్రదక్షిణలుచేసి, శ్రీమహావిష్ణు స్వయంభూ క్షేత్రాన్ని దర్శించి నిద్రచేసేది.

సర్వాభీష్ట సిద్ధికర నివారక మహావిష్ణు పరబ్రహ్మ గోపాల మహాసుదర్శన మాలామంత్రము

సర్వాభీష్ట సిద్ధికర సర్వారిష్ట నివారక మహావిష్ణు పరబ్రహ్మ గోపాల మహా సుదర్శన మాలా మంత్రము

ఓం శ్రీం హ్రీం క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీజన వల్లభాయ పరాయ పరమ పురుషాయ పరబ్రహ్మ పరమాత్మనే పరకర్మ పరమంత్ర పరయంత్ర పరతంత్ర పరకట్టు పరవాటు పరవేటు పరజప పరతప పరహోమ ఔషధాస్త్ర శస్త్రాణి సంహార సంహార మృత్యోర్ మోచయ మోచయ ఓం నమో భగవతే మహాసుదర్శన చక్రరాజాయ సహస్ర శీర్షాయ భయంకర సహస్రబాహవే సర్వ దుష్టగ్రహాన్నాశయ నాశయ సర్వరోగాన్ హన హన దేహిమే ఆరోగ్య సిద్ధిం కురు కురు సర్వతో మాం రక్ష రక్ష శాంతి సౌఖ్యం దేహిమే కురు కురు మమ గృహే అష్టసిద్ధిం కురు కురు ఓం నమో భగవతే మహాసుదర్శన చక్రరాజాయ దీప్త్రే జ్వాలా పరిదాయ సర్వదిక్ క్షోభణ కరాయ హుం ఫట్ పరబ్రహ్మణే పరంజ్యోతిషే స్వాహా ఓం సహస్రార హుం ఫట్ స్వాహా॥

సుదర్శన గాయత్రి : "ఓం సుదర్శనాయ విద్మహే । హేతిరాజాయ ధీమహి తన్నశ్చక్రః ప్రచోదయాత్॥

అనుష్ఠాన విధానము : మహా మహిమాన్వితమైన ఈ గోపాల సుదర్శన చక్రరాజ మాలామంత్రమును నిత్యము అనుష్టించువారికి జగత్తులో కాని కార్యమంటూ లేదు. సర్వదుష్టగ్రహ నివారణము చేయుటలోను, సర్వరోగా లను నాశనమొనర్చుటలోను, సర్వ శత్రుక్రియలను ధ్వంసము చేయుటలోను ఈ గోపాల సుదర్శన మంత్రానికి సమానమైన మంత్రము ఈ సృష్టిలోలేదు. సర్వతంత్ర, మంత్ర ప్రయోగాలను సర్వచేతబడులను, సర్వతొక్కిడ సంబంధ తాంత్రిక క్రియా ప్రయోగాలను సమూలంగా ధ్వంసము చేస్తుందీ మంత్ర రాజము. సర్వ శిరోబాధలను, సర్వహృదయ రోగాలను సర్వ సుఖ రోగాలను సర్వ మానసిక రోగాలను సర్వ శత్రుబాధలను సమూలంగ నాశనము చేస్తుందీ

సుదర్శన చక్రరాజమహా మాలామంత్రము. కాలసర్పదోషాన్ని నాశనము చేస్తుందీ మంత్రరాజము.

శుచియైన అనుష్టానపరుడు నియమాలు ఆచరిస్తూ భక్తిశ్రద్ధలను అంగాలతో, నిత్యము ఉదయము216సార్లు, సాయంత్రం 108 సార్లు వంతున 48 రోజులు జపిస్తూ, ధూపదీప నైవేద్యాలను సమర్పించవలెను. 49వ రోజున దగ్గరలో ఏదేని స్వయంభూ విష్ణు (శ్రీకృష్ణ) నారసింహ స్వయంభూక్షేత్ర దర్శనముచేసి నిద్రచేసిన మంత్రసిద్ధియగుట ద్వారా సర్వ కామ్యాలు నెరవేర్చుకొనవచ్చును. మిరియాలు పట్టి అనుష్టించిన తర్వత గతిన మంత్రసిద్ధి కల్గును. ఆ మిరియాలు ఎవరైనా రోజూ తినవచ్చును. నిత్యము మూలమంత్ర అనుష్టానానంతరము, సుదర్శన గాయత్రీ మంత్రాన్ని 27 సార్లు జపించేది.

ఉపాసనా విధానము : ఈ సుదర్శన మహామంత్రరాజమును నిత్యము 216సార్ల సాయంత్రం 108సార్లు వంతున 96 రోజులు జపించిన (10000) సిద్ధించును. జపానంతరము వేయిసార్లు ఆవుపాలతో తర్పణము, 500 సార్లు ఆజ్యముతో హోమము తదుపరి బ్రాహ్మణ భోజనము తగినంత మందికి పెట్టవలె. హోమమునందు హోమ సమిధలు అనగా రావి, మర్రి, వేప, తెల్లజిల్లేడు,(మామూలు జిల్లేడైనా) జువ్వి, మామిడి, జమ్మి, తిప్పతీగ (అమృతవల్లి) ఆవు పిడకలు, నవధాన్యములు,తీపి పొంగలి, ఉప్పు, మేడి మండలు, మోదుగ, పంచామృతాలు, మారేడు, గరిక, దర్భ, రేగు, తెల్ల నువ్వులు సర్ప, నాగదోష హరణకు విషముష్టి నాగముష్టి,నాగకేసరములు, ఉప్పు బ్రహ్మదండి, వేపమాను, బండిగురిజతీగ, తెల్లనువ్వులు, గరుడ మూలిక, సర్పాక్షి వ్యాఘ్రపాదం, త్రివృత్తిమూలం, లక్ష్మణవేరు, ఉత్పలం తగరం, చెంగల్వకోష్టు, యష్టిమధుకం చందనం మేకపాలలోముంచి హవనం చేయాలి. సర్పదోషం బహిష్టు దోషాలనివారణకు సొంటి మిరియాలు, పిప్పళ్ళు, త్రిఫలాలు,చిత్రమూలం, ఇంగువ, లక్ష్మణవేరులను మేకపాలలో ముంచి హవనం చేయాలి. సర్పదోషం వల్ల పక్షవాతం, తీవ్ర జ్వరాలు ఉంటే చిట్టాముదంవేళ్ళు, మామిడివేరు, తెల్లతెగడవేరు, నీలోత్పలం, తగరం, చెంగల్వకోష్టు, యష్టిమధుకం, తెల్లచందనం, లక్ష్మణవేళ్ళ వేక పాలలో ముంచి చేయాలి. తప్పక ఉ పయోగించాలి.జపతపాదులు 96 రోజులు చేయలేనివారు 96 రోజులపాటు మహావిష్ణు లేక వేంకటేశ్వర, లేక నృసింహస్వామి దేవళమందు నిత్యము 108 ప్రదక్షిణలు వంతున భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణ చేయాలి. 96 రోజుల అనంతరము పై హోమవిధిన హోమముచేసి ఆ మరుసటి రోజున నృసింహ లేక విష్ణు లేక శ్రీకృష్ణ స్వయంభూ ఆలయమందు సేవ, నిద్రచేసిన మంత్రసిద్ధి పొందగలరు. ఆ తర్వాత 11సార్లు మంత్రించి విభూదిని వ్యక్తిపై ఊది, కొంత నోటిలో వేసిన సర్వబాధలు, ఉపశమనము పొందును.





సర్వదుష్టగ్రహ నాశనకర సర్వరక్షాకర శూలినీదుర్గా మాలామంత్రం

సర్వదుష్ట గ్రహ నాశనకర సర్వరక్షాకర శూలినీదుర్గా మాలామంత్రం ఓం నమో భగవతి జ్వల జ్వల శూలినీ సర్వశత్రుసంహారిణీ సకల దురితోపశమకారిణీ సకల రాక్షస సంహారిణీ సింహవాహినీ అష్టభుజే అష్టహస్త ధ్వంసిని హ్రీం దుం జ్వల జ్వల శూలినీ మమ (దేవదత్తం) బాధిత సకల దుష్టగ్రహాన్ నాశయ నాశయ॥ ఓం హ్రాం దుం జ్వల జ్వల ప్రతిక్రియా శూలినీ దుర్గాదేవతాయై నమః ఓం నమో భగవతే జ్వల జ్వల శూలినీ భూతప్రేత పిశాచ శాకినీ ఢాకినీ కామినీ మోహినీ నాగినీ అంతరిక్ష గ్రహ పరమంత్ర పరయంత్ర పరతంత్ర పరకట్టు పరవాటు పరవేటు పరజప పరతప పరహోమ జపదాస్త్ర శస్త్రాణీ బ్రహ్మ రాక్షస కాలానల నాగపాశ అనంత వాసుకి తక్షక కర్కోటక శంఖకులిక పద్మ మహాపద్మ కుముదజ్వాలన్త రోగపాశ మహానాగినీ కాలపాశవిషం నిర్విషం కురు కురు దహ దహ స్వాహా ఓం నమోభగవతే జ్వల జ్వల శూలినీ చతురశీతి వాతాన్ అష్టాదశ కుష్ఠాన్ అష్టాదశ క్షయరోగాన్ హన హన సర్వదోషాన్ భంజయ భంజయ తత్సర్వం నాశయ నాశయ శోషయ శోషయ ఆకర్షయ ఆకర్షయ మమ శృంఖలా బంధం విమోచయ విమోచయ సర్వదుష్టగ్రహాన్ మారయ మారయ మమ సర్వకార్యాణి సాధయ సాధయ మమవైరిణాం బంధయ బంధయ సర్వత్ర మామ్ సంజీవయ సంజీవయ ఓం హ్రాం హ్రీం ఫట్ స్వాహా ఓం నమోభగవతే జ్వల జ్వల శూలినీ సర్వ దుఃఖహారాయ అంతర్ భవాబ్ధికజ్వర మహేశ్వర జ్వర వైష్ణవ జ్వర బ్రహ్మ జ్వర విషమ శీత వాత పిత్త శ్లేష్మ సన్నిపాత జ్వరాన్ ఛేదయ ఛేదయ భేదయ భేదయ హ్రీం హుంఫట్ స్వాహా ఓం నమోభగవతే జ్వల జ్వల శూలినీ కటిశూల కుక్షిశూల పార్శ్వశూల పృష్ఠశూల శిరశ్శూల నేత్రశూల గుదశూల జానుశూల జంఘశూల హస్తశూల పాదశూల గుల్భశూల పిత్తశూల వాయుశూల స్తనశూల పరిణామశూల దంతశూల నేత్రశూల సర్వశూల గ్రహాన్ నాశయ నాశయ మారయ మారయ ఓం నమో భగవతే జ్వల జ్వలశూలినీ శాంతి సౌఖ్యం దేహి మే కురు కురు మమగృహే అష్టసిద్ధిం కురుకురు దుష్టం దారయ దారయ దురితం హనహన పాపం మథ మథ ఆరోగ్యం కురు కురు మాం రక్ష రక్ష మమ పరివారాన్ రక్ష రక్ష మమ శత్రూన్ భస్మీకురు భస్మీకురు మమ సర్వకార్యాణి సాధయ సాధయ ఓం నమః కృష్ణవసనే దుం దుర్గే వం వటుక భైరవేశ్వరీ మమ శత్రూన్ నాశయ హుంఫట్ స్వాహా॥

ఉపాసనా విధానం : ఈ పై మాలా మంత్ర ఉపాసనను శ్రీ దుర్గా మాలామంత్రముల చివర వ్రాసిన ఉపాసనా విధంగానే ఉపాసించ గలరు. ఇతర అన్ని విషయాలను అందు చదివి ఉపాసన చేయగలరు.





సుదర్శన గోపాల మాలామంత్రము

మాలామంత్రము:- ఓం శ్రీం హ్రీం క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీజన వల్లభాయ పరాయ పరమపురుషాయ పరమాత్మనే పరకర్మ పరమంత్ర పరయంత్ర పరతంత్ర విషదాస్త్ర శస్త్రాణి సంహార సంహార మృత్యోర్ మోచయ మోచయ ఓం నమో భగవతే మహాసుదర్శనాయ దీప్త్రేజ్వాలా పరిదాయ సర్వదిక్ క్షోభణకరాయ హుం ఫట్ పరబ్రహ్మణే పరంజ్యోతిషే స్వాహా ఓం సహస్రార హుం ఫట్ స్వాహా ॥

ఉపాసనా విధానము:-

ఈ పై సుదర్శన లఘు మాలామంత్రము అత్యంత మహిమకలిగిన ప్రభావవంతమైన ఆయుధములలో కెల్లా మకుటాయమైన అత్యంత శక్తివంతమైన సుదర్శన సామ్రాజ్ఞి. ఈ సుదర్శన భగవానుని సాధకుడు భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తే ధ్యానిస్తే జపిస్తే ఉపాసిస్తే అనుష్ఠానం చేస్తే చరాచర ఈ జగత్తులోనేగాక పదునాలుగు లోకాల్లోని ఏ ఆయుధము, ఏదైవిక, రాక్షస, గంధర్వ, యక్ష బ్రహ్మరాక్షస, భూతప్రేత ,పిశాచ, సకలకూష్మాండాది శక్తులు ఈ సుదర్శన చక్రప్రయోగానికి ఎదురునిల్చే శక్తి ఏదీలేదు. అందుకే వైష్ణవ, శాక్తేయ ప్రధాన దేవతలందరూ సుదర్శనర చక్రాన్ని ధరించి ఉంటారు. ఈ సుదర్శనుని, ఈ సుదర్శన మహా చక్రరాజాన్ని శ్రీమహావిష్ణువు ధరించి ఉంటాడు. సుదర్శనుడే మహావిష్ణువు.

సాధారణ సమయాల్లో అందరూ జపించాల్సిన విధి విధానము:-

సమాజములోని అన్ని వర్గములవారు తమ ఆయుః ఆరోగ్య విద్యా ఉద్యోగ వ్యాపారాభివృద్ధికి, సర్వరోగబాధా నివారణకు, సర్వ దుష్టగ్రహ బాధా నివారణకు, సర్వదుష్టమనుజ, జంతు, పక్షి సర్ప బాధా నివారణకు, కాలసర్ప నివారణకు, కుజదోష, నవగ్రహదోష బాధా నివారణకు ఈ పై సుదర్శన గోపాల మాలామంత్రాన్ని నిత్యము ఉదయము 108 సార్లు, రాత్రికి 108 సార్లు ధ్యానించి, పంచోపచారపూజాదులు చేస్తున్న ఈ పరంధాముడు అయిన శ్రీమహావిష్ణువు, ఆ కృష్ణపరమాత్మ, ఆ సుదర్శనచక్ర భగవానుడు సదా కాపాడును.

మాలామంత్ర సిద్ధికి అనుష్ఠాన విధి విధానము :-

అత్యంత మహిమ ప్రభావము శక్తి కలిగిన శ్రీమహావిష్ణు సుదర్శన చక్ర మాలామంత్రమును ఉపాసన ద్వారా మంత్రాన్ని సిద్ధింపచేసుకోవాలనుకున్న

సాధకుడు శుచీభూతుడై, నియమ నిష్టలతో, గురువు పర్యవేక్షణలో, సలహా సహకారంతో, భక్తి శ్రద్ధలతో, పంచపూజలు గావించి, నివేదన సహితంగా, పై మాలామంత్రాన్ని ఉదయము 504 సార్లు, రాత్రికి 504 సార్లవంతున కనిష్టంగ 48 రోజులుగాని, మధ్యస్తంగ 72 రోజులుగాని, గరిష్టంగా 96 లేక 108 రోజులు ధ్యానించాలి. ఉపాసన చివరి రోజు తర్వాతిరోజున శివునకు ఏకాదశ రుద్రాభిషేకం శ్రీమహావిష్ణువుకు సహస్రనామార్చన మరియు పై మాలామంత్రం జపించిన సంఖ్యకు 10వ వంతు సంఖ్యకు 10వంతు జపాన్ని గోఘ్రుతము మరియు దేవతా సమిధలు, ఆయుర్వేద దినుసులతో హోమము చేయాలి. ఈ సుదర్శన చక్రము ఉపాసన చేయు కాలంలోని ఆదివారాలలో నవగ్రహాల దగ్గర దీపారాధన చేసి, నవగ్రహాల శ్లోకమైన " ఓం ఆదిత్యాయచ సోమాయ... రాహవే కేతవే నమః " తో 108 ప్రదక్షిణాలు చేయవలె. హోమము చేసిన రోజు తర్వాత రోజున తిరుమలను గాని, వేదాద్రిని గాని, అన్నవరాన్ని గాని, సింహాచలాన్ని గాని, యాదగిరిగుట్ట లాంటి ఏదైనా ఒక శ్రీమహావిష్ణు స్వయంభూ దివ్యక్షేత్రాన్ని దర్శించి నిద్రచేసిన, మంత్రసిద్ధి, కాయశుద్ధి, స్వామి అనుగ్రహము కల్గుటేగాక, సాధకునికి, అతని కుటుంబము సంకల్పించిన సర్వకార్యములందు విజయము కల్గును. హోమ ద్రవ్యాలకు సంబందించి ఈ విభాగములోనే ఇతర సుదర్శన మంత్రాలక్రింద వ్రాసినుపాసనా విధానము అనే హెడ్డింగ్ క్రింద వ్రాసిఉన్న దేవతా సమిధలను ఉపయోగించగలరు. మాలామంత్రాన్ని మిరియాలు చేతబట్టి ధ్యానించాలి.

అష్టకష్టములు, అష్టదరిద్రములు,శత్రుపరివేష్టితమైన బాధలు, ప్రయోగ చేతబడి తొక్కిడ సంబంధ బాధలు చుట్టుముట్టి బాధించుచున్న చేయాల్సిన ఉపాసనా విధానము

ఈ పై బాధల నివారణకు పైన వ్రాసిన విధివిధానమునే తప్పక ఆచరించిన సర్వబాధలు మటుమాయమగును. ఇంట్లో జపించలేని వారు, మహావిష్ణు/వేంకటేశ్వర/నృసింహ/శ్రీకృష్ణ ఆలయంలో పైన చెప్పిన దినాల సంఖ్యలో రోజు 108 ప్రదక్షిణలు మంత్రాన్ని ధ్యానిస్తూ మిరియాలు పట్టి ప్రదక్షిణలు చేసిన సర్వబాధలు మటుమాయమగును. మిగిలిన విధి విధానాలన్నీ పైన చెప్పినట్లే ఆచరించగలరు.

కాశీక్షేత్ర మహిమ - కాశీవిశ్వేశ్వరుడు

శ్రీమహాగణాధిపతయేనమః

శ్రీ అన్నపూర్ణా విశాలాక్షీ సమేత శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామినే నమః

మోక్షపురి శ్రీకాశీక్షేత్రనామ మహిమ కలియుగ కైలాసము

ఉపోద్ఘాతం:-

" శ్రీకాశీ" అన్న పేరు పరమ పవిత్రం. శ్రీకాశీనామాన్ని జపించినా, స్మరించినా, అన్ని పాపాలుపోతాయి. శ్రీకాశీలో మరణించినందువల్ల మోక్షం కలుగుతుంది. శ్రీకాశీవాసం మహాభాగ్యం, శ్రీకాశీసకల శ్రేయోదాయిని. కాశీ యను రెండు అక్షరములను స్మరించుచు దేహమును ఎక్కడ విడిచినను కైలాసమును పొందుదురు. కాశీనామము నుచ్చరించు నాలుకనే 'రసజ్ఞ' అందురు. కాశీనామ స్మరణచే పోగొట్టలేని పాపములు లేవు. వారణాసి, శ్రీకాశీయను మంత్రములను జపించువారికి పునర్జన్మయుండదు.

పంచకోశ శ్రీకాశీక్షేత్రములో మరణించిన వాని కుడిచెవిలో ఈశ్వరుడు తారకమంత్రమునుపదేశించి మోక్షము కలుగజేయును. (ముక్తికోపనిషత్)

శ్రీకాశీక్షేత్రములో ఈశ్వరభక్తులైన పశుపక్ష్యాదులకు సైతము ఎట్టి భయము ఉండదు (మహాభారతం, ఆత్మపురాణం)

క్షేత్రములన్నింటిలో శ్రీ కాశీ అత్యుత్తమక్షేత్రము. విశ్వేశ్వర దర్శనము బ్రహ్మహత్యాది దోషములను పోగొట్టి మోక్షమునను గ్రహించును (శ్రీమద్భాగవతము)

శ్రీ కాశీక్షేత్రమున మరణించినవారికి పునర్జన్మలేదు (లింగపురాణము)

నీరు,నేల, అంతరిక్షములలో ఎక్కడనైనను శ్రీకాశీక్షేత్రములో మరణించినవారికి కైవల్యము లభించును (శివ రహస్యము)

కాశీక్షేత్రములో మరణంలేని అమరులు సైతము మరణమును కోరు చుందురు. ఇతరుల సంగతి చెప్పేడిదేమి ? (స్కాంద పురాణము)

" త్రిశూలస్థిత శ్రీకాశీక్షేత్రములో నివసించి తనుత్యాగము చేసిన ప్రాణి ముక్తినొందును. ఇది నా ఆదేశము. ఇదియే నా ఉపదేశము. ఇది పరమధర్మము" అని శంకరుని వచనము (భస్మజాబాలోపనిషత్)

శ్రీకాశీలో తనుత్యాగము లేక అంతకాలములో తారకబ్రహ్మోపదనము వినుటచేత ఒకే ఒక జనమలో ముక్తుడగును (ప్రాణాదగ్నిహోత్రోపనిషత్)

శ్రీకాశీపురిలో తనుత్యాగముచేసిన, ప్రాణికి తారక బ్రహ్మోపదేశప్రాబల్యముచే విదేహకైవల్యము అవశ్యము ప్రాప్తించును. ఇందులో సందేహము లేదు. శ్రీకాశీక్షేత్రములో మరణించినతోడనే విదేహకైవల్యము పొందినందున క్రియమాణ కరిష్యమాణకర్మల ప్రభావము బ్రహ్మీభూతుడైన ఆ జీవిపై ఎంతమాత్రమును ఉండనేరవు. అతడు అసంగుడగును. ఎట్లన, ముంజిగడ్డి (దూది) అగ్నియొక్క స్పర్శమాత్రముచేతనే భస్మమగు విధముగా జ్ఞానరూపమగు అగ్ని ఉత్పన్నమగుటతోడనే జీవుని యొక్క సమస్తసంచిత పాపకర్మలు క్షణమాత్రములోనే భస్మమై నశించిపోవును.

కాశీలో జీవి మరణించిన తోడనే కైవల్యము పొందుతాడు. ఎలాగన ముంజిగడ్డి (దూది) అగ్నియొక్క స్పర్శ మాత్రముచేతనే భస్మమగు విధముగా జ్ఞానరూపమగు అగ్ని ఉత్పన్నమగుటతోడనే జీవుని యొక్క సంచిత పాపకర్మలు క్షణమాత్రమున భస్మమై నశించిపోతాయి. విశ్వేశ్వరుడు కాశీక్షేత్రమును ఎన్నటికిని, ఎప్పుడైనను విడచివెళ్లడు. అందుచేతనే శ్రీకాశీక్షేత్రమునకు అవిముక్తక్షేత్రమని సార్థకనామమేర్పడినది. (బ్రహ్మ వైవర్త పురాణం) విశ్వేశ్వరుడు సమస్తలోకములందు వ్యాపించి సర్వవ్యాపియైనను, విశేషించి ఈకాశీక్షేత్రములో తన విశిష్టమైన విభూతితో నివాసమున్నాడు. ఈ కాశీక్షేత్రములో సర్వదేవతలు నివాసముండి శ్రీ విశ్వేశ్వరుని పూజించి ఆరాధించుచున్నారని యాజ్ఞవల్క్య మహర్షి బృహస్పతికి చెప్పడం జరిగింది. ఇతర మోక్ష పురములలో మరణము పొందినను, మోక్షము పొందాలంటే కాశీవాసముండి మరణించిన వారికి మాత్రం శివుడు మోక్షమును ప్రసాదిస్తాడు. మరణించిన వెంటనే శివుడు జీవునకు తారకమంత్రమును ఉపదేశిస్తాడు. మోక్షప్రాప్తికి అవరోదములను కలిగించు రోధికా బంధికా శక్తులను తొలగించి రుద్రుడు మోక్షమునిచ్చును. కాశీక్షేత్రములో కొంతకాలముండి బయటకు వెళ్లి అచట మరణించినచో అతని కాశీవాస కాలంలో అతనిచే చేయబడిన అత్యుత్తమ పుణ్యపాపములు అత్యధికమై అక్షయమై తత్ ఫలములు బహుకాలము చిరస్థాయి రూపములో అనుభవించవలసి యుండును.

శ్రీమత్ భాగవతంలో 12వ సందంలో కాశీలో ప్రాణోత్క్రమణము వలన మోక్షము తథ్యమని చెప్పబడింది. ఉత్తరాయణ, దక్షిణాయన భేదములు లేక శుచి, అశుచి ప్రదేశ భేధాలు లేక కాశీలో ఎక్కడ ఎప్పుడు మరణించినా

మోక్షము తథ్యమని సనత్కుమార సంహిత చెప్పినది. బ్రహ్మపురాణంలో కాశీలో మృతులకు శివుడు ప్రణవోపదేశము చేసి సాయుజ్యమును ప్రసాదిస్తాడని ఉన్నది. కాశీఖండంలో కాశీలో జీవి మరణించగానే దండపాణి అతన్ని విశ్వనాథుని ఒడిలోకి జేరుస్తాడు. ఢుంఢి గణపతి తన తొండంతో గంగాజలాన్ని జీవిపై చల్లుతాడు. అన్నపూర్ణాదేవి మరణవేదన ఉపశమనానికి తన పైటకొంగుతో విసురుతుంది. సాక్షిగణపతి జీవుల పుణ్యపాపాలను చదివి వినిపించగానే కాలభైరవుడు కొద్ది క్షణాలలోనే ఆ జీవిని సూక్ష్మ శరీరము చేత కర్మలు అనుభవింపజేసి కర్మ నివృత్తి చేస్తాడు. అప్పుడు విశ్వేశ్వరుడు ఆ జీవుని దక్షిణ కర్ణమునందు ప్రణవాన్ని ఉపదేశించి ముక్తిని ప్రసాదిస్తాడట.


కాశీక్షేత్రములో జీవుల యొక్క దేహ పతనమునకు ఒక్కక్షణము పూర్వమే గురువైన మహేశ్వరుడు వారి దక్షిణ కర్ణములో తారక బ్రహ్మోపదేశము చేస్తాడు. తత్ఫలితంగా ఆ జీవుడు ముక్తుడగును.

ఓ దేవీ ! పరమ పవిత్రమగు శ్రీ కాశీపురిలో చేయబడిన సర్వసాధారమగు నిద్ర కూడా యోగసమాధియేసుమా. ఇచ్చటి విరామములు యజ్ఞతుల్యమలే. తమ తమ స్వేచ్ఛానుసారముగా గ్రహించునట్టి భోజనము కూడా పరమేశ్వరునికి సమర్పింపబడు శ్రేష్ఠమైన నైవేద్యమే. తన యొక్క లీలలే పవిత్రమగు దానములు. సర్వసామాన్య నామజపం నిష్ఠతోకూడిన జపము నిద్రించుటకై పరుండుటయే పరమేశ్వరునికి చేయబడు సాష్టాంగప్రణామము. సారాంశమేమనగా శ్రీ కాశీక్షేత్రములో చేయబడు సమస్త కర్మలు. పరమేశ్వర పరమపదప్రాప్తికి సోపానములు. 'ఆత్మాత్వం' అను స్తోత్రార్థము కూడా ఇదియే (శివమానసపూజ).

కాశీలో ఉన్నంతకాలం ప్రతిరోజు ఉదయం 6 గం॥ల నుండి రాత్రి 10 గం॥ల వరకు గంగాస్నానం, విశ్వనాథ, విశాలాక్షి, అన్నపూర్ణేశ్వరుల దర్శనము మరియు పవిత్రమనస్సుతో శివపంచాక్షరి, మహామృత్యుంజయ, నారాయణ అష్టాక్షరి, సుదర్శన, మహామంత్రాలతో అనంతరము ధ్యాన సమాధిలో ఉండాలి. మౌనం పాటించాలి. భూతదయ కలిగి ఉండాలి.

మోక్షప్రాప్తి దుర్లభమనియు, ఈ సంసారము అతిభీషణము, భయంకరమని సదా గుర్తెరింగి మానవుడు తన చరణములను రాతితో మొత్తుకొని, గమనశక్తి నశించినవానివలె శ్రీకాశీక్షేత్రములో అవశ్యము నివాసముండవలెను. ఎట్టి పరిస్థితిలోను కాశీకి బయట తన పాదములను






కారణమేనగా నిత్యం సన్నిహితోమృత్యుః - మృత్యువెప్పుడు మనలను మోసరాదు. కారణమేనగా నిత్యం సన్నిహితోమృత్యుః తెలుసుకొనుట దుస్సాధ్యము. కాశీవాసాంతమున కబళించునో తెలుసుకొనుట దుస్సాధ్యము. కాశీవాసాంతమున శ్రీకాశీక్షేత్రమునకు బయట మరణించినచో కరతలా మలకమైన మోక్షమే జారిపోవుచున్నది. అందుచే ఎన్నటికి కాశీని విడువరాదని చెప్పుటలోనే దీనిపరమతాత్పర్యము.

కాశీలో ఇంకా ముఖ్యమైన దర్శనాలు కొన్ని ఉన్నవి. వాటిల్లో ముఖ్యమైనది " వారాహి" ఈమె దర్శనం ఉదయం 6గంటల నుండి ఉదయం 8 గంటల వరకు ఉంటుంది. పంచగంగలో స్నానం చేసి బింధుమాధవునిని దర్శించుకోవాలి. చింతామణి గణపతి దర్శనం వలన చింతలు తీరుతాయి. దశాశ్వమేధ ఘాట్‌లో గంగాహారితి సాయంత్రం 6 గం॥ నుండి 7-30 ని॥ లు ఇస్తారు. జంగంవాడి మఠంలో కోటిలింగాలు దర్శించాలి.

ఇక్కడ 33 కోట్ల దేవతలు ఉన్నారు. కాశీలో లేని దేవుడు లేడు, అందువలన కాశీని గురించి ఎటువంటి నిందచేయరాదు. గౌరీదేవి కూడా సామాన్యముగా కాశీని తలచి శివుడిని నిందించి 12 సంవత్సరములు తపస్సు చేసి ఆ పాపం పోగొట్టుకుంది. కేదార మందిరం వద్ద తపస్సు చేసింది. కేదారనాధుని దర్శించి అక్కడ ఒక దీపం వెలిగించి ఏదైనా దానం చేయాలి. ఆ దానం పదిరెట్లు ఫలితం ఇస్తుంది. మధ్యాహ్నం 12 గంటలకు మణికర్ణికలో స్నానం చేయాలి. ఎందుకనగా ఆ సమయంలో విష్ణుమూర్తితో సహా దేవతలందరు మణికర్ణికలో స్నానం చేస్తారు. మణికర్ణికలో స్నాం చేసి వెంటనే విశ్వనాధుని దర్శించాలి. కాశీలో ముఖ్యంగా కాలభైరవుడు, దండపాణి, దుర్గామందిర్, తులసీమానస మందిర్, కౌడీబాయి(దువ్వలమ్మ), సంకటమోచన హనుమాన్ వ్యాసకాశీ ఇంకా చూడవలసిన ప్రదేశాలు చాలా ఉన్నవి. వీటైనన్ని దర్శించి కాశీయాత్ర ఫలం పొందాలి.

కాశీపట్టణాన్ని వారాహి దేవతకూడ రక్షిస్తుంది. వారాహి లలితాపరమేశ్వరీ సర్వసైన్యాదిపతి. కాశీలో చీకటి పడగానే రాత్రిపూట సంచరిస్తుంది. ఈమె సరస్వతి స్వరూపం. తెల్లవారుతుందనగానే మరలా వారాహి దేవాలయంలోకి పోతుంది. అమ్మవారిని అర్చకులు పూజచేసేటపుడు తేరిపారచూడలేరు. వారాహి కదిలే తల్లి. ఈమె వీర్య సమృద్ధిని ఇస్తుంది. కేవలం కామ్యము చేత నష్టం అయిపోకుండా ఈశ్వరానుగ్రహం వైపు బుద్ధి శక్తిని ప్రవేశపెట్టే తల్లి ఈమె.





పరమశివుడు తన త్రిశూలాగ్రం మీద ఉన్న భూ ఖండాన్ని అలాగే భూమి మీదకు దించి నిలబెట్టాడు. అదే కాశీ పట్టణంగా వెలుగొందుతున్నదని వ్యాసుల వారు శివ పురాణంలో వర్ణించారు. అందుకే కాశీ పట్టణం ఈశ్వర సృష్టియని, ఇందులో బ్రహ్మగారికి, ఆయన దరిమిలా సృష్టించిన యమునితో సహా అందరు దేవతలకూ ఎవరికీ ఇక్కడ ప్రభావం లేదని, కేవలం ఈశ్వరుడు, ఆయన పరివార దేవతల ప్రభావమే ఇక్కడ చెల్లుతుందని, బ్రహ్మ సృష్టి ప్రళయకాలంలో నశించినా కాశీనగరం మాత్రం చెక్కు చెదరదని పురాణాలలో కథనం. వేదాలలో ఉపనిషత్తులలో గూడ కాశీ ప్రస్తావన కలదు.

కాశీలోని మణికర్ణికా ఘట్టంలో కాని లేక హరిశ్చంద్ర పట్టణములో కాని కాలభైరవ ఆలయంలోగాని కాలభైరవ సాధనను 6 నెలలు చేస్తే కాలభైరవుడు సాక్షాత్కరించి అనుగ్రహిస్తాడని గ్రంథాలలో చెప్పబడింది.

కాశీలో (వారణాశి) చాలా ఆశ్రమాలు యాత్రికులకు అనేక వసతులను సమకూర్చుతున్నాయి. అవేనన

1) శ్రీ రామతారక ఆంధ్రాశ్రమం
2) భోలానంద సన్యాస ఆశ్రమము
3) శ్రీశృంగేరీ శంకర్‌మఠ్
4) సత్సంగ శివనామ సంకీర్తనసదనం
5) మార్కండేయ ఆశ్రమం
6) అన్నపూర్ణా ప్రాంతీయ సేవా ఆశ్రమం.
7) కాశీవైశ్య సత్ర సంఘము
8) ఆంధ్ర క్షత్రియ సత్రము
9) నిర్మల శివానంద ఆశ్రమం
10) కాశీ జంగంబాడి మఠ్
10) హరసుందరి ధర్మశాల
11) వీరేశ్వర్ పాండే ధర్మశాల
12) కాశీ అన్నపూర్ణ వాసవీ ఆర్యవైశ్య వృద్ధాశ్రమము మరియు నిత్యాన్న సత్రము. మొదలగునవి.

కాశీలో గ్రద్దలు, బల్లులు ఉండే వికావు. ఇప్పుడు అక్కడక్కడా బల్లులు కానవస్తున్నాయి. కాశీలో ఎక్కడా మాంస విక్రయాలు కన్పించవు. కోడిగుడ్లు ఎక్కడో ఒక చోట కన్పిస్తవి. వారణాశిలో ముంగిసలు అక్కడక్కడా

దర్శనమిస్తాయి. శివార్చనకు జిల్లేడు పూలదండలు, మారేడు ఆకులు, ఆవుపాలు, ఉమ్మెత్తకాయలు, పూలు ప్రతిచోట విరివిగా దొరుకుతాయి.

విశ్వేశ్వరునికి మధ్యాహ్నము 12 గం - 12-30 మధ్య మంగళహారతిని ఇస్తారు. ఒక రోజు ముందుగ హారతి దర్శన టిక్కెట్లు తీసుకోవాలి. కాశీలో గోవులను, కుక్కలను దేవతలతో సమానంగపూజించి ఆదరిస్తూ ఆహారాన్ని అందిస్తారు. గంగానదిలో రెండుపూటలా స్నానం చేస్తారు. విశాలాక్షి అన్నపూర్ణాదేవి మందిరాలలో అన్ని రకాల కుంకుమ పూజలు చేస్తారు. కాశీలో కేదార్‌ఘాట్ ఉన్నది. ఇక్కడకు ఆంధ్రానుంచి వచ్చినవారు వస్తుంటారు. అచ్చట పావురాళ్లకు ధాన్యాన్ని వేస్తారు. కేదార్‌ఘాట్‌లో నిత్యము గంగాహారతిని ఇస్తారు. అన్నపూర్ణఅమ్మవారి దర్శనానంతరము ఆమె దగ్గర నుండి పిడికెడు బియ్యాన్ని దానంగ తీసుకొని మన ఇంటికి తీసుకవచ్చి, మనము పొంగలివండే పాత్రలో వేసి వండాలి. ప్రతిరోజు విశ్వనాథస్వామి శివలింగానికి రాత్రి 2 నుండి 5 గంటల లోపు సమయంలో శవబూడిదతో అభిషేకము చేస్తారట. దీని దర్శనానికి ఒక రోజు ముందు టిక్కెట్లు తీసుకోవాలి. అన్నపూర్ణేశ్వరి మందిరానికి దగ్గరలో కాశీవిశాలాక్షి అమ్మవారున్నారు. ఆమె ను దర్శనం చేసుకోవాలి.

కాశీలో ఇవి చేయగలరు.

1) కాశీలో ఉన్నన్ని రోజులు ప్రతిరోజు రెండు పూటలా దేవతామంత్రములతోను, పితరులకు తర్పణ మంత్రాలతోను వారికి తర్పణము, అర్ఘ్యాలు ఇస్తారు. కాశీలో గంగాస్నానము, కాశీవిశ్వేశ్వర, అన్నపూర్ణ,విశాలాక్షి గణపతి, దండపాణి, కాలభైరవుల దర్శనం చేయండి. విశ్వేశ్వర మందిరం వెళ్లలేని వారు కేదారేశ్వర మందిరంలో అందరు దేవతలను ఒక చోటే దర్శించవచ్చు. దర్శనమంటే గంగాజలం, పత్రి, పూలు, ధవళాక్షతలు, దక్షిణ, ఆవుపాలు మొ॥ సమర్పించి నమస్కరించడం అన్నీ ఉంటే మంచిది. ఎన్ని వీలుంటే అన్ని తీసుకెళ్ళవచ్చు. మనం ఉండే వారం పదిరోజుల్లో దాదాపు వంద దేవతల దర్శనం చేస్తాం కాబట్టి అందుకవసరమైన రూపాయి / రెండు రూపాయాల నాణాలు, చిల్లరనోట్లు వగైరాలు సేకరించుకొని దగ్గర ఉంచుకొంటే మంచిది.

2) స్వధర్మపాలన సాధ్యమైనంతమేరకు చేయండి. స్నాన,దాన, జపతప పురాణ శ్రవణములు లింగార్చనలు, సాధు సాంగత్యము, బజార్లలో నడుస్తూ కూడా దైవస్మరణలు చేయండి. అన్యత్ర ఈ పనులు చేసినప్పుడు వచ్చే పుణ్యం కంటే కోటి రెట్లు కాశీలో చేసిన వాటికి కలుగుతుంది.

3) సాధ్యమైనంత మేరకు పరోపకారము, బ్రాహ్మణులకు దీనులకు అన్నదానము చేయండి.


4) మొదటిసారి కాశి యాత్రకు వచ్చిన వారు, ప్రాయశ్చిత్త గంగా స్నానము, పితరులకు పిండ ప్రదానము (తండ్రి లేనివారు) చేయండి. ప్రయాగ, గయలలో కూడా స్నానము పిండ ప్రదానము చేయాలి.

5) ఎక్కువ రోజులు కాశీలో ఉండగలిగిన వారు, రోజుకో ముఖ్య ఘాట్‌లో స్నానము, ఆ ప్రాంతంలో ఉన్న ముఖ్య దేవతా మందిరాలను దర్శించండి. అవసరమయితే క్షేత్ర పురోహితులను సంప్రదించి గైడులను ఏర్పాటు చేసుకోండి.

6) కాశీలో 9 రోజులు నిద్ర చేయడం మంచిది. ఇంకా ఎక్కువ రోజులు ఉండగలిగితే మంచిదే. 9 నెలల 9 రోజులు (గర్భవాసం అంటారు) ఉండటానికి చాలా మంది ముఖ్యంగా రిటైరైన ఉద్యోగులు కాశి చేరుకుంటారు. ఇక మరణించే వరకు కాశీలో ఉందామని వచ్చినవారు (వీరిని క్షేత్ర సన్యాసులులేక కాశీవాసులంటారు) కూడా గణనీయమైన సంఖ్యలోనే ఉంటారు. ఇవేవీ చేయలేని వారు, ఒకటి నుండి ఎన్ని రోజులైనా ఉండవచ్చు. గయ, ప్రయాగలతోపాటు కాశీ ప్రయాణం కుటుంబ సమేతంగా చేసేవారు ఎన్ని రోజులు వీలుంటే అన్ని రోజులు కాశీలో ఉండవచ్చు.

కాశీకి వివిధ నామాలు కలవు, అవి వారణాసి, ఆనందకావనము, అవిముక్తక్షేత్రము, రుద్రావాసము, మహాస్మశానము, శివపురి, బెనారస్ అనేవి కాశీకిగల ఇతరపేర్లు. కాశీలో విశ్వేశ్వర దర్శనానికి కార్తీకమాసము, శ్రావణమాసము, ఎండాకాలము మాసాలలో బాగా రద్దీగా ఉంటుంది. కాశీలోపల గంగాస్మరణ, గంగాదర్శనము, గంగాస్నానము గంగాపానము, గంగాపూజ సకల పాపహరణాలు. శతయోజనాల దూరంలో ఉండి గంగను స్మరించినా సర్వపాపాలనుండి విముక్తినిపొంది. విష్ణు లోకాన్ని చేరుతారు. కాశీ అనేపదానికి అత్యంత మహాత్యం ఉన్నది. " కాశ్యతే ప్రకాశతే ఇతి కాశి" అని పురాణోక్తి. కాశీలో చేసిన జప,దాన, హోమ, వ్రత ఉపవాసము మొదలైన పుణ్యకర్మలు కోటిరెట్ల ఫలాన్ని ఇస్తాయి.

దేశమందలి ఏదేని ఒక పుణ్యక్షేత్రమున 100 సంవత్సరములు నివాసమున్న ఫలం, కాశీలో ఒక రోజు శాస్త్రబద్ధముగా జీవించిన కలుగుతుందని శాస్త్రవచనము. ఇక్కడ చేయు సత్కర్మ ఒకటి వేరేచోట చేయు వేయి సత్కర్మలతో సమానము. ఇక్కడ బుద్ధ భగవానుడు హరిశ్చంద్రుడు, తులసీదాసు, కబీర్ శంకరాచార్యుల వారు నివశించారు. అలాగే త్రిలింగస్వామి, సిద్ధేశ్వరానంద భారతి కాశీలో ఉన్నావారే.

ఇతర ముఖ్య విషయాలు కాశీలో ఈ పనులు చేయవద్దు.

1) గంగానదికి వెళ్ళేతప్పుడు చెప్పులు వేసుకోకండి. దైవ దర్శనాలకు, గంగాస్నానాలకు వెళ్ళేటప్పుడు గాక, అసలు యాత్ర కోసం కాశీలో ఉన్నన్ని రోజులు రోడ్డుమీద తిరిగేటప్పుడు కూడ పాదరక్షలు వేసుకోరు శిష్టాచార సంపన్నులు. షుగర్ వ్యాధికల వారికి మినహాయింపు కలదు. ఒకవేళ వేసుకున్నా పైన మెట్ల మీద వదలి గంగలో దిగండి. దిగేముందు గంగమ్మతల్లికి నమస్కరించి (వీలుంటే సాష్టాంగం) గంగాజలం నెత్తిమీద చల్లకోండి.

2) గంగా నదిలో స్నానం చేసేటప్పుడు, సబ్బులు, షాంపులు ఉపయోగించకండి. మెట్ల మీద కూర్చుని సబ్బుతో బట్టలు ఉతకవద్దు. గంగమట్టితో ఒళ్ళు తోముకోవచ్చు. బ్రష్, పేస్టులుగాని, ఇతర విధాలుగాగాని నేరుగా గంగలో పళ్ళు తోమకండి. తప్పని పరిస్థితుల్లో గంగాజలం బాటిల్లో పట్టుకొని పైన ఒడ్డుపైకి వెళ్ళి పని పూర్తి చేయండి. ఈ పనులన్నీ బసలలో పూర్తి చేసి గంగకు బయలుదేరండి. స్నానం చేసేటప్పుడు కూడ నోటిలో నీరు నింపి పుక్కిలి చిమ్మడం, ఉమ్మడం, చీదడం వంటి పనులు చేయకండి. స్నానం చేసిన తరువాత గంగలో కాక మెట్లమీద, ఒడ్డుమీద బట్టలు పిండుకోవాలి. అలా చేసేటప్పుడు బాగా వంగి మనం పిండే బట్టలనుండి నీటి చుక్కలు చింది ఇతరుల మీద పడకుండా జాగ్రత్త పడాలి. స్త్రీలు గంగలో మునిగి లేచిన తరువాత తమ తలలను. కేశాలను విదిల్చేటప్పుడు కేశాలనుండి పడే నీటిచుక్కలు ప్రక్కనున్న ఇతరులపై పడకుండా జాగ్రత్తపడాలి. ఇది మహాదోషం. ఈ విషయాలన్నింటిలో యాత్రికులైనవారు తీరవాసులతో పంతాలకు పట్టింపులకు పోరాదు. వారు కూడ ఇవేమి చేయరాదు. కాని వారు చేస్తున్నారు కదా మేము చేస్తే తప్పేమిటి అని యాత్రికులు అనుకోరాదు. మనం అలహాబాద్‌లో లీటరు /అరలీటరు బాటిళ్ళలో గంగాజలం మన ఊళ్ళకు తీసుకపోవచ్చు.

పంచభూతాలు, నాటీకేంద్రాలు ఆదారంగ వారణాశిని నిర్మించారట. జీవితంలో ఒక్కసారైనా కాశీకి రావాలని కోరుకుంటారు. కాశిపట్నం వరుణ మరియు అసీ నదులమధ్య ఉన్నది. ఇక్కడ గంగానది ఉత్తరవాహినిగా ప్రవహిస్తున్నది. కాశీలో మణికర్ణిక, మరియు హరిశ్చంద్ర ఘాట్లలో 24 గం. శవదహనాలు జరుగును. మరణించిన 3 రోజుల వరకైనా శవాలు వాసనరావు. శవదహనం వాయువుల్లో వాసన ఉండదు. శివుడు తనకోసం నిర్మించుకున్న

పట్టణం వారణాసి. వారణాసిని శివుడు తన త్రిశూలంతో ఎప్పుడూ మోస్తూ ఉంటాడట. కాశీలో ఉపాసన చేసేవారికి శివుడు జ్ఞానాన్ని,మోక్షాన్ని ప్రసాదిస్తాడు.

కాశీలో అనేక గంగా ఘాట్‌లున్నాయి. అందులో కేదార్‌నాథ్‌ఘాట్, మణికర్ణికఘాట్, హరిశ్చంద్ర ఘాట్, గంగాఘాట్, రాజాఘాట్, వరుణాఘాట్, అస్సీఘాట్, రాజేంద్రప్రసాద్ ఘాట్, ఆనందమయి ఘాట్, దశాశ్వమేద్‌ఘాట్, (ఇక్కడే గంగాహారతి ఇస్తారు) ఉన్నవి. ఎన్ని ఘాట్స్ ఉన్నా మణికర్ణికఘాట్‌కు ప్రత్యేక పేరు ప్రఖ్యాతలు ఉన్నవి. కాశీలో మొత్తం 64 ఘాట్‌లున్నవి. ఇది ఆదిపుష్కరిణి. నారాయణుడు తన సుదర్శన చక్రంతో ఈ ఘాట్‌ను తవ్వాడు. ఇక్కడ నిరంతరం శవ దహనాలు జరుగుతుంటాయి. ఇక్కడ మధ్యాహ్నము 12 గం॥ లనుండి 2 గం॥ మధ్య స్నానం చేస్తే ముక్తిలభిస్తుందని స్థలపురాణం చెబుతుంది.

కాశీలో చూడవలసిన ప్రదేశాలు చాలా ఉన్నవి. అవి :-

వ్యాసకాశి, బెనారస్ విశ్వవిద్యాలయం, బిర్లామందిర్, తులసి మానస మందిర్, దుర్గామందిర్, గవ్వలమ్మ గుడి, సార్‌నాద్‌స్తూపం, కాలభైరవ మందిర్, మహామృత్యుంజయ మందిర్, సంకటమోచన మందిర్, కేదార్‌ఘాట్, హరిశ్చంద్రఘాట్, దశాశ్వమేద్‌ఘాట్, మణికర్ణికఘాట్, గంగానది, లోనార్క గుండం, చింతామణి మందిర్, విశ్వనాథ్‌గుడి, అన్నపూర్ణేశ్వరి గుడి, విశాలాక్షి మందిర్, బిందుమాదవ ఆలయం, మొదలగునవి. కలవు.

కాశీలో మరణించడమే కైవల్యంగా సమస్త పురాణాలు కీర్తించాయి. ఈ కాశీలో విష్ణువు తపస్సు చేస్తూ అసమంఆధిపరమైన ఆనందాశ్చర్యంతో తల పంకించగా, ఆయన చెవి కుండలాలలోని మణి ఒకటి పడిపోయిందట. ఆ ప్రాంతమే మణికర్ణికా ఘట్టంగా పిలువబడుతోంది. బ్రహ్మ 10 అశ్వమేధాలను చేసిన ప్రాంతం దశాశ్వమేధ ఘట్టంగా పిలువబడుతోంది. ఈ కాశీలోనే కాలభైరవుడు బ్రహ్మహత్యా పాతకం నుండి విముక్తుడయ్యాడు. 8 మంది భైరవులు, 9 మంది దుర్గలు, 9 మంది గౌరీదేవతలు, 11 గురు రుద్రులు, 12 గురు సూర్యులు, 22 మంది విష్ణువులు, 56 మంది గణపతులు, లెక్కలేనన్ని శివలింగాలతో ఈ కాశీనగరం శోభిల్లుతున్నది.

కాశీ గంగా స్నాన సంకల్పము

ఆచమ్య - ప్రాణనాయమ్య- మమ ఉపాత్త - దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం .... శుభే శోభనే ముహూర్తే శ్రీ కాశీవిశ్వేశ్వర రాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే, అష్టావింశతిమే కలియుగే ప్రథమపాదే, విక్రమశకే, బౌద్ధవతారే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, వింధ్యస్య ఉత్తర దిగ్భాగే ఆర్యావర్తైక దేశే,అవిముక్త వారాణసీ క్షేత్రే, అసవరణయోర్మధ్యే ఆనందవనే, మహాస్మశానే, గౌరీముఖే, త్రికంటకవిరాజితే, ఉత్తరవాహిన్యాః భగీరథ్యాః పశ్చిమే తీరే, బ్రహ్మనాళే, మహామణికర్ణికాక్షేత్రే, శ్రీ విశ్వేశ్వరాది త్రయస్త్రింశత్కోటి పరివార దేవతా గోబ్రాహ్మణహరిహరగురుచరణసన్నిధౌ, బార్హస్పత్య మానేన అస్మిన్ వర్తమాన వ్యావహారిక ...... సం॥రే..... ఆయనే..... ఋతౌ.... మాసే,...... పక్షే, సౌర, చాంద్రమానాభ్యాం.. సంవత్స...... ఆయనే,.... ఋతౌ... మాసే,..... పక్షే..... తిథౌ.. వాసరే... శుభనక్షత్రే శుభయోగే శుభకరణ ఏవంగుణ విశేషణవిశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్/శ్రీమతి... గోత్రః/గోత్రా..... నామధేయః/ నామధేయా..... శ్రీమతః/శ్రీమత్యాః... గోత్రస్య/ గోత్రాయాః.. నామధేయస్య/ నామధేయాయాః మమ, క్షేమ స్థైర్య విజయ అభయ ఆయు రారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థ కామ మోక్షచతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, గాఢబద్ధకర్మపాశ నివృత్తిద్వారా సమస్తపాపక్షయార్థం, మనో వాక్కాయకర్మభిః జ్ఞానాజ్ఞానకృత సర్వదోష నివృత్త్యర్థం, విశాలాక్షీ అన్నపూర్ణాసమేత శ్రీకాశీవిశ్వేశ్వర దేవతాప్రీత్యర్థం మహా మణికర్ణికా/ భాగీరథీ స్నాన మహం కరిష్యే ॥

గంగే ! మాం పాహి !!

రచయితనైనా కాశీయాత్ర అనుభవము :-

నేను 1984 నుండి 2018 వరకు నేను ఇంట్లో గురువుల సహకారంతో, దేవతానుగ్రహముతోను నా పూర్వజన్మ సుక్రముతోను నిత్యము తెల్లవారుజామున 3 గం. నుండి ఉదయం 10 గం. ల వరకు అలాగే సాయంత్రం ఒక రెండు గంటలు పూజా మందిరంలో ధ్యానంలో ఉండేవాడిని. సంవత్సరానికి ఒకసారి చిత్తూరు దగ్గర ఘటికాచలం (షోలింగర్) లోని యోగ

నృసింహ, యోగాంజనేయ, లక్ష్మీ అమ్మవార్లకు ఒక మండలం ధ్యానము (రోజూ 17 గంటలు కాలం చేసేవాడను), అలాగే ప్రతి సంవత్సరము 1984 నుండి ప్రతి సంవత్సరం శ్రీశైలంలో 12 రోజుల కాలము ధ్యానంలో ఉండేవాడిని. నాకు నా ఈ దైవసాధనలో కల్గిన అనేక దైవ అనుగ్రహాలను గూర్చి ఈ పుస్తకంలో మొదట్లో చెప్పడం జరిగింది.

నేను రిటైర్ కాకముందు 2 దఫాలు కాశీవెళ్లి 12 రోజులు వంతున ధ్యానంలో గడిపాను. రిటైర్ అయిన తర్వాత కాశీలో 2 నెలలపాటు ధ్యానము చేసే భాగ్యము కల్గినది. గంగలో 2 పూటలా సమంత్రక దేవతాస్నానము గంటకుపైగా చేసేవాడను. పితృదేవతలు 50 మందికి పైగా తర్పణాలిచ్చాను. నేను కాశీకి మొట్టమొదటి సారి పోయే 10 రోజులముందు, రోజూ నా సంబంధీకులైన పితృదేవతలు దర్శనమీయసాగారు. ఎల్లుండి కాశీ వెళతాననంగ, స్వప్నంలో ఒకేసారి 3 దఫాలుగా కాశీ విశ్వేశ్వరలింగము అద్భుతంగా దర్శనమిచ్చినది. అలాగే ట్రైన్‌లో నిద్రించినపుడు శివుడు, గణపతి, సుబ్రహ్మణ్యులు క్రిందకూర్చొని అర్ఘ్యాలు తర్పణాలిస్తూ, నన్ను కూడ ఇవ్వమని నాతో చెప్పగ నేను ఇస్తానని చెప్పడం జరిగింది. కాశీలో నిత్యము ఉదయం 7 గం. నుండి రాత్రి 7 గంటల వరకు ధ్యానము, స్నానము, దర్శనమనే మూడు పవిత్ర కార్యాలు నేనున్న 60 రోజులు నాచే స్వామి చేయించాడు.

నేను హిందీలో 50 అద్భుత వివిధ దేవతా మంత్రాలు ప్రింట్ చేసి (1000) వాటిని కాశీలో ఉత్తర భారతీయులకు పంచడమైనది. అలాగే తెలుగులో కూడ ప్రింట్ చేసి తెలుగు వాళ్లకు పంచడం జరిగింది. కాశీలో నేనొక్కడినే ఉండటం, మరియు అక్కడకు పోవడము కూడ ఒక్కడినే పోయాను.వసతికోసం చాలా ఇబ్బంది పడ్డ స్థితినాదని చెప్పక చెప్పదు.చివరిసారి 60రోజులుకాశీలో అద్భుతధ్యానంతో గడపడం నాకు మర్చిపోలేని అనుభవం.

అలాగే నేను తిరుమలలో పైన కూడ 30రోజులు అక్కడే ఉండి ధ్యానంలో గడిపాను. నాజన్మ ధన్యమయిందని భావిస్తున్నాను. నాలాగే భక్తులైన మీరందరు కాశీ విశ్వేశ్వరుని దర్శించి తరించెదరుగాక. కాశీకి పోకముందు అనగా నెల ముందు చిత్తూరు దగ్గరలో ఉన్న షోలింగర్ (ఘటికాచలం) పోయి అక్కడ 48 రోజులు రోజూ 17 గం.ధ్యానంతో గడిపాను.

మంగళాచరణమ్

గణేశం నత్వాహం సకల జనీనం భక్తవరదామ్
గిరాం దేవీం వన్దే నిఖిల నిగమాదానిరతామ్
రమానాథం లక్ష్మింవిమలమతిదౌ భూరిసుఖదౌ
నమామ్యాద్యౌ దేవౌ సుగుణరమణీయౌ పరశివౌ

దయానిధిం ధర్మధరం పరేశం భజే రమానాథమనంతరూపమ్
విశ్వైకవన్ద్యం విమలాన్తరంగం రఘూన్వినాశహేతమ్

శ్రీకాలభైరవం సద్యో నమామి పరమేశ్వరమ్ ।
యదాజ్ఞాంచ వినా కో పి క్షణం కాశ్యాం న సంవసేత్ ॥

నమస్తే అస్తు భగవన్ విశేశ్వరాయ మహాదేవాయ
త్ర్యంబకాయ త్రిపురాంతకాయ త్రికాగ్నికాలాయ
కాలాగ్ని రుద్రాయ నీల కంఠాయ మృత్యుం జయాయ
సర్వేశ్వరాయ సదాశివాయ శ్రీమన్మహాదేవాయ నమః

విశ్వేశం మాధవం ఢుంఢిం దండపాణించభైరవం
వందే కాశీం గుహాం గంగాం భవానీం మణికర్ణికామ్

కర్పూరగౌరం కరుణావతారం సంసార సారం భుజంగేంద్రహారం
సదా వసంతం హృదయారవిందే భవంభవానీ సహితం నమామి


కాశీపుర నివాసాయ కామితార్థ ప్రదాయినే
విశాలాక్షి సమేతాయ విశ్వనాథాయ మంగళం
మంగళం భగవాన్ శంభో మంగళం వృషభధ్వజ
మంగళం పార్వతీనాథ మంగళం భక్తవత్సల

శ్రీ విశాలాక్షి అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరార్పణమస్తు

పరమశివుని చిత్రమయ అంగయాత్ర


విశ్వేశం మాధవం ఢుంఢిం దండపాణించభైరవం ।
వందే కాశీం గుహాం గంగాం భవానీం మణికర్ణికాం॥
కాశీనామ సుధాపానం యోకుర్వంతి నిరంతరం।
తేషాం వర్త్యభవత్యేవ సుధాభావ సుధామయం ॥

చిత్రమయ అంగయాత్రా



కేశముల నుండి కంఠము వరకు ఓంకార ఖండము, అటునుండి జఠరం వరకు విశ్వేశ్వర ఖండము, అటునుండి కిందికి కేదారఖండము.

కేశముల నుండి కంఠము వరకు ఓంకార ఖండము, అటునుండి జఠరం వరకు విశ్వేశ్వర ఖండము, అటునుండి కిందికి కేదారఖండము.


అఘోరీలు - అఘోరీ సాధన - అఘోరీల ఆచార వ్యవహారాలు

పరమశివుని ఆరాధనలో ఘోరమైన, కఠినమైన, వ్యతిరిక్తమైన, జిగుప్సాకరమైన పద్ధతుల ద్వారా పూజ, జప, ధ్యానాదులను, అఘోరీలు నిరంతరము సాధన చేస్తుంటారు. అఘోరీలకు అత్యంత ప్రియమైన ఇష్టమైన ప్రదేశాలు మూడు అవి

1) కుంభమేళా ప్రదేశాలు మరియు గంగానది 2) శైవ అఘోర క్షేత్రాలు

3) స్మశానాలు. వీరు శివుడిని కాలభైరవుని కాళికామాతను వారి అంశాలను క్షుద్రక్రియారీతిన ఆరాదిస్తూ కఠినమైన జిగుప్సాకరమైన పద్ధతుల ద్వారా గృహంలోను స్మశానములోను ఉపాసనను చేస్తూ క్షుద్రమంత్రాలతో (కాళీ, కాలభైరవ, శివ, వీరభద్ర మొ॥ నవి) దేవతలను ప్రసన్నం చేసుకొని వారి అనుగ్రహము ద్వారా అనేక తాంత్రిక క్రియలను లోకంలో చేస్తుంటారు.

వీరికి మరణించిన శవమాంస భక్షణము, అలాగే శవము పుర్రెలోని మెదడును ఆరగించుట వీరికి వెన్నతో పెట్టిన విద్య. వీరు తాము చేసేటువంటి ఆచరించేటటువంటి శాక్తేయ ఉపాసనలో అనంతభక్తి, కఠోర నియమాచరణ , అపరిశుభ్రత కలిగి ఉంటారు. అలాగే అనంత భక్తితో, శ్రద్ధతో తాము చేస్తున్న సాధనలతోటీ చేతబడులు, చెడుక్రియలు చేస్తారు. వీరికి నివాసము స్మశానము, శైవక్షేత్రాలు. శవమాంస భక్షణం వీరికి వెన్నతో పెట్టిన విద్య. ఎదురుగ ఉన్న మనలాంటి వారికి వారు వారికున్న తాంత్రిక శక్తితో మాంసపు భాగాలను మన చేతిలో పెడితే అవి స్వీట్స్‌గా మారిపోతాయంటే ఆశ్చర్యం గాదు. వీరి శవమాంసం లేక మాంసాన్ని, మద్యాన్ని త్రాగి సాధనలో దేవతలను ఆరాదిస్తారు. వీరి సాధనలోని ఒక భాగము స్త్రీ శవముతో సంభోగిస్తూ సాధన చేసే ప్రక్రియ ఒకటి అంటే ఆశ్చర్యం కల్గుతుంది. వీరు వ్యభిచరించేందుకు అనువైన శవాన్ని ఎన్నుకొని సాధన చేస్తారు. అలాగే సాధనలో భాగంగా స్త్రీ అఘోరాలతో కామకేళీ విలాసాన్నిన ప్రదర్శిస్తూ చేస్తారు. అఘోరీలు శవము పుర్రెలోని మెదడును తింటూ సాధన చేసే ప్రక్రియ జిగుప్సాకరముగా ఉంటుంది. శవభస్మాన్ని వంటి నిండ పూసుకొని సాధన చేస్తారు. మానవులు వేటినైతే నిరంతరము అసహ్యించుకుంటారో వాటినే అఘోరీలు తమ సాధనకు సాధనాలుగా ఉపయోగిస్తారు. అనారోగ్యాల బారినపడకుండ ఉండడానికి, దోమలు మరియు ఇతర క్రిమి కీటకాదులు నుండి రక్షణ పొందడానికి వంటినిండా మందంగా




శవభస్మాన్ని పూసుకుంటారు. అఘోరాలు శ్మశానాలను తల్లిగా భావిస్తారు. పూర్తిగా వీరు నాన్‌వెజిటేరియన్స్. వీరు శవాలను తింటారు. అలాగే యూరిన్‌ను త్రాగుతారట. రుద్రుడు పాటించే పద్ధతులను అఘోరీలు పాటిస్తారు. వీరికి అనేకమైన తాంత్రిక శక్తులుంటాయి. కామరూపవిద్య, పరకాయప్రవేశం మొదలగునవి. వీరు శవాలను తిన్నా రోగాలు రావట. అఘోరీలు అందరి మనుషులను ఒకే విధంగా భావిస్తారు. అఘోరీలుగ మారాలంటే వారు తమ కుటుంబాలను వదిలివేస్తారు. వీరి అంతిమలక్ష్యం శివైక్యము లేక మోక్షమని చెబుతారు.

వీరు నిరంతరము దిగంబరంగా ఉంటారు. కొంతమంది జనపనార గోచీని గోచీగా ధరిస్తారు. వీరు భోజనాన్ని, పానీయాన్ని మనిషి పుర్రెల్లో ఉంచి తీసుకుంటారు. ఆ పుర్రెలోనే కుక్కలకు ఆహారాన్ని పెడతారు. వీరు స్మశానంలో రాత్రిళ్ళు ధ్యానాదులు, సాధనలు చేస్తారు. వీరు స్మశానాలలో ఘోరాతి ఘోరమైన మంత్ర భీజాక్షరాలను, పదాలను, అశ్లీలపదాలను ఉచ్ఛరిస్తూ సాధన చేస్తారు. వీరు తమ చేతికర్రగా మనిషి శవము తొడ ఎముకను ఉపయోగిస్తారు. వీరు తమ సాధనలకు ప్రోత్సాహకంగా గంజాయిని, మాదకద్రవ్యాలను, మద్యాన్ని తీసుకొని ఆనందం మత్తును పొందుతారు. వీరిచర్యలు జిగుప్సాకరంగాను, అసహ్యాకరంగాను. భయం గొల్పే విధంగాను ఉంటాయి. వీరు శవాలను ప్రేమిస్తారు. మనిషి పుర్రెలను మెడలో దండగా ధరిస్తారు. వీరు తమ చర్యలద్వారా శివ శక్తులను, కాళీశక్తులను ప్రీతినొందింపజేశారు. వీరు తమ చర్యలలో శుభ్రత, అపరిశుభ్రత, పవిత్రత, అపవిత్రత రెండూ కలగలిపి ఉ ంటాయి. వీటి మధ్య సమన్వయం సాధిస్తూ ఉంటారు. పరిపూర్ణ అఘోరీగా మారాలంటే కఠోర నియమాలతో 14 సంవత్సరాలు సాధన చేయాల్సిఉ ంటుందట. పంచతత్వాల పద్ధతులను ఆచరిస్తే తొందరగ అఘోరీలుగ మారతారట. ఆకలిని జయించే శక్తి సాధన ద్వారా వీరికి ఉంటుంది. సమాజము పై అఘోరీలకు అనాశక్తి ఉంటుంది. కాశీలో అఘోర సిద్ధాశ్రమం ఉన్నది. అఘోరీలు తమ సాధనలో భాగంగానే స్త్రీ పురుషులు సెక్స్‌లో పాల్గొంటారు తప్ప కామం కోరికలతో సెక్స్ చేయరు. ఈ అఘోరీలను టిబెట్‌లో కాపాలికలని, చత్తీస్‌ఘట్‌లో కిరాతకులని అంటారు. వీరిలో గురూపదేశం పొందేవారు సన్యాసకులుగా ఉండరు. శవాలమీద కూర్చొని మంత్ర సాధనమ అఘోరీలు చేస్తారు. నగ్నంగా ఉండే స్థితివల్ల వీరికి ఏ వస్తువుపై ధ్యాస ఉండదు. దైవము మీద తప్ప. అఘోరీలలో విమలానంద అఘోర సుప్రసిద్ధుడు.

అఘోరీలకు మానవాతీత క్షుద్ర శక్తులుంటాయి. వీరు తమ కఠోర సాధనల ద్వారా పరమశివుని చేరవచ్చని భావిస్తారు. వీరి చిహ్నాము మనిషి పుర్రె. పుర్రె వీరి భిక్షుక పాత్ర. అఘోరీలకు జ్ఞానసముపార్జనలో పైన పేర్కొన్న చర్యలన్నీ ఒక భాగము. జీవితపర్యంతము వీరు జుట్టును పెంచుతూనే ఉంటారు. కత్తిరించరు. వీరు తమ చర్యలద్వారా చాలా ప్రశాంతంగా కన్పిస్తారు. ఈ అఘోరీల సంస్కృతి ఒక్క భారతదేశంలోనే ఉన్నది. వీరు పగటిపూట కుంభమేళాలోను, ఉత్తరభారతంలోని కొన్ని శివ, శక్తి ఆలయాల్లో హిమాలయాల్లోను కన్పిస్తారు.

అఘోరీలందరు అఘోర శాస్త్రాన్ని అనుసరించి తమ నియమాలను పాటిస్తారు. దేవతా అనుష్టాన ఆచారాలు 4 రకాలు అవి.

1) దక్షిణాచారము 2) వామాచారము 3)కౌలవము (దురాచార స్వభావము కలది) 4) చివరిది అఘోరము (పరమ నీచమైనది). శివుని, శైవశక్తులతోను కాళీశక్తులతోను తప్ప ఏదైవంతో సంబంధాన్ని వీరు కోరుకోరు. దేని మీద ద్యాస ఉండక, ఒక్క దైవము మీదనే ద్యాస ఉంటుంది. వీరికి. వీరు ఎక్కువగా హిమాలయ సానువుల్లో కన్పిస్తారు. ఎందుకంటే హిమాలయాలు శివ శక్తులకు కేంద్రాలు కాబట్టి అక్కడ నివసిస్తారు.

వీరు నదుల్లో స్నానం చేసేటపుడు, హిమాలయాల్లో ఉన్నపుడు, సామూహికంగా కుంభమేళకు వచ్చినపుడు వీరు నగ్నంగా ఉంటారు. మిగతా సమయాల్లో వీరు బట్టలు ధరించి ఉంటారు. ఈ అఘోరీలలో అనేక పేర్లు ఉన్నవి. అలాగే మార్గాలు ఉన్నవి. కాని వీరందరి లక్ష్యము పరమాత్మను చేరడమే. బెంగాల్‌లోని అడవుల్లో, గుజరాత్‌లోని ఎడారుల్లో ఎక్కువమంది అఘోరాలున్నారు. వీరు కాళీమాత సేవకులుగ భావిస్తారు. క్షుద్రపూజలతో సహవాసము, ప్రయోగాలు చేయడంలో వీరు సుప్రసిద్ధులు. ఇటీవల తమిళనాడులో తల్లిశవంపై కూర్చొని సాధన చేయడం మనం చేసిందే.

హిమాలయాల్లోని స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారము వీరి ఆరోగ్యానికి కారణము. అఘోరీలలో కొంతమంది 100 లేక 150 లేక 200లేక 250 లేక 300 సంవత్సరాలు బ్రతుకుతారు. వీరికి తమ శ్వాసమీద పూర్తి నియంత్రణ ఉంటుంది. వీరు తమ శ్వాసను అతి తక్కువగ తీసుకోవడంవల్ల ఎక్కువకాలం జీవిస్తారు. యోగ శాస్త్ర నియమాలన్నీ దాదాపు వీరు పాటిస్తారు. వీరు పరమశివుని అఘోర స్వరూపంగ భావించి కొలుస్తారు. వీరిని అసహ్యించుకోవడమనేది ఒక అజ్ఞానమనే చెప్పవచ్చు. అఘోరీల గొప్పతనము

యోగులకు మరియు తమిళ సినీయాక్టరు రజనీకాంత్ లాంటి వారికి కొందమందికి మాత్రము తెలుసు. కర్నాటకలోని ధర్మస్థలికి వీరు అప్పుడప్పుడూ వచ్చిపోతుంటారు. వీరు చేసే స్మశాన సాధనలవల్ల, మంత్ర అనుష్టానం వల్ల వీరి శరీరంపై ఉన్న ఆరా అనేక రెట్లు ద్విగుణీకృతమై ఉంటుంది. వీరిలో నాగ సాధువులు, కాళ సాధువులు, అఘోరీలు అనే రకాలుగా ఉంటారు. అఘోరీలు కన్పిస్తే వారికి సాష్టాంగనమస్కారం చేయాలని చెబుతారు. వారికి ఫలమో పండో ఇచ్చి తృప్తిపరచాలి. చాలామంది అఘోరీలు ఈ వ్యాసంలో చెప్పినట్లు అన్నీ తీవ్రమైన జిగుప్సాకరమైన సాధనలు చేయకుండా, స్మశానాల్లో ఉండి, లేక తమ స్థావరాల్లో ఉండి ఉపాసకులలాగే ధ్యానంలో ఉంటారు. శివుని దక్షిణముఖ అఘోరముఖ స్వరూపమే అఘోరీలు. చాలామంది స్మశానాల్లో ధ్యానాల్లో మునిగి ఉంటారు. వీరిలో చాలామంది శవభస్మాన్ని ధరిస్తారు. స్మశానాల్లో చేసే సాధన చాలా గుప్తంగ ఉంటుంది. వీరి పూజలు, హోమాదులు చేస్తారు.

అఘోరీలు ఎక్కువగా గుప్త కాశీలోని కాళీమాత ఆలయం, కపిలేశ్వర ఆలయం, కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, పశ్చిమ బెంగాలులని తారా పీఠాలయం, కలకత్తాలోని కాళీమందిరం, ఖాట్మండ్‌లోని శివాలయంలో ఉంటారు. పురుష అఘోరాలే గాకుండ మహిళలు కూడ అఘోరీలుగ మారిన సంఘటనలు ఉన్నాయట. వీరు తమ జుట్టును జడలు కట్టేట్లు చేసి వేలాడ తీస్తారు. నగ్నంగా ఉన్నా క్రింద ఆచ్ఛాదనముంటుంది. వీరు ఉత్తరభారతదేశంలో ఉన్నారు. స్త్రీలు అఘోరాలుగా మారాలంటే స్త్రీలు ముందుగా 6 సంవత్సరాలు కఠోరమైన బ్రహ్మచర్యంపాటించాలి. వీరు అఘోరీలుగా మారినపుడు తమ రక్తసంబంధీకులకు తర్పణమిస్తారు. నిత్యము శివ మరియు శక్త్యార్చన చేస్తారు. సాయంత్రం దత్తాత్రేయ పూజల నాచరిస్తారు. వీరు దత్తాత్రేయ స్వామి తల్లిగారైన సతీఅనసూయను ఆరాధిస్తారు. స్త్రీ అఘోరీలు మరణిస్తే శవమును బంధువులకు అప్పగించరు. శవాన్ని నదిలో నిమజ్జనం చేస్తారు. వీరు శవాలను అసహ్యించుకోరు. ప్రేమిస్తారు. వీరు పగటిపూట ఎక్కువగా కన్పించరు. రాత్రిపూట స్మశానంలో ఎక్కువగా ధ్యానంలో గడుపుతారు. వీరు ఆశ్రమాల్లో కూడ నివసిస్తారు. వీరు భైరవ తంత్ర సాధనలో తనమునకలై ఉంటారు. రహస్యమైన, చిత్రమైన, జిగుప్స కల్గించే పద్ధతులను వీరు ఆచరిస్తారు. అద్వైతమత సిద్ధాంతాన్ని వీరు గంగానదీ పరీవాహక తీరాలలో నివసిస్తుంటారు. ఇతడు 150 నమ్ముతారు. కినారా అనే అతను అఘోరాలకు ఆద్యుడు. సంవత్సరాలు బ్రతికాడని చెబుతారు.

వీరు రొట్టెలను తిన్నా, ఆరొట్టెలను చితిమంటల్లో కాల్చి తింటారట. రోజులో అనేక సార్లు గంజాయి సేవిస్తారట. వీరు ఎటువంటి పరిస్థితుల్లోను తోటి ప్రజలకు ఎటువంటి హాని చేయరు. అహం బ్రహ్మాస్మి అనే స్థితిని స్థిరంగా కల్గి ఉంటారు. నిత్యము లౌకిక విషయ వాసనలను తమను దరిచేరనీయరు. ప్రశాంతస్థితిలో శివుని ధ్యానిస్తూ ఆ మత్తులో మునిగి తేలుతుంటారు.

అఘోరాలు తమ ఎడమ చేయని అఘోరాశక్తిగను, అలాగే కుడి చేయిని యోగశక్తిగ భావించి సాధన చేస్తారట. రాత్రిళ్లు నిరంతరము ధ్యాన,తపో, ప్రార్థన, హోమాదులను చేస్తారు. వీరిని ఎవరైనా " మనుషుల శవాలను ఎందుకు తింటారు మీరు అని అడిగితే" వారు అడిగినవారితో " మీరు జంతు కళేబరాలను చేప కళేబరాలను, పక్షుల కళేబరాలను తినడము లేదా" అని సమాధానము చెబుతారట. ఇది ఒక పచ్చి నిజమేననిపిస్తుంది. వీరు ఎవరినీ భిక్ష అడగరు, భిక్ష కోసము ఎదురుచూడరు. వీరి పురుషాంగము అత్యంత శక్తివంతంగా ఉంటుంది. వీరు తమ పురుషాంగంతో 35 కిలోల రాళ్లను కూడ ఎత్తుతారు. ఎవరెస్టు శిఖరమునెక్కిన టెన్సింగ్ హిల్లరి పడవను నీటిలో కదలకుండా ఒక అఘోరీ (కాశీలో జరిగినది ఇది) 5 నిమిషాలపాటు తన పురుషాంగముతో ఆపుచేశాడట. వీరు చేసే కఠోర సాధనవల్ల ఈ శక్తి వస్తుంది. వీరి వల్ల ఎవ్వరికీ ప్రమాదమనేది ఉండదనే గొప్ప లక్షణము వీరి సొంతము. కాశీలో హరిశ్చంద్రఘాట్, మణికర్ణికాఘాట్ లలో రాత్రిళ్లు సాధన చేస్తుంటారు. వీరు తల్లక్రిందులుగా ఉండా ధ్యానాదులు చేస్తారు. వేయి సంవత్సరాలకు పూర్వము ఈ అఘోరా సంస్కృతి మొదలైందని చెబుతారు. మత్తు పదార్థాలను తీసుకోవడం ద్వారా నిరంతరము సాధనలో మునిగి ఉంటారు. ఇది ఒక యోగ సాధన ద్వారా సదాశివుని చేరుతారు. ఈ అఘోరీలు వీరికి మొట్టమొదటి గురువు దత్తాత్రేయునిగి అఘోరీలు చెబుతారు. కినారా అఘోరా మొట్టమొదటి గురువని కూడ చెబుతూ, ఈయన దైవాంశ సంభూతుడని చెబుతారు. కినారా అఘోరా సమాధి వారణాసిలో ఉన్నది. అఘోరాలు శ్మశానాన్ని సత్యమైనదిగా భావిస్తారు.

మరణించే వరకున్న కాలాన్ని మాయగా భావిస్తారు. అన్ని రకాల అరిషడ్వర్గాలకు కారణం బయట ప్రపంచమని భావించి, సత్యమైన అరిషడ్వర్గాలకు అతీతమైన ప్రాంతమే స్వశానమని, అఘోరీలు భావిస్తారు. సాధారణ జనాలు అన్ని కోర్కెలకు బానిసలవుతారు. అఘోరీలు ఇందుకు పూర్తి భిన్నమైనవారు. వీరు మనస్సును, ఆకలిని కంట్రోల్‌లోఉంచుకుంటారు. ఆస్తులు, హెంతస్తులు, బంధాలతో వీరికి సంబంధమే ఉండదు. మనస్సు ను ప్రశాంతంగ పూర్తి నియంత్రణలో ఉంటుంది.

అఘోరీలు గంజాయిని, మత్తుపదార్థాలను శివప్రసాదంగ భావిస్తారు. వీరు సనాతన ధర్మానికి తీవ్రవాదులని భావిస్తారు. వీరు తమ మనస్సును కున్న మాయను తొలగించుకొనే సాధనలు చేస్తూ మనిషిలోని వైరాగ్యం, శివుని, కాళీమాతపై అచంచల భక్తి వీరిని అఘోరీలుగామారుస్తాయట. సృష్టిలోని సమస్త నిర్జీవ,జీవ వస్తువులు శివునినుండి ఉద్భవించాయని చెబుతారు. ఇప్పుడున్నకొంతమంది అఘోరాలు,నాగసాధువులు రాజకీయ నాయులతో సంబంధాలు పెట్టుకొని వీరి సంస్కృతికి కీడు చేస్తున్నారు. వీరిలో చాలామంది తమ మనస్సును, బుద్ధిని,చిత్తమును, జ్ఞానము, అహంకారాన్ని ఆత్మను అనగా సర్వస్వమును పరమశివునకు, కాళీమాతకు, దత్తాత్రేయునికి, కాలభైరవునకు నివేదన చేసి పరమ సూన్యస్థితిని కలిగి స్తబ్దస్థితితో ఉండి, శివునిలో ఐక్యమై ఒకే ఒక ధ్యానస్థితిలో నిరంతరము ఉంటారు. అఘోరాలు చాలామంది వస్త్రధారుణతో ఉంటారు. నాగసాధువులు మాత్రము దిగంబరంగా ఉంటారు. కుంభమేళా సమయంలో వేలమంది నాగసాధువులు ఒక ప్రవాహంతో హరిద్వారా కు వచ్చి గంగానదిలో స్నానం చేస్తారు. వీరు తమ పాదములను గంగలో పెట్టిన వెంటనే గంగామాత సంతోషించి పునీతమవుతుందట.

అఘోరీలు శివుని భౌతికరూప వేషధారణను అనుకరిస్తారు. ఆచార వ్యహహారాలు కూడ అలాగే ఉంటాయి. ఈ అనుకరణలు, అలవాట్లవల్ల వీరికి జ్ఞానోదయము కలుగుతుందని భావిస్తారు. వీరు అతీంద్రియులై ఉంటారు. వీరు శివుని చేరడానికి జుగుప్సాకరమైన కఠినమైన పద్ధతుల ద్వారా వామాచార విధానాన్ని అవలంబించడం ద్వారా శివుని చేరవచ్చుని ప్రఘాడంగ నమ్ముతారు. సంవత్సరాల కొద్దీ వీరు గోళ్లను పొడవుగా పెంచుతారు. అలాగే వెంట్రుకలు పెరిగి జడలు జడలుగా అల్లుకపోయి ఉంటాయి. నాగ సాధువులకు అఘోరాలకు సంబంధంమే లేదు. నాగసాధువులు కొన్ని రోజులు ఆహారం లేకుండ ఉండగలరు. నాగసాధువులు విడి రోజుల్లో కన్పించరు. హిమాలయ సానువుల్లో నివసిస్తారట. కుంభమేళకు వచ్చిన వేలాది నాగసాధువులు స్నానానంతరం వెళ్లిపోయేటపుడు ఒక కిలోమీటరు వరకు పోవడం కన్పిస్తారు. ఆ తర్వాత ఎవ్వరికీ కన్పించరు.

అఘోరీలకు సంబంధించి తీర్పు (నాగసాధువులు కూడ)

1) అఘోరీలు నాగసాధువులు ఎప్పుడూ ఎక్కడా ఎవ్వరికీ అపకారము చేయరు. చేయ తలపరు.

2) వీరు జీవహింస ఏమాత్రము ఎన్నటికి ఎవ్వరికీ చేయరు. చేయ సంకల్పించరు.

3) వీరు మాంసము శవముల నుండి సేకరించి తన్నమా, అది సాధనలో భాగంగా ఎప్పుడో ఒకసారి తినుట జరుగుతుంది. అదీ వీరు బ్రతికున్న మనిషిని హింసించి చంపి తినుటలేదు. కావున హింస అనే ప్రశక్తేరాదు. ఇలా సాధనతో, సాధనలో భాగంగా మంత్రోచ్ఛాటన ద్వారా ఆధ్యాత్మిక తృప్తిని పొందుతారు. జన్మ రాహిత్యానికి ఈ ఈ సాధన కారణము అవుతుంది.

4) వీరు చీకటిని, శ్మశానాన్ని శ్మశాన బూడిదను, ఎముకలను, శవాలను ప్రేమిస్తారు, అభిమానిస్తారు. విడిగా శవాలను వీరు భక్షించరు. తద్వారా భయము అనే ఊహ వీరికుండదు. తద్వార సాధనలో అత్యున్నత దశకు చేరతారు. దొంగల భయముండదు, జంతువుల భయము, భూత పిశాచాల భయము అసలుండదు. వీటితో వీరు సహజీవనము చేస్తారు. ఒంటరి తనము వీరికి ఆనందాన్నిస్తుంది.

1)సాధారణ సామాన్య జనులు తమ స్వార్థం కోసము ఎంతహాని చేయడానికైనా వెనుదీయరు అధర్మ పద్ధతిన చరింతురు.

2)వీరిలో ఎక్కువమంది జీవహింస చేసేవారు. ఎక్కువమంది జీవులను మారకము చేయుట ద్వారా మాంసాన్ని ఆనందంగ భుజిస్తారు. పాపక్రియలో భాగస్వామ్యులవు తున్నారు.

3)జనులు జంతువులను కోసి హింసించుటద్వారా లభించిన జంతు శవాల, చావల శవాల మాంసాన్ని ఆనందంగా భుజించి, పై పాపము అనే హింసలో తాము భాగస్వామ్యులు అయ్యి తృప్తి ఆనందము పొందుతున్నారు. భౌతికానందానికి జీవహింస చేసే అధికారము వీరికి భగవంతుడు ఇవ్వలేదగదా ! మరుజన్మకు ఇది కారణమవుతున్నది.

4) సాధారణ జనులకు అనేక రకాల భయాలతో అనుదినము జీవన్మరణ సమస్యలతో నిత్యము దైనందిన కార్యాలను ప్రారంభించి మరియు ముగిస్తారు. చీకటి అంటే అమితభయము., చీకటి ఉంటే వీరి మనస్సును భూతప్రేత బాధలు చుట్టుముట్టుతాయి. ప్రయాణాల్లో ఏమి జరుగుతుందో తెలీక మదనపడతారు. శవము అన్నాభయమే. శ్మశానమన్నా భయమే. క్రూరజంతువులన్నా భయమే. అగ్ని, అన్నా భయంతో దూరంగ ఉంటారు. ఒంటరి తనము చాలా కష్టంగా వీరికి తోస్తుంది.

5) వీరు ఆకలిని పూర్తిగ జయిస్తారు. దొరికితే రోజు తింటారు. దొరక్కపోతే 10 లేక 15 రోజులకో ఏదో ఒకటితింటారు.

6) వీరు ఉదయం 6గం.ల నుండి మరలా ఉదయం తెల్లవారుజాము 5గం.59 ని.వరకు శివ,కాళీ, భైరవీ, దత్తాత్రేయం, కాలభైరవ దేవతల మహామంత్రాల స్మరణ లేక ధ్యానంతో గడుపుతారు. ఈ ధ్యానంతో మౌనంగా నిరంతరము ఉంటారు.

7) వీరు కోర్కెల తిరస్కరణకు సంకేతంగా చితాబస్మమును నిరంతరము శరీరానికి పూసుకొని శివస్మరణముతో గడుపుతారు. వీరు దేహస్నానము ఎప్పుడో ఒకప్పుడు చేస్తారు. నిరంతరము ఆత్మాస్నానము లేక భగవన్నామంతో అంతర్ స్నానము మరియు శుద్ధిని కల్గి ఉంటారు.

8) వీరికి శివసాయుజ్య స్మృతి, కైవల్య స్మృతి, శివస్మృతి సుస్పష్టంగా ఉంటుం ది. ఈ స్మృతిలో వీరు బ్రహ్మానందం లో మునిగి ఉంటారు.

5) సాధారణ ప్రజలు 3 పూటలా తింటారు. మగరు వ్యాధిగ్రస్తులైతే 5 పూటలా తింటారు. డబ్బు ఉంటే మహారాజులా భోంచేస్తూ భోంచేసే పళ్లెంలో ఒక మనిషి తినేంత మిగిలించి ఆనందపడతారు. నోటి చాపల్యంతో 24 గంటలూ ఏదో ఒకటి తినేందుకు ప్రయత్నిస్తారు.

6) వీరు 24 గంటలూ శరీర పోషణకు పుత్రపౌత్రాభివృద్ధికి, ధర్మపత్నిని సంతోషపెట్టడానికి, తోటి వారిని సంతోషపెట్టి తమ ధర్మాన్ని, భోగాన్ని ఎప్పుడూ ప్రదర్శిస్తూ ఉంటారు. నోటచాపల్యంతో భగవన్నామంగాక లౌకిక సంభాషణతో కాలం గడుపుతారు.

7) వీరు 2 పూటలా పశుస్నానము చేస్తారు. చేసిన వెంటనే భగవత్పూజ, ధ్యానాలను బహుకొద్దిమంది చేస్తారు. అదీ చేసినా అరకొరగా చేస్తారు. శరీర సౌందర్య సాధనాలను, సెంట్లను, పౌడర్లను వాడి, తమ శరీర సౌందర్యానికి, దర్పాన్ని చూచి మురిసిపోతారు. వీరిలో సాధకులలో అఘోరాలులాగా నిరంతరము భగవన్నామం ధ్యానించే వారు 100కి ఒక్కరుమాత్రమే ఉంటారు.

8)వీరిలో ఇది మచ్చుకైనా కానరాదు. బ్రాహ్మణులలో కొంత మందికి విషయపరిజ్ఞానము ఉన్నా ఆచరణలో 100కి 99 మంది ఆహార విహారాదుల మైకంలో మునిగి తేలుతు నిరంతరము భగవన్నామ స్మరణ చేయరు.

9) వీరు యోగలాలసులు. భోగాన్ని తృణప్రాయంగా చూస్తారు. భోగానికి ఆమడదూరముంటారు.

10) వీరికి అనారోగ్యము దరి చేరదు.

11) వీరు దేవతాంశలైన నదుల్లో ఎప్పుడూ స్నానం చేస్తుంటారు.

12) నాగసాధువులు, అఘోరాలు కుంభమేళాలు ఎక్కడ జరుగుతున్నా అక్కడకు హాజరై నదీస్నానాలతో తమ పాపాన్ని ప్రక్షాళనము చేసుకుంటారు.

13) వీరు కామాన్ని కామవాంఛను పూర్తిగ జయించి ఉంటారు. సాధనలో ఒక భాగంగా మాత్రమే అవసరమైనపుడు స్త్రీ తో సమంత్రపూర్వకంగా కామం చేస్తారు.

14) వీరు శివునితో, కాళీదేవతతో, ఎప్పుడూరమిస్తూ, కైవల్య, శాయుజ్య ప్రాప్తికి వేచి ఉంటారు.

15) వీరికి మంత్ర తంత్ర యంత్రాలతోను దైవంతోను నిరంతరము సంబంధం ఉంటుంది. ఈ సంబంధం తమ జన్మ జన్మల దుష్కర్మల నాశనానికి, తద్వారా కైలాసప్రాప్తి పొందడానికి మాత్రమే కల్గి ఉంటుంది.

9)వీరు భోగలాలసులు. యోగాన్ని ఆచరించడానికి గురువులు దొరకరు. శరీరము సహకరించదు.

10) వీరికి అనారోగ్యములు చీమల్లాగా చుట్టుముట్టి ఎప్పుడూ బాధిస్తాయి.

11) వీరికావకాశం ఎప్పుడోకాని రాదు. వచ్చినా పశుస్నానాన్ని అక్కడ చేస్తారు.

12) వీరిలో అతికొద్దిమందికి ఆ అవకాశమొస్తుంది. 100 మందిలో 5మందికి మాత్రం ఈ అవకాశము వస్తుంది.

13) వీరు నిరంతరము కామ వాంఛలతో రగిలిపోతుంటారు. భార్య ఉన్నా, భర్త ఉన్నా పరస్త్రీల పరపురుషులతో కామవాంఛా తృప్తి కావాలని ఆరాట పడుతుంటారు. ఈ విషయంలో వావి వరసలు, చిన్నపిల్లలు అనే స్మృతిని కలిగి ఉండరు.

14)ప్రపంచంలోని భౌతిక సుఖాలతో నిరంతరము మునిగి తేలుతూ ఇదే స్వర్గ వైకుంఠాలని భావిస్తారు. కైవల్యానికి ఆమడదూరంలో ఉంటారు.

15)వీరిలో బహుకొద్దిమందికి దైవ సంబంధ విషయాలతో సంబంధం ఉంటుంది. అదీకూడ శారీరక, మనోవాంఛలను తీర్చుకోవడానికి మాత్రమే దైవంతో సంబంధం పెట్టుకుంటారు.

16) వీరికి ప్రత్యేకంగా బంధువుల మీదగాని స్నేహితుల మీద గాని ప్రేమాభిమానాలుండవు వీరు సమదృష్టితో వుంటారు.

17) వీరు శివుణ్ణి, భైరవుని, దత్తాత్రేయుని, కాళీని పూజించినా ఇతర దేవతలను ద్వేషించరు.

18) వీరికి మనస్సు, బుద్ధి, చిత్తము, జ్ఞానము అన్నీ ఏకీకృతమై స్థిరమై ఒకే సమస్థితి కల్గి ఉంటాయి.

19) వీరు ఎప్పుడు కాశి, గంగానది, ఉజ్జయిని, కామాఖ్య, శ్రీశైలం హరిక్షేత్రం, ఏకవీరికా, గయ, కాశ్మీరం,కామరూపి, హిమాలయాల్లో, లేక అడవుల్లోని దేవతా స్వయంభూ స్థానాల్లో శివశక్తి స్వయంభూ స్థానాల్లో నిరంతరము ధ్యానాల్లో ఉంటారు.

20) వీరికి చిట్ట చివరి గమ్యస్థానము మోక్షము అదే కైవల్యము అదే కైలాసప్రాప్తి అదే జన్మ రాహిత్యం అవుతుంది. దాదాపు అందరికి కైలాస ప్రాప్తి కలుగుతుంది. ఏ ఒక్కరికో ఇద్దరికో తప్ప.


16) వీరు అందరిమీద (దైవము మీద తప్ప) అన్ని వస్తువులమీద, ప్రకృతిమీద ప్రేమ అభిమానాల ఉచ్చు,లో పడి కొట్టు మిట్టాడుతుంటారు. ఏ కొద్ది మందికో దైవం మీద భక్తి ఉంటుంది.


17)వీరిలో చాలామంది ఏకేశ్వరోపాసన అంటేనే తెలియదు. వీరిలో చాలా మంది శివుని పూజించే వారు విష్ణువుని పూజించరు, తలంచరు. కొంతమంది బహిరంగంగ ద్వేషిస్తూ పునర్జన్మ ఎతికి పట్టుకుంటారు.

18) సామాన్యజనులకు ఈ జ్ఞానేంద్రియాలు నిలకడలేని స్థితిలో కొట్టుమిట్టాడుతూ ఉంటారు. తద్వారా ప్రమాదాలను కొని తెచ్చుకుంటారు.

19)వీరికి ఈ అవకాశము అమావాస్యకో, పౌర్ణానికో అన్నట్టు లభిస్తుంది. లభించినా దానిని శాశ్వతంగా నిలుపుకునేందుకు ప్రయత్నించక, మరలా కుటుంబ వ్యవహారాల్లో మునిగి తేలుతుంటారు.

20)సాధారణ జనులలో ఏ వేయిమంది ఉపాసకులలో ఏ ఒక్కరికో ఆ అదృష్టం ప్రాప్తిస్తుంది. లక్షమందిలో ఒకరికి సాధ్యమవుతుంది.






మహాత్ములైన అఘోరీలు


భైరవానంద అఘోరి

శివుని అయిదు ముఖాలలో ఒకటి అఘోరము. ఈఘోర రుద్రుని ఉపాసించే వారు అఘోరీలు, అఘోర, అవధాన, అపిధాన అకారానికి వ్యతిరేకార్థము లేదు. ఘోర, పిధాన, విధాన శబ్దముల అర్థములే వాటికి కూడా. అయితే లోకంలో అఘోరీలంటే శ్మశానాలలో ఉంటూ మనుషుల శవాలను పీక్కుతినే వారు అనే అర్థం వ్యాపించింది. ఇటీవలి కాలంలో విమలానంద అఘోరీ శ్మశానతారాసిద్ధునిగా ప్రసిద్ధుడు. అలానే కీనారం అఘోరీ – కాళీమంత్ర సిద్ధునిగా బెలూచిస్థాన్‌లోని హింగుళాకారిని కాశీకి తెచ్చిన మహోపాసకునిగా ప్రఖ్యాతుడు.

ఢిల్లీ పాలించిన పృథ్వీరాజు కాలంనాటి ఒక అఘోరీ కథ యిది. పృథ్వీరాజ్ కనోజ్ ప్రభువు జయచంద్రుని కూతురు సంయుక్తను కృష్ణుడు రుక్మిణిని వలె ఎత్తుకొని తెచ్చి పెండ్లి చేసుకొన్నాడు. అప్పటి నుండి జయచంద్రుడు పగబట్టి ఉన్నాడు. మరొక వైపు మహమ్మద్ గోరీ ఢిల్లీ మీదికి దండెత్తి వచ్చాడు. పృథ్వీరాజుతో యుద్ధం చేసి ఓడిపోయి శరణువేడాడు. శరణాగత రక్షణము క్షత్రియ ధర్మము గనుక పృథ్వీరాజు గోరీని విడిచిపెట్టాడు. కొన్నాళ్ళ తర్వాత గోరీ మళ్ళీ సైన్యాలు సమకూర్చుకొని వచ్చి యుద్ధం చేసి మళ్ళీ ఓడిపోయి తిరిగి శరణువేడాడు. దయతలచి పృథ్వీరాజు గోరీని విడిచిపెట్టాడు. ఇలా అప్పుడప్పుడు జరుగుతూనే ఉన్నది. యుథధర్మస్వరూపాన్ని అర్థం చేసుకోలేని పృథ్వీరాజ్ అహంకారం వల్ల కాళ్ళపై బడిన గోరీని విడిచి పెడుతూనే ఉన్నాడు.

యమునాతీరంలోని ఒక శ్మశానం దగ్గర చిన్న కుటీరంలో భైరవానంద అఘోరీలనే గొప్ప సిద్ధపురుషుడున్నాడు. ఆయన వల్ల ఎందరికో ఉపకారాలు జరిగినవి. ఎందరో బాధలనో అతడు పొగొట్టాడు. అతడు సామాన్యంగా ఊళ్ళోకి రాడు. కృష్ణపక్ష చతుర్థశి, అమావాస్యలకు, కొన్ని ప్రత్యేక పర్వదినాలలో – కోట భైరవుని ఆలయానికి వచ్చి పూజించి వెళతాడు. పూర్వం భారత కాలం





నాడు ధర్మరాజు ఇంద్రప్రస్థపురంలో యౌవరాజ్య పరిపాలన మొదలు పెట్టినప్పుడు కోట నిర్మించబడింది. దీనికి రక్షణగా భీముడు భైరవుని ప్రతిష్ఠించాడు. ఆ భైరవభక్తుడు ఈ అఘోరీ.

చక్రవర్తి భైరవానందుని శిష్యుడు. అయితే ఈ యోగి – మహారాజు నుండి ఎటువంటి ధనము స్వీకరించడు. ధర్మబద్ధంగా పరిపాలిస్తున్నాడు గనుక రాజును వాత్సల్యంతో చూస్తాడు. రాజడిగిన సందేహాలకు సమాధానాలు చెపుతాడు. ఆశీర్వదించి పంపిస్తాడు. దిగంబరుడు, చితాభస్మధారి, నిస్సంగుడు – అయిన ఆ మహాపురుషుడు అందరికీ గౌరవం. అటువంటి గురువు దగ్గరకు ఒకరోజు వెళ్ళప్రమాణం చేసాడు. పృథ్వీరాజ్.

పృథ్వీ : గురూజీ! ఆశీస్సుల కోసం వచ్చాను, నన్ను అనుగ్రహించండి

అఘోరీ : నా ఆశీస్సులెప్పుడూ ఉంటవి. దేవతలు నిన్ను కాపాడుతాడు.

పృథ్వీ : ఒక ప్రత్యేక అభ్యర్థన చేయటం కోసం వచ్చాను. కొంతకాలం క్రితం గజనీ మహమ్మదు వచ్చి దారుణ విధ్వసం చేసి వెళ్ళాడు. ఇటీవల మహమ్మద్ ఘోరీ అనేవాడు అపార సేవామహిమతో వచ్చి యుద్ధం చేసి ఓడిపోయి శరణాగతుడైనాడు. శరణు వేడిన వాడిని రక్షించటం క్షత్రియ ధర్మ గనుక వానిని వదిలిపెట్టాను. వాడు మళ్ళీ సైన్యాలు కూర్చుకొని వస్తాడని వార్తలు వస్తున్నవి. నేను యుద్ధం చేస్తాను. గెలుస్తానన్న నమ్మకం ఉంది. అయితే మీరు సిద్ధపురుషులు – మహానుభావులు ఈ దేశంలో హిందూ రాజ్యం సుస్థిరంగా ఉండేటట్లు మీరు సంకల్పించటం అవసరమని మనవి చేస్తున్నాను. దానికేదైన యజ్ఞం వంటిది చేయాలంటే కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తాను. కాదనక మీరీ మహాకార్యం చేయాలని నా ప్రార్థన.

అఘోరీ : మహారాజా ! నన్ను ఇంతగా ప్రార్థిస్తున్నావు. ఈ దేశంలో హిందూరాజ్యం సుస్థిరంగా ఉండడం నాకు ఇష్టమే. అయితే మా శక్తులు పరిమితమైనవి. అనుల్లంఘనీయమైన ప్రభావంతో పరమేశ్వరుడు కాలపురుషుడై లోకాన్ని శాసిస్తాడు. దానిముందు ఎవరూ చాలరు. అయినా నా కర్తవ్యాన్ని నేను చేస్తాను. రాబోయే కృష్ణ చతుర్దశి – మాసశివరాత్రి నాడు సంధ్యా సమయంలో మీ కొలువు కూటం దగ్గరకు వస్తాను. ఏమి చేయాలో అప్పుడు చూద్దాము.

పృథ్వీ : మేము సిద్ధంగా ఉంటాము. మీరు ఏది ఆజ్ఞాపిస్తే అది చేస్తాము.

నిర్దిష్ట సమయానికి అఘోరీ మహారాజు కొలువు కూటానికి వచ్చాడు. చక్రవర్తి స్వయంగా స్వాగతం చెప్పాడు. మంత్రులు - సేనాపతులు నిల్చుని ఉన్నారు. మహారాణీ సంయుక్తాదేవి - అంతఃపురకాంతలు కూడా వచ్చారు. ఈ దిగంబరయోగిని చూచి - మహారాణి మనస్సులో అసహ్యించుకొన్నది. పైకి ఏమీ మాట్లాడలేదు. యోగి ఒక స్థలాన్ని ఎంపిక చేసి ఒక వృత్తం గీశాడు. ఒక పెద్ద మేకును - సుత్తిని తెప్పించాడు. అప్పుడఘోరీ - మహారాజు వైపు చూచి "రాజా! ఈ మేకు భూమిని మోసే ఆదిశేషుని పడగలో దిగబడింది. ఇది అలా ఉన్నంత కాలం హిందూరాజ్యానికి చలనం లేదు. నీవు కోరిన ప్రకారం చేశాను. పని పూర్తి అయింది" అన్నాడు. ఆయనేదో బ్రహ్మాండమైన యజ్ఞం చేస్తాడు. వేదమంత్రములు, హడావిడి - ఆజ్యాహుతులు - అనుకొన్న వాళ్ళందరికీ నిరాశ కలిగింది. కాని రాజు గారి గురువు - కనుక ఎవరూ మాట్లాడలేదు. ఒక్క మహారాణీ మాత్రం రాజుతో అన్నది. "మహారాజా! ఏమిటిది? జరిగిన దానిలో ఏదైనా అర్థమున్నదా? ఒక నగ్నుడు - రాజమర్యాదలు తెలియనివాడు వచ్చి ఒక మేకు గొట్టి, ఇది ఆదిశేషుని పడగలలో దిగబడింది. ఇక మీ రాజ్యం శాశ్వతం అంటే నమ్మమంటారా? మీరు మహాప్రభువు గనుక ఎవరూ మాట్లాడ లేకుండా ఉన్నారు. మా కెవరికీ ఈ పని నచ్చలేదు. నమ్మకం కలగలేదు" అందరి ముఖాలలో అదే వికారం కనపడింది. రాజేమీ మాట్లాడలేక ఊరుకొన్నాడు. అఘోరీ చూచాడు. "మహారాజా! రాణీగారు మాట్లాడింది విన్నాను. ఇక్కడ ఉన్నవారి విక్రియ చూచాను. మీరు ఆ మాటలను ఖండించలేదు. అంటే మీ మనస్సులో కూడా సందేహం కలిగిందన్నమాట" అన్నాడు. రాజు మాట్లాడలేదు. మళ్ళీ రాణీయే పలికింది "అవును. మాకు సందేహంగా ఉన్నది. మీరు చేసిన దానికి చెప్పిన దానికి నిదర్శనమేమీ లేదు."

అఘోరీ : ఏమి నిదర్శనం కావాలి? రాజ్యం సుస్థిరంగా ఉండటానికి చేసిన ఒక తాంత్రిక ప్రక్రియ ఇది.

రాణీ : అది ఏమిటన్నది మాకు తెలియదు. కాని ఒక మేకు నేలలో కొట్టి ఇది ఆదిశేషుని పడగలో దిగిందంటే ఎలా నమ్మడం? దీనిని నిరూపించండి?

అఘోరీ : మహారాజా! నిరూపించటం పెద్ద కష్టం కాదు. రాణీగారి అభిప్రాయమే మీ అభిప్రాయమా?


అఘోరీ : (నవ్వి) మహారాజా! మీరు పరిపూర్ణంగా విశ్వసిస్తే ఈ మాట అనరు. సరే నిరూపిస్తాను.

ఈ మాటలని అఘోరీ ఆ మేకును నేలలోనుండి పైకి తీశాడు. మేకు చివర బొటబొట నెత్తురు కారుతున్నది. అందరికి దిగ్భ్రమ కలిగింది. ఇది ఆదిశేషుని పడగలోని రక్తం. మేకు తీయగానే మంత్రశక్తికి లొంగి వచ్చిన శేషుడు వెళ్ళిపోయినాడు - మహారాజా! ఇక నేను వెళ్ళి వస్తాను. కార్యక్రమం విఫలమయింది. ఈశ్వరేచ్ఛ ఎలా ఉంటే అలా జరుగుతుంది అన్నాడు అఘోరీ. మహారాజు బ్రతిమలాడి ఇంకోసారి ఆ ప్రక్రియ చేయమని అర్థించాడు. "మహారాజా! విధి నిర్ణయం బలవత్తరమైనది. దీనిని ఇంకోసారి చేసే అవకాశం లేదు" అని అఘోరీ నెమ్మదిగా కదిలి వెళ్ళిపోయినాడు మహారాణీ తలవంచుకొన్నది. పృధ్వీరాజు నిస్సహాయుడై నిల్చున్నాడు. మంత్రులు, సామంతులు నిశ్శబ్దంగా నమస్కరించి నిష్క్రమించారు. తరువాత కొంత కాలానికి మహమ్మద్ గోరీ మళ్ళీ దండయాత్రకు వచ్చి పృధ్వీరాజును ఓడించి, చంపి ఢిల్లీ సింహాసనం అధిరోహించాడు. హిందూదేశంలో మహమ్మదీయుల పాలన మొదలయింది.

యోగానంద చూచిన అఘోరీ

సుప్రసిద్ధుడైన పరమహంసయోగానందశ్యామాచరణ్‌లాహిరి యొక్క ప్రశిష్యుడు. యుక్తేశ్వర్ గిరి యొక్క శిష్యుడు. 'ఒక యోగి ఆత్మకథ' అన్న గ్రంథంలో ఒక అఘోరీ సిద్ధశక్తులను గూర్చి అద్భుతమైన సంఘటన తెలియచేశాడు. మహిమాన్వితునిగా పేరు చెందిన ఒక శ్మశాన యోగిని చూడాలని అతడున్న గ్రామ ప్రాంతానికి వెళ్ళాడు. ఆ అఘోరీ శవ సాధకుడని శ్మశానంలో శవాలను పీక్కుతింటాడని, నరమాంస భక్షకుడని పేరు వ్యాపించటం వల్ల ఎవరూ అతని దగ్గరకు తీసుకు వెళ్ళటానికి ముందుకు రాలేదు. అతి కష్టంమీద ఒక పురుషుడు ఒప్పుకొని స్వామి యోగానందను ఊరిబైట అటవీ సాదరంగా ఆహ్వానించాడు. ఆయన చేసే సాధనలను గూర్చి స్వామి యోగానంద ప్రశ్నించగా అతడు నవ్వుతూ "అవన్నీ తరువాత మాట్లాడుకోవచ్చు మధ్యాహ్నమయింది. భోజన సమయానికి వచ్చారు. నా ఆతిథ్యాన్ని స్వీకరించండి" అని కోరాడు. ఆయన దగ్గరగాని, సమీపంలో గాని చితులు, సమాధులు ఎముకలు శవములు కాల్చిన బూడిద, సగము కాలిన కట్టెలు తప్ప ఇంక ఏమీ లేవు. ఈయన ఏమి ఆతిథ్యమిస్తాడు! అని వీరు






సందేహిస్తున్నారు. వీళ్ళ సందేహాన్ని పసిగట్టిన ఆ అఘోరీ ఆ గ్రామస్తుని వైపు చూచి "నాయనా! నీ వెనకాల కొద్ది రూపంలో పూడ్చి పెట్టబడిన శవం ఒకటి ఉన్నది. దానిని పైకి తీసి ఉంచాను. నా దగ్గర ఉన్న ఈ కత్తిని తీసుకొని వెళ్ళి అందులోని ఒక ముక్కను కోసుకొని తీసుకురా" అన్నాడు. ఆ వ్యక్తికి భయము వేసింది కానీ ఆయన ఆజ్ఞను కాదనే ధైర్యం లేదు. వణుకుతూ ఆ కత్తిని తీసుకువెళ్ళి ఆ శవంలో నుంచి ఒక ముక్క కోసుకొని తీసుకు వచ్చాడు. ఎదురుగా ఉన్న నదిలో ఆ ముక్కను కడిగి, ప్రక్కనే ఉన్న అరటి చెట్టునుండి మూడు ఆకులు కోసుకురా" అన్నాడు అఘోరి. గ్రామస్తుడు అలానే చేసిన తరువాత "తెచ్చి శవమాంసఖండాన్ని మూడు ముక్కలుగా చేసి ఆకుల్లో పెట్టు" అన్నాడు అతడు. ఈ మూడు ఆకులలో రెండు ఆకులు స్వామివారి ముందు, నా ముందుంచు, ఒకటి నీ దగ్గర పెట్టుకో" అన్నాడు అఘోరి, "ఒక్కసారి కళ్ళు మూసుకొని ఈ శ్మశాన పాలకుడయిన భైరవుని స్మరించి కళ్ళు తెరచుకొని ప్రసాదం స్వీకరించండి" అన్నాడు. కనుమూసి తెరచే సరికి వారి ఆకుల నిండా మధురభక్ష్యములు - రసగుల్లాలు మొదలైనవి ఉన్నవి. ఆ అఘోరీ మహిమకు యోగానంద చాలా సంతోషించాడు. ఆయన ఆతిధ్యం స్వీకరించి భైరవసాధనలోని రహస్యాలు విని యోగానంద వీడ్కోలు చెప్పి బయలుదేరాడు. ఆ క్షణం నుండి ఆ గ్రామస్థుడు అఘోరీ శిష్యుడైనాడు.

శ్మశాన యోగి

కాశీపట్టణం మహాశ్మశానం. అందులో మణికర్ణికా ఘట్టము, హరిశ్చంద్ర ఘట్టములలో శవములను దహిస్తుంటారు. ఆ ప్రాంతప్రదేశంలో ఒకరోజు రాత్రి ఒక యువకుడు భైరవహోమం చేస్తున్నాడు. 2007 సంవత్సరం జూలైనెలలో అర్ధరాత్రి జరిగిన కథ యిది. సంకటహనుమాన్ ఆలయంలో బాంబుపేలుళ్ళు జరిగిన తర్వాత వారణాసిలో పోలీసుల, సైనికుల కాపలా ఎక్కువైంది. అడుగడుగునా సోదాలు, ప్రతీవారణాసీలో పోలీసుల, సైనికుల కాపలా ఎక్కువైంది. అడుగడుగునా సోదాలు, ప్రతి గుడి దగ్గర రక్షక భటులు - విశ్వనాథాలయం దగ్గర మరీ ఎక్కువ. భక్తులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది.

ఈ సమయంలో అర్ధరాత్రి ఒక యువకుడు గంగా తీరంలో హోమం చేస్తుంటే బీటు కానిస్టేబుళ్ళకు అనుమానం కలిగింది. అందులో ఒక పోలీసుకు ఇతడు పాకిస్తాను గూఢాచారి అని సందేహం వచ్చింది. ఒక నేరస్థుడి ఫోటో పోలికలు ఈ యువకునిలో కనిపించినవి - అతని దగ్గరకు వెళ్ళారు.

పోలీసు : ఎవరు నువ్వు? అర్ధరాత్రి ఇక్కడ ఏం చేస్తున్నావు?





యువకుడు : నే నెవరైతే యేమి? ఏం చేస్తున్నది కనిపిస్తూనే ఉంది గదా!

పోలీసు : ఏమిటా తలబిరుసు సమాధానాలు? నీ మీద మాకు అనుమానంగా ఉంది. స్టేషనుకు పద -

యువకుడు : నేను నేరస్థుడను కాదు. సాధన చేసుకొనే వాడిని. కాశీలో అర్ధరాత్రి సాధన - శక్తిమంతమైనది. అందుకని ఏదో హోమం చేసుకొంటున్నాను. నన్ను ఇబ్బంది పెట్టవద్దు.

పోలీసు : ఇవన్నీ విచారిస్తాము. ప్రజలను మోసం చేయటానికి ఇటువంటి వేషాలు వేస్తున్నట్లున్నావు. నీవేమైనా ముసలి బైరాగివా! మేం నమ్మము. నడు నడు స్టేషనుకు -

యువకుడు : నేనిక్కడ నుండి కదలను. మీ సూపర్నెంటు నన్నెరుగును. కావాలంటే ఆయనతో మాట్లాడండి! మీ అనుమానాలు తీరుతవి.

పోలీసులు ఈ మాట విన్న తరువాత ఆలోచనలో పడి ఎందుకైనా మంచిదని యస్.పి.కి ఫోన్ చేశారు. సెల్‌ఫోనులో ఆయన లైనులోకి వచ్చి విషయం విని - నిజంగా తెలిసిన వాడేమో అని ఆ యోగి చేత మాట్లాడించమన్నాడు. పోలీసుల యస్.పి.గారు లైనులో ఉన్నారు. ఇదిగో మా సెల్‌ఫోన్ తీసికొని మాట్లాడు అన్నారు. అతడు మీ ఫోన్ అక్కరలేదు. నా ఫోను నా దగ్గర ఉన్నది ఉన్నది అని హోమకుండంలోని మండుతున్న కట్టె నొకదానిని తీసుకొని తన నోటికెదురుగా పెట్టి మాట్లాడాడు. అతని మాటలు యస్.పి.కి వినిపిస్తున్నవి. "నేనేదో యోగసాధకుడిని. మీ వాళ్ళు నన్ను అనవసరంగా అనుమానించి ఇబ్బంది పెడుతున్నారు. మీరు వాళ్ళతో చెప్పండి" అని ఆ యువకుడు అంటూ పోలీసు "సార్! చాలా ఆశ్చర్యంగా ఉంది. మండే కట్టె అతని చేతిలో ఫోనువలె పని చేస్తున్నది. ఇతడు సామాన్యుని వలె లేదు" అని యస్.పి.తో అన్నారు. ఆయన వెంటనే బయలుదేరి వచ్చి విషయం గ్రహించాడు. ఆ యోగిని క్షమాపణ కోరి "అయ్యా! మీ వంటివారు అరుదుగా ఉంటారు. మా వాళ్ళు పొరపాటు చేశారు. మీకు ఇబ్బంది కలిగినందుకు మన్నించండి. మీ కేదైనా సహాయం కావాలంటే చేయిస్తాను" అన్నాడు. అప్పుడాయోగి "మాజోలికి రాకుండా ఉంటేచాలు. మా కెవరి సహాయమూ అక్కరలేదు" అని అక్కడ నుండి కదలి వెళ్ళిపోయినాడు. మర్నాడు ఈ వార్త వ్యాపించింది. అయితే అతడెక్కడికి పోయినాడో ఎవరికీ తెలియదు.






శ్లో॥ వియదీకార సంయుక్తం వీతిహోత్ర సమన్వితం।
పూర్ణేందు లసితం దేవ్యాబీజం సర్వార్థసాధకమ్॥
హ్రీం దేవీబీజము, భువనేశ్వరీబీజము, శక్తిబీజము
ఓం పరబ్రహ్మబీజము, ప్రణవము, శివశక్త్యాత్మకము, జయదుర్గా

బీజాక్షరములు - వాటి దేవతలు

ఐం సరస్వతీ బీజము, వజ్ర ప్రస్తారిణీ, వాగ్వాదినీ, నకులీ, కాలసంకర్షణి
శ్రీం లక్ష్మీ బీజము
క్లాం రేణుకా బీజము, కృష్ణబీజము
హం అజపా బీజము
క్రీం దక్షిణకాళికా-శ్యామలా, గుహ్యకాళికా, స్మశాన కాళికా, మహాకాళికా
క్లీం భద్రకాళికా, నిత్యాదేవి
క్రీం తారా (హ్రీం)
హుం స్మశానభైరవి
హసరౌ సంపన్న ప్రదభైరవి
హ్స్రౌ
హ్స్రోం కాలేశభైరవి (సహరో)
హ్సౌ భయవిధ్వంసినీభైరవి (హసౌ)
స్హౌ సిద్ధిప్రదాభైరవి (సహౌ)
స్హై చైతన్య భైరవి (సహరౌ)
స్హే కామేశ్వరీ భైరవి (సహరౌ)
హ్సై రుద్ర భైరవి (హసౌ)
హ్సై భువనేశ్వరీ భైరవి (హసౌ)
హ్స్క్లీమ్ అన్నపూర్ణా భైరవి
స్హౌ సకలైశ్వర్య భైరవి (సహై)
ఐం బాలాబీజం లఘుశ్యామల
క్లీం నవకూటబాలా
సౌః త్రిపురబాలా
హూం ఛిన్నమస్తా





ధూం ధూమావతి, ధూమ్రవారాహీ
హ్లీం మాతంగిని
హ్లీం బగళాముఖీ-ఉల్కాముఖీ బృహద్భానుముఖీ
శ్రీం మహాలక్ష్మి, సీత
శ్రీం హ్రీం క్లీం త్రిపుటాదేవి
దుం, దుర్గా, దీపదుర్గా, వనదుర్గా, శూలినీదుర్గా
హ్రైం ప్రతిక్రియా శూలినీదుర్గా
ఓమ్ ఆసురీదుర్గా, మహిషమర్దనీ, జాతవేదముఖీ, స్వప్న వారాహీ
సౌం వాగీశ్వరి
హసౌః పారిజాత సరస్వతి
చౌం కాత్యాయని
హ్రీం గౌరీ, విశాలాక్షి
హ్రామ్ శ్యామలా
శ్రామ్ శారికాశ్యామలాంబ
వీం వీణాశ్యామలాంబ
యం గాయత్రి
ఓం హ్రీం ప్రత్యంగిరా
ఆం నారాయణీ ప్రత్యంగిరా
క్షం అథర్వణ భద్రకాళికా
క ఏ ఈ ల హ్రీం త్రిపురసుందరీ
లం రణస్తంభనబగళా, జ్వాలాముఖి,అస్త్రస్తంభనకాళికా
గ్లౌం బృహద్వారాహీ, శరభకాళికా
ం లఘువారాహి
ఖేం కిరాతవారాహి
హ్రీమ్ అన్నపూర్ణ, స్వయంవరకళా
ఈం కామకళాంబా, ఇంద్రాక్షీ, పుళిందినీ, తారకాంబా
ఆం అశ్వారూఢాంబా
హ్స్రాం సంపత్కరీ సరస్వతీ
హ్రీం శ్రీం శీతలా
ఐం హ్రీం క్లీం చండీ.

సం పరంబా
హౌం ప్రసాదబీజము
ప్రేం ఖేచరీ బీజము
ర్ష్యం వశినీ బీజము
క్లీం కామేశ్వరీ
స్లీం మోదినీ బీజము
యూం విమలా
జ్రీం అరుణా
హ్ల్వ్యూం జయినీ
క్ష్మ్రీం కౌళినీ
ద్రాం సర్వసంక్షోభణబీజము
ద్రీం సర్వవిద్రావణము
క్లీం సర్వాకర్షణి
బ్లూం సర్వవశంకరి
సః సర్వోన్మాదిని
క్రోం సర్వమహాంకుశ
హ్స్ఖ్ఫ్రేం సర్వఖేచరీ
హ్సౌం సర్వబీజ
ఐం సర్వయోని
హ్స్రైం హ్స్క్లీం హ్స్రౌం సర్వత్రి ఖండాబీజము
గం గణపతి-ఉచ్ఛిష్ట గణపతి
గూం హేరంబ గణేశబీజం
హ్లుం హరిద్రాగణపతి (గ్లం)
శ్రీం గ్లౌం లక్ష్మిగణపతి
శ్రీం హ్రీంగం మహాగణపతి
రాం రామబీజము
స్వాం కార్తికేయబీజము
సాం సుబ్రహ్మణ్యము
జూం మృత్యుంజయ

హౌం మహామృత్యుంజయ
ఫ్రోం నీలకంఠ-కార్తవీర్య
త్ర్యం త్ర్యంబకుడు
రం వైశ్వానర (అగ్ని)
అః విరించి, వటుకబీజం
హం ముకుందవటుకం
సః రుద్రవటుకం
ఖ్రీం ఖేం శరభం
ఖాం ఖడ్గరావణం
హ్రాం వీరభద్రం
ఆం శాస్త
ఓం భేతాళం-దక్షిణామూర్తి, వీరభైరవం
శ్రీం స్వర్ణాకర్షణభైరవం, దక్షిణామూర్తి
ఐం సాంబ దక్షిణామూర్తి
హ్రుం సుదర్శనము
క్షిం గరుడబీజము
క్ష్రౌం నారసింహము
హ్సౌం హయగ్రీవము
మం మత్స్యబీజము
కుం కూర్మ బీజము
హరాం వరాహ బీజము
ఓం వామనబీజము
ఫ్రాం పరుశురామ బీజము
క్లీం శ్రీకృష్ణ బీజము
బుం బుద్ధ బీజము
కం కల్కిబీజం
హ్రౌం హనుమద్బీజము(ఇతరములు-హం, హ్రీం, హౌం, హేం, హుం,)
క్ష్ర్మ్యం చింతామణీబీజం
ఘృణిఃసౌరబీజం (సూర్యం) ఇతరములు హ్రాం, హ్రీం, శ్రీం, ఖం, ఖః)

హ్రీం=రవి, వం=చంద్ర,లం=కుజ,శీం=బుధ,ఐం=గురు,శ్రీం=శుక్ర,
ఖ్రాం=శని,భ్రం=రాహువు,ఖీం=కేతువు

ఓం ధాం ధన్వంతరి

లం=ఇంద్ర,రం=అగ్ని, హం, లేక వైం=యమ,క్షం లేక షం=నిర్ఋతి

వం=వరుణ,యం=వాయు,శ్రీం లేక సం=కుబేర,హంలేకశం=ఈశాన

ద్రాం దత్తాత్రేయబీజం (ఆం)

ఓం వాసుదేవ,నారాయణ, ఉమామహేశ్వరం

గుం గురుబీజం

హ్రీం శక్తీశ్వరం

నం రుద్రబీజం

క్లీం, వశ్యబీజం: ద్రీం సమ్మోహనబీజం; క్రోం ఆకర్షణ బీజం; గ్లౌం, (ఠం)
స్తంభనబీజం; ద్రాం విద్వేషణబీజం

యం-ఉచ్చాటనబీజము; ఖేం,రం, మారణ బీజము

హ్రీం-మాయ బీజం ఐం-సరస్వతీ బీజము

ఆం-పాశ బీజం హ్రీం-భవానీ బీజము

కోం-అంకుశ బీజం శ్రీం-లక్ష్మీ బీజము

హం-ఆకాశ బీజం కం-బ్రహ్మ బీజము

యం-వాయు బీజం ఏం-విష్ణు బీజము

రం-అగ్ని బీజం ఈం-ఈశ్వర బీజము

వం-జల బీజం య్ర్మ్ల్వ్యం-చిత్రగుప్త బీజము

లం-భూత బీజం అంహ్రీంక్రోం ప్రాణశక్తి బీజము

గం-గంగా బీజంగ్రీం-హయగ్రీవము-శక్తిగణేశము

ద్రాం, ద్రీం, క్లీం, బ్లూం, సః, పంచసాయకబీజములు

క్ష్మీం-రక్షాబీజము-మ్రోం, ద్రోం, దృష్టినివారణబీజము

ఫ్రీం, డ్రాం, ఆజ్ఞా బీజములు-ళం, క్షం, గ్రామదేవతా బీజములు.